తెనాలి రామకృష్ణ

పాండురంగమాహాత్మ్యము

చెన్నపురి, 1887

Record no. 283

Tenāli Rāmakṛṣṇa

Pāṇḍuraṅgamāhātmyamu

Cennapuri, 1887

Record no. 283

Bibliographic Record Target

తెనాలి రామకృష్ణ.

పాండురంగమాహాత్మ్యము / తెనాలి రామకృష్ణకవినాథునిచే రచియింపఁబడి, కొమాండూరి అనంతాచార్యుల వారిచేఁ బరిష్కరింపఁబడినది.- చెన్నపురి : తెన్మఠం వేంకటనరసింహాచార్యులు, 1887.

196 p. ;24 cm.

Record no. 283

Tenāli Rāmakṛṣṇa.

Pāṇḍuraṅgamāhātmyamu / Tenāli Rāmakṛṣṇakavināthunicē raciyimpam̐baḍi, Komāṇḍūri Anantācāryula vāricēm̐ bariṣkarimpam̐baḍinadi.- Cennapuri : Tenmaṭhaṃ Vēṅkaṭanarasiṃhācāryulu, 1887.

196 p. ;24 cm.

Record no. 283

PANDURANGA MAHATHMYAM.

COMPILED BY

THENNALEE RAMAKRISHNA KAVI

శ్రీమత్పరమపదనాథ నిరవధిక కృపా పరిపాక పరిచిత సరసకవితాసనాథుండగు

తెనాలి శ్రీ రామకృష్ణకవినాథునిచేరచియింపఁబడిన

పాండురంగమాహాత్మ్యము.

అనునిపరంబుభాగవతచరిత్రము

చెన్నపురిచర్చి ఆఫ్ స్కాట్లండుమిషన్ కాలేజిలో తెనుఁగుపండితులగు

కొమాండూరి, అనంతాచార్యుల వారిచేఁ బరిష్కరింపఁబడి.

తెన్నరం * వేంకటనరసింహాచార్యులుగారిచే

లఘుటీకతోఁ

వసురత్నాకరముద్రాయంత్రమునందు

ముద్రింపఁబడినది

చెన్నపురి.

సర్వజిన్నామ సంవత్సర ఆశ్వయుజశు ౯ - భానువారము.

PRINTED AT THE VASURATNAKARA PRESS.

312 Tandiarpet Trivatoor Highroad.

MADRAS

1887.

విజ్ఞప్తి.

శ్రీకృష్ణదేవరాయ సభాలంకారులయిన యష్ట మహాకవులలో నొకఁడని పేరొందఁబడిన తెనాలి రామకృష్ణ మహాకవి వర్యునిచే రచియింపఁబడిన పాండురంగ మాహాత్మ్యము అనఁబడు నీమహాకావ్యమును ముద్రింపవలెనని చాలకాలము నుండి ప్రయత్నము చేయుచుండిన మాకు నీ యపూర్వగ్రంథము చిక్కకయే చిరకాలము కడచెను. పిమ్మట మదీయాప్తులగు నొకరు హఠాత్తుగా నొక ప్రతినిచ్చిరి. దానిని సంప్రదింపఁ బ్రత్యంతరములేవియు లభింపక కొంతకాలము ముద్రింపనను వుపడదయ్యెను. పదంపడి ప్రస్తుతము నెల్లూరియందు నివసించియుండెడి, శ్రీమాన్ ఆసూరి, సరస్వతి, నరసింహాచార్యులవారొకప్రతి నిప్పించిరి. అది సమగ్రప్రతి గాకపోయినను యథోచితసహాయకారి కాఁగా "అథవాపుస్తకత్రయమ్," అన్నట్లు గవర్న్మెంటువారిపుస్తక భండారమునందలి ప్రతినిగూడఁ దోడుచేసికొని చెన్నపురి చర్చ్ఆఫ్‌స్కాట్లండుమిషన్ కాలేజీ తెనుఁగు పండితులగు, కొ॥ అనంతాచార్యులవారిచే యథోచితముగాఁ బరిష్కరింపించివారిముఖ్య సహాయముచేలఘుటీకను వ్రాసి ముద్రింపించితిని. సర్వవిషయ పరిశీలనా విచక్షణులగు పండితులకే కొన్ని యెడలఁ బొరపాట్లు కలుగుచుండఁగా సామాన్యులగు మాబోఁటివారికిలేక పోవు; కనుక నిందేమేని తప్పులున్నను దిద్ది మమ్ముఁ గృతార్థులను జేయుదురని విశేషజ్ఞులగు దోషజ్ఞుల నెల్లఁ బదింబదిగఁ బ్రార్థించెదను.

ఈపాండురంగ మాహాత్మ్యముగాక పాండురంగవిజయమని యొకమహాకావ్యము గలదనియు అదియుఁ దెనాలి రామకృష్ణ కవికృతమేయనియుఁ గొన్ని కొన్నిచాటు పద్యములను చెప్పి యవియాగ్రంథములోని వనియుఁ గొందఱు చెప్పెదరు. కొందఱిదియేపాండురంగ విజయమను నామాంతరము కలదియనియందురు. అట్లుగాక పాండురంగ విజయ మొకటియున్నయెడల దానిం బంపి మాచేముద్రింపఁజేయ సకలకావ్యపరిశీలనాపరులగు సజ్జనుల నెల్లను వేఁడుకొనుచున్నాఁడను.

ఇట్లు సుజనవిధేయుఁడు

తె * వేంకటనరసింహాచార్యులు.

ఓమ్ శ్రీర్జయతు.

లఘుటీకాసహిత

పాండురంగమాహాత్మ్యము.

ప్రథమాశ్వాసము.

శా ॥ శ్రీకాంతామణిఁ గన్మొఱంగి మది ధాత్రిన్ మంచినన్ దద్ధృతి । శ్రీకాదంబినిమీఁదికుబ్బెననఁగా శ్రీవత్సముం దాల్చి మ । ల్లోకంబుల్పొదలించు కృష్ణుఁడు దయాళుండేలు శ్రీవైష్ణవ । స్వీకారార్హు విరూరిపట్టణపతిన్ వేదాద్రిమంత్రీశ్వరున్ ॥ ౧ ॥ సీ ॥ అవతారమందె నేయఖిలైకజనయిత్రి కలశరత్నాకరగర్భసీమఁ । దోఁబుట్టువయ్యె నేతులితకాంచనవర్ణ వెలఁదివెన్నెలగాయు వేల్పునకును । బాయకయుండు నేపరమపావనమూర్తి చక్రిబాహామధ్యసౌధవీధి । నభిషేకమాడు నేయభివర్ణితాచార దిగ్గజానీతమాతేటనీట । నవనిధానంబులే దేవి జవణిసరకు । లమ్మహాదేవి శ్రీదేవియాదిలక్ష్మి । సరసశుభదృష్టి రామానుజయ్యసుతుని । నాదరించు విరూరి వేదాద్రినాథు ॥ ౨ ॥ ఉ ॥ మాద్రికిసిరుసంచ వెలిమావుపయిన్ మురువైనజోదు చే । భద్రమయాత్ముచే భువనపాలనఖేలను చేసరస్వతీ । ముద్రితవక్త్రు చేతనలు మోములవేలుపు చే విరూరి వే । దాద్రిచమూవిభుండుగను నాయువు శ్రీయు నిరంతరాయమున్ ॥ ౩ ॥ శా ॥ కద్రూజాంగదుతోడఁబుట్టువు శరత్కాదంబినీచంద్రికా । చిద్రూపాంచితపద్మగర్భముఖరాజీవాళిహంసంబు వ । ర్ణద్రాక్షాఫలకీరి శారదకృపన్ రామానుజామాత్యు వే । దాద్రిస్వామికి నిచ్చు నిచ్చలును విద్యాబుద్ధివాక్సిద్ధులన్ ॥ ౪ ॥ ఉ ॥ ఈచిగురాకునీప్రసవమీపువుఁదేనియ యెంతయొప్పెడిన్ । జూచితిరే యటంచుఁ దనచుట్టు శుకామలు గొల్వఁగాఁ గవ । ద్గోచితచంద్రగాంగజలమై సశివాహ్వయకల్పశాఖి వే । దా

౧.— శ్రీకాంతామణిన్=లక్ష్మీదేవిని. కన్మొఱంగి=వంచించి. మంచినన్=మన్నింపఁగా. తద్ధృతిశ్రీకాదంబిని=ఆభూమినిధరించుటవలని కాంతిసంపదయనెడి మేఘపఙ్క్తి. శ్రీవత్సమున్=శ్రీవత్సముఅనెడిలాఞ్ఛనందలిమచ్చను. పొదలించు=వృద్ధిపొందించు. స్వీకారార్హున్ = అంగీకరింపఁదగినవానిని ॥ ౨ ॥ కలశరత్నాకరము = పాలసముద్రము. వెలఁది= స్వచ్ఛమైన. అభిషేకమాడు=స్నానముచేయు. ఆనీతము=తేఁబడినది ॥ ౩ ॥ మాద్రి=మాదిరి - వెలిమావు = తెల్లగుఱ్ఱము. మురువు= అందము. జోదు = యోధుఁడు. ఖేలనుఁడు=క్రీడగలవాఁడు. చమూవిభుండు= సేనాపతి. నిరంతరాయము =నిత్యమైనశుభావహక్రియ—విఘ్నములేమి ॥ ౪ ॥ కద్రూజాంగదుఁడు= శివుఁడు. చిద్రూపాంచిత = జ్ఞాన స్వరూపముచేత ఒప్పినది. రాజీవాళి = తామరల వరుస. వర్ణద్రాక్షాఫలకీరి = వర్ణములనెడి ద్రాక్షాఫలములకు చిలుక. నిచ్చలును= నిత్యమును ॥ ౫ ॥

చలమంత్రికీర్తికలశాబ్ధిని వెన్నెలమాడ్కిఁ జూచుతన్ ॥ ౫ ॥ ఉ ॥ చిద్రసవేదియై కొదమచిల్కకు విష్ణుసహస్రనామముల్ । ముద్రతి మోము మోపి నిడుముక్కునఁ జుగోరున మేసు దువ్వుచున్ । భద్రనిధానమై వెలయుపర్వతకన్య విరూరిమంత్రి వే । దాద్రికి విష్ణుభక్తిమహిమాతిశయంబు నయంబు నీవుతన్ ॥ ౬ ॥ సీ ॥ సూత్రవతీదేవి సొబగుపాలిండ్లపైఁ బసుపు పచ్చిగందంపువలపుతోడ । శిరసులు వంచు నిర్జరకోటిఁ బనిగొను తపనీయవేత్రహస్తంబుతోడఁ । బనియేమి యని విన్నపము సేయుసుమనోరథములయి నదివ్యాయుధములతోడ । బ్రహ్మాండకోటుల పారుపత్తెములెల్లఁ గనియెనిక్క నిద్దంపుమనసుతోడ । శార్ఙ్గిరెండవమూర్తియై జగములేలు । మునిమనోహారి శ్రీసేనమొదలియారి । చేయుపనులెల్ల సఫలముల్ సేయుఁగాత । మలరి రామానుజయ్య వేదాద్రిపతికి ॥ ౭ ॥ శా ॥ మీఁదం దారధరాధరంబు గలయా మేరున్నగంజాలిత । త్తాదృక్తుండరుచిన్ దలిర్చు ఖగయూథస్వామి హేమప్రభా । ప్రాదుర్భావశుభప్రభుం డనుచు రామానుజామాత్యశ్రీ । వేదాద్రీశు విరూరిమంది జగద్విఖ్యాతకీర్తీశ్వరుల్ ॥ ౮ ॥ సీ ॥ ధరణీభరముఁ దాల్చు తనచేవయంతయు భుజపరిఘంబులఁ బొంకపఱిచి । మునుమిన్నకగనిమైన తనప్రజ్ఞయంతయు మతివిశేషమునందు మస్తరించి । దైత్యారివశమైన తనచిత్తమంతయు నినుచు గౌరవమున నివ్వటించి । తనువు వెన్నెలగాయు తనమూర్తియంతయుఁ గీర్తివైభవమునఁ గీలుకొలిపి । శేషుఁడఖిలప్రపంచవిశేషశాలి । సత్యముక్తులకాద్యుఁడై నిలుచుమేటి । చారుచారిత్రు రామానుజయ్యపుత్రుఁ । గగుణవేదాద్రిమంత్రిశేఖరుని మనుచు ॥ ౯ ॥ క ॥ పుట్టకుఁ బుట్టెడు వేళం । దిట్టపు నునుపచ్చిపుట్టతేనియ చవితోఁ బుట్టెన నమృతము ట్టెడు । పుట్టనిసువు సత్కవిత్వములు వర్ణింతున్ ॥ ౧౦ ॥ క ॥ ఇట్టాడరాని యాగమ । ఘట్టమునకు నడవ యచ్చుకట్టిన ముని రా । ట్పట్టాభిషిక్తుఁ దపముల । పుట్టిననెలవయిన వ్యాసముని వర్ణింతున్ ॥ ౧౧ ॥ తే ॥ వ్యాసవాల్మీకిముఖసూక్తివైభవముల । నేర్పుమీరంగ నిజకావ్యదర్పణముల । సరసమానసముల నేఱుపఱుచుకీర్తి । ధవుల నన్నయభట్టాదికవులఁ దలఁతు ॥ ౧౨ ॥ ఉ ॥ చాటుకవిత్వతత్త్వరససాగరపారగులయ్యు

ప్రసవము=పుష్పు. కపర్దోచితము=జడముడికిఁ దగినది ॥ ౬ ॥ చిద్రసవేది=జ్ఞానసారము నెఱిఁగినది. ముద్రతిన్=సంతోషముతోడి ఆసక్తితో. ముక్కుచున్=మాటలు చెప్పుచు. భద్రనిధానము=శుభములకు నిధి ॥ ౭ ॥ సొబగు=అందము. పలుపచ్చి=కొంచెము తడియాఱినది. వలపు=వాసన. పనిగొను = నియమించు. తపనీయవేత్రము = బంగారుబెత్తము. పారుపత్తెములు = అధికారములు. నిద్దంపు=స్నేహముగల. సేనమొదలియారి=విష్వక్సేనుఁడు ॥ ౮ ॥ శారదధరాధరంబు=వెండికొండ. తత్తాదృక్తుండరుచిన్= దానినిపోలిన ముక్కుయొక్క ప్రకాశముతో. తలిర్చు=అతిశయించు. ఖగయూథస్వామి=పక్షిసమూహమునకు రాజు—గరుత్మంతుఁడు ॥ ౯ ॥ చేవ=శక్తి. పొంకపఱిచి=జతపెట్టి. మునుమిన్నకగని =వేదములకు ఉనికిపట్టు. మస్తరించి=ఐక్యముచేసి. నివ్వటించి=వ్యాపింపఁజేసి ॥ ౧౦ ॥ నునుపచ్చి=చక్కఁగాఁ బక్వముగాని. ఉట్టెడు=స్రవించునట్టి. పుట్టనిసువు=వాల్మీకి ॥ ౧౧ ॥ ఘట్టమునకున్= తీరప్రదేశమునకు. అచ్చుకట్టిన= ఏర్పఱిచిన ॥ ౧౨ ॥

సత్కవుల్ । పాటిగఁ బట్టివిందు గొంకపాటివిగా వనకన్యకావ్యముల్ । కైటభవైరియావతశిఖామణి శ్రీసతి పేరురంబునన్ । మాటియు నీటికెంపు బహుమానముగం బదకంబుఁ జేయదే ॥ ౧౩ ॥ తే ॥ తప్పుగలిగినచోట నేరుపుఁగలుగు । నరసి కాపలికవితలయవగుణములు । సరసకవితావళోక్తుల సరణియందు । నమృతధారాప్రవాహంబులడరుఁగాదె ॥ ౧౪ ॥ తే ॥ కానదోషాత్ములయిన దుష్కవులకతన । గరిమవహింయించుఁ గవిరాజకావ్యమహిమ । బహుళపక్షంబు చీఁకటిబహుళమగుటఁ । జాయ వెన్నెల తరితీపు సేయుకరణి ॥ ౧౫ ॥ వ ॥ అని నిఖిలభువనప్రధానధన్యంబులగు మాన్యదైవతంబులం గొనియాడి రూఢి మెఱయు కవివృషభుల నభినుతించి యుదంచితంబగు కవిత్వతత్త్వంబునం గలగరిమంబుఁ బరిశీలించి వంచకుల గుకొంచెపుం గవుల రవళి యదలించి పంచాశత్కోటివిస్తీర్ణంబగు నర్ణవమేఖలావలయంబునం గల పరమవైష్ణవరత్నంబులకుఁ బ్రయత్నపూర్వకంబుగ నభివందనం బాచరించి ॥ ౧౬ ॥ క ॥ వాక్కాంతాశ్రయభట్టరు । చిక్కాచార్యుల మహాత్ము శ్రీగురుమూర్తిన్ । నిక్కపుభక్తి భజించెద । నిక్కావ్యకళాకలాపమీడేఱుటకున్ ॥ ౧౭ ॥ క ॥ శఠరింతు నొక్క శ్రీభాగవతచరిత్రంబుఁ బరమకల్యాణసము । ద్భవభవనంబుఁ జతుర్దశ । భువనమహారత్నసూత్రముఁ గదగుసరణిన్ ॥ ౧౮ ॥ వ ॥ అని యిట్లభినవప్రబంధనిర్మాణకౌతూహలాయత్తచిత్తుండనయి యేనున్నసమయంబున ॥ ౧౯ ॥ సీ ॥ తనకులాచారవర్తన వైష్ణవాచారపర్యాయములకొజ్జబంతి యనఁగఁ । దనసూనృతము పురాతనసత్యనిధులయున్నతికిఁ బునఃప్రతిష్ఠితముగాఁగఁ । దనబుద్ధి నీతిశాస్త్రరహస్యములు తెల్లముగఁ దెల్పువ్యాఖ్యానముద్రగాఁగఁ । దనరాయగంటంబు మొనవాఁడి విశ్వంభరాప్రజలకుఁ బ్రాణరక్షగాఁగ । వెలయుమంగయ గురువభూవిభుని పెద్ద । సంగభూపాలమణి రాయసప్రవర్తి । ప్రియయుతుండైన రామానుజయ్యసుతుఁడు । భద్రగుణసీరి విరురి వేదాద్రిశౌరి ॥ ౨౦ ॥ మ ॥ కవులుం బాఠకులున్ బ్రధానులు నలంకారజ్ఞులున్ బ్రాజ్ఞులున్ । ధవళాతుల్యభజియింప నిండుకొలువై తారేందుతారావళీ । ధవళంబైన సువర్ణకుంభయుతసౌధంబందు నావాసమై । వివిధామ్నాయపురాణగుంభనకథల్గించు న్బ్రమోదంబునన్ ॥ ౨౧ ॥ క ॥ నను రామకృష్ణకవిఁ గని । జనసహకారావళీ నసంతోత్సవమా । కీర్తినిధిఁ బిలిపించి యర్హా । సనముసఁ గూర్చుండఁ

యావతశిఖామణి=స్త్రీసమూహమునందు శ్రేష్ఠురాలు. మాటియున్=మఱుఁగుపఱచియు. నీటికెంపున్=కౌస్తుభమణిని. పదకంబున్=హారమునడుమ నుండెడిరత్నపుబిల్లను గా ॥ ౧౩ ॥ ౧౪ ॥ ౧౫ ॥ ౧౬ ॥ నిఖిలభువనప్రధానధన్యంబులు=ఎల్లలోకములందును ముఖ్యులైన పుణ్యాత్ములుగలవి. మాన్యదైవతంబులన్ =పూజింపఁదగిన దేవతలను. రూఢి=ప్రసిద్ధి. గరిమంబు=గౌరవము. రవళి=ధ్వని —మాయట. అర్ణవమేఖల=భూమి ॥ ౧౭ ॥ ౧౮ ॥ ౧౯ ॥ ౨౦ ॥ ఒజ్జబంతి=ఉపాధ్యాయులు పెట్టెడి మేలుబంతి. రాయసము=వ్రాయునట్టిపని ॥ ౨౧ ॥ ౨౨ ॥ కవిజనసహ...నిధిన్ = కవీశ్వరులనెడి తియ్యమామిడిచెట్లచాలునకు వసంతకాలమువలె వేడుకయైనమంచిమాటలకు స్థానమయినవానిని—కవులకు అనురాగము

బనిచిచతురతననిమెక్॥ ౨౨॥ సీ॥ జగతిసొబగులకెన్నఁగఁగావ్యధారలఘనుఁడవాశు
పునందుఁగరము మేటి। వఖిలభూమీపాలకాస్థానకమలాకరోదయ తరుణసూర్యోద
యుఁడవు। శైవవైష్ణవపురాణావళినానార్థరచనాపటిష్ఠైకరమ్యమతివి। లౌకికవైదిక
లక్షణ చాతుర్యధైర్యప్రభారూఢకార్యచణుఁడ। వరయభూమికుచాగ్రహారాభమైన
న। శ్రీతెనాల్యగ్రహారనిర్ణేతవగ్ర। శాఖకాకోకిలమవీవుసరసకవివి। రమ్యగుణకృష్ణ
రామయరామకృష్ణ ॥ ౨౩ ॥ క ॥ కౌండిన్యసగోత్రుఁడవా। ఖండలగురునిభుఁడవఖిల
కావ్యరససుధా।మండనకుండలుఁడవుభూ। మండలవినుతుఁడవులక్ష్మమావరతనయా॥
౨౪ ॥ క ॥ యశముగలిగించు నీమృదు। విశదోక్తులఁబౌండరీకవిభుచరితఁజతు।ర్దశ
భువనవినుతముగశుభ।వశమతినాపేరనుడువువరతత్త్వనిధీ ॥ ౨౫ ॥ ఉ॥ నక్రందపురా
ణనీరనిధికౌస్తుభమైప్రభవించుదేవకీ।నందనుసత్కథోద్యమమునవ్యకవిత్వకళాకలా
పమున్।కుంఠనమున్ఘటించికడునుగ్రోత్తగుసొమ్మొసరించివిష్ణుసే। వందిలకించునప్ప
రమవైష్ణవకోటినలంకరింపుమా ॥ ౨౬ ॥ మ॥ ఉదయంబస్తనగంబుసేతువుహిమవ్యూ
హంబునుంజుట్టిరా। విదితంబైనమహీమహాంధ్రకవితావిద్యాబలప్రౌఢిని। కెదురే
లేనరసార్థబోధఘటనాహేలాపరిష్కార శా। రదనీరూపమురామకృష్ణకవిచంద్రా
సాంద్రకీర్తీశ్వరా॥ ౨౭ ॥ వ॥ అనిసంభావించికనకాంబరాభరణంబులంబ్రసాదించి
యాప్రధానపంచాననుండు ॥ ౨౮ ॥ మ ॥ పలుకుందొయ్యలిమాళికాంతికెనయాబా

నుప్పుట్టించెడి మంచిమాటలుగలవానిని॥ ౨౩॥ సొబగులన్=చక్కఁదనములను. కావ్యధారలన్=క
విత్వముయొక్క ధోరణులయందు. ఆశువునందున్= వడిగాకవిత్వము చెప్పుటయందు. మేటివి=అధి
కుఁడవు. అఖిలభూ...దయుఁడవు=ఎల్లరాజుల కొలువుకూటములనెడి సరస్సులయొక్క యభ్యుద
యమునకు లేఁతసూర్యుని యుదయమును తోఁపించువాఁడవు. నానార్థ...తివి = అనేకము లైన
అర్థములను కల్పించుటయందలి చౌరవచేత ముఖ్యమును మనోజ్ఞము నైనబుద్ధి గలవాఁడవు. లౌకి
క ... చణుఁడవు=లోకవ్యవహారమును అనుసరించి నవియు వేదమునందుఁజెప్పఁబడినవియునైన
గుణములయందు (నడవళ్లయందు) నేర్పుచేతను ధీరత్వముయొక్క ప్రకాశముచేత ప్రసిద్ధములైన
పనులచేతను సమర్థుఁడవు. భూమికుచాగ్రహారాభము = భూదేవియొక్క స్తనములపైనుండెడి ము
త్యాలపేరునుపోలినది. అగ్రహారము=బ్రాహ్మణుల యూరు. నిర్ణేత=నిర్ణయించువాఁడు. అగ్రశా
ఖకాకోకిలమవు=ప్రథమశాఖయనెడి వృక్షమునకు కోవెలవైనవాఁడవు. రమ్యగుణకృష్ణ =మనోహ
రములైనగుణములయందుఁగృష్ణుఁడా ॥ ౨౪ ॥ ఆఖండలగురునిభుఁడవు=ఇంద్రునికి గురువైన బృ
హస్పతినిబోలినవాఁడవు- కావ్యరస సుధామండనకుండలుఁడవు=కావ్యరసమనెడిఅమృతమే అలం
కారమయిన చెవిపోఁగులుగాఁగలవాఁడవు ॥ ౨౫ ॥ మృదువిశదోక్తులన్ = సులభోచ్చారణమును తే
టదనమునుగల మాటలతో ॥ ౨౬ ॥ నీరనిధి = సముద్రము. ఉద్యమము = ప్రయత్నము. నవ్య
కవిత్వకళాకలాపము = క్రొత్తయగుకవిత్వవిద్యలసమూహము, తిలకించు=ప్రకాశించు ॥ ౨౭ ॥ హి
మవ్యూహంబు =హిమాలయము—మంచుకొండ. ప్రౌఢి=నేర్పు. సరసార్థ ... ష్కార= రసవం
తమయిన అర్థము యొక్క తెలివినికూర్చుటయనెడివిలాసచేష్టయే ఆభరణముగాఁగలది. శారద=సర
స్వతి ॥ ౨౮ ॥ సంభావించి=సన్మానించి. ప్రసాదించి=ఇచ్చి. ప్రధాన పంచాననుండు=మంత్రిశ్రే

గాలునయ్యింతిచె। క్కుల్కఁబోలుందెలనాకులయ్యవిదపలుకుల్వంటికప్రంపుఁబల్కు
లతోఁగూడినవీడియంబొసఁగెనాకుం బద్మనాభార్చనా। కలనాపావనహస్తకంకణ
ఝణత్కారంబుతోరంబుగన్ ॥ ౨౯ ॥ వ॥ ఇట్లులోకోత్తరగుణోత్తరుండగునాప్రధా
నశేఖరుండుపరమపురుషపరికర చరిత్రంబునకు నధీశ్వరుండగుట తీర్థంబునుస్వార్థం
బునుజాదులుందేవర ప్రసాదంబునుబుణ్యంబునుంబురుషార్థంబునునయ్యెనయ్యభ్యుద
యంబునకుంగల్యాణాచారంబుగాఁగృతిపతివంశావతారంబభివర్ణింపంబూని॥ ౩౦॥
సీ ॥ మిగులఁగన్నొందవిన బిగువమెక్కుడుగాని కరుణాకటాక్షవీక్షణమువాఁడు ।
దంష్ట్రావిటంకవర్ధనమెక్కుడుగాని ముద్దుఁజందురునేలు మోమువాఁడు । నరమృ
గదేహవిస్ఫురణ మెక్కుడుగాని బహుకోటి మదన రూపంబువాఁడు । దైత్యదం
డించునుద్ధతిమె మెక్కుడుగాని శ్రితజనావళుల రక్షించువాఁడు । నాఁగగరుడాద్రి
సింహాసనమునుండి । యెల్లజగముల నేలు లక్ష్మీశ్వరుండు । శ్రీయహోబలనర
సింహనాయకుండు । శతమఠనగోత్రమంత్రిరత్నమొసర్చు ॥ ౩౧ ॥ చ ॥ జఠరవస
త్పవిపంచసురసత్తమతుల్యుఁడశేషయోగిరా।ణ్మతహృదయుండుమానిజనమాన్యుఁ
డుధన్యుఁడుముక్తికామినీ। కఠినకుచద్వయీనిహితకాంచనమాలికహేళికల్పుఁడా।
శతమఠణర్షిశేఖరుఁ బ్రశంస యొనర్పఁదగుం జగంబులన్ ॥ ౩౨ ॥ శా ॥ ఆవా
చంయమవంశసాగరమునం దవ్యాహతైశ్వర్యల। క్ష్మీవంతుండు విహూరికర్తసచివ
శ్రేష్ఠుండువిద్యాహయ। గ్రీవుండన్నయమంత్రియవ్విభునిసత్కీర్తుల్విజృంభించునీ।
ద్యావాపృథ్వ్యవకాశ పుంఖిత నిజవ్యాపారపారీణతన్ ॥ ౩౩ ॥ ఉ ॥ ఆసచివా
వతంసముకులాంగనచెల్వగులక్ష్మమాంబ గౌ। రీసతియోయరుంధతియొరేవతియో
యలయాది లక్ష్మియో । వాసవురాణియోయనఁగ వాసియు వన్నెయుఁ గగ్గి

ష్ఠుఁడు॥ ౨౯॥ పలుకుందొయ్యలి=సరస్వతి. వాగాలు=చక్కపలుకులు. తెలనాకులు=తెల్లనియా
కులు. కప్రంపుఁబలుకులతోన్=కర్పూరపుఁబలుకులతో. వీడియంబు=తాంబూలము. తోరంబు
గన్=అతిశయింపఁగా ॥ ౩౦ ॥ లోకోత్తరగుణోత్తరుండు= లోకమునందుమేలైనగుణములచేత
అధికుఁడు. పరికర=పరివారముయొక్క. జాదులన్=జాజిపుష్పములను. అభ్యుదయంబునకున్=
మేలుపొందుటకు. కల్యాణాచారంబు=శుభమునకు గుఱుతైననడవడి ॥ ౩౧ ॥ మిగులన్=ఎప్ప
లనుమించ—మిడిగ్రుడ్లతో. ఎక్కుడు=అధికము. దంష్ట్రావిటంకవర్ధనము=ఇంటిముంజూరునంద
లిపావురాగూండ్లవలెఁగానవచ్చెడికోఱలపెంపే. విస్ఫురణము=ప్రకాశము. ఉద్ధతి=నిక్కు. శ్రితజ
నావళులన్=ఆశ్రయించిన జనులబారులను ॥ ౩౨ ॥ జఠర...తుల్యుఁడు= కడుపునందువాసముచే
యుచున్నలోకములుగలవాఁడైనవిష్ణుదేవునితో సమానుఁడు. అశేష...యుండు=ఎల్లయోగీశ్వరుల
కుమతమైనమనసుగలవాఁడు. హేళికల్పుఁడు=సూర్యునిఁబోలినవాఁడు॥ ౩౩ ॥ వాచంయముఁడు
=ముని. అవ్యాహతము = వ్యర్థముకానిది. విద్యాహయగ్రీవుండు= చదువునందుహయగ్రీవుఁడైన
వాఁడు. ద్యావాపృథ్వ్యవ...పారీణతన్=ఆకాశమునకుభూమికి నడిమియెడమును సందులేనిదిగా
చేయునట్టితనపనులయొక్కపారమునుముట్టుటచేతను॥ ౩౪ ॥ కులాంగన=గృహిణి—పెండ్లాము. వా
సి=ప్రఖ్యాతనము. వన్నె=పొగడ్త. చెల్వగున్—ఇదిక్రియాపదము॥ ౩౫॥ అర్థినిధానము=యాచకు

కీర్తులన్ । జేసినమూర్తి మేలు పతిచిత్తమువచ్చిన సచ్చరిత్రులన్ ॥ ౩౪ ॥ ఉ ॥ అన్నయ లక్ష్మమాంబసుతు లర్థినిధానముతిప్పరాజుసం । పన్నుఁడు రంగరాజుఁ బ్రతిభానిధి గుండమరాజుఁబోల్చిరా । సన్నుతభాగ్యవర్ధనుల సన్మతిశౌర్యముధైర్యమన్నయా । భ్యున్నతినీతిరీతి జయమొప్పను నేర్పును నెన్నశక్యమే ॥ ౩౫ ॥ క ॥ ఆమువ్వురిలోరంగను । ధీమణిదీపించె వంశతిలకంబగుచున్ । శ్రీమహితగంగమాంబా । రామారమణీయరాగరసరంజితుఁడై ॥ ౩౬ ॥ క ॥ ఆరంగరాజుకీర్తులు । శ్రీరంగనివాసహాసశివకరలక్ష్మిం । జేరంగఁదిగుచునహితులఁ । బారంగానెగుచునతనిబాహాసియసిన్ ॥ ౩౭ ॥ సీ ॥ శ్రీమదష్టాక్షరీసిద్ధ్యైకనిపుణుండు గీతార్థసారసంకేతవేది । పరిచితదివ్యప్రబంధసంధానుండు మహితసౌదర్శనమనువిదుండు । వితతప్రభాసితవిజ్ఞానకోవిదనిజసమయావననిపుణబుద్ధి । సరసరామాయణసప్తకాండజ్ఞాతయాళవందారుస్తవాభిశోభి । సలిలనిధిజాలజంఘాలజలవిశాల । ధూళిపాళీభరాళీకధూమభూమ । శంకితాత్మప్రతాపవైశ్వానరుండు । గంగమాప్రాణవిభుఁడొప్పు రంగరాజు ॥ ౩౮ ॥ తే ॥ దశరథేశ్వరుభార్యయైధన్యమహిమ । మున్నుకౌసల్యశ్రీరాముఁగన్నకరణి । రంగయామాత్యుసతియైనగంగమాంబ । మతిమరున్మంత్రిశ్రీరామమంత్రిఁగనియె ॥ ౩౯ ॥ క ॥ ఆరామరాజువాహిని । వారాన్నిధులేదుదాఁటెవసుమతిమున్నే । శ్రీరామరాజువాహిని । వారాన్నిధులేదుదాఁటివర్ధిలునవులన్ ॥ ౪౦ ॥ సీ ॥ పుడమిపైనడనేర్చియడుగుఁబెట్టెడునాఁడె ధర్మంబు నాల్గుపాదములనిలిపె । జిలిబిలిపలుకులు పలుకనేర్చిననాఁడె సత్యభాషాహరిశ్చంద్రుఁడయ్యె । వరుసమీఁదటివ్రాలువ్రాయనేర్చిననాఁడె కమిచిదిక్కులజయాంకములు వ్రాసె । ముఖ్యవ్రతస్ఫూర్తి ముంజిగట్టెడునాఁడె కవులఁబ్రోచుటకుఁ గంకణము గట్టె । నంబమాంబికఁగల్యాణమైననాఁడె । వాసిగలకీర్తిలక్ష్మికిసేసవెట్టె । ధైర్యహేమాద్రిప్రజ్ఞశాంతనవుమాద్రి । రంగయామాత్యవరుసిరిరామమంత్రి ॥ ౪౧ ॥ సీ ॥ సంహృతాంహస్స్ఫూర్తి సింహాసనుండు నృసింహవిక్రముఁడు నృసింహశౌరి । త్రయ్యంతవాసనాగ్రహబుద్ధినొయ్యారియొయ్యారి రామానుజయ్యగారు । గం

లకునిధి. అన్నయాభ్యున్నతి=ఆనీతిగౌరవము ॥ ౩౬ ॥ ౩౭ ॥ శివకర=మేలునుకలుగఁజేయునట్టి. ఎగుచున్=తఱుముచు. బాహాసి=చేతికత్తి ॥ ౩౮ ॥ సంకేతవేది=ఏర్పాటు తెలిసినవాఁడు. పరిచిత=అలవాటుచేయఁబడిన. సౌదర్శనమనువిదుండు=సుదర్శనమంత్రము నెఱింగినవాఁడు. నిజసమయావన=తనమతమును రక్షించుకొనుటయందు. సలిలనిధి=సముద్రము. జంఘాల=మిక్కిలి వడిగాపోవునట్టి. ధూళీపాళీభర=దుమ్ముచాలుయొక్క అతిశయమనెడి. అళీక=అబద్ధపు. భూమ=మిక్కిలి. ఆత్మప్రతాప=తనప్రతాపమనెడి. వైశ్వానరుఁడు=అగ్నిగలవాఁడు ॥ ౩౯ ॥ మతిమరున్మంత్రి=బుద్ధిచేత బృహస్పతియైనవాఁడు ॥ ౪౦ ॥ వాహిని=సేనయొక్కధాటి. వారాన్నిధులు=సముద్రములు ॥ ౪౧ ॥ నడ=నడచుట. జిలిబిలి=కొంచెము—వచ్చీరాని. కమిచి=ఆక్రమించి. ముంజి=దర్భమొలత్రాడు—ముంజిగట్టెడునాఁడె. ఉపనయనమునాఁడె. కల్యాణము=పెండ్లి. సేస=తలఁబ్రాలు. ముద్రి=విధము ॥ ౪౨ ॥ సంహృతాంహస్స్ఫూర్తి=నశింపఁజేయఁబడినపాపములప్రకాశముగల. త్రయ్యంత=వేదాంతములయొక్క

గాతరంగసారంగలాంఛనదీప్తిఁబొంగుకీర్తికిరాజురంగరాజు । శరణాగతత్రాణకరుణావరణకేళివరదరాజులఁబోలువరదరాజు । ననఁగశ్రీరామవిభునికినంబమకును । గలిగి రాచంద్రతారార్కగతిఁబ్రశస్తి । నలువురాత్మజు లౌదార్యసలిలనిధులు । భుజగశాయికి నాలుగుభుజములట్లు ॥ ౪౨ ॥ తే ॥ అందునగ్రజుఁడఖిలవిద్యావినోది । శ్రీనృసింహాఖ్యసన్మంత్రిసింహమలరు । లీలలక్ష్మమ్మతనకునిల్లాలుగాఁగఁ । జెలఁగెలక్ష్మీనృసింహవిశేషముద్ర ॥ ౪౩ ॥ క ॥ శ్రీనరసింహునిలక్ష్మీ । మానవతికివెంగళాఖ్యమంత్రీశ్వరుఁడున్ । గోనప్పయుననఁదగువి । ద్యానిధులిరువురును బుత్రులైమనిరవనిన్ ॥ ౪౪ ॥ క ॥ నయవినయంబులకైవడి । జయతేజములట్లు విభవశమములక్రియన । వ్యయయశులువెంగళయకో । నయలిరువురువెలసి రవనినాథార్చితులై ॥ ౪౫ ॥ క ॥ ఆవెంగళమంత్రీశ్వరు । దేవికి శ్రీయాభళాఖ్యతిలకవతికి రా । ధావిభుదేవేరియనల । కావేరియు నీడుజోడు గౌరవకళలన్ ॥ ౪౬ ॥ క ॥ గానకళాతుంబురుఁడనఁ । గానయవిద్యావివేకగౌరవలక్ష్మీ । జానియనంగానిద్ధరఁ । గోనప్రభుఁడొప్పు మంత్రికులతిలకంబై ॥ ౪౭ ॥ తే ॥ అవిదేహాధిపతిపుత్రియాత్మభార్య । గాఁగవిఖ్యాతిఁబొందురాఘవుకరణి । రాఘవాంబాధినాథుఁడైశ్లాఘమీరు । శ్రీనృసింహునికోనప్పసిరులకుప్ప ॥ ౪౮ ॥ ఉ ॥ సామజరక్షణుంగొలిచి సన్నుతికెక్కినభాగ్యశాలి శ్రీ । రామచమూపశేఖరునిరంగనమంత్రిననంతమాంబికా । స్వామినుతింతు మన్మథభుజానతపుష్పధనుర్మధూళిధా । రామధురోక్తిగుంభనభరస్ఫురణాపరిణాహచాతురిన్ ॥ ౪౯ ॥ చ ॥ ఉరుమతిరంగమంత్రితనయుల్ విలసిల్లిరిఫుల్లమల్లికా । హరదరహాసహీరహిమహారపటీరయశోధురంధరుల్ । వరదయగల్గువారుగుణవంతులుశాంతులు కాంతిచంద్రముల్ । వరదయమంత్రిపుంగవుఁడువాసవతుల్యుఁడురాఘవయ్యయున్ ॥ ౫౦ ॥ క ॥ రంగయవరదామాత్యుని । హంగమువిభుగమనభజనహంసధ్వజుసా । రంగధరహారనిభవా । గ్రంగాశృంగారితాస్యకమలునుతింతున్ ॥ ౫౧ ॥ సీ ॥ సముకూర్పఁగానేర్చుసకలవైష్ణవశాస్త్రసిద్ధాంతశుద్ధాంతసిద్ధిగరిమ । హవణింపఁగానేర్చునఖిలావనీచక్రసామ్రాజ్యఘనరాజ్యవిశాలలక్ష్మి । వలపింపఁగానేర్చువాలారుఁజూపులకోపులుచూపుచకోరదృశలఁ ।

గ్రిహ=గ్రహించునట్టి. సారంగలాంఛన=చంద్రునిదైన. ప్రశస్తి=ప్రసిద్ధి ॥ ౪౦ ॥ ౪౩ ॥ ౪౪ ॥ ౪౫ ॥ రాధావిభుదేవేరి=విష్ణుదేవునిపట్టపురాణియగులక్ష్మి ॥ ౪౬ ॥ లక్ష్మీజాని=లక్ష్మికిపెనిమిటి—విష్ణువు. ॥ ౪౮ ॥ విదేహాధిపతి=జనకమహారాజు. శ్లాఘ=పొగడ్త ॥ ౪౯ ॥ చమూపశేఖరుని=సేనాపతిశ్రేష్ఠుని. స్వామి=పెనిమిటి. మధూళి=మధువు=తేనె. గుంభనస్ఫురణాపరిణాహచాతురిన్=కూర్పుయొక్క అతిశయమునలని ప్రకాశముయొక్క మిక్కుటపునేర్పుచేత ॥ ౫౦ ॥ ఫుల్ల=వికసించిన. హీర=వజ్రమణి. హార=ముత్యాలపేరు. పటీర=మంచిగందము. వర=మేలైన ॥ ౫౧ ॥ ౫౨ ॥ హవణింపఁగాన్=ధరింప. వాలారు=దీర్ఘములైన. కోపులు=అందములు. చకోరదృశలన్=స్త్రీలను. ప్రకటశౌర్యధారి=ప్రసిద్ధమయినశూరత్వమును ధరించినవాఁడు. వాచాధరాధర

బాలింపఁగా నేర్పు బాంధవకవిగాయకార్థార్థినివహంబు ననుదినంబు। దండనాథుని పుత్రుఁడై దశదిశావ। కాశసంపూర్ణ విజయప్రకాశశాలి। రంగయామాత్యవరదయ్య ప్రకటశౌర్య। ధారివాచాధరాధరధారి శయ్య ॥ ౨౨ ॥ క ॥ తిమ్మాంబయు కొమ్మయు వర। దమ్మయు వరదప్ప భార్యలై వెలసిరి తే। జమ్మున శక్తిత్రయము వి। ధమ్మున సకలోన్నతప్రథాప్రథితమతిన్ ॥ ౨౩ ॥ ఉ ॥ మున్నొక రాఘవుండు తల మోచి భజించు విభీషణాదులన్। మన్ననఁ బ్రోచె గాచె నను మాటలె కాని గుణప్రసన్నతన్। బన్నఁదనంబుఁ జూపఁగల రంగయ రాఘవమంత్రి నిచ్చలున్। వన్నెకుఁ దెచ్చు నిచ్చు నభివాంఛితవస్తువు లర్థికోటికిన్ ॥ ౨౪ ॥ క ॥ తేజమున రాఘువునియం। భోజేక్షణ తిమ్మమాంబ పోల్పందగు నా। రాజీవవదన శారద। రాజార్ధకిరీటపూర్ణ రాజనిభాస్యన్ ॥ ౨౫ ॥ క ॥ శ్రీరామమంత్రి వరదసు। ధీరత్నము కులవధూటి దీపించు యశో। దారమణిరమణి విష్ణు। శ్రీరంజిత కొండమాంబ చిరపుణ్యములన్ ॥ ౨౬ ॥ క ॥ ఆదంపతులకుఁ గలిగిరి। గాదిలి సత్పుత్రవరులు గనుఁగొండనయున్। శ్రీదసరు నౌబళయ్యయు। వేదస్మృతిజాయమానవినయనయగతిన్ ॥ ౨౭ ॥ క ॥ కనుఁగొండయు తనిధైర్యము। పెనుగొండగు నవని నెదిరి భీతిం బరఁగవే। చనుఁగొండలకనఁగాఁ దగు। కనుఁగొండయ నాగమాంబ కావల్లభుఁడై ॥ ౨౮ ॥ ఆ ॥ అతనిసోదరుండు మతికళాజంభారి, గురుఁడు బంధులోక సురభి వెలయు। నౌబళాఖ్యమంత్రి యౌబళాయూ తని। జయమునయము నంచు జనులు పొగడ ॥ ౨౯ ॥ ఉ ॥ ఇమ్ము నవద్యహృద్యసముదీర్ణగుణాళికిఁ గల్పవృక్షవుం। గొమ్మ నవీనదానగుణగుంభన సంభృతిఁ బద్మనాభుఁగ। న్నమ్మన రామరస్తుతజయస్థితి కౌబళమంత్రి భార్యయౌ। నమ్మమయమ్మ దద్వరదయానకు నేసతులీడు ధారుణిన్ ॥ ౩౦ ॥ వ ॥ ఏవంవిధాన్వవాయ పయఃపారావారంబునకుఁ దారకాకమనాకృతియగు కృతిపతి తెఱంగెట్టి దనిన ॥ ౩౧ ॥ ఉ ॥ మానితరాజితద్యుతి నమంచిత మోహనమూర్తి వైష్ణవ। జ్ఞానపరాయణుం డమృతసాగరరాజ గభీరుఁ డర్థినం। తానసురద్రుమంబతఁడు దాననానత శాత్రవుండు రా। మానుజమంత్రి

భారిశయ్య=మాటలచేత విష్ణుదేవుని పానుపైన శేషుఁడు ॥౨౩॥ ప్రథా=ప్రసిద్ధి. ప్రథిత=ప్రసిద్ధమైన ॥ ౨౪ ॥ ప్రోచెన్=పోషించెను. కాచెన్=ఆపదలు తొలఁగించి కాపాడెను. ప్రన్నఁదనంబు=మనోహరత్వము. అభివాంఛిత=కోరఁబడిన. అర్థికోటి=యాచకులసమూహము ॥ ౨౫ ॥ శారదన్=సరస్వతిని. రాజార్ధకిరీట=అర్ధచంద్రుఁడు కిరీటముగాఁగల శివునియొక్క ॥ ౨౬ ॥ సుధీరత్నము=పండితోత్తముఁడు. కులవధూటి=గృహిణి—పెండ్లాము. రమణిన్=విధమున ॥ ౨౭ ॥ గాదిలి=ప్రియమయిన. జాయమాన=పుట్టుచున్న ॥ ౨౮ ॥ కనుఁగొండ=చూడుఁడు. ఎదిరి=పగవాఁడు ॥ ౨౯ ॥ జంభారి=ఇంద్రుఁడు. సురభి=కామధేనువు ॥ ౩౦ ॥ ఇమ్ము=స్థానము. అనవద్యహృద్యసముదీర్ణగుణాళిన్=నింద్యములు కానివియు మనసున కింపయినవియు ఘనములు నైన గుణములపఙ్క్తికి. సంభృతి=భరించుట ॥ ౩౧ ॥ తారకాకమనాకృతి=నక్షత్రములకు కాముఁడైన చంద్రునిఁ బోలినవాఁడు ॥ ౩౨ ॥ అమృతసాగరరాజగభీరుఁడు=శ్రేష్ఠమయిన పాలసముద్రము

వర్ధిలు మహామహుఁడై నిజవంశకర్తయై ॥ ౩౨ ॥ సీ ॥ కతపత్త్రమిడవచ్చుఁ గలగాంచునపుడైనఁ గోరికఁ బరకాంతఁ గోరఁడనుచు। మూఁడియవైవఁగవచ్చు మొన దారసించిన శూరత్వమున వెన్ను చూపఁడనుచు। దిబ్బె మెత్తఁగవచ్చు నబ్బురంబగు కల్మి మేరమీఱినరీతి మెలఁగఁడనుచుఁ। జేసాఁపఁగావచ్చు శివుమీఁద నేనియుఁ బూనిక తోఁ బలికి బొంకఁడనుచు। జలధివలయితవసుమతీస్థలవతంస। భాసురాంససమాశ్రితప్రౌఢకీర్తి। శఠమఠనగోత్రభవమంత్రిచక్రవర్తి। యైన రామానుజయ్యకు నైకడంగి ॥ ౩౩ ॥ శా ॥ రాధానాథపదాబ్జభృంగమగు నా రామానుజామాత్యు తే। జోధారావళి భానుభానుపమంజూపట్టు మిత్రాంబుజో। ద్బోధంబుం బ్రతిపక్షకైతవ నిరుద్బోధంబు నిర్శంకియై। సాధుత్వంబు వహింప దుర్దమతమస్సంబాధముల్ వాఁగగన్ ॥ ౩౪ ॥ క ॥ కామగవీ సురతరువులు। వేమాఱునునిచ్చుఁ దవులు విడిబేరముగా। రామానుజయ్య దాన। ప్రామాణికముద్రకొంగు బంగారముగన్ ॥ ౩౫ ॥ శా ॥ ఆ రామానుజమంత్రిచంద్రుఁడు వివాహంబయ్యె నెయ్యంబుతో। భారద్వాజపవిత్రగోత్రనిధికిన్ బల్పాటి కన్నయ్యకున్। గారామైన కుమారికా తిలకము న్గౌరీధరా శారదా। మా రామా పరమప్రసిద్ధమతి నమ్మాజమ్మఁ దేజంబునన్ ॥ ౩౬ ॥ సీ ॥ తొడవులు పెక్కులు దొడవియుండె నెకాని సత్యంబు తనకు నిజాలతొడవు। చుట్టాలసురభిమై సొబగునొందె నెకాని నెనరైన చుట్టంబు దనకుఁ గీర్తి। కులదైవతంబ చాయాబలనాథుఁడె నెకాని పతిమూర్తి పరమదైవతము తనకుఁ। జక్కఁదనంబులు సహజంబులని కాని తనచక్కఁదనము వర్తనమునంద। యనఁగ విలసిల్లె నిఖిలవిద్యారహస్య। పరమవిజ్ఞానపాండిత్యభద్రమూర్తి। విప్రసురశాఖి రామానుజప్రధాన। మాళియర్ధాంగలక్ష్మి యమ్మాజియమ్మ ॥ ౩౭ ॥ క ॥ ఇమ్మహి రామానుజవిభు। నమ్మాజమ్మకు జనించి రబ్జభవముఖా। బ్జమ్ములఁ బోలిన సుతర। త్నమ్ములు నలువురును దారతాజిత శరధుల్ ॥ ౩౮ ॥ సీ ॥ మద్రేశనిభసమున్నిద్రశౌర్యోద్రేక విద్రావితారి వేదాద్రిశౌరి। విష్ణుపదధ్యానసిష్ణాతవిజ్ఞానకృష్ణుండు శ్రీరామకృష్ణమంత్రి। శరశరచ్చంద్రికాహారహీరహిమహీర కరకీర్తి వరశయ్య తిరుమలయ్య। పక్ష్మలితత్యా

యొక్క గాంభీర్యమువంటి గాంభీర్యముగలవాఁడు. సంతాన=సమూహముయొక్క ॥ ౩౩ ॥ కతపత్త్రము=ప్రమాణపత్త్రిక. మొన=సేన. తారసించినన్=సమీపించినను. దిబ్బెము=దీపము. అబ్బురము=వింత ॥ ౩౪ ॥ భాను=ప్రకాశముచేతను. భానుసువమున్=సూర్యుని పోలికను. ఉద్బోధము=వికాసము. నిరుద్బోధము=వికాసములేమి—సంకోచము. దుర్దమతమస్సంబాధములు=అణఁపరానిశోకములయొక్క రాయిడులు ॥ ౩౫ ॥ కామగవి=కామధేనువు. తవులు విడిబేరము=అంటియుంటనివ్యాపారము ॥ ౩౬ ॥ గారాము=గారాబము ॥ ౩౭ ॥ తొడివి=తొడిగి—ధరించి. సొబగు=అందము. వర్తనము=నడవడి. విలసిల్లెన్=ఒప్పెను. విప్రసురశాఖి=బ్రాహ్మణులకు కల్పవృక్షము ॥ ౩౮ ॥ ఉదారతాజితశరధులు=దాతృత్వముచేత గెలువఁబడినసముద్రము గలవారు ॥ ౩౯ ॥ సమున్నిద్ర=జాగ్రత్తగల. విద్రావితారి=యుద్ధమునుండి తొలఁగి పాఱిపోయిన శత్రువులుగలవాఁడు.

గలక్ష్మీకరోద్యోగ లక్ష్మలక్షిత మూర్తి లక్ష్మణునుఁడు । ననఁగ వెలసిరి రామానుజ
య్యసుతులు । దశరథక్షోణిపాలనందనసమృద్ధి । దైవతేశమదావళదంతరేఖ । సు
రగపర్యంకనిజచతుర్వ్యూహలక్ష్మి ॥ ౧౯ ॥ ఉ ॥ ముద్రితవైరివక్త్రులగుచుమువ్వురు
తమ్ములుఁబంపుసేయ వే । దాద్రివిభూరి వందిరుఁడహర్పతితేజుఁడు రాజిలుఁజాయ
శో । భద్రుఁడు రామభద్రునిప్రభావనయున్గురుభక్తియుఁ బ్రతా । పద్రవిణప్రసిద్ధి
యునుబంధుజనంబుప్రియంబుసేయఁగన్ ॥ ౨౦ ॥ సీ ॥ పట్టెవట్రువయనుబరిపుష్టి
తలకట్టు గుడిసున్నకియ్యాయు సుడియుముడియు । నైత్వంబు నెత్వంబునందంబుమం
దంబు గిలుకయుబంతులు నిలుపుపొలుపు । నయమునిస్సందేహతయు నొప్పుమురువు
ను ద్రచ్చివేసినయట్ల తనరుటయును । షడ్వర్గశుద్ధియు జాతియోగ్యతయును వృద్ధిప్రి
యంబునువిశదగతియుఁ । గిలుకొనవ్రాయసంబులు వ్రాయవ్రాయఁ । గొంకుకొసరు
నుజేతప్పుగొనకయుంచు । లలితముక్తాఫలాకార విలసనమున । మతిమరుత్మంత్రి వే
దాద్రిమంత్రివరుఁడు ॥ ౨౧ ॥ తే ॥ మాద్రిమీరువిభూరి వేదాద్రిరాజు । దానధారా
ర్ద్రమఖిలప్రధాననదుల । వెచ్చపెట్టుటఁదలఁకి తెరా విబుధతటిని । తరుణశశిమౌళిజడ
లలోడాఁగియుంచు ॥ ౨౨ ॥ ఉ ॥ చేతులుద్రిప్పుచున్ బ్రభులచెంతలనూరకదుర్వినీ
తులై । యేతులఁబోవుచున్ దిరుగునిప్పటిమంత్రులతంత్రులిందఱున్ । భూతలకల్ప
వృక్షముఁ బ్రభూతగుణాఢ్యుని సర్వలోకవి । ఖ్యాతువినీతు వేదగిరిఁ గాతరచిత్తులు
పోలనేర్తురే ॥ ౨౩ ॥ సీ ॥ కరుణించి చూచెనా కవిగాయకార్థార్థి నివహగేహం
బులనెఱయుసిరులు । కోపించిచూచెనా కొండతోనెనవచ్చునవచ్చునతఁడైననవనిఁ
దూఱు । మెచ్చిమన్నించెనా మెఱుకపాలసుఁడైన దొరతనంబునన్నిల్చిపరిఢవించుఁ ।
బొందుగావించెనా భువినెట్టిఖలునకు నాదటకరుణాప్రసాదమొసఁగు । మంత్రిమా
త్రుండెమన్త్రమంత్రిమథనకథన । చారుచర్చా చమత్కారచక్రవర్తి । యద్రినిభుఁడు
విభూరివేదాద్రిరామ । భద్రపాదసరోరుహబంభరంబు ॥ ౨౪ ॥ మ ॥ జలజాతాం
ఘ్రిసరోజషట్పదము విశ్వామిత్రగోత్రోద్భవుం । డలఘుప్రాభవుఁడర్థిలోకసులభుం

నిష్ణాత=నేర్పుగల. వత్మ్సలిత=చెప్పలెత్తఁబడిన—వికాసమునొందిన. లక్ష్మ=గుఱుతు. మదావళ=ఏనుఁగుయొక్క. చతుర్వ్యూహలక్ష్మిన్=వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధులనెడి నాలుగు మూర్తులరచనలయొక్క కలిమిని. (ఇక్కడలక్ష్మిన్ అనఁగావిధమునఅనిఅర్థము.) ॥ ౨౦ ॥ ముద్రిత=ముద్రవేయఁబడిన. పంపు=చెప్పినపని. అహర్పతి=సూర్యుఁడు. యశోభద్రుఁడు=కీర్తిచేతమేలైనవాఁడు. ద్రవిణ=బలము ॥ ౨౧ ॥ సుడి=వట్రువసుడి. ముడి=మూఁడుముడి తాముడియను—మావత్తు తావత్తు. గిలుక=వలపలగిలుక. పొలుపు=విధము. మురువు=అందము. ద్రచ్చి=తరిచి—తరిచిపెట్టి. మరుత్మంత్రి=బృహస్పతి ॥ ౨౨ ॥ తలఁకి=భయపడి. విబుధతటిని=దేవనది—గంగ ॥ ౨౩ ॥ దుర్వినీతులు=వినయములేనివారు. ఏతులఁబోవుచున్=నిక్కుచు. ప్రభూత=గొప్పలైన. వినీతున్=వినయముగలవానిని. కాతరచిత్తులు=పిఱికిగుండెగలవారు ॥ ౨౪ ॥ నెఱయున్=నిండును. మెఱుకపాలసుఁడు=అదృష్టహీనుఁడగు మూర్ఖుఁడు. పరిఢవించున్=అతిశయించును. పొందు=స్నే

డై కీర్తిఁ జెంపొందుమనా । కలశాబ్ధిస్థితనూభవన్ సుగుణలక్ష్మాకాదిరమ్యలాంబస్ఫ్రీభలన్ ।
వెలయంగాఁగులకాంతఁ జేసి వెలసెన్ వేదాద్రిభద్రోన్నతిన్ ॥ ౨౫ ॥ సీ ॥ వృషభేంద్ర
గమనుఁడీ వేదాద్రినాథుండుగిరిరాజతనయయీ తిరుమలాంబ । వేదనిశ్వాసుండు వే
దాద్రినాథుండుధృతిశారదాంబయీ తిరుమలాంబ । విహగేంద్రగమనుఁడీ వేదాద్రినా
థుండుశరధితనూజయీ తిరుమలాంబ । విబుధాధినాథుఁడీ వేదాద్రినాథుండు ధరశచీ
దేవియీ తిరుమలాంబ । యనఁగననుకూలదాంపత్య వినుతమహిమ । హరువుదీపిం
చెనార వేదాద్రివిభుఁడు । హరియశుఁడై సకలకాళహస్తితనయ । తిరుమలాంబయు
నిత్యవర్ధిష్ణులక్ష్మి ॥ ౨౬ ॥ సీ ॥ వేదమార్గప్రతిష్ఠాదైవతజ్యేష్ఠుఁడభ్యస్తషడ్దర్శనార్థరాశి ।
యతిరాజరచితభాష్యగ్రంథనిర్ణేతయఖిలపురాణేతిహాసకర్త । బంధురదివ్యప్రబంధా
నుసంధాతపంచసంస్కారప్రపంచచణుఁడు । వాధూలమునిచంద్రవంశవర్ధనమూ
ర్తి సకలదేశాచార్యనికరగురువు । పట్టమేనుంగు శ్రీరంగపతికినణ్ణ । గారిగర్భాం
బురాశినీహారరశ్మి । సారసాహిత్య సర్వస్వశయ్య నేటి । యాళవందారుకందాళ
యప్పగారు ॥ ౨౭ ॥ శా ॥ తత్తాదృగ్విభవప్రభావనిధిఁ గందాళప్పగారిన్ దయా । య
త్తస్వాంతునితాంతశాంతియుతులోకాచార్యవర్యున్ సుధీ । చిత్తాంభోరుహభానుఁ
గొల్చుచుఁదదాశీర్వాదలబ్ధోన్నతిన్ । హత్తెన్ దానువిభూరిమంత్రిమణి వేదాద్రీశుఁ
డుద్యద్రుచిన్ ॥ ౨౮ ॥ వ ॥ వెండియునవ్వేదాద్రిమంత్రీశ్వరుండు రవికులతిలకుండును
రణరంగధీరుండును నంబునిధిగభీరుండును భట్టరభావాంకుండును నకలంకుండును నవ
త్తారుమండలీకరగండుండును నుద్దండభుజాదండుండును నై పరనారీసహోదరుండ
య్యును నితరసముపార్జితవధూవల్లభుండును గోపికాగోవిందుండయ్యు నీశ్వరలక్షు
ణలక్షితుండును పౌన్నాంచారుదేవిదివ్యశ్రీపాద పద్మారాధకుండయ్యును ప్రతిష్ఠాపి

హము. చర్చా=విచారణ. బంభరంబు=తుమ్మెద ॥ ౨౫ ॥ కాళాస్తి=కాళహస్తి ॥ ౨౬ ॥ వృషభేంద్రగమనుఁడు=శివుఁడు. వేదనిశ్వాసుఁడు=బ్రహ్మ. ధృతిన్=ధరించుటచేత. విహగేంద్రగమనుఁడు=విష్ణువు. శరధి=సముద్రము. విబుధాధినాథుఁడు= ఇంద్రుఁడు. హరువు=మనోజ్ఞత ॥ ౨౭ ॥ దైవతజ్యేష్ఠుఁడు =బ్రహ్మ. అభ్యస్త=నేరువఁబడిన. షడ్దర్శనార్థరాశి=ఆఱుశాస్త్రములయర్థసమూహముగలవాఁడు. నిర్ణేత=నిర్ణయించువాఁడు. అనుసంధాత= అనుసంధానముచేసెడువాఁడు. (అనుసంధానముచేయు=భక్తితోఁజదువు.) నీహారరశ్మి=చంద్రుఁడు ॥ ౨౮ ॥ తాదృక్= అటువంటి. నితాంత= మిక్కుటమైన. సుధీచిత్తాంభోరుహభానున్= పండితులమనస్సులనెడికమలములకుసూర్యుఁడైనవానిని. హత్తెన్=పొందెను. ఉద్యద్రుచిన్=పుట్టుచున్నప్రకాశమును ॥ ౨౯ ॥ రవికులతిలకుఁడు=సూర్యవంశశ్రేష్ఠుఁడు. రణరంగధీరుఁడు= యుద్ధభూమియందు ధైర్యముగలవాఁడు. అంబునిధిగభీరుఁడు=సముద్రమువలె గాంభీర్యగుణముగలవాఁడు. అకలంకుఁడు=దోషములేనివాఁడు. ఉద్దండభుజాదండుఁడు = నిక్కినకఱ్ఱవంటి భుజముగలవాఁడు. ఇతరసముపార్జితవధూవల్లభుఁడు=శత్రువులచేత సంపాదింపఁబడినజయలక్ష్మియనెడి స్త్రీ ప్రియురాలుగాఁ గలవాఁడు. గోపికా గోవిందుఁడు=గొల్లపడుచులకుఁ గృష్ణుఁడు —అంతఃపురస్త్రీలకు కృష్ణునివలె విలాసపురుషుఁడైనవాఁడు. ఈశ్వరలక్షణలక్షితుండు= శివునిగుఱుతులచేతఁజూడఁబడువాఁడు—

తపరమవైష్ణవకుటుంబవిశేషుండును నైనఘనుని॥ ౭౯॥ తే॥ గుణయుతుఁగలరాజు మంగయ గురవరాజు। పుత్రుఁ బెదసంగభూపాలుశత్రుజైత్రు। భానుసమతేజువిద్యావధానభోజుఁ। గొల్చి వేదాద్రినిత్యలక్ష్ములఁదలిర్చు॥ ౮౦ ॥ మ॥ విభవేంద్రుం బవిరూరిశాసనమహావిఖ్యాతిరామానుజ। ప్రభువేదాద్రిలిఖించు ప్రాయసములోరాపెద్దసింగావనీ। విభుదత్తంబు నెఱింగి గంటమురవల్ విద్యావధూనూపుర। ప్రభవప్రారభటుల్ సెలంగ్రపుళౌరభటిసౌభాగ్యంబు గల్పింపఁగన్॥ ౮౧॥ చ॥ అతనిసహోదరుల్ వెలసిరాఢ్యగుణాఢ్యులు రామకృష్ణుఁడా। యతభుజశౌర్యుఁ డౌతిరుమలయ్యవిచక్షణభవ్యసత్కళా। చతురుఁడు లక్ష్మణయ్యయు రసాతలనూతనకామధేనువుల్। చతురపథావిధానయసాంద్రులు చంద్రులు కాంతిసంపదన్॥ ౮౨॥ తే॥ ధర్మనిర్ణేత వేదాద్రిమూర్తిమత్త్వముఁ। దైనశ్రీరామకృష్ణప్రధాని వెలసె। లక్ష్మమాంబాధినాథుఁడై లక్ష్మితోడి। యాదినారాయణునికృపననుదినంబు॥ ౮౩ ॥ క॥ ఇంతిందిరుమలమంత్రియు। నంతమఁగొని యాడవలయు హరిహయనగర। ప్రాంతోపవనలతాంతా। నంతమరందస్రవంతికాంచితసూక్తిన్॥ ౮౪ ॥ క॥ ఆలక్ష్మణమంత్రీశ్వరు। లీలావతి వెంగళాంబ లేఖవిభువధూ। పాలితనానావిధల। క్ష్మీలక్షణశోభివిభవకీర్తుల వెలసెన్॥ ౮౫ ॥ క॥ సోదరులుసుతులునతులును। వేదోదితమార్గచర్యవినయమునయముల్। శ్రీదాంపత్యము నెసఁగఁగ। వేదాద్రిమహాప్రధాని వెలయుం గృతులన్॥ ౮౬॥

(*) షష్ఠ్యంతాలు. (*)

క॥ ఏవంవిధగుణమణిఖని। కావిర్భవమరుకృపాకటాక్షజనికిల। క్ష్మీవల్లభచరణాంబుజ। సేవాహేవాకశీలశీలనమునికిన్॥ ౮౭॥ క॥ అంధకరిపుగంధద్రుమ। గంధాంధద్విపవిపక్షగరుడస్తోటీ। బాంధవబంధురకీర్తిపు। గంధిలభువనత్రయునకు ఘనవినయునకున్॥

ప్రభుత్వలక్షణములతోఁ బ్రోఁచువాఁడు. ప్రతిష్ఠాపిత=ప్రతిష్ఠ చేయఁబడిన—నిలుపఁబడిన॥ ౮౦ ॥ శత్రుజైత్రుఁడు=పగవారిని జయించువానిని. విద్యావధానభోజుఁడు=చదువునందలి అవధానముచేత (పరిశ్రమముచేత) భోజరాజైనవాఁడు.॥ ౮౧॥ విభవేంద్రుఁడు=వైభవమునందు ఇంద్రుఁడు. ప్రాయసములు=నియమనపత్రికలు. నూపురప్రభవ=అందెలయందుఁబుట్టిన. ఆరభటి=ధ్వని ॥౮౨॥ విచక్షణభవ్యసత్కళాచతురుఁడు=విద్వాంసులు శ్లాఘింపఁదగిన మంచివిద్యలయందు సమర్థుఁడు. రసాతల=భూమండలమునందలి. చతురపథావిధానయసాంద్రులు=నేర్పరులమార్గములను విధించునట్టి నీతియందు అధికులు॥ ౮౩ ॥ నిర్ణేత=నిర్ణయించువాఁడు. ॥ ౮౪ ॥ హరి...సూక్తిన్= ఇంద్రునిపట్టణము వెంబడిదైన నందనవనమునందలి పుష్పములవలని తుదిలేని తేనెవలెను మనోజ్ఞములైన మంచిమాటలచేత॥ ౮౫॥ లేఖవిభు=ఇంద్రునియొక్క. శోభి=ప్రకాశించునట్టి. ॥ ౮౬॥ ౮౭ ॥ ఏవంవిధగుణమణిఖనికిన్= ఇటువంటిగుణములనెడిరత్నములకు గనియైనవానికి. ఆవిర్భవత్=పుట్టుచున్న. జనికిన్=జన్మముగలవానికి. హేవాక=ప్రౌఢత్వమనెడి ॥ ౮౮ ॥ అంధకరిపు ... త్రయునకున్=శివుఁడు గంధపుమ్రాను సింహము గరుడుని ముక్కువీనికిమిత్రమైన అనగా వీనినిబోలిన మిక్కుటమైనకీర్తిచేత వరిమళించుచున్న మూఁడులోకములు గలవానికి ॥ ౮౯॥ నుతిశాలికిన్=పొగడ్తచేత ఒప్పినవానికి.

౮౮॥ క॥ చతురుదధివలయవలయిత। కుతలభరణకరణభుజునకు సుజనునకున్। నుతశాలికి జితశౌరికి। హితకారికి సమదగమనహేలాకరికిన్॥ ౮౯॥ క॥ వాణీనఖముఖముఖరిత। వీణానిక్వాణపల్లవితమాత్మసుధా। ప్రాణసఖలేఖనీకల। రాణునకాచరితభూసురత్రాణునకున్॥ ౯౦॥ క॥ సంధారఘుపతికివృష। సంధునకైదంయుగీనకర్ణునకు సమి। న్మాంధాతకు బాంధవశుభ। సంధాతకు ధాతకును వృషభగమనునకున్॥ ౯౧॥ క॥ భీమక్రోధాంధవినుత। సీమంతవతీలలామసీమంతమణి। స్తోమాపాకరణపటు। శ్యామలకరవాలజయసహాయభుజునకున్॥ ౯౨॥ క॥ రవికిరణరుచికిమతిభా। రవికివిమతసచివగళితరవపదభూషా। రవికిభుజాంతరమణిహా। రవికినిరుచిరాకృతికిధరాశ్రుతికృతికిన్॥ ౯౩॥ క॥ రామానుజార్యసుతునకు। శ్రీమంతునకర్థిసార్థజీమూతహయ। స్తోమోన్నతికి విరూరి। శ్రీమద్వేదాద్రిమంత్రిసింహంబునకున్॥ ౯౪॥

కథాప్రారంభము.

వ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన పౌండరీకమాహాత్మ్యంబునకుం గథావిధానం బెట్టిదనిన॥ ౯౫॥ మ॥ తులితోక్షధ్వజసూతుఁడై వెలయు సూతుం గాంచి మున్ శౌనకా। దులు క్షేత్రంబును వేల్పుఁదీర్థము బుధస్తుత్యప్రభావంబులై। దళితైనస్తిమిరంబులై యిహపరార్థప్రాప్తిమూలంబులై। యిలపైనొక్కెడఁ గల్గెనే ననఘమూర్తీ తెల్పవే నావుడున్॥ ౯౬॥ క॥ ఆబుధులప్రశ్నమంగీ। కారంబొనరించిపలుకుఁ గథకుఁడు శ్రీనా। థారాధనహితచర్యన్।

జితశౌరికిన్=జయింపఁబడిన శూరసంతతిగలవానికి. హితకారికిన్=మేలుచేయువానికి. సమదగమనహేలాకరికిన్=మదముతోడి అనగా తిన్ననినడకవలనివిలాసముచేత ఏనుఁగైనవానికి॥ ౯౦॥ నఖముఖముఖరిత=గోటికొనలచేత మ్రోఁగింపఁబడిన. పల్లవిత=చిగిర్చిన. సుధాప్రాణసఖ=అమృతమునకు మిత్రమైన—అమృతమునుబోలిన. లేఖనీ=గంటముయొక్క. కలరాణునకున్= కలధ్వనిగలవానికి ॥ ౯౧ ॥ సంధా=ప్రతిజ్ఞచేత. ఐదంయుగీన = ఈయుగమునందలి. సమిత్=యుద్ధమునందు. సంధాతకున్ = కూర్చువానికి ॥ ౯౨ ॥ భీమ...భుజునకున్ = భయంకరమగు నకోపముచేత కన్నుగానని శత్రువుల యిల్లాండ్రయొక్క ఆభరణరూపమైన పాపటయందలి రత్నముల సమూహమును అపహరించుటయందు సమర్థమయిన నీలవర్ణపుకత్తివలని గెలుపు తోడుపాటుతోడి చేయిగలవానికి ॥ ౯౩ ॥ విమత ... రవికిన్ = శత్రువుల మంత్రులయొక్క జారిన ధ్వనిగలశాలియందె మ్రోఁతగలవానికి. భుజాంతరమణిహారవికిన్ = ఱొమ్మునందలి రత్నపుహారముల ప్రకాశముగలవానికి ॥ ౯౪ ॥ అర్థి...ఉన్నతికిన్ = యాచకుల సమూహమునకు జీమూతవాహనసమూహముయొక్క గౌరవముగలవానికి—యాచకులకు ఇష్టవస్తువులనిచ్చుటయందు జీమూతవాహనునివంటివారిని అనేకులను బోలినవానికి అని అర్థము॥ ౯౫॥ ౯౬॥ తులితోక్షధ్వజసూతుఁడు=సరిపోల్పఁబడిన బ్రహ్మ గలవాఁడు. బుధస్తుత్యప్రభావంబులు= పండితులుకొనియాడఁదగిన మహిమగలవి. దళితైనస్తిమిరంబులు=నశింపఁజేయఁబడిన పాపములనెడి చీఁకట్లుగలవి ॥ ౯౭ ॥ శ్రీనాథారాధనహి

ఖారాశర్యుం దలంచి ప్రాంజలియగుచుఁ ॥౯౭॥ వ॥ మహాత్ములారా యీపురావృత్తంబు త్రిరావృత్తంబుగా నుత్తమశ్లోకుండగు కృష్ణద్వైపాయనువలనము న్నెఱింగినయది కలవత్తెఱంగఖిలంబును మీయంతరంగంబులకు వచ్చునట్లుగా విన్నవించెద వినుండని సూతుండిట్లనియె ॥౯౮॥ శా॥ శీతాహార్యసుతాళినీవికచరాజీవంబు విశ్వేశ్వరఁ జ్యోతిర్లింగవిశుద్ధరత్నఖని మోక్షోపాయదుగ్ధాబ్ధి వే । లాతీరావనిదుండినామకగజాలానంబు గంగామృత । స్రోతోనిస్సృతిచంద్రగోళమనమించుఁ గాశిశ్రీరాశియై ॥౯౯॥ శా॥ ప్రాలేయాచలకన్యకావదనశుంభత్పద్మసౌరభ్యముఁ । గ్రోలం గల్గియుఁదుష్టిలేకమునిహృత్క్రోడాబ్జసౌగంధ్యలీ । లాలాలిత్యముఁగోరునాకశశిసితరోలంబంబు నైజాకృతిఁ । డాలొందించుఁబరాసులన్ భ్రమరకీటన్యాయరీతిన్ బురిన్ ॥౧౦౦॥ సీ॥ ఒకనాఁడు తీర్థోపరాగిగా నిశరుండు నౌదలధరియించు నభ్రగంగ । నాప్రొద్దుపోయి రాజనట్టి నిర్వేదయు భోగించు నైశ్వర్యము లెనిమిదియుఁ । బుష్కరాక్షులపొంతఁ బోనివర్షధరుండు దేహార్ధమునఁదాల్చుఁదీఁగఁబోఁడి । నాయుధప్రభ గాంచియలఁగుభీరువుఁబూనువాఁడిముమ్మొనల వేఁడియలుఁగు । మలినవర్తనుఁడు సుసుధాలలితమూర్తి । మించివర్తించుమతిలేసి మేదకుండు । మానివర్యులఁజదివించుమత్తినీడఁ । బంచముఖుపీటమే నోసరించె నేని ॥౧౦౧॥ క॥ ఆనందకాననంబున । నానందకపాణికేశవాహ్వయమునఁబెం । పానందగుముక్తిప్రమ । దానందితహారనీలతరళోపముఁడై ॥౧౦౨॥ సీ॥ శ్రీకరోదయవధూలోకాననప్రభానాటితబహుచంద్రనాటనంబు । సమ్మర్దగళితభూషణరత్నమంజరీయోజితరథ్యాప్రపూజనంబు । కైలాసశైలసంకాశసౌధనివేశకౌముదీకవచితగగనతలము । విస్తీర్ణవిపణివిన్యస్తవస్తువ్రజ

తచర్యుఁ=విష్ణుదేవుని అర్చనము నేడిమేలైన నడవడిగలవానిని ॥౯౮॥ పురావృత్తంబు=పూర్వవృత్తాంతము. త్రిరావృత్తంబుగాఁ=మూఁడుతడవలుగా ॥౯౯॥ శీతాహార్య=హిమవత్పర్వతముయొక్క. అళిని=ఆఁడుతుమ్మెద. వికచ=వికసించిన. విశుద్ధ=స్వచ్ఛమయిన. ఆలానంబు=కట్టుకంబము. స్రోతోనిస్సృతి=ప్రవాహము వెడలుటకు ॥౧౦౦॥ ప్రాలేయ=మంచు. శుంభత్=వికసించుచున్న. సౌరభ్యము=పరిమళము. క్రోలఁ=అనుభవింప. తుష్టి=తృప్తి. హృత్క్రోడా...లాలిత్యముఁ=హృదయములోపలిభాగమయిన కమలముయొక్క మంచివాసనయొక్క విలాసమునందలి మనోజ్ఞతను. సితరోలంబంబు=తెల్లతుమ్మెద ॥౧౦౧॥ ఔదలఁ=తలమీఁద. నిర్వేద=మిక్కిలిపేదవాఁడు. పుష్కరాక్షుల=స్త్రీలయొక్క. పొంతఁ=సమీపమున. వర్షధరుఁడు=నపుంసకుఁడు. అలఁగు=జంకునట్టి. వాఁడిముమ్మొనల వేఁడియలుఁగుఁ=పదునుగల మూఁడు కొనలుగల తీక్ష్ణమయిన ఆయుధమును—త్రిశూలమును. ఓసరించెనేనిఁ=విడిచిపవత్తు[illegible]న ॥౧౦౨॥ ఆనందకాననంబునఁ=కాశియందు. నందకపాణి=విష్ణువు. ముక్తిప్రమద=మోక్షమనెడిస్త్రీ. తరళోపముఁడు=పతకమును బోలినవాఁడు ॥౧౦౩॥ శ్రీకరోదయ=సంపదను కలిగించునట్టి పుట్టుకగల. నాటిత=నటింపఁజేయఁబడిన. నాటనము=నటనముగలది. సమ్మర్ద=జనులఒరయికచేత. మంజరీ=గుత్తులతోడ. యోజిత=పొందింపఁబడిన. రథ్యా=పట్టణమునడిమిపెద్దబాట. సౌధ...గగనతలము=మేడలప్రకాశమనెడివెన్నెలచేతకవచముగలదిగాచేయఁబడిన (కప్పఁబడిన) ఆకాశప్రదేశముగలది. విపణి=

ప్రకటితరత్నగర్భాజఠరము । విపులపవమానతాండవవేపమాన । లాంఛనధ్వజపట్టపల్లవలలామ । మాలికరచితకశాకృత్యహేళిహయము । దీపితంబగుశ్రీకాశికాపురంబు ॥౧౦౩॥ చ॥ జలజపరాగరాగరససంగతమౌపరిఖాజలంబులో । పలఁ బ్రతిబింబితంబులగు బంగరుకోటకుఁబెట్టినట్టికో । మ్మలచెలువంబునం బురిగమారమణీమణియొప్పు రావియా । కులమొలనూలు వెట్టినసఁగోరికనుం గొనువారు మెచ్చఁగన్ ॥౧౦౪॥ క॥ పెరిగినత్రివిక్రమేశ్వరు । చరణతులాకోటి యతఁడుసంహృతదేహ । స్ఫురణుండగునపుడూడిన । కరణిం బురికోటయొప్పుఁగనకమయంబై ॥౧౦౫॥ చ॥ పరిఘనిజాశ్రయాంబుపరిపాటిఁదలిర్పఁబదాలువన్నెబం । గరువున నైనరాజగృహకల్పనకర్ణికగాఁగగంధసిం । ధురములు తేఁటులై మొరయఁబోరపుఁగొమ్మలు తేకులట్లుగా । ధరయనుకొల్నిలో మొలచుతామరపూవనఁగోటమీటగున్ ॥౧౦౬॥ క॥ పురిరాకొమరులకీర్త్యం । బరవాహినిభుజగపురికి బలువిడిఁజనియం । దిరవుకొనన్ నెడము చాలమి । మరలినతఱిబుగ్గలన నమరు సౌధంబుల్ ॥౧౦౭॥ ఉ॥ నాకనదీప్రదీప్తపులినంబుల నిచ్చలు నిక్కసన్మునుల్ । సైకతలింగపూజనము సల్పుతఱిఁ దవణించుతత్పతా । కాకలకింకిణీరవముఘంటలు మ్రోఁగుటధూపధూమముల్ । పైకొలుపన్ సమర్థగతిఁ బర్వెడు గుగ్గులుధూపధోరణిన్ ॥౧౦౮॥ చ॥ చదువులపుట్టినిండ్లు శమసంపదయిక్కలు పుణ్యలక్ష్మికిన్ । మొదలిదివాణముల్ సురసమూహముఁ నాఁకటిపంటలంచితా । భ్యుదయనిసర్గబంధువులు పోఁడతనంబుల తాణముల్ పురిన్ । బొదలెడి భూసురోత్తములభూరిపవిత్రశరీరవల్లరుల్ ॥౧౦౯॥ ఉ॥ పుట్టిననాటనుండియు సుబుణ్యులు నత్ఫలమొందునంతకున్ । బట్టినకార్యమీశ్వరుఁడు పట్టిననీనిదృఢప్రతిజ్ఞులే । పట్టునధర్మము ల్విడనిప్రాజ్ఞులు తజ్జ్ఞులపాలివేలుపుం । జెట్టులు పోరనైచుపదిసేయని

అంగడివీధి. విన్యస్త=ఉంచఁబడిన. రత్నగర్భాజఠరము=భూమియొక్క కడుపు (లోపలిభాగము) కలది. వేపమాన=చలింపఁజేయఁబడుచున్న. లాంఛన=గుఱుతైన. పట్టపల్లవలలామ. మాళి=సట్టుతోనైనపెక్కియు దవరచేత. కశాకృత్య=చబుకుపనిగల—చబుకుదెబ్బగల. హేళి=సూర్యునియొక్క ॥౧౦౪॥ పరాగరాగ=పుప్పొడివలని రంగుగల. పరిఖ=అగడ్త. కొమ్మల=కోటకొమ్మలయొక్క ॥౧౦౫॥ తులాకోటి=అందె. సంహృత=తగ్గింపఁబడిన. స్ఫురణుఁడు=ప్రకాశము గలవాఁడు ॥౧౦౬॥ పరిపాటి=క్రమము—మేర. బంగరువు=బంగారు. కర్ణిక=తామరపువ్వులోనిమిద్దె. గంధసింధురములు=మదపుటేనుఁగులు. మీటగున్=అతిశయించును ॥౧౦౭॥ అంబరవాహిని=ఆకాశగంగ. బలువిడిన్=మిక్కిలియాటోపముతో. ఇరవుకొనన్=ఉండుటకు ॥౧౦౮॥ నాకనదీ=స్వర్గంగయొక్క—ఆకాశగంగయొక్క. పులినంబులన్=ఇసుకదిబ్బలయందు. నిచ్చలు=ఎల్లప్పుడు. తవణించు=కలుగఁజేయునట్టి ॥౧౦౯॥ ఇక్కలు=స్థానములు. దివాణములు=కొలువుకూటములు—తావులు. నిసర్గ=సహజమైన. తాణములు=స్థానములు. వల్లరులు=తీఁగలు ॥౧౧౦॥ ఈని=ఇయ్యని—వదలని. ధర్మములు=పుణ్యములు; విండ్లు. తద్జ్ఞులపాలివేలుపుంజెట్టులు=తత్వజ్ఞులపాలిటి కల్పవృక్షములు—తత్వము తెలిసినవారు కోరినవానినెల్లను ఇచ్చువారు. పోరన్=యుద్ధమునందు. ఐచుపది సేయని=చేతులజోడించుకొని పాఱిపోని. వీటిరాసుతులు=పట్టణమునందలి

శూరులువీటిరాసుతుల్ ॥౧౧౦॥ తే॥ బలయురత్నాకరములుసంచులీఁగఁజేసి। పాదివినిధులెల్లఁగొనిసంచిమొదలుచేసి।బేరమాడెడుపాటియుదారలక్ష్మి। బచ్చులప్పురినున్నారుపెచ్చువెరిగి ॥ ౧౧౧ ॥ క ॥ హారవహాళీహీరమచ్యుత। చరణాబ్జమరంద ధారజాహ్నవిలోకే। శ్వరితమసోదరియానఁట। పురివెలమల భాగ్యమహిమపొగడఁగవశమే ॥ ౧౧౨ ॥ ఉ। భూమియునాకసంబుతమపాంకమునన్ బిగియించుతత్పురీ। పామజకోటియున్నతికిసర్వజగంబులఁగల్గునున్నతుల్। భూమముడిందివామనతఁబూనఁగదక్షిణదిక్కునేనుఁగున్। వామనమంచునాడఁదగవాతగవాడరుగాక భూజనుల్ ॥ ౧౧౩ ॥ చ ॥ కెరలకక్రమ్మరింపనడుగెంటనెనిల్చినొకింతనూకినన్। శరనిధులేడుదాఁటుమెయి చాఁచిచిప్పకున నుక్కుమీరిసం। గరమునగాయమైన పటిఁగాచుఁజలింపక తత్పురీహరుల్। హరిహయు మావు మున్ డిగినయంబుధిరేవునఁజొచ్చెనోసుమీ॥౧౧౪॥ ఉ ॥ సారథిఛాందసుండు బడిసాగదుచక్రయుగంబు ప్రాఁతపం। చారపుగుఱ్ఱముల్ రథియు శౌర్యమునందరమానిసాత్మవి। స్తారముఖండఖండములుతానఁటమాపరి యంచుఁదత్పురిం। దేరులునవ్వుశంకరునితేరిని కేతనకింకిణీధ్వనిన్ ॥ ౧౧౫ ॥ క ॥ వేటాఉతుకయలుగనరి। పాటనమొనరించుబాహుపాటవగరిమన్। మేటులగుపోటుమగల। వీటన్ విహరింతురుగ్రవిక్రములగుచున్ ॥ ౧౧౬॥ సీ ॥ మొలకచీఁకటి జలజలరాల్పఁగా రాదెనెఱులుమించినవీరికురులయందు। కెరలించియమృతంబు గిలకొట్టఁగా రా దెముద్దుచూపెడివీరిమోవులందు। పచ్చబంగారుకుప్పలుసేయఁగా రాదె గబ్బుమీరినవీరిగుబ్బలందు। పండువెన్నెలతేటఁబరిఢవింపఁగరాదెనగవుగులుకుడువీరిమొగములందు। నౌరకరవాఁడిచూపులయాఘళంబు। బాపురేభూరికటితటీభారమహిమ। చాఁగుమదమందగమనలక్షణములనఁగ। నేరుపుల

మింతురప్పురివారసతులు॥ ౧౧౭ ॥ సీ॥ నూరుతాహుతిరాలు నారికేళఫలాళినిడిసి జల్లించుపుండ్రేక్షురసము। చిలుకపోటులచేతఁజిరిఁగినసహకారఫలములఁదోరఁగెడి పచ్చితేనె। చిక్రోడదంష్ట్రిలచెక్కుసుగంధియనంటిపండ్లనుగాఱునవ్యసుధయఁ। బాకవేళారంభపరిపాటిఁదమయంతఁబగిలిన పనసక్రొంబండ్లబేస। మేకమైకాలువలుగట్టియేకహేలఁ। బఱవనందలిక్రియ్యాటపసిమితేటఁ। బండునవ్వీటిముక్కరుఁబసిఁడిగారు। సరసధాన్యంబుమంచిరాజనపుఁజేల॥ ౧౧౮ ॥ చ ॥ తెలతెలవాఱమెయ్యనరుదెంచి నిశాంత రతాంతతాంతలౌ। చెలువలకింపుగా మొలఁగి చెక్కులఁగూరినచూర్ణకుంతలా। వళిసరళంబుగాజడిసివాడినసెజ్జలమీఁదిపాత్రివిరుల్। దొలఁగఁ బ్రభాతవాయువులుదోఁచుఁ బురిం బరిచారికాకృతిన్ ॥ ౧౧౯ ॥ సీ ॥ ఏవంవిధఖ్యాతినెసఁగు శ్రీవారాణసీ పట్టణంబునసిద్ధతటిని। పొంతసిద్ధాశ్రమంబు ఘటించియందులోపాముద్రయును దానుబ్రభయుఁ దరణి। యనుభోలెఁ బాయనియ నుకూలదాంపత్యమునఁబొల్చి మునికోటి తనుభజింపఁ। దారకబ్రహ్మవిద్యారహస్యజ్ఞాతచుళుకితాంభోరాశికలశసూతి। బ్రహ్మనిభమూర్తి పెక్కుకల్పంబులుండి। విబుధయూథంబు ప్రార్థింపవింధ్యశిఖరి। విక్రమాటోపమడఁపనవ్వీడువెడలెఁ। బరవిపత్త్రీతికారతత్పరులుఘనులు ॥ ౧౨౦ ॥ తే ॥ అబ్ధితోఁగూడమునుగ్రోలునౌర్వవహ్ని। యుదరబిలముననొకచోటనుండియుండి। జటిలవరునకుఁగదూత్రిజకటకకటక। విరహతాపమిషంబున వెడలెనపుడు ॥ ౧౨౧ ॥ చ ॥ పుడిసిటఁబట్టెనేతపసిపొంగుపయోనిధినిల్వలానుజున్। గడుపునవేల్చెనేతపసి గాఢతపోనిధినయ్యగస్త్యసిన్।

బోడగనివింధ్యభూధరము పొంకముబింకము దక్కి నేలలో । నడఁగెబిలాంతరస్థలిభ
యాహతిఁజొచ్చు కుళీరమోయనన్ ॥ ౧౨౨ ॥ శా ॥ ఆవింధ్యాచలమట్లువంధ్యనిజ
గర్వారంభమైయుండ న । గ్గోవిందాభుఁడభంగురోదయనిధిం గొల్లాపురీలక్ష్మిర ।
క్షోవిద్వేషి భుజాంతరాళపదవీ శుద్ధాంతసైరంధ్రికన్ । సేవించెన్సుతియించె
నాగమకథా సిద్ధాంతశుద్ధోక్తులన్ ॥ ౧౨౩ ॥ క ॥ ఆపరమేశ్వరితనునా । జ్ఞాపింపఁ
గసామిమలకుషణ్ముఖపదసే । వాపరతఁజనియెనమ్ముని । లోపాముద్రయును శిష్య
లును సేవింపన్ ॥ ౧౨౪ ॥ వ ॥ ఇట్లు చనునవసరంబున ॥ ౧౨౫ ॥ సీ ॥ కొనలఁజు
ట్టినతీఁగె పెనచేఁ జమరవాల పరికరంబులఁ జుట్టుపట్టితిగిచి । కమ్మసంపెఁగలమొ
గ్గలనిరుగడ్డరాయు జేగురుఁదిరికలు చెంపఁబెట్టి । లేడికినోడియుశిలీముఖశ్రేణిచేమీలి
పూగుత్తులు రాలరువ్వి । కబళనత్వరమాణ కరటితుండములచేఁ గదళికాతరువులఁ
గాళ్లఁదాఁచి । నెఱికురులఁ జారునాసలు నబ్బరంపు । గుబ్బచన్నులఁ దొడల పె
క్కువయుఁ గలుగు । మృగవధాజీవ శుద్ధాంత మీననయన । లర్చనలుచేసి కొలిచిర
య్యాలుమగల ॥ ౧౨౬ ॥ వ ॥ ఇట్టులనుదినప్రయాణంబుల నమ్మిథునంబు కుంతల
దేశప్రాంతంబు గదిసిన ॥ ౧౨౭ ॥ క ॥ పంపాతరంగ రింఖణ । ఝంపా నంపా
త్యమాన జలకణరేఖా । సంపాతశీతలానిల । నంపదవొదలించెఁబరమశైవోత్తం
సున్ ॥ ౧౨౮ ॥ సీ ॥ నఖరాగ్రలూనాన నస్వేదకోరకం బర్ధకషాయ దృగంచలం
బు । ప్రబలనిశ్శ్వాస సౌరభతర్పిత మదాళిశోషితశ్రవణ శిరీషయుతము । దర్శిత

కొక్కయొడఁబాటువలనితాపముసైపముచేత ॥ ౧౨౨ ॥ పయోనిధిన్=సముద్రమును. వేల్చెన్=ఆ
హుతిగాఁజేసికానినో. పొడగని=చూచి. పొంకము=నిక్కయొక్క. బింకము—బిగువును. తక్కి=విడి
చి. కుళీరము=ఎండ్రకాయ ॥ ౧౨౩ ॥ వంధ్య=వ్యర్థమయిన. ఆరంభము=త్వరగలది. అభంగురోద
యనిధిన్=చెడనిమేలునకునునికిపట్టయినదానిని. రక్షోవిద్వేషిభుజాంతరాళ పదవీశుద్ధాంత సైరం
ధ్రికన్=రాక్షసులకు శత్రువైనవిష్ణుదేవునివక్షఃస్థలమార్గమునైడిఅంతఃపురమునకు కావలికత్తెను ॥
౧౨౪ ॥ ౧౨౫ ॥ ౧౨౬ ॥ కమ్మ=పరిమళముగల. జేగురుఁదిరికలు=ఎఱ్ఱనిజడలు. ఒడియు=ఆక
ర్షణచేయునట్టి. శిలీముఖ=బాణములయొక్క. కబళన=మ్రింగుటకు. త్వరమాణ=తొందరపడు
చున్న. కరటితుండములతోన్=ఏనుఁగుతొండములతోడ. తాఁచి=తన్ని. నెఱికురులు=వంకరగలత
లవెండ్రుకలు. చారునాసలు=ఒప్పిదములైనముక్కులు. నిబ్బరంపు=సడలని. పెక్కువ=ఆధిక్యము.
మృగవధాజీవశుద్ధాంతమీననయనలు=బోయలయంతఃపురస్త్రీలు ॥ ౧౨౭ ॥ మిథునము=దంపతులు ॥
౧౨౮ ॥ పంపా...నంపద=పంపానదియందలిఅలలయొక్కపొరలికలతోడిదూఁకుళ్లచేతచెదరిపడుచు
న్ననీటిచుక్కలవరుసల పాటువలనిచల్లగాలి. పొదలించెన్=సంతోషింపఁజేసెను. పరమశైవోత్తం
సున్=గొప్పవారైనశివభక్తులకుసిగబంతి (శ్రేష్ఠుఁడు) ఐనవానిని—అగస్త్యుని ॥ ౧౨౯ ॥ నఖరా
గ్రలూనాననస్వేదకోరకంబు=గోనగోటిచేత ఎగమీటఁబడినమొగమునందలి చెమటమొలకలుగలది.
అర్ధకషాయదృగంచలంబు=సగము ఎఱ్ఱవాఱినకనుఁగొనలుగలది. సౌరభతర్పితమదాళి=పరిమళము
చేతతృప్తిపొందింపఁబడిన తుమ్మెదలుగలది. శోషిత= వాడిన. శిరీష=దిరిసెనపువ్వుతోడ. దర్శి

తమధ్యవృత్తస్రస్తమృదునీవియప్రయత్నపయోధరాంబరంబు । సంతప్తశర్కరా స
హాపదన్యాసంబు నచలరజోధూమ లాలకంబు । సరణి తరుణతరుచ్ఛాయశమితఖే
ద । మలసమృదులాంగకంబు నైయరుగుదెంచు । నన్నిజపరిగ్రహముఁ గూర్మినాద
రించి । పలుకువింధ్యాద్రి నిర్బంధబాంధవుండు ॥ ౧౨౯ ॥ ను ॥ వనితాచూచితెమాల్యవం
తముఁ బ్రభావంతంబునానామణీ । జనకోదంచితసానుకాంతమమరుత్సంపూర్ణచం
ద్రాననా । జనకేళీపదచంద్రకాంతమునభస్సంబాధకృత్కూటవ । ర్ధనదుర్దాంతము
సర్వపర్వతథాప్రాగ్వర్ణితోదంతమున్ ॥ ౧౩౦ ॥ సీ ॥ ఇవెయూపవృతశాఖులివెలూన
ముఖదర్భసందర్భవేశంతసైకతంబు । లివెశబ్దసహమృగయువయుగంబులువీరెచలకాక
పక్షమస్తకులుబ్రహ్మ । చారులుఁజాహూమసౌరభేయీతర్ణకములనీడలనిల్చికాచియు
న్న । వారుసామోదితస్వరసంశయమునొందిచిలుకకోయిలనిదెతెలియనడిగె । భసలక
లభకులాస్పృష్టకుసుమవివర । మసృణమకరందమయమైనమావిమోక । కిసలయచ్ఛవిపు
నరుక్తిననలుమనలు । ఋషులచెంగావివలువందునిందువదన ॥ ౧౩౧ ॥ క ॥ నిర్ధూ
తపాతకములుహా । విర్ధూమలతాగ్ర లాస్య విలసనశిఖలో । ధూర్ధరములు నిజభజన
వి । వర్ధితసుకృతంబు లిచటివాయువు లబలా ॥ ౧౩౨ ॥ ఉ ॥ ఓలలితాంగి యింపు
సుఖముంకు మృకండుకణాదగాధివా । ధూలముఖాతిరిక్తచరితుండు మతంగమహా

తే=చూపఁబడిన. వృత్త=వట్రువైన. స్రస్త=జాఱిన. నీవి=పోకముడిగలది. పయోధరాంబరంబు=
పొమ్ములమీఁదివస్త్రముగలది—పైఁటగలది. సంతప్త...న్యాసంబు=కాలినగులకరాలకునోర్వనియడు
గుపెట్టుటగలది—ఎండచేత కాలినగులకరాలపైఅడుగుపెట్టఁజాలకయుఅడుగుపెట్టుచున్నదిఅనుట.
అచల...కంబు=కొండయందలిదుమ్ము చేతనలుపుమించఁగలసినయొఱుపువన్నెగలముంగురులుగలది.
సరణి=మార్గమునందలి. తరుణ=లేఁతయైన. శమితఖేదము=అణఁపఁబడినబడలికగలది. అలసమృ
దులాంగకంబు=బడలికమెత్తనిదేహముగలది. నిజపరిగ్రహముగ్=తనభార్యను. వింధ్యాద్రినిర్బంధ
బాంధవుండు=అగస్త్యుఁడు ॥ ౧౩౦ ॥ ప్రభావంతంబు=ప్రకాశముగలది. నానా...తము=అనేక
ములయినరత్నములకుపుట్టుచోట్లయిమొప్పునట్టి చఱియలచేత మనోజ్ఞమయినది. మరు...కాంత
ము=దేవతాస్త్రీలకుక్రీడాస్థానములైన చంద్రకాంత పురాళ్లగలది. నభ...దుర్దాంతము= ఆకాశ
మును ఒరయుచున్న శిఖరములుపెరుగుటచేతఅణఁపరానిది. ప్రాగ్వర్ణితోదంతము= ముందెన్నఁబ
డినవృత్తాంతముగలది ॥ ౧౩౧ ॥ యూపవృతశాఖులు=యూపస్తంభములచేత ఆవరింపఁబడినవృక్ష
ములు. లూన=కోయఁబడిన. సందర్భ=కూడికగల. వేశంతసైకతంబులు=కొంచెపునీటిపడియలవెంబడి
యిసుకదిబ్బలు. సహ=సహించునట్టి. కాకపక్ష=పిల్లజుట్లతోడి. సౌరభేయీతర్ణకములన్=ఆవులలేఁ
గదూడలను. సామోదిత=సామవేదమువలనఁబుట్టిన. భసల...మయము= కొదమతుమ్మెదలసమూహ
ముచేతతాఁకఁబడనిపువ్వులసమూదాయమువలనిపొలుఁగులుదేఱుచున్న తేనెవికారముగలది. మావి
మోక=మామిడిమొలక. కిసలయచ్ఛవి=చిగుళ్లకాంతి. పునరుక్తిన్=యిబ్బడించుటచేత. అనలుమన
లున్=బురదగొనును— అతిశయించును. ఇందువదన=చంద్రునివంటిముఖముకలదానా ॥ ౧౩౨ ॥ ని
ర్ధూత=బొత్తిగాతొలఁగింపఁబడిన. హావిర్ధూమ=హోమపుపొగయనైడి. లాస్యవిలసన=నాట్యపుచ
తురత్వమున. ధూర్ధరములు=భారమునువహించినవి. నిజభజన=తమ్ముసేవించుటచేత ॥ ౧౩౩ ॥ అతి
రిక్త=మించిన. నిష్కాళికగళుండు=నల్లఁదనములేని మెడగలవాఁడు. నిర్యుపతిగాత్రుఁడు=ఆఁకు

తపస్విని! పాకశిఖఖండు నిర్యువతిగాత్రుఁడు నిర్నిటలేక్షణుండుని । నిర్వ్యాళవిభూషణుండు నగునంబరకేశుఁ డనంగఁ బెంపగుర్ ॥ ౧౩౩ ॥ తే ॥ శ్యామ ధామాసితప్రభ నీమహత్త్వ । నాశ్రమంబొప్పు నీయద్రి యంతికమున । వలుదయై మించు నప్పంటవలఁతి నెలఁత । చంటి కడనంటు మృగనాభి చర్చవోలె ॥ ౧౩౪ ॥ ఉ ॥ భూరితరాభ్రవిభ్రమము పుష్కర రమ్యకరంబు దానల । క్ష్మీరుచిరంబు సత్త్వగుణకీర్తితమూర్తియు వాలిసాలసం । హారవిహార కారణము నౌరఘుకుంజరభర్త మున్న సం । చారమొనర్చె నీయచల సానుతలంబున నంబుజాననా ॥ ౧౩౫ ॥ సీ ॥ పద్మినీపద్మాతపత్రంబు శిథిలపత్రాగ్రమై రాయంచ యాశ్రయించెఁ । దాలుస్రవత్ఫేన జాలంబుతో ఘోణిపంచల రొంపిగలంచియాడె । దూరోద్గమద్దావధూమమంబుదబుద్ధి నెమ్మిలోపొదనుండి నిక్కిచూచె । జఠరస్థజలము నాసానాళమునఁ బీల్చి సామజంబిరుప్రక్కఁ జల్లుకొనియె । సరసిపైనీరు సలసలదెరలె విపిన । సకలవీథులు నిర్మృగోచ్చయములయ్యె । మట్టమధ్యాహ్నమిది సుధామధురవాణి । యస్త్ర మిచ్చోఁ బథశ్రమ మపనయింప ॥ ౧౩౬ ॥ వ ॥ అనుచు సభార్యుండై వింధ్యాహార్య స్తంభయితృ సంభృతానురాగంబున నిగిడిచని ॥ ౧౩౭ ॥ క ॥ నటనోద్భటుఁడైన మహా । నటునిజటాజూటమురిలి నందొరఁగుమరుత్కటకనదియిదియనుచుఁ జని । యటఁగనియెం దుంగభద్ర నఘముఖముద్రన్ ॥ ౧౩౮ ॥ శా ॥ గంగా సంగమ మిచ్చగించు నెమదిన్

యువతి రూపు (అర్ధ) శరీరమునందు లేనివాఁడు. నిర్నిటలేక్షణుండు=నొసటికన్ను లేనివాఁడు. నిర్వ్యాళవిభూషణుండు=పాములసొమ్ములు లేనివాఁడు. అంబరకేశుఁడు=శివుఁడు ॥ ౧౩౪ ॥ అసితప్రభ=నల్లని కాంతి. అంతికమునన్=సమీపమునందు. వలుద=పెద్దది. పంటవలఁతి=భూమి. చర్చ=పూఁత ॥ ౧౩౫ ॥ భూరితరాభ్రవిభ్రమము=మిక్కిలి యెత్తైన మబ్బుయొక్క విలాసము. పుష్కర=తెల్లదామర; తొండముయొక్క కొన. దానలక్ష్మీ=ఈవికలిమి; చెక్కిటిమదము కలిమి. వాలిసాలసంహారవిహారకారణము=వాలియొక్కయు ఏడుచెట్లయొక్కయు చంపుటయనెడు వినోదసంచారమునకు హేతువైనది. వాలి=క్రొమ్ముగ్గి—వూని. సాల=వృక్షములను. సంహార=నాశముచేయునట్టి. విహార=వినోదసంచారమునకు. కారణము=హేతువు. రఘుకుంజరభర్త=రఘువంశశ్రేష్ఠుఁడైన శ్రీరాముఁడు. రఘువంశస్థుఁడైనయేనుఁగులరాజు. సాను=చఱియ ॥ ౧౩౬ ॥ పద్మినీపద్మాతపత్రంబు=తామరతీఁగయందలి కమలము అనెడి గొడుగును. శిథిలపత్రాగ్రము=తూఁట్లువడిన రెక్కకొనలుగలది. తాలుస్రవత్ఫేనజాలంబుతోన్=దవుడలనుండి కారుచున్న నురుఁగు తెట్టెలతో. ఘోణి=పంది. దూరోద్గమద్దావధూమము=దూరమునందెగసిన కార్చిచ్చుపొగ. అంబుదబుద్ధిన్=మేఘమనెడి తలఁపుచేత. నెమ్మి=నెమలి. లోపొద=పొదలోపలిభాగము. జఠరస్థ=కడుపునందుండెడి. నాసానాళమునన్=ముక్కుగొట్టము నుండి. సామజంబు=ఏనుఁగు. సరసి=సరస్సు. తెరలెన్=తెర్లెను=ఉడికెను. నిర్మృగోచ్చయములు=మృగసమూహములు లేనివి. పథశ్రమము=త్రోవనడచుటవలని బడలికను. అపనయింపన్=పోఁగొట్టుకొనను ॥ ౧౩౭ ॥ ౧౩౮ ॥ నటనోద్భటుఁడు=నాట్యముచేయుటయందు హెచ్చినవాఁడు. మహానటుని=శివునియొక్క. ఉరిలిన్=వీడినను. తొరఁగు=స్రవించునట్టి. మరుత్కటకనది=ఆకాశగంగ. అఘముఖముద్రన్=పాపములముఖములకు ముద్రయైనదానిని—పాపములను తలయెత్తనీయనిదానిని

గావేరిదేవేరిగా । సంగీకారమొనర్చు నేయమునతో నానందమున్ బొందు నే । రంగత్తుంగ తరంగ హస్తముల నారత్నాకరేంద్రుండునీ । యంగంబంటి సుఖించు నేని గుణభద్రా తుంగభద్రానదీ ॥ ౧౩౯ ॥ క ॥ ఓపును భూపరిధింగల । యాపగల విబాహ్యతాప మాఁపంగనీవే । యోపుదుగా యంతర్గత । తాపత్రయ మడఁప నోయుదన్వన్మహిళా ॥ ౧౪౦ ॥ చ ॥ అనికొనియాడి యన్నది మహానియమంబునఁదీర్థమాడి బో । రన భవరోగజాడ్యములు గ్రాఁగఁ దమజ్జ్వలకర్బురాబ్జగం । ధనిచితమారసౌషధము ద్రావి తటస్థితపూజ్యపూజనం । బునడపెఁ గాశికా విరహభూరివిషాదము పాదమొందఁగన్ ॥ ౧౪౧ ॥ వ ॥ ఇవ్విధంబునఁ ద్రిభువన పవిత్రీకరణ సమర్థ చరిత్రంబగు నయ్యుదధికళత్రంబున ససతీచ్ఛాత్రుండై యంచిత కృత్యంబులాచరించి నీవారముష్టిం బంచవారంబులుండి తద్వారిపూరంబు వినిర్గమించి మించుఁబోఁడియునుం దాసును బంచాక్షరీ గుహాహర్యక్షంబగు విరూపాక్షు నుక్షధ్వజు దాక్షాయణీవిభు వలక్షమయూఖ రేఖామకుటు భృకుటి మాత్ర విద్రావిత పురనిశాటు హేమకూటనివాసు వాసుకివలయు వలయుతెఱంగునం బ్రస్తుతించి సమస్తకలుష నిరసనలలితమూర్తియై చనిచని ముందట నమందమణికందళ దంతురంబయి

ని ॥ ౧౩౯ ॥ దేవేరిగాన్=పట్టపుదేవిగా. రంగత్తుంగతరంగహస్తములన్=చలించుచున్న యున్నతములయిన అలలనెడిచేతులతో. రత్నాకరేంద్రుఁడు=సముద్రరాజు. గుణభద్రా=మంచిగుణములచేత మేలైనదానా ॥ ౧౪౦ ॥ భూపరిధిన్=భూమండలమునందు. ఆపగలవి=నదులు. బాహ్యతాపము=బయటికాఁకను. ఆఁపంగన్=అణఁపను. అంతర్గత=లోపలఁబొందియుండెడి. ఉదన్వన్మహిళా=సముద్రునియిల్లాలా ॥ ౧౪౧ ॥ తీర్థమాడి=స్నానముచేసి. బోరనన్=శీఘ్రముగ. భవరోగజాడ్యములు=జన్మములనెడి వ్యాధులవలని జడత్వములు. గ్రాఁగన్=కాలిపోఁగా. తమజ్జ్వలకర్బురాబ్జగంధనిచితము=ఆనదియందలి ప్రకాశించునట్టి బంగారుకమలములవాసనచేత అతిశయిల్లినది. రసౌషధమున్=జలరూపమయిన మందును. తటస్థిత=గట్టునందుండెడి. కాశికావిరహభూరివిషాదము=కాశీపట్టణమును విడుచుటవలని అత్యంతమయిన మనస్తాపము. పాదము=నాశము ॥ ౧౪౨ ॥ త్రిభువనపవిత్రీకరణసమర్థచరిత్రంబు=స్వర్గమర్త్యపాతాళములనెడి మూఁడులోకములను పావనములనుగాఁ జేయఁజాలిన ప్రవర్తనముగలది. అయ్యుదధికళత్రంబునన్=ఆసముద్రునిభార్యయందు—నదియందు. ససతీచ్ఛాత్రుండు=పెండ్లాముతోను శిష్యులతోను గూడినవాఁడు. అంచిత=ఒప్పిదములయిన—ముఖ్యములయిన. నీవారముష్టిన్=పిడికెఁడు నివ్వరిధాన్యము నాహారముగాఁ జేసికొనుటచేత. పంచవారంబులు=అయిదువారములు—నలువదిదినములు. తద్వారిపూరంబు=అందలిజలప్రవాహమును. వినిర్గమించి=దాఁటి. మించుఁబోఁడియున్—పెండ్లామును. పంచాక్షరీగుహాహర్యక్షంబు=పంచాక్షరీమంత్రము అనెడి గుహయందలి సింహము. ఉక్షధ్వజున్=వృషభకేతనముగలవానిని. దాక్షాయణీవిభున్=దక్షునికూఁతురి మగనిని. వలక్షమయూఖరేఖామకుటున్=చంద్రరేఖ కిరీటముగాఁగలవానిని. భృకుటిమాత్రవిద్రావితపురనిశాటున్=బొమముడిమాత్రముచేత నేపరుగెత్తింపఁబడిన త్రిపురాసురులు గలవానిని. వాసుకివలయున్=సర్పరాజు చేతికడియముగాఁగలవానిని. ప్రస్తుతించి=పొగడి. సమస్తకలుషనిరసనలలితమూర్తి=ఎల్లపాపములను తొలఁగించుకొనుటచేత మనోహరమయిన యాకృతిగలవాఁడు. అమందమణికందళదంతురము=తక్కువ

మహీయుండవగమన కేళీకందుకంబునుంబోలె నుత్తాలంబగు స్వామిశైలంబు నధిరోహణంబు చేసి యక్కుధరమ్మునందు ॥ ౧౪౨ ॥ క ॥ షణ్ముఖు శిఖిసంతప్తహి । రణ్మయనిభవర్ణుఁ గేకిరాడ్ధ్వజుఁ గొలిచెన్ । షాణ్మాతురుఁ దపసితురా । షాణ్ముఖసుఖదప్రభావు సతియుండానున్ ॥ ౧౪౩ ॥ క ॥ కొలిచినుతించెం గ్రౌంచా । చలవిదళననిపుణబాహుపారుఁ గుమారున్ । గలశసుతుండుం బలుకుల । మొలకలుపుష్పోపహారములు చెలువొనఁగన్ ॥ ౧౪౪ ॥ సీ ॥ కావుకావనుట రక్కసులమూఁకనె కాని సనిచెనీమెడ సింహనాదవిహృతి । పొత్తులు తొలువేలుపుల గంట్లనే కాని హత్తెనీ మేన వజ్రాంగిజోడు । వసవల్లు దైత్యులవ్రయ్యగుండెనె కాఁకనిసుఁగప్పె వీరచందనపుఁదావి । యంగుళీచర్వణం బసురులందునె కాని గెలుపుచిందము మోవి నిలిచెనీకు । నీవు తలమూవివీడని నిసువువయసు । నాఁడె జేజేలదళవాయి నాయఁకరవుఁ । బట్టమునసిల్చి తారకుఁ గిట్టి ప్రౌఢ । తరరణక్రీడ యొనరించుత అతిమహాత్మ ॥ ౧౪౫ ॥ ఆ ॥ అహితగోత్ర హృద్వ్యథారోప కృతినీదు । శక్తికుగ్రబాహు శక్తికిఁ దగు । ఘనవివృద్ధిఁ బేర్చి గర్వించుటలు నీమ । శిఖికిసత్ప్రతాప శిఖికినమరు ॥ ౧౪౬ ॥ వ ॥ అనియమ్మునికులచక్రవర్తి వెండియుం గార్తికేయుం డాశ్రితార్తిహరుండనియును శరవణభవుండు

కానిరత్నపు మొలకలచేత మిట్టవల్లమయినది. మందగమన=స్త్రీయొక్క. కేళీకందుకము=ఆటచెండు. ఉత్తాలంబు=పొడుపైనది. అధిరోహణంబుచేసి=ఎక్కి. అక్కుధరమ్మునందున్=ఆకొండయందు ॥ ౧౪౨ ॥ శిఖిసంతప్తహిరణ్మయనిభవర్ణున్=అగ్నియందు పుటము వేయఁబడిన బంగారు వికారమునుబోలిన దేహచ్ఛాయగలవానిని. కేకిరాడ్ధ్వజున్=నెమలిరాజు (గుఱుతు) టెక్కెమునందుఁగలవానిని. షాణ్మాతురున్=ఆర్గురుతల్లులుగలవానిని. తపసితురాషాణ్ముఖసుఖదప్రభావున్=మునులు దేవేంద్రుఁడు మొదలగువారికి సుఖము నిచ్చునట్టి మహిమగలవానిని ॥ ౧౪౩ ॥ విదళన=భేదించుటయందు. నిపుణ=సమర్థమయిన. పలుకులమొలకలు=మృదువులైన చిన్నిమాటలు. పుష్పోపహారములు=పువ్వులకానుకలు. చెలువు=అందము ॥ ౧౪౪ ॥ మూఁక=సేన. సనిచెన్=అతిశయించెను. విహృతి=విహారము. పొత్తులు=పొత్తిగుడ్డలు. తొలువేలుపులగంట్లనే=రాక్షసులగాయములందే. హత్తెన్=అంటెను. వజ్రాంగిజోడు=వజ్రమయమయిన కవచము. వసవల్లు=వసకంపు. వ్రయ్యు=ఛేదిల్లు=వగులు. అంగుళీచర్వణంబు=వ్రేళ్లనములుట. గెలుపుచిందము=జయశంఖము. తలమూవి=తలనుగప్పినమూవి. నిసువువయసు=శిశుప్రాయము. జేజేలదళవాయినాయఁకరవుఁ బట్టమునన్=దేవతలసేనానాయకులకు నాయకుఁడగునట్టి పట్టమును గట్టుకొనుటయందు. కిట్టి=సమీపించి. ప్రౌఢతరరణక్రీడ=మిక్కిలి నేర్పుగల యుద్ధమనెడియాట ॥ ౧౪౫ ॥ అహితగోత్రహృద్వ్యథారోపకృతి=శత్రువంశము యొక్క మనోవ్యథను కలుగఁజేయునట్టిపని (లేక) శత్రురూపమయిన కొండయొక్క మనోవ్యథను చేయునట్టి బాణవ్యాపారము. ఘనవివృద్ధిన్=మేఘములయొక్క విశేషవృద్ధిచేత; అధికమయిన పెరుగుటచేత. పేర్చి=విజృంభించి. శిఖికిన్=నెమలికిని. సత్ప్రతాపశిఖికిన్=మంచిప్రతాపమనెడి అగ్నికిని ॥ ౧౪౬ ॥ మునికులచక్రవర్తి=మునుల సమూహమునందు శ్రేష్ఠుఁడు. కార్తికేయుఁడు=కృత్తికలకొడుకు. ఆశ్రితార్తిహరుండు=ఆశ్రయించినవారి బాధను హరించువాఁడు. శరవణభవుండు=రెల్లుగంటయందుఁ బుట్టినవాఁడు. ప్రవణుండు=ఆసక్తుఁడు. మందా

పరమపురుషార్థ ప్రవణుండనియును మహాసేనుండు దీనజనమందారుండనియును శశ్వద్బాలుండు కృపావిశాలుం డనియును షడాననుండు కీడువలనం బాచిప్రోచుప్రోడయనియును నీలదంష్ట్రుండు జయశ్రీలాభంబులకు మూలంబనియును గాంగేయుండు పెన్నిధానంబనియును కుక్కుటధ్వజుండు మ్రొక్కుటకుం దగినవేల్పనియును బ్రహ్మగర్భుండు నిర్భరబ్రహ్మవిద్యోపదేశ దేశికుండనియును విశాఖుండు కుశాగ్రబుద్ధి యనియును సుబ్రహ్మణ్యుం డదభ్రగుణరత్నఖనియనియును శిఖివాహనుండు సాధుసఖుండనియును పార్వతీనందనుండు సచ్చిదానందుం డనియును బాహులేయుండు మోహమహీధరవ్యూహమేఘవాహనుం డనియును తారకారాతి యకారణసుకృతియనియును శక్తిధరుండు భుక్తిముక్తికరుండనియును స్వామి యోగక్షేమభూమియనియును స్కందుండు జగత్సందోహావనపరిస్పందుండనియును క్రౌంచదారణుండు పంచవదనాపరావతారుండనియును గుహుండు నిరవగ్రహశుభావహుం డనియును గుమారుం డమరచమూసముద్ధరణనిర్వికారుండనియును షాణ్మాతురుండు తురాషాణ్ముఖసుఖప్రదుండనియును బ్రముదరసనిమగ్నమనస్కుండై యగ్నిభవుం బ్రణుతించి యసాదంబగు తదీయప్రసాదంబు వడసి కతిపయ దివసంబు లుచితగతిం గడపి తద్విరచితమహాస్కాంద గ్రంథసందర్భంబునం బూర్వభాగంబు విని తదాశయావబోధసుధాధునీ వినిమజ్జనంబునం గాశీవియోగ

రుండు=కల్పవృక్షమయినవాఁడు. శశ్వద్బాలుండు=సదాబాలుఁడు అగువాఁడు. కృపావిశాలుఁడు=విశేషకృపగలవాఁడు. జయశ్రీలాభంబులకున్=గెలుపు కలుములవచ్చుబడికి. మూలంబు=కారణమయినవాఁడు. గాంగేయుండు=గంగకొడుకు. పెన్నిధానంబు=పెద్దనిధి. నిర్భర=నిండైన. దేశికుఁడు=గురువు. అదభ్రగుణరత్నఖని=శ్రేష్ఠములయిన గుణములనెడి రత్నములకుగని. సచ్చిదానందుఁడు=చెడనిజ్ఞానమును సంతోషమును గలవాఁడు. బాహులేయుఁడు=అనేకులకు కొడుకు. మోహమహీధరవ్యూహమేఘవాహనుఁడు=అజ్ఞానమనెడి కొండలసమూహమునకు ఇంద్రుఁడు. సుకృతి=సత్కార్యములు గలవాఁడు. భుక్తిముక్తికరుఁడు=భోగమోక్షములను కలుగఁజేయువాఁడు. యోగక్షేమభూమి=అపూర్వవస్తువులను పొందుటకును మేలునకును స్థానమయినవాఁడు. జగత్సందోహావనపరిస్పందుఁడు=లోకసమూహమును రక్షించుటయందు చలింపనివాఁడు. క్రౌంచదారణుండు=క్రౌంచపర్వతమును భేదించినవాఁడు. పంచవదన=శివునియొక్క. నిరవగ్రహశుభావహుఁడు=అడ్డులేక శుభములనిచ్చువాఁడు. అమరచమూసముద్ధరణనిర్వికారుఁడు=దేవతలదండును ఉద్ధరించుటయందు వికారము పొందనివాఁడు. తురాషాణ్ముఖసుఖప్రదుఁడు=ఇంద్రుఁడు మొదలగువారికి సుఖము నిచ్చువాఁడు. ప్రముదరసనిమగ్నమనస్కుండు=సంతోషరసమునందు మునిఁగిన మనస్సు గలవాఁడు — మిక్కిలి సంతోషించినవాఁడు. అసాదంబు=నాశములేనిది. ప్రసాదంబు=అనుగ్రహము. కతిపయదివసంబులు=కొన్నిదినములు. తద్విరచిత=అతనిచేత చేయఁబడిన. సందర్భంబునన్=రచనయందు—పూర్వనందు. తదా...మజ్జనంబునన్=దానియర్థము తెలియుటయనెడి అమృతనదియందు మునుఁ

జనిత క్లేశంబు దీసివైచి యందలి యుత్తరభాగంబున ॥ ౧౪౭ ॥ సీ ॥ మిన్నేటిపా
టియుఁ బెన్నయున్నతియు విపాశవాసియుఁ జంద్రభాగచేగ । యనుశరావతిభూతి
యును వేత్రవతిచరిత్రము బాహుదయుదారతయును గృష్ణ । వేణియగణ్యాభివృద్ధి
యుఁ గావేరిఠీవియుఁ గపిశలీలావిభవము । వంజీర మంజువార్వైభవంబును భవనా
శని క్లేశనిర్నామకృతియుఁ । దుంగభద్రప్రసంగ ముత్తుంగభద్రరాజి రాజిల్లు గౌతమి
యోజమఱియు । వార్త కెక్కిన తీర్థప్రవర్తనములు । స్వామి వినిపించె వింధ్యసం
స్తంభయితకు ॥ ౧౪౮ ॥ క ॥ ఆకుంభజుతో మఱియుం । గేకిధ్వజుఁ డనియె మౌనికుం
జర వినుమిం । కేకథ విని యెదు సకలము । నీకెఱిఁగించితి నెకాధునీచరితంబుల్ ॥ ౧౪౯ ॥
క ॥ ఈగంగాదికతీర్థము । లీఁగంగా నీవుదమ నమిద్ధాంబువులన్ । దోఁగెదు వా
రలగన గన । గ్రాఁగెదు నంగారసింధుకల్లోలములన్ ॥ ౧౫౦ ॥ క ॥ వివిధక్షేత్ర చరి
త్రలు । వివిధసుపర్వానుభావ విలసనములు దీ । ర్ఘవిశేషశ్రవణముతఱిఁ । జెవికింజవి
యొసఁగనే విశిష్టవిచారా ॥ ౧౫౧ ॥ చ ॥ అనుడు నగస్త్యుఁ డిట్లనియె హైమవతీసు
తుతోడఁ దోడిన । స్మనుల లరంగ నోయనఘ మూర్తి సమస్తముఁ గ్రిందు చేసి మిం ।
చిన బలువేల్పుఁ దీర్థమును క్షేత్రము నొక్కెడఁ గూడియుండెనే । నిని రుపమాదృతిం
దెలిపి నీవు మముం గరుణింపఁ గాఁదగున్ ॥ ౧౫౨ ॥ క ॥ అనిపలుకు కలశభవముఖ ।
మునిజనముల ప్రశ్న వాక్యములు విని పురభి । త్తనయుఁడు తత్త్రివిధము నొ । క్క
నెలం గుమి గూడియుండుకిఁ గనఁజాలమికిన్ ॥ ౧౫౩ ॥ వ ॥ ముహూర్తమాత్రవిచారడో
లారూఢనిజస్వాంతుండై యా యాశ్రమవిశ్రాంతులం గూర్చి యిట్లనియె ॥ ౧౫౪ ॥
క ॥ పత్త్రిత్రితయము నొకచో । భూతలమున మేళవించి పొఁగడొందుటమ । చ్చేతోగతి

గుటచేత — ఆపురాణకథను వినుటయందలి యాసచేత. క్లేశంబు = దుఃఖమును ॥ ౧౪౮ ॥ మి
న్నేటిపాటి = ఆకాశగంగయొక్క గొలఁది. ఉన్నతి = గౌరవము. వాసి = మేలిమి. చేగ = సత్త్వ. భూతి
= సంపద. ఉదారత = ఘనత. అగణ్యాభివృద్ధి = ఎన్నరాని పెంపు. ఠీవి = బాగు. లీలావిభవము = విలా
సవంపద. వార్వైభవంబు = జలసమృద్ధి. క్లేశనిర్నామకృతి = క్లేశము పేరులేకుండఁ జేయుట. ప్రసంగ
ము = ప్రస్తావము. ఉత్తుంగభద్రరాజిన్ = అధికమైన శుభములవరుసను. ఓజ = విధము. వార్తకున్ = ప్ర
సిద్ధికి. తీర్థప్రవర్తనములు = తీర్థముల చరిత్రములు. సంస్తంభయితకున్ — అణఁచినవానికి ॥ ౧౪౯ ॥ కే
కిధ్వజుఁడు = కుమారస్వామి. మౌనికుంజర = మునిశ్రేష్ఠుఁడా. ధునీచరితంబులు = నదుల చరిత్రములు ॥
౧౫౦ ॥ ఈఁగంగా నీవు = మునుఁగ నీయవు. నమిద్ధాంబువులన్ = మిక్కిలి శ్లాఘ్యములయిన జలముల
యందు. తోఁగెదు = మునిఁగెదు. క్రాఁగెదు = మండెదు. అంగారసింధుకల్లోలములన్ = నిప్పుతే
టి పెద్ద అలలయందు ॥ ౧౫౧ ॥ సుపర్వ = దేవతలయొక్క. శ్రవణముతఱిన్ = వినునప్పుడు. చవి
= రుచి. విశిష్ట = విశేషముయిన ॥ ౧౫౨ ॥ హైమవతి = పార్వతి. అలరంగన్ = సంతోషింపఁగా.
క్రిందుచేసి = తక్కువపఱిచి. నిరుపమాదృతిన్ = సాటిలేని ఆదరణముచేత ॥ ౧౫౩ ॥ పురభిత్తనయుఁ
డు = శివునికొడుకు. నెలన్ = నెలవునందు = స్థానమునందు ॥ ౧౫౪ ॥ విచారడోలారూఢనిజస్వాంతుఁ
డు = ఆలోచనయనెడి యుయ్యాలయందెక్కియున్న తనమనసుగలవాఁడు — ఆలోచనచేత చలించి
నమనసుగలవాఁడు. ఆశ్రమవిశ్రాంతులన్ = మునులను ॥ ౧౫౫ ॥ మేళవించి = కూడి. చేతోగతిన్ =

దోఁపమనము । పేశావృతి ముకురకుక్షి నిభమను బోలెన్ ॥ ౧౫౫ ॥ తే ॥ చిత్త
మాశ్చర్యరసమునఁ జొత్తిలంగఁ । జేయు నీప్రశ్న మక్షికాక్షేయుచేత । నిందుధరుచేత
హరుచేత నెఱుఁగవలయు । రంతు పోదము మును లార రజతగిరికి ॥ ౧౫౬ ॥ క ॥ పొడ
మిన సందేహంబుల । జడిసీన మందేహులం బ్రసన్నులఁ జేయన్ । మృడునకుఁ బని
గావున మన । మడిగిన యర్థంబు నతఁ డయాదేశించున్ ॥ ౧౫౭ ॥ క ॥ అనికృతనిశ్చయమ
తిప । న్మునులం గొని రజతశైలమున కేగఁ దలం । చిన గుహుఁ బొఁగడెడు క్రియ బో । ర
న మ్రోసెఁ బ్రయాణభేరి ప్రసభారభటిన్ ॥ ౧౫౮ ॥ ఉ ॥ ఆసమయంబునన్ ధృత
నిజాయుధులా ధృత భూషణుల్ మహో । ల్లాసలసన్ముఖుల్ వివిధలాంఛనలక్షితు
లాసురాన్వయ । త్రాసకరుల్ విమానగులు దైవతవీరులు తారకారిపె । న్మోసల
మ్రోలనిల్చిరొక ముప్పదికోటులు మూడుకోటులున్ ॥ ౧౫౯ ॥ మ ॥ పనితప్రక్రియ
నద్దెఱంగు లెసఁగన్ బ్రస్థాననైపథ్యశో । భనముం గైకొని బ్రహ్మగర్భుఁడు వహాత్ప
ల్యాణకల్యాణమై । ఘనగర్జన్ సకిలించు వాపురము నెక్కెం బోవుచోఁ బర్వె సం । జనితా
శాకరికర్ణసంజ్వర భరాంచత్కంచుకీధ్వానముల్ ॥ ౧౬౦ ॥ సీ ॥ అటుమెచ్చి బ
లారియోఁ గొనుమరుత్ఫలమిదియన బర్హభారమమర । హరుఁ గుత్తుకనకాక శిరసునఁ
బోలఁ దాల్చిన జటాచ్ఛటలీల శిఖ వెలుంగ । క్షితిశిరోభూషావిశేష నిర్మితికిఁ బాల్పడుప
డియచ్చులట్ల మగులు దగ । ధాతృవాహాముభుక్తి దానభ్యసింపబిసము ద్రింగు భంగి దష్ట

మనోమార్గమునందు — మనస్సునందు. నము పేశావృతిముకురకుక్షిన్ = మూడిన కప్పడుగల అద్దము
లోపలిభాగమునందు ॥ ౧౫౬ ॥ జొత్తిలంగన్ = రాగిల్లఁగా — అనురాగమును పొందఁగా. అక్షి
కాక్షేయుచేతన్ = శివునిచేత ॥ ౧౫౭ ॥ జడిసిన = చలించిన. మందేహులన్ = (మంద + ఈహులన్)
వికాసము చెడినవారిని. ప్రసన్నులన్ = వికాసము నొందినవారినిఁగా. మృడునకున్ = శివునికి. ఆదేశిం
చున్ = చెప్పును ॥ ౧౫౮ ॥ కృతనిశ్చయమతిన్ = నిశ్చయము చేయఁబడిన బుద్ధితో. బోరనన్ = గట్టిగా.
ప్రసభారభటిన్ = అధికధ్వనితో ॥ ౧౫౯ ॥ ధృత = ధరింపఁబడిన. లసన్ముఖులు = వికాసము నొందిన ము
ఖములుగలవారు. లాంఛనలక్షితులు = గుఱుతులచేతఁ జూడఁబడినవారు. అసురాన్వయత్రాసకరులు
= రాక్షసకులమునకు భయమును చేయువారు. విమానగులు = విమానములను పొందినవారు. పెన్మోస
లమ్రోలన్ = పెద్దదైన తలవాకిటిచానడి ముందర ॥ ౧౬౦ ॥ పనితప్రక్రియన్ = పొగడఁబడినవిధము
న. ప్రస్థాననైపథ్యశోభనమున్ = ప్రయాణమునకుఁ దగిన వస్త్రములయలంకారము యొక్క సౌందర్య
మును. వహాత్పల్యాణకల్యాణము = వహించుచున్న పల్లముచేత మేలైనది. వాపురమున్ = గుఱ్ఱము
ను. పర్వెన్ = వ్యాపించెను. జనితా... ధ్వానములు = పుట్టిన దిగ్గజములయొక్క చెవులకు వేండ్రమ
యి అతిశయించిన ఒప్పిదమయిన బెత్తాలవారి కేకలధ్వనులు ॥ ౧౬౧ ॥ ఈన్ = ఇయ్యఁగా. మరుత్ఫ
లము = దేవతలవలని లాభము. బర్హభారము = మోపును బోలిన కుంచె. కుత్తుకన = మెడచేతనే. శిరసు
నన్ = తలతోను. పోలన్ = సరిపోలుటకు. జటాచ్ఛట = జడలసమూహము. లీలన్ = విధమున. శిఖ =
జుట్టు. శిరోభూషావిశేషనిర్మితికిన్ = ఒకవిధమయిన తలకుఁ బెట్టుకొనెడి సొమ్ముచేయుటకు. పాల్ప
డు = పూనుకొనునట్టి — ఏర్పఱుపఁబడునట్టి. ధాతృవాహాముభుక్తిన్ = బ్రహ్మవాహనమైన హంసయొ
క్కయాహారమును. బిసము = తామరతూఁడు. దష్టఫణి = (నోటఁ) గఱచుకొన్న పాము. క్రాలన్ =

ఫణిగాత్రిలఁ । గంతగంభీరనినదంబుఖచరయువతి । గానవిద్యకుషడ్జసంధాన మొనఁగ । నెసఁగుదెలికన్ను గోనలయొక్కి రింత । నెక్కె బలుకొండఁదూఁటువో నేయుమేటి ॥ ౧౬౧ ॥ క ॥ అదివజ్రస్యందనమై । పదకరినై తత్తదుచిత మార్గంబులనే । ర్పొదవ నొకకొంతచనిపా । రదనిభశుభమూర్తి నశ్వరత్నంబగుడున్ ॥ ౧౬౨ ॥ క ॥ శితికంఠసుతుఁడుఖచర । స్తుతుఁడై యాయచ్ఛరూపు తురికీనాస్కం । దితధౌరితకప్లుతరే । చితవల్గితగతులఁ దరటుచేసిననదియున్ ॥ ౧౬౩ ॥ క ॥ మురళిగోనియు రవణమునన్ । బరువడిగోమూత్రికాది భంజళులగఁదున్ । గెరలిచతుర్విధధావిత । పరిపాటీపాటవమునఁబతిమెప్పించెన్ ॥ ౧౬౪ ॥ సీ ॥ బలుపాపతలచుట్టు లలవరించినవారు లేఁతచందురులఁ దాలిచినవారు । పునుకతమ్మంటులఁ బొలుచువీనులవారు నొసలమిక్కిలిచూపులెసఁగువారు । బూదుపూఁగమేనబూదిఁబూసినవారు త్రిముఖాస్త్రములుకేలఁద్రిప్పువారు । పులితోలుచుంబట్టు పుట్టముల్ గలవారు కొమ్ముతేజులనెక్కి గునియువారు । ఘోరతపముల హరుదక్కఁ గొన్నవారు । కరటిదైతేయకుంభ ముక్తాలలామ । హారిభుజ మధ్యములవారు దారయశులు । ప్రమథవీరులు గొలిచిరా బాహులేయు ॥ ౧౬౫ ॥ శా ॥ క్షోణీరేణు కృతంబు లంజనరజోగుచ్ఛాసితంబుల్ తమశ్శ్రే

ప్రకాశింపఁగా. ఖచరయువతి = గంధర్వస్త్రీలయొక్క. షడ్జసంధానము= షడ్జమనెడి స్వరముయొక్క కూర్పును. ఎసఁగు=అతిశయించునట్టి. తెలికన్నుగోనలయొక్కి రింతన్=తెల్లనికనుఁగొనలుకలదైన నెమలివాహనమును=(దీనికినర్థమైనసంస్కృతపదము—ధవళాపాంగము) బలుకొండఁదూఁటువోనేయుమేటి=కుమారస్వామి ॥ ౧౬౨ ॥ వజ్రస్యందనము=అలంకారము (సిద్ధము) చేయఁబడినరథము. పారద= పాదరసముతోడ శుభమూర్తిన్=తెల్లనియాకృతితో ॥ ౧౬౩ ॥ శితికంఠ=శివునియొక్క. ఖచరస్తుతుఁడు=దేవతలచేత పొగడఁబడినవాఁడు. అచ్ఛరూపుతురికీన్= స్వచ్ఛమయిన (తెల్లని)రూపముగలగుఱ్ఱమును. అస్కందిత...గతులన్= అస్కందిత=మిక్కిలివేగమునుమందమును గానిదియు, ధౌరితక = అస్కందితమునకంటె కొంచెము వడిగలదియు, ప్లుత = అతి వేగముగ దాఁటుచుఁబోవునదియు, రేచిత=వంకరగాతిరుగకవడిగాఁబోవునదియు, వల్గిత=మీఁదికికాళ్లెత్తికదలించుచు వడిగాఁబోవునదియునైన, గతులన్=నడకలచేత, తరటుచేసినన్=నడపింపఁగా ॥ ౧౬౪ ॥ మురళి, రవణము, పరువడి, భంజళి—ఇవిగుఱ్ఱము దవుడుపాఱుటయందలిభేదములు. అందు భంజళి గోమూత్రికమొదలగు భేదములచే నానావిధము; (వీనివివరణము విచారింపఁ దగినది.) కెరలి=రేఁగి. చతుర్విధధావిత పరిపాటీపాటవమునన్ =నాలుగువిధములయినదవుడుపాటుక్రమమునందలినేర్పుచేత ॥ ౧౬౫ ॥ పాపతలచుట్టలు=పాములతలపాగాలు. అలవరించిన=వహించిన. పునుకతమ్మంటులన్=తలపుఱ్ఱెలచేత చేయఁబడిన చెవిపోఁగులచేత. మిక్కిలిచూపులు—మూడవకన్నులు. బూఁదుపూఁగన్= బూఁజుపట్టినట్టుగా. బూది=భస్మము. త్రిముఖాస్త్రములన్=మూడుమొనలుగలశూలములను. పొంబట్టుపుట్టములు=బంగారుపట్టువస్త్రములు. కొమ్ముతేజులన్=వృషభవాహనములను. గునియు=కులుకు. కరటిదైతేయ=గజాసురునియొక్క. కుంభ=కుంభస్థలమునందలి. ముక్తాలలామ=ముత్యాలహారములచేత. హారి=అందగించునట్టి. భుజమధ్యములవారు= ఱొమ్ములుగలవారు. ఉదారయశులు=అధికకీర్తిగలవారు ॥ ౧౬౬ ॥ క్షోణీరేణుకృతంబులు=నేలదుమ్ముచేఁజేయఁబడినవి. అంజనరజోగుచ్ఛాసితంబులు= కాటుకపొడిముద్దలవలెనల్లనైనవి. తమశ్శ్రేణులు=చీఁకటిబారులు.

ణుల్ దూషిత పూషభీషణగతిన్ జృంభించియుందూలెన । క్షీణోత్తంభితశక్తి భృద్భటశిరస్సీమా కిరీటస్ఫుట । న్మాణిక్యాతప పల్లవస్తబక సామగ్రీహృతాగ్రంబులై ॥ ౧౬౬ ॥ క ॥ స్మరశరశితటిదజ పవమా । న రవిసుధా సలిలమునిజనిత్మారిష్టా । సురమ్మృత్యుజ్వలనఁజెలఁగు । సురవేశ్యలు గొలిచిరపుడు సుబ్రహ్మణ్యున్ ॥ ౧౬౭ ॥ క ॥ దైవతభటభుజశిఖర । వ్యాళవల్గన్నవకృపాణ వల్లికలలరెన్ । దైవపథవారినిధిపలి । లావిర్భూత విషమషీ మహోర్మ్యులుఁబోలెన్ ॥ ౧౬౮ ॥ క ॥ నయనత్రిభాగ * వృతహా । సయాతంబుగ సాధ్యసతులుచల్లినలాజల్ । నయనాయుధ తనయాయోధ । చయలతికావళులఁ గుసుమసమత వహించెన్ ॥ ౧౬౯ ॥ తే ॥ వివిధదివిషద్వధూముక్తదివిజవిటపి । కుసుమకేసర లసదంస కూటుఁడగుచు । వేల్పుఁబడవాలు కడువాలువిరియఁబడిన । కందమునఁబొల్చె దుర్గకంఠాణ మనఁగ ॥ ౧౭౦ ॥ తే ॥ విబుధ వధూరాధరాభుజావీజ్యమాన । విపులచామర బహుసహస్రములు వొలిచె । స్వామియిరుగడఁబువ్వువర్షములఁ దలఁకి । సురవిమానమరాళముల్ దెరలెననఁగ ॥ ౧౭౧ ॥ తే ॥ స్వామిమలనుండి రాజతాచలముదాఁక । సేతువెత్తిన గతిమహాసేనసేన । రోదసీరంధ్రనీరంధ్ర రూపమగుచు । నడచెగిరిసింధు వనసృష్టి పుడమిసడఁగ ॥ ౧౭౨ ॥ ఉ ॥ పుట్టినమోములై శిఖరముల్ వెలుఁ గొంద నితంబమండలిం । గట్టినకృత్తినై నిబిడ

దూషితపూషభీషణగతిన్=దూషింపఁబడినసూర్యునికిభయంకరమైనవిధమున. జృంభించి=విజృంభించి తూలెన్=తొలఁగెను. అక్షీణో...గ్రంబులై= తగ్గనివియనిక్షింపఁబడినవియునైనకుమారస్వామిబంటులతలలయందలికిరీటములందుప్రకాశించుచున్న కెంపులవెలుఁగులగుత్తులయొక్క సమగ్రత్వము (పరిపూర్తి) చేతఅపహరింపఁబడినకొనలుగలవై ॥ ౧౬౭ ॥ స్మర...జ్వలన్=మన్మథుఁడు. చంద్రుఁడు మెఱపుయొక్క ప్రకృతియాయువు సూర్యుఁడు అమృతము జలము నష్టమహర్షులు భూమిశివుఁడువీరియొక్క ప్రకాశముచేత. చెలఁగు=అతిశయించునట్టి ॥ ౧౬౮ ॥ భుజశిఖరవ్యాళవల్గన్నవకృపాణవల్లికలు=మూఁపులందంతటనుచలించుచున్న క్రొత్తకత్తులనెడితీఁగలు. అలరెన్= ప్రకాశించెను. దైవపథ...ర్మ్యులు=ఆకాశమనెడి సముద్రజలమునందుండి వెడలినవిషముయొక్క నల్లనిమంటలు ॥ ౧౬౯ ॥ నయనత్రిభాగవృత=కంటియొక్క మూడుభాగములందావరించిన. లాజలు=పేలాలు. నయనాయుధ=శివునియొక్క ॥ ౧౭౦ ॥ వివిధ...కూటుఁడు=బహువిధములయినదేవతాస్త్రీలచేతవిడువఁబడిన (చల్లఁబడిన) కల్పవృక్షపుఁబువ్వులలోని అకరువులచేతఒప్పుచున్న శిఖరములవంటి మూఁపులుగలవాఁడు. వేల్పుఁబడవాలు=దేవతలసేనానాయకుఁడు—కుమారస్వామి. విరియఁబడినకందమునన్=వికాసమునువహించినమూఁపురముచేత. దుర్గకంఠాణము=భద్రకాళియొక్క వాహనము—సింహము. వాలున్=అతిశయించును ॥ ౧౭౧ ॥ విబుధ...స్రములు=దేవతాస్త్రీలచేతులయందువీవఁబడుచున్న అనేకములగువింజామరలు, తలఁకి=భయపడి, సురవిమానమరాళములు=దేవతలవిమానములయందలిహంసలు. తెరలెన్=వెడలెను ॥ ౧౭౨ ॥ సేతువు=కట్ట. ఎత్తినగతిన్=కట్టినవిధమున. మహాసేనసేన=కుమారునిదండు. రోదసి=భూమికిఆకాశమునకునడుము. నీరంధ్ర=సందులేని. సింధు=నది ॥ ౧౭౩ ॥ నితంబమండలిన్= నడుము ప్రదేశమునందు. కృత్తి=తోలు. నిబిడ=దట్టమైన. రేఖ=

* దరహాస అని పాఠాంతరము.

కానన రేఖ దలిర్ప లోనఁ జూ । పట్టిన విశ్వమై వెలుఁగు ప్రాణికులంబలరన్ గిరీశుఁడ । ప్పట్టికిఁ గానిపించిన ప్రభం గలధౌతనగంబు దోఁచినన్ ॥ ౧౬౩ ॥ క ॥ జైవాతృక బింబము నిజ । జీవాతువుఁ గాంచి ప్రాప్తజీవములగుచున్ । జీవంజీవము లలరెడు । భావంబున బాహులేయు బలములు పొదలెన్ ॥ ౧౬౪ ॥ తే ॥ పద్మరాగమణీమయ పాదలబ్ధి । స్ఫురిత గైరికశిఖరచంచూసమృద్ధి । గంధవతియను నొక్క పంకజముఖి దవ । మించు నకొండ కొదమరాయంచఁ బోలి ॥ ౧౬౫ ॥ తే ॥ నీలగళవాహరింఖాఖని శ్రోణిహతి । నింగి కెగసిన వెండిరా నేలదుమ్ము । ప్రాంతవర్తిష్ణుసత్తర్షి పరివృఢులకు । నొసఁగు నిర్యత్నభసితవిలసితమ్మచట ॥ ౧౬౬ ॥ వ ॥ ఇట్లు నిజబలనిఖిలనిరీక్షణ నిస్తంద్రచంద్రికాధీనంబగు నగ్గట్టుఱేని వైమానికసేనాని మానధనుండగు నధికుండు నిజపురుషకారంబునుం బోలె నధిరోహించి ॥ ౧౬౭ ॥ క ॥ వాహనముడిగి గగనచర । వాహినిఁ దత్కుధరసవిధ వనవిహరణకాం । క్షావహాతహృదయ నటయట । రోహానిలుననుచు నిలిపియుల్లంబలరన్ ॥ ౧౬౮ ॥ ఉ ॥ ఆరవివాలఖిల్యయుతుఁడై విధుగర్భముఁ దూఱి నోయనన్ । దారక వైరిసంయమి కదంబయుతంబుగ నేగుదెంచిము । క్షారుచిరుంద్రమైన వసుధారథుగేహముఁ జొచ్చు నట్టు మా । రారియు నిష్కుటాంతరవిహారముమాన్వితుఁడై యొనర్పఁగన్ ॥ ౧౬౯ ॥ తే ॥ మందిరోద్యానఖేలనానందవిభవ । మవధరించెదు తారావిటార్ధమౌళిఁ । జివురుగుత్తులవిరులఁ బూజించు

చాలు. తలిర్పన్=ప్రకాశింపఁగా. అప్పట్టికిన్=ఆకొండకునకు. కలధౌతనగంబు=వెండికొండ ॥ ౧౬౪ ॥ జైవాతృకబింబమున్=చంద్రబింబమును. నిజజీవాతువున్=తాను జీవించుమందును. ప్రాప్తజీవములు=పొందఁబడిన ప్రాణములుగలవి. జీవంజీవములు=చకోరపక్షులు. పొదలెన్=వర్ధిల్లెను—ఉప్పొంగెను ॥ ౧౬౫ ॥ పాదలబ్ధిన్=పాదములను పొందుటచేత. (పాదము=కాలు; ప్రత్యంతపర్వతము) గైరిక=కొండయందుఁ గలిగెడి యెఱ్ఱని పచ్చని వర్ణవిశేషముగల. చంచూ=పక్షిముక్కు యొక్క. గంధవతి=భూమి. రాయంచన్=రాజహంసను ॥ ౧౬౬ ॥ నీల...నిహతిన్=శివుని వాహనమైన వృషభము యొక్క గిట్టలనైడి గుద్దండ్లతాఁకుడుచేత. నింగికిన్=ఆకాశమునకు. వర్తిష్ణు=ఉండునట్టి స్వభావముగల. పరివృఢులకున్=రాజులకు—శ్రేష్ఠులకు. నిర్యత్నభసితవిలసితము=యత్నములేని విబూదియొక్క ప్రకాశము ॥ ౧౬౭ ॥ నిస్తంద్ర—తగ్గని. గట్టుఱేనిన్=పర్వతరాజును. వైమానికసేనాని=దేవతలసేనానాయకుఁడు. పురుషకారము=పురుషప్రయత్నము. అధిరోహించి=ఎక్కి ॥ ౧౬౮ ॥ గగనచరవాహినిన్=దేవతలదండును. తత్కుధర...హృదయన్=ఆపర్వతము వెంబడితోఁపులయందు విహరించుటయందలి యాశచేత పిలువఁబడిన మనసుగలదానిని. అటయట=అక్కడనే అక్కడనే. ఉల్లంబు=మనస్సు. అలరన్=వికాసమునొందఁగా ॥ ౧౬౯ ॥ విధు=చంద్రునియొక్క. కదంబయుతంబుగన్=సమూహముతోఁగూడ. రుంద్రము=అతిశయించినది. వసుధారథు=శివునియొక్క. మారారి=శివుఁడు. నిష్కుటాంతర=ఇంటితోఁజేరిన శృంగారపుఁదోఁటలో. ఉమాన్వితుఁడు=పార్వతితోఁగూడినవాఁడు ॥ ౧౭౦ ॥ మంది...విభవము=ఇంటితోఁజేరిన శృంగారపుఁదోఁటయందు క్రీడించుటవలని సంతోషవైభవమును. అవధరించెదు=ధరించెదు—పొందెదను. తారావిటార్ధమౌళి=అర్ధచంద్రుఁడు కిరీటముగాఁ గలవాఁడు—శివుఁడు. విరులన్=పువ్వుల

టకు నో । యాఋబుఋతువులు సన్నిధియయ్యెనచట ॥ ౧౭౦ ॥ సీ ॥ మరువంపువలపుఁ బల్మఱు క్రోలి క్రోలికన్ మ్రాల్చియారక మేనుమఱచెఁ గొన్ని । యరవిచ్చు తెలిమొల్లవిరులు మాతులు సాచి పొదగూడి తెకల్లఁ బొదువుఁ గొన్ని । గురువిందపూఁదేనె పెరలకై తమలోనఁ బొత్తువోవక సారెఁ బోరుఁ గొన్ని । పక్వంబులగు దాఁకఁ బాటించి మల్లి కాకలికాని కాయంబుఁ గాచుఁ గొన్ని । భోగివశమైన గేదంగి పూవునకును । వగచుమదిఁ గొన్ని బంధుజీవకలతాంత । గుచ్ఛములలోన నొకకొన్ని కొలువు సేయఁ । దేఁటులఖిలర్తుమయ వనీ వాటిఁ గమిచి ॥ ౧౭౧ ॥ తే ॥ పూవుఁదేనియఁ దడిసిన మావిచిగురు । మీఁద నంటి చరించు తుమ్మెదదలిర్చు । నమయమాటయు మసినెయ్యి సమరిమరుఁడు । త్రుప్పవోఁ దోముసీలంపుఁదునుకయనఁగ ॥ ౧౭౨ ॥ తే ॥ గంధవిరహితమను బుద్ధిఁ గనక తేఁటి । మూతివిద్చిన మోము గుమొగ్గఁ దగిలి । సౌరభాకాంక్షఁ జొచ్చి చెన్నారెఁ గీర । తుండవశమైన నేరేడుపండుఁ బోలె ॥ ౧౭౩ ॥ క ॥ ఖరకరకరహతిసలసలఁ । దెరలెడు మల్లీమరందదీర్ఘికచుట్టున్ । దిరుగు నళి యనుభవమునకుఁ । జొరదతిలోభాంధబుద్ధిసౌష్మరయాక్రియన్ ॥ ౧౭౪ ॥ క ॥ నలువది తొమ్మిది రూపం । బులఁ గాలియున్ బుష్పగంధములు మోవఁగలే । కలసియుఁదెమ్మెరలానుం । బలుమఱు యావజనము మేని పలుచని చెమటల్ ॥ ౧౭౫ ॥ చ ॥ విమలమయూఖరేఖయున వీనతరోత్పలపత్రము గబ్రవా । శమణియు నొక్కతీవియ బలాద్భృతి దాల్చె నటన్న వించువి । భ్రమశిథిలాంగియయ్యుఁ గుచభారనితంబకపోలగోపన । క్రమకలనాకులాత్మయయి కన్నులనీశు నదల్చె గౌరియున్ ॥ ౧౭౬ ॥ తే ॥ ప్రావృషేణ్యపయోధరపటలిచేత । గాడ్పు నీహారకరరేఖఁ గప్పుకరణి । ధరణిధరకార్ముకుఁడు శైలతనయఁ బొదివెఁ । బచ్చడంబునఁ బొల్చుపూఁ బచ్చడమున ॥ ౧౭౭ ॥ చ॥ పొదువుపరాగవృష్టి మొగముల్ శ్రమ

చేతను. సన్నిధియయ్యెన్=చేరెను ॥ ౧౭౧ ॥ వలపు=వాసన. క్రోలి=త్రాగి—అనుభవించి. మ్రాల్చి=కొంచెము మూసి. పొది=గుంపు. పొదువున్=కప్పును. పెర=తెట్టె. పొత్తుపోవక=పాలుపోక. పాటించి=పొంది=చేరియుండి. కలికాని కాయఁబున్=మొగ్గలసమూహమును. కాచున్=కావలికాచును. భోగి=పాము. బంధుజీవకలతాంతగుచ్ఛములలోనన్=మంకెనపూగుత్తులలో. వనీవాటిన్=తోఁటలోని చెట్లచాయను. కమిచి=ఆక్రమించి ॥ ౧౭౨ ॥ సౌరభాకాంక్షన్=పరిమళమునందలి యపేక్షచేత. చెన్నారెన్=అందగించెను. కీరతుండ=చిలుకముక్కునకు ॥ ౧౭౩ ॥ ఖరకరకరహతిన్=సూర్యకిరణములు సోఁకుటచేత. తెరలెడు=తెర్లునట్టి=ఉడుకునట్టి. మల్లీమరందదీర్ఘిక=మల్లెపూఁదేనెదిగ్గియ. (దిగ్గియ=నడబావి) [illegible]=తుమ్మెద. అరయక్రియన్=విచారించువిధమున—కనిపెట్టియుండు రీతిని ॥ ౧౭౪ ॥ కొనియున్=పొందియు. గంధములు=వాసనలు. తెమ్మెరలు=మందమారుతములు. ఆనన్=త్రాగును ॥ ౧౭౫ ॥ ౧౭౬ ॥ ౧౭౭ ॥ ప్రావృషేణ్యపయోధరపటలిచేతన్=వర్షాకాలమునందలి మబ్బుతెగలచేత. గాడ్పు=గాలి. (ఇది కర్తృపదము) నీహారకరరేఖన్=నిండుగాఁ గనఁబడెడి చంద్రుని. ధరణిధరకార్ముకుఁడు=శివుఁడు. డంబునన్=కాంతిచేత. పచ్చడమునన్=కప్పడు వస్త్రముచేత ॥ ౧౭౮ ॥ పొదువుపరాగవృష్టిన్=ఆవరించునట్టి పుప్పొడి వెలుఁగుచేత. శ్రమవారిని=చెమటచేత. భానుదీప్తి=సూర్యప్రకాశము. చన్గడలు=స్తనసన్నివేశములు. తుంపరు=

వారిని మేనుఖానుదీ। ప్తిదవుల హెచ్చు జన్గడలుఁ దేజము దాల్చెనె కానియొప్పుగం। వ దునగపుత్రికప్డుభసితంబున వర్ష ముచేతనగ్ని పైఁ। గమరుటనద్దముక్ లతయుఁ గాంచన కుంభములఁ బెడంకునే ॥ ౧౮ ॥ మ ॥ బొమలెక్కించిన విల్లు వంచు నునుఁజూపుల్పంచ లాచంచల। క్రమరేఖన్నిగిడింప శాతవిశిఖౌఘంబుల్ మెయిక్ నించునె। య్యమ నక్ బల్కఁగ నల్కమీఱి చటులజ్యాఘోషముం జేయున। య్యమ ప్రా పొందిరతీశ్వ రుండు పారుబిట్టోడింపనుట్టాడుచుక్ ॥ ౧౯ ॥ చ ॥ చిగురులు దేరఁ జేసివిరిచిక్కని చకిత నివువ్వుగుత్తులక్। బిగువుచనుంగవం బొదివిప్రేలెడుచిల్కలఁ జోపి తేనియక్।బొ గపినపల్కులంబొగడిభూతపతిక్ బతిమెచ్చఁ జేసెన। య్యగజతదుద్యమార్హ వినయా నునయాభినయానుకూలతక్ ॥ ౨౦॥ క ॥ ఈరీతిప్రమదవిపినవి। హారంబొనరించిహి మనగాత్మజయుంగం। జారిరవిశిఖనయనుఁడుప। చారంబులు సమదయావతిజన మొ నరింపక్ ॥ ౨౧ ॥ ఉ ॥ నాకవిభూపలోత్కరకనద్భిఖరావృతమైన యొక్క ప। ద్మాకరతీరకేళికనకాద్రిసుఖస్థితి నుండునంతఁబుం। జీకృతతారహారముగ శేషవిభూ షణుసంఘ్రికిఁ నమో। వాక మొనర్చియిట్లనుశివాకలకంఠిసమంజసోక్తులక్॥ ౨౨ ॥ సీ ॥ విజ్ఞానమయ మహాప్రాజ్ఞ యోసర్వజ్ఞ పార్థింతునిన్నొక్క యర్థమేను। నిర్వా ణఫలదమైనీకునిక పట్టైనక్షేత్రంబు దేవతాసింధుముఖ్య। తీర్థంబులజయించుతీర్థంబున త్యుత్కటప్రభావంబులదీప్రమైన। దైవతంబునుగూడిదర్శనస్నానపూజనములకలుష భంజన మొనర్పఁ। జాలునిమ్మాకు నొకచోట మేళవించి। యుండు నో కాకవేర్పడి యుండునొక్కొ। దీనిచందంబునకలంబుఁ దేటపడఁగ। హృదయగమ్యంబుచేసిన న్నె

తగ్గదు. నగపుత్రికిక్=పార్వతికి. భసితంబునక్=విబూదిచేతను. కదురుటక్=కలుగుటచేతను—వ్యాపించుటచేతను. బెడంకునే=చలించునా॥ ౧౯ ॥ బొమలు=కనుబొమ్మలు. ఎక్కించినక్=పైకినిక్కించినను. నునుఁజూపులు=సోఁకీసోఁకనిచూపులు. రేఖక్=విధమున. నిగిడింపక్=ప్రసరింపఁజేయఁగా. శాతవిశిఖౌఘంబులు = వాఁడిబాణములసమూహములు. మెయిక్=దేహమునం దు. నించుక్=నిండించును. చటులజ్యాఘోషముక్=చలించుచున్న అల్లెత్రాటిధ్వనిని. ప్రాపు=ఆశ్ర యము. బిట్టు=శీఘ్రముగ. ఉట్టాడుచుక్=పొంచిపొంచితిరుగుచు॥ ౨౦॥ చిక్కని=దట్టమయి న. చోపి=తఱిమి. పొగపిన=పక్వముచేసిన. తదుద్యమార్హ=ఆయనప్రయత్నమునకుఁదగిన॥౨౧॥ ప్రమదవిపిన=స్త్రీలువిహరించెడిశృంగారవుఁదోఁటయందు. కంజారిరవిశిఖినయనుఁడు=చంద్రసూ ర్యాగ్నులుకన్నులుగాఁగలశివుఁడు. సమద= యౌవనమదముతోఁగూడిన ॥ ౨౨ ॥ నాక...వృత ము=ఇంద్రనీలమణులసముదాయముచేతఆవరింపఁబడినది. కేళికనకాద్రిక్=క్రీడార్థముగాఁ జేయఁ బడినబంగారుకొండయందు. పుంజీకృతతారహారముగక్=రాశిగాఁ జేయఁబడినముత్యాలపేరులుకలు గునట్టుగా. శేషవిభూషణుసంఘ్రికిక్=శివునియడుగునకు. నమోవాకము=నమస్కారము. శివాక లకంఠి=పార్వతీదేవి. సమంజసోక్తులక్=మనోజ్ఞములయినమాటలతో ॥ ౨౩ ॥ విజ్ఞానమయ= విశేషజ్ఞానస్వరూపుఁడా. మహాప్రాజ్ఞ=గొప్పపండితుఁడా. అర్థము=విషయమును. నిర్వాణఫలదము =మోక్షఫలమునిచ్చునది. దేవతాసింధు= గంగానది. అత్యుత్కట= మిక్కిలియెక్కువైన. దీప్రము= ప్రకాశించునది. కలుషభంజనము=పాపముయొక్క చెఱుచుటను. ఏర్పడి=వేఱువేఱై. గమ్యంబు

ఉమనుడు ॥ ౨౩ ॥ మ ॥ లవలీపల్లవపాండురంబులగుగల్లక్షోణులం జంద్రికా। లవ లీలందరహాసమిం పెసఁగఁ గేలక్ వైళమగ్గోలచే। లవరీతింగొని తెచ్చియంకకదళాలం కారముం జేసి బా। లవిధూత్తంసుఁడు పల్కె మాధవకథాశ్లాఘాసుఖాసక్తుఁడై ॥ ౨౪ ॥ క ॥ కించిద్వలగ్నమిక్కిలి। మంచిది నీప్రశ్నమిది సమర్మము గావి। న్పించెద సను నాలోకన। కంచుకు లరుదెంచి ఘటితకరకిసలయులై ॥ ౨౫ ॥ క ॥ దేవయగ స్త్యాదికముని। సేవితుఁడై వచ్చినాఁడు సేనానిభవ। త్సేవార్థి యగుచు నతఁడిట। రావచ్చునొ యనుడు రాగరసభరితమతిక్ ॥ ౨౬॥ వ ॥ దేవీసహితుండై యద్దేవ దేవుండు తదాగమనం బనుమతించు టయు వల్లెయని సౌవిదల్లనికరంబు నిజకరంబు లం బుత్తడిబెత్తంబు లంబురుహచుంబిత తరుణతరణి కిరణంబులం బురణింపమరలి పఱచి శరవణ ప్రభవునకు భవానీపతి యనుగ్రహించుటం దెలియ విన్నవించుటయు నతండు ॥ ౨౭ ॥ సీ ॥ వీడియం బెడలించి విధురత్నకనకాలు కాంచితాంబువు పుక్కి లించియుమిసి। యుదిరిబంగరువ్రాత పొంబట్టువలెవాటు సడలించి వెసఁగటిస్థలిని జుట్టి। యనుయాయి పృథుకహస్తాంతరన్యస్తోపదోచితార్థము తానె యుద్వహిం చి। యంగుళీసంజ్ఞ సంయములఁ బ్రత్యేకంబు మునుమున్న లోనికిఁ జననొనర్చి। ద్వారపార్శ్వస్థవేదికావలులజరఠ। రక్షివర్గంబు టంక్రియారభటివఱలు। వలయ మకుటాదికంబుగ నిలిచి మ్రొక్క। నగవుఁజూపులఁ జూచుచునగరుసొచ్చి ॥ ౨౮ ॥ ఉ ॥ వచ్చిపయోజపత్రముల వ్రాలెడు తుమ్మెదదొమ్మిమూఁకలక్। దచ్చనసేయు చుక్ బిత్తపదంబులకూఁకటులంటదర్శనం। బిచ్చుటమున్న గాఁగనుతియించుచుమ్రొ

=పొందినది॥ ౨౪ ॥ లవలీపల్లవపాండురంబులు=వెన్నెలతీఁగయందలి చిగుళ్లవలె తెల్లనివి. గల్లక్షో ణులక్=చెక్కిలిప్రదేశములందు. చంద్రికాలవలీలక్ = వెన్నెలలేశము విధమున. వైళము=శీఘ్ర ముగ. అగ్గోల=అముగ్ధస్త్రీయొక్క. లవరీతిక్=లేశము విధమున. అంకకదళాలంకారముక్=తొడ యనెడిఅరఁటిబోదెయొక్కఅలంకారమును. బాలవిధూత్తంసుఁడు=లేఁతచంద్రుఁడు శిఖయందుఁగల వాఁడు. మాధవకథా=విష్ణుదేవునికథయొక్క॥౨౫॥ కించిద్వలగ్న=సన్ననినడుముగలదానా. కంచు కులు=అంతఃపురపుకావలివారు=బెత్తాలవారు. ఘటితకరకిసలయులు=చేర్పఁబడినచిగుళ్లనుబోలిన చేతులుగలవారు ॥౨౬॥౨౭॥ తదాగమనంబు=అతనిరాక. వల్లె=మంచిది. సౌవిదల్ల = కంచుకు లయొక్క. పుత్తడి=బంగారు. చుంబిత= ముద్దుగొనుచున్న—తాఁకుచున్న. తరణి=సూర్యునియొక్క. పురణింపక్=వరిపోలఁగా. శరవణప్రభవునకుక్=కుమారస్వామికి. భవానీపతి=శివుఁడు॥౨౮॥ వీడియంబు=తమ్మ. ఎడలించి=తొలఁగించి—ఊఁచివేసి. విధురత్న...బువు=చంద్రకాంతమణుల చేతఁజేయఁబడినగిండియందలిపుంచిజలము. ఉదిరిబంగరు= పుటముదీరినబంగారు. పొంబట్టు= బంగారుపట్టు. కటిస్థలిని=నడుమునందు. అనుయాయి...తార్థము=వెంబడివచ్చునట్టి పిన్నవానిచే తనున్నకానుకకుఁదగినవస్తువును. ఉద్వహించి=వహించి—తీసికొని. జరఠరక్షివర్గంబు = ముసలి కావలివారిసమూహము. వఱలు=పిస్వనట్టి ॥ ౨౯ ॥ పయోజపత్రములక్ = తామరరేకులపైని. దొమ్మిమూఁకలక్= సందడిగుంపులను. తచ్చన=ఎగతాళి. కూఁకటులు=పిల్లజుట్లు—జులుపాలు. దర్శనంబు=కానుక. వలిగుబ్బలిపట్టి=హిమవత్పర్వతముకూఁతురు—పార్వతి. వాఁకదాల్పు=

కుఱుచఁగేలు సాఁచివే । గుచ్చికవుంగిలించి వలిగుబ్బలిపట్టియ వాఁకదాల్పుఁడు ॥ ౧౯౯ ॥ తే ॥ సమ్మదాశ్రులు కనుఁగవ గ్రమ్ముదేర । నాలుమోములబాలు నిజాంతరమున । నిలుపనతఁడొప్పె రోహిణీ జలజవిమత । మధ్యముననున్న తారాకుమారుఁ బోలె ॥ ౨౦౦ ॥ క ॥ నిటలాక్షువలననప్పుడు । ఘటసంభవ ముఖ్యమునులు గని రెంతయుము । చ్చటఁబిలిచి పీటయిడియు । తఱటకృపతోనొసఁగుపరమగౌరవమంతన్ ॥ ౨౦౧ ॥ సీ ॥ అలవోకకనకాద్రి నెలయుచోవిఱిగిన హరివరాహముదంష్ట్రి నవతరించె । నెద్దిమున్నపరంజి యిసుకరానేలలఁ జరియించుగంధర్వ పరిబృఢునకుఁ । జిత్రాశ్వునకు నెద్ది చేకూరె నెద్ది తచ్ఛుద్ధాంత కామినీ సురతఖేద । మపనయింపఁగజాలెఁ దపవాసరంబులనంచయైగరుదంచలానిలముల । నెద్ది ప్రాపించెనాఖేచరేంద్రు గెలువఁ । గొన్నతారకునకు వానిగుహుఁడుదునిమి । తెచ్చెఁదానెద్ది యమ్మృత్యుమిచ్చెనచల । సుతకు శితికంధరునకు విచ్చుటయునలరి ॥ ౨౦౨ ॥ చ ॥ హరుఁడు శిరంబునం జెవిఁగరాంబురుహంబునఁ దాల్పఁ జంద్రికాం । కురపరభాగమై యురగకుండలమై స్ఫటికాక్షసూత్రమై । గిరిజకచాళిఁగర్ణమునఁ గేలవహింపఁ బ్రసూనమాలికా । కరిరదపత్త్ర విభ్రమశుకంబులునై మణియుల్లసిల్లుచున్ ॥ ౨౦౩ ॥ వ ॥ వెండియు నక్కొండ రాచూలియు ఖండపరశుండును డెంకంబుల నెద్దియభిలషించి రయ్యైరూపంబు లాపరమరత్నంబు ధరియించి తదాదరణచరితార్థం బయ్యెనంత ॥ ౨౦౪ ॥ క ॥ మత్స్వామిస్వామునకునీ । సత్సంయమి వరులునీవుఁ జనుదెంచుటకో । వత్సా మెయ్యది కతమని । వాత్సల్యముగదురపంచవదనుఁడు పలుకన్ ॥ ౨౦౫ ॥ సీ ॥ తనతండ్రిఁబలుకుఁగ్రౌంచ

గంగానదినిధరించినవాఁడు—శివుఁడు॥ ౨౦౦॥ సమ్మదాశ్రులు= ఆనందబాష్పములు. గ్రమ్ముదేరన్=గ్రమ్ముఁగా. నిజాంతరమునన్= తనయొడిమ. జలజవిమత=చంద్రునియొక్క॥ ౨౦౧॥ నిటలాక్షువలనన్=శివునివలన. ఘటసంభవ=అగస్త్యుఁడు. కనిరి=పొందిరి. ముచ్చటన్= ప్రీతితో. ఉత్కట=అధికమైన॥ ౨౦౨ ॥ అలవోకన్=వేడుకగా. సెలయుచోన్= పాడిచియెగఁజిమ్మినపుడు. దంష్ట్రిన్=కోఱకొమ్మునందు. చేకూరెన్= దొరకెనో. తచ్ఛుద్ధాంత...ఖేదము=ఆచిత్రాంతుని యంతఃపురస్త్రీలయొక్క క్రీడవలని శ్రమమును. అపనయింపఁగన్=పోఁగొట్టను. తపవాసరంబులన్= వేసంగిదినములయందు. గరుదంచలానిలములన్=ఱెక్కలకొనలవలనిగాలిచేత. ప్రాపించెన్=పొందెనో. ఆఖేచరేంద్రున్= ఆగంధర్వరాజును. గెలువఁగొన్న=జయించిన. ఎద్ది=దేనిని. శితికంధరునకున్=శివునికి. అలరి=సంతోషించి ॥ ౨౦౩ ॥ చంద్రికాంకుర=వెన్నెలమొలకలకు. కచాళిన్= కొప్పునందు. ప్రసూనమాలికా=పూలదండయు. కరిరదపత్త్ర=దంతపుఁగమ్మయు. విభ్రమశుకంబులును=విలాసార్థము చేతనుంచుకొన్నచిలుకయు. మణి= ఆముత్తెము. ఉల్లసిల్లుచున్= ప్రకాశించుచు ॥ ౨౦౪ ॥ కొండరాచూలి=పార్వతి. ఖండపరశుండు=శివుఁడు. డెందంబులన్=మనసులందు. అభిలషించిరి=కోరిరో. ఆపరమరత్నంబు = సర్వోత్కృష్టమయినయాముత్తెము. తదాదరణచరితార్థంబు=వారియాదరణకుఁదగినదడవడికివిషయమయినది ॥ ౨౦౫ ॥ వత్సా=బిడ్డా. కతము=కారణము. పంచవదనుఁడు=శివుఁడు ॥ ౨౦౬ ॥ తండ్రిన్=తండ్రినిగూర్చి. క్రౌంచనిషూదనుఁడు=కుమారస్వామి. చంద్రపరిషన్నిరుద్ధనీరరుహముకుళభాతిన్=చంద్రులసమూహముచేత ఆక్రమింపఁబడిన

నిషూదనుఁడు చంద్రపరిషన్నిరుద్ధనీరరుహముకుళ । భాతి మోడుపుఁగేలుఫాలాగ్రవీథికవిలసిల్లియలరనో వృషభగమన । నాపేరఁ బౌండదంబు నాఁదగునొక పురాణమునీఁదు కరుణకలిమిరచించి । యిమ్మునీంద్రులకెల్ల నెఱిఁగింపనందు వీరలుసుర క్షేత్రతీర్థములకథలు । చాలవినివిని సర్వాతిశాయిమైన । దేవుఁడేనియు నటువంటి తీర్థమేని వట్టిసుక్షేత్ర మేని భోగాపవర్గ । దాయిగలదేని యెఱిఁగింపు తడయకనిన ॥ ౨౦౬ ॥ వ ॥ సర్వోత్కృష్టంబులగు తీర్థ క్షేత్ర దైవతంబుల మహాప్రభావంబు మదీయ భావదర్పణంబునం బ్రతిఫలింపమింజేసి ॥ ౨౦౭ ॥ క ॥ నీవలననకడముట్టిన । దైవతమహిమయును క్షేత్రతత్త్వము తీర్థ । శ్రీవిభవము శ్రుతిమార్గసు । ధావిష్కృతి గాఁగ వినుటకై ముదమొదవన్ ॥ ౨౦౮ ॥ ఉ ॥ ఈకలశోద్భవప్రముఖు లేనును వచ్చితిమీహితార్థల । క్ష్మీకర దీనిమాకు నెఱిఁగింపు మనంబుననున్న సంశయో । త్సేకము మాసిపింపు కృపదేరెడు చూపులఁ జూడుమన్నఁదా । రాకమనార్ధమౌళి మధురంబుఁ బ్రియంబును గాఁగనిట్లనున్ ॥ ౨౦౯ ॥ మ ॥ మమునీయర్థమవేఁడుచున్నయది యుష్మన్మాత యో । పుత్రయీ । యుమకున్నీకు నెఱుంగఁ జెప్పెద వినుండూహించి యేతచ్చరిత్రము సర్వంబు కరోదరస్ఫటికరత్నశ్రీఁ బ్రకాశింప గో । ప్యము సేయన్దగు దీనివిన్నపిసపన్ బ్రాణంబుగాఁ జూచుచున్ ॥ ౨౧౦ ॥ తే ॥ శఠమతికి నాస్తికునకుఁ బాషండునకును । గర్మముగుఱించియాచించు గర్హితునకు । నీపరమగోప్య మోపుత్ర యోపురంధ్రి । తప్పిదారియు నెఱిఁగింపఁ దగవుగాదు ॥ ౨౧౧ ॥ క ॥ అని నిజతనూభవునకును । దనమగువకుఁ దీర్థదైవతక్షేత్రము లో । కననెలవునన భువనత్రయి । వినుతిఁగనుట దెలుపఁగడఁగి విధుమౌళి మదిన్ ॥ ౨౧౨ ॥ సీ ॥ వెడఁద కన్నులవాని వేయినామములవాని ప్రేతలవలపించు వెరవువానిఁ । జిప్పకూఁకటివానిఁ జిన్నినవ్వులవానిఁ జేరి

తామరమొగ్గవిధమున. ఫాలాగ్రవీథికన్ = నొసటిప్రదేశమునందు. విలసిల్లి= ప్రకాశించి. అలరన్= ఒప్పఁగా. సర్వాతిశాయి= అన్నిటినిమించినది. భోగాపవర్గదాయి= భోగమును మోక్షమును ఇచ్చునది ॥ ౨౦౭ ॥ మదీయభావదర్పణంబునన్=నామనసనెడియద్దమునందు. ప్రతిఫలింపమింజేసి=తోఁచకపోవుటచేత ॥ ౨౦౮ ॥ శ్రుతిమార్గసుధావిష్కృతి= చెవిరంధ్రములందు అమృతమును విడుచుట. ముదము=సంతోషము॥ ౨౦౯॥ కలశోద్భవ=అగస్త్యుఁడు. ఈహితార్థలక్ష్మీకర=కోరినవిషయములను కలుగఁజేయువాఁడా. సంశయోత్సేకము= సందేహముయొక్క అధిక్యము. తారాకమనార్థమౌళి=శివుఁడు ॥ ౨౧౦॥ యుష్మన్మాత=మీతల్లి. కరోదరస్ఫటికరత్నశ్రీన్=అరచేతియందలి పటికపురాతికలిమిచేత. గోప్యము=రహస్యము. ప్రాణంబుగాన్=ప్రాణమువంటిదానిఁగా॥ ౨౧౧॥ శఠమతికిన్=మూర్ఖబుద్ధిగలవానికిని. నాస్తికునకున్=దేవుఁడులేఁడు అనువానికిని. పాషండునకున్=వేదాచారములను నిందించువానికిని. కర్మముగుఱించి=తానుచేయునట్టి యాగాదిక్రియలను ఉద్దేశించి. గర్హితునకున్= నిందింపఁబడినవానికిని. పరమగోప్యము= మిక్కిలిరహస్యము. ఓపురంధ్రి=ఓయిల్లాలా॥ ౨౧౨ ॥ మగువకున్=భార్యకును. విధుమౌళి=శివుఁడు ॥ ౨౧౩ ॥ వెడఁద=విశాలమైన. ప్రేతలన్=గొల్లపడుచులను. వలపించు= మోహింపఁజేయు. వెరవు=నేర్పు. చిప్పకూఁకటి= పిల్లజుట్టు. చిన్ని=మనోహరమైన. పింఛియము=పింఛెము=నెమలియీఁకలకుచ్చు. పులుఁగుకత్తడి=పక్షివాహన

వినమంచిపించియమువానిఁ । బులుఁగుతత్తడివానిఁ బొడవులతుదవానిఁ బొక్కిటఁ దెలిదమ్మిపూవువాని । మినుకుటూర్పులవాని మిసిమిమేఁతలవాని మెఱుఁగుఁజామనిచాయమేనివాని । దిస్సమొలవానిఁబసిఁగాఁగ త్రిప్పువాని । మురళిగలవానిముప్వంకమురువువాని । విట్ఠలాధీశుఁ దలఁచి తద్విపులమహిమ । నొడువుఁ బ్రాఁకుమఱ్ఱిక్రిందనీడ విడిదిప్రోడ ॥ ౨౧౩ ॥

శా ॥ పారాచారవిచారచారణవధూసంస్తూయమానప్రథా । ధారోదారవిహారహారసుషమా ధన్యస్ఫురత్కీర్తిక । ర్పూరాలంకృత దిక్కదిక్కరికరాభోగస్ఫురద్బాహుశా । ఖారారజ్యదశేషభూభరణదక్షా దక్షజిద్వైభవా ॥ ౨౧౪ ॥

క ॥ నారాయణపదసేనా । పారాయణ బంధులోకపాలనదీక్షా । ప్రారంభ కల్పభూరుహ । భారతరామాయణాది పరమార్థజ్ఞా ॥ ౨౧౫ ॥

మాలిని ॥ సకల సుజన వర్యా శాంకవాహార్యధైర్యా । సుకవివినుతకీర్తీ శుద్ధతత్త్వప్రవర్తీ । ముకురనిభకపోలాముగ్ధలక్ష్మీవిశాలా । కకుబధిప సమానా గౌరవ శ్రీ నిధానా ॥ ౨౧౬ ॥

గద్యము ॥ ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధికకృపాపరిపాక పరిచిత సరసకవితా సనాథ రామకృష్ణ కవినాథ ప్రణీతంబయిన పాండురంగమాహాత్మ్యం బను పరమ భాగవత చరిత్రంబునందుఁ బ్రథమాశ్వాసము. ౨౧౭.

[ము. పొడవుల=ఆకృతులయొక్క—ఎల్లప్రాణులయొక్క (లేక) ఉన్నతములు—పూజ్యులైనవానియొక్క. మినుకుటూర్పులు=వేదనిశ్వాసములు. మిసిమి=మెఱుఁగు=వెన్న. దిస్సమొల=దిగంబరత్వము. పసి=ఆవులగుంపు. మురళి=పిల్లనగ్రోవి. ముప్వంక=మూడువంకలచేనైన. మురువు=అందము. ప్రాఁకుమఱ్ఱిక్రిందనీడ = ప్రాఁకుడైన మఱ్ఱిచెట్టు క్రిందినీడ. విడిదిప్రోడ = విడియుచోటుగాఁ గలవాఁడు॥ ౨౧౪॥ చారణవధూ=చారణులనెడి దేవజాతిస్త్రీలు. సంస్తూయమాన = పొగడఁబడుచున్న. ప్రథా =ప్రసిద్ధిగలవాఁడా- ఉదార= ఈవియందు. హార...దిక్క=ముత్యాలపేరులయొక్క మేలయిన ప్రకాశమువంటి ప్రకాశముగలకృతార్థమై ప్రకాశించునట్టి కీర్తియనెడికర్పూరము చేత అలంకరింపఁబడినదిక్కులుగలవాఁడా- దిక్కరి...దక్షా=దిగ్గజములయొక్క తొండములవలె నిడుపులయి ప్రకాశించునట్టికొమ్మలవంటి భుజములయందు వెలుఁగుచున్న యెల్లభూమిని భరించుటయందు సమర్థుఁడా. దక్షజిద్వైభవా=శివునివైభవమువంటివైభవముగలవాఁడా॥ ౨౧౫॥ ౨౧౬॥ శాంభవాహార్య=శివునిదైన వెండికొండవలెచలింపని. శుద్ధతత్త్వప్రవర్తీ=పరిశుద్ధమయినస్వభావము చేతవర్తించువాఁడా. ముకురనిభకపోలా=అద్దములనుబోలినచెక్కిళ్లుగలవాఁడా. ముగ్ధలక్ష్మీవిశాలా = మనోజ్ఞమయినసంపదచేత అధికుఁడా. కకుబధిప= దిక్పాలకులతోడ. గౌరవ శ్రీనిధానా = గొప్పతనముకలిమికి నిధియైనవాఁడా॥ ౨౧౭ ॥ నిరవధిక=మేరలేని. పరిపాక=పక్వమయిన. పరిచిత=వాడుకపడిన. సనాథ=కూడిన.]

శ్రీమత్పాండురంగవిట్ఠలస్వామినే నమః.

పాండురంగమాహాత్మ్యము.

ద్వితీయాశ్వాసము.

క ॥ శ్రీదయితచరణసేవా । ప్రాదుర్భవదఖిలవిభవభాసురసరసా । హ్లాదకవితాకళావిద్యా । వేదీ రామానుజేంద్ర వేదాద్రీశా ॥ ౧ ॥ వ ॥ ఆకర్ణింపుమాగోకర్ణకుండలుండు సకుమారంబుగ్గాఁ గొండరాచూలింగనుంగొని ॥ ౨ ॥ సీ ॥ శైలజవిను వినుషట్కంఠ కరపీఠకుశపల్లవంబులఁగొమరుమిగులు । ధుర్మపీరానదిగలసెనచ్చటనట్టిభైమిదక్షిణతీరభాగమునకు । యోజనంబునసమస్తోన్నతంబగుతీర్థమును క్షేత్రమునుజాలఁబొగడువడయుఁ । బౌండరీకములనభాసిల్లునచట నద్దేవతోత్తముఁడు లక్ష్మీవరుండు । భక్తరక్షణదాక్షిణ్యాసక్తబుద్ధి । యఖిలనిగమౌఘ గిరిగుహాహరిపృథుకము । పాండురంగండుసాకృతిబ్రహ్మలీల । నిలిచియున్నాఁడుభువనవర్ణితవిభూతి॥ ౩॥ వ ॥ ఆదికల్పంబునందలిపదునెనిమిదవద్వాపరంబు కడకందువ శతానందాదిబృందారకసందోహ శిరశ్శిఖర మణిగణమయూఖచ్ఛటారోప మహనీయ చరణనఖరశిఖరుండగు పుండరీకాక్షుండు పాండురంగాహ్వయంబునం బుండరీకుం డను నొక్కభూసుర పుండరీకునకుఁ బ్రత్యక్షుండై భక్తపక్షపాతంబునఁ దక్షేత్ర తీర్థంబులకుఁ బౌండరీకంబులను నామకల్పనంబునాచరించి యాచతుర్భుజుండు నేఁడు నచ్చోటనున్నవాఁడు. అవ్వెన్నునిచరిత్రంబు మీకు శ్రోత్రరసాయనంబుచేసెద వినుండు. ఇదిమీయిద్ధప్రశ్నంబులకు నుత్తరంబయ్యెడునని మృడుండు మునిసన్నిధానంబునఁ గుమారుండువినుకోన గిరికుమారింగటాక్షించి ద్రాక్షాపాకరస పక్షంబులగు నక్షరపిక్షేపంబులొలయనిట్లనియె ॥ ౪॥ చ ॥ అలికులవేణివిస్మరచితాఖిలపుణ్యుఁడగణ్యగణ్యుఁడు।

[శ్రీదయిత=విష్ణుదేవునిదైన. ప్రాదుర్భవత్=పుట్టుచున్న. సరసాహ్లాదక=రసికులనుసంతోషింపఁజేసెడి. వేదీ=తెలిసినవాఁడా॥ ౧॥ గోకర్ణకుండలుండు = పాములచెవిపోఁగులుగలవాఁడు—శివుఁడు. కొండరాచూలిన్=పార్వతిని॥ ౨॥ షట్కంఠ=కుమారుఁడా. భాసిల్లున్=ప్రకాశించును. సక్త= ఆసక్తమైన. నిగమౌఘ= వేదసమూహాము అనెడి. హరిపృథుకము= సింహపుపిల్ల. సాకృతి= ఆకృతితోఁగూడిన ॥ ౩ ॥ కందువన్=కాలమునందు. శతానంద= బ్రహ్మ. శిరశ్శిఖర=తలలయందలి కిరీటముల. మయూఖచ్ఛటా=కాంతిసమూహమును. ఆరోప=మోపుటచేత. మహనీయ=పూజ్యమయిన. నఖరశిఖరుఁడు=గోళ్లకొనలుగలవాఁడు. పుండరీకునకున్=శ్రేష్ఠునకు. కల్పనంబు=కలుగఁజేయుటను. వెన్నని=విష్ణుని. శ్రోత్రరసాయనంబు= చెవులకు ఇంపును. మృడుండు=శివుఁడు. వినుకోనన్=వినఁగా. ద్రాక్షారసపక్షంబులు=ద్రాక్షపండ్లరసమును బోలినవి. అక్షరవిక్షేపంబులు—మాటలు ॥ ౪ ॥ అత్యలఘువివేకపాకఖని=మిక్కుటమైన తెలివియొక్క పరిపా

త్యలఘువివేకపాకఖని యార్యజనస్తవనీయచర్యుఁడు । జ్జ్వలగుణరత్నరత్ననిధిసత్య దయార్జవశాంతిదాంతిమాం । సలగతిపుండరీకుఁడను సన్మునిపొల్చునొకండు పెంపునన్ ॥ ౫ ॥ సీ ॥ చలిచీమనేనియుఁ జాఁ ద్రొక్కఁ శంకించుఁబలుకఁడెన్నఁడు నృషాభాషణములు । కలుషవర్తనులున్న పొలముపొంతఁజనండు కలిమికుబ్బఁడు లేమికలఁగఁ డాత్మఁ । దలమెత్తిచూడఁడెవ్వలనఁబరస్త్రీల ధైర్యంబువిడఁడెట్టిదద్దఱుటల । నొరులసంపదకునై యుపతపింపఁడులోన నిందింపఁడెంతటినీచునైన । మిన్నకయుపూడఁడాఁకలిగొన్నకడుపు । సర్వభూతదయో దయోత్సవమొనర్చు । నిగమఘంటాపథైకాధ్వనీనబుద్ధి । బ్రహ్మవిద్యానవద్యుండు బ్రాహ్మణుండు ॥ ౬ ॥ చ ॥ హరిహయదేశికాభుఁడగునమ్మహిదైవతమాళియందు బం । గరువునకుర్మృగీమదసుగంధముసంధిలుభాతినంబుజో । దరచరణారవిందసతతస్మృతిలోలుపమైనబుద్ధియుర్ । బరిణతిగాంచెసంపదలపైమరియుంజనియించుసంపదల్ ॥ ౭ ॥ సీ ॥ మొదలఁగామక్రోధములబరాబరిచేసిసత్యవాఙ్నియమంబుసంగ్రహించి । సాత్వికస్వల్పభోజనలబ్ధిఁబ్రాణ్వాఁగియంగాష్టకాసక్తిఁబవనుపట్టిచి । తరిచిముప్పదిరెంటుతత్త్వంబులూహించి మదిసత్త్వసంపదమస్తరించి । తెలిసిముద్రాసనంబులమేనిపనిగొని పాపపూరుషుపటాపంచచేసి । యతఁడుమూలాలవాలగహ్వరకరండ । కుండలీస్థానగోకర్ణకులకలాప । తత్త్వదర్శనవర్ణాధిదైవతదశ । నిర్ణయంబెంతయంతయునిజముగాంచి ॥ ౮ ॥ చ ॥ మనుహఠరాజయోగముల మర్మమెఱింగి తదర్థసిద్ధినె । హ్మనము దలిర్చి హృజ్జలజ

కమునకుగని. స్తవనీయచర్యుఁడు= పొగడఁదగిన నడవడిగలవాఁడు. ఉజ్జ్వలగుణరత్నరత్ననిధి= ప్రకాశించునట్టి మేలైనగుణములనెడి రత్నములకునిధి. ఆర్జవ = ఋజుభావము. మాంసలగతి=బలిసిన నడవడిగలవాఁడు ॥ ౫ ॥ చాన్= చావ. మృషా=అబద్ధమయిన. కలుషవర్తనులు=పాపపునడవడిగలవారు. పొలముపొంతన్= తావువెంబడిని. అలఁగఁడు= చలింపఁడు. దద్దఱుటలన్= సంకటములందును. ఉపతపింపఁడు= సంతాపమునొందఁడు. నిగమఘంటాపథైకాధ్వనీనబుద్ధి= వేదమార్గమనెడిపెద్దబాటయందుముఖ్యముగవర్తించునట్టిబుద్ధిగలవాఁడు ॥ ౬ ॥ హరిహయదేశికాభుఁడు=బృహస్పతినిబోలినవాఁడు. మహిదైవతమాళియందున్=బ్రాహ్మణశ్రేష్ఠునియందు. బంగరువు= బంగారు. మృగీమద=కస్తూరియొక్క. సంధిలు= కూడు. భాతిన్= విధమున. సతతస్మృతిలోలుప= ఎల్లప్పుడుతలఁచుటయందు అనక్తము. పరిణతి=పరిపాకము ॥ ౭ ॥ బరాబరి=జాచ్చరిక. వాఙ్నియమంబు=మాటలనియమము. సాత్విక= శ్రోత్వనుకలుగఁజేయని. లబ్ధిన్ = కలుగుటచేత. అఁగి =అణఁచి. పవనుపట్టిచి= పొందుపఱచి. తరిచి= చక్కఁగా విచారణచేసి. మస్తరించి= లోకువపఱచుకొని. మేనిపనిగొని= దేహమును శ్రమపెట్టి. పటాపంచ = అగోచరము —నాశము. మూలా...నిర్ణయంబు=మూలాధారచక్రమనెడి గుహారూపమయిన బరణియందలి కుండలీస్థానమునందుండుసర్పసమూహమునకు ఆధరణమువంటి శేషునిదైన తత్త్వమును, అవఁగా [illegible] తత్త్వమునుకనఁబఱచునట్టి బీజాక్షరములు అధిదేవతలు దశములు వీనియొక్క నిర్ణయము ॥ ౮ ॥ మను =మంత్రము. తదర్థసిద్ధిన్ = దానివలని ప్రయోజనముయొక్క నెఱవేఱుటచేత, [illegible] మాన సపట్పదంబున్= హృదయ కమలముచేతఁ బ్రకాశించుచున్న మనస్సనెడి [illegible]

మండితమానసషట్పదంబున । గ్ఘనరథభూషణంబు వెలిఁ జూడనినిద్దపునిట్టచూపునన్ । మునుకొనిచొక్కులోననిజమూర్ధగళత్సుధసేదదేర్పఁగన్ ॥ ౯ ॥ మ ॥ శతపత్రాక్షము శిక్యసఖ్యభృతి చంచన్మౌళిసన్నాహము । న్నతనాసాముకుళంబు పూర్ణతరచంద్రస్నిగ్ధముగ్ధాననం । బతసీసూనసవర్ణవర్ణమతిసౌమ్యంబబ్జనాభంబు శ్రీ । శ్రితవక్షంబు మహామహంబు కడుఁబర్వెందన్మనఃపేటికన్ ॥ ౧౦ ॥ సీ ॥ సనకసనందనాదినిఖిలాంతర్వాణిహృల్లీనభావంబుసల్లపెట్టి । విశ్వంభరాభోగవివిధమూర్త్యంతరస్ఫురితానుభావంబుబుజలువైచి । శింశుమారాకృతిస్వీకృతిచైకుంఠవట్క విహారంబుజాఱవిడిచి । క్షీరోదమధ్యస్థలీగత్నగగుహాగర్భనివాసంబుకచ్చువదలి । పుండరీకేక్షుఁడుండుశిఖండిబర్హ । మండితశిఖండకుఁడునతాఖండలుండు । పుండరీకునిమానసాంభోజపీఠి । మిండతుమ్మెదమైయుండునిండుకొలువు ॥ ౧౧ ॥ ఉ ॥ అన్వహముర్ బ్రవృద్ధమగునంబుజనాభపదారవిందభ । క్తిన్వహికెక్కుచున్ వసుమతీసురవంశవతంస మెల్లవా । రున్వినుతింపఁబెంపెసఁగుప్రోదియొనర్చుచుఁ దల్లిదండ్రినెం । దున్విధానురూపతనుదోహదభోజనపూజనాదులన్ ॥ ౧౨ ॥ క ॥ హరిభక్తియుగురుభక్తియు । నురురక్తియుఁబుటముగాఁగయోగీంద్రశిఖా । భరణమముక్తామయతా । స్ఫురణముభువనప్రశస్త

దలితుమ్మెదను. వెలిన్= బయట. నిద్దపునిట్టచూపునన్ = స్నేహముతోడి చలింపని చూపుచేత. మునుకొని = మునుమించి. నిజమూర్ధగళత్సుధ= తనతలనుండిజాఱుచున్న యమృతము. సేద= శ్రమను ॥ ౯ ॥ శతపత్త్రాక్షము=కమలములవంటికన్నులుగలది. శిక్య...సన్నాహము=పిట్టియొక్క మైత్రినిధరించునట్టిమనోజ్ఞమైనశిఖాకవచము(కిరీటము)గలది. నాసాముకుళంబు=మొగ్గవంటిముక్కు. పూర్ణతరచంద్రస్నిగ్ధముగ్ధాననంబు=నిండుచంద్రునివలెకళలుదేఱుచున్న అందమయినమొగము. అతసీసూనసవర్ణవర్ణము= నల్లగిసెపువ్వుయొక్క వర్ణమువంటి వర్ణముగలది. అతిసౌమ్యము= మిక్కిలియొప్పిదమయినది. అబ్జనాభంబు = తామరబొడ్డుగలది. శ్రీశ్రితవక్షంబు=లక్ష్మీదేవిచేత ఆశ్రయింపఁబడినఱొమ్ముగలదియునైన. మహామహంబు= గొప్పదియగుతేజస్సు. తన్మనఃపేటికన్= అతనిమనస్సుఅనెడి పెట్టెయందు. బర్వెన్=వ్యాపించెను ॥ ౧౦ ॥ అంతర్వాణిహృల్లీన భావంబు= తత్త్వశాస్త్రిమునెఱిఁగినవారిమనస్సులందలయించియుండుటను. సల్లపెట్టి=సల్లించి—వదలి. విశ్వంభరా...అనుభావంబు=సర్వమునుధరించునట్టిగొప్పవియనానావిధములునైనరామకృష్ణాదిమూర్తులచేతప్రకాశించునట్టిమహిమను. బుజలువైచి= సున్నలుపెట్టి—మాని. శింశుమారాకృతిస్వీకృతిన్ =మొసలిరూపమునుపొందుటచేత—మత్స్యవతారమెత్తుటచేత ననితోఁచెడి. క్షీరోద= పాలసముద్రముయొక్క. గుహాగర్భనివాసంబు= గుహలోపలియునికియందలి. కచ్చు=అపేక్ష. శిఖండిబర్హమండితశిఖండకుఁడు= నెమలిపించెచేత అలంకరింపఁబడిన పిల్లజుట్టుగలవాఁడు. నతాఖండలుండు=మ్రొక్కినయింద్రుఁడుగలవాఁడు. మానసాంభోజపీఠిన్=మనఃకమలమనెడిసింహాసనము నందు. మిండ=మగడైన ॥ ౧౧ ॥ అన్వహమున్=ప్రతిదినమును. ప్రవృద్ధము=పెరిగినది. వహికిన్= ప్రసిద్ధికి. వతంసము=శ్రేష్ఠుఁడు. పెంపెసఁగు= మిక్కిలి యతిశయించునట్టి. ప్రోది= రక్షణము. అనురూపతనుదోహద=తగినవలఁగుపెట్టిస్నానముచేయించుట ॥ ౧౨ ॥ ఉరురక్తి=అధికమయిన యనురాగము. పుటముగాఁగన్ —హెచ్చఁగా. ముక్తామయతాస్ఫురణము=ముక్తిపువికారము

ముగఁ జిగిమీఱెన్ ॥ ౧౩ ॥ సీ ॥ మునుమీనగుటఁబట్టి మునులువైచినబత్తి వలఁబోలె నెఁజికెక్కు మావలఁదలిర్ప । వెలితిగాఁజవిగొన్న వెన్నముద్దయుఁబోలె శంఖంబువామహస్తమునఁదనర । జగదండవహకాలచక్రభ్రమణహేతుదండమైనిజధేనుదండము మరల్సం చిఁబట్టినపద్మజాతాండములలీల వలకేల గ్రచ్చకాయలుఁఘటిల్ల । గలయఁబూచినకల్ప వృక్షంబుచాయ । సరసవనపుష్పమాలికాభరసమగ్ర । విగ్రహముతోడ విలసిల్లువిష్ణు నెదుట । మందహాసేంద్రకౌరిమి మాఁగినిపండు ॥ ౧౪ ॥ క ॥ నియమాంతంబున సత్యా । ప్రియరూపముతోడఁగూడఁబెనఁచినయంత । ర్నయనముసడలిచిపిత్సపా । దయుగార్చాధీనబుద్ధిఁ దహతహ వెలుఁగన్ ॥ ౧౫ ॥ ఉ ॥ పావనదృగ్విలాసములు బాహ్యగతింబచరించిచంద్రికా । శ్రీవిభవంబులంబల్లుచ సేయుముఖప్రభలుల్లసిల్లఁగా । మైవదలించిపూర్వమగుమట్టును గాఢ్పనుసాగనిచ్చిపైఁ । గావలియిడ్డశక్తులనగౌరవ దృష్టిఁబరిగ్రహించుచున్ ॥ ౧౬ ॥ సీ ॥ తనువుతోఁజరియించుధర్మదేవతఁబోలె మెలఁపునవనవాటిఁగలయఁదిరిగి । గణనమీరినశార్ఙ్గిగుణములుహృదయసంపుటినించుక్రియవిరుల్ బుట్టఁబెట్టి । తనకుఁబవిత్రవర్ధనమెకృత్యంబను కరణినూతనకుశోత్కరము గూర్చి । యపవర్గఫలసిద్ధిహుదనైనఁజేపట్టుకైవడిబహుఫలోత్కరములొడిచి । యోగయాగంబుసలుపుచోనూర్మిపశువి । శసనమొనరించుటకుయూపసమితిదెచ్చు । భాతిసమిధలుగొనిమహాప్రాజ్ఞుఁడతఁడు । వచ్చులేఁబగటికినిజావాసమునకు ॥ ౧౭ ॥ క ॥ పిహితమతింబరిచారక । సహస్రమయిపిత్సయుగంబు సంభావించున్ । గృహమేధివ తంసమునిజ । మహిళామణియప్రతీపమతిఁదోడ్పడఁగన్ ॥ ౧౮ ॥ సీ ॥ ఆపాదమస్తంబు

గలప్రకాశము. భువనప్రశస్తముగన్=లోకమునందుశ్లాఘ్యముగ. జిగి=నిగనిగనికాంతి ॥౧౩॥ బత్తి=భక్తి. చవిగొన్న=రుచిచూచిన—భుజించిన. జగదండ...దండమై=బ్రహ్మాండమునువహించినకాలచక్రముతిరుగుటకు కారణమైన కఱ్ఱయై. ధేనుదండము=పసులనుదోలెడికఱ్ఱ. లీలన్=విధమున. వలకేలన్=కుడిచేతియందు. చాయన్=విధమున. మంద...పండు = గొల్లయిల్లాండ్రయొక్క స్నేహమనెడివృక్షమునందుపండినపండు—బాలకృష్ణుఁడు ॥౧౪॥ సత్యాప్రియ=కృష్ణునియొక్క. అంతర్నయనము=లోచూపు—యోగదృష్టి. తహతహ=తమకము ॥ ౧౫॥ బాహ్యగతిన్= బయటిసంచారమునందు. చరించి=ప్రసరింపఁజేసి. వలుద=అలక్ష్యము. మైవదలించి=దేహమును నడలవిడిచి. శక్తులన్=ఇచ్ఛాదిశక్తులను ॥౧౬॥ మెలఁపునన్=మెలఁకువతో. హృదయసంపుటిన్=మనస్సనెడిపెట్టెయందు. కుశోత్కరము=దర్భలనమూహమును. అపవర్గ=మోక్షముయొక్క. హుదను=సమయము. ఊర్మిపశువిశసనము=శ్వాసమనెడిపశువునుచంపుటను. యూపసమితిన్=యాగపశువులనుకట్టెడికంబములనమూహమును. భాతిన్=విధమున. లేఁబగటికిన్=తెల్లవారినతరువాతజామునకు. నిజావాసమునకున్=తనయింటికి ॥ ౧౭ ॥ పరిచారకసహస్రము=పరిచారకులయొక్కసహస్రము కలవాఁడై—అనేక పరిచారకులమాటు తానేఅయి. పిత్సయుగంబున్=తల్లిదండ్రులను ఇద్దఱను. గృహమేధివతంసము=గృహస్థులలోశ్రేష్ఠుఁడు. మహిళామణి=స్త్రీరత్నము. అప్రతీపమతిన్=అనుకూలబుద్ధితో ॥ ౧౮॥ ఆపాదమస్తంబు=కాలుమొదలు కొప్పువఱకు

నంటునూనియ గాఁచి నయముగా నుద్వర్తనం బొనర్చు । జలకమార్చు నఖంపచస్వచ్ఛజలములఁ దడియొత్తుఁగడుమెదుగుడులఁబొగవి । లఘుధౌతవసనపల్లవములు గట్టించు శిరసార్చునృదులీలసురఁటివిసరి । చేయూఁతయొసఁగి వేఁచేయించులోనికిద్వారావతిగళంతిఁదానెయొసఁగు । తెలుపుసంధ్యాసమాధివిధిప్రయుక్తి । నగ్నిఁ వేల్పించువిష్ణుసహస్రనామ । పాఠమొనరించు తతిఁదోడుపడుగురునకు । కవలుఁ వోకుండఁబుత్రుఁడోకలువకంటి ॥ ౧౯ ॥ తే ॥ చూపుచాలమివివిధరూపోపకరణ । వితతిఁదడవాడుజనకునానతిశిరమునఁ । దాల్చినిద్దంపుబుద్ధిఁ దద్దారకుండు । చక్రహస్తార్చనమునకుపక్రమించు ॥ ౨౦ ॥ సీ ॥ అభిషేకమొనరించు నాకాశవాహినీ జననకారణపాదజలరుహునకు । వైచుఁదోమాలియ వైజయంతీకాంతి వలయితవక్షఃకవాటునకును । గౌశేయమర్పించుఁ గాంచనమయపట్టుపల్లవారుణకటిబంధురునకుఁ । జందనంబలఁదునీశేంది రాకుచకుంభ సంగికుంకుమపంకిలాంగునకును । రత్నహారంబుసాతు నిర్యత్నసిద్ధ కౌస్తుభోదర్చిరభిరామకంధరునకు । ధూపకల్పనమున్నగా దీపమిచ్చుఁ । దెరవయాతఁడు త్రైలోక్యదీపకునకు ॥ ౨౧ ॥ క ॥ నిఱుదచిగురనఁటియాకున । నిడివివిధాన్నములుభూసురేశ్వరుఁడొసఁగున్ । బడిఘంటమొరయఁజేయుచు । జడనిధితల్పునకుఁబూర్ణసంకల్పునకున్ ॥ ౨౨ ॥ క ॥ భూమిసురసూతిసాల । గ్రామశిలావారికంబుగర్భఫ్రముది । వ్యామోదశ్రీతులసీ । కోమలదళసురభితంబుగురునకునొసఁగున్ ॥ ౨౩ ॥ మ ॥ తిరువారాధనమిట్లొనర్చిధరణీదేవాన్వయశ్రేష్ఠుఁడా । హరికర్పించుటఁబావనంబులగుశాల్యన్నంబులున్ నేతులున్ । వరుగుల్ చేరులు పప్పులప్పడములున్ దాలింపులుంబూపముల్ । పరమాన్నంబులుఁ బెట్టునెట్టనభుజింపన్ దల్లికిండ్రికిన్ ॥ ౨౪ ॥ వ ॥ ఇట్లుకడువృద్ధులు శిథిలబుద్ధులునగు జనయిత్రీజనయితలఁగనిమని నడచుచు నడు

క. ఉద్వర్తనంబు=నలఁగు. జలకమార్చున్=స్నానముచేయించును. నఖంపచ= గోరువెచ్చనైన. మెదుగుడులన్=మెత్తనిగుడ్డలతో. లఘుధౌతవసనపల్లవములు=తేలికయై పరిశుద్ధములైన చిగుళ్లవంటి వస్త్రములను. సురఁటి=విసనకఱ్ఱ. ద్వారావతిన్=ద్వారకముతోడిముక్కుగల. గళంతిన్=గిండిచెంబును. కవలువోకుండన్=ముందుపఠించినదిమఱలపాఠమునందుగలయకుండ ॥ ౧౯ ॥ తడవాడు=తడవుకొను. ఆనతి=ఆజ్ఞ. నిద్దంపు=ప్రేమతోడి. తద్దారకుండు=ఆచిన్నవాఁడు. చక్రహస్తార్చనమునకున్=విష్ణుదేవుని ఆరాధనమునకు ॥ ౨౦॥ ఆకాశవాహినీ=మిన్నేటియొక్క. తోమాలియ=నవమాల. వైజయంతి=వైజయంతి యనెడి పూలమాలికచేత. కౌశేయము=పట్టుపచ్చడము. కటి=నడుముచేత. బంధురునకున్=ఒప్పిదమయినవానికి. సంగి=అంటిన. పంకిల=అడుసైన. చాతున్=ధరింపఁజేయును. నిర్యత్న ... ధరునకున్=యత్నములేకయే సిద్ధించినకౌస్తుభమణియొక్క మిక్కుటపుప్రకాశముచేతమనోజ్ఞమయినమెడగలవానికి ॥ ౨౧॥ అనఁటి=అరఁటి. బడిన్=వెంబడిని. మొరయఁజేయుచున్=వాయించుచు. జడనిధి=సముద్రము ॥ ౨౨ ॥ కంబుగర్భమున్=శంఖములోనిదానిని. దివ్యామోదశ్రీ=మంచివాసనయొక్క కలిమిగల. సురభితము=పరిమళముకలుగఁజేయఁబడినది ॥ ౨౩ ॥ తిరువారాధనము=దేవతార్చనము. పూపములు=పిండివంటలు. నెట్టనన్=సమృద్ధిగా ॥ ౨౪ ॥ శిథిల=పటుత్వములేని. జనయిత్రీజనయితలన్=తల్లిదండ్రులను. మచ్చికన్

గులకుమడుఁగులోఁ ద్రొక్కుచు నడుగు నెడఁ బులిజున్నెనియుం దెచ్చియిచ్చుచుఁ గోత్రీత్రయ
గుమచ్చికం గచ్చువదలక గోముమెఱసి రోమమనగాయలంగా నోముచుఁ గాలోచి
తంబుగా నోములునోమించుచు నర్ధరామర నందనుండు జగదభినందితుండై యుం
డి వెండియు ॥ ౨౫ ॥ క ॥ పరలోకావాససుఖా । దరపరతం జననితల్లిదండ్రులకొనఁ
గాఁ । గురుభక్తినిగుడుకొడుకతి। కరుణామతిఁ గంగఁ స్థిగయఁ బిండంబుల్ ॥ ౨౬ ॥ క॥
ప్రేయసివలనఁ బ్రబోధవి। ధేయమతులనుతులఁ గాంచితీర్చెఁ బితౄణం । బాయయ్య
తదీయంబగు । ప్రాయపుఁ బోఁద్రిద్దంతఁ గొంతపడమరదిరిగెన్ ॥ ౨౭ ॥ క ॥ భాషా
విభునిభుఁడమ్ముని । యీషణదూషణమొనర్చి యిలుమఱచిమదిన్ । శేషఫణిశయనుఁ
గనుసఖి । లాషోన్నతిఁ జేయుఁదప మిలాధరతనయా ॥ ౨౮ ॥ సీ ॥ మిసిమింతుఁడు
ను గాకవసియించుఁ గుత్తుక బంటినీరను బుండువంటిఁ జలిని । మోముదమ్మికిఁ జేటిమొత్త
మై పొగపర్వ వ్రేలుఁ గ్రిందలగాఁగ వృక్షశాఖ । వేరువెల్లఁకి కాయగూరపండని కోరమద
రాగ్నిగాడ్పు చేనుజ్జగించు । నేచియీచెవి గాడ్పు నాచెవిఁ బోవఁగ నుబ్బిలింగముఁ బో
లెనుండు నెండ। నంతరాయాంధకారంబులలమికొనిన। నడఁచునిజధైర్యసూర్యోదయం
బుచేత । దానవారినిగుఱిచేసితనకుఁ బోదు । నాకుఁ బోదనినమ్మి నుశ్లోకుఁడతఁడు॥౨౯॥
ఉ ॥ ఓగజరాజగామిని మహోగ్రపునోములు నోఁచుచున్నయ । య్యోగివరే
ణ్యు నేనుమునునుల్లమువెన్నవలెంగరంగెహృ । ద్యోగసమగ్రగోపవనితాజనతాపరి
రంభసంభ్రమో । ద్యోగకళాప్రవర్తికిఁ జతుర్ముఖవంచితధూర్తకీర్తికిన్ ॥ ౩౦ ॥ సీ॥
యతిమనోగృహదీపికాంకూరమగులీల గోవర్ధనాచలగుహ మెలఁగుచు । గిరికూటతటవ
టతేటకిరాజముఁ రీతి రాధవక్షవమీఁద వ్రాలినగుచుఁ । జితాభ్రభ్రములనేలుసుత్రాము
కైవడిఁ బలువన్నెయాల మందల మెలఁపుచుఁ । గమలకాననమధ్యకలహంస విభ భా
తిఁ గూర్మి నెచ్చెలిపిండుగూని చెలఁగుచుఁ। జంద్రబింబమునకుమ్రుదుస్వనముగఁ బు । రచ
నసంజ్ఞార్హ్వాశంఖమూఁదుచు నొనర్చు । నాటలన్నియుఁజాలించియరిగెఁదపసి । పర్ణశా
లకు దేవకీతర్ణకంబు॥ ౩౧॥ చ॥ లలితశిరీషపుష్పమృదులంబులు నీచరణంబులక్కటా।

=మరులుచేత. కచ్చు=ప్రీతి. గోము=శ్రమమెఱుఁగమి. ఓమనగాయలంగాన్—చేతులమీఁద నేత్రి
ప్పుటగా. ఓముచున్=పోషించుచు. జగదభినందితుండు=లోకులచేతఁ బొగడఁబడినవాఁడు॥౨౫॥
౨౬॥ ప్రేయసి=ప్రియురాలు=పెండ్లాము. ప్రబోధవిధేయమతులన్=విశేషజ్ఞానము వినయము
మీనితోడిబుద్ధిగలవారిని. పితౄణము=పితృదేవతలబుణమును ॥ ౨౭ ॥ భాషావిభు=బ్రహ్మతో
డ. ఈషణ=పెండ్లాము బిడ్డలు ధనము వీనియందలియాశను ॥౨౮॥ మిసిమింతుఁడు=అలసినవాఁ
డు. క్రిందల=తలక్రింద. ఉజ్జగించున్=పోఁగొట్టును—అణఁచును. గాడ్పు=గాలి. అంతరాయాం
ధకారంబులు=విఘ్నములనెడిచీఁకట్లు॥౨౯॥ నేమమునన్=నియమముచేత. ధూర్త=మోసపు॥౩౦॥
దీపికాంకూరము=చిగురుముగ్గవలెఁ దోఁచెడిదీపము. కటక్=కేకలువేయుచున్న. వ్రాలి=ఒఱగి.
చిత్రాభ్రములన్=నానావర్ణములుగల మేఘములను. సుత్రామువైవడిన్=ఇంద్రునివలె. మెలఁపు
చున్=త్రిప్పుచు=కాచుచు. పిండు=సమూహము. చెలఁగుచున్=సంతోషించుచు. రచనన్=వి
ధమున. దేవకీతర్ణకంబు=దేవకీదేవి బిడ్డ— కృష్ణుఁడు ॥ ౩౧ ॥ శిరీష=దిరిసెన. మృదులంబులు=

యిలయివిరూక్షమిట్టులలయించుట గాదని ప్రార్థనామృదూ । క్తులు సెలఁగం
గవెంపొదివితొల్పదువుల్ తగువిన్నపంబులం । బలుమఱుఁ జేయుచందమున బంగ
రుటందియలుగ్గడింపఁగన్ ॥ ౩౨ ॥ క ॥ మెత్తఁగనూటినచుట్టుం । గత్తిగమథుకైట
భోరుకంఠములలనా । డొత్తినహత్తిన చెన్నుం । దిత్తులక్రియఁ దొడల యద్దతిత్తు
ఱ్ఱమ్మెల్లన్ ॥ ౩౩ ॥ క ॥ మాయావృతుఁడగునాత్ముని । సోయగమునఁ దెగడుటగఁ
పోఁగలుముచ్చు । దైయునికిసంగరహితం । బయ్యెన్గాకున్నజఘనమభిరామమగున్ ॥
౩౪ ॥ క ॥ ఇటనభమిటభూవలయం । బిటబలిసద్మంబునుండు నిరవులనియనన్ ।
బటువులగువళులచెలువునఁ । బుటపుటనైయున్న చిన్నిబొజ్జగదల్గన్ ॥ ౩౫ ॥ చ॥
తులసికిఁ బచ్చరాకుదురు తోయదవాహనరత్నవేదియ । క్కలిమిమెఱుంగుఁబోఁడికిని
గౌస్తుభఘర్మగభస్తికిన్ నభ । స్థలమున నంగబొల్చినిరతంబుకృపావిభవంబు నింటి
బో । ర్తలువ్రుఁదలంపు సేయుచు నురంబు గరంబు పరిస్ఫురింపఁగన్॥ ౩౬॥ క ॥ కలు
షఖగవధవిధానా । కలితఘుటికలనఁగ గ్రచ్చకాయలువలచే । నెలకొనునలజిలిబిలివ
న్నెలవన్నెలసంచినిండియింపలరారన్ ॥ ౩౭ ॥ క ॥ లలితనిజవామకరతల । కలి
తకసత్కంబుకాంతిగలకలనవ్వున్ । గలువలచెలిగిలిగింతల । నలువగుజాలన్ బిసాళి
నలువగుజాలన్ ॥ ౩౮ ॥ క॥ నిజధైర్యోదార్యములను । గజములకుంబోడమునిడుదక
రములుఁబోలెన్ । భుజములుపోషితభక్త । వ్రజములుకరవిజితపుష్కరజములుపొద
లున్ ॥ ౩౯ ॥ క ॥ వరనైకస్తంభ కనక । సదనముసిరికొలికొనర్చు స్రష్టనిలుపున।
వెమ్మదలింటిశంఖశంకువొ । యిదియనఁగాఁగంబుకంఠమింపువహింపన్॥౪౦॥ క॥బిం
కపుఁ బ్రాఁతలవాతెఱ। మంకెనపూఁదేనెతేటమానకపైపై। నింకఁగనింకఁగఁబల్మఱుఁ।

మిక్కిలిమెత్తనివి. రూక్షము=కఠినము. కాదు=తగదు. వెంపొదివి=వెంబడించి. తొల్పదువులు=
వేదములు. ఉగ్గడింపఁగన్=మ్రోఁగఁగా॥౩౨॥ నూటిన=వదనుపెట్టిన. హత్తిన=అంటిన. చెన్నుం
దిత్తులక్రియన్=అందమైనసంచులవిధమున॥౩౩॥ మాయావృతుఁడు=మాయచేత ఆవరింపఁబడిన
వాఁడు. సోయగమునన్=అందముచేత. తెగడు=తిరస్కరించు॥౩౪॥ నభము=ఆకాశము. బలి
సద్మంబు=పాతాళము. ఇరవులు=చోట్లు. బటువులు=గుండ్రనివి. వళులచెలువునన్=ముడుఁతల
యందముచేత. పుటపుటనై=క్రమముగాపెరుగుచున్నదై॥౩౫॥ తోయదవాహనరత్నవేది=ఇంద్ర
నీలమణులయరుఁగు. ఘర్మగభస్తికిన్=సూర్యునికి. నభస్థలము=ఆకాశప్రదేశము. బోర్తలువున్=
పెద్దతలపును. పరిస్ఫురింపఁగన్=చక్కగాప్రకాశింపఁగా ॥ ౩౬॥ ఆకలితఘుటికలు=గ్రహింపఁ
బడినగుండ్లు. జిలిబిలి=చిన్న. వన్నెలసంచి=అందమైనతిత్తి ॥ ౩౭ ॥ లలిత=మనోజ్ఞమయిన.
కలిత=కూడిన. కసత్కంబు=ప్రకాశించునట్టి శంఖముయొక్క. కలువలచెలిగిలిగింతలన్=చం
ద్రునిచక్కిలిగింతలచేత—సోఁకులచేత. నలువు=ఒప్పిదము. జాలన్=చంద్రకాంతమణులను.
బిసాళినలువగుజాలన్=ప్రకాశించునట్టిహంసలను ॥ ౩౮ ॥ కరవిజితపుష్కరజములు=అరచేతుల
చేతజయింపఁబడినతామరలుగలవి. పొదలున్=అతిశయించును॥ ౩౯ ॥ సదనము=ఇల్లు. స్రష్ట
=బ్రహ్మ. శంకువొ=మేకో॥ ౪౦ ॥ బింకపు=నిక్కుగల. మంకెంచుట=త్రాయుట. బచ్చెన=వర్ణ

బింకించుటఁ బోలె మోవి బచ్చెన హెచ్చెన్ ॥ ౪౧ ॥ క ॥ తళుకు మొగము నెలపడకము। నెలవున నిడుదీరుగాఁగ నిలిపిన యాఖం। డలనీలకళికక్రియ ని। ట్టలమెచ్చుట నాసికాపుటము ద్దీపింపన్ ॥ ౪౨ ॥ తే ॥ తళుకుఁ జెక్కులు మకరకుండలకలాప । మరకతద్యుతిరింఛోళిహారిణ లక్ష్మి । మండలంబుల లాంఛనమంజిమములు । గానిపించు విధంబునఁ గలయఁ బ్రాకె ॥ ౪౩ ॥ చ ॥ తరళమసారసారనిభతారకముల్ సితపద్మపత్రబంధురములు రాధికాహృదయతోయజకోరకబోధనక్రియా । తరుణతరార్కరుగ్విలసితస్ఫుటరక్తిమసక్తకోణభా । స్వరములు సూక్ష్మపక్ష్మములు వాలికకన్నులు చెన్నుమీఱఁగన్ ॥ ౪౪ ॥ తే ॥ అలకతిమిరంబు తనుఁ గప్పననుభయమున । ముఖసుధాసూతి నునువెల్గుములికిఁ గూర్చి । నవదరించిన సింగిణి చాయ నొసలి । వంకచూపునఁ దగెఁ గటి వంకబొమలు ॥ ౪౫ ॥ క ॥ బలభిదుపలాద్రిమాలిక । బలపలగాఁ బొదువుముదిరపటలము పగిదిన్ । లలితోత్తమాంగతలమున । జిలుఁగుం దళుకొత్తు ధళిదిచిక్కముదనరన్ ॥ ౪౬ ॥ శా ॥ దిగ్వాసుండురుపింఛలాంఛితశిఖోదీర్ణుండు వర్షాపయోముగ్వర్ణుండు నవాంబుజాహితలతాముక్తాంగదుండుర్ సుధా । రుగ్విస్మేరముఖుండనంగశతజిన్మూర్త్యాధికుం డగ్రభూ । వాగ్గర్వోద్భవభూమి శ్రీవిభుఁడు శ్రీవత్సాంకవక్షుండునై ॥ ౪౭ ॥ క ॥ నాడువులపడఁతుకమగనికిఁ । బాడచూపనితనదు రూపు పొడగనిపించెన్ । జడనిధిశయనుఁడు కొంగున । ముడిచినమణిగాదె భక్తముఖ్యులకెల్లన్ ॥ ౪౮ ॥ క ॥ నిగనిగనివిదళకదళీ । యాగళిన్నగి జిగిదొలంకు నూరులఁ గనిచో ।

ము॥ ౪౧॥ ఆఖండలనీలకళికక్రియన్=ఇంద్రనీలపుమొగ్గవలె. ఇట్టలము=హెచ్చినది॥ ౪౨॥ రింఛోళి=సమూహము. మంజిమములు=మనోజ్ఞతలు. కలయఁ బ్రాకెన్=అంతటను వ్యాపింపఁగా॥ ౪౩॥ మసార=ఇంద్రనీలమణులయొక్క. తారకములు=కంటినల్లగ్రుడ్లు. బంధురములు=ఒప్పిదములైనవి. బోధనక్రియా=తెలియఁజేయు వ్యాపారముచేత. అర్కరుక్=సూర్యకాంతిచేత. సక్త=పొందిన. కోణభాస్వరములు=కొనలచేత ప్రకాశించునవి. పక్ష్మములు=ఱెప్పలుగలవి. వాలిక=దీర్ఘములైన॥ ౪౪ ॥ అలకతిమిరంబు=ముంగురులనెడిచీఁకటి. సుధాసూతి=చంద్రుఁడు. నునువెల్గుములికిన్=కొంచెపుప్రకాశమనెడి బాణమును. నవదరించిన=వట్టిన. సింగిణిచాయన్=వింటివిధమున. కటి=నల్లనైన ॥ ౪౫ ॥ బలభిదుపలాద్రిమాలికన్=ఇంద్రనీలమణులకొండకొమ్మునందు. పలపలగాన్=విరళముగా. ముదిరపటలము=మేఘసమూహము. లలితోత్తమాంగతలమునన్=మనోజ్ఞమయినతలమీఁద. జిలుఁగుందళుకొత్తు=కొంచెపువెలుఁగు దోఁచునట్టి॥ ౪౬॥ దిగ్వాసుండు=దిగంబరుఁడు. ఉరు...దీర్ణుండు=గొప్పనెమలిపించెచేత గుబ్బతిడఁబడిన సిగచేత అధికుఁడు. వర్షాపయోముగ్వర్ణుండు=వానకాలపు నల్లమబ్బువన్నెగలవాఁడు. నవాంబుజాహితలతాముక్తాంగదుండున్=క్రొత్త(లేఁత) చంద్రరేఖవంటి ముత్యాలభుజకీర్తులుగలవాఁడు. సుధారుగ్విస్మేరముఖుండు=చంద్రునివలె వికాసముపొందిన ముఖముగలవాఁడు. అనంగ...ధికుండు=మన్మథులను అనేకులను జయించెడి చక్కఁదనముచేత అధికుఁడు. అగ్రభూ వాగ్గర్వోద్భవభూమి=బ్రాహ్మణులమాటగర్వమునకు పుట్టినచోటు॥ ౪౭॥ నాడువులపడఁతుక=సరస్వతి. పొడగనిపించెన్=[illegible]॥ ౪౮॥ విదళ=ఆకులులేని. జిగిదొలంకు=కాంతి అతిశయించెడి. చొక్కఁగదురన్=[illegible]ములు.

చొక్కఁగదురఁ జేయు జగత్త్రితిఁ । దగ్గిలి కనుంగొనుచు మునిమదావళమెలమిన్ ॥ ౪౯ ॥ తే ॥ విపులవీక్షణశక్తిచే వెండికుండ । లీంద్రతలిమాంగరుచిసుధ యెత్తి గ్రోలి । సంతతవ్రతకల్పనాజాయమాన । దుస్తరక్లేశమంతయుఁ దొలఁగఁ ద్రోచి ॥ ౫౦ ॥ ఉ ॥ అవ్వనదల్పుపచ్చవెదురంఘ్రియుగాంతరవీధి నూఁది య । గ్రావనిఁ దేజరిల్లు గటిహస్తసమర్పితుఁ గౌస్తుభాంకునిం । దీవిభు నింద్రనీలనిభదేహుఁ గనుంగొని హర్షవర్షధా । రావిలమానసుండగుచు నమ్ముని కృత్యవిమూఢబుద్ధియై ॥ ౫౧ ॥ చ ॥ విలిఖితమో శిలాకృతియొ విస్మృతిరూపవహించెనో యనన్ । జలనవిదూరుఁడయ్యుఁ దొలుపాలిపయోధరధారఁ దోఁగున । య్యలఁ దళుకొత్తు కొత్తపులు నేపున వేపులకల్ తనూలతన్ । మొలవఁగనున్న నవ్విభుఁడు తాపసముఖ్యునిట్లనున్ ॥ ౫౨ ॥ ఉ ॥ నిచ్చలు నిచ్చలోఁ బొడలు నీపితృభక్తికి జ్ఞానశక్తికిన్ । మెచ్చితి నిచ్చితిం గరము నీ యెడనీయెడ యేల వేఁడుకో । మిచ్చెదఁ జెచ్చెరన్ వలయునీప్సితముల్ శతమేని దీననే । పొచ్చెమునొచ్చెముం జొరదు భూసురకేసరి నమ్ము నావుడున్ ॥ ౫౩ ॥ శా ॥ భస్మోద్ధూళితపాండురాంగమ్ము రమాప్రాణేశు పాదద్వయిన్ । విస్మేరాంబుజగామిహంసమిది నావ్రాల్చుచున్ లేచి దే । వాస్మాకం శరణం త్వమేవ గతిరన్యో నాస్తి దుర్వాసనా । పస్మారం హర యంచుఁ బల్కె మఱియున్ భక్తుండు భక్తిస్పృహన్ ॥ ౫౪ ॥ సీ ॥ పొదలు నీపొక్కిటిపువ్వు కాన్పునఁ గదా పెనుమాయపిల్లలఁ బెట్టుటెల్లఁ । బొడము నీ మొదలి యూర్పుల నేర్పులనకదా చదువుసంధ్యలు గల్గి జగము నునుట । కెరలు నీయముగుఁ ధామగల తేనియఁ గదా పాపంపుఁ బెనుచీఁకటి పలుచనగుట । పొసఁగు నీ తెలిచూపు పసఁ గదా యిది రాత్రి యిదిపగలను మేరలెఱుఁగఁబడుట । భవనఘటనకు మొదలికంబమును బోలె । భువనములకెల్ల నీవాదిభూతుఁడగుట । నిట్టనిలుచున్కి చేఁగాదె నెట్టు

గఁగా. మదావళము=ఏనుఁగు—శ్రేష్ఠుఁడు॥ ౪౯ ॥ కుండలీంద్ర...సుధ=శేషశయ్యయొక్క ప్రకాశమనెడియమృతమును॥ ౫౦॥ అగ్రావనిన్=ఎదుట. ఇందీవిభున్=లక్ష్మీభర్తను. ఆవిల=కలఁకఁబాఱిన. కృత్య=తాను చేయఁదగిన కార్యములయందు॥ ౫౧॥ విలిఖితమో=వ్రాయఁబడినదో—చిత్తరువో. విస్మృతి=స్మృతిలేమి. తొలుపాలిపయోధరధారన్=తొలుకరిమబ్బువలని నీటిధారలచేత. తోఁగు=తడియు. తళుకొత్తు=ప్రకాశించు. పులునేపునన్=గడ్డియొక్క యాధిక్యముచేత. పులకలు=గగుర్పాటులు ॥ ౫౨ ॥ నిచ్చలు=నిత్యమును. ఇచ్చలోన్=మనసునందు. ఇచ్చితిం గరము=అభయహస్తమును నిచ్చితిని. ఎడ=అవకాశము. ఈప్సితములు=కోరికలను. పొచ్చెము=తక్కువ. ఒచ్చెము=అనుమానము॥ ౫౩॥ ఉద్ధూళిత=దుమ్ముగయఁబూయుటచేత. విస్మేరాంబుజగామి=వికసించిన తామరను పొందునది. అస్మాకం శరణం త్వమేవ=నాకు రక్షకుఁడవు నీవే. గతిః=దిక్కు. అన్యః=ఇతరము. నాస్తి=లేదు. దుర్వాసనాపస్మారం హర=చెడ్డవిషయాపేక్షయనెడి మూర్ఛను పోఁగొట్టుము. స్పృహన్=ఇచ్ఛచేత॥ ౫౪॥ పొదలు=వర్ధిల్లు. కాన్పునన్=ప్రసవముచేత. ఊర్పుల=శ్వాసముల. కెరలు=అతిశయించు. తెలి=తేటయైన. భవనఘటనకున్=ఇల్లుకట్టుటకు. నిట్టనిలుచున్కి=నిలువునను నిలిచియుండుట. నెట్టుకొనియెన్=అతిశయించెను—తేటపడియెను. గెంటు=కదలిక.

కొనిమె । గెంటుఁగుంటును లేకలక్ష్మీకళత్ర ॥ ౫౫ ॥ చ ॥ ముదమున సోమకాసురుఁ
డు మ్రుచ్చిలి యచ్చలమారఁ గొన్నపాత్రిఁ । జదువులు తెచ్చి తజ్జఠరసాంద్రతరాంత్ర
ముళ్ళంటనంటు బల్ । గదురుదొలంగఁ గీర్తియనుగంగఁ దొలంచి విధాతృవిస్ఫుర ।
ద్వదనసరోజగంధ లలితంబులు చేసితిగా జగన్నిధీ ॥ ౫౬ ॥ ఉ ॥ కోపనశాపనవ్యశి
ఖిగోర్మసఁగం గసుగంది భ్రమంది త । త్తాపమునాఁపలేక తిమిధామజలభ్రమిఁ గూలి
తూలు జం । భాపహరాజ్యలక్ష్మి వెరవారఁగఁ దేల్ప వెయీఁతకాయయై । పై పృథు
కర్పరంబమర నాశ్రితరక్షణదక్షిణేక్షణా ॥ ౫౭ ॥ ఉ ॥ ఆపెనువెల్లిఁ ద్రెళ్ళుమకరాకర మే
ఖలనీవు దెచ్చియ । ష్టాపదటంకవిభ్రమవిడంబినియౌనిజదంష్ట్రఁ గూర్చుత । ద్రూపము
దీపితంబగుసరోరుహలోచన సప్తజిహ్వజి । హ్వోపరిభాగధూమవలయోపమమై
విలయోపలబ్ధులన్ ॥ ౫౮ ॥ చ ॥ అలఘుజగద్ద్విషద్ద్విపఘటాంకుశశాతనఖాంకురాగ్ర
లాం । గలములమున్ను నీవసురఘస్మరవైరిభుజాంతరాళజాం । గలమహిఁ జాలువట్టిప
యిఁ గ్రమ్మెడు నెత్తురు నీరువెట్టియం । దలుకవె కీర్తివృత్తికలమాంకురమింద్రరమాఢ
లాఢ్యవై ॥ ౫౯ ॥ క ॥ దండితబలివై జగములు । నిండఁ బెరుగుచున్నవేళ నీయడుగు నభో । మం
డలమణిసూత్రాకృతిఁ । గొండికమచ్చయును లోలెఁ గొమగొందుహరీ ॥ ౬౦ ॥ ఉ ॥ మా
తృకఠోరకంఠబిలమార్గగళ ద్రుధిరారుణాననం । బై తగుకొత్తు దోఃపరశుహంసికి మేఁ
తయొసంగవే రిపు । క్ష్మాతలనాథ మేచకకచాకుచవారమృగాళనాళసం । ఘాతము
నూతనైణమదకర్దమవర్ధనసంప్రభూతముల్ ॥ ౬౧ ॥ ఉ ॥ దారుణబాణపాతమదధా

కుంటు=తగ్గు ॥ ౫౫ ॥ అచ్చలము= ఉత్సాహము. ప్రాఁజదువులు=వేదములను. ఆంత్రములు=
ప్రేఁగులు. బల్లదురు=అధికమయిననీచుగబ్బు. తొలంచి=కడిగి. విస్ఫురత్=వికసించుచున్న ॥ ౫౬ ॥
కోపనశాపనవ్యశిఖి=కోపస్వభావముగలదుర్వాసునిశాపమనెడిక్రొత్తనిప్పు. గోర్మసఁగన్=మిక్కిలి
రేఁగఁగా. కసుగంది= మిక్కిలితపించి. భ్రమఁది=సోలి. తిమిధామజలభ్రమిన్ = సముద్రజలము
యొక్క తిరుగుడునందు. తూలు=చలించు. జంభాపహ=ఇంద్రునిదైన. ఈఁతకాయ=ఈఁదుటకు
అనువుగానుంచుకొనెడు ఎండుసొరకాయ. కర్పరము=వీఁపుచిప్ప. దక్షిణేక్షణా=దాక్షిణ్యముతో
డి చూపుగలవాఁడా ॥ ౫౭ ॥ మకరాకరమేఖలన్=భూమిని. అష్టాపదటంకవిభ్రమవిడంబిని=బం
గారుమనజకునట్టి యులియొక్క విలాసమును పోలినది. సప్తజిహ్వ=అగ్నియొక్క. జిహ్వోపరి=
నాలుకలైనమంటలకొనలందు. విలయోపలబ్ధులన్=ప్రళయములు కలుగునప్పుడు ॥ ౫౮ ॥ అలఘు...
లాంగలములన్=అధికులైనలోకశత్రువులనెడియేనుఁగులగుంపునకు అంకుశములైనవాఁడులైనగోళ్ల
కొనలనెడినాఁగేళ్లచేత. అసురఘస్మర=అసురులను నశింపఁజేయువాఁడా. వైరి...మహిన్=పగవా
నిఱొమ్ము అనెడి అడవినేలను. చాలువట్టి=చాళ్లేర్పడమన్ని. కలమాంకురము=వరిమొలక ॥ ౫౯ ॥ కొండి
క=చిన్న ॥ ౬౦ ॥ కఠోర=కఠినమయిన. గళద్రుధిరారుణాననంబు=కాలుచున్న నెత్తుటిచేత ఎఱ్ఱనైన
మొగముగలది. దోఃపరశుహంసికిన్=చేతులయందలిగండ్రగొడ్డలియనెడి అంచపెంటికి. మేచకక
చా=స్త్రీలయొక్క. ఏణమద= కస్తూరియనెడి. కర్దమవర్ధనసంప్రభూతముల్= [illegible]
లునదియయి పుట్టినదియును ॥ ౬౧ ॥ దారుణబాణపాత మదధారలుగాఁ జగన్=క్రూరమైన

రలుగాఁ జగఁ గ్రాలు దోర్ఘను । ర్వారణరాజుఁ గొల్చి దశవక్త్రముఖాంబుజవాటిఁ
గూల్చి బృం । దారకహృత్సరోజములు దానన చేసి వికాసమానరా । కారత నొందఁ జేసి
నప్రగల్భత నీకతగుంగాదగుఁ గాహరీ ॥ ౬౨ ॥ మ ॥ వికటోత్తంభితసీరభోగపటలీవిస్ఫూ
ర్తిమన్మూర్తికం । చుకనిర్మోకభయానకంబు వికృతాశుక్ష్వేళమగ్నిచ్ఛటా । వికిర
త్క్రూరనిరీక్షణంబు నగు నీవేషంబు శేషానుకా । రికళన్ గ్రాలదె క్రోలదే సమద
వైరిప్రాణవాతూలముల్ ॥ ౬౩ ॥ చ ॥ ప్రతిదినకేశలుంఛనపురాయిడి నెట్టనబట్ట
గట్టి పైఁ । బుతపుతమంచునున్నకుటిబోడతలన్ ధరియింపనోడియున్ । సతముగసౌ
మ్యగాననిడఁ జాలవుగా శిఖిపింఛవల్లిసౌ । గతమతధుర్యదానిఁ గటిఁ గట్టుము పుట్టము
మిన్న కేటికిన్ ॥ ౬౪ ॥ చ ॥ కలిహిమవేళ శోభనపుఁ గమ్మవిరుల్ సకలంబు దుల్చి భూ ।
వలయవనంబుఁ గప్పికొనివర్తిలు జాడ్యపుటీఁదపర్వఁగా । నలరులకారులీల భవదా
గమనంబిటఁ గల్గ రోషపా । టలమగు నీకనుంగడల డాలునగున్ జిగురాకునాకృతిన్ ॥
౬౫ ॥ సీ ॥ నీటిలోఁ జివుకక నిలిచి క్రమ్ముల పూని కఁ గఠినకర్పరవుఁజుకొఁ నుబిగువు
దంష్ట్ర నెత్తిన మహీతలపుగాడుపుఁజీర యురుదారుకలనయం దుడయమగుట । పరు
లకుఁ దనకట్లబలిమి చూపువిధంబు పులిమిననె త్రుగుగ్గిలపునూనె । ద్వీపాంతరమునకుఁ

బాణములుపడుటయనెడి మదజలధారలుకాఱుచుండఁగా. క్రాలు=ప్రకాశించునట్టి. దోర్ఘనుర్వా
రణరాజున్=భుజములయందలి గొల్లనెడియేనుఁగులరాజును. కొల్చి=పురికొలిపి. దశవక్త్రముఖాంబు
జవాటిన్=రావణునిపైనముఖములనెడి కమలములవరుసను. బృందారకహృత్సరోజములు= దేవతల
మనస్సులనెడి కమలములు. వికాసమానరాకారతన్=వికాసముచేత అతిశయించినయాకృతి కలిగిన
తనమును. ప్రగల్భత=నేర్పరితనము ॥ ౬౨ ॥ వికట=వంకరై. ఉత్తంభిత=మీఁదికెత్తఁబడిన. సీరభోగప
టలీ=నాఁగేలనెడిపడగలయొక్క సమూహముచేత. విస్ఫూర్తిమత్=ప్రకాశించుచున్న. మూర్తి=ఆ
కృతి. కంచుకనిర్మోకభయానకంబు=కుబుసము విడుచుట చేత భయంకరమయినది. వికృతాశుక్ష్వేళ
ము—వికృత=వికారమైన. ఆశు=వడితోడి. క్ష్వేళము=విషముగలది; సింహనాదముఁ గలది అని అర్థాం
తరము. అగ్నిచ్ఛటావికిరత్క్రూరనిరీక్షణంబు=నిప్పులసమూహమును వెదచల్లునట్టి క్రూరమైన చూపుగల
ది. శేషానుకారి=శేషునిఁ బోలుచున్న. కళన్=ప్రకాశముచేత. క్రాలదె=ప్రకాశింపదా. క్రోలదే
=త్రాగదా. సమదవైరిప్రాణవాతూలములు=మదముతోఁ గూడిన శత్రువుల ప్రాణవాయువులను ॥
౬౩ ॥ లుంఛనపురాయిడిన్ = ఊడబోవునట్టి యుపద్రవముచేత. నెట్టనన్= మిక్కిలి. బుతపుతము
చున్=అదురుచు. కుటిబోడతలన్= కుటిలమైన బోడితలయందు. సతముగన్=శాశ్వతముగ. శి
ఖిపింఛవల్లిన్ =తీఁగవంటినెమలిపురిని. సౌగతమతధుర్య=బుద్ధుఁడా. పుట్టము=వస్త్రము ॥ ౬౪ ॥ క
లిహిమవేళన్=కలియుగమనెడి మంచుకాలమునందు. శోభనపుఁగమ్మవిరులు=మేలులనెడివాసనతో
డి పువ్వులను. దుల్చి=రాల్చి. భూవలయవనంబున్=భూమండలము అనెడి అడవిని. వర్తిలు=ఉండు
నట్టి. జాడ్యపుటీఁద=మూఢత్వమనెడి చలిగాలి. పర్వఁగాన్=వ్యాపింపఁగా. అలరులకారులీలన్=
వసంతఋతువు విధమున. అటన్=అంతట. రోషపాటలము=కోపముచేత ఎఱ్ఱనైనది. కనుంగడల
డాలు=కడకన్నుల కాంతి ॥ ౬౫ ॥ కర్పరవు=వీఁపుఁజిప్పయనెడి. గాడుపుఁజీర= గాలికి ఎత్తెడు
చాఁపగుడ్డ. దారుకలనమందున్=ప్రమానిపొందునందు. చేమట్టు=ఆయుధమయిన. జీనుతగులు=
లంగరుతగిలించుట. సౌగతాగమమాలిమిశాస్త్రసరణి= బౌద్ధమతాగమమనెడి ఓడనడపుశాస్త్రరీతి.

దెగున మైఁజనుపెంపుచేముట్టునాఁగంటిజీనుతగులు । సౌగతాగమమహాళిమిశాస్త్రిసరణి । వల్లువల్లన చిత్రధావనముగల్లు । నిన్నుఁదరిచేసి భవవార్ధిని స్తరించి । దరిఁ జటియకున్నఁగలదె మోదముమురారి ॥ ౧౬ ॥ చ॥ లలితకళావళీస్మృదుపలాశపరీతసుధామరందపి । చ్ఛిలసువమాప్రబోధగుణ జృంభిత పూర్ణసుధాంశుబింబపు । ష్కలసిత పుష్కరాయతన వత్సరణేంద్రన వేంద్ర నీలక । జ్జలజలజా ప్తజాజ్జ్వలనిజద్యుతివంచక కాంతికంచుకా॥ ౧౭॥ క ॥ ఉత్పత్తిస్థితివిలయా । ర్థోత్పాదక విట్ఠలాహ్వయోన్నత సత్రా । జిత్వత్త్రికాసత్యమద్య । గుప్పిబసుఖదాపఘనపయోధరశాలీ ॥ ౧౮ ॥ స్రగ్విణి ॥ అండజాధీశవాహా జగద్దేహ దో । ర్దండచండారినిర్దారితారీ నతా । ఖండలా గండరింఖన్మణీకుండలా । పుండరీకేక్షణా ప్రోవు నన్ సుతుకా॥ ౧౯॥ చ॥ అలికులభాగకుంతలములందపుముద్దు మొగంబుఁ జేరలం। గొలువఁగవచ్చు కన్నులుఁజిగుర్నగు మోవిమెఱుంగుఁ జెక్కులున్। వలమురియట్టులే మొసలివాగడపోఁగులులోఁతుపొక్కిటన్। మొలచిన తెల్లదమ్మిబలుమూఁపులునీలవినీల దేహముల్॥ ౨౦॥ చ॥ కలిగినవాని ప్రాఁబలుకుఁగమ్మనియూర్పులవానియొందునే । వెలుఁగునుగానిపెన్వెలుఁగు వెంబడినిం జనువాని నంతటన్। వెలసినవాని నిన్ గనని వెంబరపుట్టువుతాతిపుట్టువుం । బలెగతిగాన లేదు యతిమానసహంసక కంసహింసకా॥ ౨౧॥ ఉ॥ ఛత్రిత

వల్లువల్లనచిత్రధావనము=చక్కనైనవల్లిశమనెడివిచిత్రమయినగుఱ్ఱముదపుడుపాఱుట. తరిన్=ఓడనుగా. నిస్తరించి=దాఁటి. దరిఁదఱియకున్నన్=గట్టుచేరకుండిన. మోదము=సంతోషము—ఈపద్యమునందు విష్ణునిదశావతారములను ఓడ పరికరములుఁగావర్ణింపఁబడియున్నది. అందులకు అనుగుణముగా అర్థాంతరమూహించుకొనవలెను ॥ ౧౬ ॥ లలిత ... ఆయతన=ఒప్పిదములయినకళలసమూహమనెడిమె త్తనియాకులచేతచుట్టఁబడినయమృతమనెడిపూఁదేనెమీఁగడయొక్కమేలయినకాంతివిశేషమునుతోఁపించెడిగుణముచేత రేఁగిననిండుచంద్రునిబింబముయొక్కకొఱంతలేనితెల్లనైనజలప్రదేశము (పాలసముద్రము) యిల్లుగాఁగలవాఁడా. వత్సరణేంద్ర...కంచుకా=శ్రేష్ఠమయిన తుమ్మెదనూతనమయిన యింద్రనీలమణి కాటుక యమునానదియందలిజలము వీనిని తనకాంతిచేతతక్కువపఱుచునట్టి దేహకాంతియనెడుకవచముగలవాఁడా ॥ ౧౭ ॥ ఉత్పాదక=కలిగించునదియైన. ఉన్నత=అధికుఁడా. సత్రాజి...శాలీ=సత్యభామయొక్క ఆశతోడిచూపులకు నిక్కి పానముచేయుటవలనిసుఖమునిచ్చునట్టిదేహమనెడిమేఘముచేత ఒప్పినవాఁడా॥ ౧౮ ॥ జగద్దేహ=లోకమేయిల్లుగాఁగలవాఁడా. దోర్దండ...తారీ=కఱ్ఱలవంటిచేతులయందలివాఁడియైనచక్రముచేత తెగనఱకఁబడినశత్రువులుగలవాఁడా. నతాఖండలా=మ్రొక్కినయింద్రుఁడుగలవాఁడా. గండరింఖన్మణీకుండలా=చెక్కిళ్లయందునటించుచున్నరత్నములచెవిపోఁగులుగలవాఁడా. సుతుకా=మంచియుత్సవముగలవాఁడా॥ ౧౯ ॥ అలికులభాగకుంతలములు=తుమ్మెదలనుబోలినముంగురులు. చిగుర్నగుమోవి=చిగురునుపరిహసించునట్టిపెదవి. వలమురియట్టు=శంఖమువంటిమెడ. లేమొసలివాగడపోఁగులు=క్రొత్తవైనమకరకుండలములు. తమ్మి=తామర॥ ౨౦॥ వెంబర=దుష్టునియొక్క. యతిమానసహంసక=యతులయొక్కమనస్సులనెడిమానససరస్సునకుహంసయైనవాఁడా॥ ౨౧॥ ఛత్రితశేష=గొడుగుగాఁజేయఁబడినశేషుఁడుగలవాఁడా. అయ్యెదవేన్=అయ్యెదుపత్ఫుల్ల...

శేష నాయెడఁబ్రసన్నుఁడ వయ్యెదవేఁగ్రుతోగ్రశ । త్రుత్రపమైన యీలలితరూపముతోనిచటన్ వసింపుమీ । క్షేత్రము నెట్టితీర్థమును జెందనియున్నతిఁబొందుఁగాక యీ । క్షేత్రము తీర్థమున్ గడుఁబ్రసిద్ధి మదాహ్వయలబ్ధిఁబొందుచున్॥ ౨౨ ॥ తే॥ క్షేత్రకులరాజమైనయీక్షేత్రమునకుఁ । దీర్థకులరాజమైనయీతీర్థమునకు । నిఖిలసురనాథకర్తృత్వనియతిఁబొదలి । యీవిటవసించుటయ వరంబిచ్చుటనుడు॥ ౨౩ ॥ సీ ॥ అనుకంపపెనువెల్లువగనుసొంపునకువింత చెలువంబు మొలపింపఁజిగురుమోవి । పవడంపుఁగొన దంతపఙ్క్తిప్రభలు పుష్పితముగాఁగహరిపల్కెధరణిదివిజ । నివహావరేణ్యునిఖిలధర్మధురీణ యగునట్లు భవదాహ్వయముపహించు । నితీర్థమునవసియించెదనడుచక్కి నీకుఁజేతఃప్రీతి నెలకొనంగ । భీమఘుర్మాంబుసంభూతభైమినీదు । క్షేత్రముసుదీర్ఘమునునిజోత్కృష్టసలిల । వేణిసంప్లావితమ్ముగావింపఁగలదు । నాకు నెంతయునిష్టమొనర్పఁగడఁగి॥ ౨౪॥ వ॥ ప్రకటసుప్తాకారంబునం బశ్చిమాభిముఖుండనై సర్వోత్తమత్వంబు నిర్వహింప నేనిచ్చటముచ్చటం దవిలి వర్తించెద. సకలక్షేత్రతీర్థోత్తమంబులగు నీ క్షేత్రతీర్థంబులుం బౌండరీకంబులై పాండురంగాహ్వయుండనగు నాకు నెకాలంబును శ్వేతద్వీప సుధాసాగరంబులకంటెఁ బ్రియంబులై నిత్యనివాసంబులై యత్యంతవిభవంబులనభిరామంబులయ్యెడు. నీకోరినయట్లయిచ్చితిననియచ్చతుర్భుజుండు పుండరీకునిఁ జేకొనియె॥ ౨౫ ॥ శా ॥ శీతాహార్యకుమారి విస్మితులు లక్ష్మీజానివాచంయమి । వ్రాతశ్రేష్ఠునకున్ వరంబొసఁగి సాంద్రప్రీణితచ్ఛన్నమ । ర్త్యాతీర్థంబుననున్నవాఁడిపుడు భుక్తిముక్తినీఁజాలువి । ఖ్యాతిందాల్చి విచిత్రరత్నచయరమ్యస్వర్ణహర్మ్యంబునన్ ॥ ౨౬ ॥ చ ॥ నలువమొగంబులెస్స్లుస్వజనప్రథమాహమునందలిగ్చ్చన । న్నలువున సిద్ధసాధ్యనరనాగమరుద్వరయోగిమండలీ । కలకలగుంభితంబులయి కాంచనచారువులైన నాల్గువా । కిళుల వెలుంగు నున్నతనికేతనరాజమునం బ్రసన్నుఁడై ॥ ౨౭ ॥ తే॥ పుండరీకుండు క్షేత్రపాలుండు గొలిచి । యుండ సవ్యక్తముఖ్యసంయుక్తుఁడగుచుఁ । బాండురంగండు భక్తకల్పద్రులీల । నిష్టఫలసిద్ధిఁబోరహత్తించునింతి ॥ ౨౮ ॥ క ॥ ఆకంబులలితకరు

త్రపము=చేయఁబడినక్రూరశత్రువుల భయముకలది—క్రూరులైనశత్రువులకుభయమునుకలుగఁజేయునది. మదాహ్వయలబ్ధిన్=నాపేరుకలుగుటను॥ ౨౨॥ ౨౩॥ అనుకంప=దయ. వింత చెలువంబు=క్రొత్తయందము. చక్కిన్=చోటను. చేతఃప్రీతి=మనస్సంతోషము. భీమఘుర్మాంబుసంభూత=శివునిచెమటనీటివలనఁబుట్టినది. నిజో...సంప్లావితన్ము=తనదైనమంచినీటిపాయచేతచక్కఁగాఁదడుపఁబడినదానిఁగా ॥ ౨౪ ॥ సుప్త=నిద్రపోయినవాని. తవిలి= ఆసక్తుఁడనై ॥ ౨౫ ॥ శీతాహార్యకుమారి=హిమవంతునికూఁతురా. లక్ష్మీజాని=విష్ణుదేవుఁడు. వాచంయమివ్రాత= మునులసమూహమునందు. భుక్తిన్=ఇహలోకసుఖమును ॥ ౨౬ ॥ అన్నలువునన్=ఆవిధమున. మరుల్=దేవతలు. మండలి=సమూహముయొక్క. గుంభితంబులు=కూడినవి. కాంచన చారువులు= బంగారుచేత మనోహరములు. నికేతనరాజమునన్=శ్రేష్ఠమయినయింటియందు ॥ ౨౭ ॥ ౨౮ ॥ కంబులలిత

బుధ । కోకంబులపాలి హేళిఁ గొలుతు రబలము । ల్లోకంబుల వారలుఁ బరి । పాకం
బులనాత్మసుకృతపరికర మొప్పఁగ ॥ ౮౯ ॥ వ ॥ అర్ధయోజనవిస్తారంబును దదర్ధాయా
మసంయుతంబును నై కంబుకంధరునకు నాకుం బ్రియజనకంబై సనక సనందనాది
సజ్జనచింతితార్థప్రదంబై సర్వోత్తమంబై యమ్మహాక్షేత్రరాజంబు పుష్కరంబున
కంటెఁ ద్రిగుణంబును కేదారంబునకంటె షడ్గుణంబును వారణాసికంటె దశగుణం
బును శ్రీశైలంబునకంటె ననంతంబును నై పుండరీకుని పేరం బౌండరీకంబును మహీ
మండలమణికుండలంబగుచు నుండు నప్పరమధామంబు నే నధిష్ఠించి ॥ ౯౦ ॥ ఉ ॥
ఆయదుభర్త నాహలధరానుజు నానవనీతచోరు నేఁ । బాయనిభక్తిఁ గొలుతుఁ
బ్రత్యహమున్ గృహదైవతంబుగా । నోయరవిందకోరకసహోదరచారుపయోధ
రాఢ్య ని । శ్శ్రేయసకాంతుఁ దక్కొరులు చేరి భజింతు రనంగ నేటికిన్ ॥ ౯౧ ॥ క ॥
ఇతరక్షేత్రస్థితదై । వతపూజలఁ గలుగు ఫలమవశ్యము గలుగున్ । శతదశకగుణితమై
యూ । ర్జితమతిఁ దత్క్షేత్రపూజ సేయు నరునకున్ ॥ ౯౨ ॥ క ॥ నరుఁ డరువది వేలేఁడులి
తరదైవతదర్శనమునఁ దాఁ గనుఫలమున్ । బౌరయునలవోకవలె శాం । కరి యాక్షే
త్రోత్తమంబుఁ గనుఁగొన్నంతన్ ॥ ౯౩ ॥ క ॥ సకలక్షేత్రావాసము । నకంటె నటఁ దు
నికి యొప్పు నరునకు మృగడిం । భకనయన యేకదినవా । సకృతికి వేదొరకుఁ గాన సాయు
జ్యంబున్ ॥ ౯౪ ॥ సీ ॥ దొరకు జన్మమునకుఁ బరమభైషజ్యమా మాతృశుశ్రూషాస
మాధి యొకటి । చిలువాయనపు వేల్పుఁ గొలముఁ గొల్వక వాసుదేవు నారాధించు తెలి
వి యొకటి । దుర్వాసనల బెట్టుదొసఁగులు విడఁ దన్ని యధ్యాత్మవాసన నలరుటొక
టి । యార్వి జీవుల కెల్ల నుదయించి యుదయించి తుదిమర్త్యుఁ డై పుట్టు పదవి యొకటి ।
కాలమున వచ్చు నర్థులకాంతు యొత్తిఁగి । తృప్తి నొందింపఁ గలుగంగఁ దిరుగుటొకటి । దు
ర్లభం బెట్టుల ట్లతిదుర్లభంబు । మగువ తత్క్షేత్రవాసంబు మానవులకు ॥ ౯౫ ॥

కరుఁ = శంఖముచేత నొప్పుచున్నచేయిగలవానిని. బుధకోకంబుల = విద్వాంసులనెడి చక్రవాకపక్షు
లు. హేళిన్ = సూర్యుని. పరికరము = ఉపకరణము ॥ ౮౯ ॥ ఆయామ = వెడలుపుతోడ. చింతితా
ర్థప్రదంబు = కోరినదానినిచ్చునది. త్రిగుణంబు = మూడంతలు. షడ్గుణంబు = ఆఱంతలు. అనంతం
బు = కుదలేనిది. ధామంబు = ఆలయము. అధిష్ఠించి = ఉనికిచేసికొని ॥ ౯౦ ॥ అరవింద...రాఢ్య
= తామరమొగ్గలను బోలిన యొప్పిదములగు స్తనములుగలదానా. నిశ్శ్రేయసకాంతున్ = మోక్షమునం
దలియపేక్షచేత. తక్కొరులు = తక్కినయితరులు. భజింతురు = సేవింతురు ॥ ౯౧ ॥ శతదశగుణిత
ము = వేయంతలుగా పెరుగునది. ఊర్జితమతిన్ = స్థిరబుద్ధితో ॥ ౯౨ ॥ పౌరయున్ = పొందును. అలవోక
వలెన్ = అనాయాసముగ. శాంకరి = ఓపార్వతీ ॥ ౯౩ ॥ మృగడింభకనయన = జింకపిల్లకన్నులవంటికన్ను
లుగలదానా. ఏకదినవాసకృతికిన్ = ఒకదినము వాసము చేసినవానికి. సాయుజ్యంబు = మోక్షము ॥
౯౪ ॥ దొరకు = కలుగు. భైషజ్యము = మందు. చిలువాయనపు వేల్పుఁ గొలము = చిల్లరదేవతల
సమూహమును. దుర్వాసనల బెట్టుదొసఁగులు = దుష్టములయిన విషయాపేక్షలవలని యొప్పయాపదలను.
అధ్యాత్మవాసనన్ = తత్త్వవిచారాపేక్షచేత. అలరుట = ఆనందించుట. దుర్లభము = భాగ్యము ॥ ౯౫ ॥

చ ॥ వినవె యజస్రమున్ గుతపవేళ ముధార్తులకోటిఁ గూర్చి నేతనెసను వెట్టి వండు కల
ధౌతపుఁ గూడు పసిండి పప్పుతో । జనమిడి యొండు వోఁ బడయఁ జాలెడు పుణ్యమగ
ణ్యమై ఘటి । ల్లు నెలఁత పౌండరీకమహిలో మెతుకొక్కటి పెట్టువానికిన్ ॥ ౯౬ ॥ మ ॥
నియతిం బాతికయొత్తు కాంచనము గానీ వెండి గానీ జగ । త్త్రియుపూజ్యంబగు పాండు
రంగవసతిన్ దానంబు గావించుపు । ణ్యయుతుం డుండు నఖండలీలకలధౌతాహార్యవ
ర్యాత్మక । ప్రియగేహంబుల లోభవాంతరమునన్ పృథ్వీధరేంద్రాత్మజా ॥ ౯౭ ॥
శా ॥ ప్రావారాజినరాజిఁ గంబళతతిన్ బట్టాంబరాళిన్ దయా । స్లావస్నిగ్ధమతిన్ జ
లిన్ గృపణవిప్రశ్రేణి పైఁ గప్పుఁ బో । యే వాఁడేని యఁ బౌండరీకమహి వాఁడిందుప్రభా
కందళ । శ్రీవిభ్రాజియశంబులం బొదలు ధాత్రీదిఙ్నభస్సీమలన్ ॥ ౯౮ ॥ ఉ ॥ వృత్రవిరో
ధిముఖ్యులగు వేల్పులుఁ బుట్టఁదలంతు రోలతా । గాత్రి త్రివిష్టపస్థితిసుఖంబులు గావని
కర్మభూమి పైఁ । బత్రరథాధినాథరథు బాంధవవత్సలుఁ బౌండరీకను । క్షేత్రపతిన్ భజిం
చి తమ చెన్నఁటి పుట్టువు నీఁగు కోరికన్ ॥ ౯౯ ॥ సీ ॥ పితరులుబ్బుదురు హృద్గతులనా
త్మనుగులోద్భవుఁ డెవ్వఁడైనను బౌండరీక । మునకు నేగకయున్నె యనియందు నాసఁగు
హవ్యముఁ గవ్యము నమేయమై ఫలించు । నవదరించఁగ లేరు సాత్వికంబగు భావమే
నొక్కఁడును దక్క నివులనవుల । భక్తులెవ్వరు రజఃప్రకృతిఁ దాల్తురె కాని పౌండరీకేశు
శాంబరికతమునఁ । దలఁపమాననమునఁ గల్గు కలుషమడఁగు । పొగడు మాటల నఘదోష

అజస్రమున్ = ఎల్లప్పుడును. కుతపవేళ = అపరాహ్ణసమయమునందు. క్షుధార్తులకోటిన్ = ఆఁక
లిబాధగలవారినమూహమును. నేతన్ = నేతితో. కలధౌతపుఁ గూడు = వెండియన్నము. పసిండి =
బంగారు. ఒండుచోన్ = ఇతరస్థలమునందు. అగణ్యమై = ఎంచరానిదై. ఘటిల్లున్ = కలుగును. పౌం
డరీకమహిలోన్ = పుండరీకక్షేత్రమునందు ॥ ౯౬ ॥ కాంచనము = బంగారు. వసతిన్ = ఉనికిపట్టునం
దు. కలధౌతాహార్యవర్యాత్మకప్రియగేహంబులలోన్ = శ్రేష్ఠమయిన వెండికొండగల (అనఁగా) వెం
డికొండను బోలినయిష్టములైనయిండ్లయందు. భవాంతరమునన్ = ఇంకొకజన్మమునందు. పృథ్వీధరేం
ద్రాత్మజా = పార్వతీ ॥ ౯౭ ॥ ప్రావారాజినరాజిన్ = తోలుఉత్తరీయపుసమూహమును. పట్టాంబరా
ళిన్ = కట్టువస్త్రములసమూహమును. దయాస్లావస్నిగ్ధమతిన్ = మిక్కిలిదయగలస్నేహబుద్ధితో. చ
లిన్ = చలికాలమునందు. కృపణ = దరిద్రులైన. ఇందుప్రభాకందళశ్రీవిభ్రాజియశంబులన్ = వెన్నెల
మొలకలకలిమిచేత వెలుఁగునట్టి కీర్తులచేత. పొదలున్ = వర్ధిల్లును. ధాత్రీదిఙ్నభస్సీమలన్ = భూమి
యొక్కయు దిక్కులయొక్కయు ఆకాశముయొక్కయు మేరలయందు ॥ ౯౮ ॥ వృత్రవిరోధి = ఇంద్రుఁడు.
త్రివిష్టపస్థితిన్ = స్వర్గమునందలి యునికిచేత. కావు = కలుగవు. పత్రరథాధినాథరథున్ = గరుడ
వాహనుని. చెన్నఁటి = వ్యర్థమగు. నీఁగు = తొలఁగు ॥ ౯౯ ॥ ఉబ్బుదురు = సంతోషింతురు. హృద్గ
తులన్ = మనసులందు. ఆత్మకులోద్భవుఁడు = తమకులమునందుఁ బుట్టినవాఁడు. ఉన్నె = ఉండునా.
హవ్యమున్ = దేవతలకియ్యఁదగిన యన్నమును. కవ్యమున్ = పితృదేవతలకియ్యఁదగిన యన్నము
ను. అమేయము = ఇంతమాత్రమనియూహించి చెప్పరానిది. నవదరించఁగలేరు = వహింపఁజాలరు.
సాత్వికంబు = సత్వగుణమువల్లనైనది. రజఃప్రకృతిన్ = రజోగుణభావమును. శాంబరి = మాయ.
కతమునన్ = కారణముచేత. కలుషము = కల్మషము. అఘంబులు = పాపములు. ఉడుగున్ =

ములుదోలంగ । కనుంగొనంగఁ జేతఁ బెట్టునఘంబులుడుగు । నమ్మహాక్షేత్రమునకు నెయ్యదిసమంబు ॥ ౯౦ ॥ సీ॥ గుజుచలై గుజురులై గొనబులై లేఁబాఁపకొమ్మఁ జుట్టిన జడల్ గుజురుకొనంగ । నెఱిపులై మిట్టలై మిక్కిలి బటువులై క్రాలుకన్నులచెన్నుగబ్బదేరఁ । జిక్కనై చెలువమై చిన్నదియై యొప్పు మోముదంష్ట్రాటంకములఁ దలిర్ప । నీలమై నిబిడమై నిద్ధమై నింగిఁ గ్రిందుగనున్న బలుమేనిపొగరు మెఱయఁ । బత్రిపతికేతనుని పురఃక్షేత్రమూఁది । యున్న శ్రీక్షేత్రపాలకు నొరగిలోక । రమణుముప్పదిరెండక్షరములమంత్ర । రాజముజపించి కొల్వ దొరకు శుభములు ॥ ౯౧ ॥ ఉ॥ చేరి చతుశ్శ్రుతుల్ చిలుకచేఁ జదివించుచు నక్షమాలికా । ధారిణియై తనుప్రభలు దట్టపువెన్నెలపండువండఁగాఁ । దూరుపువాకిటన్ వెలయు తోయజగర్భునిరాణి వాణి నీ । హారమయూఖజిన్ముఖదశాక్షరమంత్రమయుంగ నందగున్ ॥ ౯౨ ॥ ఉ॥ శ్రీరమణీమనోహరుని చేతఁ బ్రతిష్ఠితుఁడై లదక్షిణ । ద్వారమునందు లింగతనువైభవ మొప్ప షడక్షరీవిధుల్ । గోరిభజించువారలకుఁ గొంగుధనంబయి వేణుముద్రతో । నారదుఁడున్నవాఁడు రదనచ్ఛదధూర్త్రిస్తవిభ్రమభ్రమా ॥ ౯౩ ॥ ఉ॥ శోభజెందుచున్ భుజగసద్మమునన్ విహరింపనాజ్ఞనో । హారిణులై దుగోలులు మహామహిమాన్వితులర్థి దక్షిణ । ద్వారముపశ్చిమహారరతి వర్తిలియప్విభుఁ జేరియున్నఁడో । యారతులిచ్చినారఁట తదాయతధూమము నేఁడుఁబర్వెడున్ ॥ ౯౪ ॥ క॥ చేడియయాద్వారమెయిచు । చూడామణిక్రీడలాడు చోటమ్మహితా । క్రీడనభూస్థలిహరిఁగూ । డాడుఁజూనీయ పురవల్లభావళినేడున్ ॥ ౯౫ ॥ ఉ॥ సేచనమున్ స్వకర్మములసేఁతకు నూతనమైనయచ్చటన్ । శ్రీచరణంబులున్నయవి సింగముపెన్నునసంటివానికిన్ । వేచని మొక్కి పూజము నేమముతోరచియించెనేని శ్రీ । తాచలపుత్రిపూరుషుఁ డిహంబుఁ బరంబుఁ

మానుసు ॥ ౯౦ ॥ గుజురులు=[illegible]. గొనబులు= అందములు. బటువులు=గుండ్రనైనవి. క్రాలు=ప్రకాశించు. చెన్ను= అందము. గబ్బదేరన్=గర్వమునుతోఁచింపఁగా. చిక్కన=సన్నలేమి. చెలువమై= అందమై. మోము=ముఖము. దంష్ట్రాటంకములన్=కొసెయులువంటి కోఱలచేత. తలిర్పన్=ప్రకాశింపఁగా. నిబిడము=దట్టము. నిద్ధము=నిగనిగలాడునది. నింగి=ఆకాశము. బలుమేనిపొగరు=గొప్పదేహముయొక్క నిక్కు. పత్రిపతికేతనుని=గరుడధ్వజముగల పాండురంగవిఠ్ఠలుని. పురఃక్షేత్రము=ఎదుటిప్రదేశమును. ఊఁది= అవలంబించి ॥ ౯౧ ॥ ధారిణి=ధరించినది. తోయజగర్భునిరాణి=బ్రహ్మయొక్క పట్టపుదేవి. నీహారమయూఖజిన్ముఖ = చంద్రుని జయించునట్టిముఖముగలది ॥ ౯౨ ॥ లింగతనువైభవము= లిం[illegible]యొక్క కలిమి. రదనచ్ఛదధూర్త్రిస్తవిభ్రమభ్రమా=పెదవిచేత తిరస్కరింపఁబడిన పగడపుభ్రమను గలదానా ॥ ౯౩ ॥ భుజగసద్మమునన్=నాగలోకమునందు. వాజ్ఞనోహారిణులు=మాటలచేతమనస్సును[illegible]. రతిన్=ఆసక్తిచేత. వర్తిలి= ఉండి. తదాయతధూమము=దానిదైన విశేషపుపొగ. పర్వెడున్=[illegible]చుచున్నది ॥ ౯౪ ॥ యదుచూడామణి=కృష్ణుఁడు. అమ్మహితాక్రీడనభూస్థలిన్= [illegible]చుటకుఁదగిన ఆ పూజ్యమయినప్రదేశమునందు ॥ ౯౫ ॥ సేచన=స్నానము. చేఁతకున్=[illegible]

గరంబునంగొనున్ ॥ ౯౬ ॥ చ॥ సురలఁగఁబట్టఁగట్టఁగసమస్తమరుత్కరిఁ దన్నుఁగూర్చియె । చ్చరికధరింపఁబోలునని శాతముఖాంకుశపాశముల్ పిక । స్వరరుచిఁ దాల్చిపశ్చిమపువాకిట హ్రీంకృతిమంత్రరూపభా । స్వరభువనాధినాయికలసద్రసనాయిక యొప్పు నెప్పుడున్ ॥ ౯౭ ॥ ఉ॥ హారిపథోఘరూథముఖిమాసురకీకసవర్గదుర్గనా । గారిమహోపవాహ్యసదశాక్షరమంత్రవిశేషయుక్తర । ద్వారమునందునుండు నిరతంబును దాఫలపూపపాయసా । హారములందనుం దెలచునయ్యలఁ దొడ్డికి వేల్పుగిడ్డియై ॥ ౯౮ ॥ క॥ ఇవి నాలుగుద్వారంబులు । ధవళేక్షణద్వారదేవతలు నల్వురు వీ । రవధానబుద్ధి నేత । త్సవిశేషార్చన మొనర్పసంపదలొదవున్ ॥ ౯౯ ॥ తే॥ సమరసన్నద్ధరఘనిశాతహేతి । పాతజాతక్షతవ్రాతభూతిఁ దనరు । పరమపదనాథునె మ్మెనఁబరఁగువర్ణ । రాజియఖిలంబు శ్రీమంత్రరాజమగుచు ॥ ౧౦౦ ॥ మ॥ అహరారంభమునందు రక్తుఁడు మధ్యాహ్నంబునన్ శుభ్రుఁడై । గ్రహరాడస్తమయంబునందసితుఁడై గాయత్రియుంబోలియ । య్యహిపర్యంకుఁడు మూడుమూర్తులకు నిమ్మై యొప్పఁ బూజింతురే । న్వహముం గోమలి మూడుమంత్రములనిత్యానందకాంక్షన్ మునుల్ ॥ ౧౦౧ ॥ క॥ మూర్తిత్రితయమయత్వ । స్ఫూర్తిఁ బర్తించు చిహ్నములు మంత్రము శ్రీ । భర్తకృపనే నెఱుంగుదుఁ । గార్తికరాకాసుధాంశుకమనీయముఖీ ॥ ౧౦౨ ॥ మ॥ గడపారిఁ జిత్రదంష్ట్రినాముఁడసురక్షుత్పాలుఁ డొక్కండు బిట్టుసరుల్ వాఱు మురారిమొద్దుబరిఁ ద్రవ్వేయన్ దదానసద్దిక్కునా । చ్చేదళింపంబడియున్ దదుగ్రహతిగాసిన్ గుల్లకాధిక్యమున్ । మృదుసంరంభము తోడనన్వచునుమన్మీన్వానిసద్వృఁ

టను ॥ ౯౬ ॥ సురలఁగఁబట్టన్=తిరుగఁజట్టుటకును. కట్టఁగన్= కట్టివేయుటకును. సమస్తమరుత్కరిన్=ఎల్లదేవతలలోను పేరుఁగైన—ప్రధానదేవతయైన. తన్నున్=పాండురంగనిని. శాతముఖాంకుశపాశములు=వాఁడిమొనగలఅంకుశమును త్రాటిని. పికస్వరరుచిన్=పికానముతోడిప్రకాశముతో. భువనాధినాయిక=లోకములనేలికసాని. లసద్రసనాయిక= ఒప్పదమునైనరసములకు నాయకురాలు—సరస్వతి ॥ ౯౭ ॥ హారి=మనోహరమయిన. కీకసవర్గ=ఎముకలరాశిగలది. నాగారిమహోపవాహ్య=సింహమునెడి రాజవాహనముగలది. పూప=పిండివంట. పాయస=పరమాన్నము. తెలచు=ఆరాధించు. అయ్యలదొడ్డికిన్=భక్తజనులసమూహమునను. వేల్పుగిడ్డి=కామధేనువు ॥ ౯౮ ॥ అవధాన= ఎచ్చరికతోడి ॥ ౯౯ ॥ సమర... భూతిన్=యుద్ధమునకుసిద్ధపడినరాక్షసులవాఁడియైన ఆయుధములపాటువలననైనగాయములసమూహముయొక్క కలిమిచేత. వర్ణరాజి= అక్షరపంక్తి ॥ ౧౦౦ ॥ అహరా[illegible]భమునందున్=ప్రాతఃకాలమునందు. రక్తుఁడు=ఎఱ్ఱనివాఁడు. శుభ్రుఁడు=తెల్లనివాఁడు. గ్రహరాడస్తమయంబునందున్=ప్రొద్దుగ్రుంకునప్పుడు. అసితుఁడు=నల్లనివాఁడు. అహిపర్యంకుఁడు=విష్ణుదేవుఁడు. ఇమ్ము=ఉనికిపట్టు. అన్వహమున్=ప్రతిదినమును ॥ ౧౦౧ ॥ స్ఫూర్తిన్=తోఁచుటచేత. కార్తికరాకాసుధాంశు=శరత్కాలమునందలి పున్నమనాటిచంద్రునివలె. కమనీయ=సుందరమైన ॥ ౧౦౨ ॥ సారించి=చాఁచి. బిట్టు=మిక్కిలి. అదరు[illegible]పురవలు. వాఱన్= ప్రవహింపఁగా—రాఁగా. బరిన్=ప్రక్కను. ద్రవ్వేయన్=కొట్టఁగా. దళింపంబడియున్=కొట్టఁబడియును. తదుగ్రహతిగాసిన్=అధారమయిన దెబ్బవలని

డుఁ ॥ ౧౦౩ ॥ సీ ॥ ధాత్రీధరాత్మజాత్మేత్రాత్మయనఁగ దీప్తాత్మయనఁగను మూర్త్యాత్మయనఁగ । ద్రివిధమూర్తులు దాల్చి దీపించు నతఁడు మూన్నెలవుల యొడయుఁ డూజనీయుఁడగుటఁ । గంబళకౌశేయకలధౌతకాంచనగంధసింధురతురంగమశతాంగ। కర్ణికాగ్రైవేయకటకకన్యాగంధకాశ్మీరకస్తూరికా గవాజ్య । ధాన్యదానాదిబహుపదార్థంబులఁ దటఁ । బెద్దలకు వేదవిదులకుఁ బ్రీతి నొసఁగ । క్షేత్రమయమూర్తి యగు దేవకీసుతునకుఁ । బాండురంగాధిపతికిని బ్రమద మొదవు ॥ ౧౦౪ ॥ ఉ ॥ చేడియ తీర్థమూర్తికడఁ జేయఁదగుం మనుజుండు సేచనా । క్రీడనముల్ మహీదివిజకేసరులం బరమాన్నశర్కరా।షాడబగోఘృతేక్షురసశాకములం ఫలపానకాదులం। వీడెములం బ్రమోదపదవీమదలిప్సఁ జెలంగఁ జేయుచుం ॥ ౧౦౫ ॥ క ॥ ప్రణుతమతి నర్హపూజా । గృణమునఁ దత్తీర్థమూర్తి భజియించు సుధీ । మణులకు నభిముఖమతిబ । క్షీణబర్హాకల్పుఁ డొసఁగు నిహాముంబరముం ॥ ౧౦౬ ॥ వ ॥ అని మూర్త్యర్చనావిధానకథనోన్ముఖుండై పంచముఖుండు శిఖరినందనతో నిట్లనియె ॥ ౧౦౭ ॥ సీ ॥ మంత్రపూతము గాఁగ మజ్జనంబొనరించి ప్రసన్నని శుభ్రాంబరములు గట్టి । ఘనసారమిశ్రితగంధసారములంది పరిమళం బుడివోని విరులు ముడిచి । సిగరలతోడ గోక్షీరపూరముతోడ బహువిధంబగు ఫలప్రతతితోడ । పిండివంటలతోడ ఖండశర్కరతోడ నేతులతోడ దేనియలతోడ । దధులతోఁ గూడఁ దగు నివేదనలతోడ । వనధివనధాముఁ బీతాంబరుని రమాకు । చరజవినిలిప్తు శిఖిబర్హధరు మఖాంశ । భోక్తఁ బూజింపఁదగుఁ జైత్రమున శుభాంగి ॥ ౧౦౮ ॥ సీ ॥ గంగఁ గాటుక కొండ గప్పనొప్పిదము దళ్కొత్త నావుల పాల నోలలార్చి బలితంపు ను

బాధచేత. తుల్లకాధిక్యముఁ = అయల్పునిదైన హెచ్చుతు. పృథుసంరంభముతోఁ = గొప్పత్వరతో. నవ్వుచుఁ = ఎగతాళిచేయుచు. తుత్రైఁ = చంపెను ॥ ౧౦౩ ॥ ధాత్రీధరాత్మజ = పార్వతీ. దీపించుఁ = ప్రకాశించును. మూన్నెలవుల యొడఁ = మూడుస్థానములయందు. కౌశేయ = పట్టు. కలధౌత = వెండి. గంధసింధుర = మదపుటేనుఁగు. శతాంగ = రథము. కర్ణిక = చెవికమ్మ. గ్రైవేయ = మెడలోధరించెడియాభరణము. కటక = కడియము. గవాజ్య = ఆవునెయ్యి. దాన = ఇచ్చుట. ప్రమదము = సంతోషము. ఒదవుఁ = కలుగును ॥ ౧౦౪ ॥ సేచనాక్రీడనములు = జలకమాడుటలు. కేసరులఁ = శ్రేష్ఠులను. షాడబ = ఆఱురసములతోఁ గూడినపదార్థములు. ఇక్షు = చెఱకు. శాకములఁ = కూరలచేతను. ప్రమోదపదవీమదలిప్స = సంతోషమార్గముచేత మత్తుకొనునట్టి యిచ్ఛ. చెలంగఁ = అతిశయింప ॥ ౧౦౫ ॥ బక్షీణబర్హాకల్పుఁడు = నెమలిపించెయలంకారముగాఁ గలవాఁడు = కృష్ణుఁడు ॥ ౧౦౬ ॥ ౧౦౭ ॥ ప్రసన్నని = మనోజ్ఞమయిన. గంధసారము = మంచిగంధము. ఉడివోని = తగ్గని. [illegible] తాలింపుచేసిన మజ్జిగ. పూరము = ప్రవాహము. వనధివనధాముఁ = సముద్రజలము ఉనికిపట్టగువానిని. రమాకుచరజవినిలిప్తునిఁ = లక్ష్మీదేవి యొక్క [illegible] గంధముచే [illegible]పులచేత పూయఁబడినవానిని. శిఖిబర్హధరుఁ = నెమలికుంచెను ధరించినవానిని. మఖాంశభోక్తఁ = యజ్ఞభాగమును భుజించువానిని ॥ ౧౦౮ ॥ ఓలలార్చి = అభి[illegible]ముచేసి. [illegible] ముఁ = నల్లని ముక్కు కాళ్లుగల హంసను. మున్నీటిఁ = సముద్రమును. కవిచి = [illegible]

రుపుజొంపము ధాత్రరాష్ట్రంబుఁ జుట్టినక్రియ తెల్లపట్టు గట్టి । ముదురు వెన్నెల యొప్పు మున్నీటిఁ గవిచిపట్టినలీల గ్రాలఁ జందనముఁ బూసి । వడగండ్లు పొదువు శాద్వలమహిఁ బొల్చుపొల్పు గమల్లెపువ్వులఁ బూజ చేసి । మందు వేసవి వాసవిమనుపుకావు । విబుధతతి పాలి వీడర వెల్లమ్రాఁకు । భక్తసులభుని దెలిచి భూరిరోచిస్తక్షభూరి । భక్ష్యభోజ్యాదులర్పింప భద్ర మొదవు ॥ ౧౦౯ ॥ సీ ॥ వృష్టిగా శుద్ధాంబువేణి మజ్జనమార్చి శిఖరిమేఘము గమంజిటి ఘటించి । కరకపాతంబు గా విరిగొజ్జఁగలఁ బూన్చి తుమపంకిలత గఁ గుంకుమముఁ బూసి । మఘవగోపములు గా మణిహారమర్పించి పలుమెఱుంగులు గదీపమ్ము లెత్తి । గర్జితంబులు గ శంఖశ్వాణములు చూపి పచ్చికగా ధూపపటలిఁ జనిచి । యుర్విబంటుల భక్తిగా నుష్ణతైల । పక్వగుడమిశ్రపిష్టసూపపరమాన్న । రాసులొసఁగంగఁ దగుఁ గారు రాకహరికి । నట్టిబుధధర్మములు చూపు చంద మొంద ॥ ౧౧౦ ॥ సీ ॥ మహిసాలపాఁడి ముమ్మరము గాఁ బ్రభవింప నవనవోజ్జ్వలదధిస్నానవిధియు । శుభ్రాభ్రపట్టంబు లభ్రంబు పైఁ బర్వఁ గలధౌతవిమలచేలములకప్పు । సితకుశేశయకాశశశధరద్యుతి హెచ్చ దొరకిన యుచితంపు విరులపూజ । శాలిపాకస్ఫూర్తి గ్రాలఁ గోరోచనాసంమిశ్రచర్చిక్యసంఘటనము । వ్రజభుజభుజుల భోజనావలుల వంట । కములు గావింప గోధూమఖండఖండ । శర్కరాఢ్య సుపక్వ భోజ్యములు నెఱపి । విష్ణుఁ బూజింపఁ దగు శరద్వేళయందు ॥ ౧౧౧ ॥ సీ ॥ పాథోధివిహృతిసంభవ తనూజాడ్యంబు సంతప్త గోఘృత స్నపన రచనఁ । దులసిదండయు కాని కలుగనితక్కువ మరువక కుంద కుట్మల సమృద్ధిఁ । గఠినకచ్ఛరపీతకౌశేయ

= పచ్చికనేల. వీడరవెల్లమ్రాఁకు = ముంగిటనుండెడి కల్పవృక్షము. తెలచి = మ్రొక్కి. భూరి = అధికమైన. భద్రము = మేలు ॥ ౧౦౯ ॥ శుద్ధాంబువేణిఁ = తేటనీటిధారచేత. మజ్జనమార్చి = స్నానముచేయించి. మంజిటి = పీతాంబరము. కరకపాతంబుగాఁ = వడగండ్లు పడుటగా. విరిగొజ్జఁగలఁ = విరిసినగొజ్జంగిపూవులను. తుమపంకిలతగఁ = నేలబురదగా. మఘవగోపములు = పట్టుపురుగులు. శ్వాణములు = ధ్వనులు. ఉష్ణతైలపక్వగుడమిశ్రసూప = కాఁగిననూనెలో వండఁబడిన బెల్లముకలిసినపిండివంటలు పప్పు. కారు = వర్షాకాలము ॥ ౧౧౦ ॥ ముమ్మరముగాఁ = అధికముగా. నవనవోజ్జ్వల = మిక్కిలి క్రొత్తదై ప్రకాశించునట్టి. శుభ్రాభ్రపట్టంబులు = తెల్లనిమేఘములనెడి పట్టువస్త్రములు. లఘు = తేలికైన. ధౌత = ముడుఁగైన. సితకుశేశయ...ద్యుతి = తెల్లదామరలయు రెల్లుపువ్వులయు చందమామయు కాంతి. శాలిపాకస్ఫూర్తి = వరిపంటయొక్క ప్రకాశము. చర్చిక్య = పచ్చకండ పుష్పూఁత. వ్రజభుజభుజాల = గొల్లవారి భోజనము భుజించువారియొక్క. వంటకములు = అన్నములు. గోధూమఖండ = గోదుమనూక. ఆఢ్య = కలిగిన. పక్వభోజ్యములు = వండఁబడిన భుజించువస్తువులు. శరద్వేళ = శరత్కాలము ॥ ౧౧౧ ॥ పాథోధివిహృతి = సముద్రమునందలి విహారము. జాడ్యంబు = జడత్వము. సంతప్త = కాఁగిన. స్నపనరచనఁ = స్నానము చేయించుటచేతను. కుందకుట్మల = మొల్లమొగ్గలయొక్క. కచ్ఛర = ముఱికియైన. పీతకౌశేయనిర్బంధము = పచ్చపట్టుకట్టు. చిత్ర = నానావర్ణమయిన. [illegible]ముదురువెన్నెలఁ = పూర్ణచంద్రునికిరణములచేత = అమృతముచేత. నవ్య = క్రొత్తదై. దివ్య = మనోజ్ఞమయిన. ఉజ్జగింపించి = విడిపించి. డెందానకుఁ = మనస్సునకు. ఉబ్బు = సంతోష

సిగ్బంధ మభిరామచిత్రాంబ రార్పణమున । ముదురు వెన్నెలఁ జేయు నుదరపోషణ
వృత్తి సన్న్యదివ్యాన్నపానప్రశస్తి । నుజ్జగింపించి డెందానకుబ్బొనర్చి । నిశలఁ గుం
కుమమగలు మైనిండనలఁది । గేహమున ధూపధూమ మెక్కించి కుధర । ధరుని హేమసం
తమునఁ గొల్వ దొరకు ముక్తి ॥ ౧౧౨ ॥ క ॥ శిశిరాగమువాసరముల । యశోదగారా
బు పట్టి నర్చింపఁదగున్ । శశిముఖి తత్కాలోచిత । కుశకుసుమపటాంగరాగభూర్వా
సాదిన్ ॥ ౧౧౩ ॥ క ॥ ఋతువులనాటిటనీక్రియఁ । బ్రతిదినము భజింపఁ బరమపద
నాథుఁడు వాం । ఛితశతములొసఁగి భక్త । ప్రతతులమన్నించు భక్తపరతంత్రుండై ॥
౧౧౪ ॥ తే ॥ మురవిభంజను శ్రీక్షేత్రమూర్తిఁ దీర్థ । మూర్తి మూర్తులకడ నేమమున
నొనర్చు । నర్చభాగవిశేషంబు లానుపూర్వి । వినుము వినిపింతుఁ బరమాణువిభవ
మధ్య ॥ ౧౧౫ ॥ తే ॥ పరమపదనాథుఁ డిరిగిరానిరువ దేను । చేతుల ప్రమాణమునఁ
గల్గుఖాతలంబు । ముక్తికరియైన శ్రీక్షేత్ర మూర్తియందు । నర్చభాగంబు సుమ్ము
చంద్రార్ధనిటల ॥ ౧౧౬ ॥ క ॥ సకలోత్కృష్టోన్నతిఁ బొ । ఒక మెయ్యాడికీర్తి వడయు
సత్తీర్థము పా । ల్తుక యర్చాభాగంబై । యకుటిలగతిఁ దీర్థమూర్తి యందు వెలుంగున్ ॥
౧౧౭ ॥ క ॥ ఏ నేలమూర్తియంద । ర్చానియమవిభాగమున ప్రశస్తంబగునా । స్థానము
నర్చింపకయె । వ్వానికిఁ దాఁ జేయుపూజ వమ్మగుఁ జుమ్మీ ॥ ౧౧౮ ॥ వ ॥ కావున క్షేత్ర
మూర్తి తీర్థమూర్తి మూర్తిమూర్తులయందలి యర్చాభాగంబు లెఱింగి యర్చించుచు
ననుచితాచరణవిముఖుండగు పుణ్యనిధికి సుముఖుండై పాండురంగం డఖండానందం
బాపాదించునని యాపరమేశ్వరుండు పార్వతితో వెండియు నిట్లనియె ॥ ౧౧౯ ॥ మ ॥
హరిపశ్చాద్దిశ నూఱువిండుల ప్రమాణాసక్తికల్మిన్ శుభో । త్కరపద్మంబగు పద్మతీ
ర్థముతీరం బొప్పు నచ్చోన సు । స్థిరతన్ శంఖము పద్మమున్ నిధులు వర్తించుం డపో
దీపితుల్ । నరనారాయణులున్న వారచట బాలాపిప్పలాకారులై ॥ ౧౨౦ ॥ సీ ॥ సమ
ధికజ్ఞానవిభ్రమముతోఁ గూడంగ హరి మేననవతారమైనవారు । మదమువోవఁగనిం
దు మనసుతోఁ గూడంగ బ్రహ్మచర్యము చిక్కఁబట్టువారు । పరపురుషార్థసంపదతో
డఁ గూడంగ ధనుర్వాదిశస్త్రముల్దాల్చువారు । దుష్టనిగ్రహవిధాధురతోడఁ గూడంగఁ
బూర్ణాక్షరోన్నతిఁ బూనువారు । మహితగాంభీర్యధైర్యసామగ్రితోడఁ । గూడనే

ము. నిశలన్ = రాత్రులందు. అగలు = అగరుగందము. ఎక్కించి = అతిశయింపఁజేసి. కుధర
ధరునిన్ = విష్ణుమూర్తిని ॥ ౧౧౨ ॥ పటాంగరాగభూర్వాసాదిన్ = వస్త్రములు గంధపుఁబూఁతలు
కుబుసములు (అరచొక్కాలు) మొదలగువానిచేత ॥ ౧౧౩ ॥ ౧౧౪ ॥ ఆనుపూర్విన్ = మొదటనుం
డి క్రమముగా ॥ ౧౧౫ ॥ కరి = సాక్షి. అర్చభాగంబు = పూజించు భాగము. నిటల = నొసలుగల
దానా ॥ ౧౧౬ ॥ నేల = చోటు. వమ్ము = వ్యర్థము ॥ ౧౧౭ ॥ ౧౧౮ ॥ ఆపాదించున్ = కలిగిం
చును ॥ ౧౧౯ ॥ శుభోత్కరపద్మంబు = శుభసమూహములనెడి పద్మములుగలది. పిప్పలాకారులు =
రావిచెట్టురూపము నొందినవారు ॥ ౧౨౦ ॥ విభ్రమముతోన్ = విలాసముతో. చిక్కఁబట్టు = వ
శిగ్రహించు. దుష్టనిగ్రహవిధాధురతోడన్ = దుష్టులను శిక్షించుటయను భారముతో. పూర్ణాక్షరమున్

జన్యరమఁ గూడియాడువారు । ఘుస్రపతిబింబనిభులు సహస్రకవచ । కవచనిర్భేద
నులువారు ధవళనయన ॥ ౧౨౧ ॥ క ॥ పట్టునఁ జూపట్టుదు । రాపట్టున మూఁడుకో
టులమరాంగనల । ష్టాపదపాత్రనిహితమణి । దీపకళికలగుచు శ్రీపతిం బూజింతుర్ ॥
౧౨౨ ॥ ఉ ॥ దోశ్శమితారి శౌరి తనతోడ్వినకుండలముల్ నిజక్షమాం । తశ్శిలలోన
డాఁపఁ బ్రమదా యొకతీర్థము కుండలాఖ్యమై । దుశ్శకునాదిసంజనిత దోషశతంబు
హతంబు సేయు నం । తశ్శుచితన్ ప్రసిద్ధమగుఁ బన్నగశాయికి నీశుదిక్కునన్ ॥ ౧౨౩ ॥
క ॥ వరసింహమధ్య యచ్చో । నరసింహుఁడు కుంజరాశనతఁ దాల్చుటన । చ్చేరు
వ దేవుఁడు నిజమం । త్రరాజపూజైకతానతాయుతుఁ బ్రోచున్ ॥ ౧౨౪ ॥ క ॥ ఓరా
జవదన యచటన । నీరాజనలక్ష్మి నాభునికి నీను న్నా । రేరాశము హరివల్లభ । లారా
మలఁ గొల్వవలయు నయకాములకున్ ॥ ౧౨౫ ॥ శా ॥ అంశేందూద్వహదేవి హ్రీం
కృతిధ్రువంబై యున్న యచ్చోటకిన్ । ద్రింశచ్చాపమితోర్వి నుత్తరమునం దీపించుతీర్థం
బు మున్ । భ్రింశంబోంకక వెన్కఁ దత్సలిలధారం గూడెఁ బుష్పాళీ । సంశుద్ధాంబు
పులారఁ దండగు జపస్నానార్ఘ్యదాన క్రియల్ ॥ ౧౨౬ ॥ సీ ॥ భరమానుతటిఁ దోడు
పడవచ్చుగతిఁ దేవితోఁ గరమూలజద్యుతులసాఁగ । నెలకులంబుల చల్వ నేర్చునవా
ర్కాంశు లనఁ గపోలములదీపాంశులంటఁ । గోడిఁబుట్టు కాళిమాంకురపు మేఘములకు
మెఱుఁగులై చూపుఁ గ్రొమ్మించులలర । స్నేహంబు పాత్రనిక్షిప్తమాటకునుబ్బుపగిది
పాలిండ్లు నిబ్బరము నిక్క । హరికిఁ బలువంకలను దగ నగ్రవీథి । నిలిచి శతకోటిసంఖ్య
ల నియమపరత । నారతులొసంగు దివ్యకన్యకలు ధన్య । మతులు గ్రీడింతు రయ్యుత్తమ

= మంచితనపు కలిమిని. ఘుస్రపతిబింబనిభులు = సూర్యబింబమును బోలినవారు. నిర్భేదనులు =
చక్కఁగా భేదించువారు ॥ ౧౨౧ ॥ పట్టు = స్థానము. చూపట్టుదురు = కనఁబడుదురు. అష్టాపద
పాత్రనిహిత = బంగారుపళ్లెరములం దుంచఁబడిన ॥ ౧౨౨ ॥ దోశ్శమితారి = భుజములచేత అణఁ
పఁబడిన శత్రువులుగలవాఁడు. నిజక్షమాంతశ్శిలలోన్ = తనభూమిలో నిరాతియందు. అంతశ్శుచి
తన్ = లోపరిశుద్ధతచేత. ఈశుదిక్కునన్ = ఈశాన్యదిక్కునందు ॥ ౧౨౩ ॥ కుంజరాశన
తన్ = అశ్వత్థత్వముచేత. ఏకతానతా = ఇతరవిషయములందు బుద్ధినిచొరనియ్యకుండుట = ఏకా
గ్రత ॥ ౧౨౪ ॥ నీరాజనలు = ఆరతులు. నిరాశము = లెక్కలేనివారు. అయకాములకున్ =
మేలుకలిమిని కోరువారికి ॥ ౧౨౫ ॥ అంశేందూద్వహా = కళామాత్రముయిన చంద్రుని వహించిన.
హ్రీంకృతిన్ = హ్రీంకారముచేత. ధ్రువంబై = శాశ్వతమై. త్రింశచ్చాపమితోర్విన్ = ముప్పదివిం
డ్లపట్టుకొలఁది నేలను. పుష్పావలీసంశుద్ధాంబువులు = పువ్వులసముదాయముచేత పరిశుద్ధమయిన జ
లములు ॥ ౧౨౬ ॥ భరము = బరువు. తోడు = వెంబడిని. కరమూలజద్యుతులన్ = చంకలనిగనిగనివె
లుఁగులతో. సాఁగన్ = నడచిరాఁగా. నెలకులంబుల = చంద్రసమూహములయొక్క. చల్వ = చల్లఁ
దనమును. నవార్కాంశులు = క్రొత్త (ఉదయకాలమునందలి) సూర్యకిరణములు. కపోలము
లన్ = చెక్కిళ్లయందు. కొడిన్ = దీపపుశిఖయందు. కాళిమాంకురపు = నల్లఁదనపు మొలకలనెడి.
మెఱుఁగులై = మెఱపులై. క్రొమ్మించులు = క్రొత్తమెఱుపులు. అలరన్ = ప్రకాశింపఁగా. స్నేహం
బు = మైత్రి; నూనె. పాత్రము = యోగ్యము; గిన్నె మొదలగునది. నిక్షిప్తము = ఉంచఁబడినది.

స్థలమున ॥ ౧౨౭ ॥ ఉ ॥ గోపికతొల్లి యోర్తు హరిఁ గూర్చితపంబొనరింపఁ దానిస్థాపరతన్ మృదంగరఁగి శార్ఙ్గియుఁ దోఁచినఁ జూచి వేడ్కతో । నాపసి గాఁపుగ్రావవయసాకేఁద్రిలోకవిమోహనక్రియా । రోపనిరూపణంబగు సరోరుహలోచను రూపుఁ జూచుచున్ ॥ ౧౨౮ ॥ తే ॥ వైషమేవవవివమేషుశోషణమున । వేదమొకరీతిగా నిర్నిమేషనయన । యగుచు నెఱగొంటఁ గదలని పొగరుమీను । దోయిఁ జూపట్టు సప్తసింధువునుబోలె ॥ ౧౨౯ ॥ తే ॥ క్లేశపాశంబుతోఁ గూడఁ గేశపాశ । మురుల బర్హావతంసుండు కరుణనిచ్చు । నీవిమొఱఁగకయొక్కింతనీ విజాఱఁ । దచ్చరణము లుమదినంటమచ్చెకంటి ॥ ౧౩౦ ॥ సీ ॥ ఊరకుండినఁ జూచి యొక్కింతనగి కృష్ణుఁడిది యేమి నీవన్న నిందువదన । కుంచితావయవభంగురవృత్తిఁ దత్పాదబిసరుహంబులు కేలబిగియఁబట్టి । మచ్చిత్తహారములు మద్భువైరి నీపాదవనరుహంబులు వీని వదలఁ జాల । వీనిలావణ్యామీ వేషభూషణముగ నాకస్మికార్థితంబగుటనడుగుఁ । గవయిడిసలాంఛనంబుగఁ గాతయనుడు । నట్లయగుఁ గాక సర్వంబు నతివనీవ । నంబరవుముక్తకేశివినఖిలభూష । కాంచితాంగివినైయుండుమనియె శౌరి ॥ ౧౩౧ ॥ ఆ ॥ అదియు నట్లయగుచు నభిరామమూర్తియై । తనపసిండి జడలు దలఁగ ద్రోచి । యానతార్ధమూర్తియై క్షేత్రమునకు నీ । శౌఖ్యమునవసించు చంద్రవదన ॥ ౧౩౨ ॥ క ॥ ఆమహనీయక్షేత్రశిఖామణిపైఁ బిదపఁబర్వేఁగా మినినినానా । భూములనునిగిడి మదగజ । భైమి బహుళీలవాదిగవహనభయదాకృతియై ॥ ౧౩౩ ॥ సీ ॥ జడధి చల్లినగంద వొడినేత్రములఁ బడ్డగతిఁ దామరలపరాగంబు గ్రమ్మ । తదితరక్షేత్రముల్ తమయందు నిలుమన్న నొడ్డించుటలు వోలె నూర్మ్మలెసఁగఁ । బంకదంభమునఁ బాపములఁ బ్రింగినసీటి పెద్దనవ్వలలీల ఫేనమలరఁ । బెర

ఉబ్బు=సంతోషించు—ఉబుకు. పాలిండ్లు=స్తనములు. నిబ్బరము=మిక్కిలి. అగ్రవీథిన్=ఎదుటను ॥ ౧౨౭ ॥ ఓర్తు=ఒకత. తోఁచినన్=ప్రత్యక్షముకాఁగా. ఆపసి గాపు ప్రాఁవవయసాకే=ఆగొల్లపడుచు ॥ ౧౨౮ ॥ వైష...మునన్—వైషమేషవ=మన్మథునియొక్క. విషమేషు=బేసి బాణములవలని. శోషణమునన్=చిక్కుటచేత. నిర్నిమేషనయన=ఱెప్పపాట్లులేనికన్నులుగలది. ఎఱగొంటన్=ఆహారమును లీనికొనుటచేత. పొగరుమీనదోయిన్=మత్తుగొన్న చేపలజంటతో. సప్తసింధువున్=ఏడవసముద్రమును—శుద్ధోదకసముద్రమును ॥ ౧౨౯ ॥ క్లేశపాశఁబుతోన్=తప్పువలని శ్రమమునైదిత్రాటితో. కేశపాశము=వెండ్రుకలముడి. ఉరులన్=జాఱఁగా. బర్హావతంసుండు=కృష్ణుఁడు. నివి=దానమును—కోరికను. నీవి=పోఁకముడి. తచ్చరణములు=ఆకృష్ణుని పాదములు ॥ ౧౩౦ ॥ కుంచితావయవభంగురవృత్తిన్=వంపఁబడిన అవయవములయొక్క వంకరతోడి వ్యాపారముతో. బిసరుహంబులు=కమలములను. ఆకస్మికార్థితంబు=ఉన్నట్టుండికోరఁబడినది. అడుగుఁగవయిది=ఈపాదములజంట. సలాంఛనంబు=గుఱుతుతోఁగూడినది. అంబరవుముక్త—వస్త్రములేనిదానవు. ముక్తకేశి=ముడివీడిన వెండ్రుకలుకలదానవు. అంచిత—ఒప్పిదమగుయిట ॥ ౧౩౧ ॥ ౧౩౨ ॥ జడధి=సముద్రము. పరాగంబు=పుప్పొడి. ఒడ్డించుటలు=చాపించుటలు. ఊర్మ్ములు=అలలు. దంభమునన్=నెపముచేత. లీలన్=విధమున. పెరవాహినులమీఁదన్=ఇతరనదులమీఁద. మత్సర=ఈర్ష్యయొక్క. గ్రాహవికృతులు=ప్రతిబింబచేయు...ములనాకారములు. ఆదరన్

వాహినులమీఁదఁ బెరిగినమత్సరావేశంబులన గ్రాహవికృతులదర । భానుభూమైకజనిభూమి భైమినడచి । యమ్మహాక్షేత్రనుటడాసి యధికభీతిఁ । జొరకగిరిరుద్ధగతియైనకరణి ఘూర్ణనంబు నొందుచు శ్రీజగన్నాథుఁడెటఁగి ॥ ౧౩౪ ॥ ఉ ॥ పటిగుటించి పల్లు విను మేటికి నీభయమోశుభాంగి రొ । ప్పాటభవత్సమానవగు పాటిసరిన్నికరంబులేదు వాఃపాటవమొప్పమత్పదము పైఁబ్రవహింపుమదాజ్ఞ నన్నన । చ్చోటసపాటమైకడలిజోటియుఁగొల్చె నిజప్రవాహము ॥ ౧౩౫ ॥ తే ॥ క్షేత్రమున భైమినిల్చిపొల్చినప్రదేశ । మునజనాభీష్టదమనాద్యమునుజతుర్మఖాది సేవ్యంబునగు నృసింహాఖ్యతీర్థ । మమరు త్రింశద్ధనుః ప్రమాణమునమెఱసి ॥ ౧౩౬ ॥ సీ ॥ ఉక్కుఁగంబము వ్రచ్చియుదయించెనే దేవుఁడరణిను ద్భవమొందునగ్నికరణి । వాలారుగోరుమేల్ గాలానుచే సెనే జేజే హిరణ్యాసుశిశుకమునకు । భక్తవృద్ధుఁడుగాఁగఁ బాటించెనే వేల్పు ప్రహ్లాదుఁ గడుఁ బాలపండ్ల నాఁడ । నిజసింహతకుఁ దగసుజనహృద్గుహలందుఁ గ్రీడించెనే త్రిలోకీనియంత । యా నృహర్యక్షువర్యుండు యక్షపక్షి । ఖచరగంధర్వకిన్నరగ్రామణీశి । రోమణీఘృష్టిచరణసరోజుఁ డందు । నుండు ముప్పదిరెండు బాహువులనుగలిగి ॥ ౧౩౭ ॥ శా ॥ ఆకుంభప్రభవుండొకానొకతపంబత్యుగ్రతంజేసి ము । న్నాకుంభస్తనియాజలాంతరమునందుస్పంగనేదివ్యలిం । గాకారంబున నిల్చెనట్టిదెయగస్త్యాఖ్యాకతీర్థంబుత । ద్వ్యక్రోచాకృతిసప్తసప్తికరాయామావృతిన్ జెన్నగున్ ॥ ౧౩౮ ॥ మ ॥ నవనీతప్రియుఁ గొల్చి విఘ్నపతితన్మంత్రాంగతం దాల్చియే । యవధిం బోనిగణాధిపత్యపదవిం బ్రాపించియద్దాని చెం । తవసింపంగఁ దదాహ్వయంబునన గాణాపత్యమౌనట్టితీ । ర్థవతంసంబునగస్త్యతీర్థమునకాద్యంబండ్రు విద్యాధికుల్ ॥ ౧౩౯ ॥ సీ ॥ నగపుత్రియట్టి గాణాపత్యతీర్థంబునకుఁ బూర్వమైమజ్జనంబొనర్చు । వారికిమఱి వారివారికి నపవర్గవర్గంబు నీఁజాలువారిగలిగి । యచటసంక

=అతిశయింపఁగా. భానుభూమైకజనిభూమి=సూర్యునియొక్క (లేక) ప్రకాశములయొక్క ఆధిక్యమునకు ముఖ్యమయిన జన్మస్థానము. భైమి=భైమీనది. డాసి=సమీపించి. గిరిరుద్ధగతి=కొండచేత అడ్డగింపఁబడిన గమనముగలది. ఘూర్ణనంబున్=తిరుగుడుఁ బాటును. ఒందుచున్=పొందఁగా ॥ ౧౩౪ ॥ ఎప్పాటన్=ఏవిధముచేతను. సరిన్నికరంబు=నదీసమూహము. వాఃపాటవము=జలవృద్ధి. సపాటము=మట్టము. కడలిజోటి=ఏఱు. కొల్చెన్=వ్యాపింపఁజేసెను ॥ ౧౩౫ ॥ పొల్చిన=ఉన్న. జనాభీష్టదము=జనులకోరికలనిచ్చునది. త్రింశద్ధనుఃప్రమాణమునన్=ముప్పది విండ్లపట్టు కొలఁదిని ॥ ౧౩౬ ॥ వ్రచ్చి=పగుల్చుకొని. అరణిన్=నిప్పుత్రచ్చెడుసాధనమునందు. వాలారుగోరు=వాఁడిమొనచే అతిశయించినగోటిని. జేజే=దేవుఁడు. హిరణ్యాసుశిశుకమునకు=హిరణ్యకశిపుని ప్రాణమునైడియులు చమీనునకు. త్రిలోకీనియంత. మూడులోకములనుదాయమునునియమించువాఁడు. నృహర్యక్షవర్యుండు=నృసింహోత్తముఁడు. గ్రామణీ=శ్రేష్ఠులయొక్క. ఘృష్టి=వెలుఁగులుగల ॥ ౧౩౭ ॥ కుంభప్రభవుఁడు=అగస్త్యుఁడు. తద్వ్యక్రోచాకృతి=దానివిశాసము తోడియాకారము. సప్తసప్తికరాయామావృతిన్=డెబ్బదియేడుచేతులవిరివిగల యావరణముతో. చెన్నగున్=అందగించును ॥ ౧౩౮ ॥ నవనీతప్రియున్=కృష్ణమూర్తిని. అవధిన్=...ను. ప్రాపించి=పొంది ॥ ౧౩౯ ॥ పూర్వము=తూర్పు. అపవర్గంబు=మోక్షము. త్రిమ్మటపైన్

ర్షణాహ్వయతీర్థరాజంబు వెలయునచ్చోమున్ను హలధరుఁడు । తీర్థయాత్రయొనర్చ
త్రిమ్మట మైవచ్చి యవగాహవేళఁ బ్రత్యక్షమైన । పాండురంగాధిపతికృపవడసి తద్వా
రాప్తి నిజనామము తీర్థమధిగమింపఁ । జేసి కార్తార్థ్యమునఁ బొందె శ్రీసఖుండు । నం
దయుఁ దర్హితుండయ్యె నవ్వనభూమునఁగ ॥ ౧౪౦ ॥ శా ॥ ఆసంకర్షణతీర్థరాజమునకాద్యం
బైనమద్వదని । శ్శ్వాసఁ జైతనదైర్ఘ్యమంతయను బంచాశద్ధనుర్మేయమై । ధాసిల్లున్
నిజవారివజ్జకఖిలప్రాణీప్సితత్యాగది । యౌసన్నద్ధమనంప్రసిద్ధివడయుఁ జ్జ్వాలితీ
ర్థంబిల్లన్ ॥ ౧౪౧ ॥ క ॥ అతీర్థమునంతరమున । వృత్తస్థని బ్రహ్మతీర్థవిభువభినుతసం ।
పత్తివిలసిల్లు శతదో । ర్వృత్తాకృతి కాంతదానివృత్తంబెల్లన్ ॥ ౧౪౨ ॥ క ॥ అందువ
సియించు యమకుల । నందనసేనావిధాననందన్మతియై । కుందవిశదరదనశతా । నం
దుఁడు వాణీవధూసనాథుండగుచున్ ॥ ౧౪౩ ॥ తే ॥ బ్రహ్మతీర్థంబునకు దండపాణియా
శ । కులశిఖరిపుత్రిదీపించఁగలశతీర్థ । మేను బారలనికుపువదినుమిగిలి । యదియాయ
మ్మతామహాదేవికాస్పదంబు ॥ ౧౪౪ ॥ తే ॥ బ్రహ్మతీర్థంబుగలశతీర్థంబుఁబొగడ ।
నేరశివ్వారుచంద్రికాగౌరమయ్యుఁ । దత్పయోధరము క్తినిధానమునకు । నంజనచ్ఛా
యమైతోఁచుటమ్భుతంబు ॥ ౧౪౫ ॥ ఉ ॥ తామరపాళియందునకుదక్షిణదిక్కున స
ప్తదోర్మితా । యామమయాతయామగుణమైయొసఁగుఁ బిత్రుతీర్థమచ్చటన్ । దామొ
నరించుదానములుఁ దానములున్ గయఁజేయసత్క్రియాస్తోమములై పితృప్రియముఁ
జొన్పసుఖంపుదురెల్లవారలున్ ॥ ౧౪౬ ॥ ఉ ॥ దానికిదక్షిణాశవసుధాధరనంద
నయొప్పుబ్రహ్మవి । ద్యానిధిసేవితంబునవహస్తమితంబగు చక్రతీర్థము । చ్ఛోనలవోక
యంబలెపశుద్ధజలంబులఁ గ్రుంకి మాధవ । ధ్యానము సేయుమానులకు నష్టము లేయపవ
ర్గదుర్గముల్ ॥ ౧౪౭ ॥ క ॥ చక్రస్తనితజ్జలములఁ । జక్రాలంకృతశిలానిచయముదయిం
చున్ । శక్రముఖాఖిలమఘభుక్చక్రముగొనియాడుఁదత్ప్రశస్తగుణంబుల్ ॥ ౧౪౮ ॥ శా ॥

త్రిప్పటతో. అవగాహ= స్నానముచేసెడి. తద్వారాప్తిన్= ఆయనవలనివరమును పొందుటచేత. అధిగమింపన్= పొంద. కార్తార్థ్యమునఁబొందెన్= కృతార్థత్వమునుపొందెను. అంతర్హితుండు = అంతర్ధానమునొందినవాఁడు ॥ ౧౪౦ ॥ దైర్ఘ్యము=నిడివి. పంచాశద్ధనుర్మేయము= ఏఁబది విండ్లపట్టుకొలఁదిగలది. వజ్జన్= స్నానముచేయుచున్న. ఈప్సిత=కోరికలను. దీక్షాసన్నద్ధము= నియమముచేతసిద్ధపడినది ॥ ౧౪౧ ॥ అంతరమునన్=నడుమ. శతదోర్వృత్తాకృతి=నూఱుచేతుల మేరగుండ్రని యాకారము. వృత్తము= ఉనికి ॥ ౧౪౨ ॥ నందన్మతి= సంతోషించుచున్నబుద్ధిగలవాఁడు. కుందవిశదరదన=మొల్లమొగ్గలవలెస్వచ్ఛమైనపలు (వరుస) గలదానా. శతానందుఁడు =బ్రహ్మ. సనాథుండు=కూడినవాఁడు ॥ ౧౪౩ ॥ దండపాణియాశ= దక్షిణదిక్కు. కులశిఖరిపుత్రి=కులపర్వతముకూఁతురా. దీపించున్=ప్రకాశించును. దీను=మనోజ్ఞత ॥ ౧౪౪ ॥ చంద్రికాగౌరము=వెన్నెలవంటి తెలుపుగలది. అంజనచ్ఛాయ=కాటుకవన్నె ॥ ౧౪౫ ॥ సప్తదోర్మితాయామము= ఏడుచేతులకొలఁదినిడివిగలది. అయాతయామ= విడువఁబడని. దానములు= స్నానములు ॥ ౧౪౬ ॥ ఆశన్=దిక్కునందు. అలవోకయంబలె=స్వేచ్ఛగా. అత్రము=వింత. అపవర్గదుర్గములు=మోక్షమనెడిపొందరానికోటలు ॥ ౧౪౭ ॥ మఘభుక్చక్రము=దేవతానమూహ

ఆతీర్థంబునకుం గృతాంతదిశనాద్యంబాత్రివైద్యంబుల । క్ష్మీతీర్థంబననొక్క తీర్థము
ప్రకాశింపన్ రమాదేవిపై । తాతంకస్థితినచ్చటం దపము సేయన్ నేర్చి కాతొల్లియా ।
దైతేయారిభుజాంతరాళమణిసౌధంబెక్కెఁ బెన్మక్కువన్ ॥ ౧౪౯ ॥ సీ ॥ ధూతాఘ
మైనలక్ష్మీతీర్థమునకు దక్షిణమునఁ గౌమోదకీయను బద్మ । మును శంఖమును జక్రమును
నిజవామచిహ్నములుగా వెలయుతీర్థములు వొలుచు । మెలఁతయీనాల్గులక్ష్మీతీర్థము
నఁగూడి శక్తిపంచకనామసంప్రయుక్తిఁ । దనుకొత్తువీనివిస్తారంబు షష్టిహస్తప్రమా
ణంబనఁజాలియందుఁ । బరమపావనంబు పాతకనిర్మూల । నైకకర్మఠంబు లోకనుతము ।
తత్ప్రభావమసుకదమనునకీయేను । ప్రాణధనములగుచుఁ బ్రణుతివడయు ॥ ౧౫౦ ॥ ఉ ॥
ఆమధువైరిదివ్యశనువై సకలోన్నతమూర్తియై దశ । వ్యామవిశాలమై పరమవైభవ
నత్రితయాభిగమ్యమై । యీమునుపిన్నతీర్థములకెక్కువ చూపుచుఁ బౌండరీకమున్ ।
ఉామగుణాభిరామమునఁగావిసఁగాఁగనఁగాఁదగుందగున్ ॥ ౧౫౧ ॥ సీ ॥ నిడువాలు
గను చూపునిగిడినచో వెల్లఁ దీక్ష్ణెండరేయెండఁ బెండ్లియాడ । నిశ్వాసపవనంబు నెలకొ
న్నచో నెల్లఁ బ్రామినుక్కునెత్తావులానుకవియఁ । బొక్కిటితమ్మిపుప్పొడిరొలుకుచో
నెల్లఁ బ్రహ్మాంకురంబులు పాదుకొనఁగ । నడుగులేఁజిగురాకులంటినచో నెల్ల వివిధతీర్థ
శ్రేణివెల్లివొడువ । బద్మాక్షుణిబంధమావేల్పువచ్చవెదురు । గచ్చకాయలతిత్తియు
గంటుశక్తి । గలిగివిహరించుఁ బౌండరీకంబునందు । నందు లేఁబట్టిప్రాలేయనగముప
ట్టి ॥ ౧౫౨ ॥ వ ॥ అఖిలతీర్థరాజంబగు నమ్మహాతీర్థంబునకు జముదిక్కున ధిక్కృ
తావిముక్తంబగు ముక్తకేశితీర్థం బఖిలార్థప్రదంబై యుండు. మున్నట్లు వెన్నునివల
నం దీక్షాపత్యంబును ముక్తిదాయిత్వంబునుం గాంచిన యమ్ముక్తకేశియు నచ్చోట
నచ్చవెన్నెలఁ దొచ్చెంబుచేసి యొసఁగు నిసుకదిన్నెలపైనున్నయవియట్లగుటం జేసి ॥
౧౫౩ ॥ క ॥ పులినోపరితలగతనా । తలోదరినిశిథిలవసనధమ్మిల్లమహో । జ్జ్వల

ము ॥ ౧౪౮ ॥ కృతాంతదిశన్=దక్షిణపుదిక్కునందు. తాతంకస్థితిన్= పోయినభయముగలయునికితో. భుజాంతరాళమణిసౌధంబు=రొమ్మనెడి రత్నాలమేడ ॥ ౧౪౯ ॥ ధూతాఘము =తొలఁగింపఁబడినపాపములుగలది. పొలుచున్= కలవు. సంప్రయుక్తిన్= కూడికతో. షష్టి= అఱువది. కర్మఠంబు=కార్యమును నెఱవేర్చునది. ఏను= అయిదు. ప్రణుతి=పొగడ్త ॥ ౧౫౦ ॥ దశవ్యామవిశాలము= పదిబారలవిరివిగలది. అభిగమ్యము= పొందఁదగినది. ఉామ=నిర్మలమైన ॥ ౧౫౧ ॥ వాలు=వాఁడియైన. తీక్ష్ణెండ=తీక్ష్ణమైనయెండ. రేయెండ=వెన్నెల. నెలకొన్న=నిలిచిన= ఉన్న. ప్రామినుక్కునెత్తావులు= వేదవాసనలు. ఆనుకవియన్= అవరించుకొనఁగా. పొక్కిటితమ్మి=బొడ్డుతామర. ఒలుకు= చింధు. బ్రహ్మాంకురంబులు= బ్రహ్మలయొక్క మొలకలు. వెల్లివొడువన్=ప్రవహింపఁగా ॥ ౧౫౨ ॥ జముదిక్కునన్=దక్షిణదిక్కునందు. ధిక్కృతావిముక్తంబు=తిరస్కరింపఁబడినకాశిగలది. ముక్తిదాయిత్వంబు=మోక్షమునిచ్చుతనము. తొచ్చెంబు=తుచ్ఛముగా ॥ ౧౫౩ ॥ పులినోపరితలగతన్= ఇసుకదిన్నెమీఁదనున్నదానిని. శిథిలవసనధమ్మిల్లన్= వీడినవస్త్రమును కొప్పునుగలదానిని. నిశ్చలవనవిప్రదన్=చలింపనిమార్గమునిచ్చుదా

భూషణభూషితని । శ్చలపదవిప్రద భజింపఁజనుగుహాజననీ ॥ ౧౫౪ ॥ శా ॥ భక్తిం
దెవ్వఁడు ముక్తకైశికపయఃపానంబు గావించినన్ । ద్ముక్తక్లేశకు ముక్తకేశికిగరంబుల్
మోడ్చి సత్యామన । స్సక్తుంగన్గొనువాఁడు గన్నయదివో జన్మంబు మేదాల్చి
యున్ । ముక్తుండాతఁడు భావికాలజననంబుల్ వానికింబూజ్యముల్ ॥ ౧౫౫ ॥ చ ॥
హరి మును సంగమాహ్వయమహాసురునాసురవృత్తిఁద్రోచి పేరురవడివానిఁబైనడు
గులూఁదఁదదంకము లెట్టిచోటగో । చరమగుచూడ్కి కాష్ఠలము సన్నిధిపెన్నిధివాని
పేరిటం । బరఁగెఁదుదీర్ఘ మొప్పఁగలభాషిణియీషణశోషణస్థితిన్ ॥ ౧౫౬ ॥ క ॥
శ్లావితభూతలయగువు । ప్పావలియను నేటుగలయఁ బావనమైయో । దేవీసంగము
తీర్థం । బావిర్భూతాఖిలాద్భుతార్థత వెలయున్ ॥ ౧౫౭ ॥ సీ ॥ ఆతీర్థమునకు నాద్య
ము సోమతీర్థంబు సోమాలోకావాససుఖకరంబు । దానికి దేవతీర్థము పూర్వమైయుండు
దేవతాభోగోపదేష్టయగుచు । నందునకటమున్న యవతరించిన సూర్యతీర్థంబు సౌర
సిద్ధిప్రదంబు । తత్తీర్థమునకుఁ బ్రాక్తనము సరస్వతీతీర్థంబు వాఙ్మయోద్దీపకంబు । వీన
నాఁగింటనాడిన వీనిమహిమఁ । బ్రస్తుతించిన వీని వైభవముగన్నఁ । బ్రాజ్యసాయుజ్యసా
మ్రాజ్యపూజ్యభూరిభోగములు పంచజనులకుఁ బొదలుఁగొల్ల ॥ ౧౫౮ ॥ స్రగ్ధర ॥ పూ
ర్వద్వారస్థాసితాంగిన్ భువనవినుతనంభోరుహభ్రూణురాణిన్ । బర్వేందుస్పర్ధివ
క్త్రిన్ భగవతినఖిలప్రాణిధీమూర్తివాణిన్ । దూర్వాశ్రీపత్రమల్లీతులసిదళసమిద్ధూ
పదీపాక్షతౌఘా । గుర్వాజ్యక్షీరధారల్ గొని కొలిచినచోఁ గోరుకోర్కుల్ ఫలిం
చున్ ॥ ౧౫౯ ॥ పృథ్వి ॥ తరణ్యయుతజిత్ప్రభాధగధగాయితాశాంతరుం । డరణ్య
మృగభూమికావ్యధితదానవస్వాంతుఁడా । హిరణ్యకశిపుద్రుహుండెపుడునుండున
చ్ఛోనమ । చ్ఛరణ్యపదపద్ముఁడై చలదళాకృతిస్వీకృతిన్ ॥ ౧౬౦ ॥ క ॥ నీవడిగినఁజెప్పి

నిని ॥ ౧౫౪ ॥ ముక్తకైశికపయఃపానంబు=ముక్తకేశితీర్థమునందలిజలమును ద్రాగుటను. 'మే=
దేహమును. పూజ్యములు=సున్నలు ॥ ౧౫౫ ॥ పేరురవడిన్=మిక్కిలియైన వేగముతో. ఊఁ
దన్=మోఁపఁగా. తదంకములు=ఆగుఱుతులు. సన్నిధిపెన్నిధి=దగ్గఱనుండెడిగొప్పనిధి. ఈ
షణశోషణస్థితిన్=ధనాదులయందలియిచ్ఛను తొలఁగించునట్టియునికితో ॥ ౧౫౬ ॥ శ్లావిత=త
డుపఁబడిన ॥ ౧౫౭ ॥ సౌరసిద్ధిప్రదంబు=సూర్యలోకసిద్ధినిచ్చునది. ప్రాక్తనము=పురాతనము.
వాఙ్మయోద్దీపకంబు=వాగ్రూపమైప్రకాశించునది. ఆడినన్=స్నానముచేసినను. ప్రాజ్య...భోగ
ములు. ప్రాజ్య=అధికమైన. సాయుజ్య=భగవంతునితోడికూడికయనెడి. సామ్రాజ్య=మండలే
శ్వరత్వమువలని. పూజ్య=గౌరవింపఁదగిన. భూరి=విశేషమయిన. భోగములు=సుఖానుభవ
ములు. పంచజనులకున్=మనుష్యులకు. కొల్ల=కొల్లఁగా. పొదవున్=కలుగును ॥ ౧౫౮ ॥ పూర్వ
ద్వారస్థన్=తూర్పువాకిటనుండుదానిని. అంభోరుహభ్రూణురాణిన్=సరస్వతిని. పర్వేందుస్ప
ర్ధివక్త్రిన్=పున్నమనాటిచంద్రునైదిరించెడిముఖముగలదానిని. ధీమూర్తిన్=బుద్ధియేరూపముగా
గలదానిని ॥ ౧౫౯ ॥ తరణ్యయుతజిత్ప్రభా=పదివేలసూర్యులను గెలుచునట్టితేజస్సుచేత. ఆశాంతరుఁ
డు=దిక్కులమధ్యప్రదేశముగలవాఁడు. భూమికా=వేషముచేత. హిరణ్యకశిపుద్రుహుఁడు=
హిరణ్యకశిపునిశత్రువు. శమచ్ఛరణ్యపదపద్ముఁడు=సేవించువారికిపొందఁదగిన పాదపద్మములుగ

తిసోమా । దెవిచతుర్ముఖముఖులకుఁ దెలియఁగరాదీ । దైవతతీర్థక్షేత్రమ । హావిర్భా
వములు చింతితార్థప్రదముల్ ॥ ౧౬౧ ॥ ఉ ॥ ఈచరితంబు విన్నఁ బఠియించిన వ్రాసినఁ
బుత్రపౌత్రలక్ష్మీచతురాంగనాదికవిశేషము లిమ్మెయిఁ గాంచి మీఁదటన్ । జూచునరుం
డుప్రౌమునులు చూడనిచక్కనియుక్కనిక్కమో । మేచకమేఘసంసదుపమేయశిరో
జసరోజదృక్కృపన్ ॥ ౧౬౨ ॥ క ॥ అనిశివుఁడు కుధరకన్యకు । వినిపించినయట్టిసరణి విని
పించెమహా । మునులకునను పమితతపో । ధనులకుఁ గథకుండుతత్ప్రితయమేళనమున్ ॥
౧౬౩ ॥ క ॥ వినిపించినవిని శౌనక । మునిప్రముఖనిఖిలమునులమోఘానందం । బును
మనములఁ దాల్చిరి నెల । కొనునిజతనుఫలకపులకకులకలనమునన్ ॥ ౧౬౪ ॥ క ॥ ఆశౌ
నకుండుమఱియు బి । లేశయతలిమోపధాసలీలాలోల । స్వాశయుఁడు పరమపదబ
ద్ధాశుఁడునై రోమహర్షణాత్మజుఁ బలుకున్ ॥ ౧౬౫ ॥ చ ॥ దమనిధివిట్ఠలేశ్వరుఁడు దై
వతరత్నము భీమతీర్థ ర । త్నమునల పౌండరీకవసుధాతలమన్నది క్షేత్రరత్నమీ । త్రి
మణులుసూక్తిసూత్రవితతింగుదిగ్రుచ్చితిమచ్ఛ్రవోవిధే । యమగుచునున్కిసత్కవల
యాకృతిసేకృతియొప్పనెప్పుడున్ ॥ ౧౬౬ ॥ క ॥ చతురభవదుక్తిముకుర । ప్రతి
ఫలదఖిలేశగుణపరంపరకలుషో । జ్ఝితమగునంతర్దృష్టిన్ । సతతమునీక్షింపఁ దనివి
ననదుమహాత్మా ॥ ౧౬౭ ॥ మ ॥ హరియాద్యండఖిలాండనాయకుఁడు నందాపత్య
మేలయ్యెఁద । చ్చరితంబెయ్యది రాధయెవ్వతె తదభ్యావృత్తియేరీతి శం । కరుదేహం
బున భైమియెట్లొదవె శ్రీకాంతాంగజాతాత్ముఁడో । తక్కరమేమంత్రరహస్య మింత
యును వక్కాణింపుమాకింపుగన్ ॥ ౧౬౮ ॥ ఉ ॥ నావుడు సూతుఁడిట్లనియె నారదమౌ
నికిమున్ను మేచక । గ్రీవుఁడు పుండరీకునిచరిత్రము దెల్పెఁ దదర్థవైభవం । బేవినిపిం
తు మీరువినుఁడిందఱుసందియమెల్లడిందఁ ల । క్ష్మీవిభుదివ్యలీలలఁజేతఁగనందగుదీన

నాఁడు. చలదళ=అశ్వత్థముయొక్క ॥ ౧౬౦ ॥ ముఖులకున్=మొదలగువారికి. చింతితార్థప్ర
దములు=కోరినకోరికలనిచ్చునవి ॥ ౧౬౧ ॥ ఇమ్మెయిన్=ఈదేహమునందు—ఈజన్మమునందు.
చక్కనియుక్కన్=మంచిచోటును. మేచకమేఘసంసదుపమేయశిరోజ=నల్లమబ్బులగుంపుతో ఉప
మేయములుగాఁగలతలవెండ్రుకలుగలదానా. సరోజదృక్=విష్ణుదేవునియొక్క ॥ ౧౬౨ ॥ కుధర
కన్యకున్=పార్వతికి. సరణిన్=విధమును ॥ ౧౬౩ ॥ నిజతనుఫలకపులకకులకలనమునన్=
తమదేహములనెడిపలకలయందుగగుర్పాటుమాటిమాటికికూడికతో ॥ ౧౬౪ ॥ బిలేశయతలిమోప
ధానలీలాలోలస్వాశయుఁడు=పాముపానుపును దిండునుగాఁగల విష్ణుదేవునిలీలలయందు ఆసక్త
మయినతనమనసుగలవాఁడు ॥ ౧౬౫ ॥ దమనిధి=ఇంద్రియనిగ్రహమునకు ఉనికిపట్టయిన
వాఁడా. సూక్తిసూత్రవితతిన్=మంచిమాటలనెడి దారములచేత. గుదిగ్రుచ్చి=కుత్తిగామా
ర్చితిని. మచ్ఛ్రవోవిధేయము=మాచెవులయందుపొందినది ॥ ౧౬౬ ॥ భవదుక్తి...పరంపర
=నీమాటలనెడియద్దమునందు తోఁచుచున్న సర్వేశ్వరుని గుణములపఙ్క్తులు. కలుషోజ్ఝితమున్=
పాపముచేతతొలఁగింపఁబడినది. అంతర్దృష్టిన్=లోచూపుచేత. తనివినదు=తృప్తికాదు ॥ ౧౬౭ ॥
నందాపత్యము=నందునిబిడ్డ. వక్కాణింపు=చెప్పుము ॥ ౧౬౮ ॥ మేచకగ్రీవుఁడు. శివుఁడు. డిందన్=

దీనుగఁ ॥ ౧౬౯ ॥ అనినాతుఁడు వెండియు న । ద్ఘనమూకువిహారములునిరూఢో క్తుల
వి । న్ననువృప్పఁ జెప్పఁదొణఁగెఁ । మును వేదవ్యాసువచనమునవినియునికిన్ ॥ ౧౭౦ ॥
చ ॥ ధనపతిమిత్రుఁడట్లు ప్రమదా ప్రమదార్థము గానుపన్యసిం । చినవచనామృతంబు
శ్రుతిసీమ ంగాదిగిబోధభూజసే । చన మొనరించుటన్ సఫలసంభ్రము లై సమయూర
రాజవా । హనముగ మానులబ్ధిజలమానఘనంబులలీల నేఁగఁగన్ ॥ ౧౭౧ ॥ సీ ॥ జాలపాద
మునంఘ్రిఁగీలితంబగుసి తాబ్జముభాతిఁగుండదహ స్తమునఁ గ్రాల । బిరుదంబుఁబోఁగ
డు శ్రీశ్వరుశంఖమునఁ జాలిత వ్నామముఖరకంధరదనర్ప । రజతాద్రికూటగర్జ ద్ఘాలికా
కృతిబృహదంసముననిడ్డగుహ్యాతిపలుక । నిగిడిమహాద్యుయినపిల్ల వెలుఁగులవడువు
న నెఱసంజజడలునిక్కఁ । దెగినచుక్క ధరణికినే తెంచుకరణిఁ । దరణిజిత్వరిభతో మే
ఘసరణి సిగ్గి । నంబనీటళ తానందనందనుండు । మజ్జనం బాడి బాలేందుమాళి బాడి ॥
౧౭౨ ॥ చ ॥ తటపుటబిల్వభూరుహవితానలతానవపుష్పనిష్పత । జ్జటిలమధూళి
ధూళిభవసౌరభమారభ్రమింపఁజొచ్చెనిచ్చటవనదేవతోద్ధతకుచద్వితయ శ్రితయక్ష
కర్దమ । చ్ఛటలఁదటాలునన్ వెడలుసౌరపుఁదావులుద్రోవలాఁగుచున్ ॥ ౧౭౩ ॥ తే ॥
ఉచితనేపథ్యయుతలయ్యునురగసతులు । నిఘ్నని జమాళిమణిఘృణివిఘ్నలబ్ధి । నభిక
సంకేతములకు రేలరిగియరిగి । తిరుగు మొగమైనచిక్కులతెరువులివిర ॥ ౧౭౪ ॥ ఉ ॥
వ్యాళకరాళకుంభములు వ్రచ్చుటగ్రుచ్చుటఁబోలెఁబచ్చిము । త్యాలునఖాగ్రధారలకు
నాభరణాచరణంబొనర్పని । శైలగుహాగృహస్థలులఁజల్పెడునిద్దురలౌరగట్టు రాఁచూ
లివహాళివాపురమునూడుకుఁబట్టుమహోగ్రసింహముల్ ॥ ౧౭౫ ॥ సీ ॥ కాఁ

టీకఁగా. దీనకన్ = ఈదరిద్రుఁడనువినుటచేత ॥ ౧౬౯ ॥ విన్ననువు = నేర్పు ॥ ౧౭౦ ॥ ప్రమ
దా ప్రమదార్థముగాన్ = భార్యయొక్కసంతోషముకొఱకు. ఉపన్యసించిన = చెప్పిన. శ్రుతిసీమ
ంగాన్ = చెవిమార్గములగుండ. బోధభూజసేచనము = జ్ఞానవృక్షముయొక్క తడుపుటను. సమ
యూరరాజవాహనముగన్ = కుమారస్వామితోఁగూడ. అను = త్రాగునట్టి ॥ ౧౭౧ ॥ జాలపా
దము = హంస. కీలితము = కూర్పఁబడినది. ముఖర = మొరయుచున్న. కంధర = మెడ. కూట =
శిఖరమునందు. గర్జద్బాలికాకృతిన్ = ఉఱుముచున్నకల్లమబ్బులవరూపముతోఁగూడిన. బృహదం
సము = పెద్దమూఁపు. ఎఱ్ఱనంజజెడలు = ఎఱ్ఱనిసంధ్యారాగకాంతిగలజడలు. తరణిజిత్వరిభతోన్
= సూర్యునిజయించునట్టివెలుఁగుతో ॥ ౧౭౨ ॥ నిష్పతత్ = పడుచున్న. జటిల = ధారాధూప
మైన. మధూళి = పూఁదేనెయొక్క. ధూళి = తుంపరలవలన. భవ = పుట్టిన. సౌరభము = పరి
మళము. ఉద్ధత = నిక్కిన. యక్షకర్దమచ్ఛటలన్ = కర్పూరాదులతో చేయఁబడినకలపములతెగ
లచేత. ఆఁగుచున్ = అడ్డగించుచు ॥ ౧౭౩ ॥ నేపథ్యయుతలు = వస్త్రములు మొదలగునలంకా
రములతోఁగూడినవారు. నిఘ్న = స్వాధీనములైయుండెడి. నిజమాళి = తమతలలయందలి. మణిఘృ
ణివిఘ్నలబ్ధిన్ = రత్నకాంతులవలని విఘ్నములుకలుగుటచేత. అభిక = కాముకులయొక్క. తెరువు
లు = మార్గములు ॥ ౧౭౪ ॥ వ్యాళకరాళకుంభములు = దుష్టగజములయొక్క [illegible] కుంభ
స్థలములను. వ్రచ్చుట = భేదించుట. నఖాగ్రధారలకున్ = గోళ్ళకొనలమొనలకు. [illegible] ... మ
హోగ్రసింహములు = పార్వతీదేవియొక్క విహారముకొఱకైనవాహనమగు సింహముల [illegible]

బోలునివిగణగ్రామణికల్పితానల్పవిహారగేహాంగణములు । కాఁబోలునివిచరత్ఖచరచా
రుస్త్రీసమ్మర్దగళితభూషాస్రజములు । కాఁబోలునివి దక్షకన్యాంఘ్రివిన్యాసధన్యాస
కృతకేళివిహారగుహలు । కాఁబోలునివిమోదకప్రియప్రబలదంతప్రాసనిర్భిన్నధాతు
ఖనులు । తెలియఁగాఁబోలుఁ బివమహిమ్నాతిలకచలక । పర్దనిర్దోషసుఁ సరిద్బహుళలహరి
గహ్వరసుమాయమానశీకరనిపాత । శీతలత్మాతలోత్థ ద్రుమపోతకములు ॥ ౧౭౬ ॥ తే ॥
రాజతాహార్యగోరాజరాజమానకుఁ । జంద్రశేఖరవరకకుచ్చారువునకు । నీమహాసింధు
వుపకంఠసీమనిగిడి । డాలుదీపించెనిదెగంగడోలుఁబోలె ॥ ౧౭౭ ॥ ఉ ॥ ఈపృథివీధ
రంబునన నిభేంద్రకటోచితదానధారలై । ద్వీపవతీతరంగతటవిస్ఫుటశైవలకందళం
బులై । తాపసబాలికాశ్రవణదత్తయవాంకురభూషణంబులై । రేపు దమంబు సేయు
శబరీకబరీనిబరీసనీలిమల్ ॥ ౧౭౮ ॥ క ॥ ఇటులనుచుఁ ద్రోచిచనిముం । దటమునిఁగ
నుఁగొనిరి మొ వేల్పుదళములుగొలువన్ । ఘటవటుకప్రముఖమహా । జటిలులతో వచ్చు
నాభుజగభుగ్వాహుల్ ॥ ౧౭౯ ॥ మ ॥ కనియే కారణమేగుడెంచిగొకొయాశామా
ధరుండీమునుల్ । కనఁజిత్రంబగుఁగంటికంటిస్వకృతస్వచ్ఛందో క్తియం దావహి । ల్లి
నసందేహముఁగండ్రిచేఁదెలియువాళిస్వీఁదొకొంచుఁగ్రొం । చన గోజ్భేదియువ
చ్చెనిట్లగుటకున్ శంకింపనింకేటికిన్ ॥ ౧౮౦ ॥ క ॥ శరవణభవయుతులగుచీ । పరమ
మునులుశ్రోతలఁటయపారప్రజ్ఞా । కరుఁడునిశాకరశిఖుశే । ఖరుఁడుహరుఁడువక్త
యఁటయగమ్యముగలదే ॥ ౧౮౧ ॥ తే ॥ అతిరహస్యంబుశుద్ధంబు నాజవంజ । వా
ర్తిహరణంబునగు నెద్దియది గనాకొ్క । కొడుకుసర్వజ్ఞువిజ్ఞానకుశలుధర్మ । మర్మనిగ్ర

హగినభయంకరములయిన సింహములు ॥ ౧౭౫ ॥ గణగ్రామణి = గణాధిపతి. అంగణములు =
ముంగిళ్లు. చర...స్రజములు = సంచరించుచున్నగంధర్వస్త్రీల రాయిడివలనరాలిన అలంకారము లై
నహారములు. దక్షకన్యా...గుహలు = పార్వతీదేవి అడుగులు పెట్టుటచేతకృతార్థములగు ఒకానొ
కప్పుడుక్రీడించెడి శ్లాఘ్యములయినగుహలు. మోదక...ఖనులు = వినాయకునియొక్క మిక్కిలి
బలముగలదంతములనెడియీఁటెలచేత భేదింపఁబడినమణిసిలమొదలగువానిగనులు. వహ్నిలలక...
కములు = శివునియొక్క కదలుచున్న జడయందలి దోషములేనిదైనగంగయొక్క మిక్కుట
మైనప్రవాహమునందలి అడవిలోని పుష్పములవలెఁ దోఁచుచున్న తుంపరలుపడుటచేత చల్లనైననేల
యందుఁబుట్టినచిఱుచెట్లు ॥ ౧౭౬ ॥ కకుత్ = ఎద్దుమూఁపురము. సింధువు = ఏఱు. ఉపకంఠసీ
మన్ = సమీపప్రదేశమునందు. గంగడోలు = ఎద్దుమెడక్రింద వ్రేలాడెడుతోలు ॥ ౧౭౭ ॥
ఇభేంద్రకటోచితదానధారలు = శ్రేష్ఠములైనయేనుఁగులయొక్క చెక్కిళ్లయందుఁబుట్టినమదపుసీ
టిధారలు. ద్వీపవతి = ఏఱు. విస్ఫుట = ప్రకాశించునట్టి. శైవలకందళంబులు = పాచిమొలకలు. శ్ర
వణదత్త = చెవులయందుఁబెట్టఁబడిన. రేపు = రేపటివేళ. శబరీకబరీనిబరీసనీలిమలు = బోయవడు
చులకొప్పులవలనిమిక్కుటమైన నల్లఁదనములు ॥ ౧౭౮ ॥ త్రోచి = ముందుమించి. ఘటవటుక =
అగస్త్యుఁడు. జటిలులతోన్ = జడలుదాల్చినమునులతో ॥ ౧౭౯ ॥ కామాధరుఁడు = కుమార
స్వామి. వహిన్ = ఆసక్తిచేత ॥ ౧౮౦ ॥ శ్రోతలు = వినువారు. వక్త = చెప్పువాఁడు. అగమ్య
ము = తెలియరానిది ॥ ౧౮౧ ॥ అజవంజవార్తిహరణంబు = సంసారదుఃఖమునుమాన్పునది. వాజ్ఞ

యవాఙ్మయమహితుఁ దంఘ్రి ॥ ౧౮౨ ॥ మ॥ మనువుల్ ప్రైఁ బ్రకృతిం దమంబు సురజం
బుల్ సత్త్వముల్ నాఁగ నం। దునిలింపాదులు దామసాత్మకులు మర్త్యుల్ రాజసుల్ సా
త్త్వికుల్ । దనుజద్వేషణులంచుఁ బూజ్యులు నితాంతఖ్యాతి నాజానుజుల్ । ఘనుఁడం
డింద్రుఁడు పేంద్రుఁడీశుఁ డమరుల్ గారెవ్వ రుండ త్సముల్ ॥ ౧౮౩ ॥ ఉ ॥ దక్షిన
విష్ణుభక్తియు దృఢంపు విరక్తియుఁ గల్గు నమ్మరు । ద్భుక్కటకున్ భజించు మతి పుట్టక
కంపలఁ బడ్డ కాకినై । యక్కట మోసపోయితిఁ గదా పెను త్రిమ్మట నెంత వారికిన్। జీ
కుఁ నే ముఖ్యసౌఖ్యము విశిష్టజనంబుల సఖ్య మందమిన్ ॥ ౧౮౪ ॥ స్రగ్ధర ॥ ఐనం గా
నిమ్ము నన్నీ యతిగురుఁడు విడం డాప్తవత్సృత్యుఁ డౌగాన । స్వానాధీనుండు గా వైష్ణవసు
ఖముఁ జుగామత్కృపాపాత్రభూతుం । డౌనంచున్ బ్రోచి గోప్యంబగునది తెలుపున్
బ్రార్థితుం డై మురారి । ధ్యానానూనాశయుల్ తుల్యదృశులు దమశిష్యాళి భావింతు
రెందున్ ॥ ౧౮౫ ॥ క ॥ కావున శరణము వేఁడెద । నా వైష్ణవసార్వభౌము నడిగె
దనాకున్ । గావలసిన యర్థములా । దేవుండును దెలుపు తేటతెల్లముగాఁగన్ ॥
౧౮౬ ॥ క ॥ అనినిశ్చలతర నిశ్చయ । మున నారదుఁ డరిగె సురనమూహావాసం । బు
నకుం గైలాసమునకు । ననుబింబిత శాంభవాట్టహాసంబునకున్ ॥ ౧౮౭ ॥ సీ ॥ నగధన్వి
వాహనంబగు గోవృషము ఱంకె లనఁ బొల్చు ఘంటామహాక్వణములు । హరశిరశ్శశిరే
ఖయ పరావతారంబు లనఁ బొల్చు సేవాగతాబ్జముఖులు । కాద్రవేయాకల్ప కంఠ
మాలచ్ఛాయ లనఁ బొల్చు నగరుధూపాయతంబు । లీశానభూషణాహిస్ఫటామణి
కాంతు లనఁ బొల్చు రత్నదీపాంకురములు । ఖండపరశుతనుప్రభాఖండమగ్ధ । జలధి
జలశీకరములనఁ బొలుచు వేల్పు । టేలికలు చల్లు పూవుదోయిళ్లు గలుగు । నగము ముని
ముఖ్యునకుఁ దృగానందమొసఁగె ॥ ౧౮౮ ॥ సీ ॥ ఆకొండ నెత్తాన హైమప్రాకారావలీ వేల్లి
తంబగు బలువీడు గాంచె । నావీటి నడుచక్కి నభిరామ శుభవిభాభ్రంగ్రగాయితమొ
క్క నగరు గాంచె । నామహాప్రాసాదమల్లన నల్లన డాసి వాకిట నొక శివదనుఁ గాంచె ।

యమహితున్ = మాటలయొక్క మహిమగలవానిని ॥ ౧౮౨ ॥ ౧౮౩ ॥ ॥ మరుద్భుక్కటకున్ =
సర్పాభరణములుగల శివుని. భజించు మతి = కొలుచునట్టిబుద్ధి. త్రిమ్మటన్ = త్రిప్పటచేత ॥ ౧౮౪ ॥
యతిగురుఁడు = యతులకు ఆచార్యుఁడు. స్వానాధీనుండు = సన్మానించుటకుఁదగినవాఁడు. పాత్ర
భూతుఁడు = పాత్రమైనవాఁడు. గోప్యంబు = రహస్యము. మురారిధ్యానానూనాశయులు = విష్ణు
ధ్యానమునందు మతకు తక్కువపడని మనసులుగలవారు. తుల్యదృశులు = సమదృష్టిగలవారు ॥ ౧౮౫ ॥
తేటతెల్లము = మిక్కిలి స్పష్టము ॥ ౧౮౬ ॥ నిశ్చలతర = మిక్కిలి చలనములేని. అనుబింబిత = ధ్వని
యు మొరయుచున్న. శాంభవ = శివునిదైన ॥ ౧౮౭ ॥ నగధన్వి = కొండధనస్సుగాఁ గలవాఁడైన శివు
నియొక్క. మహాక్వణములు = గొప్పధ్వనులు. కాద్రవేయాకల్ప = సర్పభూషణములుగల శివుని
యొక్క. స్ఫటామణి = పడగలయందలి మణులయొక్క. దుగ్ధజలధి = పాలసముద్రమునందలి వేల్పు
టేలికలు = దేవతాప్రభువులు. దృక్ = చూపులకు ॥ ౧౮౮ ॥ నెత్తాన = శిఖరమైనమధ్యప్రదేశ
మునందు. హైమప్రాకారావలీవేల్లితంబు = బంగారుప్రాకారములవలన చుట్టఁబడినది. బలు
వీడు = పెద్దపట్టణము. చక్కిన్ = స్థానమునందు. ఆమహాప్రాసాదము = ఆగొప్పనగరు. శివదనున్

నాకపిలపను చేనను మతుండై చొచ్చి చనియొక్క ముత్యాలచవికఁ గాంచె । నందువిధు
కాంతవేదికాభ్యంతరమున । ద్వీపిచర్మోపరిస్థలదీపితారక్ కోటినిభమైన యొక్కని
రాఘాటనిరఘు । నిరుపమప్రభఁ గాంచె నిర్నిమిషదృష్టి ॥ ౧౮౯ ॥ ఉ ॥ కాంచి విరిం
చినందనుఁడు కన్నులు బిమ్మిటినొందఁ డిందిరాయె । కింకుచుక కొంకు దేటికని యెందము ద
గ్రమహోగ్రదీప్తిలోఁ బంచముఖున్ శిఖీక్షణవిభాసిలలాటు మరుజ్ఝరీధరున్ । సం
చితసత్కృపారసవశంవదు నాదికపిన్ వృషాకపిన్ ॥ ౧౯౦ ॥ చ ॥ విషువని వైర
వృత్తిఁ దతివేచి రతీశుఁడు చేతికత్తినె । కుడురభసంబునన్ శిరసు గ్రుద్దిన నయ్యలుఁ గె
ల్లఁబోయిలో । నడఁగ బహిస్థతత్సరుపథార్పితసూకరదంష్ట్రికై వడిన్ । జడముడిఁ
జంద్రరేఖ వెదచల్లఁగఁ జల్లనిచిన్ని వెన్నెలల్ ॥ ౧౯౧ ॥ ఉ ॥ కుంకుమపంకశోణయు
గు కొండలమండలనాథుపట్టివా । మాంకము దాకొనన్ ఘణఘణారవభూరికపాల
మాలికా । లంకృతులోంకృతుల్ నొడువులాగ డరన్ దటవిద్రుమద్రుమ । క్రేంకృతి
కారిసారసపరీతసుధానిధిరీతిఁ గ్రాలుచున్ ॥ ౧౯౨ ॥ చ ॥ ఉమ పసుపాడి మోముతు
డియొత్తిన హత్తిన తన్నిశాంకదృ । క్కమలవశాంజనాంకములకంబుగ నిమ్ముగు చేలఁ
గేళివి । భ్రమరతిఁ గప్పి నాఁడనఁగఁ బచ్చనినల్లని చాఱలన్ మనో । రమము గుద్వీపిరా
డజినరత్నము యత్నము మీఱఁ దాల్చుచున్ ॥ ౧౯౩ ॥ ఉ ॥ దండనమస్క్రియాభిరతి
దండములై బలభిన్ముఖామరుల్ । తంము సువర్ణదండ ముఖ తాడనభిన్నకిరీటులయ్యు

కోఁతిమొగముగలవానిని. కపిలపను చేన్ = కోఁతిమొగమువానిచేత. అనుమతుఁడు = అంగీకరిం
పఁబడినవాఁడు. విధుకాంతవేదికాభ్యంతరమునన్ = చంద్రకాంతపు రాళ్ల అరుఁగునడుమ.
ద్వీపి = పెద్దపులి. నిరాఘాటనిరఘునిరుపమప్రభన్ = మేరలేనిదియు దోషములేనిదియు ఈడులేనిది
యునైనప్రకాశమును. నిర్నిమిషదృష్టిన్ = ఱెప్పపాటులేనిచూపుతో ॥ ౧౮౯ ॥ బిమ్మిటి = సంకో
చము. డిందు = పరవశత్వమునొందినవాఁడై. కొంకు = సంకోచము. శిఖీక్షణవిభాసిలలాటున్ = నిప్పు
కంటిచేత ప్రకాశించెడి నొసలుగలవానిని. మరుజ్ఝరీధరున్ = దేవనదినిధరించినవానిని. ఆదికపిన్
= ప్రధానచైతన్యమైనవానిని. వృషాకపిన్ = శివుని ॥ ౧౯౦ ॥ తఱివేచి = సమయముకనిపెట్టి.
రభసంబునన్ = వేగిరపాటుతో. బహిస్థతత్సరుపథార్పితసూకరదంష్ట్రి = బయటనుండెడిదానిపిడి
తొలియందుంచబడినపందికోఱ. వెదచల్లఁగన్ = వ్యాపింపఁజేయఁగా. (దీనికికర్తపదము వెన్నెల
లను) ॥ ౧౯౧ ॥ కుంకుమపంకశోణ = కుంకుమపువ్వుకలపముచే ఎఱ్ఱనైనది. కొండలమండలనాథు
పట్టి = పార్వతి. దాకొనన్ = చేరఁగా. ఓంకృతులు = ఓంకారములు. నొడువులాగు = చెప్పునట్టివి
ధము. అడరన్ = అతిశయింపఁగా. క్రేంకృతికారి = క్రేంకారముచేయునది — క్రేం అనిధ్వనించు
నది. సారసపరీత = బెగ్గురులచేతచుట్టఁబడిన. సుధానిధిరీతిన్ = చంద్రునివిధమున ॥ ౧౯౨ ॥
ఉమ = పార్వతి. పసుపాడి = పసుపుపూసికొనిస్నానముచేసి. హత్తిన = అంటిన. తన్నిశాంకదృక్కమల
దళాంజనాంకములకంబుగన్ = ఆపసుపుగుఱుతులతోడి తామరలవంటికన్నులయందలి కాటుకగుఱుతు
లకు మేలిమిగా. చేలన్ = వస్త్రమును. విభ్రమరతిన్ = విలాసేచ్ఛచేత. ద్వీపిరాడజినరత్నము =
శ్రేష్ఠమైనపెద్దపులితోలు ॥ ౧౯౩ ॥ దండనమస్క్రియాభిరతిన్ = కఱ్ఱవలె సాగిలఁబడి మ్రొక్కుట
యందలియాసక్తిచేత. దండములై = గుంపులై. బలభిన్ముఖామరులు = ఇంద్రుఁడు మొదలగుదేవత

వెలె । బండితనంబునన్ మిగుల సందడి సేయుచు జొచ్చి రాగ్రహం। బండినని౦డు జూ
పుపయిఁ బర్వఁగ వారలగారవించుచున్ ॥ ౧౯౪ ॥ తే ॥ చరణపీఠోపకంఠనివణ్ణవృ
షభ । రాజకరదర్పితాంఘ్రిసరోజుఁడగుచు । నిందుకొలువున్న దేవతామండలేశు ।
నీశుడగ్గఱి మ్రొక్కి యోగీశ్వరుండు ॥ ౧౯౫ ॥ క ॥ కనదధర కాంతి పల్లవ ।మనుద
శనద్యుతిలతాంతమును గా వాక్పూ। జన మొనరించె బురారికి। దనివిసనకమౌనికుల
వతంసుఁడు వేడ్కన్ ॥ ౧౯౬ ॥ తే ॥ కాళరాత్రీశుఁడగు నీకుఁ గడిఁది తమము। వుండ
రీకాక్షుఁడగు నీకు భూరి రజము । సత్కృపాంభోధియగు నీకు సత్త్వభృతియు । ననుగు
ణంబులు మూర్తిత్రయమై కనలయ॥ ౧౯౭॥ ఉ ॥ వేదవివాదగోష్ఠిఁబడి వృద్ధులు బుద్ధులఁ
గొల్పవచ్చు శ్రీ। గాదిలివై మెలంగఁగల కాలము గ్రాలఁగవచ్చు నిచ్చలుం। బ్రోదిమున
వ్యభవ్యసుఖముల్ మఖమాల్యములొందవచ్చుఁగా। కేదొర కెటికిందొరకు నీవు విషా
గ్రసనాన బెట్టుటల్ ॥ ౧౯౮ ॥ క ॥ అనిపలుకు సిద్ధసంయమిఁ । గనుఁగొని కృపమీ
ఱ నీలకంఠుఁడు రార। మ్మనికూర్చుండుటకుం దగ । ననుజ్ఞ గావించె మహస్సాంద్రాధరుఁ
డై ॥ ౧౯౯ ॥ క ॥ కలహాశననుని చెన్నగు । నలికేక్షణుసవిధవసుధ నాసీనుండై।
వలిమలపురోధరిత్రిన్ । మొలచిన ప్రత్యంతకుధరమునకుఁ దరంబై ॥ ౨౦౦ ॥ చ ॥ హ
రుకృపనిట్లు కన్గొనత దాననదత్తనిరీక్షణాబ్జుఁడై । సురముని పల్కె నో పురనిషూదన నీ
యనుజీవి నేను మీఁ। దరయక మోసపోయితిగుహాన్వితులై మునులర్థి వేఁడను। స్థిరమతి
మీరు తత్త్వము నుదెల్పెడు చోనిటనుండఁగల్గమిన్ ॥ ౨౦౧ ॥ తే ॥ సాధుజనులతోడి సం
సర్గ మురివిన। హానిభయము క్లేశమావహిల్లు। నెంతవారికైన నిదినిక్కమనుమాట।
నన్ను మోచివచ్చె నాగహార ॥ ౨౦౨ ॥ తే ॥ దండితానంగ నీ దండ నుండియుండి।
యిపుడు నేఁ జన్న నింతలో ఋషులు వచ్చి। యొద్ది ప్రార్థించిరో మీర లేవిధమున। నుత్త
రంబిచ్చితిరొ వారి యుక్తులకును ॥ ౨౦౩ ॥ క ॥ కాలిఁచవడఁ జరింపుదు। నీలోకము

లు. పండిన=ఫలించిన. పర్వఁగన్=వ్యాపింపఁగా ॥ ౧౯౪ ॥ చరణ...సరోజుఁడు=పాదపీఠము
నకు సమీపమునందుండెడి నందియొక్క మూఁపురమునందు ఉంచఁబడిన పాదకమలములుగలవాఁడు॥
౧౯౫ ॥ కనత్=ప్రకాశించుచున్న. దశనద్యుతిలతాంతము=పండ్లకాంతియనెడి పుష్పములుగలది.
వాక్పూజనము=మాటలచేఁ బూజించుట ॥ ౧౯౬ ॥ కడిఁది= అసాధ్యమయిన. తమము=చీఁక
టి; తమోగుణము. రజము= పుప్పొడి; రజోగుణము. సత్త్వభృతి=బలమును దాల్చుట; సత్త్వగుణ
మును దాల్చుట. అనుగుణంబులు= యుక్తములు ॥ ౧౯౭ ॥ గాదిలి = ప్రియము. నిచ్చలున్=
నిత్యమును. ప్రోదిమున=వృద్ధిపొందించునట్టి. మఖమాల్యములు=యజ్ఞములవలెఁగాఁగలవి ॥ ౧౯౮॥
సిద్ధసంయమిన్= నారదుని ॥ ౧౯౯ ॥ అలికేక్షణుఁడు=శివునియొక్క. సవిధ= సమీపమునందలి.
వలిమలపురోధరిత్రిన్= మంచుకొండయొక్క ముందరిప్రదేశమునందు. ప్రత్యంతకుధరమునకున్=
దగ్గఱనుండు చిన్నకొండతోడ. తరంబై=పోల్పఁదగినదై ॥ ౨౦౦ ॥ కృపావశదత్తనిరీక్షణాబ్జుఁడు
= అతనిముఖమునందుంచఁబడిన చూపులనెడికమలములుగలవాఁడు. అనుజీవి= [illegible]
మనువాఁడను ॥ ౨౦౧ ॥ సంసర్గము=కూడిక. ఉరివిన= విడిచినను. [illegible] ॥
౨౦౨ ॥ దండన్=సమీపమునందు ॥ ౨౦౩ ॥ కాలిఁచవడన్=నిస్సత్త్వమును పొందఁగా. పొలుపు

నందు నెల్ల నీహితబోధ। శ్రీలాభబుద్ధి నెవ్వరుఁ। బోలరుతత్త్వంబుఁ దెలుపు పొలుపునని
న్నున్ ॥ ౨౦౪ ॥ ఉ ॥ కావునఁ గ్రౌంచభేదియనగస్త్యుఁడు దక్కమునుల్ త్రిలోకర।
క్షావశబుద్ధి నిన్నడిగి కాంచినయర్థములాన తిచ్చినన్। బ్రోవఁగఁ బాడియట్లగుటఁ బో
ష్యులు శిష్యులునైన వారలన్ । దేవర వంటివారలఁ దదీర్చి కృపారసవృష్టిఁ దెల్పరే॥
౨౦౫ ॥ క ॥ అనిపలికియూరకుండిన । మునిముఖ్యునివినయవాక్యములకలరి మనం।
బునఁ గృష్ణునిలిపి పురమ । ర్దనుఁ డిట్లనుఁ దత్కథాకథనలాలసుఁడై ॥ ౨౦౬ ॥ చ ॥ వి
నుమునినాథ నన్ ఋషులు వేఁడినయర్థము బోధతీర్థమ । త్యనఘమనంతపుణ్యఫలదా
ననిదానమనశ్వరంబు విశ్వనుతముదీక్షెంపుగనఁ జాలరు తక్కినవారలెవ్వరుం। దను
జరిపుప్రసాదజనితప్రతిభానిధి నేను దక్కఁగన్ ॥ ౨౦౭ ॥ సీ ॥ తరిద్రాడు సీధ్రంపు
బోరలంటి గాలిచే జడియుచందమున నంచలు భ్రమింప। సురలు బంతులు సాగి సుధమిథ
స్స్పృహఁ ద్రాగు తీంద్రఁ దేఁటులు పూవుఁదేనెలాన । నామహావిభమాను నామూర్తు
లనజంబు ఫలములందెల్ల చిల్కలు భుజింప । నాశ్రితాభ్రములభ్రమతిని గూఁకలు వెట్టు
క్రియ మయూరంబులు కెరలి పలుక। నబ్ధిమథియింపనొక్కటనవతరిల్లు । నాటి సిరి పై
ల్పు చూడ్పుననవనవర్తు। లక్ష్మిఁ దిలకింపమదికి నుల్లసనమొసఁగు । మందరంబున ము
న్నేను సుమయుఁ గూడి॥ ౨౦౮ ॥ ఉ॥ లాలితలీలనైందవశిలాస్థలినాస్థలిగుర్వఁగ్రా
లుచో। నాలలితాంగిఁ జూచి వినుమద్రిజ నామదిఁ గూలముద్రుజం। జైలలిని ల్చెనీదగు
విహారముతోరము గాఁగ వేడుమివ్వేళ । వరంబులిత్తునిదె వేళమనా విని దేవియిట్లనున్॥
౨౦౯ ॥ ఉ ॥ సేవకకల్పభూరుహము శిష్టసుధాంబుధి భక్తరోహిణ। గ్రావము దే
వముఖ్యుఁడనఁ గాఁదగు వేలుపనల్పరక్తినీ । సేవకురాలికిట్లు దయచేసినయావరమివ్వ
డొల్ల నేఁ। గావలెనన్న నాడొసఁగఁ గాఁదగు నాదగు విన్నపంబునన్ ॥ ౨౧౦॥ క॥ అని
పలికి కొంతకాలము । చన నేడు పవనవిహారసమయమునందున్ । మును నాకడనున్న
వరమ। కొని వేఁడెఁ గుమారజనని గురుతత్త్వనిధీ ॥ ౨౧౧ ॥ సీ ॥ కాశిగుహాటవిగయ
కురుక్షేత్రంబు సైంధవంబును నైమిశంబు పుష్క। రంబును దండకారణ్యంబు చంపకా
రణ్యంబు గాం[illegible]రణ్యకంబు । కేదారమును మహాక్షేత్రంబు గంగయమునసరస్వతి

నన్=విధముచేత॥ ౨౦౪॥ అలఁత=శ్రమము ॥ ౨౦౫॥ లాలసుఁడు=మిక్కిలి యాసక్తిగలవాఁ
డు॥ ౨౦౬॥ అనశ్వరంబు=చెడనిది ॥ ౨౦౭ ॥ తరిద్రాడు = తరచునట్టి త్రాడైన. సీధ్రంపుఁ
బోరలు=పాము యొక్క కుబుసములు. జడియు=చలిఁచు. అంచలు=హంసలు. మిథస్స్పృహన్=
అన్యోన్యము అనక్తిచేత. తీంద్రన్=చొరవతో. కూఁకలు= కూఁతలు. కెరలి=విజృంభించి. మథి
యింపన్=తరుపఁగా. ఒక్కటన్= ఒక్కసారిగా. తిలకింపన్ =ప్రకాశింపఁగా. ఉల్లసనము=
ఉల్లాసము ॥ ౨౦౮ ॥ ఐందవశిలాస్థలిన్ = చంద్రకాంతపురాళ్ల నేలలయందు. ఆస్థలు=కోరికలు.
కూలముద్రుజంబు=గట్టునొరయునది—మిక్కుటమయినది. లలిన్= ఒప్పిదముగా. తోరము=అధి
కము. [illegible]=శీఘ్రముగా నే ॥ ౨౦౯ ॥ రోహిణగ్రావము=రత్నపర్వతము. అనల్పరక్తిన్=మి
క్కుటమయిన యనురాగముతో ॥ ౨౧౦ ॥ చనన్=కడవఁగా॥ ౨౧౧॥ వేనవేలు=అనేకములు. క్షా = దే

గూడి మొనసి మెలఁగుఁ । నెలవును మొదలుగాఁ గలక్షేత్రములు వేనవేలుర్విఁ బొగడాం దుపీనిలోనఁ । గాపురము సేయఁగొన్నింటఁ గలుగు మేలు । మహిమ కొన్నింటఁ జేకుఱు మైదొఱంగ । నిట్టిక్షేత్రంబులకు నెక్కుడెద్దియొద్ది । గనఁబరంబిచ్చునే క్షేత్రమునికినీకు ॥ ౨౧౨ ॥ సీ ॥ నీరజగర్భుండు నీవు నింద్రుండు భాస్కరుఁడు చంద్రుఁడు బృహస్పతియుద తు । ముఖ్యప్రజేశసమూహంబు మన్వాది చక్రవర్తులు మునుల్ సాధ్యసిద్ధ । మనుజ మహోరగదనుజసరీసృప పశుకీటమృగపక్షిపరికరంబు । స్థావరజంగమాత్మకము భౌతికం బెవ్వనిచేఁ బుట్టు నెవ్వనికృప । నిలుచు నెవ్వనికి నుక చేవిలయ మొందు । నమ్మహాశక్తిసంపన్నుఁ డమ్మహాత్ముఁ । డమ్మహానందుఁ డెచ్చోట నధివసించు । నెట్టివాఁడ నమ్మహావిష్ణుఁ డిందుమకుట ॥ ౨౧౩ ॥ క ॥ గంగాదితీర్థమహిమము । హింగాదనుతీర్థమెద్ది యిమ్మాడు సదా । సంగతి నెచ్చోనుండును । నంగాహిత దీని నెఱిఁగియానతియీవే ॥ ౨౧౪ ॥ మ ॥ అనిదాక్షాయణి వేఁడనుత్తరము నెయ్యంబొప్పనీనున్నయం । తనగస్త్యాదులు గొల్వ వచ్చె శిఖిమీఁదం బొల్చి సేనాని యే । ననుపన్నంద పురాణమమ్మునులకున్ వ్యాఖ్యానముల్ జేయుముల్ । చని వారల్ శ్రుతతీర్థులై యడిగియకాంతున్ వేఁడఁ దాఁగానమిన్ ॥ ౨౧౫ ॥ తే ॥ వచ్చి శ్రీక్షేత్రతీర్థదైవతచరిత్ర । మన్ముఖంబున మానిసమన్వితముగ । నెఱిఁగి వారలు దానిప్పుడిట్లయరిగె । నంతనీవేసు దెంచితి వజతనూజ ॥ ౨౧౬ ॥ ఉ ॥ నావిని శంకరుం బలుకు నారదుఁ డోమదనారిభూరికా । ర్యావహాబుద్ధిఁ బోలె భువనాళి నివాళిఁ జరింతు భ్రాంతియన్ । కావిరి వావిరిం దగిలి కాళులధావతియన్యోక్షేత్రముల్ । దేవుడుఁ దీర్థ మొక్కకడఁ దీవ్రతరప్రభ నిల్చుటేఁ గనన్ ॥ ౨౧౭ ॥ తే ॥ క్షేత్రదైవతతీర్థచారిత్రమెవుడు । గరళకంధర యొకచోటఁ గలసియునికి । యానతి యొసంగి నన్నుఁ గృతార్థుఁ జేయు । మనుఁడుఁ గలహాశిఁ బలుకు నమ్మనసిజారి ॥ ౨౧౮ ॥ చ ॥ తనమది వల్చు భామినికి దక్కనిక్కపు మోహిఁ బోలె నే । మనుజుఁడు బుద్ధి నిల్పు మురమర్దను దివ్యకథానుబుద్ధియై । యనిశము మత్క్రియుండ తఁడయట్లగుటన్ గనిపింతు నీకు నేఁ । గనివినియున్న గోప్యము నగమ్యము నైనయధఃప్రపంచముల్ ॥ ౨౧౯ ॥ ఉ ॥ ఈ సముదగ్రతత్త్వపద మేనొకరుండ నెఱుంగుదుల్ సరో । జాసనుఁ డొక్కఁ డుండెఱుఁగు నద్రితనూజ యొక త్రైటుంగున । వ్యాసవ్రుఁడొక్కఁడుండెఱుఁగు వాఙ్మనుభోగిపక్షా

హము. తొలఁగక్ = విడువఁగా. పరంబు = మోక్షమును ॥ ౨౧౨ ॥ భౌతికంబు = భూతసమూహము. కినుకచేన్ = కోపముచేత. అధివసించున్ = ఉండును ॥ ౨౧౩ ॥ సంగతిన్ = చేరికతో. అనంగాహిత = మన్మథునికి శత్రువైనశివుఁడా ॥ ౨౧౪ ॥ నెయ్యంబు = స్నేహము. శిఖి = నెమలి ॥ ౨౧౫ ॥ ౨౧౬ ॥ భువనాళిన్ = లోకపఙ్క్తియందు — అన్నిలోకములందును. హేళిన్ = ఆసక్తితో. కావిరి = నలుపు — చీఁకటి. వావిరిన్ = క్రమముతో. ధావతి = త్రిప్పట ॥ ౨౧౭ ॥ కలహాశిన్ = నారదుని. మనసిజారి = శివుఁడు ॥ ౨౧౮ ॥ వల్చు = కోరు. మోహి = మచ్చికగలవాఁడు. అనుబంధి = సంబంధముగలవాఁడు. అనిశము = ఎల్లప్పుడు. అగమ్యము = దుర్లభము. అధఃప్రపంచముల్ = కడచిన సమాచారమును ॥ ౨౧౯ ॥ అద్రితనూజ = లక్ష్మీదేవి. వాఙ్మనుభోగిపక్షాధ్యులు = సరస్వతి మనువు ఆదిశేషుఁడు గ

ర్థ్యలాత్మఁ బ్రాగ్వాసనమై నెఱుంగుదురుగాని తదన్యులెఱుంగ రెవ్వరున్ ॥ ౨౨౦ ॥ తే ॥ డాఁపఁదగు వానిమిక్కిలి డాఁపఁ గలిగి । క్షేత్రములకెల్లఁ బరమమైకీర్తి వడయు । నిమ్మహాక్షేత్రరాజంబు నెఱుఁగఁ జాలు । ప్రాజ్ఞుఁడగు వాఁడు మనుఁగఁడు పాపజలధి ॥ ౨౨౧ ॥ క ॥ పుడమికిపితస్తిమాత్రపుఁ । బొడవున నాక్షేత్రరాజము విరాజిల్లున్ । నడుమన జ్యోతిర్ధ్యానము । వడువునఁ దేజోమయాభివర్ణితమూర్తిన్ ॥ ౨౨౨ ॥ క ॥ ఆక్షేత్రమునకు సురసద్మక్షితిపాతాళముల సమంబై బుధలో । కక్షేమంకరమగునది । యేక్షేత్రము గాకయుండు సిద్ధవిభూతిన్ ॥ ౨౨౩ ॥ క ॥ ఏవంవిధ బహుమహిమై । కావాసంబై నెయమ్మహాక్షేత్రమునం । దేవసియింపుదు వినువసు । దేవసుతార్చావిధేయధీయోగముఁలన్ ॥ ౨౨౪ ॥ సీ ॥ సహ్యపాదోద్భూతసరిదన్వయము నకు నేను ధాతయు నులక్ష్మీశ్వరుండు । నభిమానులము గాన నందుఁ గృష్ణుఁడు కృష్ణ బ్రహ్మాగౌతమి నేను భైమిగాఁచి । యధివసింతుము దండకాటవి మొదలు పంపతుదగాఁ గలక్షేత్రపటలమెల్ల । నజునకు హరికి నాకాయత్తమై హత్తు భైమివిష్ణుక్షేత్రభూమిఁ బఱచి । వైష్ణవియనంగఁ దగు నంధువలన నాదు । క్షేత్రమునకిల్చి శైవినా ధాత్రి వెలయుఁ । దామరససంభవక్షేత్రతలమునందు । బ్రాహ్మి యొయొప్పనిప్పాట బ్రహ్మపుత్ర ॥ ౨౨౫ ॥ తే ॥ పుణ్యగుణగణ్య పాతకారణ్యహేతి । బహుళపుణ్యోజ్జ్వలవ్రజపిహితకూల । దీపితాకృతిబుధబోధదీపకళిక । యఖిలలోకవిపచ్ఛాంతి యాస్రవంతి ॥ ౨౨౬ ॥ తే ॥ నడచి భగవంతు క్షేత్రంబు నడుమఁ జొచ్చి । విరజయను సింధు వెచ్చోట విడిసియుండు । నృహరి ప్రత్యక్షమై యుండు నెట్టిచోట । నట్టిచోటను వైష్ణవియనఁగఁ బరఁగు ॥ ౨౨౭ ॥ తే ॥ కృష్ణవేణి ప్రకాశించు నెంత మేర । నంత మేర మదీయమై యతిశయిల్లు । భైమియటమున్న జలజసంభవుని యదియ । కానమూర్తిత్రితయమయాకారయయ్యె ॥ ౨౨౮ ॥ చలిది చిక్కపు జిల్గుపాలఁ ముల్ కాసుపై నొయ్యారముగ పింఛ మొయ్యఁ జెరివి । భాస్క

రుస్తంభుఁడు. ప్రాగ్వాసనమైన్ = పూర్వవాసనచేత ॥ ౨౨౦ ॥ పరమమై = శ్రేష్ఠమై ॥ ౨౨౧ ॥ వితస్తిమాత్రపుఁ బొడవునన్ = జేనెడుకొలఁది పొడుగున. విరాజిల్లున్ = ప్రకాశించును. జ్యోతిర్ధ్యానము = వెలుఁగుయొక్క ధ్యానము. వడువునన్ = విధమున ॥ ౨౨౨ ॥ సురసద్మ = స్వర్గము. బుధలోకక్షేమంకరము = పండితసమూహమునకు మేలు చేయునది. ఇద్ధ = ప్రసిద్ధమైన ॥ ౨౨౩ ॥ ఏవం...దానంబు = ఈవిధమయిన అనేకమహిమలకు ఉనికిపట్టు. ధీయోగమునన్ = బుద్ధితోడి కూడికతో ॥ ౨౨౪ ॥ సహ్య...దన్వయమునకున్ = సహ్యపర్వతము వెంబడిచిన్నకొండలయందుఁ బుట్టిన నదులసముదాయమునకు. ధాత = బ్రహ్మ. క్షేత్రపటలము = క్షేత్రములసమూహము. ఆయత్తమై = అధీనమై. హత్తున్ = చేరును. పఱచి = ప్రవహించి ॥ ౨౨౫ ॥ పుణ్యగుణగణ్యా = మంచిగుణములచేత ఎన్నఁదగినది. పాతకారణ్యహేతి = పాపములనెడి అడవికి కొఱవి. పిహితకూల = కప్పఁబడినతీరములచేత. బుధబోధదీపకళిక = పండితుల తెలివికి దీపజ్వాల. అఖిలలోకవిపచ్ఛాంతి = ఎల్లజనులయాపదలను అణఁచివేయునది. స్రవంతి = ఏఱు ॥ ౨౨౬ ॥ విడిసి = ప్రవహించి ॥ ౨౨౭ ॥ కృష్ణవేణి = నల్లని నీటిపాయ ॥ ౨౨౮ ॥ ముల్కాసు = అల్లిక. ఒయ్యన్ = తిన్నఁగా. చెరివి = చెక్కి. అంశులు = కిరణములు. వ్రేలు = వ్రేలా

రాంశులుదూఁటిపాఱు క్రేవల్విసులవెల లేనిమకరకుండలములునిచి । మోచేతిఘంపుగా ముడిచిపట్టినకేల వరదాభయంబులావటముచేసి । పొరలేనియరఁటులనిరసించుమృదులోరుయమళమధ్యమునగోయష్టినిలిపి । నిగమనూపురములు మ్రోయనిరుకుళముగ । సిగ్గువాసినకటిప్రకాశింపనురము । కెంపులేయెండ గ్రక్కఁజెక్కిళ్ళనగవు । మొలవన త్తీర్థమునసనిల్చిపొల్చుఁజక్రి ॥ ౨౨౯ ॥ తే ॥ తీర్థహారంబునకువాసుదేవమూర్తి । నీలతరళాకృతిస్ఫూర్తినెలవుకొనఁగ । నత్తొడవునకుసంగమాఖ్యాకతీర్థ । తలముదలుకొత్తుహత్తినకొలికిఁబోలె ॥ ౨౩౦ ॥ చ ॥ ఖరనఖరాగ్రనిర్దళితకర్బురరాజభుజాంతరుండుశ్రీ । నరహరియుండుసంగమమునంజలమాడినృసింహుసంఘ్రిపం । కరుహయుగంబుగాంచితనకగ్గినమాత్రముదానమిచ్చునే । నరుఁడొకపూఁటపాఁడునుగనంగలఁడాదిమవిష్ణుధిష్ణ్యముల్ ॥ ౨౩౧ ॥ క ॥ కలుషవనప్లోషదవా । నలకీలావలయమైననరహరిక్షేత్ర । స్థలపుణ్యమహిమలెన్నినఁ । గలుగుల్ సుక్షేత్రముఖ్యగమనఫలంబుల్ ॥ ౨౩౨ ॥ తే ॥ అపునరావృత్తిశాశ్వతవిపులసౌఖ్య । సిద్ధిప్రష్లోదునికిదయచేసినట్టి । యానృహర్యక్షవిభుక్షేత్రమధిగమించు। జనుఁడుపాపంబువలనమోచనముగాంచు ॥ ౨౩౩ ॥ శా ॥ ఆక్షేత్రస్థలిక్రోశపంచకమితంబై యుండుఁదత్రత్యులన్ । వీక్షించుందివినుండివేల్పుగమిదిగ్వేదండతుండాకృతా । రక్షుద్రేతరదోశ్చతుష్టయులఁగారాజీవరాజీవస । చ్చతురారమ్యులఁగాహిరణ్మయపటీసక్తోరులంగామహిన్ ॥ ౨౩౪ ॥ ఉ ॥ వంచనయింతలేకబహువారములెంతయుఁగ్రూరచిత్తుఁడై । పంచజనుండుపంచవిధపాతకముల్ మునుచేసెనేనియున్ । బంచతశ్రీనృసింహుకుడిభాగమునంగనుఁబుణ్యమొక్కఁడున్ । గాంచినఁజాలువిష్ణుపదగామియగున్ గుల

డు. వరదాభయంబులు=వరమిచ్చుటవలనిభయముు లేములు. ఆవటముచేసి= పొందుపఱిచి. నిరసించు=తిరస్కరించు. మృదుల=మిక్కిలిమెత్తనైన. ఊరుయమళ=తొడలజంటయొక్క. గోయష్టి= ఆవులనుతోలెడికఱ్ఱ. నిరుకుళముగన్= అడ్డములేక. లేయెండ=ప్రాతఃకాలమునందలియెండ. పొల్చున్= ఉండును ॥ ౨౨౯ ॥ తరళ = నాయకమణియొక్క. స్ఫూర్తి = ప్రకాశము. అత్తొడవునకున్= ఆయాభరణమునకు. తమకొత్తున్=ప్రకాశించును ॥ ౨౩౦ ॥ ఖరనఖరాగ్రనిర్దళితకర్బురరాజభుజాంతరుండు= గోళ్లయొక్కతీక్ష్ణములైనకొనలచేత భేదింపఁబడినరాక్షసరాజైనహిరణ్యకశిపునిరొమ్ముగలవాఁడు. జలమాడి=స్నానముచేసి. ధిష్ణ్యముల్= స్థానములు ॥ ౨౩౧ ॥ కలుషవనప్లోషదవానలకీలావలయము= పాపములనెడి అడవినికాల్చునట్టికార్చిచ్చుమంటల ఆవరణముగలది ॥ ౨౩౨ ॥ అధిగమించు= పొందునట్టి. మోచనము= విడుపు ॥ ౨౩౩ ॥ క్రోశపంచక= అయిదుకోసులు. తత్రత్యులన్= అచ్చటివారిని. దిగ్వేదండతుండాకృత్యారక్షుద్రేతరదోశ్చతుష్టయులఁగాన్= దిగ్గజములతొండములకుఁగలుగఁజేయఁబడినవడిగలవిశాలములయిననాలుగుచేతులుగలవారినిగాను. రాజీవరాజీవసచ్చతురారమ్యులఁగాన్=తామరలవంక్తి...కిఁదునికిపట్టులగుకన్నులచేతఅందగించువారిని. హిరణ్మయపటీరమ్యోరులన్=బంగారుపట్టు వస్త్రముచేతమనోహరములైనతొడలుగలవారినిగాను ॥ ౨౩౪ ॥ బహువారములు= పలుతడవలు. పంచజనుండు= మనుష్యుఁడు. పంచతన్=చావును. ఒకఁడున్=ఒక్కఁడే ॥ ౨౩౫ ॥ చూచ్చినన్=విడిచినను. సార్వభౌ

కోటితోడుతన్ ॥ ౨౩౫ ॥ ఉ ॥ దేవునివామభాగమునదేహమునూడ్చినసార్వభౌముఁడౌ । దేవునివెన్కమేల్కనినఁ త్రేసునుపుక్కెనినాకవాసియౌ । దేవునిమ్రోలఁదక్షిణపుదిక్కునఁసిల్గినయేనిముక్తుఁడౌఁ । గావునమానవుండేపుడుగాపురమాయెడఁజేయఁగాఁదగున్ ॥ ౨౩౬ ॥ క ॥ యతిపతియేతత్క్షేత్రో । ర్జితచరితం బ్రకటనంబుచేయఁగఁదగున । య్యితిహాసమొకటిగలదది । శ్రుతిపేయము చేయుమనుచు రుద్రుఁడు పల్కెన్ ॥ ౨౩౭ ॥

శా ॥ అంభోరాశిగభీరభీరహితచిత్తాభోగభోగావళీ । సంభారాపరరాజరాజకృతపూజ్యాయోగ్యయోగ్యర్థిమి। త్రాంభోజాహిమధామధామహితనిత్యావాసలక్ష్మీసముజ్జృంభాలంకృతవక్త్రవక్త్రభీముఖరవా శ్రీమద్గుణప్రాభవా ॥ ౨౩౮ ॥

క ॥ శతమఖనవంశవర్ధన । కఠినకుఠారాగ్రదళితగర్వితవిద్వి । ట్క్షతరమునితుల్యవితరణ । పఠనకళాభ్యాసవిభవపారీణమతీ ॥ ౨౩౯ ॥

ముఁడౌ=చక్రవర్తి. మేల్కనిన త్రేసువు=మేలుపొందుటవలని త్రేఁపు=చావు. సిల్గినయేనిన్=చచ్చినపక్షమున. ముక్తుఁడు=మోక్షమునుపొందినవాఁడు ॥ ౨౩౬ ॥ యతిపతి= ఓనారదుఁడా. ఏతత్క్షేత్రోర్జితచరితన్ = ఈక్షేత్రముయొక్క శ్లాఘ్యమైనచరిత్రమును. ప్రకటనంబు=ప్రసిద్ధము. ఇతిహాసము=పూర్వకథ. శ్రుతిపేయము చేయుము=వినుము ॥ ౨౩౭ ॥

అంభోరాశిగభీర=సముద్రముయొక్క గాంభీర్యమువంటి గాంభీర్యముగలవాఁడా. భీరహితచిత్తా=భయములేనిమనసుగలవాఁడా. అభోగ...రాజ=విశేషములైనభోగములనుఅనుభవించుటయందుఇంద్రుఁడా. రాజకృతపూజాయోగ్య= రాజులచేతఁజేయఁబడు పూజలకుఁదగినవాఁడా. యోగ్యర్థిమిత్రాంభోజాహిమధామ = యోగులు యాచకులు స్నేహితులు ననెడితామరలకు సూర్యుఁడా. ధామమహితనిత్యావాసలక్ష్మీసముజ్జృంభాలంకృతవక్త్ర=ఇంటికిమేలైయెల్లప్పుడు వసించునట్టిలక్ష్మియొక్క విజృంభణముచేత అలంకరింపఁబడినముఖముగలవాఁడా. వక్త్రభీముఖరవా=ముఖమునకుభయమునుమొదలగువానిని గలిగించెడిధ్వనిగలవాఁడా. — అచ్చటగలవారికి భయమునుపుట్టించుటమొదలగు లక్షణములుగల మాటలు గలవాఁడా అనుట. శ్రీమద్గుణప్రాభవా. =సంపద్గుణములతోడి ప్రభుత్వముగలవాఁడా ॥ ౨౩౮ ॥

శతమఖనవంశవర్ధన=శతమఖనగోత్రమును వృద్ధిపొందించువాఁడా. కఠినకుఠారాగ్రదళితగర్వితవిద్విట్క్షతరమునితుల్యవితరణ=కఠోరమయినగండ్రగొడ్డలియొనచేత భేదింపఁబడినగర్వించినశత్రువులకదుపులుగలమునియైనపరశురాముని తోఁబోల్పఁదగిన దాతృత్వముగలవాఁడా. పఠనకళాభ్యాసవిభవపారీణమతీ=చదువుటవలనిశాస్త్రాభ్యాససంపత్తిచేతపారమునుపొందినబుద్ధిగలవాఁడా ॥ ౨౪౦ ॥

మాలినీ॥ కవిశుకసహకారా కల్పవృక్షావతారా । సవినయనిజమూర్తీ సర్వదిగ్గ్రాహికీర్తీ । భువనహితచరిత్రా పుణ్యదాక్షిణ్యమిత్రా । నవరసికవతంసా నవ్యసూక్తిప్రశంసా ॥ ౨౮ ॥

గద్యము॥ ఇది శ్రీపరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచిత
సరసకవితాసనాథ రామకృష్ణ కవినాథ ప్రణీతంబైన
పాండురంగమాహాత్మ్యంబను పరమభాగవత
చరిత్రంబునందు ద్వితీయాశ్వాసము.

కవిశుకసహకారా = కవులనెడి చిలుకలకుతియ్యమామిడియైనవాఁడా. సర్వదిగ్గ్రాహికీర్తి = ఎల్లదిక్కులనుగ్రహించునట్టికీర్తిగలవాఁడా — ఎల్లదిక్కులందువ్యాపించినకీర్తిగలవాఁడా. భువనహితచరిత్రా=లోకమునకుమేలైననడవడిగలవాఁడా. పుణ్యదాక్షిణ్యమిత్రా = ధర్మముమోమోటముననెడిమిత్రులుగలవాఁడా. నవరసికవతంసా= తొమ్మిదిరసములుతెలిసినవారిలోశ్రేష్ఠుఁడా - లేక - నవీనులైనరసికులలోశ్రేష్ఠుఁడా. నవ్యసూక్తిప్రశంసా= శ్లాఘ్యములైనమంచిమాటలపొగడ్తగలవాఁడా.

శ్రీ పాండురంగవిఠ్ఠలస్వామినేనమః.

పాండురంగమాహాత్మ్యము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీరమ్యచరణతల లా । క్షారసరాగాభిరమ్యశంకావహదృ । గ్ధారస మారాధితరఘు । వీరా రామానుజార్య వేదాద్రీశా ॥ ౧ ॥ వ ॥ ఆకర్ణింపు మార్ణవతూణీరుండువీణాముని౦గనుంగొనియిట్లనియె॥ ౨ ॥ ఉ ॥ ప్రాసఁగువిత్తువంటినెఱపాటు కొలంబునఁ బుట్టివేదముల్ । వోసినగాదె శాస్త్రములుపుట్టినయిల్లు కళాకలాపముల్ । డాసినరచ్చయంచునఖిలంబుదనుంగొనియాడనొప్పును । ద్భాసితభాసితద్యుతి సభాపతి నా నొకఁ డాహితాగ్నియై ॥ ౩ ॥ వ ॥ అతండు కళింగదేశాభరణంబగు పీఠికాపురం బధిష్ఠించి సకలమహీసురసర్వశ్రేష్ఠుండై వెలయునంత ॥ ౪ ॥ తే ॥ ఆమహీసురు లేమకునతులనిష్ఠ । నింగివేల్పుల నేలకు నేలవేల్పు । కొలమునింగికిఁదెచ్చుచుఁగొలువఁబుత్రుఁ । డొకరుఁడుదయించెఁదత్కృపాభ్యుదయమహిమ ॥ ౫ ॥ మ ॥ వనితామానస సూనసాయకుఁడు జీవత్తాత పాటుండు భూ।జనసన్మాన్యవిశుద్ధవర్తనుఁ డుదంచత్కావ్యగశీలుండుచంద్రునిపెన్నుద్దిసమగ్రకాంతిమహిమన్మానూఁగుమీపాలలే । గొనబుంబ్రాయపుఁదేజుమానయతఁడుతోఁచుండు వాచాలతన్ ॥ ౬ ॥ వ ॥ అజ్జగతీసురసర్వసంభవునకుఁ బిత్రుదత్తంబగునిగమశర్మాభిధానంబుప్రసిద్ధంబై యుండువెండియు॥ ౭॥ తే॥ అతఁడనూచానసంతతినవతరిలియు।

లాక్షారస=లత్తుకవలని. రాగ=ఎఱ్ఱఁదనముచేత. దృగ్ధార=కంటిగీఱలుగలవాఁడా ॥ ౧ ॥ అర్ణవతూణీరుఁడు=సముద్రములు అమ్ములపొదులుగాఁగలవాఁడు. వీణామునిన్=నారదుని ॥ ౨ ॥ ప్రాసఁగువిత్తు=రాజనపువరి విత్తనము. నెఱపాటుకులంబునన్=ఉత్తమబ్రాహ్మణవంశమునందు. కలాపములు=సమూహములు. డాసిన=సమీపించిన. రచ్చ=సభ. ఉద్భాసిత=మీఁదికి వెలిఁగింపఁబడిన. భా=వెలుఁగుచేత. సితద్యుతి=చంద్రుఁడు. ఆహితాగ్ని=ఎల్లప్పుడు అగ్నిహోత్రములు చేయువాఁడు ॥ ౩ ॥ పీఠికాపురంబున్=పిఠాపురమును. అధిష్ఠించి= ఉనికిచేసికొని. మహీసురసర్వ=బ్రాహ్మణులలో ॥ ౪ ॥ లేమకున్=భార్యకు. నింగివేల్పులన్=ఆకాశమునందలిదేవతలను. నేలవేల్పు కొలమున్=బ్రాహ్మణ సమూహమును ॥ ౫ ॥ సూనసాయకుఁడు=మన్మథుఁడు. జీవత్తాత=బ్రతికియున్న తండ్రిగలవాఁడు. పాటుండు=బ్రాహ్మణుఁడు. విశుద్ధవర్తనుఁడు=పరిశుద్ధమయిననడవడిగలవాఁడు. లేగొనబుంబ్రాయపుఁదేజుమాన=లేఁతదియు మనోజ్ఞమునైన యౌవనపుతేజస్సుగలబిడ్డ. ఉత్సోచుండు=అధికుఁడు. వాచాలతన్=మాటకారితనముచేత॥ ౬॥ ౭॥ అనూ

సకలనిగమశిఖారహస్యములుగనియు । మనసుఁదార్తీయపురుషార్థమునకేఁదార్చె। ద్రైవఘుటనావశంబునైనోవశీఁద్రాటి ॥ చ ॥ తలగడుగంగమర్దనము ధౌతపటావరణంబుసంస్కృతో । జ్జ్వలకలమాన్నభోజనము చందనచర్చప్రసూనదామకం। బులుకపురంపువీడ్యమునుభూవణపఙ్క్తులుకల్గినిచ్చలుఁ। బులుకడుగంగఁబడ్డనుసుమిత్యసుఁబోలుచువాలుచుంటురిఁ ॥ ౯ ॥ సీ ॥ కలదులేదనువాదములకోర్చి మీనుమీనమువంటియొంటిజందెముమెఱవఁగ । బహుసంకుసుదపంకపాణింధమంబైనతాళిగోణపుఁజుంగునేలజీరఁ ।గడలేనివీడ్యంపుఁగప్పుచందురుకావిమోవిపల్లొత్తులనుసుఁగుడస్న । పానతాఁకులుగల్గుసూనాస్త్రశంఖంబు గతినఖరేఖాంకగళముదనర । సఖులుపరిహాసకులువెంటఁజనఁగయువతి। భుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁడగుచు । నగరఘంటాపథంబుననగుచుఁదిరుగు । నొఁఅవుగలతీవిజాతిమాత్రోపజీవి ॥ ౧౦॥ తే॥ భార్యపాలింప్లురిక్తకుంభములురోయి। వెలఁదిచనుదోయినింపుకుండలుకులంబు । తరుణిఫాలంబుచవితిచంద్రుఁడు వేశ్య । నుదురువానికిఁబ్రతిపదిందుండునర్థ్యో॥౧౧॥సీ॥ ఉష్ణానస్నానమాగ్ని యూఁదనొల్లఁడుగాని విరహజ్వరార్తుఁడై వెచ్చనూర్చు। సంధ్యకుఁబ్రార్థనాంజలిఘటింపఁడుగానిపొరఁగునీర్ష్యాకషాయితలకర్థి। నాగమవాదంబులొఁగాదనఁడుగాఁనివిటవాదములుతీర్చువేగిలేచి । కంబుభృత్పాదోదకంబుగ్రోలఁడుగాని యౌవతాధరసీధువానిచొక్కుఁ । బుణ్యచిహ్నంబులపఘనంబునఘటింప ।

చాన=అంగములతోడ వేదాధ్యయనముచేసినబ్రాహ్మణునియొక్క. అవతరిలి=పుట్టి. నిగమశిఖారహస్యములు=వేదాంతరహస్యములను. తార్తీయపురుషార్థమునకె=మూడవపురుషార్థమయినకామమునకె. తార్చెఁ=చేర్చెను ॥ ౯ ॥ తలగడుగు=తలకు నూనెయంటిస్నానముచేయుట. ధౌతపటావరణంబు=మడుఁగువస్త్రముకట్టుకొనుట.సంస్కృతోజ్జ్వలకలమాన్న=పక్వముచేయుటచేప్రకాశించునట్టివరియన్నము. ప్రసూనదామకంబులు = పూవుదండలు. నిచ్చలుఁ = ఎల్లప్పుడును. పులు=([illegible]ర్యముల)పుటికి. వాలుచుఁ=మీఱుచు—అతిశయించుచు॥౯॥నంకుమద=జవ్వాజిచేనైన. పాణింధమంబు=కొలిమితిత్తియైనది—వ్యాపింపఁజేయునది.తాళిగోణము=మూలగోఁచి. చందురకావిమోవి=సింధూరవర్ణముగలపెదవి.పల్లొత్తులఁ=దంతక్షతములచే.ముసుఁగుదన్నఁ=మఱుఁగుపడఁగా. నఖరేఖాంకగళము=గోటినొక్కులగుగుఱుతులుగలమెడ.యువతిభుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁడు=యౌవనస్త్రీలుఅనుభవించివిడిచినకట్టువస్త్రముతోఁగూడినవాఁడు. ఘంటాపథంబునఁ=పెద్దబాటయందు. ఒఱపు=వక్కఁదనము—అందము. తీవిఁ=వైభవముతో॥౧౦॥పాలిండ్లు=స్తనములు. రోయివెలఁది=భోగముది. కులంబుతరుణి=పెండ్లాము. ప్రతిపదిందుండు=పాడ్యమినాటిచంద్రుఁడు ॥ ౧౧ ॥ ఆర్తుఁడు=పీడింపఁబడినవాఁడు. ఘటింపఁడు=చేర్పఁడు.ఎరఁగుఁ=నమస్కరించును. ఈర్ష్యాకషాయితలకుఁ=ఇతరసాంగత్యమును ఓర్వలేకకన్నులెఱ్ఱచేసికొన్నస్త్రీలకు. అర్థిఁ=ప్రీతితో. ఆగమనాదంబులు=వేదధ్వనులు. వేగి=తెల్లవాఱి. కంబుభృత్=శంఖమునుబూనినవిష్ణుదేవుని. గ్రోలఁడు=త్రాగఁడు. యౌవతాధరసీధువు=యౌవనస్త్రీసమూహముయొక్కమోవితేనెను. అని=త్రాగి. అపఘనంబునఁ=దేహమునందు. కర...తాంకములు=చేతిగోటివాఁడిమొనలు గ్రుచ్చుటవలనఁగలిగినక్రొత్తగాయపుగుఱుతులను. ఆరజము=ఇంపు. దుర్వహారహారి=పెద్దనడలు గలవారిలో అందగించువాఁడు ॥ ౧౨ ॥ అయథార్థగాథఁ=అబద్ధపుక

సిగ్గుపడుఁగానికరనఖశిఖరలిఖిత । జాతనూత్నక్షతాంకముల్ సమ్మతించు । నారజముమీరి యాదుర్వహారహారి॥ ౧౨ ॥ తే॥ నిగమశాస్త్రాభిధానంబునేతలఁ। కాయయునుబోలె నయథార్థగాథఁదాల్చు। వైదికాచారదూరప్రవర్తనముల । పీటవిహరించుచుండునవీటిప్రోగు ॥ ౧౩ ॥ క ॥ వెడవెడమర్త్యవహారపు । నడవడిగడిదేఱిగురుజనమ్ముశిక్షింపఁ , గడుసువడి విప్రతనయుఁడు । సడికోరిచివంకపరకచాటుగనానెఁ ॥ ౧౪ ॥ తే ॥ తాతముత్తాతతంత్రములుతరతరంబు । చీమపఱెఁగూడఁబెట్టియూర్జితముసేయు। విత్తముడివోయెఁదత్కరాయత్తమగుచు। నురగదష్టుని మేని నెత్తురుసుబోలె ॥ ౧౫॥ సీ॥ దినవెచ్చమునకునైతనమేనఁగలసొమ్ముకొదుకకబచ్చింటఁగుదువైచు। నిందుఁగీసినరీతినించుకించుకచేరిగిలుబాడుఁదల్లిపైఁగలపసిండి। తండ్రికిఁనిడ్డపత్రములుదొంగిలిపోయిపోయినంతకునిచ్చిపొరయుచిత్తి।*మిడ్డవడ్డికినోర్చి మృత్యురూపములైనసాహుల చేఋణగ్రాహియగుచు। గుడ్డవృత్తులువృత్తులుగోలుచుగుత్తచేలుగ్రామాంశములునాదినేలలెల్లఁ । జనపదులకమ్మఁజూపునిచ్ఛావిహార । వర్తివాఁడేమిగానున్నవాఁడొమీఁద ॥ ౧౬ ॥ క ॥ అతఁడుకళింగోద్భవుఁడగు । కతమునవోవ్రేలఁజూపఁ గసుగందకయో। గ్యతమస్వీకారమునకు । నితరుండైయుండెమునికులేశ్వరవింటే ॥ ౧౭ ॥ తే ॥ పొందుఁబట్టులనప్పులుపాడిచిపాడిచి । దొరతనంబునఁజుట్టాలదిరిసితిరిసి। నలఁగిశిశ్నోదరపరాయణత్వమునకు। పారమెఱుఁగకతిరుగునాబ్రాహ్మణుండు॥౧౮॥ చ॥ తనచెలులిండ్లయందదవద్రావుడుత్రావుచునింటికెన్నఁడుఁ ।

కను. వీటిప్రోగు=కొల్లలరాశి—దుర్వ్యయము మిక్కిలిచేయువాఁడు ॥ ౧౩ ॥ వెడవెడ=కొంచెము కొంచెము. గురుజనము=తల్లిదండ్రిమొదలగు పెద్దవారు. గడుసువడి= అసాధ్యుఁడై. సడికిఁ=నిందకు. వంకపరక=వంకరపుల్ల ॥ ౧౪ ॥ ఊర్జితము=దృఢము—నానాటస్థిరపడినది. ఉడివోయెఁ=ఉడిగిపోయెను—నశించెను. తత్కరాయత్తము=వానిచేతచిక్కినది. దష్టుని=కఱవఁబడినవాని ॥ ౧౫ ॥ కొదుకక=సంకోచపడక. ఇందుగీసినరీతిఁ = చిల్లగింజ రాచినవిధమున. గిలుబాడుఁ=అపహరించును. పోయినంతకుఁ=ఎంతధనమునకు పుచ్చుకొందురో అంతధనమునకు.పొరయుఁ=పొందును. ఇడ్డవడ్డికిఁ=ఎంతయిచ్చువడ్డి యేర్పఱిచినను అంతవడ్డికిని. సాహులచేఁ=సాహుకారులచేత.ఋణగ్రాహి=అప్పుతీసికొన్నవాఁడు. గుడ్డవృత్తులు = చేనిసేద్యపుఁబనులు. వృత్తులు = మాన్యపుఁ జేలు. కొలుచు = ధాన్యము. గుత్తచేలు = నికరివద్ద ధాన్యపుగుత్తకుతీసికొన్నచేలు. గ్రామాంశములు = ఊరిలోనిభాగములు. జనపదులకుఁ = అధికారులకు ॥ ౧౬ ॥ కళింగోద్భవుఁడు = కళింగదేశమునందుఁ బుట్టినవాఁడు. వ్రేలఁజూపఁ =చూచినవారెల్లనువ్రేలెత్తివాఁడని వ్రేలితోనితరులకుఁ జూపుచుండఁగా. కసుగందక=కొంచెమైనను జంకక. యోగ్యతమస్వీకారమునకుఁ = మిక్కుటమయినయోగ్యులయొక్క అంగీకారమునకు. ఇతరుఁడు = అన్యుఁడు— వరిపడనివాఁడు ॥౧౭॥ పొందుఁబట్టులఁ =సరిపడిన తావులందు. పాడిచి = తేసి. తిరిసి = యాచించి — అడిగి. పారము=దరి ॥౧౮॥చెలులిండ్లయందుఁ=స్నేహితులయిండ్లయందు. అదవద్రావుడు = స్థిరములేనిత్రాగుట. దరోదదార్జితము = జూదమున

* మిండవడ్డికి నని పాఠాంతరము. మిండ = అధికము.

జనకదురోదరార్జితముచౌర్యహృతంబన్యతోపపన్నముఁ । జెనఁటిపిసాళివెచ్చములఁ
జేర్చుచుఁదొల్లిటివైభవంబులె । ల్లనడఁగనవ్వెడంగు కడులాఘవవృత్తికిఁజొచ్చెని
చ్చలుఁ ॥ ౧౯ ॥ క ॥ మితిగడచినఋణదాతలు వెతవెట్టఁగనూరుచూరక వెలివె
లిఁదిరుగుఁ । దతిగూడలేకయాఁకటఁ గుతిలపడునతండుగుస్వగుత్తుకతోడన్ ॥ ౨౦ ॥
క ॥ వలువకుఁగూటికినైనీ । చులవేడంబోడచోరవఁ జొచ్చునతఁడువ్రా । వులుముడిచి
నయంగిళ్లనె । కలకలపడెల్లనవ్వఁగట్టెలుమోసెన్ ॥ ౨౧ ॥ తే ॥ పదనుదివిసినకస్తూ
రిప్రాఁచియలరు । పాయఁబాటినకూడునీర్వట్టుమసఁగు । గళితమణియగు సొమ్మునై
కానఁబడియె । దుర్విదగ్ధుండుగౌరవదూరుఁడగుచు ॥ ౨౨ ॥ క ॥ అలోనొకనాఁడాదు
శ్శీలరతునియక్కయోర్తుశిక్షించెదనీ । బాలిశుననితనఁగనీ । బాలురఁగొనివచ్చెమా
తృభవనంబునకున్ ॥ ౨౩ ॥ వ ॥ ఇట్లు పంచయోజనమాత్రమూరంబగు తనయూర
నుండివచ్చి పితృభవనంబుచొచ్చియచ్చటఁగొన్నిప్రొద్దులుగడపి కొడుకుచెడునడవడికి
నడలుకడలింబడినుడివడియెడుతల్లి దంత్రులఁ దీండ్రగల వచనరచనాచమత్కారంబు
ల నుదారముదారోపణకరణోపచారంబులఁ గొంతకొంత వంతకుం దొలంగించుచు
మందిరముకుందారాధనాతిథిసంతర్పణంబులు నేర్పునం బచరింపించుచు జనయిత్రీద
ర్శితంబగుమూలవిత్తంబు నష్టావశిష్టంబగు నదిగుప్తంబు సేయుచుఁ బశుశిశుదాసదా
సీజనంబులఁదనవారింగా మెలంగించి నలంకువలకుందొలంగించుచుఁ బుస్తకభాండా
గారంబునిజభర్తృహస్తాంతరంబున నాశుశుక్షణిశిథిలబంధన యాచకప్రముఖోప
ద్రవంబులవలనంబాఁచిప్రోచుచు విగళితసన్నాహంబగుగేహంబుయథాపూర్వనిర్వ
హణమనోహరంబుగా ననుసంధింపించి చదువుసంతసాగించినడపించుచు నిజానుజు

సంపాదింపఁబడినది. చౌర్యహృతము = దొంగతనము చేత అపహరింపఁ బడినది. అన్యతోపప
న్నము = బొంకుచేతలభించినది. జెనఁటి = వ్యర్థము. పిసాళి = దొంగయొత్తుఁగలది. వెడంగు=
అవివేకి. లాఘవవృత్తికిన్ = తక్కువ వ్యాపారమునకు ॥ ౧౯ ॥ మితి = గడువు. వెత = వ్య
థ = శ్రమము . తతిన్ = సమయమునందు . కుతిలపడున్ = బాధపడును . గుస్వకుత్తుకతో
డన్ — హీనస్వరముతో ॥ ౨౦ ॥ బోడచోరవన్ = సన్యాసిచొచ్చునట్టిచోరవతో ॥ ౨౧ ॥ ప
దను = తడి. తివిసిన = తీసిన — పోయిన. ప్రాఁచి = ప్రాఁతదైన . నీర్వట్టు = నీరుఇంకిన
ట్టి . గళిత = జారిన. దుర్విదగ్ధుఁడు = దుర్వ్యాపారములందు చొరవగలవాఁడు ॥ ౨౨ ॥ బా
లిశున్ = మూర్ఖుని. మాతృభవనంబునకున్ = తల్లియింటికి ॥ ౨౩ ॥ ప్రొద్దులు =దినములు. అడ
లుకడలిన్ = దుఃఖసముద్రమునందు. నుడివడియెడు = కలఁతపడునట్టి. తీండ్ర = చొరవ. ఉ
దారముదారోపణ కరణోపచారంబులన్ = మిక్కిలి సంతోషమును పొడ్చించునట్లు చేసెడియు
పచారములచేతను. వంతకున్ = దుఃఖమునకు. ముకుందారాధన = విష్ణుపూజ. పచరింపించు
చున్ = చేయించుచు. జనయిత్రీదర్శితంబు = తల్లిచేతచూపఁబడినది. విత్తంబు = ధనము. న
ష్టావశిష్టంబు= నశించినదిపోఁగామిగిలినది. గుప్తంబు=దాఁచఁబడినది. నలంకువలకున్= కష్ట
ములకు. భాండాగారంబు= బొక్కసము. ఆశుశుక్షణి= నిప్పు. ప్రోచి = తొలఁగించి. విగళి
తసన్నాహంబు= తొలఁగినప్రయత్నముగలది— చక్కఁజేయఁబడనిది. అనుసంధింపించి=జతపఱ

దుర్వ్యసనంబువలన గాసింబొందని రాజానుగ్రహాలబ్ధంబులగు నేకభోగగ్రామంబు
లాత్మాధీనంబులుగా నొనరించుచుఁ దప్పిదారినమడిమ్రచేనుచెట్లున్నపట్లరసితనప
ట్టులంగాపువెట్టుచు గుట్టికనలంగియు సత్రహామలచిత్తంబు వచ్చునట్లు భక్తిశక్తు
లు మెఱసి పాటులంబడుమఱందలి సౌందర్యంబునవార్యజృంభణంబగుయావనా
రంభంబును వనచంద్రికావైభవంబును వనకేళీపలాశదోహదంబు నగుటకువగచివ
గచితెగచి కడుపుచుమ్ములుచుట్టి కన్నీరుట్టిపడంబొట్టుపొరలగుచుండు నంతఁజుక్క
తెగిపడినవడువున నెక్కడనుండియోయాకస్మికంబుగ నింటికింజలిదివంటకంబుఁగుడు
వంజనుదెంచి తన్నుంగాంచిడెందంబునంగొంచియుం బోరాకచేరినమస్కరించి త
లవంచికొనియున్నతమ్ముసింగని కదిసి కొదను నెలవంకలవంకలొత్తుచు నెత్తురులుచి
లుకుచుం గుకవిపదబంధంబునుంబోలె ననకలప్రవృత్తంబులై మదోన్మత్తమత్తకాశి
నీదత్తంబులగునఖాంకంబులకతన గర్కశంబగుతనిశరీరంబుగొఁ గిలింపనంగలించి
శంకించియాసీమంతని యొక్కింత ఋజుస్వాంతమైయామర్విదగ్ధవిదగ్ధాలాపంబు
లాలయ సీమంతపుంబెండ్లికొడుకవుగమ్మనిహేతుగర్భితంబుగానాశీర్వదించి య
తండుతమకంబుగమకంబునంబోవనుంకించిన వానిపోఁకోర్వమియెఱింగి తరంగితవి
నయ సౌహార్దమార్దవ మధురంబులగు మాటల తేటలంబందిరి వెట్టి యిందుబిం
బంబునుంబోని నిజనందనుం జెలుతవాని మేనల్లుని నిందవని చంకకిచ్చి యొచ్చటి
కేగెదవు మీబావబంతి నారగింతువు గాక శాకపాకంబులు నిమిషంబు లోనం
గావింతుననినిలిపి వెనుకదెస నెడగలసియున్న తత్కళత్రంబునకు నేత్రసంజ్ఞయొసం

చునట్లుచేసి. దుర్వ్యసనంబువలనన్ = దుష్టవిషయములందలి యపేక్షవలన. ఆత్మాధీనంబులు=
తనకుఅధీనములైనది. తప్పిదారిన= పొరపాటుచే తప్పిపోయిన. మ్రచ= మళ్లలోచీలికగా నేర్పడిన
పాది. పట్టులన్ = బిడ్డలను. కాపు = కావలి. గుట్టిక = రహస్యము బయలుపడునక. సలంగి
యున్= శ్రమనొందియు. అనివార్యజృంభణంబు= అడ్డగింపరాని విజృంభణముగలది. యావ
నారంభంబు=క్రొత్తప్రాయము. వనచంద్రికావైభవంబు= అడవిగాసినవెన్నెలకలిమి. అడవికిచే
సిన. దోహదంబు=అకాలమునందుచిగిర్చిపూచుటకైచెట్లకుచేయుక్రియ. తెగచి= తెగించి. చుమ్మలుచు
ట్టి= వేదనపడి. ఉట్టిపడన్= కాఱఁగా. పొట్టుపొరలగుచుండునంతన్ =సంకటపడుచుండఁ
గా. వడువునన్= విధమున. ఆకస్మికంబుగన్= తటాలున. వంటకంబు= అన్నము. కుడువన్=
భుజింపను. కొంచి= జంకి. కొదమనెలవంకలన్= బాలచంద్రరేఖలను . పదబంధంబు= ప
దములయొక్కకూర్పు. మత్తకాశినీ= క్రొవ్వనస్త్రీలచేత. నఖాంకంబుల = గోటినొక్కుల. క
ర్కశంబు= బిఱుసైనది. అంగలించి = పూని. సీమంతిని = ముత్తైదువ. ఋజుస్వాంత= స
రిదైనమనసుగలది. విదగ్ధాలాపంబులు= నేర్పుమాటలు. హేతుగర్భితంబు = లోపలనణఁగిన
హేతువుగలది . తమకంబుగమకంబునన్= మోహముయొక్క ప్రయత్నముచేత — మోహానుసం
బంధమైన ప్రేరేపణచేత. ఉంకించి= యత్నించి. పోఁకోర్వమి= తానుచెప్పినమాటనువినకపోవ
పమి. తరంగిత= పొడ్చింపఁబడిన. సౌహార్ద= స్నేహముతోడి. మార్దవ= సులభోచ్చారణము
గల. ఇందుబింబంబుంబోని= చంద్రబింబమువంటి. శాకపాకంబులు = కూరవంటలు. ఎడగల

గుటయును ॥ ౨౪ ॥ క ॥ ఆపైదలి ప్రాణేశ్వరు । శ్రీపాదద్వయముగడిగె శీతలవారిన్ ।
వ్యాపృతనిజనిశ్వాసజ । తాపంబునఁ గొంతకొంత తప్తముగాఁగన్ ॥ ౨౫ ॥ క ॥ వి
నువేల్పునకును మెచ్చొలఁ । యనిబలువింమనకుఁబోలె సఖిలాన్నంబుల్ । కనుగిటినం
తలోననె । యనుజునకుఁ దదగ్రజాత యమరించితగన్ ॥ ౨౬ ॥ చ ॥ తలగడిగించి
ధౌతపరిధానము గట్టఁగనిచ్చి లెస్సగా । నలకలయందుఁ గల్గుతడియారఁ దిక్రొవ్విరులా
వటించి మై । మలయజచర్చ సేసి గృహమాధవదత్తమనోజ్ఞభోజనం । బులొసఁగెఁ
దల్లి తండ్రి నిజపుత్రులు భర్తయుఁ దోఁ భుజింపఁగన్ ॥ ౨౭ ॥ ఉ ॥ ఇష్టములైన వంటకము
లిట్లు భుజించి యతండు వార్చిసం । తుష్టమనస్కుఁడై తనదు తొయ్యలి వీడ్యము చుట్టియీ
మవా । శిష్టుడుఁ బోలేదినైపయిచిన్నగ వెప్పఁగఁ గూరుచున్నచోఁ । బుష్టి సమస్త
ముం గడపి వుచ్చితదగ్రజపూర్ణచిత్తయై ॥ ౨౮ ॥ క ॥ ఇంతలు నంతలు నగు తన । సం
తానము చంటవెంట సందడి సేయన్ । బ్రాంతమునను నిలిచి తమ్ముని । కుంతలబంధంబు
విడిచి కుశలాశయయై ॥ ౨౯ ॥ తే ॥ ఎలయు సీకాయ గములతోడ నీల్లు గ్రుక్కి । యంటు
సంటులు పరికించి యంట్లబోడిచె । గోరుముక్కలదిగ దువ్వి యూరుపెత్తి । నెఱులఁ
గలిగిన పేలసన్నింటిఁ దిగిచె ॥ ౩౦ ॥ క ॥ మెడగున్ననలఁచియలకలు । ముడిగొని నిజ
పాణిపద్మములుగరగరగాఁ । గడుగుకొని తనకు మఱఁదలు । విడె మొసఁగుచుఁబసిమి
పసిఁడిపీవనపీవన్ ॥ ౩౧ ॥ తే ॥ చేటికానీతపీఠికాసీనయగుచుఁ । బద్మకర్ణికఁ గోలు
వున్న పద్మవోలెఁ । గుడివలననింత యొరగాఁ గొమరు మెఱసి । యొడ్డచన్నుఁ ద్రావనిట్ల
ను బిసరుహాక్షి ॥ ౩౨ ॥ శా ॥ ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహమౌ
నంచునో । యేరా తమ్ముఁడ నన్నుఁ జూడఁజనుదే వెన్నాళ్ళనో యుండి చ । తురారా

సి= ఎడపై. తత్కళత్రంబునకున్=వానిభార్యకు. ॥ ౨౪ ॥ పైదలి= ఇల్లాలు. వ్యాపృత...
జనన్= వ్యాపింపఁజేయఁబడిన తననిట్టూర్పులవలని తాపముచేత. తప్తము= వెచ్చచేయఁబడి
నది ॥ ౨౫ ॥ మెచ్చొలయని = మెప్పు లేని. బలువింమనకున్ = గొప్పచుట్టమునకు. క
నుగిటినంతన్ = కన్నుఱెప్పి నంతలోపల. అగ్రజాత= అక్క ॥ ౨౬ ॥ ధౌతపరిధానము= మ
డుఁగుదోవతి. అలకలయందున్= తలవెండ్రుకలయందు. క్రొవ్విరులు= అప్పుడు పూఁచిన పువ్వు
లు. ఆవటించి= పెట్టి. గృహమాధవదత్త=ఇలువేలుపైన విష్ణుదేవునికి నివేదనచేయఁబడిన ॥ ౨౭ ॥
వార్చి= ఆచమనము చేసి. తొయ్యలి= ఆఁడుది — పెండ్లాము. పుష్టిన్= నిండుకొన్నతనము
చేత ॥ ౨౮ ॥ ప్రాంతమునన్= వెంబడిని. కుంతలబంధంబు = తలవెండ్రుకలముడి. కుశలాశ
యు= మంచిమనసుగలది ॥ ౨౯ ॥ అంట్లన్ = అంటు పేలను. నెఱులన్ = చుట్ట వెండ్రుకలం
దు ॥ ౩౦ ॥ గరగరగాన్= నిర్మలముగా ॥ ౩౧ ॥ ఆనీత= తేఁబడిన. పీఠికా= పీఁటయందు
పద్మకర్ణికన్=తామరదుద్దునందు. పద్మ=లక్ష్మీదేవి ॥ ౩౨ ॥ ప్రత్యూహము=విఘ్నము. చక్షూరా
జీవయుగంబు=కనుఁదామరలజంట— రెండుకన్నులును. నీరాకరంబున్=సముద్రమును ॥ ౩౩ ॥
ఉత్సేకంబు=ఎత్తు—ఆధిక్యము. ఉద్వేలస్ఫూర్తిన్=అధిక ప్రకాశముచేత. తలిర్చు=అతిశయించు
నట్టి. పోలున్=తగును. భవాదృశుండు=నీవంటివాఁడు. ఇతరుఁడు=అన్యుఁడు— అక్రమప్రవ
ర్తకుఁడు. ఖనిన్=గనియందు ॥ ౩౪ ॥ ఏనమ్ముకున్=ఏనమ్మకమును. తనూజనులు=వారికొడుకులు—

జీవయుగంబు వాచెనినుఁగన్గొంటిన్ మీభావయున్ । నీరాకల్ మది గోరు చంద్రప్రా
దుర్భున్ నీరాకరంబుం బలెన్ ॥ ౩౩ ॥ శా ॥ శ్రీలాలిత్యము నిత్యశుద్ధియుఁ గుణోత్సే
కంబునుం గల్గియు । ద్వేలస్ఫూర్తిఁ దలిర్చు తండ్రియనుసబ్ధింజంద్రుఁడై తోఁచినన్ । బో
లుంగాక భవాదృశుండితరుఁడై పుణ్యాంబులం బాసినన్ । పాలగ్రామఖనిం జనించునె
కదా జాత్యల్పపాషాణముల్ ॥ ౩౪ ॥ క ॥ ఏనమ్ముదు గడవఁగఁద । తూజనులుకసు
గందుల గ్రజుండవు నీవిట్లైన తఱి నెంతదుఃఖమొ । యీనిప్రోపాసపడెడు నిరుగురువుల
కున్ ॥ సీ ॥ పరమేష్ఠి నుండి నీతరముదాఁక విశుద్ధతరమైన వంశంబు దలఁచవైతి । దరి
ద్రాక్కయున్న యీతల్లి తండ్రులఁ జాలపఱచవై సంతోషపఱచవైతి । వగ్నిసాక్షిగఁ
బెండ్లియాడిన యిల్లాలి నిల్లాలితాకారనొల్లవైతి । ధర్మశాస్త్రార్థవిత్తముల విత్తములచే
నలరించి విఖ్యాతి నందవైతి । శీలమఖిలంబు నిడిపిల్లి శీలమనుచుఁ । జదువులివి యెల్లఁ జి
ల్కలచదువులనుచుఁ । దోడివారలు నవ్వ నాతోడ యేల । బేలవైతివి యీగుణంబేలనీ
కు ॥ ౩౫ ॥ వ ॥ అని తదీయదురాచరణస్మరణ వంతప్తస్వాంతయై యకుంఠీరవ
మధ్య యమర్షోత్కంఠకలకంఠకులకంఠ కాకలీపాకలీలాపహంబగు నెలుంగుచెలం
గం గలంగి కుంఠితప్రబోధుండగు వాఁనిం గెరలి పలికియు నలుకమగిడించి యు
దంచితప్రయోజనఘటనాపారవశ్యంబున సామరస్యంబు మీఱ నిట్లనియె ॥ ౩౬ ॥ చ ॥
పడఁబడఁ బాలు చూడ వడఁ గుపట్టిన తల్లినిఁ దండ్రి నేలలో । వెడలనితమ్ముఁ గుఱ్ఱల నవీనను
లాంగననోరులేని యీ । తొడుకులబంటుఁ బైదవిడఁ ద్రోవక ప్రోవఁగ నెందునీకపాల్ప
డినది కర్ణునాదలనె భారతసంహితనిల్చు చాడ్పునన్ ॥ ౩౭ ॥ ఉ ॥ నాదు సహోదరుండు సుజన
స్తవనీయనయప్రసక్తి బ । హ్మాదుల మెచ్చఁ జేసతని యజ్ఞమునంగడుఁ

తక్కినకొడుకులు. కసుఁగందులు=మిక్కిలి పసిబిడ్డలు. ప్రోవు=పోషణమును. ఇరుగురువులకున్=తల్లి
దండ్రులిద్దఱకును ॥ ౩౫ ॥ విశుద్ధతరము—మిక్కిలి పావనము. తఱిఁ ద్రాక్కి—(చావు) సమయము వచ్చి
చి. పఱచవు—అల్పుఁడవు. ఇల్లాలితాకారన్—మనోజ్ఞమయిన యాకృతిగలదానిని. ధర్మశాస్త్రార్థ
విత్తములన్—ధర్మశాస్త్రముల యర్థములు తెలిసిన వారిలో నధికులగు వారిని. విత్తములచేన్—ధనముల
చేత. నాతోడ=నాసహోదరుఁడా. బేలవు=మూఢుఁడవు ॥ ౩౬ ॥ దురాచరణస్మరణవంతప్త
స్వాంత=చెడుపనులు చేయుటను తలఁచుటచేత సంతాపమునొందిన మనసుగలది. కంఠీరవమధ్య=
సింహమునడుము వంటినడుముగలది. అమర్ష=కోపము వలని. ఉత్కంఠ=గొంతెత్తి పలుకుటచేత. క
లకంఠకుల=కోవెలలసమూహముయొక్క. కంఠ= గొంతునుబోలి. కాకలీ =సూక్ష్మమైన యవ్య
క్తమధురధ్వనియొక్క. పాక= పరిపాకము యొక్క. లీలా = విలాసమును. అపహము = తొ
లఁగించునది. చెలంగన్ = ప్రమోఁగఁగా. కుంఠిత ప్రబోధుండు = మొక్కపోయిన తెలివిగల
వాఁడు. కుంఠునిన్=మూఢుని. కెరలి=కోపించి. అలుక=కోపము. ఉదంచితప్రయోజనఘటనాపా
రవశ్యంబునన్=మేలైన ప్రయోజనము యొక్క సమకూర్పుటయందలి పరవశత్వముచేత. సామరస్యం
బు=సమరసత్వము ॥ ౩౬ ॥ తొడుకులన్=ఆవులను. బంటుఁబైదవన్=కొలువుడుకాండ్రను బిడ్డలను ॥
౩౭ ॥ నయప్రసక్తి=నీతియొక్కకూడిక ॥ ౩౮ ॥ కేదారంబులు=వరిమళ్లు. నిర్ధారుండవే=పెం

బూజ్యరాలవై । వేదియలంకరింతునని వేవ్రుల్లిలోపలనాడుకొందునీ । వేదియులేక సర్వగుణహీనుఁడనౌటయెఱుంగఁ దమ్ముఁడా ॥ ౩౯ ॥ శా ॥ వీరావేశముదాల్చిస ర్వధనము న్వెచ్చింతుగాకేమియు । కారుం బండునఖండసేతువృతముల్ కాశ్మీ రఖండంపుఁగే । దారంబుల్ తెగనమ్ముఁగాజనునె నిద్రాళుండవై వెన్కనే । వ్యా రుల్ లేరె సహోదరాదములు కులధ్వంసంబునీకర్హమే ॥ ౪౦ ॥ ఉ ॥ కామవికా రమ్మాత్మనవగాఢతఁదాల్చినయేనినిర్భర । శ్రీమెఱయంగరూపగుణశీలకులోన్నతిగల్గు విప్రక । న్యామణులన్ సహస్రమయినన్ వరియించిరమించరాదె యే । మీమునులై గృహస్థులురమించుటయొగ్గె కులాంగనాతతిన్ ॥ ౪౧ ॥ శా ॥ లోలత్వంబునమత్తకా శినులకిల్లుంబొల్లునుంజెల్లఁగా । నేలావెచ్చముసేయ నెవ్వలనమన్నీలాఢ్యులుంగాల రే । కోలంబోజనియించువేఁడిననువీడ్కోలాభమోతండ్రిదు । శ్శీలాగారమువార యోషావతమునిస్సీమేటివాటించునే ॥ ౪౨ ॥ సీ ॥ నర్మగర్భోక్తులునక్కటక్కలువిం త నయాగారములుబహునాటకములు । పిలుపిచ్చవిద్యలుపీఁకవన్నియలును బెలుచఁదనంబులు ప్రేలడములు । వక్రభావంబులు వలకారిబాగులువలసియొల్లములునువట్టిపనులు । కేరడంబులుపాళగింపులుకిల్బిషాక్రీడనంబులునడకించువగలు । బాసపోవనములువిడంబములు బిరుసులు । లేనిమచ్చికలివియాదిరైనవివిధ । దుర్గుణంబులప్రోవులు ద్రోహమతులు । వారకాంతలదడవినవచ్చుగీడు ॥ ౪౩ ॥ క ॥ విడుమిఁకవైన యిట్టియవివేకమునూనకబుద్ధిపద్ధతిన్ । నడుపుముసీకుఁగావలసెనాహరికౌస్తుభమై నఁదెచ్చెదన్ । గడునరియచ్చకూళపలుగాకులవీడుముచేయుమీఁదుగా । నడచినపూర్ణకాముఁడవునాయనుజన్ముఁడ విట్లుసేయుదే ॥ ౪౪ ॥ తే ॥ అక్కయీరీతినయ ముప్రియంబుగలుగ । నానతిచ్చినసద్బుద్ధియాదరించెఁ । జాలదినములనుండియు మైలవడిన । బడుగుగావునవాఁడన్నపానకాంతి ॥ ౪౫ ॥ సీ ॥ రాజాలయమున కురాకపోకలుసేయు మాసినచదువులుమరలఁజదువు । నిన్నాళ్లనెచ్చెలులెదురైన తలవంచు కులవధూరత్నంబుఁగుస్తరించు । నాచార్యజనము ప్రత్యహముసంభా

ర్ధ్యాయములేనివాఁడవా ॥ ౪౦ ॥ అవగాఢతన్ = అతిశయమును. నిర్భరశ్రీ = నిండినసంపద ॥ ౪౧ ॥ మన్నీలు = రాజులు. కోలంబు = ఆట. దుశ్శీలాగారము = చెడ్డనడతకు ఉనికిపట్టు. వారయోషావతము = భోగముదానులగుంపు. ఇస్సీ = ఛీ ॥ ౪౨ ॥ నయాగారములు = మోసపు కొత్తదనములు. పిలుపిచ్చ = మిక్కిలిసిగము. పీఁకవన్నియలు = పైపైమెఱుఁగులు. పెలుచఁదనము = కఠినత్వము. ప్రేలడము = పలవరించుట. వలకారిబాగులు = వలపించునట్టియలంకారములు. కేరడంబులు = పరిహాసములు. పాళగింపులు = కలగలుపుఁదనములు. కిల్బిషాక్రీడనములు = తప్పుడు ఆటలు. అధికించు = వంచించు. బాసపోసనములు = పొసఁగింపుమాటలు. తడవినన్ = తలఁచినను ॥ ౪౩ ॥ గడునరి = కఠినుడైన. అచ్చకూళపలుగాకులన్ = అచ్చపుఁగ్రూరత్వముగలదుష్టులను ॥ ౪౪ ॥ బడుగు = చిక్కినవాఁడు ॥ ౪౫ ॥ మాసిన = మఱచిన. కుస్తరించుట = ఊఱడించు. సంభావించుటన్ = గౌరవించుట. ఉపహారము = కానుక. కుతపవేళ = పగలు రెండున్నరజామునకు పిమ్మటికాలము. పసిన్ —

వించునర్ఘ్యావళికినుపహారమిచ్చి । నర్పించుకుతపవేళాగతాతిథికోటిఁబసి నేమదర్శిం చుఁజైరుపచ్చఁ । దంద్రియుద్గమనీయంబు తానెయుదుకు । నత్తికాభర్తతోనవ్వన ల్పసరణి । గ్రామకార్యంబుదీర్చునఁగడికివచ్చి । తేనెపూసినకత్తిధాత్రీసురుండు ॥ ౪౬ ॥ వ ॥ అతండొక్కనాడు ॥ ౪౭ ॥ సీ ॥ గోమేధికోపలాంకురమానితంబులు పుష్య రాగచ్ఛటాపుంఖితములు । వైడూర్యసంధానవర్ణనీయంబులుహరినీలకీలనాభ్యంచి తములు । కురువిందసందర్భగురుతరంబులు చతుర్విధవజ్రదళసమావేల్లితములు । మహనీయతరహరిన్మణిపరీతంబులు నకలుషస్థూలమౌక్తికయుతములు । పద్మరాగ పరీరంభభాస్వరములు । దంతవిద్రుమకృతసముద్గకభృతములు । మాతృభూషలున త్తికామండనములు । నిజయువతిదాల్చుసొమ్ములన్నియుహరించి ॥ ౪౮ ॥ క ॥ ఒ కనాటిరాత్రిపడుపడు । కకుఁజెప్పకయిల్లువెడలిగాఢతరతమో । నికరమతనదగుతో డుగ । నొకరుఁడుఁబేరడవితోవనూడనిఁబాడెన్ ॥ ౪౯ ॥ సీ ॥ శోకించువృద్ధభూ సురుఁడాత్మపితృదత్తదర్భముద్రికకుఁజిత్తంబుగలఁగ । నత్తగారిచ్చినహరిసుదర్శనపుఁ బేరునకుము త్తైదువవనటఁబొందుఁ । గ్రొత్తగాఁజేయించుకొన్నముక్కరకునైయడలు దుర్వారమైయాఁడుబిడ్డ । జామాతవెతఁబొందువ్యామోహమైనవగ్రహకర్ణవేష్ట నభ్రంశమునకు । నెంతదుర్బుద్ధియెంతదుర్భ్రాంతియహహ । సర్వధనములునద్దు రాచారశీలుఁ । డూఁచముట్టుగనిలుదోఁచియుఱికిచనుట । యెఱుఁగరొగాకయెవ్వాళ యెఱుకగలదె ॥ ౫౦ ॥ ఉ ॥ మోవఁదరంబుగానిధనముల్ బెనుమోపుగవాఁడమర్చి యే । తోవయుఁగానిపేరడవిఁదూఁటిహుటాహుటినొక్కరుండులోఁ । జావునకంగ వించిపెలుచంజనుచుండఁగనొక్కనాటిసంధ్యావసరంబునందొకపురాంతికఘోరవ నాంతరస్థలిన్ ॥ ౫౧ ॥ మ ॥ కరుణాదూరులుచోరులంధతమసాకారుల్ పరార్థాపహృతి

పసులమందను. ఏదున్ = కాపాడును. ఉద్గమనీయము = ధోవతి. అత్తికాభర్తతోన్ = తోఁడఁబుట్టినదాని పెనిమిటితో. అంగడికిన్ = రచ్చకు ॥ ౪౬ ॥ ఉపల = ఱాయి. అంకురము = మొలక—పొడి. మానితంబు = గౌరవింపఁబడినది. ఛటా = సమూహము. పుంఖితము = పొదఁగఁబడినది. సంధాన = కూర్పుచేత. కీలన = చెక్కడము. అభ్యంచితములు = మిక్కిలియొప్పిదములు. కురువిందము = ఒకవిధమైన కెంపు. సందర్భము = కూర్పు. సమావేల్లితములు = చక్కఁగా మెఱయునది. హరిన్మణి పరీతంబులు = పచ్చలచేతఁబొదుగఁబడినవి. అకలుష = దోషములేని. పరీరంభ = పొదఁగుడుచేత. భాస్వరములు = ప్రకాశించునవి. సముద్గకభృతములు = భరిణలందుంచఁబడినవి. అత్తికామండనములు = అక్కసొమ్ములు ॥ ౪౮ ॥ గాఢతరతమోనికరము = మిక్కిలిదట్టమయినచీఁకటియొక్క సమూహము. ఊడనిఁబాడెన్ = పాఱిపోయెను ॥ ౪౯ ॥ పేరునకున్ = హారమునకు. వనట = దుఃఖము. జామాత = అల్లుఁడు. వె[తన్] = వ్యథ—దుఃఖము. కర్ణవేష్టనము = చెవిపోఁగు. ఊఁచముట్టుగన్ = కొంచమయిన మిగులులేకుండ ॥ ౫౦ ॥ హుటాహుటిన్ = మిక్కిలివేగమున. అంగవించి = సాహసించి ॥ ౫౧ ॥ అంధతమసాకారులు = కటికచీఁకటివంటియాకారముగలవారు. పరార్థాపహృతి త్వరితాంతఃకరణులు = ఒకరిసొత్తును అపహరించుటయందు వడిగల మనస్సుగలవారు. దురాసదులు =

త్వరితాంతఃకరణుల్ దురాసములు విశ్వద్రోహులు ద్వ్యాహులై । తెరువాటుకు మ్మ
డిఁ గ్రమ్మి యొక్కుమ్మ గలసందీప్తాశుగశ్రేణి నే। సిరిధాత్రీసురసూనుఁ గార్ముకరవాశ్లిష్టాశు
లై యీసునన్ ॥ ౫౨ ॥ క ॥ కాయంబునఁ జెదపెదపలు। గాయంబులు చేసెఁ గాని
కడువాఁడిమిమై। నాయమ్ములమ్మహీసురు। నాయమ్ములు దాఁకవయ్యె నాయుర్మహి
మన్ ॥ ౫౩ ॥ క ॥ ఒక నెత్తురు బొట్టునకూ । రకయసురులు వేవురొడియ క్రమమున
దొంగల్ । బకనిభులాపతితుని దోఁ । చికొని రయంబడరఁ జనిరి చెట్టుకొకరుఁ
డై ॥ ౫౪ ॥ క ॥ కాఁపుకొడుకొక్కరుండా । కాపురుషుం దెచ్చె నింటికడ కనుకం
పా । టోపోద్దీపితబుద్ధిఁ ద । దాపన్నివారణక్రియాభిముఖుండై ॥ ౫౫ ॥ సీ ॥ పి
తృపరిత్యాగవర్ధితకిల్బిషము వోవ నెత్తురై వడ్డిఁ బేళ్ల నెత్తురొత్తి । కూర్కు పాణ్రిము
ల మేల్కొలుపు చాడ్పున గంట్ల శాకినీ కాండంబు సణిపి చూచి । సమయంబు గాదని శమ
నుదూతలఁ ద్రోయు జాడ మైనాటు శస్త్రములు పెఱికి । పతయాళువగు బొందిపడకుం
డఁటకుఁ గండ్రపురులిచ్చు గతిఁ జాలఁ బొత్తులునిచి। వట్టికూడును వేసీల్లు పెట్టి యొల్ల। గలు
గు వీద్యంబులిప్పించి వలఁతినైన । వెజ్జు నెచరించి యరయించె విప్రసుతుని। కంటవత్తిడు
కొని సైరికప్రభుండు ॥ ౫౬ ॥ క ॥ నిరనిలసంచారస్థల । మరయికను స్నేహపూర
మాయుస్థితియూ । యిరు దెఱఁగు బలిమి నుర్దశఁ । బొరయక దీపమ్ము పగిది భూసు
రుఁ డెసఁగెన్ ॥ ౫౭ ॥ ఉ ॥ తానప్రసంగముల్ దిగిచి తత్సరణిన్ దన పెంపు పెద్దగాఁ ।
బూని వచించు నక్క పటపూరుషునిక్క మనమ్మె నెమ్మదిన్ । జానపదాగ్రగామి తన
జాతియు నాతియుఁ గూడి దేవునిం । గా నిజదేశికోత్తమునిఁ గాఁ బరమాప్తునిఁ గాఁ దలం
చుచున్ ॥ ౫౮ ॥ క ॥ తలలో పలనాలుకఫ్రూ । సలలో దారంబు పాలఁ జల్లిన నీరుం। బ లెవెలి

అసాధ్యులు. ఒక్కుమ్మడిన్=ఒక్కసారిగా. అగలన్=పగులఁగా. సందీప్తాశుగశ్రేణిన్=మిక్కిలి వెలిఁగెడి బాణముల పఙ్క్తులను. కార్ముకరవాశ్లిష్టాశులు=ధనుస్సుయొక్క ధ్వనితోఁ గూడిన దిక్కులుగలవారు. దిక్కులందు ప్రతిధ్వని పుట్టునట్టుగా వింటిని ధ్వనింపఁజేసిన వారు. ఈసునన్=కోపముతో ॥ ౫౨ ॥ కాయము=దేహము. అయమ్ములు= అబాణములు; మర్మస్థానములు ॥ ౫౩ ॥ ఒడియ క్రమమునన్=పొందిరమ్ము కానెడి విధమున ॥ ౫౪ ॥ కాపురుషున్=నీచుని. అనుకంపాటోపోద్దీపితబుద్ధిన్=దయాతిశయముచేత వెలుఁగునట్టి బుద్ధితో. ఆపన్నివారణక్రియ=ఆపదను తొలఁగించునట్టి వ్యాపారము ॥ ౫౫ ॥ వర్ధితకిల్బిషము=వృద్ధినొందింపఁబడిన పాపము. కూర్కు=నిద్రించు. గంట్లన్=గాయములందు. శాకినీకాండంబున్=వత్తుల సమూహమును. సణిపి=చొప్పించి. పతయాళువు= పడునట్టి స్వభావముగలది. బొంది=దేహము. గండ్రపురులు= ఊఁతకోలలు. పొత్తులు=పొత్తిగుడ్డలు. ఒల్ల=కారము. వెజ్జున్ = వైద్యుని. ఎచరించి= ఎచ్చరించి— ఎచ్చరికచేసి. కంటవత్తిడుకొని— ఏమఱక. సైరికప్రభుండు=కాఁపువారి ॥ ౫౬ ॥ నిరనిల=గాలిలేని. అరయిక= విచారణ. సుస్నేహపూరము=(మొదటియందలి) మంచిచమురుయొక్క సమృద్ధి. దుర్దశన్= చావును. పొరయక=పొందక. ఎసఁగెన్=అతిశయించెను ॥ ౫౭ ॥ పెంపు=పెంచుట. జానపదాగ్రగామి= పల్లెపట్టులయందుండువారిలో ముఖ్యుఁడు—కాఁపువాఁడు. జాతి=కులమువారు— చుట్టములు. నాతి= పెం

మెఱుఁగక మనసులు । గలసియ భేదమునఁ గాఁపుకడ నతఁ డుండెన్ ॥ ౫౯ ॥ క ॥ కలదా
శూద్రవసతి శశికలి దాననఁ జాలునొకవికారపుఁ గోడల్ । చలదాలోలకటాక్షాం। చల
దామనిబద్ధతరుణజనఖంజనన్నై ॥ ౬౦ ॥ ఉ ॥ ఇంటికి నడ్డమాఁక యొకయంతయు లేక చరిం
చువానిచే । నంటినఁ గ్రందు గెందలుకు లంగమునం గలవాని మిక్కిలిం । గంటికినిం
చువానిఁ దెలికన్నులవానిఁ బిసాళి బాఁపనిం । బంటవిగోరు చారుకుచపంజరకీరము గా
రవింపఁగన్ ॥ ౬౧ ॥ సీ ॥ పలువికారంబులఁ గలగల్పుఁ జూపుల రాకపోకల బయల్
పాఱ్రఁ జేయుఁ। దమకంబు గమకంబు దత్తఱంబు నుహత్తి మనసు సాఁగిన పజ్జఁ జొను పుఁ
గోర్కి । కుదురు పాలిండ్ల పైఁ గొంగు జాఱఁగఁ గొప్పు వీడ మారకనవ్వు వెట్టినవ్వు । నే
రాలిపట్టిబిట్టుత్తి చెక్కిలినొవ్వఁ గఱచి వాఁడేచ్చినఁ గౌఁగిలించు । దండసక మెడఁ బుం
జాలదండఁ బెట్టుఁ । దిట్టు మెట్టెలు బిగువంచుఁ దెగి కళాదు । వనిత చిన్నారిపొన్నారి
వయసువాని । విప్రనందనుఁ గన్నంత వెకలియగుచు ॥ ౬౨ ॥ క ॥ దుగ్గలితాతనువి
లసన । నిర్లజ్జాస్వాంతకాంత నేరుపు మెఱయన్ । జెర్లాటమాడు మోహాము । లే
ర్లయివత్తిల్లనమ్మహీసురుతోడన్ ॥ ౬౩ ॥ తే ॥ దృష్టిపాతంబునొడివి మై దెరలఁ బ
ట్టు । ఫాలపట్టికగనుపట్ట బాలచేల । నిటియఁ దలఁగట్టి యొకమూల నొఱగు నేల । గ్రు
డ్లనీరుట్టఁ బఱచిన కొంగుమీఁద ॥ ౬౪ ॥ ఉ ॥ తేలెడుకన్నుదోయి వడ దేఱెడు ముద్దు మొ
గంబు సారెఁ గై । వ్రాలెడు గొప్పకొప్పు వసివాడెడు నన్నువ కౌను కాఁకలం । దూలె
డు లేఁత మేను నయి తొట్రిలు నమ్మగనాలినాలి బా । గ్గాలఘువర్తనుండరసి యంగజబా
ధితగాఁ దలంచుచున్ ॥ ౬౫ ॥ క ॥ ఎవ్వనికి వలచెనొకో యీ । జవ్వనియని రవ్వమీ
ఱు సరసోక్తులు లే । నవ్వులు ముడిచిన పువ్వుల । రువ్వులుఁ దనయందెస మధిరూఢము

ద్దారు. దేశికోత్తమునిఁ గాన్ = గురుశ్రేష్ఠునిఁగా ॥ ౫౮ ॥ ౫౯ ॥ వసతిన్ = ఇంటియందు. శశికల=చంద్రకళ. చలదా···ఖంజన =చలించుచున్నవియు అంతటతిరుగుచుండునవియునైన కడకంటి చూపులనెడి యురులచేత కట్టఁబడిన యౌవన పురుషులనెడి కాటుకపిట్టలుగలది ॥ ౬౦ ॥ అఁక= నిర్బంధము. క్రందు= వర్ణహీనమగు. కలుకలు= తళతళకాంతులు. ఇంచు= ఇంపగు. పిసాళి=వంచకుఁడైన. కీరమున్=చిలుకను ॥ ౬౧ ॥ కలగల్పు= వికటుత్వము. తమకంబు గమకంబు=మోహముయొక్క ఆధిక్యము. హత్తి=పొంది. పజ్జన్= ప్రక్కను. పాలిండ్లు=స్తనములు. పేరాలిపట్టిన్=తోడికోడలిబిడ్డను. బిట్టు=మిక్కిలి. దండసకమెడన్ =వద్దనుండెడి చెలికత్తెయొక్క మెడను. పుంజాలదండ=మెడను ధరించెడియొక విధమయిన యాభరణము. తెగి=తెగఁబడి. కళాదన్=అగసాలివానిని. చిన్నారిపొన్నారి=మనోజ్ఞము. వెకలి=ఆసక్తురాలు ॥ ౬౨ ॥ దుగ్గలితాతనువిలసననిర్లజ్జాస్వాంత=దుష్టమయిన యొయ్యారముతోడి మన్మథోద్రేకముచేత లజ్జలేని మనసుగలది. చెర్లాటము = పరిహాసము ॥ ౬౩ ॥ గ్రుడ్లన్ = కనుగ్రుడ్లయందు. ఉట్టన్= కాఱఁగా ॥ ౬౪ ॥ వడ=తాపము (లేక) బడలిక. వసివాడు=మిక్కిలివాడు. అన్నువకౌను= సూక్ష్మమయిన నడుము. కాఁక=తాపము. నాలి=కుత్సితము. లఘువర్తనుఁడు = నీచప్రవర్తనముగలవాఁడు ॥ ౬౫ ॥ రవ్వ=అల్లరి. రువ్వు=విసరివాటు. సమధిరూఢములు=దక్కగా ఎక్కి

లగుటన్ ॥ ౬౬॥ మ॥ బలిరా తేరకుఁ దేరదక్కెనిటులీబంగారుకుండంచుఁ జం | కలు దాటించుచుఁ గెంపుమోవిదొడుకంగాఁ గుబ్బపాలిండ్లబి | ట్టలమంగా ముఖగంధపారణము సేయంగాఁ గటీసీమను | త్పలపత్రాళి ఘటింపఁగాఁ దివురు మిత్రద్రోహి హేమోహాంధతన్ ॥ ౬౭ ॥ సీ ॥ తలపుంజ్లు గడిగించి తను బ్రతికింపఁగాఁ గాయడవిఁ జోరాహతుండైనఁ దెచ్చి | కన్నబిడ్డలకన్న గారవంబునఁ జనవిచ్చెఁ గా నిచ్చలు నింటిలోన | గ్రాసవాసక్లేశకశ్మలత్వ మడంచి యనురక్తిఁ బెనిచెఁ గా యనుదినంబు | గురువుగా వేల్పుగాఁ గూర్పుచుట్టంబుగా భావించి కొలిచెఁ గా భక్తియుక్తి | నెవ్వఁడా రెడ్డియింటికి నెగ్గు చాలఁ | జేయు గుడినుండి గుడివాల్గు దీయుకరణిఁ | గపటనటనానటుఁడు తాఁ గట్టుబోయ | కాయజామేయసాయకాఘాతభీతి ॥ ౬౮ ॥ చ ॥ కరఁగినడెందముల్ విడువు గానని కోర్కులు పారవశ్యముల్ | బొరసిననిట్టచూపులు గుముల్కొను ముప్పులకాంకురావళుల్ | చిరిఁగినసిగ్గులుం గలిగి చీఁకటి వేఁకటి రేలఁ జాలవా | లిరిఁ దలిరాకుఁబోఁడి యునలీకవిశిష్టుఁ డుమన్న చేష్టలన్ ॥ ౬౯ ॥ మఱిఁ బాపమనక ప్రాణ | చ్యుతికరమును తెగువకతఁడు చొరఁబడె నరకే | సతి కో దోషో మరణే | సతి కిం భయ మన్నచదువు చదువం బోలున్ ॥ ౭౦ ॥ ఉ ॥ అద్దమరేయి దాఁక పొలమారసి మారశిలీముఖాహతిన్ | గద్దురఁ గాచియున్న నుగనిన్ జగనీలిపిసాళి జంతయు | న్ముద్దియ సేవ సేయ దొకముచ్చట యూడదు మూఁగఁ బోలెనే | సుద్దియు లేక కన్మొగిచి చూచు మనోగతిఁ దోఁచు చెల్వనిన్ ॥ ౭౧ ॥ సీ ॥ పొన్నాకుపై తేనె సన్నచంద్రిక మోవి మాధుర్యమునకవే మాఱుఁ బొగడి | యామని బుగబుగలంగ చంపకదామగంధంబనక పెక్కుగతుల నెన్ని | పడనున్న పండ్లసంపద పెంపు పాలిండ్లబీరంబనక సారెసారెఁ దలఁచి | తెలియనభ్రచ్ఛాయ పలమానకచభరప్రకటనంబనక మాటికిని మెచ్చి | దినదినంబును గసికాటు చెన

నవి ॥ ౬౬ ॥ తొడుకంగాన్ = గ్రహింప. అలముంగాన్ = ఆక్రమింపను—పట్టను. తివురున్ = యత్నించును ॥ ౬౭ ॥ చనవు = స్వాతంత్ర్యము. గ్రాసవాసక్లేశకశ్మలత్వము = అన్నవస్త్రములకై కష్టపడుటయనెడి మైలను. కూర్పు = ప్రియమైన. కాయజామేయసాయకాఘాతభీతిన్ = మన్మథునివైన మేరలేని బాణముల దెబ్బలవలని భయముచేత ॥ ౬౮ ॥ డెందములు = మనసులు. పారవశ్యము = చొక్కు. నిట్టచూపులు = చలింపనిచూపులు. ముప్పులకాంకురావళులు = ముంతో పముచలనిగగ్గురు మొలకలపఙ్క్తులు. చిరిఁగిన = చినిఁగిన—పోయిన. చీఁకటివేఁకటిరేలన్ = చీఁకటిగలరాత్రులందు. వాలిరిన్ = వాలాయముగ. అలీకవిశిష్టుఁడు = కపటమైనయోగ్యతకలవాఁడు ॥ ౬౯ ॥ ప్రాణచ్యుతికరము = ప్రాణముపోవునట్లు చేయునది. నరకేసతి = నరకమగుచుండఁగా. కోదోషః = ఏమిదోషము. మరణేసతి = చావుఅగుచుండఁగా. కింభయమ్ = ఏమిభయము ॥ ౭౦ ॥ అద్దమరేయి = అర్ధరాత్రము. జగనీలిపిసాళిజంత = మిక్కిలిమాయచేష్టలను వ్యాపింపఁజేసెడిధూర్తురాలు. చెల్వనిన్ = విటుని ॥ ౭౧ ॥ చంద్రికమోవి = ఎఱ్ఱఁదనముగలయధరము. ఆమని = వసంతఋతువు. బీరంబు = బిగువు. అభ్రచ్ఛాయ = మబ్బునీడ. పలమానకచభరప్రకటనంబు = వట్టుబగాఁ జుట్టఁబడుచున్నకొప్పుయొక్క ప్రసిద్ధి. కసికాటు = తగిలీతగులకకఱచుట—కొంచెపుఅనుభవము. చెనకు = తాఁ

కువలన | దప్పిదీఱ నితమకంబు దెప్పరంబుఁ | బాపసమకట్టి జారుఁడప్పాటఁ డసతి | నెత్తుకొనిపోవ నిందందు నెడరు వేచె ॥ ౭౨ ॥ క ॥ అతఁ డేఁ దన్నగరీపతి | జాతరసాటించెఁ బశువిసరమనితరసా | ధ్యాతతవాతామయని | ర్ఘాతాహతిఁ దూలగాలిగంగలకెల్లన్ ॥ ౭౩ ॥ సీ ॥ గోర్వెచ్చచమురంటుకొని రిమస్తకముల జలకమాడిరి నిశామిళితవార్రి | కట్టిరి చిఱుతచౌకముల క్రొంబుట్టముల్ కాటుకదీర్చిరి కన్నుఁగవల | దిద్దిరి సిందూరతిలకంబు బటువుగా నిరుకఁ గొప్పులవిరుల్ గ్రుక్కిరర్థి | నింబప్రవాళమాల్యంబులువై చిరి చిట్టిపొట్టి ధరించిరిట్టునట్టు | తరుణధావనధగధగద్దశనమణుల | హత్తుకొలిపిరి లేఁతవిద్యములడాలు | పర్వదినములఁ బామరప్రమదలుదిత | నియమసంభావనారంభనిభృతబుద్ధి ॥ ౭౪ ॥ క ॥ ఎడ్డైతనపుఁగయిసేఁతల | రడ్డులు నడచిరి పురస్సరద్భార్యముగా | గుడ్డంబు చక్కఁగట్టం | బడ్డమహాశక్తిదివ్యభవనంబునకున్ ॥ ౭౫ ॥ వ ॥ అమ్మహోత్సవంబ జప్రధానంబగుట విబుధసభయుంబోలియు మహాసురోదారంబును, తమోవికృతివిధేయంబగుట విధుబింబంబునుంబోలియుఁ దారావియోగముదితంబును, బహుళధ్వని పరీతంబగుట సత్కవిత్వంబునుంబోలియు నసాధువర్ణసంబాధబంధురంబయ్యె నయ్యెడ ॥ ౭౬ ॥ సీ ॥ అంభోధరముక్రిందనసియాడునైరావతియుఁ బోలె సిడిత్రాకెలఁ దెఱవయొప్పు | చెందమ్మికొలనఁ గంజీల్లు నంచయుఁ బోలె

కుట. తమకంబు దెప్పరంబు = మోహాతిశయమును. అసతిన్ = అంకులాఁడియగు నా కాఁపుదానిని. ఎడరు = సందు. వేచెన్ = కనుపెట్టెను ॥ ౭౨ ॥ అనితర..హతిన్ = అనితరసాధ్య = ఇతరముచేత సాధింపరాని. ఆతత = విశేషమయిన. వాతామయ = గాలికుంటు తెవులనెడి. నిర్ఘాతాహతిన్ = పిడుగుదెబ్బచేత. గాలిగంగలకున్ = పిశాచరూపిణులైన క్షుద్రస్త్రీదేవతలకు ॥ ౭౩ ॥ నిశామిళిత = పసుపుకలసిన. బటువుగాన్ = వట్రువగా. నింబప్రవాళమాల్యంబులు = వేఁపచిగురుదండలను. చిట్టిపొట్టి = చిన్నచిన్నసొమ్ములను. తరుణధావనధగధగద్దశనమణులన్ = సమయమునందుఁ దోముకోఁబడిన ధగధగప్రకాశించెడి రత్నములవంటిపండ్లయందు. హత్తుకొలిపిరి = కూర్చిరి. డాలు = కాంతి. పామరప్రమదలు = గ్రామ్యస్త్రీలు. నిభృత = దిద్దఁబడిన ॥ ౭౪ ॥ ఎడ్డైతనపుఁగయిసేఁతలన్ = మోటుతనపు అలంకారములతో. పురస్సరద్భార్యముగాన్ = ముందునడచుచున్నభార్యలుకలుగునట్టుగా. గుడ్డంబుచక్కన్ = చేనివెంబడి ॥ ౭౫ ॥ అజప్రధానంబు = మేఁకపోతులు ముఖ్యముగాఁగలది; బ్రహ్మ ముఖ్యముగాఁగలది. విబుధసభ = దేవసభ. మహాసురోదారంబు = అధికమైన కల్లుచేత మెచ్చినది; గొప్పయసురులచేత దొడ్డది. తమోవికృతివిధేయంబు = తమోగుణవికారమునకుడుగనికి పట్టయినది; చీఁకటివికారముచేతలోఁకువైనది. విధుబింబము = చంద్రబింబము. తారావియోగముదితంబు = కంటిగ్రుడ్లయెడఁబాటుచేత సంతోషించినది—అనఁగాకన్నులు తేలవేయుటచేత సంతోషించినది; తారయెడఁబాటుచేత సంతోషించినది. బహుళధ్వనిపరీతంబు = అధికధ్వనిచేత ఆవరింపఁబడినది. సత్కవిత్వము = మంచికవిత్వము. అసాధువర్ణసంబాధబంధురంబు = నీచజాతులగు జనులయొరపిడిచేత ఒప్పిదమైనది; తప్పుఅక్షరములనిండుచేత ఒప్పిదమయినది ॥ ౭౬ ॥ అంభోధరము = మబ్బు. ఐరావతి = మెఱుపు. సిడి = సిడిమ్రానియందు. చెందమ్మి = ఎఱ్ఱదామర. నిప్పులేటన్ = నిప్పులయేటియందు. తొలు

నిప్పుకేటఁ జరించె నెలఁతయోర్తు । తొలుసంజ యెండవత్తిలు నంతయును బోలెసీఁగ బందిరిగుండమింతియోర్తు । జలనీలిపై నెక్కు కలువమొగ్గయుఁ బోలె ననఁటాకు నర్తించె నతివయోర్తు । కాంతయొక్కర్తు మూఁపునఁ గండలిచ్చె । మారుగాలిచ్చె నొకసుధామధురవాణి । లలనయొక్కర్తు నోరితాళంబులిచ్చె । శక్తిజాతరసద్భక్తి శక్తులెసఁగ ॥ ౭౭ ॥ క ॥ బత్తులు నునువాకత్తుల । మొత్తిరి పశుసమజముండములు చండములౌ । నెత్తురుధారలు ఘోరవిపత్తిమిరనవారుణప్రభలు ప్రబలంగన్ ॥ ౭౮ ॥ తే ॥ పెలువఁగలుచాకు చెలువల తలకు నెక్కుఁ । ద్రోసదికుల తలకెక్కుఁ దొడఁగెఁ దమము । దేవిగుడిలోన నాక్కక్క దివియ వోఁపఁ । దోన నాక్కక్క చుక్కయుఁ దోఁచె మింట ॥ ౭౯ ॥ క ॥ ఎడరగుట దెలిసి పాఱుం । బోడువఁడు గొనిచని మెమాఱు భూమికి నటసం । దడిబొమ్మఁడు పెండ్లాడెడు । వడువునఁ గసుగాఁపుఁబూపవయసుమిటారిన్ ॥ ౮౦ ॥ తే ॥ కాఁపుఁగోడలు కంచంత కాఁపురంబుఁ । బాలవంటికులంబుఁగాద్పుటిచియుటికె । మగనినటు వెట్టి రెండవమగనివెంట । సుపిదలకు బుద్ధి పెడతలనుండుఁగాదె ॥ ౮౧ ॥ ఉ ॥ ఆకుమటుంగు పిందెయయి యంతిపురంబును బోలెనన్నరా । కాకుముదప్రియాస్యభయగాఢతరత్వర నేఁగుఁ గానిలో నాఁకలిదప్పియున్ రవికరార్తియు నెన్నదు మన్మథాస్త్రికి । లాకులతప్తచిత్తులకు లక్ష్యమె తక్కిన నొప్పులెవ్వియున్ ॥ ౮౨ ॥ సీ ॥ కఠినకంఠీరవాత్తతనఖక్షతజరత్కరిశిరశ్శుక్తిశార్కరిలతలము । లాశాంతజంతుకంఠాసృగుగ్రవ్యాఘ్రముఖగుహాభాంకారముఖరితంబు । లశ్వద్విష

సంజ = ప్రాతఃకాలము. ఈఁగెన్ = చొచ్చెను. పందిరిగుండము = పందిటిలో నినిప్పులగుండమును. జలనీలి = పాఁచి. అనఁటాకు నర్తించెన్ = అరఁటియాకువేసి దానిపై నాట్యము చేసెను ॥ ౭౭ ॥ బత్తులు = భక్తులు. నునువాకత్తులన్ = నునుపైన వాదరగల కత్తులచేత. పశుసమజముండములు = పసులగుంపుల తలలు. చండములు = భయంకరములు. ఘోరవిపత్తిమిరనవారుణప్రభలు = భయంకరమయిన యాపత్కాలమునందలి క్రొత్తవియగు ఎఱ్ఱనికాంతులు. ప్రబలంగన్ = అతిశయింపఁగా ॥ ౭౮ ॥ పెలుచన్ = అధికముగా. తమము = చీఁకటి ॥ ౭౯ ॥ పాఱుంబోడువఁడు = దుష్టబ్రాహ్మణుఁడు. కొని = తీసికొని. బొమ్మఁడు = బ్రాహ్మణుఁడు. కసుగాఁపుఁబూపవయసుమిటారిన్ = పసిదియుఁబూవువలె మనోజ్ఞమయిన వయసుగలదియునైన కాఁపువడుచును ॥ ౮౦ ॥ కాద్పుటిచి = చెఱిచి. ఉటికెన్ = పాఱిపోయెను. పెడతలన్ = వెనుకటితలయందు ॥ ౮౧ ॥ రాకాకుముదప్రియాస్య = నిండుపున్నమనాటిచంద్రునివంటి ముఖముగలది. భయగాఢతరత్వరన్ = భయముచేత మిక్కిలి తొందరయినత్వరచేత. రవికరార్తి = ఎండవలనిబాధ. మన్మథాస్త్రికీలాకులతప్తచిత్తులకున్ = మన్మథునిబాణములవలని మంటలచేత కలఁతపడి తపించునట్టి మనసుగలవారికి ॥ ౮౨ ॥ కఠిన...తలములు — కఠిన = కఠోరములైన. కంఠీరవ = సింహములయొక్క. ఆత్త = పుచ్చుకోఁబోని. నఖ = గోళ్లచేనైన. క్షత = గాయములుగల. జరత్కరి = ముసలియేనుఁగులయొక్క. శిరః = తలలయందలి. శుక్తి = ముత్తెపుఁజిప్పలచేత. శార్కరిల = గులకగలదిగ్గునైన. తలములు = ప్రదేశములును. ఆశాంత...ముఖరితంబులు — ఆశాంత = దిక్కులకొనలయందలి. జంతు = జంతువులయొక్క. కంఠ = మెడలవలని. అసృక్ = నెత్తుటిచేత. ఉగ్ర = భయంకరములైన. వ్యాఘ్ర = పెద్దపులులయొక్క.

ద్విషాణాగ్రనిగ్రహావహత్పృస్తరప్రసవసౌరభమయంబు । లజ్ఞాతరవికరవ్యాపారభూరుహచ్ఛాయానపాయాతిశైత్యఖనులు । గహనఘంటాపథంబులు గడచినడచి యొక్కపక్కణమీక్షించియాఁ డిల్లి । యవరవర్ణస్నుషయు బ్రాహ్మణాధముండు । బోయకులమునఁ గలసిరి పొలుపు దక్కి ॥ ౮౩ ॥ తే ॥ ఎన్నిజన్మంబులేనియుఁ జన్నపిదపఁ । గాని ప్రాపింపరాని ధరానిలింప । జాతి గడెలోన నప్పాపజాతి తొఱఁగి । కల్లుపెల్లానివేఁటాడుగరుసు నొరసి ॥ ౮౪ ॥ క ॥ స్వఘ్రాణాసిలసౌరభ । మాఘ్రాణింపఁగ మదాకులాఖేటరతిన్ । వ్యాఘ్రాదికభయదాటవి । శీఘ్రగతిన్ మెలఁగు ననసతి చెలువుఁడుఁదానున్ ॥ ౮౫ ॥ మ ॥ గతిమధ్యస్తనకుంతలస్తబకవీక్షాగర్వదుర్వారయై । సతిచేమానమెయి ననమర్త్యాసీకనిస్సారంబు ప్రాణంబుదా । ల్చుతగుల్ గాదని రోసియా వృషలివాలుందూపుఁ గ్రొమ్మంటకా । హుతియాబర్హిమృగేంద్రకుంభిచమరీయూథంబునేణంబులున్ ॥ ౮౬ ॥ సీ ॥ జలుకులువాఱ లెస్సగ దంచి వెదురుబియ్యమును బువ్వులవలెన లఁతిలోవి । వార్చిడించిన క్రొత్తవంటకంబతిమాత్రధాతశరావపాత్రమునఁ జాల । వడ్డించి పలువన్నెవన్యామిషంబులు చుట్టువాఱఁగనుంచి చొక్కటముగఁ । గాఁచినగురునెయ్యి చేచాఁచఁ జాలినంతయుఁ గుమ్మరించి తత్రక్రపూర । మొకయలాబుశలాటుఖండోదరమునఁ । బూన్చియటుడించి తానును బొత్తుగలసి । సామి

ముఖగుహా = నోళ్లనలన వెడలెడి. భాంకార = భాం అనెడిధ్వనులచేత. ముఖరితంబులు = మ్రోఁగునవి — ప్రతిధ్వనులిచ్చునవి. అశ్వద్విష...మయంబులు — అశ్వద్విషత్ = కారెనుబోతులయొక్క. విషాణ = కొమ్ములయొక్క. అగ్ర = మొనలచేత. నిగ్రహ = భేదింపఁబడుటచేత. వహత్ = వహించుచున్న. ప్రస్తరప్రసవ = జాతిపువ్వులయొక్క. సౌరభమయంబులు = పరిమళవికారములుగలవి. అజ్ఞాత...ఖనులు — అజ్ఞాత = తెలియఁబడని. రవికర = సూర్యకిరణములయొక్క. వ్యాపార = వ్యాపారముగల. భూరుహ = వృక్షములయొక్క. ఛాయా = నీడలచేత. అనపాయ = అపాయములేని. అతిశైత్య = మిక్కిలి చల్లఁదనమునకు. ఖనులు = గనులు — స్థానములు. గహనఘంటాపథంబులు = అడవులపెద్దబాటలు. కడచి = దాఁటి. పక్కణము = బోయపల్లె. అవరవర్ణస్నుష = శూద్రుని కోడలు. పొలుపు = ఒప్పిదము ॥ ౮౩ ॥ ప్రాపింపన్ = పొందను. ధరానిలింపజాతిన్ = బ్రాహ్మణకులమును. పాపజాతి = దుర్జనుఁడు. తొఱఁగి = విడిచి. గరుసు = మేర ॥ ౮౪ ॥ మదాకులాఖేటరతిన్ = మత్తుచేత కలఁతనొందినవారలైన వేఁటాడుటయందలి యాసక్తిచేత ॥ ౮౫ ॥ గతి...దుర్వార — గతి = నడక. మధ్య = నడుము. స్తన = చనులు. కుంతలస్తబక = కొప్పు. వీక్షా = చూపు. గర్వ = వీనివలని గర్వముచేత. దుర్వార = నిలుపరానిది. తాల్చుతగులు = ధరించుటయందలి యాసక్తి. కామ = తగదు. వృషలి = శూద్రస్త్రీ. వాలుందూపుఁగ్రొమ్మంటకున్ = అతిశయించిన బాణములవలని క్రొత్తమంటకు. బర్హి = నెమలి. కుంభి = ఏనుఁగు. ఏణంబులు = జింకలు ॥ ౮౬ ॥ జలుకులు = పొట్టు. లఁతిలోవిన్ = చిన్నవంటకుండయందు. అతిమాత్రధాతశరావపాత్రమునన్ = మిక్కిలి చక్కఁగాఁ గడుగఁబడిన మూకుటియందు. వన్యామిషంబులు = అడవిమృగముల మాంసములు. చొక్కటముగన్ = స్వచ్ఛముగ. గురునెయ్యి = గవ్యమృగముయొక్క నెయ్యి. అలాబుశలాటుఖండోదరమునన్ = వెట్టిసొరకాయ చిప్పలో. సామిదష్టాన్నకబళములు = సగము కఱచిన అన్నపుముద్దలు.

దష్టాన్నకబళముల్ సామికొసఁగు । నగుచుఁ జవులెచ్చరించుచుని గురుఁబోఁడి॥ ౮౭॥ శా॥ కాఁపుం గెంజికురాకుఁ బోఁడి పరలోకంబంత ప్రాపింపుడున్ । వ్యాపాదంబున నాతఁ డొంకుగఁడ రూపాజీవ రాజాననం । దాపింఛచ్ఛదగుచ్ఛసచ్ఛవి మదాంధన్ బంధురశ్రోణి వీ । ణాపాణింధమపాణి నొక్క ప్లవకన్యం గూడి క్రీడింపఁగన్ ॥ ౮౮ ॥ వ॥ అపవిత్రంబగు పుత్రలాభంబు దత్కళత్రంబునందు సంభవించె నిట్లా నష్టపూర్వద్విజన్ముండు కష్టమార్గంబున నెలఁసి నెలతయుం దానును బ్రాలుమాలి మృణాళనాళపేశలంబగు ఫణాధరపరివృఢ ఫణాఫలకతలిమతలంబున నంటసిలంబడ నెడనెడం బెక్కు పాతకంబులు పార్జించుచు వర్తించి వర్తించి యొక్కనాఁ డొక్కరుండునుం గుర్కుర కుమారయుగళంబుఁ గుపితశరభసభంబగు దాని గళగళాయమాన గళనిగళనియమితంబుగఁ గేలఁ గీలించి యొంటిపాటున వేఁటపైఁ గలతివుట నూటాడుచు సమీపాటవీమధ్యంబుఁ జొచ్చి యాస్ఫోటించి పిక్కచెదరక దిక్కులు పరిభ్రమించి యదభ్రవిభ్రమభూయిష్ఠంబులగు మృగంబులం దెగఁజూచి యేచి కన్నిచ్చకువచ్చు పెక్కు నంజుడులు చేవడించక కావడించి ప్రొద్దస్తమించు నంతకు నిజ నిశాంతంబునకుం బఱతెంచునప్పుడు॥ ౮౯॥ మాలినీ॥ కుపితశమనచక్షుః క్రూరదుర్వారకీలా । స్థపుటితమగు వహ్నిన్ దద్దివాకీర్తియిల్ ప్రు । గ్గిపడియె మధుపానక్షీబజాయాతనూజా। త పరిజనయుతంబై దైవదుర్వ్యాపదృష్టిన్ ॥ ౯౦॥ చ॥ తనగృహమిట్లు పత్యపశుదారధనాదులతోడ ప్రుగ్గఁగాఁ । గని వెఱఁగందికందికనుఁగ్రంతలముంతలఁ బోసినట్లు బో । రనఁ గడు బాష్పపూరములు గ్రమ్మఁగ నేడ్చుచు మూర్ఛవోయియ । ల్లనఁ దెలిసెన్ వినిందిత

సామికిన్ = ప్రియునికి ॥ ౮౭ ॥ వ్యాపాదంబునన్=ద్రోహచింతచేత—వంచనచేత. రూపాజీవరాజాననన్= భోగముదానిని. తాపింఛచ్ఛదగుచ్ఛసచ్ఛవిన్= చీఁకటిమ్రాని యాకుగుత్తులయొక్క మంచికాంతివంటి దేహకాంతి గలదానిని— కటికినలుపైన దేహకాంతిగలదానిని. బంధురశ్రోణిన్=ఒప్పిదమయిన పిఱుఁదులుగలదానిని. వీణాపాణింధమపాణిన్=వీణావాద్యము చేతఁగలదానిని. ప్లవకన్యకన్=మాలవడుచును॥ ౮౮॥ ఎలసి=కూడి. పేశలంబు=ఒప్పిదమైనది. ఫణాధర...తలంబునన్=ఫణాధరపరివృఢ=శ్రేష్ఠమైన గొప్పపాముయొక్క. ఫణాఫలక= పలకవంటిపడగయనెడి. తలిమతలంబునన్=పానుపుమీఁది ప్రదేశమునందు. అంటసిలంబడన్ = అంటునట్లు పడుటకు. ఉపార్జించుచున్=సంపాదించుచు. కుపిత = కోపించిన. గళనిగళ = మెడగొలుసులచేత. తివుటన్=పూనికచేత. ఆస్ఫోటించి=చప్పట్లుచఱచి. పిక్కచెదరక—ఏబాధయును లేక. అదభ్రవిభ్రమభూయిష్ఠంబులు=మిక్కుటమయిన త్రిప్పటచే నిండుకొన్నవి — మిక్కిలి త్రిప్పటచేత అలసినవి. తెగఁజూచి=చంపి. ఏచి=అతిశయించి. చేవ = బలము. కావడించి=కావడిగట్టి. నిశాంతంబునకున్=ఇంటికి ॥ ౮౯ ॥ కుపిత...స్థపుటితము—కుపిత=కోపించిన. శమన=యమునిదైన. చక్షుః=కన్నులవలని. క్రూర=క్రూరమయిన. దుర్వార=నివారింపఁగూడని. కీలా=మంటలచేత. స్థపుటితము=ఆక్రమింపఁబడినది. తద్దివాకీర్తియిల్లు = ఆచండాలుని యిల్లు. ప్రుగ్గి=కాలి. మధుపాన...పరిజనయుతంబు=కల్లు త్రాగుటచేత మత్తుగొన్న పెండ్లాము బిడ్డలు పనివాండ్రు వీరితోడఁ గూడినది. దైవదుర్వ్యాపదృష్టిన్ = దైవముయొక్క చెడ్డతనపు చూపుచేతను ॥ ౯౦ ॥ కంది=

కులవ్యవహర్తమనోబలంబునన్॥ ౯౧ ॥ క॥ ఇలఁ జదికిలఁబడి పలుమఱు । దలదోర్చుచు వికృతమగు వదనమున లాలా । జలములు తీఁగెలు సాఁగఁగ । బలుకు నతం డాలిఁ గుఱిచి పరిచితరక్తిన్॥ ౯౨ ॥ ఉ॥ ఎల్లరు నెల్లచోఁ ధనములిచ్చి నృపాత్ములఁ గొంద్రు గాని యో । పల్లవపాణి యేఁ బరమపావనవంశము నిచ్చికొంటినీ । నల్లనిరూపు నిక్కమని నమ్మి ధ్రువంబది గాక నేడు వి । ద్యుల్లతికాధికాభినయధూర్వహమాటయె యుంగ నెంతయున్ ॥ ౯౩ ॥ ఉ॥ సన్నపుసిబ్బెముల్ గలుగు చన్నులఁ బయ్యెదకొంగు వాలఁగాఁ । గిన్నెరవీణ మోపి శ్రుతిగీల్కొన సారెలు చక్కనొత్తియు । ద్యన్నఖరప్రఘాణములఁ దంత్రులు మీటుచు నాలపించునీ । తిన్నని యెల్గు నా చెవులఁ దేనియ లొల్కు చవుల్ దలంచెదన్ ॥ ౯౪ ॥ ఉ॥ ఈకడజాతినాతికిఁ బ్రియుం డిమహీదేవుఁడు చిక్కె నంచు నన్ । రాకకుఁ బోకకున్ జనపరంపర కెంపగు చూడ్కిఁ జూచియం । బూకృతమాచరించుటకు బుద్ధిఁ దలంకకలంకముక్తచం । ద్రాకృతిఁ బోల్చునీ ముఖమునం దమృతస్థితిఁ గాంచి మించుటన్ ॥ ౯౫ ॥ ఉ॥ పుత్రులు లేరె యెవ్వరికి భూమి మదన్వయవర్ధనుల్ భవ । త్పుత్రులవంటివారు మును పుట్టరు గాక తదాస్యకాంతిత । ద్గాత్రవివృద్ధి తద్భుజయుగస్ఫురణంబు తదుక్తిలక్ష్మి త। న్నేత్రసరోజపత్రరమణీయత చూపఱఁ జొక్కఁ జేయవే ॥ ౯౬॥ క॥ అనితసయాలినిదనయాలిని గనిమతి కానికుడువవలెఁ గూడు జలం । బును ద్రావవలెననుచున న । శనమున నతఁడేఁగఁ జొచ్చె జనరహితమహిన్ ॥ ౯౭॥ క॥ కాఁగలవున్యూఁడు దుఃఖపు । ప్రేఁగు వహించుటనెపో లె విషమాటవిలోఁ । దూఁగుచుఁ దూలుచు నీరము । లీఁగుచుఁ దలవాంచి యరకయేగుచునుండెన్ ॥ ౯౮ ॥ తే॥ నీచమగు మేను పాఱంగవైచు కరణిఁ । బడి సరోరుహనేత్రు నపారకరుణ । నధమలోకంబు విడిచి యయ్యమరపథముఁ । జూచుటకుఁ బోలె దనుతానె లేచు నతఁడు ॥ ౯౯ ॥ వ ॥ ఇట్లనుద్దిష్టప్రయోజనుండై బహుయోజనంబులు నిర్భోజనుండు నిరంబుభోజనుండునై యాకుజనుండు పెక్కుదినంబు లాక్రాంతమహాగహనవిహారణుండై యచ్చోట నిశాటపతి

తపించి. వినిందితకులవ్యవహర్త = మిక్కిలి నిందింపఁబడిన కులవ్యవహారము గలవాఁడు ॥ ౯౧ ॥ తలదోర్చుచున్=తలవేలవేయుచు. లాలాజలములు=జొల్లునీళ్లు॥ ౯౨ ॥ ధ్రువంబు=శాశ్వతము. విద్యుల్లతికాధికాభినయధూర్వహము=మెఱపుతీఁగకంటె హెచ్చయిన అభినయభారము నువహించినది—మెఱపు తళుక్కునంతలోపలనే నశించినది. ఇంతయున్=కొంచెమైనను ॥ ౯౩ ॥ సిబ్బెములు=పొడలు. కీల్కొనన్=కూడఁగా. సారెలు= వీణమెట్లు. ఉద్యన్నఖరప్రఘాణములన్= ఎత్తఁబడిన గోటికొనలచేత. ఆలపించు= ఆలాపనచేయు ॥ ౯౪ ॥ అంబూకృతము= ఉమియుట. అమృతస్థితిన్ = అమృతముయొక్క యునికిని ॥ ౯౫ ॥ సరోజపత్రరమణీయత=తామరరేకులవన్నెత. చూపఱన్=చూచువారిని ॥ ౯౬ ॥ అనశనమునన్=అన్నము లేమిచేత ॥ ౯౭ ॥ ప్రేఁగు=భారము. నీరములీఁగుచున్=పొడలుపూయుచు. ఉరక=ఊరక ॥ ౯౮ ॥ ౯౯ ॥ అనుద్దిష్టప్రయోజనుండు= ఉద్దేశింపని ప్రయోజనము కలవాఁడు. నిర్భోజనుఁడు = భోజనము లేనివాఁడు. నిరంబుభోజనుఁడు=నీళ్లు త్రాగనివాఁడు. నిశాటపతి=రాక్షసరాజు. విఘటన= భేదించుటయందు.

వక్షఃకవాటపుటవిఘటనపటుచటులఘటనఖరముఖరత్నాభరణాయమానత్రిభువన
భరణుండగు నృసింహుం డుపసంహృతవైకుంఠనగరనివాసుండై విజయంచేసియుం
డునప్పుణ్యప్రదేశంబుం బ్రవేశించి ॥ ౧౦౦ ॥ ఉ ॥ చేరువచేరువైకడఁబచేళిమమైత
నుడాయుపూర్వసం । సారతపఃఫలంబునభజద్వృజినావలినాశకృన్మృకం। తీరవ
దేవనిత్యసదనీకృతసంగమతీర్థరాజవా । ర్ధారల్లనాడితత్పరమధామపతిన్ బలుమా
టుఁజూచుచున్ ॥ ౧౦౧ ॥ సీ ॥ ఒకయింత తెప్ప వేయక చూచుఁబెఱవారితలగొట్టు
కొనిదుఃఖజలధిమునుఁగు । బిలము లెఱువుమంచుఁబృథివిలోఁజొరఁబాఱుసమధిక స్తం
భోద్భవముగమించు । తిరియువాఁడునుబోలె దెసలకుఁజెయిచాఁచుఁదొరఁగునస్రాం
బుధిఁదొప్పదోఁగు । హాపోయితే యని యఱచు భాగ్యగుణించి బహువిధాసక్తివి
భ్రాంతిఁబొందుఁ। జేరఁగా రానిదర్శనస్థితివహించు। బాడబస్ఫూర్తిలోఁగొన్నపగిది
నుండు । దానవారాతికాఁబూనితదవతార । దశకమునుమున్నెతాల్చెనాధరణిసు
రుఁడు ॥ ౧౦౨ ॥ క॥ ఉడుగనిపస్తులఁజెవులను । గడియలువడమేనువడఁకఁగాలము
గడవం। బడమిఁబుడమి వేలుపువడి। చెడిపుడమింబడియెవిగతజీవుఁడునయ్యెన్॥౧౦౩॥
ఉ॥ ఈవిధమయినయయ్యధముహీనపు మేనపుడెక్కఁగాకఘూ । కావలిదావకీలల
గువాల్కలుముంగల మొల్కలెత్తదం । తావళజాలనీలమగుదండధరానుచరాగ్రణీ
బలం । బావలఁదోలిపలాఁచి వెసయాతనపుందను వాఁగిరేగఁగన్ ॥ ౧౦౪ ॥ సీ ॥ ల
లనాధరోష్ఠలాలాజలాన్వితముగఁ గ్రోలెమద్యము పేరికులము నెల్ల । వావివర్తనలతా
వావంతదలఁపకకన్నిచ్చవడరేఁచెఁగామవికృతి । జనులుపుర్వ్వఁగఁదిట్టసడికోర్చియా
జించెఁ బశ్యతోహరవృత్తిఁబసిఁడిపోగు । కన్నపెట్టియుఁద్రోవగాచికొట్టియుఁజం
పె లెక్కకుమిగులుభూలేఖవరుల । మఱియునీరీతిఘోరులమైత్రి వడసె। నితరపా
తకములుచేసెనెన్నియేని। వీనిఁబొందుపుఁడుకట్టుఁదుఁద్రవేయుఁడనుచు । జమునిమాతలు

పటు=సమర్థమైన. భరణుండు=భరించువాఁడు. సంహృత=నిలుపఁబడిన. విజయంచేసి=వేంచేసి॥
౧౦౦ ॥ పచేళిమము=పక్వము. భజద్వృజినావలి=చేసిన పాపపఙ్క్తి. నాశకృత్=నాశముచేయు
చున్న. నృకంఠీరవదేవ=నృసింహదేవునికి. నిత్యసదనీకృత=శాశ్వతమయినయిల్లుగాఁజేయఁబడిన.
వార్ధారలన్=నీటిధారలచేతను. ఆడి=స్నానముచేసి. తత్పరమధామపతిన్=ఆపరమపదనాయకునికి
గమించున్=గమనించును-తలఁచును. తిరియు=తిరిపమెత్తు. తొరఁగు=కాఱు. అస్రము=కన్నీ
రు. నెత్తురు. తొప్పఁదోఁగున్=మిక్కిలితడియఁగును. విభ్రాంతి=భ్రమ; మత్తు. దర్శనస్థితి=చూ
పురొక్కయునికి; మతమురొక్కయునికి, బాడబస్ఫూర్తిన్=బడబాగ్నిరొక్కతోఁపిక; గు
ఱ్ఱమురొక్కతోఁపికను ॥౧౦౨॥ గడియలువడన్=అడుగుకొనఁగా ॥ ౧౦౩ ॥ దావకీలలు=
కార్చిచ్చుమంటలు. ముంగలన్=ముందుగా. అఁచి=అఁగించి. యాతనపుందనువు=యాతనాదేహ
ము॥౧౦౪॥లాలాజలాన్వితముగన్=జొల్లునీటితోఁగూడ. కన్నిచ్చ=కంటియిచ్ఛ. పుర్వఁగన్
=పుచ్చునట్లు. సడికిన్=నిందకు. పశ్యతోహర=చూచుచుండఁగా దొంగిలించువాఁడైన. పసి
డి=బంగారు. కన్నపెట్టి=కన్నమువేసి. భూలేఖవరులన్=బ్రాహ్మణశ్రేష్ఠులను. పడిసి=భయప

బాధింపజడిసియతఁడు ॥ ౧౦౫ ॥ క ॥ ఆక్రోశంబొనరించెది। శాక్రామన్నాదముగవి
శంకటగతినూ। త్నక్రమమగునామొఱవిని। సక్రోధాక్రమణనిపుణసంభ్రమమడరన్॥
౧౦౬ ॥ మ ॥ అమరద్రోహివిరోధి మున్నచటరక్షార్థంబుగానిడ్డచ। క్రముఁ విక్రాం
తివహించి భాస్కరసహస్రక్రూరమైవచ్చెయ । య్యమమూతావళిహావళిందెరలవి
ప్రాక్షీనబంధప్రతా । నముఁ ఖండించెనఖండితారశిఖ సన్నాహంబుదిగ్గ్రాహిగన్ ॥
౧౦౭ ॥ క ॥ శీకులును గాందిశీకులు । నైకాలానుగులుగునుకనపుడరుదెంచెన్। శ్రీ
కాముకపారిషదా । నీకములుసుదర్శనాదినీరజములతోన్ ॥ ౧౦౮ ॥ క ॥ అరుదెం
చిజముపురికిఁజను । తెరువునమరలించి తెల్లదీవి తెరువునన్। హరిభృత్యులునడపించిరి।
గరుడాంచితయానమునవిగమశస్త్రాఖ్యున్ ॥ ౧౦౯ ॥ సీ ॥ ఉత్తాలఫణిభుగ్గరుత్తాల
వృంతానిలాశాంతఘర్మాంబువయ్యె మేను । ప్రత్యగ్రముక్తాతపత్రీభవచ్ఛేషవారితా
తపమయ్యెఁజారువకాళి। సూత్రవతీశదోర్వేత్రదత్తావకాశామరంబయ్యెఁగటాక్షవి
హృతి । భృగుభరద్వాజప్రభృతికృతస్వస్తివాగ్భరముఖరములయ్యెఁబార్శ్వతలము।
లరుణకిరణసహస్రాభ్రభ్రగంబు। నగువిమానంబుపైనెక్కి నిగమశక్ష్మ। తీంద్రుఁబుం
డ్రేక్షుకోదండుతంద్రిఁబోలి । పరమధామంబునకుఁబోవుపథమునందు॥ ౧౧౦॥సీ॥
ఆజానుదీర్ఘంబులైహారిస్మణిమయ స్తంభంబులకుఁగులప్పాములగుచు । దివ్యగంధ
ములనుద్రేకించివిద్యుదంకురరేఖలకుజోడుకోడెలగుచు। దలచుట్టుదిరిగిరాఁగలిగిపాం
డురపద్మపత్రంబులకుబాంబంధులగుచు । సకలంబువెలిఁగింపఁజాలిబాలార్కబిం

డి ॥ ౧౦౫ ॥ ఆక్రోశము=మొఱ. దిశాక్రామన్నాదముగన్=దిక్కులనాక్రమించుచున్నధ్వని
కలుగునట్లుగా. విశంకట=మిక్కుటమయిన. అడరన్=అతిశయింపఁగా ॥ ౧౦౬ ॥ ఇడ్డన్=ఉం
చిన. విక్రాంతి=విక్రమము. క్రూరము=భయంకరము. హావళి=ఉపద్రవము. తెరలన్=తొలఁ
గునట్లు. ప్రతానము=సమూహమును. అఖండితారశిఖన్ = ఖండముగాని అంచుమొనచేత.
దిగ్గ్రాహిగన్=దిక్కులనుబట్టినది ॥ ౧౦౭ ॥ శీకులును=హింసకలవారును. కాందిశీకులును=భయ
పడి దిక్కులనుచూచి పరువెత్తినవారును. కాలానుగులు=యమునననుసరించినవారు-యమునికిం
కరులు. గునుకన్=మెల్లమెల్లన పాఱిపోఁగా. శ్రీకాముకపారిషదానీకములు=శ్రీవిష్ణుదేవునిపా
ర్శ్వవర్తులయినదూతలసమూహములు. సుదర్శనాది నీరజములతోన్= సుదర్శనచక్రములతోను
శంఖములతోను ॥ ౧౦౮ ॥ తెరువునన్=మార్గమునుండి ॥ ౧౦౯ ॥ ఉత్తాల...బువు-ఉత్తాల=
ఉన్నతమయిన. ఫణిభుక్=గరుత్మంతునిదైన. గరుత్=ఱెక్కలనెడి. తాలవృంత=విసనకఱ్ఱలవలని.
అనిల=గాలిచేత. అశాంత=అంతటనుశమించిన. ఘర్మాంబువు= చెమటనీరుగలది. ప్రత్యగ్ర...
ఆతపము= ప్రత్యగ్ర=క్రొత్తదైన. ముక్తాతపత్రీభవత్=ముత్యాలగొడుగుగానగుచున్న. శేష =
ఆదిశేషునివలన. వారిత=నివారింపఁబడిన. ఆతపము=ఎండగలది. సూత్ర...అమరంబు-సూత్ర
వతీశ=విష్వక్సేనునిరొక్క. దోః=చేతులయందలి. వేత్ర=ప్రేముచేత. దత్త=ఇయ్యఁబడిన. అవకా
శ=ఎడముతోడి. అమరంబు=దేవతలుగలది. కటాక్షవిహృతి=కడకంటిచూపులరొక్కవిహారము.
స్వస్తివాగ్భరముఖరములు=మేలు అనుమాటలయతిశయముచేత మ్రోఁగునవి. తలములు=ప్రదేశ
ములు. అభ్రగము=ఆకాశమునందుఁబోవునది. తీంద్రుఁ=తేజస్సుచేత. పుండ్రేక్షుకోదండుతం
ద్రి=విష్ణువు ॥ ౧౧౦ ॥ హారిస్మణి=పచ్చ. ఉద్రేకించి=అతిశయించి. జోడుకోడెలు=సమానము

వక్షఃకవాటపుటవిఘటనపటుచటులఘటనఖరముఖరత్నాభరణాయమానత్రిభువన
భరణుండగు నృసింహుం డుపసంహృతవైకుంఠనగరనివాసుండై విజయంచేసియుం
డునప్పుణ్యప్రదేశంబుం బ్రవేశించి ॥ ౧౦౦ ॥ ఉ ॥ చేరువ చేరు వై కడుఁ బచేళిమమైత
నుడాయుపూర్వసం । సారతపఃఫలంబు నభజద్వృజినావలినాశకృన్నృకం । ధీరవ
దేవనిత్యసదనీకృతసంగమతీర్థరాజవా । ర్ధారల నాడి తత్పరమధామపతిన్ బలుమా
ఱుఁ జూచుచున్ ॥ ౧౦౧ ॥ సీ ॥ ఒకయింత తెప్ప వేయక చూచుఁ బెఱవారి తలఁగొట్టు
కొని దుఃఖజలధి మునుఁగు । బిలము తెఱపుమంచుఁ బృథివిలోఁ జొరఁబాఱు సమధికస్తం
భోద్భవము గమించు । తిరియువాఁడును బోలె దెసలకుఁ జెయిచాఁచుఁ దొరఁగునస్రాం
బుధిఁ దొప్పదోఁగు । హాపోయితే యని యఱచు భాగ్యగుఱించి బహువిధాసక్తివి
భ్రాంతిఁ బొందుఁ । జేరఁగా రానిదర్శనస్థితి వహించు । బాడబస్ఫూర్తి లోఁగొన్నపగిది
నుండు । దానవారాతి కాఁబూనితదవతార । దశకమును మున్నె తాల్చె నాధరణిసు
రుఁడు ॥ ౧౦౨ ॥ క ॥ ఉడుగనిపస్తులఁ జెవులను । గడియలు వడ మేను వడఁకఁ గాలము
గడవం । బడమిఁ బుడమి వేలుపు వడి । చెడి పుడమిం బడియె విగతజీవుఁడునయ్యెన్ ॥ ౧౦౩ ॥
ఉ ॥ ఈవిధమయినయయ్యధముహీనపుమేనపు డెక్కెఁ గాకఘూ । కావలిదావకీలల
గు వాల్కలిమిం గల మొల్కలెత్తదం । తావళిజాలనీలమగుదండధరానుచరాగ్రణీ
బలం । బావలఁ ద్రోవలాఁచి వెసయాతనపుం దనువాఁగి రేగఁగన్ ॥ ౧౦౪ ॥ సీ ॥ ల
లనాధరోష్ఠలాలాజలాన్వితముగఁ గ్రోలె మద్యము పేరికులము నెల్ల । వావివర్తనలతా
వావంత దలఁపక కన్నిచ్చవడ రేఁచెఁ గామవికృతి । జనులు ప్రువ్వఁగఁ దిట్టసడికోర్చి యా
జ్ఞించెఁ బశ్యతోహరవృత్తిఁ బసిఁడి ప్రోగు । కన్నపెట్టియుఁ ద్రోవగాచి కొట్టియుఁ జం
పె లెక్కకుమిగులు భూలేఖవరుల । మఱియు నీరీతి మాఱిరుల మైత్రి వడసె । నితరపా
తకములు చేసె నెన్నియేని । వీనిఁ బాదువుఁ డుకట్టుఁ ద్రవ్వేయుఁడనుచు । జముని మాతలు

పటు—సమర్థమైన. భరణుండు—భరించువాఁడు. సంహృత—నిలుపఁబడిన. విజయంచేసి—వేంచేసి ॥ ౧౦౦ ॥ పచేళిమము—పక్వము. భజద్వృజినావలి—చేసినపాపపఙ్క్తి. నాశకృత్—నాశముచేయుచున్న. నృకంఠీరవదేవ—నృసింహదేవునికి. నిత్యసదనీకృత—శాశ్వతమయిన యిల్లుగాఁ జేయఁబడిన. వార్ధారలన్—నీటిధారలయందు. ఆడి—స్నానముచేసి. తత్పరమధామపతిన్—ఆపరమపదనాయకుని. గమించున్—గమనించును—తలఁచును. తిరియు—తిరిపెముత్తు. తొరఁగు—కాఱు. అస్రము—కన్నీరు, నెత్తురు. తొప్పఁదోఁగున్—మిక్కిలి తడియఁగును. విభ్రాంతి—భ్రమ; మత్తు. దర్శనస్థితి—చూపుయొక్క యునికి; మతముయొక్క యునికి. బాడబస్ఫూర్తిన్—బడబాగ్నియొక్క తోఁపికయు; గుఱ్ఱముయొక్క తోఁపికను ॥ ౧౦౨ ॥ గడియలు వడన్—అదుముకొనఁగా ॥ ౧౦౩ ॥ దావకీలలు—కార్చిచ్చుమంటలు. ముంగలన్—ముందుగా. ఆఁచి—అఁగించి. యాతనపుందనువు—యాతనాదేహము ॥ ౧౦౪ ॥ లాలాజలాన్వితముగన్—జొల్లునీటితోఁగూడ. కన్నిచ్చ—కంటియిచ్చ. ప్రువ్వఁగన్—ప్రువ్వునట్లు. సడికిన్—నిందకు. పశ్యతోహర—చూచుచుండఁగా దొంగిలించువాఁడైన. పసిఁడి—బంగారు. కన్నపెట్టి—కన్నముపేసి. భూలేఖవరులన్—బ్రాహ్మణశ్రేష్ఠులను. పడసి—భయప

బాధింపజడిసియతఁడు ॥ ౧౦౫ ॥ క ॥ ఆక్రోశంబొనరించె దిశాక్రామన్నాదముగ వి
శంకటగతి నా । త్మక్రియమగు నా మొఱవిని । సక్రోధాక్రమణవిఘ్నసంభ్రమమడరన్ ॥
౧౦౬ ॥ మ ॥ అమరద్రోహివిరోధి మున్న చటరత్నోర్ధ్వంబుగా నిద్ధచ । క్రముఁ విక్రాం
తి వహించి భాస్కరసహస్రక్రూరమై వచ్చి య । య్యమమూతావళిహావళిం దెరలవి
ప్రక్షీణబంధప్రతా । నముఁ ఖండించె నఖండితారశిఖ సన్నాహంబు దిగ్గ్రాహిగన్ ॥
౧౦౭ ॥ క ॥ శీకులును గాందిశీకులు । నై కాలానుగులు గునుకన పుడరు దెంచెన్ । శ్రీ
కాముకపారిషదా । నీకములు సుదర్శనాదినీరజములతోన్ ॥ ౧౦౮ ॥ క ॥ అరుదెం
చి జముపురికిం జను । తెరువున మరలించి తెల్లదీవి తెరువునన్ । హరిభృత్యులు నడపించిరి ।
గరుడాంచితయానమున నిగమశస్త్రాఖ్యున్ ॥ ౧౦౯ ॥ సీ ॥ ఉత్తాలఫణిభుగ్గరుత్తాల
వృంతానిలాశాంతఘర్మాంబువయ్యె మేను । ప్రత్యగ్రముక్తాతపత్త్రీభవచ్ఛేషవారితా
తపమయ్యెఁ జారువహాళి । సూత్రవతీశదోర్వేత్రదత్తావకాశామరంబయ్యెఁ గటాక్షవి
హృతి । భృగుభరద్వాజప్రభృతికృతస్వస్తివాగ్భరముఖరములయ్యెఁ బార్శ్వతలము ।
లరుణకిరణసహస్రాభ్రనభ్రగంబు । నగువిమానంబుపై నెక్కె నిగమశిష్యుఁ । తీంద్రఁ బుం
డ్రేక్షుకోదండుతండ్రిఁ బోలి । పరమధామంబునకుఁ బోవుపథమునందు ॥ ౧౧౦ ॥ సీ ॥
ఆజానుదీర్ఘంబులై హరిన్మణిమయస్తంభంబులకుఁ గులపావనులగుచు । దివ్యగంధ
ములను ద్రేకించి విద్యుదంకురరేఖలకు జోడుకోడెలగుచు । దలచుట్టుదిరిగి రాఁగలిగి పాం
డురపద్మపత్త్రంబులకు బాణబంధులగుచు । సకలంబు వెలిఁగింపఁ జాలి బాలార్కబిం

బి ॥ ౧౦౫ ॥ ఆక్రోశము—మొఱ. దిశాక్రామన్నాదముగన్—దిక్కులనాక్రమించుచున్న ధ్వని కలుగునట్లుగా. వికంకట—మిక్కుటమయిన. అడరన్—అతిశయింపఁగా ॥ ౧౦౬ ॥ ఇద్ధన్—ఉంచిన. విక్రాంతి—విక్రమము. క్రూరము—భయంకరము. హావళి—ఉపద్రవము. తెరలన్—తొలఁగునట్లు. ప్రతానము—సమూహమును. అఖండితారశిఖన్—ఖండముగాని అంచుమొనచేత. దిగ్గ్రాహిన్—దిక్కులను బట్టినది ॥ ౧౦౭ ॥ శీకులును—హింసకులవారును. కాందిశీకులును—భయపడి దిక్కులను జూచి పరువెత్తినవారును. కాలానుగులు—యమునను సరించినవారు—యమునికింకరులు. గునుకన్—మెల్లమెల్లన పాఱిపోఁగా. శ్రీకాముకపారిషదానీకములు—శ్రీవిష్ణుదేవుని పార్శ్వవర్తులయినదూతలసమూహములు. సుదర్శనాదినీరజములతోన్—సుదర్శనచక్రములతోను శంఖములతోను ॥ ౧౦౮ ॥ తెరువునన్—మార్గమునుండి ॥ ౧౦౯ ॥ ఉత్తాల...బువు—ఉత్తాల—ఉన్నతమయిన. ఫణిభుక్—గరుత్మంతునివైన. గరుత్—ఱెక్కలనెడి. తాలవృంత—విసనకఱ్ఱలవలని. అనిల—గాలిచేత. ఆశాంత—అంతటను శమించిన. ఘర్మాంబువు—చెమటనీరుగలది. ప్రత్యగ్ర...ఆతపము—ప్రత్యగ్ర—క్రొత్తదైన. ముక్తాతపత్త్రీభవత్—ముత్యాలగొడుగుగానగుచున్న. శేష—ఆదిశేషునివలన. వారిత—నివారింపఁబడిన. ఆతపము—ఎండగలది. సూత్ర...అమరంబు—సూత్రవతీశ—విష్వక్సేనునియొక్క. దోః—చేతులయందలి. వేత్ర—ప్రేముచేత. దత్త—ఇయ్యఁబడిన. అవకాశ—ఎడముతోడి. అమరంబు—దేవతలుగలది. కటాక్షవిహృతి—కడకంటిచూపులయొక్క విహారము. స్వస్తివాగ్భరముఖరములు—మేలు అనుమాటలయతిశయముచేత మ్రోఁగునవి. తలములు—ప్రదేశములు. అభ్రగము—ఆకాశమునందుఁ బోవునది. తీంద్రన్—తేజస్సుచేత. పుండ్రేక్షుకోదండుతండ్రి—విష్ణువు ॥ ౧౧౦ ॥ హరిన్మణి—పచ్చ. ఉద్రేకించి—అతిశయించి. జోడుకోడెలు—సమానయు

బములకు నన్నుబింబపఙ్క్తు లగుచు । నాల్గుచేతులఁ గాంచననళినమాలి । కలువెడఁదక
న్నులాస్యప్రభలు చెలంగ । సుముఖుఁడను పేరఁ బరమేశుఁ గొలిచి నిలిచి । యున్నవాఁ
డాతఁ డిప్పుడు సోమమునీంద్ర ॥ ౧౧౧ ॥ తే॥ పుండరీకుండు శంఖకర్ణుండు వామ । నుం
డు కుముదాక్షుఁడును విజయుండు జయుఁడు । సర్వనేత్రుండునను పార్శ్వచరులలోన ।
హరికిఁ గుముదుండు మాననీయత వహించు ॥ ౧౧౨ ॥ క॥ అమృతమయమూర్తి బుధ
హిత । విమలవిభోద్భాసిమసృణవిలసనశుభల । క్ష్మమహితవక్షుఁడు విధుఁడట ।
కుముదానందప్రదానకుశలుఁడు గాఁడే ॥ ౧౧౩ ॥ శా॥ ఏవంభూతమహాప్రభావ
నిధిలోకేశుం జితక్లేశు మం । దావిర్భావహసైకమాత్రదళితోద్యద్దైత్యగర్వాంధకా ।
రావేశున్ నరకేసరిన్ గొలిచి నిత్యప్రీతి నున్నారు వా । గ్దేవీవల్లభముఖ్యనిర్జరులు తత్క్షే
త్రాధిరాజంబునన్ ॥ ౧౧౪ ॥ క॥ ఆ నెలవున నర్ధనిశల । వీనులకుం దోఁచు నేచి వి
ధినందన వై । మానికనాయకకృతఘం । టానాదము నృహరి బిగువున నగవుం బోలెన్ ॥
౧౧౫ ॥ క॥ ఆక్షేత్రంబున నృహరికి । దక్షిణదిశ నేవసింతు తత్పరమతి నీ । యక్షు
లతో నీ ప్రమథా । ధ్యక్షులతో నీ నగేశ్వరాత్మజతోడన్ ॥ ౧౧౬ ॥ క॥ మాతృవధము
పితృవధమును భ్రాతృవధము గురువధంబు ప్రకటించియు యో ధాతృసుత యలిగి సుర
పుర । నైరృతఁ డెలివొందు నెట్టి నీచుఁడు నచటన్ ॥ ౧౧౭ ॥ క॥ కావున నరులకుఁ దత్క్షేత్రావా
సము నర్వైహికాముష్మికముల్ । చేవలఁతులగుచుఁ దలకొను । నావుమ నా మృడు
గుటించినారమఁ డనియెన్ ॥ ౧౧౮ ॥ క॥ దేవ భవత్కృప నరమృగ । దేవమహాక్షే
త్రము మహిమ దెలిసితి నస్మ । ద్భావము ప్రమోదమేదుర । భావము గైకొనియెఁ జనియె
భ్రమమర్మతమనన్ ॥ ౧౧౯ ॥ క॥ దైవము తీర్థము క్షేత్రము । నా వాచంయములు
గుహుఁడు నడిగిన మీరల్ । భావించి తెలుపు తత్త్వము । నా వీనులఁ జొనుపుమనుపు ననుఁ

లు. పాండుర=తెల్లని. అనుబింబపఙ్క్తులు=అనుసరించినబింబఫలములవరుసలు ॥ ౧౧౧ ॥ ౧౧౨ ॥
బుధహిత...వక్షుఁడు—బుధ=పెద్దలకు; దేవతలకు. హిత=మేలైన. విమల=నిర్మలమయిన. విభా
=విశేషకాంతిచేత. ఉద్భాసి=ప్రకాశించునట్టి. మసృణ=మెఱుఁగులుదేఱునట్టి. విలసన=ప్ర
కాశముగల. లక్ష్మ=చిహ్నముచేత. మహిత=పూజ్యమయిన. వక్షుఁడు=ఱొమ్ముగలవాఁడు. విధుఁ
డు=చంద్రుఁడు; విష్ణువు. కుముదానందప్రదానకుశలుఁడు=కలువలకు సంతోషము నిచ్చుటయం
దు నేర్పరి; కుముదునికి సంతోషము నిచ్చుటయందు నేర్పరి ॥ ౧౧౩ ॥ ఏవంభూత=ఇటువంటిదైన.
జితక్లేశుక=జయింపఁబడినదుఃఖములుగలవానిని. మందా...వేశుక—మంద=కొంచెముగా.
ఆవిర్భావ=పుట్టుచున్న. హస=నవ్వు. ఏకమాత్ర=ఒకటిచేతనే. దళిత=భేదింపఁబడిన.
ఉద్యత్=నిక్కుచున్న. దైత్య=రాక్షసులయొక్క. గర్వ=అహంకారమనెడి. అంధకార=చీఁకటి
యొక్క. ఆవేశుక=ఒప్పెయుఁగమిగలవానిని. నరకేసరిన్=నరసింహుని ॥ ౧౧౪ ॥ అర్ధనిశలన్
=సగమురాత్రులందు. ఏచి=అతిశయించి. విధినందన=నారదుఁడా. వైమానికనాయక=ఇంద్రు
నిదైన ॥ ౧౧౫ ॥ తత్పరమతిన్=ఆసక్తమయినబుద్ధితో ॥ ౧౧౬ ॥ నైరృతన్=[illegible] ॥
౧౧౭ ॥ చేవలఁతులు=హస్తగతములు. తలఁకొనున్=కలుగును=లభించును. మృడున్=శివుని ॥
౧౧౮ ॥ నరమృగదేవ=నృసింహదేవుని. మేదుర=అతిశయించిన ॥ ౧౧౯ ॥ వాచంయములు=

బురవైరి ॥ ౧౨౦ ॥ తే॥ అనఘ నుడురాజమకుటుఁ డిట్లను నృసింహ । తీర్థమునకు
భిదేళిమ దక్కనందు । సిద్ధమానవవినుతప్రసిద్ధి వెలయు । నాద్యమై ఘర్మవీరామహా
స్రవంతి ॥ ౧౨౧ ॥ తే॥ తీర్థసార్థావతంసము తీర్థపుణ్యభి మ । తార్థదశ్రీలఁ జంద్రభాగా
ఖ్యనందు । నందుఁ దపమాచరించె మునీంద్రుఁ డొండె । నమరతతిలోన రుంద్రభోగాతి
శయము ॥ ౧౨౨ ॥ ఉ॥ తైర్థికు లర్థిఁ గొల్వఁ దగుదానికి యోజనమాత్రభూస్థలిన్ ।
దీర్ఘపదాస్పదంబుఖల దివ్యనుతవ్యవహారయోగ్యమై । స్వార్థసమర్థనక్షమము నైతమ
ముఁ బవిరియించుఁ బాతకా । నర్థము పౌండరీకమనునర్థము దూషితరోషభూషణా ।
౧౨౩ ॥ శా॥ నక్షత్రంబులకున్ క్షపాధిపతికిన్ నాకున్ ద్రియామాచరా । ధ్యక్ష
ద్వేషికి భానుపుత్రికి మరుత్కల్లోలినీవేణికిన్ । బక్షిశ్రేణికిఁ బక్షివల్లభునకున్ భాసి
ల్లుదానన్ సమ । స్తక్షేత్రంబులలోన నూనమగు నేతత్క్షేత్ర మీక్షింపఁగన్ ॥ ౧౨౪ ॥
క॥ ఇదమిత్థమ్మని యేనును । మదిమితి సేయంగనేర మానీశ్వరత । ద్వదితప్రభావ
మోపిన । విధమున వినిపింతు నీకు వినుదృఢబుద్ధిన్ ॥ ౧౨౫ ॥ తే॥ జమునిచెలియలు
నిర్ఝరశైవలినియు । బెరసి మెఱసిన నడుచక్కిఁ బేరుగ్రుచ్చి । ఋషులు తెల్పిన తీర్థము లె
ల్లఁ బౌండ । రీకషోడశకళఁ బోలలేక జడియు ॥ ౧౨౬ ॥ సీ॥ పాతకవ్రాతభూజా
తజాతానలం బాశ్రితాభీష్టపాకావసరము । విషధిరాట్పర్యంకవిహరణస్థానంబు ని
ఖిలపుణ్యక్షేత్రముఖముకురము । నమదస్మదాదినానామరున్నాథంబు వర్ణితాఖిలపు
ణ్యవైజననము । దైత్యభిన్నగరయాత్రావరస్థానంబు వాఙ్మానసామేయవైభవంబు ।
వంకువామదేవవాల్మీకివరతంతు । గర్గగాధిపుత్రగౌతమాత్రి । జహ్నుజామదగ్న్ని
జాబాలిజైమిని । ప్రియకరంబు పౌండరీకమనఘ ॥ ౧౨౭ ॥ మహాస్రగ్ధర॥ కననీగో
డ్రాలు విడ్డన్ గగనకుసుమముల్ గల్గనీ రాయిమాటల్ । వినసీము క్షుండు వెండిన్ విపు
లం బొడమనీ వింటివా పాండురంగా । వనిఁ బౌనఃపున్యజన్యవ్యవహృతిఁ గనవే వంకదు

ముఖలు. మనువు=రక్షింపుము ॥ ౧౨౦ ॥ ఉడురాజమకుటుఁడు=శివుఁడు. భిదేళిమ=ఇతరము
యిన—ఎటువంటిదైన. స్రవంతి=ఏఱు ॥ ౧౨౧ ॥ తీర్థసార్థావతంసము=తీర్థసమూహములలో శ్రేష్ఠ
ము. అభిమతార్థదశ్రీలన్=కోరికలనిచ్చుటయందలి కలుములచేత. అందున్=పొందును. రుంద్ర=
విశేషమయిన ॥ ౧౨౨ ॥ తైర్థికులు=తీర్థయాత్రచేయువారు. సమర్థనక్షమము=తగురీతిని నౌ
వేర్పఁజాలినది. అనర్థము=కీడు. దూషితరోషభూషణా=దూషింపఁబడినకోపముగలవారికి అలంకా
రమైనవాఁడా కోపము నణఁచినవారి నేలువాఁడా ॥ ౧౨౩ ॥ క్షప=రాత్రి. త్రియామాచరాధ్యక్షద్వేషి
కిన్=విష్ణువునకు. భానుపుత్రికిన్=యమునానదికి. మరుత్కల్లోలినీవేణికిన్=గంగాప్రవాహమున
కును. అనూనము=తక్కువ కానిది—ఎచ్చు ॥ ౧౨౪ ॥ ఇదమిత్థమ్=ఇదియిట్లు ॥ ౧౨౫ ॥ శైవలిని
=ఏఱు. బెరసి=కూడి. పేరుగ్రుచ్చి=పేరుచెప్పి. జడియున్=తొలఁగును ॥ ౧౨౬ ॥ భూజాతజా
తానలంబు=కారుచిచ్చు. పాకావసరము=పంటకాలము. విషధిరాట్పర్యంక=సముద్రరాజుపడు
కగాఁగల విష్ణునికి. ముకురము=అద్దము. అస్మదాది=నేను మొదలుగాఁగల. మరున్నాథంబు=దే
వతాప్రభువులుగలది. వైజననము=ప్రసవించుకాలము. దైత్యభిత్=విష్ణునిదైన. వాఙ్మానసామేయ
వైభవంబు=వాక్కుచేతను మనసుచేతను మితియేర్పఱుపరాని విభవముగలది ॥ ౧౨౭ ॥ వెండిన్
=మరల. విపులన్=భూమియందు. పొడమనీ=పుట్టనిమ్ము. పౌనఃపున్యజన్యవ్యవహృతిన్=మరల

ష్పంకశంకల్ । వనరాశిఁ జొచ్చు నేర్లైవడివడియడఁగుఁగా వారిజభూప్రియసూతీ ॥
౧౨౮ ॥ తే ॥ క్షితిఁగురుక్షేత్రముఖమహాక్షేత్రతలము । లందుఁజేయనశ్వరంబగు
చునిగుడు దురితతతిగిట్టినిజశక్తిఁదీనుముగాన। మేటియాక్షేత్ర మొకపరిపాటిగాదు॥
౧౨౯ ॥ క ॥ దానస్నాననిధనవాః । పానాదులఁజేయ నెట్టిఫలములు పెలిచో। నా
నవిసకలముఁజేకుఱు । మానవులకునందునిమిషమాత్రమునందుఁగా ॥ ౧౩౦ ॥ శా ॥ భ
ర్మస్తేయము బ్రహ్మహత్యయు సురాపానంబగమ్యారహః । కర్మంబుల్గృహదాహ
ధేనువధవాక్పారుష్యముల్ మున్నుగా । దుర్మార్గుల్పచరించుదుష్కృతతతుల్ దూ
లుగా మృగేంద్రధ్వనిఁగా । మార్మోముల్ వడులేటిమూఁకలనఁదన్నామంబువాక్రుచ్చి
నగా ॥ ౧౩౧ ॥ సీ ॥ ఉరసిజాదృతవీణసరసిజాసనురాణిపూర్వకోటిగమహాద్భుత
చరిత్ర । గజవైరివాహదుర్గాదేవిపశ్చిమకోటిగలస్తకక్రోడసీమ । భువననాయకిగఁ
గఁబొగడొందియోజనార్ధమువిస్తృతియుఁదదర్ధంబునిడుపు। గలిగినక్షేత్రకార్ముకం
బుధరించి జగదేకధన్వి శ్రీశార్ఙ్గపాణి । తీర్థశరములుదొడివియుదీర్ణకలుష । విషమల
క్ష్యపరంపరల్ విఱుగనేయఁ । గాసనదియశరణ్యమైదీనువిుగులు । నైహికాముష్మి
కాకాంక్షులగునరులకు ॥ ౧౩౨ ॥ తే ॥ ఆత్మనామవసచ్చతురక్షరముల । యంచుఁబు
రుషార్థములునాల్గుననఁగిపెనఁగి । తలలుముదిరినమరితదంతావళములఁ । బౌండరీకం
బుహరిలీలఁజెండ్లైచు ॥ ౧౩౩ ॥ శా ॥ ఆక్షేత్రంబుననుండునట్టినడుమన్ యక్షాక్ష
కేళీరతుం । డక్షోభ్యుం డజరుం డనాదినిధనుండక్షామరక్షామయుం । డీక్షామా
త్రకృతాఖిలుండు నవశక్తీశుండు కృష్ణుండు ప్ర । త్యక్షుండై యనుడుఁగా మరున్ముని

మరలఁబుట్టుటయనువ్యవహారముచేత. కనవు=పొందవు. ఏవంకన్=ఏకట్టును. దుష్పంకశంకలు=చెడ్డపాపములనెడి సందేహములు. వడివడి=వేగముచెడి. వారిజభూప్రియసూతీ=బ్రహ్మకుమారుఁడా ॥ ౧౨౮ ॥ అనశ్వరంబు=నశింపని స్వభావముగలది. నిగుడు=అతిశయించు. పరిపాటి=పర్యాయము ॥ ౧౨౯ ॥ నిధనవాఃపానాదులన్=చచ్చుట నీళ్లుత్రాగుట మొదలగువానిచేతను =కలుగునో ॥ ౧౩౦ ॥ భర్మస్తేయము=బంగారు దొంగిలించుట. అగమ్యారహఃకర్మంబు=పొందరానిదానితోఁగలయుట. గృహదాహ=ఇల్లుకాల్చుట. పచరించు=జరపు=చేయు. దూలున్=నశించును. లేటిమూఁకలు=జింకలగుంపులు ॥ ౧౩౧ ॥ ఉరసిజాదృతవీణ=స్తనములచేత ఆదరింపఁబడిన వీణగలది. కోటిగ=కొనయందు పొందినది. లస్తకక్రోడసీమన్=వింటినడుమైన లోపలిప్రదేశమునందు. కార్ముకంబు=విల్లు. ధన్వి=విలుకాఁడు. శరములు=జలములనెడి బాణములు. తొడివి=తొడిగి—సంధించి. ఉదీర్ణ=గొప్పవైన. విషమ=సమముకాని. లక్ష్యపరంపరలు=గుఱులబారులను. దీను=బాగు=మనోజ్ఞత. ఆకాంక్షులు=కోరువారు ॥ ౧౩౨ ॥ వసల్=ఉన్న. అనఁగిపెనఁగి=కలసిమెలసియుండి. దురిత=పాపములనెడి. హరిలీలన్=సింహమువిధమున. చెండి=నఱకి ॥ ౧౩౩ ॥ అక్షకేళీరతుండు=జూదమునందాసక్తుఁడు. అక్షోభ్యుండు=కలపరానివాఁడు. అజరుఁడు=ముదిమిలేనివాఁడు. అనాదినిధనుండు=పుట్టుచావులులేనివాఁడు. అక్షామ=కఱవులేని. వీక్షామాత్రకృతాఖిలుండు=చూపుమాత్రముచేతనే చేయఁబడినసమస్తమునుగలవాఁడు. ఎల్లలోకములనుచూపుచేతనే కలుగఁజేయువాఁడు. నవశక్తి+ఈశుండు=తొమ్మండ్రుశక్తులకుఁ బ్రభువు. మరున్ముని=దేవము

యుమాప్రాణేశుతోనిట్లనుఁగా ॥ ౧౩౪ ॥ క ॥ అద్భుతమయ్యెడునిఖిలజ । గద్భరితుఁడు
యోగిహృదయగమ్యుండచ్చో । సద్భవమొందుటకీకథ। సద్భద్రానాడువుసుప్రసన్న
తనునుడుఁగా ॥ ౧౩౫ ॥ ఉ ॥ ఆపురవైరిపల్కుఁగలహాశిఁగుశేశయపాత్రవిస్మయుఁగా ।
ద్వాపరముజ్జగిల్లుతఱిదాంతుఁడుశాంతుఁడుహృద్విపక్షశి । క్షాపటుశక్తివిష్ణుపదసం
భృతభక్తియునై జనించెని। ప్పాపుఁడుపుండరీకుఁడనుబ్రాహ్మణుఁడొక్కరుఁడక్కజం
బుగఁగా ॥ ౧౩౬ ॥ సీ ॥ పాతకంబులపంచబంగాళముగఁజేయఁ గనుఁగొన్నమాత్రమో
క్షంబునొసఁగు । ముమ్మణ్ణుప్రకారంబునకునల్మణ్ణుపంపకనిదియనఁదగుఁ బ్రకటమ
హిమ।బిందుసరఃప్రతిబింబమైపర్విస్వర్గద్వారముఁనకంటెఁగరము మేటి। యగుఁజంద్ర
భాగమహాప్రవాహిణీతటంబునఁజూతఖర్జూరపనసజంబు । కాంచనయుతంబునృత్య
చ్ఛిఖండికూజ। దిష్టపరపుష్టగాయదళీంద్రజుష్ట। మలసకల్హారపవనసమగ్రదళము। నై
నయాశ్రమమమరించియందునతఁడు ॥ ౧౩౭ ॥ సీ ॥ నిండుమనంబుననుండునారా
యణుం డెఱిఁగించెనో నీటవఱలునునికి । నొసలిఁగోపలిచక్కి నెసఁగుచంద్రుఁడుదిద్దె
నోమింటవ్రేలెడుదీమసంబు । మూలాలవాలస్థలీలేలిహానంబుగొలిపెనో పవనంబు
గ్రోలునేర్పు । కమలంబులిరుమూడుగఱపెనో సూర్యావలోకనంబునకాత్మలోఁగ
నిధృతి । యనఁగదత్తత్క్రియలయందునలఁతలేక । భూరికైవల్యసామ్రాజ్యభోగ
కాంక్ష । బాఢనిష్ఠానుకక్తిఁదపంబొనర్చు । కుదిసిముల్లోకములునుగగ్గోలుపడఁగ ॥
౧౩౮ ॥ తే ॥ భక్తిసంయుక్తియనుపోఁతపాలనొయ్యఁ। జెట్టుకట్టుచుమునిశాఖినిట్టచూ
ప । నిజమనోమార్గసంవసన్నీలవర్ణ । కైతవంబునలోఁజేగగలయనూరె ॥ ౧౩౯ ॥
తే ॥ పుండరీకాఖ్యుఁడగుటనోపుండరీక । నేత్రభృంగంబుతనలోననెలవుకొనఁగ।
క్షితిసురేంద్రుండుతపముల్లుచేయుచున్న । కాలముననేగెధరవిష్ణుఁ గనుగొనంగ ॥

ని=నారదుఁడు ॥ ౧౩౪ ॥ హృదయగమ్యుండు=మనస్సులందుఁబొందఁదగినవాఁడు. సద్భద్రా=మంచిమేలుగలవాఁడా ॥ ౧౩౫ ॥ కలహాశిన్=నారదునిగూర్చి. కుశేశయపాత్ర=తామరపుమనుమఁడా. ఉజ్జగిల్లుతఱిన్=తొలఁగునట్టిసమయమునందు—ముగియునప్పుడు. హృద్విపక్షశిక్షాపటుశక్తి=తనలోనిశత్రువులగు కామక్రోధాదులను శిక్షించుట (అణఁచుట) యందుదృఢమయినశక్తిగలవాఁడు. సంభృతభక్తి=పూర్ణమయినభక్తిగలవాఁడు. అక్కజంబుగన్=ఆశ్చర్యముగా ॥ ౧౩౬ ॥ పంచబంగాళముగన్=శూన్యముగా. ముమ్మణ్ణు=మూఁడంతలు. నృత్యచ్ఛిఖండి=ఆడుచున్ననెమళ్లుగలది. కూజదిష్టపరపుష్టగాయదళీంద్రజుష్టము=కూయుచున్నయిష్టములైనకోవెలలచేతను. పాడుచున్నగండుతుమ్మెదలచేతను సేవింపఁబడినది. అలసకల్హారపవనసమగ్రదళము=మెల్లనిసౌగంధికములమీఁదిగాలిచేత వంగిన మీఁది ఆకులుగలది ॥ ౧౩౭ ॥ వఱలు=ఉండు. చక్కిన్=ప్రదేశమునందు. దిద్దెనో=నేర్పెనో. దీమసంబు=ఉపాయము. మూలాలవాలస్థలీలేలిహానంబు=వేళ్లతోడిపాదునందుండెడిపాము. కొలిపెనో=సరిపఱిచెనో—బోధించెనో. క్రోలు=త్రాగు. ఇరుమూఁడు=ఆరు. లోఁగని=తగ్గని. బాఢ=దృఢమయిన. కుదిసి=అణఁగి. గగ్గోలుపడఁగన్=కలఁతనొందఁగా ॥ ౧౩౮ ॥ ఒయ్యన్=తిన్నఁగా. చెట్టుకట్టుచున్=చెట్టుగా నేర్పడుచు. మునిశాఖి=మునియనెడి వృక్షము. నిట్ట=నిక్కును. సంవసత్=ఉన్న. నీలవర్ణకైతవంబునన్=విష్ణువనెడిమిషచేత. చేగ=చేవ ॥ ౧౩౯ ॥ నెలవుకొనఁగన్=ఉనికిచేయఁగా. ధర=భూమి ॥ ౧౪౦ ॥ అలఁత

౧౪౦ ॥ తే ॥ డెందమునఁ బుట్టునలఁతె ముకుందు వలనఁ । దీర్పనూహించి చను మహీదేవికొసఁగె । కలశపాథోనిధానంబు గన్నుఁగవల । తెలివి బలితంపు నమృతవర్తియును బోలె ॥ ౧౪౧ ॥ సీ ॥ నీరజోదరయోగనిద్రావరణసీమ చతురంబు సితసామజప్రభునకు । పానలుబ్ధాబ్దప్రపాకల్పనము సూతికాని కేతనము పుష్కరసదనకుఁ । గామధుక్సందానసీమధ్యదేశంబు రసవతి దేవతావిసరమునకు । గోత్రభిల్లోకచకోరదృగ్గోత్రంబు మందురాస్థానమమర్త్యహారికి । కాయమానంబు బలిగృహాంగణవసుధకు । సకలవాహినులకు జనాంతికపదంబు । సారలోహారరము భూధ్రవైరి బద్ధ । బుద్ధిఁ జొరఁబొంచి యున్న దంభోళికబ్ధి ॥ ౧౪౨ ॥ చ ॥ అనితపిశాచభర్త త్రిపురాంతకుఁ డొందిన రాజశేఖర । త్వముఁ బెనుగొల్లఁ డచ్యుతుఁడు దాలుచు శ్రీపతిభావముఁ గామరు । తక్కిన మనులు కూటిపేదలటు గాక సదాయమృతాన్నభోజులౌ । క్రమము సుధాబ్ధిపుణ్యమునఁ గల్గినవంచు నుతించు లోకముల్ ॥ ౧౪౩ ॥ ఉ ॥ ధేనుగజాశ్వరత్నసుదతీప్రముఖాఖిలవస్తుకోటినై । మానికభర్తమున్గొని యుమచ్చరమారఁ బయోధిలోఁ దగై । కొన నెసకొల్పెనో బలు మొగుళ్ల విప్లుష్టకరీషపిండరే । ఖానిభవృత్తి నత్తెఱఁగు గాకల నీరవిద్రావ నేటికిన్ ॥ ౧౪౪ ॥ శా ॥ అంతర్మగ్నదిగంతదంతికటనిర్యద్దానధారాఝరా । క్రాంతంబుల్ నిజవేగభగ్నవపురుగ్రగ్రాహముల్ మేఘఘో । షాంతేవాసివిశంకటధ్వనులు నాగావాసగాహుల్ పయః । స్సంతానంబులు గ్రాలు పాలకడలిన్ జాగ్రత్ప్రచారంబులై ॥ ౧౪౫ ॥ శా ॥ మాణిక్యంబులు మున్ను గాని గుహభ్రామ్యద్భంగసత్వంబులన్ । క్షీణశ్రీ గెరలన్ జలద్వీపకరచ్ఛిన్నప్రవాళద్రుమ । శ్రేణిం గర్వము డిగ్గి యౌర్వదవసంశీ

—శ్రవము. పాథోనిధానంబు — సముద్రము. తెలివి— కేటఁదనము నైది ॥ ౧౪౧ ॥ చతురంబు— ఏనుఁగులుండుశాల. సితసామజప్రభునకున్— ఐరావతమునకు. పానలుబ్ధాబ్దప్రపాకల్పనము— త్రాగనిచ్చగల మేఘములకుఁ జలివందిరిగాఁ జేయుట. సూతికాని కేతనము— పురిటిల్లు. పుష్కరసదనకున్—లక్ష్మీదేవికి. కామధుక్సందానసీ—కామధేనువుయొక్క దామెనత్రాటిదైన. రసవతి—రసముగలది. గోత్రభిల్లోకచకోరదృగ్గోత్రంబు— గోత్రభిల్లోక — ఇంద్రలోకమునందలి. చకోరదృక్—స్త్రీలయొక్క. గోత్రంబు—వంశము—జన్మస్థానము. మందురాస్థానము—లాయము. అమర్త్యహారికిన్—ఉచ్చైశ్శ్రవమునకు. కాయమానంబు—పందిరి. జనాంతికపదంబు—రచ్చపట్టు. సారలోహారరము—దృఢమయిన యినుపతలుపు. భూధ్రవైరి—ఇంద్రుఁడు. దంభోళికిన్—వజ్రాయుధమునకు ॥ ౧౪౨ ॥ ౧౪౩ ॥ వైమానికభర్త—దేవేంద్రుఁడు. మచ్చరము—పగ. ఎసకొల్పెనో— ప్రేరేపించెనో. మొగుళ్లన్—మేఘములను. విప్లుష్టకరీషపిండరేఖానిభవృత్తిన్—మిక్కిలి కాల్పఁబడిన యెండుపేడముద్దవిధమును బోలిన వ్యాపారముతో ॥ ౧౪౪ ॥ అంతర్మగ్న—లోపలమునిఁగిన. కట— చెక్కిళ్లనుండి. నిర్యత్—కాఱుచున్న. ఝర—సెలయేళ్లచేత. ఆక్రాంతంబులు— ఆక్రమింపఁబడినవి. భగ్నవపురుగ్రగ్రాహములు — చెడిన దేహములుగల భయంకరములయిన గ్రాహతిమింగలమత్స్యములుగలవి. నాగావాసగాహులు — పాతాళమునందుమునిఁగినవి. పయస్సంతానంబులు— జలచరముల సమూహములు. జాగ్రత్ప్రచారంబులు—ఎచ్చరికతోడి సంచారములుగలవి ॥ ౧౪౫ ॥ భ్రామ్యత్—చలించుచున్న. భంగసత్వంబులు—అలలలోని ప్రాణులు. కెరలన్—రేఁగఁగా. జలద్వీప—నీరేనుఁగులయొక్క. ఔర్వదవ— బడబాగ్నియనెడి కార్చిచ్చుచేత. సంశీర్ణంబులు—మిక్కిలిచెడి

ర్ణంబులై కానన । క్షోణుల్ వోలె దలిర్చు నిచ్చలు సుధాకూపారపారస్థలుల్ ॥ ౧౪౬ ॥ క ॥ తరుణప్రవాళశోణో । దరతలమై శంఖచక్రధరమై వరపు । ష్కరపుష్కలమై హారికర । సరసీరుహామనఁ గలశజలనిధి చెలఁగున్ ॥ ౧౪౭ ॥ తే ॥ నూత్నవీచుల సముపోఢరత్నపుష్ప । నికరనిబిరీసముగ నీరు నించి తెచ్చి । యబ్ధి వేలాసమాభ్యాగతాతురోర్వా । లార్థులకు నర్థిఁ బాదార్ఘ్యమాచరించు ॥ ౧౪౮ ॥ తే ॥ వార్ధి నావర్తగర్త ప్రవర్తులగుచు । నుదరరత్నాంశువులు గ్రమ్ము త్రిదశులమర । తరులు నాకంగఁ దన్మూలతలములమృత । సేకమున వెండి చిగిరించు చిగురులనఁగ ॥ ౧౪౯ ॥ వ ॥ ఇట్లగణితగుణాభిరామంబగు నమ్మీనధామంబు సంగ్రామాభీరుండగు శూరుండునుంబోలె బెనువాలుగంటులం గనుపట్టి కుశలభటవిముక్తంబగు విశిఖంబునుంబోలె నెల్లకందువలను మీఱి పాటలస్ఫురితంబై జరఠవిలోచనంబునుంబోలె నీరుపాపలం బొదువుట గలిగి పేదవడిన పుడమివేలుపుంబోలె బలియింటివాకిట నడంగి వీరభద్రగదావిదారితంబగు పూషారుక్కవదనగహ్వరంబునుం బోలెఁ బలువరుసబిగి దెరల నొరలి మతంగకులకన్యకయుంబోలెఁ బలుకందగు నిలుకడ దాల్చి విభావరీవిరామసమయంబునుంబోలె వెల్లదీవియల మించుటకు గుఱియై మఱియు నొక్కొక్కచోటఁ గుముదోదర విశదంబులు నొక్కొక్కయెడ నీలోత్పలమాలికామేచకంబులు నొక్కొక్కకడ శుకచంచూపుటపాటలంబులు నొక్కొక్కచక్కి శుక్తిశబరోదరంబులు నరుణోపల పట్టంబులం బొట్టవెంచుచు నిట్టలంబుగ మిట్టించు వేలానిలసముద్భూతనూతనశీకరనికరంబులవలన నలినభవాండంబునకుఁ గర్పూరకరండభావంబును తెప్పించుచు నుత్తాల కాలస్కం

నవి. దలిర్చున్—చిగిరించును. నిచ్చలు—ఎల్లప్పుడు. పారస్థలులు—గట్టుప్రదేశములు ॥ ౧౪౬ ॥ శోణోదరస్థై—ఎఱ్ఱని లోపలిభాగముగలదై. వరపుష్కరపుష్కలమై — మంచిజలముచేత సమృద్ధమై. కలశజలనిధి—పాలసముద్రము. చెలఁగున్—ప్రకాశించును ॥ ౧౪౭ ॥ నూత్నవీచులన్—క్రొత్తలయిన యలలయందు. సముపోఢరత్న—మంచిపండుపోఁకవంటిరత్నములనెడి. నిబిరీసము—నిండినది. ఆతుర—శ్రమనొందిన ॥ ౧౪౮ ॥ ఆవర్తగర్త— సుళ్లనెడి బొక్కలయందు. అంశువులు—పొఱుఁగులు. అమృతసేకమునన్—అమృతముతో తడుపుటచేత ॥ ౧౪౯ ॥ మీనధామంబు—సముద్రము. అభీరుండు—భయపడనివాఁడు. వాలుఁగంటులన్—కత్తిగాయములచేత; చేఁపలసంబంధములచేత. కుశల—సమర్థుఁడైన. విశిఖంబు—బాణము. కందువలన్— జాడలచేతను; సంకేతస్థలములచేతను. పాటలస్ఫురితంబు—పండఁబాఱుటను తోఁపించునది. జరఠ— ముసలివాని. నీరుపాపలం బొదువుట —నీటిమనుష్యులను పొందుపుట; జలము కంటిపాపలపైకమ్ముట. బలి—బలవంతుఁడు; బలిచక్రవర్తి. పలువరుసబిగి దెరలన్—పల్లవరుస బిగువు వదలఁగా; అనేకములైన వరుసలుగల బిగువుతోడి యలలచేత. ఒరలి—ధ్వనించి. పలుకన్—నిందింప; చెప్ప. విభావరీ—రాత్రి. వెల్లదీవియలమించుటకున్—తెల్లఁబాఱిన దీపములచేత మించుటకు; శ్వేతద్వీపమును అతిక్రమింపఁజేయుటకు. విశదంబులు—తెలుపులు. మేచకంబులు—చామనిచాయలు. పాటలంబులు—ఇంచుకయెఱుపులు. చక్కిన్—చోటు. శబరోదరంబులు—చేఁపకడుపులు; నీటిలోపలిభాగములు. ఇట్టలంబుగన్—అధికముగ. మిట్టించు—మీఁదికెగయు. కరండభావంబు—భరణివిధమును. ఉత్తాల...స్కంధంబులు—పొడవైనచీఁకటిగ్రమ్మునియాకులమం

ధపలాశకులాసితద్యుతిమాలం కషంబులగు బాలశైవాలవల్లీమతల్లికలనల్లి బిల్లిగొ
నునుల్లోలప్రవాళశాఖాశిఖలవలననుదవాసక్లేశంబుననుద్ఘుకుడిచి వెలుపటికిం బుటమె
గయుచు నుద్దామధూమధోరణీవ్యాజంబునం దలలువీడ నీడాడం బొడచూపు నిబిడ
బడబానలకీలాకలాపంబుల శంకనంకురితంబు సేయుచు సలిలకరటిచటులతరరదనశి
ఖరవిఘటితగర్భగిరిగైరికసంక్రమణారుణంబులగు మృదుసముదితతరంగకిశోరంబుల
చేత పిహితావకాశంబై లక్ష్మీనారాయణశరీరారూఢవిసృమరఘుసృణరజోరంజి
తంబును తదీయవిలుంఠనావిర్భూతవ్రీడాపీడనంబునగు తలిమతలంబు విలసనంబు వశీక
రించుచు సాత్త్వికక్రియ విధువిజృంభణముదితంబును పంటకారుపగిది ప్రసన్నశరీరం
బును సత్యలోకంబునాకృతిం గమలభూయిష్ఠంబును విలాసినీకరంబుకరణి వివిధమణి
కిరణపుంజరంజితోర్మికంబును పరబ్రహ్మంబువిధంబున నహార్యపదంబునై యొదవు
నారవకడలి పుడమిముద్దియకుం దద్దయుం బ్రియంబు వుట్టించెనిత్తెఱంగున॥ ౧౫౦ ॥

ఉ ॥ ఎన్నంగనింత రత్నచయమింత గభీరిమయింత వానసం । పన్నతయింత శుద్ధియని
బ్రహ్మయునోరు మెదల్ప లేనియ । త్యున్నతిగన్న పెన్నడలి నుత్థితమై వెలిదీవిచెన్నగున్ ।
వెన్నెలమేటిలోనఁ బ్రభవించిన కప్రపుఁగొండకైవడిన్ ॥ ౧౫౧ ॥ శా ॥ ధూతాతం
కమపేతపంకము బుధస్తుత్యంబు నిత్యంబు వి । ఖ్యాతంబాతపశీతవాత సహసాం
ద్రానందయోగీంద్రసం । కేతం బాతతభూతి భూతిలకలక్ష్మీకారి తోరంబునై ।

చినల్లనికాంతిచేతగట్టునొరయుచున్నది. బాలశైవాలవల్లీమతల్లికలన్ = ప్రశస్తములైన లేఁతపాఁచితీఁగలతో. అల్లి బిల్లిగొను = పెనఁగొను. ఉల్లోలప్రవాళశాఖాశిఖలవలనన్ = పెద్దయలలలోని పగడపుఁదీఁగలకొనలవలన. ఉదవాసక్లేశంబునన్ = నీళ్లయందుండుటవలని శ్రమచేత. ఉద్ఘుకుడిచి = ఊపిరిత్రిప్పలేక శ్రమపడి. పుటమెగయుచున్ = దాఁటుచు. ధోరణీ = వరుస. ఈడాడన్ = ఇక్కడనక్కడ. అంకురితము = మొలచినది. సలిలకరటి = నీరేనుఁగులయొక్క. చటులతర = మిక్కిలివాఁడులైన. రదనశిఖర = దంతముల కొనలచేత. విఘటిత = భేదింపఁబడిన. సంక్రమణ = చేరికచేత. మృదు = తిన్నని. సముదిత = పుట్టిన. తరంగకిశోరంబులచేతన్ = చిన్నయలలచేత. పిహిత = కప్పఁబడిన. ఆరూఢ = ఎక్కిన—పూయఁబడిన. విసృమరఘుసృణరజోరంజితంబు = ప్రసరించునట్టి కుంకుమపువ్వురేణువులచేత ఎఱ్ఱనైనది. విలుంఠనావిర్భూత = పొరలికవలనఁ బుట్టిన. తలిమతలంబు = పఱుపుమీఁదిచోటు. వశీకరించు = వశముచేయు. విధు = చంద్రునియొక్క; విష్ణువుయొక్క. విజృంభణముదితంబు = విజృంభణముచేత సంతోషించునది. పంటకారు = శరత్కాలము. ప్రసన్నశరీరము = తేటపాఱిన దేహముగలది. కమలభూయిష్ఠంబు = బ్రహ్మకుఁ బ్రియమయినది; కమలములచేత అతిశయించినది. కిరణ = కాంతులచేత. ఊర్మికము = ఉంగరములుగలది; అలలుగలది. అహార్యపదంబు = అచల స్థానముగలది; కొండలకు స్థానమయినది ॥ ౧౫౦ ॥ గభీరిమ = గాంభీర్యము. శుద్ధి = పరిశుద్ధత. పెన్నడలిన్ = పెద్దసముద్రమునందు. ఉత్థితము = మీఁదికి లేచినది. కప్రము = కర్పూరము ॥ ౧౫౧ ॥ ధూతాతంకము = తొలఁగింపఁబడిన భయముగలది. అపేతపంకము = పోయిన పాపములుగలది. సహ = సహించునట్టి. సాంద్ర = అధికమైన. సంకేతంబు = గుఱుతుగలది. ఆతతభూతి = విశేషసంపదగలది. భూతిలకలక్ష్మీకారి = భూమికి బొట్టుకలిమిని జేయునది. తోరంబు = గొప్పది. దీపితంబు = ప్రకాశించునది. జగత్సేవ్యైకభవ్యోన్నతిన్ = లోకములచేత సేవింపఁదగిన

శ్వేతద్వీపము దీపితంబగు జగత్సేవ్యైకభవ్యోన్నతిన్ ॥ ౧౫౨ ॥ ఆ॥ వణఁకుగుబ్బ
లికని వైడూర్యశృంగంబు మొలచినట్లు మిన్నుమోచియున్న । తెల్లదీవియందు దీపిం
చు వైకుంఠ । పురము కనకవప్రపరివృతంబు ॥ ౧౫౩ ॥ ఉ ॥ సారసువర్ణనీరమయ
సాలవిశాలము నీలవర్ణసం । చారచమత్క్రియా చరణశాలియు నైపురిచెన్నగున్
మహా । మేరువు కౌఁగిటం బొలుపు మీఱిమెఱుంగులకూటసంచర । ద్వారణరా
జమై సొబగు దాల్చిన రోహణశైలమో యనన్ ॥ ౧౫౪ ॥ సీ ॥ త్రైవిక్రమాంఘ్రి
ముఖాతవిలిపీడిన పద్మజాండఖండము లీలనలరుఁ గోట । పలుమాఱు గమతాధిపతి పూని
డించుమందరముల భాతిసౌధములు వెలయు । నిజవిహారార్థంబు నృహరిద్యుహరిచేయు
వసతులో యనఁ గేళివనము లెసఁగు । శాంబరీమత్స్యసంచారోచితాపరశరధులక్రియ
పద్మసరసులమరు । నఖిలభువనాంతరాళపురాధిదేవ । తావితానంబు తత్సేవకై
చరించు । సరణిఁ జూపట్టు దురుశరత్సమయపూర్ణ । రాజవదనలు వైకుంఠరాజధానిఁ॥
౧౫౫ ॥ సీ ॥ జలధివీచీవాత్యఁ జలిదాఁకెఁ గాయని యక్కునఁ దండయలమి చల
మి । పాత్రమట్టియాకొత్తిరాయిడిఁ బొందెఁ గా యనిసన్నపొత్తులను నిచియునిచి । వా
పోయి వాపోయి వసివాడియాకటఁ బెగడెఁ గాయనియుగ్గు వెట్టి పెట్టి । పెనుజీఁకటు
లుగ్రమ్ము పెన్ బైటవసియించి వెఱచెఁ గా యని ఫుల్లవిఱిచివిఱిచి । మంచిలక్షణముల
ఫుట్టు సచ్చవాఁడు । నేత్రములు విప్పనట్టియా నేత్రుఁగందు । వఱల నేతెంచె నెవ్వారి
వాఁడొ యనుచు । విలయహారిఁ దెచ్చి పెనుతురవ్వేటిసతులు ॥ ౧౫౬ ॥ వ ॥ మఱియు
నప్పురంబు పలు దెరలు తిరిగివచ్చుట నాఖేటస్థలంబును నర్తనప్రదేశంబునుం బోలె
లెస్సవారిం గలిగి గజగ్రహణసంవిధానంబును, సుజనునింబోలె పెక్కుపట్టులం గనుపట్టి
కురువిందమందిరంబును, కశ్యపమునీశ్వరుంబోలె హరికి గిరిగుహాయును మాధవునకును
పవనవిశేషంబును, చక్రికి శ్రీఖండతరుకోటరంబును నైయడరం బుడమినిడువాలు గంటి

ముఖ్యమును మేలైనదియునగు గౌరవముచేత ॥ ౧౫౨ ॥ వణఁకుగుబ్బలికిన్ = హిమవత్పర్వతమునకు. మోచి = అంటి. కనకవప్రపరివృతంబు = బంగారు కోటచేతఁజుట్టఁబడినది ॥ ౧౫౩ ॥ సాల = ప్రాకారముచేత. నీలవర్ణ = విష్ణుదేవుని. కూట = శిఖరములందు. సొబగు = అందము. రోహణశైలము = రత్నపర్వతము ॥ ౧౫౪ ॥ త్రైవిక్రమ = త్రివిక్రమదేవునిదైన. లీలన్ = విధమున. భాతిన్ = విధమున. వసతులు = ఉనికిటావులు. శాంబరీమత్స్య = మాయచేఁపకు—విష్ణు అవతారమయిన చేఁపకు. శరధులక్రియన్ = సముద్రములవలె. పద్మసరసులు = తామరకొలఁకులు. శరత్సమయపూర్ణరాజవదనలు = శరత్కాలపునిండుచంద్రునిఁబోలిన మొగములుగలవారు—స్త్రీలు ॥ ౧౫౫ ॥ వీచీవాత్యన్ = అలలమీఁది సుడిగాలిచేత. అక్కునన్ = ఱొమ్మునందు. అలమి = చేర్చి. రాయిడి = ఒరపిడి. పొత్తులన్ = పొత్తిగుడ్డలమీఁద. వాపోయి = ఏడ్చి. వసివాడి = మిక్కిలివాఁడి. ఫుల్లవిఱిచి = పుల్లలు విఱిచిమంత్రించి. నేత్రుఁగందు = నేత్రువుద్దవంటి లేఁతబిడ్డ ॥ ౧౫౬ ॥ తెర = తెరచీర; మృగములనుపట్టెడి సాధనవిశేషము. ఆఖేటస్థలంబు = వేఁటాడుచోటు. నర్తన = ఆటాడునట్టి. లెస్స [illegible]న్ = మంచిపల్లమును; మంచిజలమును. సంవిధానంబు = కబళము; మంచియాజ్ఞగలది. పట్టులన్ = చోట్లయందు. హరి = సింహము; విష్ణువు. మాధవుఁడు = వసంతుఁడు; విష్ణువు. చక్రి = పాము; విష్ణువు. శ్రీఖండతరువు = గంధపుమ్రాను. కోటరము = తొఱ్ఱ. నిడు[illegible]లుగంటి = సముపు

తడవు మెచ్చుచుం జొచ్చి వియచ్చరసంబాధబంధురంబు నిసర్గశృంగారతరంగితంబు నగు రాజమార్గంబునం జని చనుముందట నేత్రసన్నిహితజగత్త్రియంబునుం బోలె బహువిధజనాకీర్ణంబై యుదీర్ణవైభవంబున వర్ణింపం దగి బృందారకద్విరదంబు చందంబున వలభిదారూఢోపరిభాగంబును జాంగలక్షేత్రంబు వైచిత్రి యవనికామహితంబును నాటకసంధానంబు కైవడి శుద్ధమిశ్ర విష్కంభసంభృతంబును దధీచి శరీరంబు కరణి సురభిగోముఖావిద్ధంబునై యొప్పు గూఢపదతల్పు దివ్యభవనంబు దఱిసి విరసజనహృదయంబులం దందఁగులువడని బ్రహ్మవిద్యయుం బోలె నజిహ్వప్రకారంబున సప్తకక్ష్యాంతరంబు లతిక్రమించి ముందట ॥ ౧౫౭ ॥ సీ॥ నవసుధా పరిఖాంబునివహంబు బ్బెడుచోట మెఱుఁగుఁబుత్తడికోట మించుచోట। నిగిడి యీఁగుల కెంపు నెలకట్టుగలచోటఁ గల్వకావిరి కారుక్రమ్ముచోట। నలరు ముమ్మొనలకట్టావులూరెడుచోటఁ గెలఁకుల కోలఁకులు దోలఁకుచోట। గంధర్వగాంధర్వగంధ మింపగుచోట గరుడకేతనములు గ్రాలుచోటఁ। బరమయోగివరేణ్యనిర్భరసమాధి। సౌఖ్యసంపదనిరపాయసంప్రదాయ। సిద్ధి దులకించుచోటన శేషభువన। వివిధధర్మంబు లావిర్భవించుచోట ॥ ౧౫౮ ॥ క॥ బహుయోజనవిస్తీర్ణము। బహునారీజనయుతంబు బహువిధమహిమా। వహము నగు నొక్కకేళీ। గృహమున నానందకోరకితమానసుఁడై ॥ ౧౫౯ ॥ మ॥ కలదోఃకంకణఝంకృతంబుల మరుత్కన్యల్ సుధాబిందుపిచ్ఛిలనీహారమయూఖబింబసదృశస్విన్నాననశ్రేణిప। త్తిలనొయ్యొయ్యన నూఁపనూఁగు ఫణభృత్ప్రేంఖోళికల్ చచ్చిని। ట్టలవుం జన్గవఁ బోలు మున్నొరగు ముండాచేసి యుల్లాసినై ॥ ౧౬౦ ॥ క॥ దీపించువానిఁ

సుమనోజ్ఞములైన కన్నులుగలది— స్త్రీ. వియచ్చరసంబాధబంధురంబు= దేవతలచే ఇఱుకటమై యొప్పినది. నిసర్గ= స్వభావముచేఁగలిగిన. ఉదీర్ణ= మిక్కుటమైన. ద్విరదంబు= ఏనుఁగు. వలభిదారూఢోపరిభాగంబు= ఇంద్రుఁడెక్కినమీఁదిభాగముగలది; ముంజూరు పట్టెమీఁదఫాందినమీఁదిభాగముగలది. జాంగలక్షేత్రంబు వైచిత్రిన్ = మెట్టపొలము విధమున. యవనికామహితంబు= ఓమముచేత పూజ్యముయినది; తెరచీరచేత బొడ్డది. విష్కంభసంభృతంబు= విష్కంభము నెడియంగముచేత చక్కఁగాధరింపఁబడినది; గడెద్రూనిచేఁజక్కఁగాధరింపఁబడినది. సురభిగోముఖావిద్ధంబు= మనోజ్ఞమయిన వజ్రాయుధవు మొనచేతొలుపఁబడినది; మంచివాసన ద్రవ్యములచే అలుకఁబడినది. గూఢపదతల్పు= శేషశాయియైన విష్ణునియొక్క. తఱిసి= సమీపించి. అజిహ్వప్రకారంబున్= నాలుక లేనిదానివలె; కప్పవిధమున. సప్తకక్ష్యాంతరంబులు= ఏడుతొట్టికట్లు ॥ ౧౫౭ ॥ నవసుధా= క్రొత్తయమృతవు. పరిఖాంబునివహము= అగడ్తనీటిసమూహము. పుత్తడి= బంగారు. ఈఁగుల కెంపు= చింతామణి. నెలకట్టు= బొతికట్టడపు నేల. కావిరి= నలుపు. కట్టావులు= మిక్కిలి శ్వాసములు. తోలఁకు= తొనుకు. గాంధర్వగంధము= పాటవలని వాసన. క్రాలు= ప్రకాశించు. నిర్భర= హెచ్చైన. తులకించు= ప్రకాశించు. ఆవిర్భవించు= పుట్టు ॥ ౧౫౮ ॥ కోరకిత= మొలకలెత్తుచున్న ॥ ౧౫౯ ॥ కలదోఃకంకణ= అవ్యక్తమధురములైన చేతికడియములయొక్క. మరుత్కన్యలు= దేవతాస్త్రీలు. పిచ్ఛిల= జారిన. స్విన్న= చెమటపట్టిన. ఒయ్యొయ్యనన్= మెల్లమెల్లఁగా. ఫణభృత్ప్రేంఖోళికల్= పాము ఉయ్యాలయందు— శేషశయ్యయందు. చిట్టలవుం జన్గవ= ఎచ్చైన స్తనములజంటను. మున్నొరగు= ముందఱికొరగుదీఁడు. ముండాచేసి= ముందఱితట్టానించుకొని ॥ ౧౬౦ ॥ [illegible]పాత= చూపుయొక్క పాటుచేత. అవధ్వాంతప్రవాహుఁడు= ఆపదలనెడి

ద్రిభువన। దీపకుఁడగువానిఁ జంద్రదినకరమయవీ। క్షాపాతదళితనిజభ। క్తాపధ్వాంతప్రవాహుఁడనఁదగువానిన్ ॥ ౧౬౧ ॥ తే॥ నగవు నురువులు మణిపూరనలినహంసి। కుంతలగ్రాహములు నేత్రకుముదరుచియుఁ। గలుగు తనుకాంతి కాళిందిఁ గన్నతరుణ। తరణియును బోని యురముఁ రత్నంబువాని ॥ ౧౬౨ ॥ తే॥ పుండరీకతపోజాతభువనపీడ। విన్నపము సేయ నజునంసవీథిఁ గేలు। సాచి హేమాద్రికంధరాసక్తమేఘ। మాలికం బెగుగగనంబుఁ బోలువాని ॥ ౧౬౩ ॥ తే॥ లలితలక్ష్మీనఖాంకురలాలసమునఁ। గ్రమకల్హారదళగంధగౌరవమున। నతులనైపథ్యరత్నచంద్రాతపమున। నొప్పుమీఱిననును సేసకొప్పువాని ॥ ౧౬౪ ॥ తే॥ ఊరుయుగళంబు మీఁద [illegible]జెల్వారునడిమి। తానవంబు నెపంబున దనుజసదన। నిర్మితస్తంభసంభవనిజపురాణ। పురుషహరిలీలఁ దెలిపెడు పోలుపువాని ॥ ౧౬౫ ॥ తే॥ అభినవాయాతుఁ డనపుత్రు నజునిఁ గాంచి। సంతసంబున నాభివేశంతజలజ। ముఖ్బివెలిఁ గ్రాయుపుప్పొడి యొఱపు నెఱపు। హాళఁది పుట్టంబు కటిసీమ నమరువాని ॥ ౧౬౬ ॥ తే॥ అడుగు నడుగులఁ బొడము చిహ్నంపుమీల। మేనిచిప్పలువోలె నానానిలింప। కనకకోటీరహీరాగ్రఘర్షణమున। మెఱుఁగువచ్చిన నఖపఙ్క్తి మించువాని ॥ ౧౬౭ ॥ తే॥ ఆద్యుఁ బ్రణవస్వరూపు వేదాంతవేద్యు। మోక్షువిద్యోపదేష్టనిర్ముక్తజనను। విష్ణుఁ బ్రభవిష్ణు నిత్యవర్ధిష్ణుఁ గాంచి। ప్రమోకికినారిజనోచితంబుగ ధరిత్రి ॥ ౧౬౮ ॥ క॥ ప్రమోకి వినుతించెఁ దనమది। నెక్కొను నెగు తెల్ల నేల నెలఁతుకకన్నీ। రోకొక్క బోట్టు మెఱుఁగుం। జెక్కులదిగజాఱఁగోరఁ జిమ్ముచు హరికిన్ ॥ ౧౬౯ ॥ క॥ బలుబ్రేఁగు నొప్పి నిమ్మై। నిలవలికిన పలుకుకతన హృదయముగలఁగెన్। నలినోదరు నకు విలయా। నిలయాతాయాతచలితనీరధి వోలెన్ ॥ ౧౭౦ ॥ వ॥ ఇవ్విధంబున నమ్మధుమథనుండు వసుంధరమీఁదంగల కనికరంబునం దరంగితంబగు నంతరంగంబు తదభిరక్షణంబునకభిముఖంబుగా వించియటమున్న యకాండప్రళ

చీఁకట్లవ్యాపనముగలవాఁడు ॥ ౧౬౧ ॥ గ్రాహములు= మొసళ్లు. తరుణతరణి= క్రొత్తసూర్యుఁడు ॥ ౧౬౨ ॥ అజునంసవీథిన్= బ్రహ్మయొక్క మూఁపు ప్రదేశమునందు. కంధరాసక్త మేఘమాలికము= మెడయందంటినమబ్బుచాలు గలది ॥ ౧౬౩ ॥ నైపథ్య= అలంకారమువలని. చంద్రాతపమునన్= వెన్నెలచేత. సేసకొప్పు= కొండెసిగ ॥ ౧౬౪ ॥ తానవంబు= సూక్ష్మత్వము. పురాణపురుషహరి= పురాతనుఁడైన నృసింహుఁడు ॥ ౧౬౫ ॥ అభినవాయాతున్= క్రొత్తగావచ్చినవానిని. నాభివేశంతజలజము= బొడ్డుపడియయందలి తామర. వెలిగ్రాయు= బయటనుమియు. ఒఱపు= అందము. హాళఁదిపుట్టంబు= పసుపువన్నెవస్త్రము ॥ ౧౬౬ ॥ హీర= వజ్రమణులయొక్క. ఘర్షణమునన్= ఒరపిడిచేత ॥ ౧౬౭ ॥ ఉపదేష్ట= ఉపదేశించువాఁడు ॥ ౧౬౮ ॥ నెక్కొను= పాదుకొను. నెగులు= దుఃఖము ॥ ౧౬౯ ॥ బలుబ్రేఁగునొప్పిన్= అధికభారమనెడివ్యాధిచేత. నలినోదరునకున్= విష్ణుదేవునికి. యాతాయాతచలితము= పోకరాకచేతచలించినది ॥ ౧౭౦ ॥ మధుమథనుండు= విష్ణువు. తదభిరక్షణంబునకున్= దానినంరక్షణమునకు. అటమున్న= అంతకుముందే. అకాండప్రళయంబు= కాలముగాని కాలమున నగుప్రళయము. తపోదహనంబు = తపస్సువలని యగ్ని. దురవగాహంబు= అకళింపుచేసికొన శక్యముగానిది. త్రిభువనదాహదోహలంబు= మూడు

యంబగు పుండరీకుతపోదహనంబు దురవగాహంబును ద్రిభువనదాహదోహళంబు నగుననివిన్నపంబుచేసి డాసియున్నవిరించింగించిత్స్మితహాసితాననుండై కనుంగొనుచు ॥ ౧౭౧ ॥ సీ ॥ శాంబరీకచ్ఛపేశ్వరకంఠసందీప్త తాపింఛవల్లీమతల్లియనఁగ । బవనపారణపతిస్ఫాటికస్తంభ జంభద్విషన్మణిసాలభంజియనఁగ । సవనవరాహదంష్ట్రాఖనిత్రప్రోత కనకాతుఘనకాలఖండమనఁగ । గకుబంతకరివరస్కంధసింధుద్వీప పాంసారికాసితహంసియనఁగ । భూరిభూభృచ్ఛిఖోద్యన్మయూరియనఁగ । నృగుభగీరథభరతాదినృపభుజాగ్ర । ఘటితకాలాగరుస్థాసకంబనంగ । దగువసుంధరఁగృపఁబలుకు[illegible]దైత్యభేది ॥ ౧౭౨ ॥ శా ॥ ఓయంభోరుహపత్రనేత్రమదినీయుద్వేగముల్మానుడై । తేయప్రాయ నృపాన్వవాయముల మర్దింతుల్భవద్భారముల్ । బాయంద్రోయుదుఁజేయుదుల్ సుఖులగా మద్భక్తియుక్తాత్ములల్ । మాయామానుషమూర్తినై పొడమి నానావిక్రమక్రీడలల్ ॥ ౧౭౩ ॥ సీ ॥ క్రూరాసిధారావిదారితద్విపకుంభకూటముక్తాశుక్తిగోస్తనములఁ । బటుగదాపాతనిర్భగ్నసైంధవశిరస్స్రవదస్రకుంకుమస్థాసకముల । శరలూనరథకేతుసౌవర్ణకింకిణీకుసుమగుచ్ఛచ్ఛటాగుంభనముల । ముసలమర్దితపదాతిసహస్ర భూపానవీనరజఃపటీవేల్లనముల । విజయలక్ష్మికినైపథ్యవిభవమొసఁగి । చటులరోషకషాయితాశయవిరోధియూథమథనక్రియాహేతు యుద్ధకేళిఁ । దేలి వీక్షిత్తునానందమోలతాంగి ॥ ౧౭౪ ॥ వ ॥ మత్కృతంబులు మదీయచరితంబులు నగు నగణితాహవక్రీడనంబుల సక్రోధవిరోధివధంబొనరించి తదీయకంఠనాళకరాళరుధిరధారాపూరంబుల నీకుం దాపో

లోకములను గాల్చుటకుసమర్థమయినది. డాసి=సమీపించి ॥ ౧౭౧ ॥ శాంబరీకచ్ఛపేశ్వర=మాయతాఁబేటిరాజుయొక్క. తాపింఛవల్లి=చీఁకటిమ్రానిరెమ్మ. పవనపారణపతి=సర్పరాజు. జంభద్విషన్మణి=ఇంద్రనీలము. సాలభంజి=పుత్తడిబొమ్మ. సవనవరాహ=యజ్ఞవరాహముయొక్క. ఖనిత్రిక=గుద్దలిచేత. ప్రోత=గ్రుచ్చఁబడిన. కాలఖండము=కడుపులోనియవయవవిశేషము. కకుబంతకరి=దిగ్గజము. సింధుద్వీప=ఏటినడిదిబ్బయందలి. అసితహంసి=నల్లనిఆఁడుహంస. భూరిభూభృచ్ఛిఖోద్యన్మయూరి=విస్తారమయినకొండలనెడి శిఖలుపుట్టుచున్న ఆఁడునెమలి. కాలాగరుస్థాసకము=నల్లయగరుతోఁజేరినకుంకుమపువ్వుమొదలగువానిపూఁత ॥ ౧౭౨ ॥ ఉద్వేగముల్=మనోవ్యథను. దైతేయప్రాయ = రాక్షసులనుబోలిన. అన్వవాయముల్ = వంశములను ॥ ౧౭౩ ॥ అసి=కత్తి. కూట=శిఖరములందలి. ముక్తాశుక్తి=ముత్తెపుఁజిప్పలచేనైన. గోస్తనముల్=నలువది పూసలహారములచేతను. పాత=పాటువలన. నిర్భగ్న=మిక్కిలిభంగము నొందిన. సైంధవశిరస్స్రవదస్రకుంకుమస్థాసకముల్=గుఱ్ఱములతలలయందుండి కాఱుచున్న నెత్తురనెడికుంకుమపువ్వుతోడి పరిమళచందనపుపూఁతలచేతను. శరలూన=బాణములచేతనఱకఁబడిన. సౌవర్ణ=బంగారుమయములైన. గుంభనముల్ = కూర్పులచేతను. నవీనరజఃపటీవేల్లనముల్=క్రొత్తధూళియనెడి జాలరులచేతను. నైపథ్యవిభవము=అలంకారవైభవమును. చటుల=చలించెడి. రోషకషాయిత=కోపముచే రక్తచందనపుపూఁతగాఁజేయఁబడిన. ఆశయ=మనసుగల (లేక) స్థానమయిన ॥ ౧౭౪ ॥ క్రీడనంబులు=ఆటలు. సక్రోధ = కోపముతోఁగూడిన. కంఠనాళ=గొంతుక్రోవులందలి. అపూరంబుల్=ఎడతెగనిధారలుగలవానలచేత. ఆపాదించెదను=కలిగించె

పశమంబాపాదించెదం బాపకారినిరసనంబు నాకునవశ్యకృత్యంబగుట యెఱుంగవే యుత్తరంబగుభవద్భారంబు తొలంగించుటయకాదు సముత్పాదితత్రిభువనోపప్లవంబగు పుండరీకతపోదహన విహారంబు వారించు తలంపునున్నయది యిన్నాలువ యిప్పుడిటమున్న తన్నిమిత్తంబని పనివిన్నవాఁడు ఎన్నికదినంబులనిన్నియుశుభోదర్కంబులయ్యెడునని పుడమిపడఁతియడలుడిపి సగౌరవంబుగా వీడుకొలిపిపరమపురుషుండంతర్ధానంబునొందె. శతానందుండునుసానందంబుగయథాస్థానంబునకుంజనియెనట్లు ॥ ౧౭౫ ॥ ఆ ॥ పుండరీకుతపముభూదేవిభారంబు ఫలమునందఁజేయఁదొలఁగఁద్రోయఁ । గోరిమర్త్యుఁడయ్యెశౌరిపరార్థమై । పురుషవరులువిక్రుతిపొరయుటొప్పు ॥ ౧౭౬ ॥ సీ ॥ వసుమతీభార నిర్వాపణోద్యుక్తుండువర్ధితయాదవాన్వయపయోధి । దేవకీవసుదేవశేవధినందమందిరరసాలావాసపరభృతంబు । పూతనాప్రాణసంఘాతవాతూలాహిశకటాంగవిఘటనచటులబుద్ధి । సమదతృణావర్తసంవర్తసమవర్తి పాలితార్జున పాదపద్వయుండు । వత్సహృత్స్వాయకంబభివ్యథితబకుఁడు । మర్దితాఘుండు కాళియమానభేది । నిష్ఠురానలపారణనైష్ఠికుండు । కృష్ణుఁడాశ్రితలోకవర్ధిష్ణుఁడలరు ॥ ౧౭౭ ॥ సీ ॥ కనుగట్టిగాంగేయగర్భుఁడాఁగురుమూఁతలాడించెవత్సాపహరణవేళ । నాలమందలఁబోవశైలమెత్తెడి పూనికఁగేలిమైకందుకక్రీడసలిపెఁ । బాటించెఁగంబాల యాటరాసక్రీడనాభీరభీరుమధ్యాంకపాళి । వెలయించెయతూత్తువిహరణంబలకాధిరాజకింకరశిరోరత్నరాజిఁ । దన్నుబిల్లాడెనంగుష్ఠదళితసర్ప । తనుసుదర్శననామవిద్యాధరేంద్ర । కఠినజఠరగచ్ఛలమున నగ్రజుఁడుదాను । నందసూనుండుబృందావనంబునందు ॥ ౧౭౮ ॥ వ ॥ ఇవ్విధంబునవన్మధుకైటభవిరోధిమాయామానుష విగ్రహంబునంగీకరించియు నమానుషంబులగువిక్రమవిశేషంబులం బ్రవర్తించుచుండె నంతనటమున్నయవ్వెన్నునకు మనఃప్రీణనంబుగావింపందలంచివిరించినిఖిలభువనమోహనియగునొక్కశక్తిఁబుట్టించుట

వను. పాపకారినిరసనంబు=పాపముచేయువారిని చంపుట. ఉత్తరంబు= అధికము. సముత్పాదిత=కలుగఁజేయఁబడిన. ఉపప్లవంబు=ఉపద్రవముగలది. నలువ=బ్రహ్మ. ఇటుమున్న=ఇంతకుముందె. పనివిన్నవాఁడు=వచ్చినాఁడు. శుభోదర్కంబులు=శుభము రాఁగలకాలములు. అడలు=దుఃఖము. ఉడిపి=మాన్పి. వీడుకొలిపి=పంపి. అంతర్ధానంబు=కనఁబడకపోవుటను. శతానందుఁడు=బ్రహ్మ ॥ ౧౭౫ ॥ విక్రుతి=వికారమును. పొరయుట=పొందుట ॥ ౧౭౬ ॥ నిర్వాపణ=నశింపఁజేయుటయందు. శేవధి=నిధి. రసాల=తియ్యమామిడిచెట్టునందు. పరభృతంబు=కోకిలము. వాతూల=గాలికి. అహి=పాము. సంవర్త=నాశకునకు. సమవర్తి=యముఁడు. వత్సహృత్స్వాయకంబు=వత్సాసురుని హృదయమునకు బాణము. అభివ్యథిత=బాధనొందింపఁబడిన. మర్దితాఘుఁడు=మర్దింపఁబడినఅఘాసురుఁడుగలవాఁడు. నిష్ఠురానలపారణనైష్ఠికుండు=క్రూరమయినదావానలమును భక్షించునట్టినిష్ఠగలవాఁడు ॥ ౧౭౭ ॥ గాంగేయగర్భుల్=బ్రహ్మను. ఆభీరభీరు=గోపికాస్త్రీలయొక్క. అంకపాళి=కౌఁగిలింతయందు. యుతూత్తువిహరణంబు=కుబేరాత్మజులను ఆట. అంగుష్ఠదళితసర్పతను = బొటనవ్రేలితోఁబోఁగొట్టఁబడినపాము దేహముగల ॥ ౧౭౮ ॥ అమానుషంబులు=మనుష్యవిషయములుకానివి. వెన్నునకుఁ=విష్ణునకు. ప్రీణనంబు=

యనమ్మత్తకాశినితదాదేశంబుననందుమఱందియగు శతగోపుండనుగోపాలకుంగూరిమిపుత్త్రియై పెరుగుచుండెనంత దంతావళమరాళశిఖావళగమనంబులగమకంబు దమకుందొడవగుచు నిగుడునడవడుల బెడంగారిబంగారంపుమెట్ట కెందమ్ములకు నెత్తురుంబొత్తుచుట్టంబులనంజూపట్టు చిగురుటడుగులును, దారలగౌరవంబును ముత్తియంబుల క్రొందళుకును చంద్రమండలంబునఖండలావణ్యంబును నేవగించు చరణనఖముకురంబులును, మకరధ్వజ శరధిశాలి గర్భగోపుచ్ఛకాహళా సందర్భంబుల సౌభాగ్యంబునావరించు చిఱుతొడలును, వలుదతనంబులు సలపందనంబులు నిద్దంపుఁదనంబులు తద్దయుంగలిగికరికరాకారంబులై కరభనిభంబులై కనకకదళీమృదులంబులునైన పెందొడలును, కరటిశిరఃకఠినంబును రథాంగరమాధురంధరంబును పులినఘనంబునునగు జఘనంబును, ఆవర్తవర్తులంబును నితాంతపున్నాగలతాంతకాంతంబును నతిగభీరంబునగు నాభిసరోవరంబును, అసితబిలేశయ బాలికంబునకునేలికయై చలిచీమచాలునకుం బోలికయై శైవాలవల్లికిందల్లియై చెలువారు నూగారును, ఆగడపలంగడవవై చివీచీరేఖలంబోఁద్రోచికుసుమనారాచుకేళీహాళింగలజాళువాసోబనంబులఁ బ్రతిఘటించుత్రివళీవిభాగంబులును, కమలకోరక కనకకలశకరికుంభప్రముఖంబులగునుపమాద్రవ్యంబుల క్రొవ్వడంచి పచారించిపిక్కటిల్లిపెరిగి నిక్కికక్కసించి కవజక్కవలఁ బెక్కువలలంబెట్టుచుఁ జూపట్టుదోర్మూలకూలంకషంబులగుకుచలికుచంబులును, ప్లక్షపల్లవవల్లభంబును చపేటపుట పరిస్ఫుటంబును నగు వేదీమధ్యనిభమధ్యంబును, ఫణిఫణాఫలక భాసురంబులును తాంబూలీదళ

తృప్తిని. భువనమోహిని= లోకమునుమోహింపఁజేయునది. మత్తకాశిని = ఉత్తమస్త్రీ. తదాదేశంబునన్= ఆయనదైనయాజ్ఞచేత. శిఖావళ=నెమలి. గమకము= మనోజ్ఞత. తొడవు=ఆభరణము. బెడఁగారి=అందగించి. కెందమ్ములకున్=ఎఱ్ఱతామరలకు. చూపట్టు=తోఁచు. లావణ్యంబు= కాంతి. ఏవగించు=రోయు. ముకురంబులు = అద్దములు. మకరధ్వజశరధి= మన్మథునియమ్ములపొది. శాలిగర్భ= వరిపొట్ట. గోపుచ్ఛ = ఆవుతోఁక. కాహళ=తుతార. సందర్భంబుల= కూర్పులయొక్క. సౌందర్యంబున్= చక్కఁదనమును. వలుదతనంబులు=లావుఁదనములు. సలపందనంబులు= రానురానులావుతగ్గియుండుటలు. నిద్దంపుఁదనంబులు= నునుపుఁదనములు. కరభనిభంబులు=చిటికెనవ్రేలి మొదటనుండిమనికట్టుదాఁకనుండు అరచేతిలోవలి పార్శ్వభాగమును బోలినవి. మృదులంబులు=మెత్తనివి. రథాంగరమాధురంధరంబు= చక్రసంపద్భారమునువహించినది. జఘనంబు=మడికట్టు. ఆవర్తవర్తులంబు=సుడివంటిగుండ్రఁదనముగలది. పున్నాగలతాంతకాంతంబు=పొన్నపువ్వువంటిమనోజ్ఞతగలది. గభీరంబు= లోఁతుగలది. అసితబిలేశయబాలికంబునకున్=నల్లత్రాచుపిల్లకు. చెలువారు=అందగించు. ఆగడపలన్= దొంతిమబ్బులను. వీచీరేఖలన్=అలలచాళ్లను. కేళీహాళిన్=క్రీడాసరస్సునందు. జాళువాసోబనంబులన్=బంగారుమెట్లను. ప్రతిఘటించు=ఎదిరించు. త్రివళీ= కడుపుమీఁదిమూఁడుముడుఁతలయొక్క. కమలకోరక=తామరమొగ్గ. ఉపమాద్రవ్యంబుల=సరిపోల్చువస్తువుల. పచారించి= వ్యాపించి. పిక్కటిల్లి= కదిసి. కక్కసించి=బాధించి. దోర్మూలకూలంకషంబులు= చంకలపార్శ్వములనొరయునవి. లికుచంబులు=గజనిమ్మ (పండ్లు) ప్లక్షపల్లవ=జువ్విచిగురులకు, వల్లభంబును=ప్రియమునైనదియు. చపేట

తరుణంబులునునై నిగనిగనిపసిండితగడుందెగడుకరమూలంబులును, కందర్పకళలచెన్నునం బూవుఁబొత్తులయెత్తున సోగతీఁగలబాగునబుజగలిగినబుజంబులును, కలువఱేకులచెలువున జోకమీరువాలారు కొనగోరులును, పవడంపుఁ జివురులపగిదిగలతత్త్రాంగులి ప్రవాళంబులునుంగలిగి నెత్తురుట్టిపడుకరతలంబులును, కంబుబిబ్బోకావహంబును క్రముకతరుకమనీయంబును కోమలాంశుమత్ఫలాముకుళమోహనంబునగుకంధరాభోగంబును, సమ్మిశ్రవటఫలద్వయశోభాద్వైతనిబిడంబగు చిబుకంబును, చక్కెరలధిక్కరించి తేనెలంబోనాడిచెఱకురసంబుల నిరసించిమధురిమ నమరునధర బంధుజీవ ప్రసూనంబును, మొల్లలనుల్లసంబాడి యాణిముత్తియంబుల నుత్తరించిసుధాబిందువులఁ బలువరుసల సరసంబాడుపలువరుసయు, సంధ్యారాగరంజితంబగు కళారాజరేఖ పొత్తువడయు నుత్తరోష్ఠపుటంబును, పరిస్ఫుటనాసికాసుగంధనిశ్వాసధారాధోరణీ నిశితమార్గంబునుం బోనియయ్యోష్ఠబింబఫలంబుమీఁది నిమ్నభావంబును, సూనసాయకుదోనివిల్లును పల్లవ కరవాలులాంగలాయుధంబును సామివికసిత చంపకకోరకంబును నవ్వఁబువ్వనునవ్వుచునివ్వటిల్లు నుల్లసిత నాసికాశిఖరంబును, సితమయూఖరేఖా సఖంబగునొసలును, నింబకిసలయంబుల కపసయంబొందించుచుముక్కును నరంటిమొక్క మొదలియాకుటెక్కుల నెక్కసక్కెంబుసేయుచుఁ గాయజుసింగిణుల వంగడంబగునెలవంక కన్నుబొమల కొమలును

పుట=చాఁచినవ్రేళ్లుగల అఱచేతిలోపలిభాగమువలె. పరిస్ఫుటంబు= ప్రకాశించునది. వేదీమధ్య =యజ్ఞవేదికనడిమిభాగముతోడ. ఫణాఫలక= పలకవంటిపడగవలె. తాంబూలీదళ= తమలపాకులయొక్క. పసిండి=బంగారు. తెగడు=తిరస్కరించు. కరమూలంబులు=చంకలు. పూవుఁబొత్తుల =పువ్వులసరముల. ఎత్తునన్= విధమున. సోగ=నిడుపైన. బుజ= వట్రువతనము. జోక=అందము. వాలారు = వాఁడులైన. ప్రవాళంబులు = చిగుళ్లు. కంబుబిబ్బోకావహంబు = శంఖమునకు అందమును కలిగించునదియు. క్రముకతరుకమనీయంబు=పోఁకమ్రాని మనోహరత్వముగలది. కోమలాంశుమత్ఫలాముకుళమోహనము = మృదువైనయరఁటి మొగ్గవలెమోహమునుబుట్టించునది. కంధరాభోగంబు= మెడయొక్కవైశాల్యము. చిబుకము= గడ్డము. తోనాడి=నిందించి. నిరసించి= తిరస్కరించి. మధురిమన్ = తియ్యఁదనముచేత. బంధుజీవప్రసూనంబు = మంకెనపువ్వు. ఉల్లసంబాడి = పరిహసించి. ఆణి = గుండ్రఁదనముగల. ఉత్తరించి = దాఁటి = మీఁ. పలు వరుసలన్ = బహువిధములైన బావ మామ మొదలగు వరుసల చేత. రంజితంబు= ఎఱ్ఱనైనది. కళారాజరేఖ = కళా మాత్రమైన చంద్ర రేఖ. పొత్తు = స్నేహము. ఉత్తరోష్ఠపుటంబు = పైపెదవి. సుగంధనిశ్వాస ధారాధోరణీనిశితమార్గంబు = మంచివాసనతోడియూర్పుల ప్రసరణముయొక్క అడ్డములేనిచుఱుకుగలదారి. పోని=వంటి. బింబఫలంబు=దొండపండు. నిమ్నభావంబు=పల్లము. దోనివిల్లు=అల్పధనుస్సు. పల్లవకరవాలు=మన్మథునియొక్క. సామి=సగము. చంపకకోరకంబు=సంపెఁగమొగ్గ. ఉల్లసిత=మీఁదికినిక్కిన. నాసికాశిఖరంబు=ముక్కుకొన. సఖము=మిత్రము. ఎక్కసెక్కెంబు= పరిహాసము. వంగడంబు=వంశము. కారసంబు=తల[illegible]=అతిశయము. ఒఱపు=అందము. కొవు=విధము. విసూత్రితంబులు=సూత్రములేనివి. పత

చకోరంబుల ప్రకారంబును జేరలతీరును సారసంబుల దారసంబును మీలమేలును మెఱపులమొఱపును మరుతూపుల కోపును నుత్పలంబులయొప్పును కైరవంబులగౌరవంబును నేణనేత్రంబుల వైచిత్రియు విసూత్రితంబులుగావించి మించుశ్రవణపుటకూప పతయాళువులగువిలోలవిలోచనంబులును, దర్పణంబులదర్పంబును సరోజంబులయోజయు సుధాకలశంబుల విలసనంబును నంబురుహబింబంబులమదంబునుం బోఁడిమించి యశేషకళాకలాపపాణింధమ స్వర భాస్వరంబగు వదనవలయంబును, శ్రీకారంబులజోకయుఁదొమ్మిదింటి లెక్కల యొమ్మికయు మోదుగు విరులసిరులనుబోసరించి వాసివడయు శ్రుతిశష్కులికలును, నిష్కళంకంబులై నిబిడంబులై నిద్ధంబులై నీరంధ్రంబులై నీలంపు గుంపులసొంపు లామతించుమంచి నెఱికురులునుంగలిగి వలరాజునెత్తపలకతళుకునం గనుపట్టువీఁపున నేపారి యాపారిజాతామోదమేదురవిలాసంబులభాసిల్లి వెండియు ॥ ౧౬౯ ॥ ఆ ॥ వివిధయువతికోటి వేమఱుసృజియించి । యవ్వఘూటిఁజేయ నజుఁడుతలఁచి । కేలుదోయిగడుగ స్రేళుల తుదనంటు । జలకణంబులే మొసతినఖాళి ॥ ౧౭౦ ॥ తే ॥ అంబుజాననపెందొడలరఁటులగుట । దానఁగలిగిన లావణ్యసూనభరము । వలనిపైతేకులోకరెండు వ్రాలి బోరగిలఁబడినరీతి మీఁగాళులలరుసతికి ॥ ౧౭౧ ॥ క ॥ మదిరాక్షిజంఘలంగజు। గదలగుసూహింపఁ గావుకాహళులైన । న్నదుకువడకగీపెట్టక । పదనుడివిసిరాగిడేఱిపలుకకయున్నే ॥ ౧౭౨ ॥ తే ॥ కరికరంబులుత్వగ్దోషకల్మషంబు । నపనయింపంగ సతియూరులైపొడమియుఁ । బుష్కరంబులతగులంబుఁ బూనెచరణ । దంభమునఁ బూర్వవాసన తలఁగుబెట్లు ॥ ౧౭౩ ॥ తే ॥ బిసరుహాననకటిసీమపృథివియగుట । నిక్కమటుగాకయు న్నఁబై నెలవు కొనునె । కాంచియునుమధ్య మాయయుఁగ్రమనాభిలక్ష్మియును ద్వారవతియు సలక్షణముగ ॥ ౧౭౪ ॥ తే ॥ సకియనాభియముననుండిజవ్వనంపు । బాలకృష్ణుండువెడలింప బయలుపడిన । కాళియఫణీంద్రుఁడే మొరోమాళిమధ్య । విష్ణుపదమున నణఁగిన విధముగలిగె ॥ ౧౭౫ ॥ ఉ ॥ మానవతీలలామతనుమధ్యమమల్ గజవైరికుళిక్కితె । ద్యానమరున్మదావళము యౌవనపుంభోదరిల్లుదూఱఁగాఁ । గానఁగవచ్చు కుంభములు గావగదాకుచకుంభయుగ్మకంబొనటులైనవల్లభన ఖాంకుశ రేఖలఁగల్గిమీటగుల్ ॥ ౧౭౬ ॥ తే ॥ పఱలులావణ్యవారిధివలననిగుడు । వీచిలతికలు కాఁబోలు వెలఁదికేలు । విపులకంకణ మంగుళీవిద్రుమంబు । మత్స్యరేఖాంకితమునగు మహిమకలిమి ॥ ౧౭౭ ॥ తే ॥ ముదితకరమూలములయొప్పుమ్రుచ్చిలించి । యాకయుండిననాకొక్కనాళీకభవుఁడు । ఫణిగణంబులందదోఫ్రగపద్మరాగ । యోగమునతాలు మోపించుచున్నవాఁడు ॥ ౧౭౮ ॥ ఆ ॥ కంబుపాణితనకుఁగాంతుఁడుగాఁగల్గు । టెఱిఁగికంఠకంబునింతిదాల్చె । నాకొక్కయొప్పగాదెయుత్తమసతులకుఁ । బతులుపూనినట్టివ్రతముదాల్ప ॥ ౧౭౯ ॥ సోమబింబాస్యదశన వాసోమతల్లి । యొప్పచంద్రిక నెఱడాలుగుప్పళించి । జిలుఁగుఁబలుచనివాసోవిశేషములకుఁ । జెన్నొసఁగుఁగాదె యెటువంటికన్నెకలిమి ॥ ౧౮౦ ॥ తే ॥ అలరుఁదేనియనానిచి మొలకగట్టి । శర్కరాబీజములుసుధాశాదభూమి । భావజుఁడువిత్తమొలచినపైరుపేర । వెడవిలాసంబుపూఁబోఁడిపెదవిపదవి ॥ ౧౮౧ ॥ తే ॥ దాడిమీబీజరాజికెందళుకుమొల్ల । మొగ్గలపిసాళ మునుముత్యములసుపాణి । తమ్మిఫువ్వింటఁగొలువున్న నెమ్మివడయు । దంతురాలకసుస్నిగ్ధదంతపఙ్క్తి ॥ ౧౮౨ ॥ తే ॥ క్షీరకంఠంబులని బ్రహ్మవారువముల । గెంటసంబాడునడగల్గుకీసలయోష్ఠి । సుస్వరములెక్కగనుకోటుసూపినిత్య । పల్లవగ్రాహిపాండిత్యపరభృతములు ॥ ౧౮౩ ॥ క ॥ వదనారవిందకోశమున । మృదుగతిజనుమందహాస మిషచంద్రికల । న్నదదంతావళిగనునరు । నుదధిశయనదృక్చకోరయుగహృద్యముల్ ॥ ౧౮౪ ॥ తే ॥ యువమనోజాంగలక్షేత్రముత్తరించి । గరుసువడదున్ను పదన లాంగలికుహలము । కామినీమణిముక్కటుగాకయున్న । నాసికాభరణపుఁగట్టునాటునోటు ॥ ౧౮౫ ॥ క ॥ బిసరుహరజమునఁబైకం । దుసిమినదగదగ వెలుంగునుడు రాజుకియర్ । బిసరుహపాణి

యాళువులు=పడునట్టి స్వభావముగలవి. విలోల=మిక్కిలిచలించెడి. ఓజ=విధము. విలసనము=ప్రకాశము. పాణింధమ=ఊఁదుతిత్తి. అంబురుహబింబంబుల=చంద్రబింబముల. జోక=విధము. ఒమ్మిక=ఇమిడిక. పోసరించి=బలిసి. శ్రుతిశష్కులికలు=చెవులనెడిచక్కిలములు. నిబిడంబులు=నిండుకొన్నవి. నిద్ధంబులు=మెఱుఁగుగలవి. నీరంధ్రంబులు=సందులేనివి. సొంపులు=అందములు. ఆమతించు=పూజించునట్టి. నెఱి=వంకరగల. వలరాజునెత్తపలకతళుకునన్=మన్మథుని సొగటాలాడుపలకయొక్క ప్రకాశముచేత. ఏపారి=అతిశయించి. ఆమోదమేదుర=పరిమళాతిశయముయొక్క. భాసిల్లి=ప్రకాశించి ॥ ౧౬౯ ॥ ౧౭౦ ॥ సూనభరము=పూగుత్తి ॥ ౧౭౧ ॥ ౧౭౨ ॥ త్వగ్దోషకల్మషంబున్=తోలువలనిదోషమయినయుతికిని. పుష్కరంబుల=తామరల; తొండపుఁగొనల. తగులంబున్=ఆసక్తిని—సంబంధమును. దంభమునన్=నెపముచేత. తలఁగుట=తొలఁగించుట ॥ ౧౭౩ ॥ కాంచి=మొలనూలు; ఒకపట్టణము. మాయ=ఇంద్రజాలము—లేనిది; ఒకపట్టణము. ద్వారవతి=ద్వారముకలది; ఒకపట్టణము ॥ ౧౭౪ ॥ రోమాళి=నూఁగారు. విష్ణుపదమునన్=విష్ణునిపాదమునందు; ఆకాశమునందు ॥ ౧౭౫ ॥ ఉలికి=భయపడి. మరున్మదావళము=దేవతలయేనుఁగు ॥ ౧౭౬ ॥ కంకణము=నీటిబొట్టు; ముంజేతికడియము. విద్రుమంబు=చిగురు; పగడము. మత్స్యరేఖ=చేఁపరేఖ; చేఁపలచాలు ॥ ౧౭౭ ॥ ౧౭౮ ॥ కంబుపాణి=విష్ణువు ॥ ౧౭౯ ॥ దశనవాసోమతల్లి=మేలిమైనపెదవి. చంద్రిక=వెన్నెల; కుసుంబావర్ణము. గుప్పళించి=వ్యాపింపఁజేసి. జిలుఁగు=సూక్ష్మమైన. వాసోవిశేషములకున్=వస్త్రవిశేషములకు. కన్నెకలిమి=నూతనసంపద ॥ ౧౮౦ ॥ శాదభూమి=అడుసునేల. వెద=విత్తనాలుజల్లిగమునందు దిగవిడుచుట ॥ ౧౮౧ ॥ కెందళుకు=ఎఱ్ఱనిమెఱవు. పిసాళము=వికాసము. సుపాణి=స్వచ్ఛమయిన మెఱుఁగునీరు. దంతురాలక=నొక్కులపాడివెండ్రుకలుగలది ॥ ౧౮౨ ॥ గెంటసము=పరిహాసము. ఓటు=ఓటమి=అపజయము. పల్లవగ్రాహి=చిగుళ్లనుగ్రహించునది; విటులనుగ్రహించునది. పాండిత్య=నేర్పుగల. పరభృతములు=కోకిలములు ॥ ౧౮౩ ॥ ౧౮౪ ॥ జాంగలక్షేత్రము=బీటిపొలము. గరుసు=మేర—మెత్తని. నాటునోటు=నాటుసొ ॥ ౧౮౫ ॥ రజము నన్=పుప్పొడిచేత. డుసిమినన్=తో మికడిగి వేయఁగా. బృంహించున్=వృద్ధిబొందుచున్నది ॥ ౧౮౬ ॥

ముఖాంబుజ । మసమాయుధ సౌధకుంభ మై జృంభించున్ ॥ ౧౯౬ ॥ క ॥ ఆవృత్తో ర్మిలులితరా । జీవములకుమరుపతాకజీవంబులకున్ । జీవంజీవంబులకా । జీవంబులుచెలువకన్నుసిరులమెఱుంగుల్ ॥ ౧౯౭ ॥ తే ॥ వాసుదేవాదినవశక్తివైభవంబు రుక్మిణీసత్యభామలరూపరేఖ । యిదియెవహియించుననసల్వయిడినపదునా । రొంటిలెక్కనఁగనుబొమ్మలువిదకమరు ॥ ౧౯౮ ॥ చ ॥ పడఁతిముఖాంశునిష్కముల్భాసురవర్ణ లలాటపత్రకం । బిడిబుణలీలఁగైకొనియె నిందుఁడునర్ధముసాక్షిగాఁగనె । స్నఁడొజలజాతమప్పుజతనంబుగఁ దీర్పనిబల్మినాక్రొఁపే । రడుసునసీటనెండనిల నాఁగినదూఁగినసూర్చుచుండుటల్ ॥ ౧౯౯ ॥ తే ॥ సితకరశ్రీఁబరోరుహశ్రీని జేయు । కాంత మొగమనిశ్రుతిపుటీకైతవమున । నలువవ్రాసినశ్రీకారములయుగంబు । వర్ణనాతీతరుచిమించుకర్ణయుగళి ॥ ౨౦౦ ॥ సీ ॥ ముఖమంబురుహమని ముమ్మరంబుగనప్పళించు తేనియదిండి లెంకలనగ । నాననచంద్రునియంకకర్దమమొకకడకోసరించినపొడవనంగ । నధరసుధాపూరితాస్యహేమకలశి మూసిననీలంపుమూఁకుడనఁగ । వదనపద్మనిధిపైవ్రాలినయువమనో మోహాంధకారసమూహమనఁగఁ । గఱకుఁదనముఁజాలఁ దఱచుఁదనంబును । నెఱులసిరులుగలిగివిరులపేరి । కీర్తిబుగులుకొనఁగఁగిసలయాధరగొప్ప । కొప్పుకప్పుమీఱియొప్పుటొప్పు ॥ ౨౦౧ ॥ క ॥ వలరాజుకేలివాలుం । బలకయుబలెనలరువేణిపాణింధమమై । లలితాంగివెన్నుపట్టియ । ధళధళమనుకుందనంపుఁ దగదుందెగడున్ ॥ ౨౦౨ ॥ శా ॥ ఈ ధారన్ భువనైకమోహనకళాహేలా విలాసంబులన్ । రాధాకన్యకధన్యకాంతిఁదనరారన్ దద్వశాకారతన్ । గోధుగ్బాలకదివ్య మూర్తియగుశ్రీగోవిందుఁ డంభోజినీ । మాధుర్యంబునకగ్గలించునళిసమ్రాడా కృతింగైకొనున్ ॥ ౨౦౩ ॥ క ॥ ఆరాధామాధవులకుఁ । గోరికలన్యోన్య హృదయకోటరములనం । కూరితములయ్యె దినముఖ । వారిజగర్భములనుబ్బు వాసనలక్రియన్ ॥ ౨౦౪ ॥ శా ॥ చాణక్యప్రథితప్రభావసుషమా

లులిత = చలింపఁజేయఁబడిన. మరుపతాకజీవంబులకున్ = మత్స్యములకును. జీవంజీవంబులకున్ = చకోరములకును ॥ ౧౯౭ ॥ నవశక్తులు — ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి, ఉత్సాహశక్తి, ప్రభుశక్తి, మంత్రశక్తి, సత్వశక్తి, రజశ్శక్తి, తమశ్శక్తి ॥ ౧౯౮ ॥ నిష్కములు = వరహాలు. పత్రకంబు = పత్రము. ఆఁగినన్ = అడ్డగించినను. తూఁగినన్ = ఊఁగినను ॥ ౧౯౯ ॥ ౨౦౦ ॥ ముమ్మరంబునన్ = అధికముగ. అప్పళించు = కప్పునట్టి. తేనియదిండిలెంకలు = తుమ్మెదబంట్లు. ఓసరించిన = తొలఁగించిన. పొడవు = ఆకృతి. హేమకలశి = బంగారుకలశము. విరులపేరికీర్తి = పువ్వులనైదికీర్తి. బుగులుకొనఁగన్ = వ్యాపింపఁగా ॥ ౨౦౧ ॥ వాలున్ = కత్తియు. పలకయున్ = కేడెమును. పాణింధమమై = చేఁకటియై. తెగడున్ = తిరస్కరించును ॥ ౨౦౨ ॥ ఈ ధారన్ = ఈవిధమున. హేలా = ఒయ్యారముగల. గోధుగ్బాలకదివ్యమూర్తి = గొల్లపిల్లకాయరొుక్క అప్రాకృతమయిన యాకారము గలవాఁడు. అంభోజినీ = తామరయొక్క. అగ్గలించు = ఉత్సహించు. అళిసమ్రాట్ = తుమ్మెదరాజువొుక్క ॥ ౨౦౩ ॥ కోటరములన్ = తొఱ్ఱలయందు. అంకూరితములు = మొలకెత్తినవి. దినముఖ = ప్రాతఃకాలమునందు ॥ ౨౦౪ ॥ ప్రథిత = ప్రసిద్ధమయిన. సుషమా సర్వ

సర్వస్వపుష్పాస్త్రశ్రీ । వాణీనిత్యనివాసనేత్రముఖసేవాపావధానాఖిల । క్షోణీనాథచమూపనందనభుజాకోదండలంకారియ । క్షీణోదర్కజితార్క సూనృతలతా శృంగారచైత్రాగమా ॥ ౨౦౫ ॥ క ॥ సకలాస్థానసరోవర । నికరమరాళాయమాననిజకీర్తివిభా । ముకురప్రతిఫలితదయా । సుకృతవితరణప్రతాప శుభముఖ్యగుణా ॥ ౨౦౬ ॥ మాలిని ॥ వితరణరణపక్షా వేదవేద్యాసపక్షా । చతురమతివిశేషాపారసంగీతపోషా । క్రతుభుగధిపభోగా కావ్యదత్తానురాగా । ప్రతిభయభుజగర్వాభక్తికాభ్యాసశర్వా ॥ ౨౦౭ ॥ ... ... *

గద్యము ॥ ఇది శ్రీ పరమపదనాథనిరవధిక కృపాపరిపాక పరిచితసరస
కవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన పాండురంగ
మాహాత్మ్యంబను పరమభాగవతచరిత్రంబునందుఁ
దృతీయాశ్వాసము.

స్వ = మనోజ్ఞతయొక్క సమస్తమునుగల. భుజాకోదండలంకారి = చేత విల్లుపట్టుటయందు శ్రీరాముఁడా. అక్షీణోదర్క = తక్కువకాని భవిష్యత్ఫలములుగలవాఁడా. జితార్క = (తేజస్సుచేత) జయింపఁబడినసూర్యుఁడుగలవాఁడా. చైత్రాగమా = వసంతుఁడా ॥ ౨౦౫ ॥ ౨౦౬ ॥ సపక్ష = సమానపక్షముగలవాఁడా. క్రతుభుగధిప = దేవేంద్రునియొక్క. ప్రతిభయ = శత్రువులకు వెఱపునుగలుగఁజేసెడి. భక్తికాభ్యాసశర్వా = సేవకాభ్యాసమునందు శివుఁడా. ౨౦౭.]

పాండురంగ మాహాత్మ్యము.

చతుర్థాశ్వాసము.

క ॥ శ్రీద్యుతి సువర్ణ రేఖా । విద్యోతితసవననికషవిద్వదనీక । ప్రద్యోతనసుతగుణశత వేద్యా రామానుజేంద్ర వేదాద్రీశా ॥ ౧ ॥ వ ॥ ఆకర్ణింపుమా నిలింపనదీకిరీటుండు హాటకగర్భసంభవునితోఁ జెప్పెనియె. అట్లు వినదిన ప్రవర్ధమానంబగు ననురాగంబు చిగురుఁ గొమ్మనుం జేఁగమైకొనసాగుచునికిం దనికి రాధ మాధవుం దనకు నధినాథుంగాఁ గోరి గోవర్ధనాచల సమీపవర్తియగు ఋణవిమోచనతీర్థంబు నందపంబు సేయం గడంగి ॥ ౨ ॥ సీ ॥ ననలక్రొందొడిమ యొత్తిన గంటగిలును స్తకంబెట్టులోర్చెనో కటకుజడలు । కస్తూరితిలకంబు గాలివాతిన నేర్చు నొసలెట్లు ననిచెనో భసితమునకు । వజ్రాలనూలు నోర్వని కటితటి యెట్లు తాళెనో పటుదర్భదామకాంచి । జిలుఁగుదువ్వలు వింత బెళకిన గరుదాల్చు తను వెట్టులోర్చెనో ధాతువస్త్ర । భరణమునకుం జుజనముల చ్చెరువునొందఁ । గొమ్మ గావించెఁ దపము ట్టిక్రూరనిష్ఠ । కడలికంపించు క్రియ జగంబడలి వణఁకఁ । దత్సమయజాత హేమంతతరుణవాత్య ॥ ౩ ॥ శా ॥ తత్తాదృక్షదజృంభమాణతరుణీతారుణ్యసంపద్దశా । ప్రోత్తుంగ స్తననిస్తులోష్ణకవచంబుల్ పూనఁగా నోఁచుటల్ । చిత్తానందము గల్గు భోగులకు నిస్త్రింశోగ్రసంపాతమై । యుత్తాలంబగు సీతుకందువ కరంబుద్వేగమొందింపఁగన్ ॥ ౪ ॥ తే ॥ చంద్రబింబాస్యకుచశైలజన్మభూమి । గానరాయూపుఁ బోలేనకట డిందిచగికి । నించుకంతయుఁ గంపింపదివము కొనుచు । ముజ్జగంబులు పచరింపమూటి లెక్క ॥ ౫ ॥ తే ॥ పారదం

[విద్యోతిత=ప్రకాశింపఁజేయఁబడిన. నికష=సానరాయియైన. విద్వత్=విద్వాంసులయొక్క. అనీక=సమూహముగల. ప్రద్యోతన=సూర్యుఁడా—విద్వాంసులయొక్క చేత స్పష్టచేత సానపెట్టఁబడిన సూర్యునివలెఁ బ్రకాశించువాఁడా. సుతగుణశతవేద్యా=పొగడఁబడిన యనేక సద్గుణములచేతఁ దెలియఁదగినవాఁడా ॥ ౧ ॥ నిలింపనదీకిరీటుఁడు = శివుఁడు. హాటకగర్భసంభవునితోన్=నారదునితో. చేఁగ=చేవ. తనికి=ప్రకాశించి. సమీపవర్తి=దాపున నుండునది ॥ ౨ ॥ ననలక్రొందొడిమ యొత్తినన్=పువ్వుల క్రొత్తతొడిమ యొత్తుకొనినను. కంటగిలు=నొచ్చుకొను. వీర్చు=మండు. ననిచెనో=అనురాగము నొందెనో. నూలు=మొలునూలు. దర్భదామకాంచి=దర్భత్రాటిమొలనూలు. జిలుగుఁదువ్వలువ=సన్ననికట్టుకోక. ఇంత బెళకినన్=కొంచెము ఒరసికొన్నను. గరుదాల్చు=గగుర్పాటునొందు. ధాతువస్త్రభరణమునకున్=కావికోక కట్టుకొనుటకు. కొమ్మ=స్త్రీ—రాధ. అడలి=శోకించి. తరుణవాత్యన్=చక్కగా సుడిసి వీచునట్టి గాలిచేత ॥ ౩ ॥ తాదృక్షదజృంభమాణ=దానివంటిమదముచేత విజృంభించుచున్న. ప్రోత్తుంగ=మిక్కిలి యున్నతములైన. భోగులకున్=భోగపురుషులకు; సర్పములకు. నిస్త్రింశోగ్రసంపాత=కత్తియొక్క భయంకరమైనపాటు. ఉత్తాలము=అధికము. సీతుకందువ=చలికాలము. ఉద్వేగము=భయమును ॥ ౪ ॥ కడిఁది=అసాధ్యమయిన. [illegible]=చలినొందు ॥ ౫ ॥ పారదము

బునఁ దోఁచిన పసిఁడి తీఁగ । పగిది రాజిల్లె రాధ చంపకసువర్ణ । వర్ణమగు మేనుకుముదధవళ తుషార । పటలకంచుక వేల్లన ఘటన కలిమి ॥ ౬ ॥ తే ॥ నవ్యకాలాగరూద్వర్తనముల సతుల । చన్నుఁగొండల నష్టాగ్ని సంభవించె । మఱి సమగ్రులు ధూమమానుమానకలన । నగ్నిసాధింతు గచలంబులందు నెవ్వఁడు ॥ ౭ ॥ తే ॥ సురలు కళలెల్లఁ గ్రోలిన సోముతనువు । కర్పూరము గుమ్మరించినఁ గనకక్రోలి పువ్వుఁ దేనియ చనినయంభోరుహంబో । యనఁగ మంచిం క్రిబహ్మ డమగ లెఁజలిన్ ॥ ౮ ॥ క ॥ అగలుం గుంకుమపువ్వును । దొఁగరుం జేలలును సీతుఁ ద్రోవంగలవే । పొగలేని ముర్మురంబులు । మగువల పాలిండ్లు భోగ మహాసీయంబుల్ ॥ ౯ ॥ క ॥ పైనిగుడు మంచు తువ్వర । వానలచేఁ దడిసి కమలవనలక్ష్మి హరి । ధ్యానని మీలితలోచన । యానలరాధా వధూటిక నుగలమయ్యెన్ ॥ ౧౦ ॥ తే ॥ కాలుఁగాలును గేలును గేలు మోవి । మోవియును దార్చి భోగిసమూహమమరె । నూహసేయంగ భోగిసమూహమునకుఁ । బొసఁగ మసకంపుఁ బెనఁకువ లెసఁగుఁగాదె ॥ ౧౧ ॥ క ॥ శ్యామలకాలాగురు నవ । ధూమమెద కుసుఖమొనర్పఁ దోరపుఁ గన్నుల్ । వేమొగుచు కరణిసౌధ । స్తోమము రెఁగప్పఁబడి నసోరణగండ్లన్ ॥ ౧౨ ॥ క ॥ అంతవసంతము జితహే । మంతము దీపించి మత్తమధుకరకలభాక్రాంతము రుపుష్పరసవే । శంతము సకల ద్రుముల విపాశము చెలఁగన్ ॥ ౧౩ ॥ ఉ ॥ కెంజిగురాకు డాలు దులకించిన ధాతుపటంబు చాయఁజే । యంజదురెక్క పుప్పొడులనంటిన తేఁటుల భూతిభృజ్జటా । పుంజముఁ బోలఁగా విపిన భూములలో మధులక్ష్మి పాల్పెనీ । లాంజనవర్ణుఁ గోరి తపము ట్లొనరించు మృగాక్షి కైవడిన్ ॥ ౧౪ ॥ క ॥ ఆవిర్భవించె నీల గ్రీవాళికకేకికీల కేవల సఖమై । పూవుల కారుడివోవం । గా వేస

నన్=పాదరసమునందు. కుముదధవళ=తెల్లగలువ తెలుపుగల. తుషారపటల=మంచుసమూహమనెడి. కంచుక=కవచముయొక్క. వేల్లన=చుట్టుకొనుటతోడ. ఘటన=కూడిక. కలిమిన్=కలుగుటచేత ॥ ౬ ॥ ఉద్వర్తనము=నలుఁగు ॥ ౭ ॥ క్రోలి=త్రాగి. అగలెన్=భేదిల్లెను ॥ ౮ ॥ అగలు=అగరు. చేలలు=వస్త్రములు. సీతు=చలిని. ముర్మురంబులు=కుమ్ములు. పాలిండ్లు=స్తనములు ॥ ౯ ॥ అనుగలము=అనుకూలము ॥ ౧౦ ॥ మసకంపుఁ బెనఁకువలు=సంభోగమునందలి యుచ్చపెనఁగులాడుటలు ॥ ౧౧ ॥ శ్యామల=చామనిచాయగల. తోరపు=విశాలములయిన. సోరణగండ్లన్=కిటికీలచేత ॥ ౧౨ ॥ జితహేమంతము=గెలువఁబడిన హేమంతఋతువుగలది. మత్తమధుకరకలభాక్రాంతము=మత్తుగొన్న కొదమతుమ్మెదలచేత ఆక్రమింపఁబడినది. ఉరుపుష్పరసవేశంతము=అధికమయిన పూఁదేనెపడియలుగలది. సకలద్రుములన్=అన్నివృక్షములందును. వికాసము=వికాసము. చెలఁగన్=అతిశయింపఁగా. దీపించెన్=ప్రకాశించెను ॥ ౧౩ ॥ డాలు=కాంతి. దులకించిన ధాతుపటంబు చాయన్=ప్రకాశించిన కావికోకచాయను. దురెక్క=బురదలు దేఱునట్టి. భూతిభృజ్జటాపుంజమున్=భస్మమును ధరించుచున్న జడలసమూహమును. మధులక్ష్మి=వసంతఋతుసంపద. నీలాంజనవర్ణున్=నల్లకాటుకవన్నెగలవానిని—కృష్ణుని ॥ ౧౪ ॥ ఆవిర్భవించెన్=పుట్టెను. నీలగ్రీవాళికకేకికీలకేవలసఖము=శివునితో సఖియగు స్మరజ్వాలకు ముఖ్యమిత్రము. పూవులకారు=వసంతఋతువు. ఉడివోవంగన్=ఉడిగిపోఁగా. వేసవి=గ్రీష్మఋతువు.

విహారసవిపులఖరకరమగుచున్ ॥ ౧౫ ॥ వ ॥ అప్పు డప్పటుగభస్తిహస్తియుంబోలె పద్మినీప్రమోదావహకరప్రచారుండై, దవదహనంబు కురుమహీవిభుండునుంబోలె స్వగోత్రనిర్భేదనిపుణంబై, మల్లియలపెల్లు కన్నడకవితావితానంబునుంబోలె షట్పదవృత్తవిలాసభాసురంబై, సరసులుసరసులుంబోలె వనితావిహారమహనీయంబులై రహివహించె. అంచలంచలం జంచలాచపలంబులును విపులంబులగు పడమటిపవనంబులు పొరుగులయుపవనంబులం బెరుగుకరువలివారువంబులకు గమనాధ్యయనగురువులుంబోలె వడిమెఱసె నుడిసియసితయగువసుధం గాండి నెఱియలువాఱినందదుర విస్ఫురితాంత్రలతానుతల్లికలపెల్లునం బాతాళవ్యాళంబులు గానవచ్చె. పెచ్చువెరుగు ఖరకరకరనిపాతంబుల నాతప్తంబులగు నెలవులం దొరంగిపరంగు వెలందివెన్నెల నీర్వట్టు వెన్నెలపిట్టలు పొట్టలునిండ నాస్వాదించె. రక్కసజవ్వనులు నవ్వంపుమచ్చికలనిచ్చలు క్రీడింప నావ్రీడావతుల యతులనాభివివరంబుల నింకినవియుంబోలె నమలయుదకంబు లింకె. విచికిలమాలికాలంకృతమాళిభాగులునునారంజితధాతుపటల పరభాగులునగుభోగులబాగునగ్రుడ్డు మోచు నెఱచీమలచాలు చెమ్మయిమ్ములంగ్రుమ్మరం దొడంగె. వ్యావహారికసత్యత్వంబు ప్రకటించు ప్రపంచంబుచేతవంచితులగు నెఱుకలేనికఱటులకరణిహరిణంబులు మరీచికావీచికాపానవివశంబులై దిశలంబరిభ్రమించె. ముంచుకొనుసంపెంగల సౌరభంబునకుందాళనిరోలంబం

హారసవిపులఖరకరము—తేజరిల్లుటచేఅతిశయించినసూర్యుఁడుగలది ॥ ౧౫ ॥ పటుగభస్తి—సూర్యుడు. పద్మినీప్రమోదావహకరప్రచారుఁడు—తామరతీఁగయందలి వాసనను పొందించుచున్నకరము (తొండము) యొక్క వ్యాపనము గలవాఁడు; తామరతీఁగకు సంతోషమును కలుగఁజేయుచున్న కిరణముల వ్యాపనముగలవాఁడు. కురుమహీవిభుండు—దుర్యోధనుఁడు. స్వగోత్రనిర్భేదననిపుణము—తనవంశమును భేదించుటయందు సమర్థము; తనదైనపర్వతమును భేదించుటయందు సమర్థము. షట్పదవృత్త విలాసభాసురంబు—షట్పదము అనెడివృత్తముయొక్క ప్రకాశముచేత ప్రకాశించునది; తుమ్మెదలయునికివలనివిలాసముచేత ప్రకాశించునది. సరసులు—కొలఁకులు. రహిన్—బాగుగ. అంచలంచలన్—ప్రతిపార్శ్వమునందును. చంచలాచపలంబులు—మెఱపులవలెఁజలించునవి. కరువలివారువంబులు—జింకలు. అసిత—నల్లనిది. గాఁడి—నాటి. నెఱియ—పగులు. తదుదర—వానిలోపలి భాగమునెడి కడుపులోని. విస్ఫురిత—ప్రకాశించునట్టి. ఆంత్రలతా—ప్రేఁగులతీఁగెలయొక్క. మతల్లికల—శ్రేష్ఠముల. పెల్లునన్—అతిశయముచేత. వ్యాళంబులు—పాములు. ఖరకరకరనిపాతంబునన్—సూర్యునికిరణములపాటుచేత. ఆతప్తంబులు—అంతట తపింపఁజేయఁబడినవి. వెలఁది—స్వచ్ఛమయిన. నీర్వట్టువెన్నెలపిట్టలు—దప్పిగొన్నచకోరపక్షులు. ఆస్వాదించెన్—త్రాగెను. రక్కసజవ్వనులు—వయసుగల రాక్షసస్త్రీలు. నవ్వంపుమచ్చికలన్—కోమలములైన యాసక్తులచేత. నిచ్చలు—ఎల్లప్పుడు. వ్రీడావతి—సిగ్గుగలది—ఆఁడుది. నాభివివరంబులన్—బొడ్డు బొక్కలయందు. విచికిల—మల్లెపువ్వులయొక్క. ఆరంజిత—అంతటను ఎఱ్ఱవాఱిన. బాగునన్—విధమున. చెమ్మయిమ్ములన్—తడితావులందు. కఱటులకరణిన్—మూర్ఖులవిధమున. మరీచికా

బులవీల నియోగిలోకంబులు విషయవిముఖంబులయ్యె. ఇసుకమెదువునెలవులం బన్నిన పసుపుటాకుంజప్పరంబులలోనం గుప్పళించిన కప్పురంబుతోడి కురువేరుపరిమళంబులును లాజివిరులవలపును వట్టివేళ్లవాసనలుం గల ప్రపాపాలికాపఘనవర్జితంబులగు కలశోదకంబులు క్రోలి సేదదేఱి తెరువరులు తాలవృంతానిలంబుల బలుపుకొలిపి మున్ను పరిక్షీణంబులగు ప్రాణపవనంబులం బోసరింపంజేసిరి తత్కాలంబున ॥ ౧౬ ॥

క ॥ ఆపద్మిని దినకరకర, తాపమునకు నోర్చి ఘోరతప మొనరించెన్ । శ్రీపతియఁడుగులగొనుగుల । ప్రాపడవినవారిఁదాపభర మేలంటున్ ॥ ౧౭ ॥

తే ॥ ఇట్టులత్యుగ్రమగు గ్రీష్మ మేసరేఁగి । కాలవశమునఁదనుఁదానఁదీలుపడియెఁ । బెచ్చువెరగెట్టిదియు హెచ్చుపేర్చుపెల్ల । ప్రస్ఫుటకెయనిలోకోక్తి చాటుఁగాదె ॥ ౧౮ ॥

క ॥ దీపమణంగఁజేఁకటియును । గోపముడుగ శాంతిగుణముఁగోలాహలనుక్రియ నా । టోపోద్భటమగు వేసవి । కైపుసడిలఁదోఁచెఁ గారుకాలముదశనై ॥ ౧౯ ॥

క ॥ ఆకాశతత్త్వతనుఁడగు । శ్రీకొలఁక్రీపుకంఠకాళిమయనఁగాఁ । గోకిలనీలముజలధర । పాకముపర్యాయవృద్ధిఁ బ్రబలఁదొడంగెన్ ॥ ౨౦ ॥

సీ ॥ ధళుధళుక్కననింగిఁదాటించెఁబలుమారు నీరాళ్లగొందిఁగన్నియమెఱుంగు । పౌలస్త్యపవనసంపాతజాతప్రీతినివిరినమ్రోఁకులకెలమివచ్చెఁ । బ్రథమోదబిందుసంభారంబుమంతుసూనియయ్యెఁ బగిలిననేలమేని । కుఱుమమంతురసానియనుబోలెఁగనిపించెఁదోరంపుమణులవిదూరభూమిఁ । గెరలిసకిలించెషణ్ముఖుమఱువమావు । పరిమళముచూపెఁగరితొషస్పల్వలంబు । గడిమిచిగిరించెఁగాజవంగడమునని చె । నఖలహితమైనమేఘోదయంబునందు ॥ ౨౧ ॥

తే ॥ కారుచిచ్చనుభృగురాముకారణమునఁ । బెటిలినిర్వంశమైనభూభృత్కులంబు । క్షేత్రములవంశవృద్ధిరా

తీచికాపానవివశంబులు—ఎండమావులయలలను త్రాగుటకై సోలినవి. మెదువు—మెత్తని. గుప్పళించిన—నిండించిన. వలపు—వాసన. ప్రపాపాలికాపఘనవర్జితంబులు—చలిపందిరులయందు పడుచులదేహములనుండి విడువఁబడినవి. సేద—బడలిక. బలుపుకొలిపి—బలముకలుగఁజేసి. పోసరింపన్—విలియ ॥ ౧౬ ॥ పద్మిని—పద్మినీజాతిస్త్రీ; తామరతీఁగ ॥ ౧౭ ॥ విసరేఁగి—మిక్కిలి విజృంభించి. దీలుపడియెన్—బలముతగ్గినదాయెను. పేర్చుట—అతిశయించుట. ప్రస్ఫుటకె—తగుసటె ॥ ౧౮ ॥ కోలాహలను—వర్ధిల్లు. కైపు—విజృంభణము. సడిలన్—సళ్లఁగా—తగ్గఁగా. కారుకాలము—వానకాలము ॥ ౧౯ ॥ కాళిమ—నల్లఁదనము. జలధర—మేఘములయొక్క. పర్యాయవృద్ధిన్—క్రమముగానగునట్టివృద్ధిచేత ॥ ౨౦ ॥ నింగి—ఆకాశము. కన్నియమెఱుంగు—క్రొత్తమెఱపు. పౌలస్త్యపవనసంపాతజాతప్రీతిన్—ఉత్తరపుగాలిసోఁకుటవలనఁబుట్టినప్రీతిచేత. ఇవిరిన—ఎండిన. ఎలమి—వికాసము. ప్రథమోదబిందుసంభారంబు—తొలఁకరివానచినుకులసమూహము. మంతురసాని—మంత్రసాని. మఱువమావు—మూఁగగుఱ్ఱము. పల్వలంబు—అడుసుపడియ. వంగడము—వంశము—సమూహము. ననిచెన్—పూచెను. మేఘోదయంబునందున్—వానకాలమునందు ॥ ౨౧ ॥ పెటిలి—పెట్లి. నిర్వంశము—వంశములేనిది; వెదుళ్లులేనిది. భూభృత్కులంబు—రాచకులము; పర్వతసమూహము. క్షేత్రములన్—భార్యలయందు; పొలములయందు. వంశవృద్ధి

జిల్లెమతీయు। జలధరోదయవిప్రప్రసాదలబ్ధి॥ ౨౨॥ తే॥ ప్రబలువడగండ్లునింద్రగోప ములుజంబు। ఫలములునుబొల్చెఁబచ్చకపట్టులందు। వనధినీరానఁదెరలునమ్మణులవె ల్ల। నంబుదంబులువెలిగాసెనలుగకనఁగ॥ ౨౩॥ తే॥ మోవిచెలువంబుగేదంగిపూ పుతేకు। సోయగమునూఁపుకన్నులసొబగుఁజికుర। బర్హిబర్హప్రభయుఁజూపిప్రతిఘ టించె। సంబుధరకాలసౌభాగ్యమంబుజాక్షి॥ ౨౪॥ క॥ సలిలంపువృద్ధజలధరములు పూనినయూఁతకోలమొత్తములక్రియన్। దోలువానకాళులెసఁగెన్। కలహంసకు లంబులెల్లఁగలఁగంబడఁగన్॥ ౨౫॥ శా॥ అద్రిగ్రావములుర్విరాల బల్లఘోషాడం బరంబుల్ వియో। గిద్రోహంబొనర్పింప వారినిధికెంగేలంటఁగావాహినుల్। భద్రే భప్రతిమానమూర్తియగుచున్ పాథోధరశ్రేణికుం। భద్రోణంబులుగుమ్మరించె వి పులాంభఃపూరధారావళిన్॥ ౨౬॥ క॥ పాపటతెరువునడిగి నా। సాపుటముక్తాఫ లప్రచారంబైరా। ధాపృథువక్షోరుహముల। పైపైప్రథమోదబిందుపటలమునిగి డెన్॥ ౨౭॥ సీ॥ పెరిగిసూచీముఖాభేద్యంబులగు సంధకారధారాచ్ఛటల్ గాలుకొ నినఁగర్జద్వరాపాదకంబులై దంభోళిగంభీరరవములుగడలుకొనిన। ముజ్జ్వంబులము చ్చమునింగింపఁగాఁజాలుసీఁదగాడుపులుబిట్టెమరుకొనిన। దుర్గమకర్దమస్తోమసంఛ న్నభూములసోనవానలుముంచుకొనినఁ। జెదరకఱకాలఁగన్నుచిచ్చినవిధాన। నాథ సంకేతములకేగునడికిరేలు। కాయసంభవబాధాసహాయమగుచు। స్వైరిణీకోటని

=వంశముయొక్కవృద్ధి; వెదుళ్లవృద్ధి. లబ్ధిన్ = పొందుటచేత ॥ ౨౨ ॥ పొల్చెన్ = ఒప్పెను. అనన్=ద్రాఁగఁగా. తెరలు = బయలువెడలు. అలుగక=జీర్ణింపక ॥ ౨౩ ॥ మోవి=అధరము; ఒకానొకపండు. గేదంగిపూపుతేకు= పచ్చమొగలిపూరేకు; మొగలిరేకనెడి యాభరణము. సోయగము= అందము. ఊఁపుగన్నులసొబగు = చలింపఁజేయునట్టికన్నులయొక్క యందము; చలింపఁజేయఁబడునట్టి నెమలిపురికన్నులయొక్కయందము. బర్హిబర్హప్రభ = నెమలితుంచెయొ క్కప్రకాశము; దర్భపోచలయొక్క ప్రకాశము. ప్రతిఘటించెన్ = ఎదిరించెను. అంబుధరకా లసౌభాగ్యము=వర్షాకాలముయొక్కమనోజ్ఞత్వము ॥ ౨౪ ॥ సలిలంపు = నీళ్లుగల. ఊఁతకోలలు= ఊనుకొనుకఱ్ఱ. వానకాళులు=వానచినుకులధారలు ॥ ౨౫ ॥ గ్రావములు=రాతిగుండ్లు. వియో గి=విరహి; తనవారినెడబాసినవాఁడు. ద్రోహంబు=చెఱుపును. కెంగేలు=ఎఱ్ఱనిడాలుగలచేయి. వాహినులు=నదులు. పాథోధర=మేఘములయొక్క. కుంభద్రోణంబులు = కుండలుతూములు నుగా. అంభః=నీళ్లయొక్క ॥ ౨౬ ॥ ౨౭ ॥ సూచీముఖాభేద్యంబులు=సూదిమొనచేతనుభేదిం పరానివి. ఛటలు=సమూహములు. కాలుకొనినన్=నిండుకొనఁగా. ఆపాదకంబులు= కలుగఁ జేయునవి. దంభోళిగంభీరరవములు= వజ్రాయుధముయొక్కవెలితిలేనిధ్వనులు. ముచ్చముడిఁగిం పఁగాన్=మిక్కిలి ముడుఁగుకొనునట్లుచేయను. ఈఁదగాడుపులు = శీతవాయువులు. బిట్టు= శీఘ్రముగ. దుర్గమ=అణఁపరాని. కర్దమ=బురదయొక్క. సంఛన్న= చక్కఁగాఁగప్పఁబడిన. సోనవానలు=ముసరువానలు. నాథసంకేతములకున్=ప్రియులఏర్పాటుచోటులకు. నడికిరేలు= అర్ధరాత్రములందు. కాయసంభవ=మన్మథునియొక్క. స్వైరిణీకోటి= అంకుటాండ్రసమూహ

ర్ఘయుస్వైరథాటి॥ ౨౮। క॥ త్రిదశగురుప్రతిమానులు। నిదిపగలిదిరాత్రియనుచునే ఱుపఱుపలే। రుదళితహరినీలమణి। చ్ఛదనీలము మొగులుసూర్యచంద్రులమిన్గన్॥ ౨౯॥ క॥ తరణిలయానంతరమునఁ। గరమమరుదిగంతములనుఖద్యోతంబుల్। మరల గఁగ్రైజసస్పష్టికిఁ। బరమాణుచయంబుగూడఁబడుచతీదమునన్ ॥ ౩౦॥ సీ॥ ఇంద్రచా పంబుగాదిద్దివాళితలమున సవరించుబర్హిపింఛంబుగాని। భిదురఘోషంబుగాదిది పాంచజన్యసంజాతగంభీరఘోషంబుగాని। యాశ్రయించినబలాకావళిగాదిది హా రిముక్తాహారయష్టిగాని। యిదికోలమెఱుఁగుగాదుదిరిబంగారంపుఁబసిమిగ్రమ్మెడు పచ్చపట్టుగాని। వృష్టిగాదిదికరుణాంబువృష్టిగాని। నీలమేఘంబుగాదిదినీలవర్ణుఁ। డౌరనామ్రోలఁబ్రత్యక్షమయ్యెననుచు। హర్షపులకితతనువయ్యె నవ్వధూటి॥ ౩౧॥ వ॥ ఇట్లనవరతధ్యానధారాప్రవాహమగ్నహృదయయగు నాగగనావలగ్నకు నిఖ లజగద్వలయంబును విష్ణుమయంబైతోఁచె నంతభక్తవత్సలుండగు శ్రీవత్సవత్సుం డు॥ ౩౨॥ సీ॥ అరచంద్రులోనిచిహ్నాంశంబునుంబోలె నుదుటఁగస్తురిబొట్టుపదను కొనఁగ। గగనంబునందలిఖరమరీచియుఁబోలె నురమునఁగౌస్తుభంబొఱపుమీఱ। సు రభూజశాఖలఁజుట్టుతేఁటులుఁబోలెఁ గేలఁబచ్చలకడియాలుమెఱయఁ। గొదమసం పెఁగమొగ్గతుదఁబొన్నవిరివోలెనుముక్కునముంగఱముత్యమమర। నీలగిరిగప్పువెన్నె లనిగ్గుఁబోలె। నవకమగుమేనహరిచందనంబువొదువ। వివిధమణిభూషణప్రభల్ వె లయఫలిత। కల్పతరులీలరాధయగ్రముననిలిచి॥ ౩౩॥ ఉ॥ శ్రీదనరన్ గృపారసము చిల్కఁదపోనలజాయమానహృ। త్ఖేదముమాసిపించితనకేలనుగేల్దెమలించి నిర్భరా। హ్లాదమెలర్ప నయ్యువతి నర్థశరీరము నట్లు ప్రోచెన। య్యాదవరాజవంశమణియ

ను. స్వైర=యథేచ్ఛమయిన ॥ ౨౮ ॥ ప్రతిమానులు=సమానులు. మొగులు=మేఘము॥ ౨౯॥ తరణిలయానంతరమునన్=ప్రొద్దుగ్రుంకినపిమ్మట. ఖద్యోతంబులు=మిడుఁగుఱుఁబురుగులు. తైజస=తేజస్సుగలవానియొక్క ॥ ౩౦॥ బర్హిపింఛము=నెమలిపురి. భిదురఘోషంబు=పిడుగుచప్పు డు. బలాకావళి=కొంగలచాలు. హారి=మనోజ్ఞమయిన. యష్టి=సరము. కోలమెఱుఁగు=వం కరలేనిమెఱపు. ఉదిరి=అపరంజి. మ్రోలన్=ఎదుటను. హర్షపులకితతనువు=సంతోషముచేతఁగ గుర్పాటునొందినదేహముగలది ॥ ౩౧ ॥ అనవరతధ్యానధారాప్రవాహమగ్నహృదయ=ఎడతెగ నిధ్యానముచేయుధోరణియనెడిప్రవాహమునందు మునిఁగినమనసుగలది — ఎడతెగకధ్యానముచే యునది. గగనావలగ్నకున్ — ఆకాశమువంటి నడుముగల దానికి— రాధకు. జగద్వలయము= వలయాకారమయినలోకము. శ్రీవత్సవత్సుండు= శ్రీవత్సమనుమచ్చ ఱొమ్మునందుఁగలకృష్ణమూ ర్తి ॥ ౩౨ ॥ పదనుకొనఁగన్=చెమ్మగిల్లఁగా. ఖరమరీచి=సూర్యుఁడు. ఒఱపు=అందము. సుర భూజ=కల్పవృక్షముయొక్క. కొదమ=లేఁతదైన. విరి=పువ్వు. ముంగఱ=ముక్కఱ. నిగ్గు=తే టనకాంతి. నవకము = మృదువైనది. హరిచందనంబు= పచ్చగందము. అగ్రమునన్=ఎదుట॥ ౩౩॥ చిల్కన్=ప్రసరింపఁగా. జాయమాన=పుట్టుచున్న. ఖేదము= శ్రమము. తెమలించి=

ద్రిజనేలినశూలిపోలికన్॥ ౩౪॥ క॥ రాధాసంగమముదితుని। మాధవుఁగనియోటు
వడినమాడ్కిఁ దెరలెశం। పాధరము తనదువర్ణము। బాధితమగు నేని వెలుకఁబాఱు
ఘనుండున్॥ ౩౫॥ క॥ నీలాంజనవర్ణుఁడు రా। ధాలీలావతిననఁగి పెనఁగి తనరెడుకర
ణిన్। గాలము శరత్సమాగమ। హేలాసౌభాగ్యమహిమ నేపువహించెన్॥ ౩౬॥ సీ॥
కలఁకనీరెంతయు గతకల్మషముఁ జేసెఁ గతకాఫలము రీతిఁ గలశసూతి। పాపటదీర్చె
భూభాగంబు నాస్యాన శాదంబు శకటౌఘచక్రధార। శిఖితాండవము కళాసికఁ జేసె
సడలించెఁ గఱకుటీఁకల పేరికాసెబిగువు। ఉడిగి సజడివానలుదయించె వెండియుఁ గరి
ఘటామదవృష్టికైతవమున। తెల్లుశోభిల్లె మంకెనలుల్లసిల్లెఁ। గాలకంధరవాహంబు
గఱ్ఱుఱేఁగె। ముదితశతగోపకన్యకావదనతులిత। లలితరుచిఁ బొల్చె రాకాకళాధరుం
డు॥ ౩౭॥ క॥ చనుమొలకలుగల కన్యా। జనములఁ బురుడించెఁ బద్మసరసీరేఖల్। నన
విలుతుమిట్టకోలలు। వనరుహముకుళములుగా నవచ్చుటకతనన్॥ ౩౮॥ క॥ అలరాధి
కాధరాధర। దళములయదుభర్తనినుచు దంతక్షతరే। ఖలుఁబోలెఁ గ్రొత్తవంకెన।
యలరులపైఁ దేఁటులమరె నాసమయమునన్॥ ౩౯॥ తే॥ పాంచజన్యంబు రాధికా
చంచలాక్షి। కంధరకు నోడి యొచట నోకాఁగిపోవఁ। దద్గతధ్వనితద్భర్తదాయ
యనియొ। చేరె వృషభంబు కంఠకుటీరవాటి॥ ౪౦॥ తే॥ పుండరీకునిరక్షింప భూమి
భారు మణఁప నవనీతలంబున నవతరిలిన। యల్లునిగుఱించివచ్చుదుగ్ధాబ్ధియనఁగఁ। జం
ద్రికాపాండుజలధరచ్ఛాయవొదలె॥ ౪౧॥ సీ॥ కలుగకుండిన నేమి కడిమిపువ్వుల
తావి ననిచీనమరువ మెంతటికి నోప। దొదవకుండిన నేమి మదకేకినటనంబు చాలదె
యంచలసంభ్రమంబు। మెఱవకుండిన నేమి మెఱుఁగులపొలప మేతస్మాత్రము లెశాలి
ధళధళములు। సుడియకుండిన నేమి సోనవానల పెల్లు గజదానవృష్టికిఁ గడమకలదె। కా

కదలించి. ఎలర్పన్=అతిశయింపఁగా. ప్రోచెన్=పోషించెను॥ ౩౪॥ సంగమ=చేరికచేత. ముదితునిన్=సంతోషించినవానిని. ఓటువడిన=జయింపఁబడిన. తెరలెన్=చలించెను. శంపాధరము=మేఘము. వెలుకఁబాఱున్=వెలవెలఁబోవును. ఘనుండు=గొప్పవాఁడు; మేఘుఁడు॥ ౩౫॥ అనఁగి పెనఁగి=కలసిమెలసి. తనరెడు=అతిశయించెడు. శరత్సమాగమము=శరత్కాలము రాకయొక్క. హేలా=విలాసము యొక్క. ఏపు=ఆధిక్యమును॥ ౩౬॥ కతకాఫలము=చిల్లగింజ. కలశసూతి=అగస్త్యుఁడు. భూభాగంబు నాస్యానశాదంబు=భూప్రదేశము యొక్క ముఖభాగమునందలి బురదను. శిఖి=నెమలి. కళాసికఁ జేసి=నాట్యక్రియావిశేషముచేత. కరిఘటా=ఏనుఁగుగుంపులయొక్క. కైతవము=నెపము. కాలకంధరవాహంబు గఱ్ఱుఱేఁగెన్=వృషభము యొక్క మదము అతిశయించెను. కళాధరుండు=చంద్రుఁడు॥ ౩౭॥ ననవిలుతుమిట్టకోలలు=మన్మథునిపైనకలుకు బాణములు. వనరుహముకుళములు=తామరమొగ్గలు॥ ౩౮॥ ౩౯॥ కంధర=మెడ. క్రాఁగి=తపించి. దాయ=శత్రువు. కుటీరవాటిన్=గుడిసెచాలునందు॥ ౪౦॥ అవతరిలిన=పుట్టిన॥ ౪౧॥ ననిచిన=చిగిరించిన. పొలపము=ప్రకాశము. శాలి=వరిపైరుయొక్క. సోన=ముసురు. కడమ=తక్కువ. కారుకాలానన్=వర్షఋతువునందు. ఉరిలి=వదలి. ఓసరిలినన్=తొలఁగఁ

రు కాలానఁ గలిగినగౌరవంబు। చొకమైతోఁచె శరదృతుసౌష్ఠవమున। నురివితొల్లిటి
యధికారి యోసరిలిన। వెనుకయధికారియవికావె విభవకళలు॥ ౪౨॥ ఉ॥ పాఁడియుఁ
బంటయుం గలిగి పంకవిహీన మనోహరాంబువుల్। వేఁడిన నెల్లచోటఁ బ్రభవింపఁగ
భానుఁడు శీతభానుఁడున్। గాఁడినమేఘకాళిమవికారము మారముసేయనెంత
యున్। నాఁడెముచూపె శారదదినంబులు నిర్మలవార్తికాకృతిన్॥ ౪౩॥ సీ॥ రత్నగట్టి
రిమహీరమణులశ్వములకు భూరినీరాజనపూర్వకముగ। ఫలకగ్రహణముఁ జౌపద
ములగరిమంబుఁ బరఁగె బాలకులకు గురువులిండ్ల। దుమికి చిచ్చఱతోరణములు దూఱిన
వారు దూఱ వైరిక్కృతాంతుతోరణములు। భుజియించెఁ బ్రజభుజాభోజనంబులు సిగ
బంటిగాఁ దోలిక్రొత్తవంటకముల। నఖలదిగ్జయకాంక్షఁ బుష్పాయుధుండు। వెలిగు
డారంబులో వచ్చి విడిదిచేసె। మురళి మ్రోయించెఁ ద్రిభువనీమోహనముగ। రాధ
కింపుగ నాదినారాయణుండు॥ ౪౪॥ వ॥ ఇట్లు నిజజలనిమజ్జజ్జంతుజాలంబులకు ఋ
ణత్రయవిమోచన హేతువగు నా ఋణవిమోచనతీర్థంబునందపంబు చేసి రాధకృ
తార్థయయ్యె నయ్యాదవకిశోరంబును గృశోదరీసహాయుండై మాయాశబలితుండగు
జీవపురుషుని పరుసున వివిధభోగపరాయణుండై పరఁగుచుండె నయ్యెడఁ బుండరీకుని
ప్రకారం బాకర్ణింపుము॥ ౪౫॥ క॥ ఉపమింపఁగరాని తప। స్తపమునఁ గడువాఁడిమీరు
ధరణీసుమన। స్తపనుఁడు కమలవికాసం। బెపుడును నుడివోని తావి నింపు వహింపన్॥
౪౬॥ క॥ ఆద్యశివాధిష్ఠితమై। యుద్యజ్జ్యోతిర్జ్వాలాసయుతమై స్వశిరః। పద్యోద్భవమై
కడునన। వద్యము నౌదశశతారవనజమునందున్॥ ౪౭॥ చ॥ జొటజొటధారగావడి
యుచుం గడలెత్తు సుధారసంబు గ్రుం। గుటకుటనప్పటప్పటికిఁ గ్రోలుచు నాలుగు రెంపు
మూలలన్। గుటిలతదాల్చుభోగినిగ గుర్పొడమించుచు దక్షిణశ్రవ। స్తటపిసరత్పయో
దనినదంబునఁ జొక్కుచు మబ్బుగ్రక్కుచున్॥ ౪౮॥ ఉ॥ విచ్చినకమ్మదమ్ములకు విందు

గా॥ ౪౨॥ పంకవిహీనమనోహరాంబువులు=బురదలేని తేఁటనైన మనోహరజలములు. వేఁడినన్=కోరినను. శీతభానుఁడు=చంద్రుఁడు. కాళిమ=నల్లఁదనము యొక్క. శారద=శరత్కాలమునందలి॥ ౪౩॥ నీరాజన=ఆరతులు. ఫలకగ్రహణము=పలకపట్టించుట. చౌపదముల=చిందులు ద్రొక్కుటలయొక్క. చిచ్చఱతోరణములు=నిప్పుగుండముల చాళ్లు. సిగబంటిగాన్=తలమునుఁగ. వంటకములు=అన్నములు. మురళి=పిల్లనగ్రోవి॥ ౪౪॥ నిజజలనిమజ్జజ్జంతుజాలంబులకున్=తననీటియందు మునిఁగిన ప్రాణిసమూహములకు. ఋణత్రయవిమోచనహేతువు=దేవఋణము ఋషిఋణము పితృఋణము ననుమూఁడువిధములయిన ఋణములను తీర్చుకొనుటకు కారణము. అయ్యాదవకిశోరంబు=ఆయదువంశస్థుఁడైన పిల్లకాయ—కృష్ణుఁడు. మాయాశబలితుఁడు=మాయచేత పలురూపములఁ గనఁబడినవాఁడు. పరుసునన్=విధమున॥ ౪౫॥ ఉపమింపఁగన్=సరిపోల్ప. తపస్తపమునన్=తపస్సనెడి వేసంగియందు. ధరణీసుమనస్తపనుఁడు=బ్రాహ్మణుఁడనెడి సూర్యుఁడు. ఉడివోని=తూనని॥ ౪౬॥ ఉద్యత్=వెలుఁగుచున్న. స్వశిరఃపద్యోద్భవము=తనశిరోమార్గమునం బుట్టినది. దశశతారవనజము=సహస్రారకమలము॥ ౪౭॥ కడలెత్తు=అలలుకొట్టు॥ ౪౮॥ పిలినెట్టెము=

లుపెట్టు వెడందకన్నులున్ బచ్చనిపట్టుఁ బేరురముఁ బ్రాఁకినమచ్చయుఁ జిలి నెట్టెమున్ । బచ్చికచాయ యుంజిరుతపాయము గిల్లు వెలుంగునిచ్చలున్ । రచ్చ యొనర్పనందలపరాకునఁ దేలుచు వేడ్కనేలుచున్ ॥ ౪౯ ॥ చ. గురుజనభక్తియుం గపటగోపకుమారపదాబ్జసక్తియున్ । దరలఁగఁ బాపభూరుహవితానములీసము గాఁ జెలంగుభా । స్వరతర యోగసిద్ధుపునసౌఖ్యమునొందుచుఁ జిన్ని సొంకురా । హరణ మొనర్చిభూమిసురహంసము చాలఁ బ్రశంసనొందఁగన్ ॥ ౫౦ ॥ సీ. తన మొగంబులు ప్రాఁతమినుకుమానికములగములుద్భవిల్లెడుగనులు గాఁగఁ । దనకమండలువారిదనుజారిపాదార్ఘ్యమలవరించుటమాటచలము గాఁగఁ । దనమది నెద్దిదోఁచిననది యొక్కొక్కరూపాంతరంబునఁ బ్రోదివడయఁ । దనకట్టునజినరత్నముసృష్టిదీక్షకై కప్పినయదివో లెఁగప్పుఁజేర । వీచువీవనచేఁబూని వెనుకఁదనకుఁ । జిఱుతచను దోయి యొరగుగాఁ జేసి పలుకుఁ । జెలువగొలువంగఁ దోలుకారుకలఁకఫులుఁగు । మావురౌహుత్తునిలిచె బ్రహ్మమునిమౌళి ॥ ౫౧ ॥ చ. నిలిచినిలింపలోకతటినీతటినీరజహేమనీరజో । జ్జ్వలబిసనాళఖాదనమువంకనపొంకముమీరుక్రొవ్వనన్ । గళముగదల్ప లేనితురగంబు దటాలున డిగ్గి నమ్రతా । కలితశరీరు నిందిగిచి కాఁగిటఁ జేరిచెఁ బుండరీకునిన్ ॥ ౫౨ ॥ ఉ. చేరిచి సీమ మేసితకుశేశయలోచనగోచరాత్మనీ । వారికినీకునన్న నిని వారిరుహాసనుఁ బల్కనమ్మహా । దారుఁడ మేయభద్రసముదాయ నిదానము నీవు వచ్చుటన్ । సారసగర్భయుంకఁగొనసాగుఁ జుమీ కుశలంబు మాదెసన్ ॥ ౫౩ ॥ క. అనిపరమాసనమిడి త । న్ననిమిషులర్చించునట్టులర్చించె జగ । జ్జననస్థితిలయకారణ । జననజనిన్ సుజనమతిరజనిరజనీశున్ ॥ ౫౪ ॥ క. అర్చించినిలిచి చేతులు । గూర్చి పురస్థ్రితికిఁ జాఁచి గోవిందపదా । బ్జార్చారసపానవిధుఁడ । నచ్చితతదితరుఁ డుఱఁసు రాగ్రశిషల్కన్ ॥ ౫౫ ॥ సీ. విజ్ఞానవంద్యుఁడ వీ విశ్వనిర్మాతయాత్మారాముఁడ వీ త్రిలోకాధికారి । భ్రూమధ్యజనితరుద్రుండవీ మహామతియజ్ఞాతచర్యుఁడ వీ ప్రాజ్ఞతముఁడు । సర్వావయవజప్రజావ్రజుఁడవీ వే

పికిలిపిట్టయీఁకలు చెక్కి సతలసాగ. ఇచ్చలోన్ = మనస్సునందు. రచ్చ యొనర్పన్ = కొలువు చేయఁగా — నసింపఁగా ॥ ౪౯ ॥ తరలఁగన్ = చలింపఁగా. భాస్వరతర = మిక్కిలి వెలుఁగునట్టి. చిన్నిసొంకురాహరణము = జ్ఞానమనెడి తామరతూఁడు మూసును భుజించుట ॥ ౫౦ ॥ ప్రాఁతమినుకుమానికములగములు = వేదములనెడి రత్నసమూహములు. ప్రోది = రక్షణము. అజినరత్నము = శ్రేష్ఠమయిన చర్మము. ఒరగు = అనుకానెడిదిండు. పలుకుఁజేలువ = సరస్వతి. తోలుకారుకలఁకఫులుఁగు రాహుత్తు = బ్రహ్మ. (తోలుకారుకలఁకపులుఁగు = వర్షాకాలము కలఁతనొందుపక్షి; హంస. మావు = గుఱ్ఱము. రాహుత్తు = రాతు) ॥ ౫౧ ॥ నీరజ = రేణువులులేని. బిసనాళఖాదనమువంకన = తామరతీఁగ కాండలను తినెడిప్రక్కనే ॥ ౫౨ ॥ సితకుశేశయలోచనగోచరాత్మ = విష్ణుఁడు విషయమయిన మనసుగలవాఁడా ॥ ౫౩ ॥ జనిన్ = పుట్టుకగలవానిని. రజని = రాత్రికి. రజనీశున్ = చంద్రుని ॥ ౫౪ ॥ ౫౫ ॥ నిర్మాత = నిర్మించువాఁడు. భ్రూమధ్యజనితరుద్రుండు = కనుబొమలనడుమఁ బుట్టినరుద్రుఁడుఁగ

ల్పుముఖ్యాత్ముఁడవీ త్రయీమూలభూతి । దక్షాదికప్రజోద్భవహేతువీ యయ్యేకర్మైకసాక్షియీ నిర్మలుండవు । శాంతుఁడవీ తండ్రు వాఙ్మనఃకాంతుఁడవీ తఁడు । నసఁగ వెలుఁగొందునీవు నాకతథిక్షైతి । వేనుతోలుమేనఁ జేసినదెట్టినోము ॥ ౫౬ ॥ మ. అరుణావిష్కృతిభాస్వరోదయముఁ బద్మామోదమంభోరుహా । కరముల్ వేలుపువిల్ ప్రవర్షణమునోంకారంబుమంత్రాంకుర । స్ఫురణంబుల్ ప్రకటింపఁగా మొదలనుద్భూతంబులైనట్టులీ । శ్వరుఁడే తెంచుటకున్ ద్వదాగమము హాసంసూచకంబయ్యెడున్ ॥ ౫౭ ॥ ఉ. త్వాదృశులందునందకము చాలుచు వేల్పు వసించునట్టుల । ర్చాదులనాఁడియుండఁడని యాడుదు రల్లగుటన్ సమస్తవ । స్త్వాదయహేతుభూతి వెలుఁగొందెదు మీరిట కిల్లువచ్చుటన్ । శ్రీదయితాగమంబు కదుఁ జేరువయౌ నని నిశ్చయించితిన్ ॥ ౫౮ ॥ క. నావిని నగుమొగమున న । ద్దేవజ్యేష్ఠుండు వాసుదేవప్రియసం । భావించి సజలజలధర । రావనిభగభీరకంధరధ్వనిఁ బలుకున్ ॥ ౫౯ ॥ చ. ఒసఁగెద నీకు వేఁడు వర మోపరమవ్రత యొద్దియేనియున్ । మసలక యన్న నన్నయసమన్వితుఁ డిట్లనుసట్టిఁ డేనియున్ । బిసరుహగర్భ మర్భవవిభేదనుపైఁ దలఁపుందదీయసం । గసుఖమఖండధర్మపరికర్మముఁ గూర్మి నొసంగు నాకొగిన్ ॥ ౬౦ ॥ చ. అనవ్రుడునల్లయిచ్చికమలాసనుఁ డాశమశాలిఁ బల్కెనో । మునివర నీవు సేయు తపముల్ జపముల్ బెరరేఁప నెల్లనే । టనభవదగ్రవీథికిఁ గడారపటుండిటు వచ్చుమున్నె యా । యననిను నేలినాఁడు చరితార్థుఁడ వీవు చతుర్థసంపదన్ ॥ ౬౧ ॥ క. నీయాశ్రేత్రము నోముని । నాయక దేవర్షినరగణప్రార్థితని । శ్శ్రేయసవదాన్యమగు నని । పోయెం బయోజాతసూతి పోయిన నతఁడున్ ॥ ౬౨ ॥ ఉ. ధాతఁ దలంచిమ్రొక్కి యవదాతసరోజగళాత్ముఁ గాంచి లో । బ్రాఁతి పెనంచి యన్నలువపల్కులు సత్యములో కొకొ్కవాక్కథా । శ్రోతముకుందుఁ డెందుననుఁ బోఁటికి దక్క నెవక్కకేమి భ । క్తాతురతాపహారి దనుజారి యనావిన మేలు భోక్తలన్ ॥ ౬౩ ॥ సీ. అవచూడబర్హిబర్హమున నొండొంటిసిక్కములంటిచక్కిఁ జిక్కము దలిర్పఁ । బంటకార్వెలిదమ్మిదంట గెంటసమాడు వెడఁదకన్నులకాంతి వెల్లివిరియ । మెఱుఁగుఁజెక్కుల

లవాఁడు. త్రయీ = మూఁడువేదములసముదాయము. వాఙ్మనఃకాంతుఁడు = సరస్వతికిఁ బ్రియుఁడు ॥ ౫౬ ॥ అరుణావిష్కృతి = అరుణోదయము. హా = ఔరా ॥ ౫౭ ॥ పూని = అవలంబించి. శ్రీదయితాగమము = విష్ణుదేవుని రాక ॥ ౫౮ ॥ కంధరధ్వనిన్ = కంఠధ్వనితో ॥ ౫౯ ॥ మసలక = ఆలస్యము చేయక. దుర్భవవిభేదనుపైన్ = చెడ్డజన్మములను చెఱుచువాఁడైన విష్ణునిమీఁద ॥ ౬౦ ॥ పెర రేఁపన్ = ప్రేరేపింపఁగా. కడారపటుండు = గోరోజనపువన్నెవస్త్రముగలవాఁడు — విష్ణుఁడు. చరితార్థుఁడవు = కృతార్థుఁడవు. చతుర్థసంపదన్ = మోక్షము కలిమిచేత ॥ ౬౧ ॥ నిశ్శ్రేయసవదాన్యము = మేలునిచ్చునది ॥ ౬౨ ॥ అవదాత = తెల్లని. ప్రాఁతి = ప్రేమ. వాక్కథాశ్రోత = మాటలచేతను కథలచేతను కూర్పఁబడినవాఁడగు ॥ ౬౩ ॥ అవచూడ = సిగయందలి. పంటకాఁపు = శరదృతువు. వెలిదమ్మిదంటన్ = శ్రేష్ఠమయిన తెల్లదామరను. గెంటసమాడు = పరిహసించు. వెల్లి

మీఁక మిట్టించి మొసలివాగడమద్దికాయలతళుకులమర । వక్షస్థ్సలమున శ్రీవత్సకౌ
స్తుభవైజయంతులిందిరతోడివంతువడయ । నిమ్ననాభియుఁ ద్రివళివల్గితజఠరము । క
రకలితచిత్రభస్త్రిశంఖములునమర । వన్మనంబున నేప్రొద్దుమలయుచున్న । ధూర్త
బాలుఁడు సామ్రోలఁదోఁచునాకు ॥ ౧౪ ॥ క ॥ అనియోగతిమీమాంసా । వనిమా
నసమ్పృగముఁద్రిప్పువైష్ణవరత్నం । బునకునిజదక్షిణేక్షణ । వనజచ్ఛదమదరెత్తభనివ
హపిశునంబై ॥ ౧౫ ॥ తే ॥ నాఁడుమఱునాఁడునవ్విప్రనందనుండు । ధాతమాటల
చందంబుదానవారి । తనకడకువచ్చురాములుదలఁచితలఁచి । ముచ్చటలయేటిలోఁగ
లమునిఁగిమునిఁగి ॥ ౧౬ ॥ వ ॥ మూఁడవనాఁడు యథాకాలప్రబుద్ధుండై పూర్వాశ్రి
తసిద్ధాశ్రమంబున బద్ధపద్మాసనాసీనుండై ॥ ౧౭ ॥ క ॥ కరివదనదేవతామిళి । ద
రుణాభచతుర్దళాఢ్యవాదిమసాంతా । ధరయుతమగు నాధారాం । బురుహంబునఁ
గలుగువలపుబుగులుకొనంగన్ ॥ ౧౮ ॥ క ॥ పూనఁదటిత్ప్రభషడ్దళ । మైనలువవ
సింపబాదిలాంతాక్షరసం । ధానస్ఫుటమగుస్వాధి । ష్ఠానాబ్జమునందు వెడలసత్సౌ
రభముల్ ॥ ౧౯ ॥ క ॥ డాద్యనుఫాంతికమును నీ । లద్యుతియుఁబురాణపురుషలా
లితముసుధీ । వేద్యమునగుదశపత్రస । ముద్యన్మణిపూరకమున మొలవఁగదావుల్ ॥
౨౦ ॥ క ॥ శైవముద్వాదశదళరే । ఖావళితకఠంబుకమ్రకనకచ్ఛాయా । శ్రీవహ

వాడువన్ = ప్రవహింపఁగా — అతిశయింపఁగా. మిట్టించి = మీఁదికెగిరి. మొసలివాగడమద్దికాయలతళుకులు = మకరకుండలముల కాంతులు. వంతు = సామ్యము. నిమ్న = లోఁతైన. త్రివళి = మూడుముడుఁతలచేత. చిత్రభస్త్రి = నానావర్ణములుగల తిత్తి. మలయు = తిరుగు. మ్రోలన్ = ఎదుట ॥ ౧౪ ॥ మీమాంసావనిన్ = పరబ్రహ్మప్రతిపాదకశాస్త్రమనెడిభూమియందు. దక్షిణేక్షణవనజచ్ఛదము = తామరరేకువంటి కుడికన్ను. పిశునంబు = తోఁపించునది ॥ ౧౫ ॥ ౧౬ ॥ ప్రబుద్ధుండు = మేలుకొన్నవాఁడు ॥ ౧౭ ॥ కరి...యుతము = విఘ్నేశ్వరుఁడు దేవతయు ఇంచుకయెఱ్ఱని కాంతియు నాలుగు రేకులును గలదియు వశషస వర్ణములతోఁ గూడినదియును. ఆధారాంబురుహంబు = ఆధారకమలము. వలపు = వాసన. బుగులుకొనంగన్ = నిండుకొనఁగా ॥ ౧౮ ॥ తటిత్ప్రభన్ = మెఱపుయొక్క వెలుఁగువంటి వెలుఁగుతో. షడ్దళము = ఆఱు రేకులుగలది. నలువ = బ్రహ్మ. బాదిలాంతాక్షరసంధానస్ఫుటము = బభమయరలవర్ణముల కూర్పుచేత ప్రకాశించునది. స్వాధిష్ఠానాబ్జము = స్వాధిష్ఠానకమలము. సత్సౌరభములు = మంచివాసనలు ॥ ౧౯ ॥ డాద్యము = డవర్ణము మొదటిదిగాఁగలది. ఫాంతికము = ఫవర్ణము కడపటిదిగాఁ గలది. అనఁగా డఢణతథదధనపఫవర్ణములుగలది. నీలద్యుతి = నల్లని కాంతిగలది. పురాణపురుషలాలితము = విష్ణుదేవతాకమగుటచే మనోజ్ఞమైనది. సుధీవేద్యము = పండితులచేఁ దెలియఁదగినది. దశపత్రసముద్యన్మణిపూరకమునన్ = పది రేకులచే వెలుఁగునట్టి మణిపూరకకమలమునందు. మొలవఁగన్ = పుట్టఁగా. తావులు = పరిమళములు ॥ ౨౦ ॥ శైవము = శివుఁడు దేవతగాఁ గలది. ద్వాదశదళరేఖావళితకఠంబు = పన్నెండు రేకులచేత చుట్టఁబడిన కఠవర్ణములాద్యంతములుగాఁ గలది — అనఁగా కఖగఘఙచఛజఝఞటఠవర్ణములుగలది. కమ్రకనకచ్ఛాయాశ్రీవహము = ప్రకాశించునట్టి బంగారువన్నెయొక్క కలిమిని వహించినది. బంగారువన్నె

మునానాహత । మేవేళంజెడనిగంధమిగురొత్తింపన్ ॥ ౨౧ ॥ పదియాఱురేకు
లందును । బదియాఱుసౌరంబులుండఁ బరమజ్యోతి । ష్ప్రదమైసురమునివశతన్ ।
బొదలువిశుద్ధమునఁబొంకముగఁబరిమళముల్ ॥ ౨౨ ॥ క ॥ దళయుగమునహంక్షం
బులుపొలుపొందఁజిదంశమగుచభూరిమణివిభా । వళిఁదగునాజ్ఞాపురమునఁ । గల
వాసనలేసరేఁగికడలుకొనంగన్ ॥ ౨౩ ॥ ఉ ॥ ఇంతకునూర్ధ్వమైశిరసునిక్కననధో
ముఖమూర్తిఁబొల్చియత్యంతవికాసశాలియయియాద్యశివాశ్రయమైసహస్రప ।
త్రాంతరచిత్సుధారసమహాఝరదుర్దినమాచరించున । ద్దాంతరపుష్పవంగలుగుతో
రపుఁగంపులుపెంపుమీఱఁగన్ ॥ ౨౪ ॥ చ ॥ కనదరుణప్రభావిభవగర్వమఖర్వముగా
నొనర్చుచుం । దనువుతళుక్కునన్మెఱవఁదత్సరసీరుహపత్త్రి పేరిని । చ్చెనవడినె
క్కినిక్కినిజజిహ్వకఁజాఁచిలలాటమధ్యసం । జనితసుధామయూఖసుధసర్పపురంధ్రి
కతోగ్రిలిసోలఁగన్ ॥ ౨౫ ॥ క ॥ హృన్మణిసూత్రకృతియగు । చిన్మూర్తిఁబురాణపు
రుషుశేషావాసుం । గన్మోగిచిలోనిచూపున । సన్మునిఁడతఁడుచూచుసమయము
నందున్ ॥ ౨౬ ॥ దండకము ॥ కడిఁదియసురధేనుకన్ ధేనుకుత్క్షీలదంభోళిసంస్తం
భదోస్తంభసంభూతశౌర్యాగ్నిచేఁ గాఁచి గోలోకముంగాచి గోవర్ధనక్షోణిభృ

గలిగిప్రకాశించునది. అనాహతము = అనాహతకమలము. ఇగురొత్తింపన్ = చిగుర్చునట్లు చేయఁగా — అతిశయింపఁజేయఁగా ॥ ౨౧ ॥ పదియాఱుసౌరంబులు = అకారము మొదలుగాఁగల పదియాఱచ్చులును. పరమజ్యోతిష్ప్రదము = మేలయిన వెలుఁగునకుచోటు. సురమునివశతన్ = నారదుఁడు అధిదేవతగాఁ గలదియగుటచేత. పొదలు = వర్ధిల్లునట్టి. విశుద్ధమునన్ = విశుద్ధకమలమునందు. పొంకముగన్ = పొందికైనదిగాఁగా ॥ ౨౨ ॥ దళయుగమునన్ = రెండు రేకులచేత. హంక్షంబులు = హంక్షంఅనువర్ణములు. పొలుపొందన్ = పొందుపడఁగా. చిదంశము = జ్ఞానాంశమైనది. భూరిమణివిభావళిన్ = విశేషమయిన మాణిక్యకాంతిపఙ్క్తులచేత. తగు = ఒప్పునట్టి. ఆజ్ఞాపురమునన్ = ఆజ్ఞాచక్రమయిన కమలమునందు. ఏసరేఁగి = మిక్కిలి రేఁగి. కడలుకొనంగన్ = అతిశయింపఁగా ॥ ౨౩ ॥ ఇంతకున్ = ఈ చెప్పఁబడిన వానికన్నిటికి. ఊర్ధ్వమై = మీఁదై. శిరసునిక్కన్ = మూర్ధస్థానమునందు. అత్యంతవికాసశాలి = మేరలేని వికాసముచేత ఒప్పునది. ఆద్య = మొదటివాఁడైన. సహస్ర... దుర్దినము — సహస్రపత్ర = వేయి రేకులుగల సహస్రారకమలముయొక్క. అంతర = లోపలి. చిత్ = జ్ఞానరూపమైన. సుధా = అమృతముయొక్క. రస = జలముచేనైన. మహాఝర = దొడ్డ సెలయేటివలన. దుర్దినము = మబ్బుకమ్ముటచే సూర్యరశ్మి లేనిదినమును. ఆచరించునద్దాంతరపుష్పవన్ = చేయునట్టి యాదాంతిపుష్పనందు. తోరపుఁగంపులు = అధికపరిమళములు. పెంపుమీఱఁగన్ = వృద్ధిచేత అతిశయింపఁగా ॥ ౨౪ ॥ అఖర్వము = తక్కువకానిది. మెఱవన్ = వెలుఁగఁగా. జిహ్వకన్ = నాలుకను. సుధామయూఖసుధన్ = చంద్రునియందలి యమృతమును. సర్పపురంధ్రిక = ఉత్తమయైన సర్పస్త్రీ ॥ ౨౫ ॥ చిన్మూర్తిన్ = జ్ఞానస్వరూపుని. మొగిచి = మూసి ॥ ౨౬ ॥ కడిఁది = అసాధ్యుఁడైన. ధేనుకుత్క్షీలన్ = గోవర్ధనపర్వతముచేత. దంభోళిసంస్తంభి = వజ్రాయుధమును నిలిపిన. దోస్తంభ = స్తంభమువంటి భుజమునందు. సంభూత = పుట్టిన. శౌర్యాగ్నిచేన్ = శూరత్వపు నిప్పుచేత. గ్రాఁ

త్కందరక్షోణిఁ గ్రీడించు విన్నాణి పెన్నాటకంబైన కాఱిల్లు న్నెఱకల్గు పెఱదళ్తు లెఱనల్లడల్ జిలుకు నెమ్మోము జాబిల్లి శోభిల్ల నుత్ఫుల్లగల్లద్వయిన్ హత్తి మత్తిల్ల నర్తించుచున్ మాకరాకార రేఖాభిరామంబులౌ కుండలంబుల్ సమగ్రప్రభామండలంబుల్ చలింపన్ నిలింపాళు గాసాకృతిన్ మాసరంబైన మాయూరపింఛంబుతో నైక్యముంబొందు నిక్కంబుచే గొప్పదై కొప్పుగన్పట్టఁ గన్పట్టఁగాఁగ్రొవ్విరివెంటన్ మహోఫాలపట్టంబుపై నెట్టుకో, నిగమకమలగంధముల్ సంధిలంజేయు నాసాపుటిన్ బ్రస్ఫుటస్ఫూర్తి వర్తింపదృశ్యర్ధను స్సంపదల్ పెంపుమీరం గరంగ్రుచిన్ శాక్వరస్కంధబంధుత్వగంధంబు రూపించు మూఁపుల్ పురాయింపనింపారు రేఖాత్రయీ మైత్రి నేత్రప్రియంబిచ్చుచున్ గంబుపాకంబునం బంధురంబై వలత్కంధరం బొప్పఁగ న్పెక్కు నీలంపుఁ గంబంబులం బోలు బల్దేలు లీలావిభూషావళిం జాలభాసిల్ల నుల్లోకసౌందర్యధుర్యస్థితిన్ విస్తృతంబౌ నురస్సీమ జీమూతమై హారవర్ణోపలశ్రేణి రాణించు మించుం బురాణింపఁగాఁజేయ నచ్ఛోనయుచ్చాన భానుచ్ఛవిన్ దుచ్ఛముం జేసి కంజాతవాసాంఘ్రి కంజాతలాక్షాంక శంకావహంబైన పంకేజరాగంబి గుర్వంగ, శ్రీచరణయుగళ హాటకంబై కనద్ధాటికోద్యత్తులాకోటులూటాడుచున్ జాటువాచాటతం జాటి ముప్పేటగాఁ జుట్టినన్ దీఁగచుట్టుల్ గటిన్ సంఘటిల్లన్ దటిల్లేఖలేఖర్షభుం జేరి రంజిల్లునా నుల్లలత్కాంతి గోయష్టి యుత్కృష్టమై హెచ్చగా

చి—కాల్చి. గోలోకముల్—గోవులసమూహమును. క్షోణిభృత్—కొండయొక్క. కందరక్షోణి—గుహాప్రదేశమునందు. విన్నాణి—నేర్పరి. పెన్నాటకంబు—మిక్కిలిచలించుటగలది. కాఱిలు—ప్రకాశించునట్టి. పెద్దళ్కులన్ — అధికమయినతళతళయనుకాంతులను. చిల్కు — వ్యాపింపఁజేయునట్టి. ఉత్ఫుల్లగల్లద్వయిన్—వికాసముగలచెక్కిళ్ల జంటయందు. హత్తి — అంటి. మాకరాకారరేఖాభిరామంబులు — మొసలియాకృతివంటియాకృతిగలరేఖలచేత మనోజ్ఞములయినవి. సమగ్రప్రభామండలంబులు—కొఱఁత లేని వెలుఁగుల సముదాయముగలవి. మాసరంబు — అతిశయించినది. మాయూరపింఛంబు— నెమలియీఁకలకుచ్చు. శాక్వరస్కంధబంధుత్వగంధంబున్—ఎద్దుమూఁపురమునుబోలినిక్కుగలగర్వమును. పురాయింపన్ — విజృంభింపఁగా. కంబుపాకంబునన్—శంఖమువిధమున. బంధురంబై — నిమ్నోన్నతములుగలదై. వలత్కంధరంబు—గుండ్రనిమెడ. ఉల్లోక—లోకాతీతమయిన. విస్తృతంబు—విరివియైనది. జీమూతము — మేఘము. హారవర్ణోపలశ్రేణి — ముత్యాలపేరులనెడివడగండ్లచాలు. రాణించు—ప్రకాశించునట్టి. మించుల్—మెఱపును. పురాణింపఁగాన్—వర్ధిల్ల. ఉచ్చాన—దట్టమయిన. భానుచ్ఛవిన్ — మోకాళ్లకాంతిని. కంజాతవాస—లక్ష్మీదేవియొక్క. లాక్షాంక— లత్తుకగుఱుతులనెడి. శంకా—సందేహమును. ఆవహంబు—కలిగించునది. పంకేజరాగంబు—పద్మరాగము— కౌస్తుభమణి. ఇగుర్పంగన్ — చిగిరింపఁగా—ప్రకాశింపఁగా. హాటకంబు—బంగారు. తులాకోటులు—అందెలు. ఊటాడుచున్—కదలాడుచు. చాటు—చాటించు. వాచాటతన్—మాటకారితనమును. కటిన్—మొలను. తటిల్లేఖ—మెఱపుతీఁగ. లేఖర్షభున్—ఇంద్రుని. ఉల్లలత్—తళతళలాడుచున్న. గోయష్టి—ఆవులను తో

నిచ్చకున్ వచ్చుచున్ గచ్చకాయల్ కరాధిష్ఠితాజాండషండంబులో నాఁగడున్ జిగ్రభస్త్రింబునన్ నిచ్చనంబొల్పుగాఁగల్పకస్వచ్ఛగుచ్ఛంబు సత్యార్థమై నిత్యముంగ్రొత్తగాఁబూనియున్నాడనన్ భవ్యశంఖంబు సవ్యాగ్రహస్తంబునందిమ్ముగా దివ్యభూషావిశేషార్భటుల్ గ్రమ్మ లేఁదెమ్మెరల్ గ్రమ్మఁగా నమ్రదిక్పాలకప్రస్తుతుల్ స్వస్థలంబంటగా నంటఁగా రాక రాకాసుధాభానుభానూజ్జ్వలజ్జ్వాలకీలాకులప్రోద్ధరీధాక్కృదారూఢగాఢత్విడౌఘంబు మోఘంబుగా మేఘవీధింధరాధో జగద్ధోరణిన్ దోరణల్ గట్ట, యాదవరమణుండు నాభిసంజాతకంజాతజాతుండఖండాంఘ్రిపీఠీభవద్విశ్వవిశ్వంభరాభాగుఁడాభోగవద్భోగి భోగాసనుండాసవామోదమాధుర్యధుర్యాసురస్త్రీకపోలద్వయీపత్ర రేఖాపకారక్రియాప్రౌఢచక్రాంకుఁడోంకారసర్వస్వ నిర్వాహకుండుర్వి చే దుర్వహాంగప్రభాగుర్వి చే నూషధుల్ గన్నపృథ్వీధ్వపృథ్వీశముఖ్యుండు పుండ్రేక్షుకోదండలక్షాభుఁ డంచద్దరస్మేరసారుండుదారుండు దారోత్తముల్ నీలయున్ బాలయున్ లక్ష్మియున్ పద్మలాక్షీశిరోరత్నమున్ భూమియున్ భామయున్ బ్రేమఁగామించి వెన్నాడఁగామించి పంచాబ్దుఁడయ్యున్ గడున్ బ్రోడకాబోడలుంజూడఁగా లేని పెన్నిక్కనిక్కంబయా విష్కృతింజూపి దీపించియుండెన్ ॥ ౭౭ ॥ క ॥ కనుదెఱచి తనదులోనం । గనుదేజము ప్రోలఁగాంచి కమలాసనుఁడా । డినయట్లనిక్క మయ్యో నే । వినఁగననిది క్రొత్తయనుచు వెసనుత్థితుఁడై ॥ ౭౮ ॥ సీ ॥ చామరధ్వజశంఖచాపప్రముఖచిహ్నలలిత పదార్పణాలంకృతమహీ । దళితోపరిత్వగుజ్జ్వలదంశుమత్ఫలాస్తం భాభిరామోరుదండ

శిదుకట్టి. కరాధిష్ఠిత—చేతియందుంచుకోఁబడిన. షండంబులు—సమూహములు. లేఁదెమ్మెరలు—లేఁతవాయువులు. నమ్ర—వంగిన. కమ్ర—మనోజ్ఞమైన. సుధాభాను— అమృతకిరణుఁడు—చంద్రుఁడు. ఉజ్జ్వలత్ — వెలుఁగుచున్న. జ్వాలకీలాకుల — మంటల లేశముచే కలఁతనొందిన. ఉద్ధరీధాక్కృత్—అవమాన పఱుచుచున్న. ఆరూఢ—మీఁదికి ప్రసరించిన. గాఢత్విడౌఘంబు— అధికకాంతిసమూహము. మోఘంబు— కొట్టుపడినది—వ్యర్థము. అధోజగద్ధోరణిన్ — క్రిందిలోకము విధమున. దోరణల్గట్ట— బారులుదీర. నాభిసంజాతకంజాతుండు— బొడ్డునందుఁబుట్టిన బ్రహ్మగలవాఁడు. పీఠీభవత్ — పీఠముగాఁజేయఁబడిన. విశ్వ— సమస్తమయిన. విశ్వంభరాభాగుఁడు— భూప్రదేశముగలవాఁడు. ఆభోగవత్—పరిపూర్ణత్వమువంటి. భోగిభోగాసనుండు— పాముశరీరము పీఠముగాఁ గలవాఁడు. ఆసవ — మద్యముయొక్క. ఆమోద—పరిమళముయొక్క. పత్రరేఖా—మకరికాపత్రపు రేఖలకు. చక్రాంకుఁడు— చక్రముగుఱుతుగలవాఁడు. దుర్వహాంగప్రభాగుర్వి—వహింపరాని అవయవముల కాంతిచేత గొప్పది. పుండ్రేక్షుకోదండలక్షాభుఁడు — మన్మథులయొక్క లక్షనుబోలినవాఁడు. అంచద్దరస్మేరసారుండు—ఒప్పిదమయిన చిఱునవ్వుయొక్క సత్తగలవాఁడు. దారోత్తములు — ఉత్తమురాండ్రయిన భార్యలు. పద్మలాక్షి—స్త్రీ. వెన్నాడఁగాన్— వెంటనంటిరాఁగా. బోడలు—ఏకదండిసన్యాసులు. పెన్నిక్కు— దొడ్డరావునందు. అవిష్కృతిన్—అవతరించుటను ॥ ౭౭ ॥ ప్రోలన్—ఎదుట. ఉత్థితుఁడు—లేచినవాఁడు ॥ ౭౮ ॥ పదార్పణ—అడుగులుపెట్టుటచేత. దళిత—భేదింపఁబడిన- ఒలువఁబడిన. ఉపరిత్వక్— మీఁదితోలుగల

యుగళు । వరదానముద్రాబ్జధరణభూషితకటిన్యస్త కుంచితసమున్నతభుజాఢ్యు ।
సింహావలగ్నలక్ష్మీపరిహాసితోయజగర్భగర్భవృత్తావలగ్ను । జలదసంకాశునిర్వ్రీ
డజఘనదేశుఁ గ్రోటికందర్పలావణ్యగుణశరణ్యు । విష్ణునిభక్తవర్ధిష్ణుఁ గృష్ణుఁ గాంచి । పఱచెసాక్రోశుఁడగుచునాబ్రాహ్మణుండు ॥ ౭౯॥ చ ॥ పఱచిన దేఁకీసుతుఁడు
పక్కననవ్వినఁ గ్రమ్మఱిల్లి మైఁ । దఱచుగరోమహర్షణమ దంచితభక్తిభరాకులత్వ
మే । గ్రుఱచుచుఁ గేల్మొగిడ్చిపలుపల్కులతల్కులసన్న వెన్నెలన్ । బఱపుచుఁ బ్రస్తు
తించెమునిబంధవిభంజనుభక్తరంజనున్ ॥ ౮౦ ॥ మాలిని ॥ విధిశివసనకాదుల్ వేద
ముల్ గూడినిన్నున్ । మధుమథనయితండిమ్మాడ్కి వాఁడంచు నెన్నన్ । విధురులయిన
చోటన్ నేర్చునే గాఢమోహాం । బుధివడిఁబడుచున్నా బోఁటినీవాటమెన్నన్ ॥ ౮౧॥
తరల ॥ హరిహయోపలభూధరాకృతినందమొందినయట్టినీ । యురుభృగుస్ఫుటపా
త్రముల్ గటకోజ్జ్వలంబునఖౌఘర । త్నరుచిమిశ్రము నైనపాదమునందునింతనసం
గని । త్వరతిఁ బూనితలంతుఁ దాపనిదాఘవృత్తి నివృత్తికిన్ ॥ ౮౨ ॥ భుజంగప్రయాత
ము ॥ స్ఫురన్నాభిగర్తప్రభూతాంబుజాతో । దరస్ఫోటిలో వేల్పుతాతన్ విధాతన్ । ని
రాతంకసర్గైకనిర్ణేతఁ గంటన్ । హరీ తాతకుం దాతవై యుంటమొప్పన్ ॥ ౮౩ ॥ స్ర
గ్విణి ॥ నీతిమై వైన్యభూనేతవై రత్నసం । ఘాతదివ్యౌషధిగ్రామముల్ ధాతహృత్ప్రీ
తిగన్పట్టవే స్ఫీతహస్తోత్కటన్ । భూతధాత్రీగవిన్ బూతనాఘాతనా ॥ ౮౪ ॥ లయగ్రా
హి ॥ ఆగమసముద్ధరణరాగరసలంపటసుధాగమనియామకరసాగరిమకారీ । భోగ
పదవీనిహితభాగవత భూగగనభాగపరిపూర్ణపగభాగవపురగ్రా । త్యాగగుణధు

ఉన. ఉజ్జ్వలత్ — వెలుఁగుచున్న. అంశుకుత్పలాత్తంశ — అరఁటికంబములవలె. ఊరుదండ — దండా
కారములయిన తొడలయొక్క. అబ్జధరణ — కమలమును ధరించుటచేత. కుంచిత — వంపఁబడిన. స
మున్నత — మిక్కిలి పొడువులైన. సింహావలగ్నలక్ష్మీపరిహాసి — సింహముననడుముయొక్క యందము
నుపరిహసించునది. వృత్త — వట్రువైన. జలదసంకాశున్ — మేఘమును బోలినవానిని. నిర్వ్రీడజఘన
దేశున్ — సిగ్గువిడిచిన మొలగలవానిని — దిగంబరుని. సాక్రోశుఁడు — బిట్టుగ తోఁగూడినవాఁడు ॥ ౭౯ ॥
క్రమ్మఱిల్లి — వెనుకకు తిరిగి. రోమహర్షణము — గగుర్పాటు. భక్తిభరాకులత్వము — భక్త్యతిశయము
వలనికలఁతపాటు. తళ్కుల — తళతళలాడుచున్న. పఱపుచున్ — వ్యాపింపఁజేయుచు. బంధవిభం
జనున్ — మోహబంధములను చెఱుచువానిని ॥ ౮౦ ॥ విధురులు — వికలత్వమునొందినవారు. నీవా
టము — నీమహిమమును ॥ ౮౧ ॥ హరిహయోపల — ఇంద్రనీలమణుల. భృగు — చఱియ; భృగువ
న్యైర్ధిమని. కటక — కొండమీఁది చదురపునేల; కడియము. పాదము — కొండచెంబడి చిన్నకొండ;
అడుగు. తాపనిదాఘవృత్తి — తాపత్రయమనెడి వేసంగికాలముయొక్కప్రవర్తనము ॥ ౮౨ ॥
నాభిగర్తప్రభూత — బొడ్డుబొక్కయందుఁబుట్టిన. నిరాతంక — భయములేని. సర్గ — సృష్టికి. తాత
— బ్రహ్మ; తండ్రి ॥ ౮౩ ॥ వైన్యభూనేత — వైన్యుఁడను రాజు — పృథుచక్రవర్తి. దివ్యౌషధిగ్రా
మములు — ఒప్పిదములైనఓషధులసమూహములు. స్ఫీత — అధికమైన. ఉత్కటన్ — మదించినదానిని.
భూతధాత్రీగవిన్ — భూమియైన ఆవును ॥ ౮౪ ॥ లంపట — ఆత్యాసక్తిగల. పదవీ — మార్గమునం

ర్యమునియోగపారక్షక హలాగతసమిద్విజయసౌగతమతార్థా । దోర్యగకలికాలక
లుషాగకులిశాంకకొనసాగినకృపన్ మనుపుయోగిహితవమ్మున్ ॥ ౮౫॥ మ॥ కవిధా
మంబులుసిద్ధమంత్రములుచంద్రజ్యోత్స్నికల్ సన్మణి । ప్రవరశ్రేణులు భవ్యభేషజత
తుల్ పాథోధరంబుల్ సుధీ । భవనిస్తారకసీమమిచ్చిజగముల్ బాలించుమర్యాద
నీ । యవతారంబులశేవలోకహితచర్యాధుర్యసంచారముల్ ॥ ౮౬॥ ఉ ॥ అంజన
పుంజనవ్యతరమైతగునీతిరుమేనికప్పుక । ట్టింజాలుకంగఁ జేకుటుఁ జామీకమలేక్షణ
సూత్మదృక్కులో । కంజభవాదివృద్ధులకుగాధతరాక్షరలక్ష్మియొందుఁ గా । నంజ
నుఁగాదెకప్పుకతనన్ మునుదోఁపనియక్షరస్థితుల్ ॥ ౮౭॥ క॥ కమిచియణురేణుతృణ
కా । ష్ఠములంబరిపూర్ణవృత్తిసమకూరెనునీ । యమితమహామహిమాబ్ధికిఁ । గమల
భవప్రముఖులెన్నఁ గా బుద్బుదముల్ ॥ ౮౮ ॥ పృథ్వి॥ జగత్పతి భవత్పదాబ్జయుగభ
క్తిసంయుక్తితో । గగుర్పొడువనన్యథాగతియొకింగ కెవ్వాఁడునీ । యగణ్యగుణకీ
ర్తనంబధిగమించుటల్ మించెనే । నగాధభవసాగరంబతఁడు దాఁటునొక్కొత్తునన్ ॥
౮౯॥ క॥ భవదంఘ్రిదూరునకుఁ బు । ణ్యవసతిసులభం బె వెఱతునన్యభవంబుల్ । స
వరింపయుష్మదర్చా । ప్రవణమతిం జేయునన్నుఁ బరధామపతీ ॥ ౯౦ ॥ క ॥ జయ
విజయపూర్ణపార్శ్వవి । జయ జయకల్పనధురీణ సమదదనుజరా । డ్జయసంర
క్షితభువనా । జయజయసగుణాగుణాత్మజయశార్ఙ్గధరా ॥ ౯౧ ॥ సీ ॥ న
డతునీక్షేత్రంబునకుఁ జెయిచాఁచినర్చింతునీనమ్మినసేవకులను । మ్రొక్కుదునీపాద
ములకు జిహ్వావీధినీనామములువకాణింతునెపుడు । నర్పింతునీసేవకై సర్వదేహంబుఁ
జింతింతునీలీలఁ జిత్తసరణిఁ । దనివోకనీచక్కఁదనము సంవీక్షింతునీయవధానంబునె
మ్మివిందు । బ్రహ్మరుద్రాదులకుఁ గానఁబడనినీవు । నేఁడునామ్రోలనిలిచితినీలవర్ణ ।
వర్ణనాతీతమహాత్మ్యగర్భవప్రవృత్త । పుణ్యపరిపాకమేరికిఁ బొగడఁగరమె॥ ౯౨॥ శా॥

దు. నిహిత — ఉంచఁబడిన. వపురగ్ర — దేహముకొనగలవాఁడా. హలాగత — నాఁగటివలనవ
చ్చిన. సమిద్విజయ — యుద్ధమునందలి గెలుపుగలవాఁడా. సౌగత — బుద్ధునిదైన. కలుషాగకులి
శాంక — పాపములనెడి కొండలకువజ్రాయుధచిహ్నముగలవాఁడా. మనుపు — రక్షింపుము ॥ ౮౫ ॥
జ్యోత్స్నికలు — వెన్నెలలు. భేషజ — మందులయొక్క. పాథోధరంబులు — మేఘములు. సుధీభవని
స్తారక — విద్వాంసులను జన్మములవలననుండి తరింపఁజేయువాఁడా ॥ ౮౬ ॥ అంజనపుంజ —
కాటుకరాశివలె. నవ్యతరమై — మిక్కిలిశ్లాఘ్యమై. తిరుమేని — మంచిదేహముయొక్క. వృద్ధులకున్
— పెద్దలకు ॥ ౮౭ ॥ కమిచి — గ్రహించి — లోపలనణఁచుకొని. బుద్బుదములు — నీటిబుగ్గలు ॥ ౮౮ ॥
సంయుక్తి — కూడిక. అధిగమించుటన్ — చదువుటచేత. అగాధ — మిక్కిలిలోఁతైన. ఒక్కొత్తు
నన్ — ఒక్కపూనికతో ॥ ౮౯ ॥ వసతి — ఉనికిపట్టు. సవరింపన్ — పొందను. ప్రవణ — అభిముఖ
మైన. పరధామపతీ — పరమపదమునేలువాఁడా ॥ ౯౦ ॥ ౯౧ ॥ వకాణింతున్ — వక్కాణింతు
ను — చెప్పుదును. తనివోక — తృప్తిలేక. అవధానంబు — ఎచ్చరిక — ఎచ్చరికతోచేయుప్రసంగము
ను. నెమ్మి — నెమ్మది. ప్రాగ్భవ — పూర్వజన్మమునందలి ॥ ౯౨ ॥ నిత్యస్ఫూర్తిసనాథులు — శాశ్వత

నిత్యస్ఫూర్తిసనాథులైరి విధికంఠేకాలముఖ్యుల్ కృత । జ్ఞత్యానందయనాదిమూ
ర్తివగునీచేదతత్సనాథత్వసం । పత్త్యావిష్కృతినాకునుంగలుగుఁదత్ప్రాయుండనే
కాననే । మృత్యుక్రూరభయంబుఁబాసితినిజుస్మీనీదయాసంపదన్ ॥ ౯౩ ॥ మ॥ అని
లోకత్రయమోహనుండగురమాప్రాణేశునేమ్మోముఁనం । దనచూడ్కుల్ నిగుడం
గభూమిసురరత్నంబూరకున్నంతనే । మునుగాధాత్మసమన్వితాఖిలమరున్ముఖ్యుల్
తగన్ మ్రొక్కిమో । డ్పునకేలింపఁగనమ్మునీశ్వరుగుణంబుల్ సారెకీర్తించినన్ ॥
౯౪ ॥ క ॥ వినిముగ్ధహాసరుచిరా । ననుఁడై తనచుట్టునున్ననానామరరా । జనికాయ
ముతోఁబలుకున్ । దనుజారిమహీసురాస్యదత్తేక్షణుఁడై ॥ ౯౫ ॥ సీ ॥ దాంతుండుస
త్యసంధాధురంధరుఁడుమద్భక్తుండుపితృహితోద్యముఁడునైన । యిద్ధరామరమూర్తి
కీప్సితంబొసఁగ నేవచ్చితోమీరెల్లవారునితని । కర్మిలిసాహాయ్యమాచరించుటకు
నైయేతెంచినారునాకెవ్వరేని । హితులువారలపనులెల్లనీయవికానపరతాపతప్త
లుపరముదేక । ముదితులస్మత్ప్రశంసాభిముఖులునైన । వారునాభక్తులగువారివారి
యందుఁ । బ్రీతిగలవారినేనుద్ధరింతుఁగడు । వలనవారలకంటెనవశ్యమగుట ॥ ౯౬ ॥
క॥ సద్భక్తసేవచేతన్ । మద్భావముతుష్టినొందునట్లుమాడ్కిఁదరుశీలా । వ్యద్భూతప్ర
తిమార్చల । ముద్భరితముగాదునిక్కముగఁజలపోయన్ ॥ ౯౭ ॥ మ ॥ వలనాయే
టికినాశ్రయించిమనఁగావానీరమున్ నీగమున్ । దలవెట్టపచరింపనేటికిసమిద్దానం
బుదానంబున । చ్చలమాయేటికినెత్తిఁగొట్టుకొనఁగాసన్న్యాసమున్న్యాసమున్ । గ
లిఁదేఁజాలుమదీయభక్తిరుచిభక్తశ్రేణికిశ్రాంతమున్ ॥ ౯౮ ॥ తే॥ సత్వధర్మవిహీన
ప్రచారుఁడైన । నాత్మమద్భక్తిగలదేనియతఁడచూవె । నాకునత్యంతహితుఁడుసు
శ్లోకరతుఁడు । నిఖలధర్మప్రవర్తననిశ్చితుండు ॥ ౯౯ ॥ ఆ॥ అస్మదంకధారియగుభక్త
వరుమేను । నాకుఁగూర్చినట్లునాకులార । వదలకేవసించువైకుంఠనగరంబు । నందు
గొలుపదంతరంగమునకు । ౧౦౦ ॥ క॥ నాయందుభక్తుఁడుండున్ । బాయకమేన
ధివసింతుభక్తునియందున్ । మాయిరువురకుంగలుగున్ । గాయప్రాణానుకూల్య

మైనస్ఫురణతోఁగూడినవారు. విధికంఠేకాలముఖ్యులు — బ్రహ్మశివుఁడు మొదలగువారు. జ్ఞత్యానంద — భూమినిసంతోషింపఁజేయువాఁడా. తత్సనాథత్వసంపత్త్యావిష్కృతి — ఆకూడుకొన్నతన పుకలిమియొక్క వెలయుట ॥ ౯౩ ॥ ఇంపఁగన్ — ఇంపుకాఁగా ॥ ౯౪ ॥ ముగ్ధహాసరుచిరాననుఁడు — మనోజ్ఞమయిన చిఱునవ్వుచే వెలుఁగునట్టి ముఖము గలవాఁడు ॥ ౯౫ ॥ దాంతుండు — ఇంద్రియనిగ్రహముగలవాఁడు. ఉద్యముఁడు — ప్రయత్నముగలవాఁడు. అర్మిలిన్ — ప్రేమతో. పరముదేకముదితులు — ఇతరులసంతోషము ఒకటిచేతనేసంతోషించినవారు ॥ ౯౬ ॥ తుష్టిన్ — సంతోషమును. ముద్భరితము — సంతోషమును పొందినది ॥ ౯౭ ॥ వానీరము — ప్రబ్బలిచెట్టు. సమిద్దానంబు — సమిధలనిచ్చుట — హోమము. అచ్ఛలము — అగ్రహము. న్యాసము — ధనమునుదాచపెట్టుట ॥ ౯౮ ॥ సుశ్లోకరతుఁడు — మంచికీర్తియందాసక్తుఁడు. నిశ్చితుఁడు — నిశ్చయింపఁబడినవాఁడు ॥ ౯౯ ॥ అంక — చిహ్నములు. నాకులార — దేవతలారా. కొలుపదు — సరిపడదు ॥ ౧౦౦ ॥

కౌశల్యంబుల్ ॥ ౧౦౧ ॥ ఆ॥ మహితపుణ్యులైనమద్భక్తవరులకుఁ । గానివాఁడునా
కుఁగానివాఁడు । భాగవతులనన్నుభావించియొకటిగాఁ । గన్నవాఁడునన్నుఁగన్న
వాఁడు ॥ ౧౦౨ ॥ క॥ మీయెడమద్భక్తిగుణో । చ్ఛ్రాయముగనుఁగొంటినేనుసత్యం
బుబహూ । పాయంబులమద్భక్తుని । కైయిటకేతెంచుటస్వియచ్చరులార ॥ ౧౦౩ ॥
మ ॥ సురకర్మందిహిరణ్యదైత్యసుతువ్యాసున్ శౌనకున్ శ్రీసరా । శరురుక్మాంగదు
నంబరీషుసరమా । జానిన్ వసిష్ఠున్ బురం । దరపుత్రున్ శుకుదాల్భ్యభీష్ముఁ వెలిఁ
గొందంజేయుమద్భక్తిత । త్పరుఁడీపుణ్యుఁడుపుండరీకుఁడితఁడిన్ భాపింతు మేలీవులన్ ॥
౧౦౪ ॥ ఆ॥ వినుఁడుమిమునేనిఁగనరానియీహితం । బీతపస్విపరునికిత్తునేడ । యెద్ది
వేఁడెభక్తుఁడద్దియొసఁగంగ । గట్టినాఁడఁగేలఁగంకణంబు ॥ ౧౦౫ ॥ క॥ అనిదేవ
కీకుమారుఁడు । మునివదనముఁజూచిపలుకుమోదాంబుదగ । ర్జనమనఁబ్రసాదసా
గర । జనితధ్వనియనఁగనిగుడుసరసారభటిన్ ॥ ౧౦౬ ॥ ఉ॥ నీపితృభక్తిసీతపమునీవని
శంబునొనర్చునర్చయు । ద్దీపితహర్షుఁజేసెజగతీసురనందననన్నునీకునా । రూపముభ
క్తిమత్స్వసరోహణశైలముచాలదక్కఁగాం । తాపరిపూర్తిగావరమొసంగెదవేఁ
డుముయథారుచిప్రభన్ ॥ ౧౦౭ ॥ క॥ భాగ్యమనైయిహపరపరి । భోగ్యార్థమనైయ
గణ్యపుణ్యమనైవె । రాగ్యజ్ఞానోన్నతులగు । యోగ్యతములపాలవాలియుంచు
దుఁజుమ్మీ ॥ ౧౦౮ ॥ వ॥ విశేషించినీయెడంబ్రసన్నుండనైయున్నవాఁడనభీష్టవృష్టిఘ
నాఘనంబగుమదీయఘృణాగుణంబునకు భాజనంబవైతివిజగజ్జాలంబునవస్తుజాలం
బునీకుదుర్లభంబులేదని పలుకుయదువల్లభువలనంబ్రబోధితుండై ॥ ౧౦౯ ॥ సీ॥ పుం
డరీకుఁడుపల్కెఁబద్మనాభములైనసిరులునిన్ గామింపఁజేరికల్ప । విటపిఁగుల్మాష
ముల్ వేఁడువెఱ్ఱిగలాఁడెనిఖిలదుర్లభుఁడగునీవునన్నుఁ । గరుణింతువరమిత్తుఁగాతు
నీడేఱుతుననియుస్కిభయమేదియద్భుతార్థ । మర్థింతునిపుడున్నయట్లయస్మన్నామ
చిహ్నతైతన్మహాక్షేత్రతీర్థ । మధ్యతలముననిలువునామనవిఁజేసి । సకలజనులకు
మోక్షరాజ్యమునొసఁగుము । నిదియనాకోర్కిజగదేకహితమునిదియ । దీనిమీఁటిన

---

౧౦౧ ॥ ౧౦౨ ॥ ఉచ్ఛ్రాయము — ఆధిక్యము ॥ ౧౦౩ ॥ సురకర్మంది — నారదుఁడు. సరమాజాని — విభీషణుఁడు. పురందరపుత్రుఁడు — అర్జునుఁడు. మేలీవులన్ — శ్రేష్ఠమయిన దానములచేత ॥ ౧౦౪ ॥ ఈహితము — కోరిక ॥ ౧౦౫ ॥ మోదాంబుదగర్జనము — సంతోషరూపమయిన మేఘముయొక్క యుఱుము. ప్రసాదసాగర — అనుగ్రహమనెడిసముద్రమునందు ॥ ౧౦౬ ॥ రోహణశైలము — రత్నపర్వతము ॥ ౧౦౭ ॥ పరిభోగ్యార్థము — చక్కఁగా అనుభవింపఁదగినవస్తువు. పాలి — అతిశయించి ॥ ౧౦౮ ॥ అభీష్టవృష్టిఘనాఘనంబు — కోరికలను కురియునట్టి వానకాలపు మబ్బు. ఘృణాగుణంబు — దయాగుణము. భాజనంబు — పాత్రము. ప్రబోధితుఁడు — మేలుకొనఁదింపఁబడినవాఁడు ॥ ౧౦౯ ॥ కల్పవిటపి — కల్పవృక్షము. కుల్మాషములు — గుగ్గిళ్లు. కలాఁడె — కలఁడా. ఉన్కి — ఉండుట. ఏది — చెవి. అద్భుతార్థము — వింతయైనవిషయమును. అర్థింతున్ — కోరెదను. అస్మన్నామచిహ్నతైతన్మహాక్షేత్రతీర్థమధ్యతలమునన్ — నాపేరిచేగుఱుతిడఁబడిన యీగొప్ప తే

సిరియొల్ల దేవదేవ॥ ౧౧౦॥ వ॥ అని వెండియు నతండు బాష్పలాతిశయంబునం జర్వి
తచర్వణంబుగా సర్వసుపర్వదుష్ప్రాపంబగు నీయూపంబు కృపాపరతంత్రంబగుచు
నాకునగపడుటకు భూతప్రాంతంబున ప్రభూతాద్భుతరసమసృణమానసంబు లగు
చున్నయవి భవదీయంబగు నకారణసుకృతత్వంబునకు నియంతయుం గలండె -
యుత్తరంగంబగు సంసారతరంగమాలి మునుంగుచుం బానుంగుపడి యనంగీకృతవి
జ్ఞానజ్ఞానవిలాసులై దోసంబులం జేసిన కరువుల నందగు నలసులకు వెలసులభంబు నధి
కఫలంబును నగు యుష్మద్దర్శనంబు భవభయకర్శనంబు నుపసర్గజలదవర్గస్పర్శనంబు
నపవర్గదర్శననిదర్శనంబునగుం గాక. ఏతత్క్షేత్రంబు నీయాజ్ఞ నశేషక్షేత్రవిశేషోత్తమ
సంబగుం గాక. ఈతీర్థంబు నస్మన్నామాంకితసమర్థంబున నుత్తమంబగుం గాత మ
ని ॥ ౧౧౧॥ ఉ॥ ఆనతమౌళియై యిటులు ప్రార్థన సేయు మునీంద్రు శాంబరీమానుష
వేషధారి దయమానమనస్స్థితి బిగ్గ నవ్వుచున్। వీనులం దాంకు గన్గడల వేమఱు చూచు
చుం బల్కెం జిల్కెం బూం। దేనియసోన వెల్లువలం దెప్పలం దేలెడు మేలి పల్కులన్॥
౧౧౨॥ సీ॥ అతిదుర్లభంబు వేదితి దుర్లభుండనైన నే నీకు దక్కుట వాని వర్య। త్వత్ప్రి
యార్థముగ నీస్థలమున పరివారయుక్తుండనై నిల్చియున్నవాడ నన్ను। సేవించువారెల్లం జి
రపుణ్యవంతులు నిహపరసుఖలాభహృష్టమతులు। కలికాలకల్మషగరళకూటాటోప
కాకోలకంఠులు గళితభవులు। నన్న్యాదరు సర్వదివ్యోత్తమాస్మదాజ్ఞం। బూనియీ
క్షేత్రము నుదీర్ణము ను సమస్త। భువనవర్ణితవిఖ్యాతిం బొదలుం గాత। మెల్లపుణ్యస్థ
లములకు నెక్కుడగుచు॥ ౧౧౩ ॥ క॥ త్వన్నామచిహ్నితంబగు। నిన్నేలయె తెల్ల
దీవిమే నుండుటకున్। మన్నించి భక్తవాంఛా। భ్యున్నతులొసంగుటయె నాకు యుక్త
వ్రతముల్॥ ౧౧౪॥సీ॥ విను ధాతృసుతయప్పుడనిమిషులసురారికృపకునచ్చెరువొంది

త్రమునకును తీర్థమునకును నడిమి తావునందు॥ ౧౧౦॥ చర్వితచర్వణంబుగాన్ — నమలిన దానినే నమలుటగా—చెప్పినదానినే చెప్పి. దుష్ప్రాపంబు — పొందరానిది. అద్భుతరసమసృణమానసంబులు—ఆశ్చర్యరసముచేత చిక్కనైన మనసు గలవి. నియంత—నియమించువాడు. ఉత్తరంగము—లేచిన అలలుగలది. తరంగమాలి—సముద్రము. బానుంగుపడి—తేజస్సు చెడి. కరువులు—పోతపోసిడియచ్చులు. అలసులు—మందులు. భవభయకర్శనంబు— జన్మములవలని భయమును తీయింపం జేయునది. ఉపసర్గజలదవర్గస్పర్శనంబు—ఆపదలనెడి మేఘసమూహములకు గాలి. అపవర్గదర్శననిదర్శనంబు—మోక్షమును జూపుటకుం దార్కాణము. అశేషక్షేత్రవిశేషోత్తంసంబు— ఎల్లవిశేషించిన క్షేత్రములలో నుత్తమము. సమర్థనంబునన్ — నెఱవేర్పుటచేత ॥ ౧౧౧ ॥ శాంబరీమానుషవేషధారి — మాయామనుష్యవేషమును ధరించినవాడు. దయమాన — దయగలదిగాం జేయంబడుచున్న. బిగ్గ—గట్టిగా. వీనులన్ —చెవులను. కడగడలన్ — కడకన్నుల చేత. చిల్కు—కురియుచున్న. సోన—వానవలని. తెప్పలందేలెడు—ఈదులాడుచున్న॥౧౧౨॥తక్కుటన్—అధీనుడనగుటచేత. హృష్ట— సంతోషించిన. కలికాల...కంఠులు — కలికాలమునందలి పాపములనెడి విషసమూహముయొక్క విజృంభణమునకు శివులైనవారు. గళితభవులు — తొలంగిన జన్మములుగలవారు॥ ౧౧౩ ॥ చిహ్నితము—గుఱుతు పెట్టంబడినది ॥ ౧౧౪ ॥ ధాతృసుత—నారదుడా. అపవర్గము—

కేలు మొగిచి। పరమేశయోగభక్తపరతంత్రభావానువర్తి పరబ్రహ్మ వరద నిన్ను। నరచే
తినుణిం జేసియవని వారలకెల్ల నపవర్గమొసంగు నీయయ్య నెల్లు। వోలు విశ్రాణనసాలం
బుయాచకకాంక్షితమాత్రాప్తికారణంబు। నీకెతగు నీత నీకెతగు నిఖిలగమ్య। పూజవడ
యుంగంబూజించి పొగడు వడయు। ననిమురద్వేషిం బుండరీకునిం బొగడుచుం। జనిరి సమ్మ
ర్దముగ నిజస్థానములకు॥ ౧౧౫॥ ఆ॥ పొగడి రఖిలమునులు జగములానందించె। నాటపాట
చూపి రమరరమణు। లాదినంబు సుదినమయ్యె దుర్దినమయ్యె। విబుధతరులతాంత
వృష్టి గురియ ॥౧౧౬॥సీ॥ శిఖిపింఛధారియై చేదోయి కటినిల్పి హరితీర్థమునం బశ్చిమా
భిముఖుండు। క్షేత్రంబు సంకురి బాహ్యద్గిగభిముఖుండునై రెండుమూర్తులు దాల్చుచుండు న
తని। పదపీఠమై యొప్పు ఫణిభర్తరమ గొల్చు హ్రీయను శ్రీయను రెండుగడలం। జామర
హస్తయై ఛందోమయాకృతి ఖగలోకనాథుండగ్రమున వెలయు। దక్షిణంబున సనకప్ర
ధానమునులు। దానుబొగడుచు సేవించుం దమ్మిచూలి। యేనురుద్రులు సేవింతు రెడమ
వలన। వెనుకనుండు మురింద్రాదివిబుధవరులు॥౧౧౭॥వ॥ వత్సా శ్రీవత్సలాంఛను భక్త
వత్సలత్వంబు నీవు నెఱింగినయదియకదా విన్నుత్తై అంగున మెఱుంగుటొల్లియ గొల్ల
దొర కరకలితచిత్రభస్త్రుజలజశుక్తియు విరచితవినతముక్తియుం, గుటిలకోమలవినీ
లకుంతలనికరుండును నపరిమితకరుణాకరుండును, గటితట ఘటితదోస్తంభయుగ
ళుండును జటులనిశాటగళనిగళుండును, మకరకుండలమండితకపోలఫలకుండును య
దుకులతిలకుండును, క్షుల్లకాశక్యసఖ్యాభిరాముప్పదులోరుద్వయుండును నద్వయుం
డును, బుండరీకప్రభృతిమునిజనసేవ్యమానుండును ననూనుండును, అఖండజ్ఞానానం
దైకవిగ్రహుండును విదళితజగన్నిగ్రహుండును నై పంచాబ్దంబును పంచశతసహస్రా
తిశాయివిలసనసరసంబును నిచ్చాదిగంబరంబును నైన ప్రాయంబును నవరత్నసా
నుప్రాయంబును, బాహ్యాభ్యంతరికద్వారాష్టకవిసృష్టంబు నదభ్రంబు నభ్రంకషం
బును శరదభ్రశుభ్రంబును నగు మహాప్రాసాదంబునందు వాసవనైశ్రవణవైవస్వ

మోక్షము. విశ్రాణనసాలంబు—కల్పవృక్షము. యాచకాకాంక్షితమాత్రాప్తికారణంబు—అడిగినవారికోరికలను మాత్రము పొందించుటకు హేతువు. సమ్మర్దముగన్—సందడిగా॥౧౧౫॥దుర్దినము—పెద్దవానము; మబ్బు ఆవరించుట చే సూర్యరశ్మి కానరాని దినము. లతాంతవృష్టి—పూలవాన. ఫణిభర్త—సర్పరాజు—శేషుడు. ఛందోమయాకృతిన్—వేదస్వరూపముతో. తమ్మిచూలి—బ్రహ్మ॥౧౧౭॥ శ్రీవత్సలాంఛనుభక్తవత్సలత్వంబు—శ్రీవిష్ణుదేవుని భక్తులయందు ప్రేమగలిగినతనము. మెఱుంగుటొల్లియ—మెఱయుచున్న వస్త్రము. జలజశుక్తి—శంఖమనెడి ముత్తెపుంజిప్పగలవాడు. కుటిల—వంకరైన. చటులనిశాటగళనిగళుండు— క్రూరులైన రాక్షసుల మెడలకు సంకెలయైనవాడు. మండిత—అలంకరింపంబడిన. కపోలఫలకుండు—పలకలవంటి చెక్కిళ్లుగలవాడు. క్షుల్లక—నీచులకు. అద్వయుండు—తనకు రెండవది లేనివాడు. అనూనుండు—తక్కువలేనివాడు. విదళితజగన్నిగ్రహుండు—ఖండింపంబడిన లోకముల భయముగలవాడు. అతిశాయి— మించిన. సానుప్రాయంబు— కొండచరియను బోలినది. విసృష్టంబు — విడువంబడినది. అదభ్రంబు — అల్పముకానిది.

త్రప్రముఖమఖభుగలఘుకిరీట మణిగణఘృణిమంజరీపింజరీకృతంబగు శేషపీఠంబున
ధిష్ఠించి చరణద్వయాంతరాళోపలాలితగోయష్టి లతామతల్లినై భువనత్రితయ
కామిత కల్పవల్లియునైన తనయాకృతి యవికృతభావంబునం బ్రభవింపఁద క్షేత్ర
తీర్థమధ్యంబుల నంగీకృతాధ్యాసీనుండై వాసుదేవాదివ్యూహంబులు జ్ఞానక్రియాది
శక్తుటు వసురుద్రాదిత్యాదిమరుద్విశేషంబులు నశేషనిగమంబులు నఖిలశుద్ధాంతం
బులు సమస్తతీర్థసార్థంబులు సకలమంత్రరహస్యంబులు సర్వగంధర్వ స్వరసార
స్యంబులు విశ్వపశ్వాధి కైశ్వర్యంబులు ననశ్వరసంపదలంబొదలి సేవింపఁ బెంపు
మెఱసియుండె నని వెండియుఁ గుండలికుండలుం డిట్లనియె ॥ ౧౧౮ ॥ క ॥ నారదధృ
తహేమరసా । సారచ్ఛురితంబు విష్ణుసదనంబదివే, దీరచితారాత్రి కతతి । భూ
రమణీమణికిరీటముంబురుడించుక్ ॥ ౧౧౯ ॥ క ॥ అలతీర్థస్థలిక్షేత్ర । స్థలిలీలావిగ్ర
హద్వితయయుతుఁడై భా । సిలుపౌండరీకవల్లభుఁ । దలఁచినఁగనుఁగొన్నఁగరగత
ములిహపరముల్ ॥ ౧౨౦ ॥ క ॥ వినఁబడఁడు చెవులఁగన్నుల । గనఁబడఁడత్యుగ్ర
నారకవ్యథచేతన్ । బొనఁగుపడిజడి[illegible]వైష్ణవుఁ । డనవధిమరితప్రవర్తి యయ్యుఁ
గుమారా ॥ ౧౨౧ ॥ చ ॥ ఇరుగడలన్ ద్విరూపములఁ గృష్ణుఁడు నైత్యనిరాకరిష్ణుఁ
డ । ప్పురుషునినుండ నన్నడిమి భాగమునందు వసింతురెవ్వరా । నరులు మనుష్యరూప
ధరణంబునఁ గ్రీడ యొనర్చు యక్షకి । న్నరగరుడోరగవ్యచరనాథులుగాఁ గొని
మ్రొక్కఁగాఁదగన్ ॥ ౧౨౨ ॥ ఉ ॥ ఎయ్యది దివ్యసేవ్యతర మెయ్యది మానిమనో
ధిగమ్యమా । వెయ్యది నీవు నేను భజియింపఁగ నింపగు నెల్లనాడునా । దయ్యవు పెల్లు
సుమ్మ సతతస్థితి వెల్గెడు పుండరీకవా । గ్దాయ్యలఁ బ్రజ్వరిల్లుచు జగత్త్రియదువక్ర్య

అభ్రంకషంబు — ఆకాశమునొరయునది. ప్రాసాదంబు — నగరు. మఖభుక్ — దేవతలయొక్క.
అలఘు — దొడ్డవైన. ఘృణిమంజరీ పింజరీకృతంబు — కాంతిసమూహముచేత ఎఱుపుమించినపసుపు
వన్నెగలదిగాఁ జేయఁబడినది. అధిష్ఠించి — ఆశ్రయించి — చేరి. అంతరాళ — నడుమ. ఉపలాలిత —
బుజ్జగింపఁబడిన — నిలుపఁబడిన. గోయష్టి — సెలగోల. లతామతల్లి — శ్రేష్ఠమయినతీఁగ. భువనత్ర
య కామితకల్పవల్లి — మూఁడులోకములవారికోరికలనిచ్చుటకు కల్పవృక్షము. అవికృతభావంబు —
వికారము లేనితనము. అధ్యాసీనుఁడు — కూర్చున్నవాఁడు. వ్యూహంబులు — స్వరూపరచనలు. నిగ
మంబులు — వేదములు. శుద్ధాంతంబులు — ఏకాంతస్థానములు. సార్థంబులు — సమూహములు. సార
స్యంబులు — సరసభావములు. విశ్వ — సమస్తమైన. అనశ్వరసంపదలు — చెడనికలుములు. కుండలికుం
డలుఁడు — శివుఁడు ॥ ౧౧౮ ॥ హేమరసా సారచ్ఛురితంబు — బంగారునీటికానకురియునది. ఆరాత్రికత
తి — ఆరతులసమూహము. పురుడించుక్ — పోలును ॥ ౧౧౯ ॥ కరగతములు — చేతినిబొందినవి — చేతిలో
నివి ॥ ౧౨౦ ॥ పొనఁగుపడి — తేజోహీనుఁడై. జడియు — తొలఁగునట్టి. అనవధిదురితప్రవర్తి —
మేరలేని పాపములను చేసినవాఁడు ॥ ౧౨౧ ॥ నిరాకరిష్ణుఁడు — తిరస్కరించువాఁడు. పరుసు
నన్ — విధమున. వ్యచరనాథులు — గంధర్వశ్రేష్ఠులు ॥ ౧౨౨ ॥ సేవ్యతరము — మిక్కిలి సేవింపఁదగి
నది. అధిగమ్యము — పొందఁదగినది. దయ్యవు వెల్లు — దేవజ్యోతి. వాగ్దాయ్యలన్ — వాక్కులనెడి
అగ్నిని ప్రజ్వలింపఁజేసెడిబుక్కులచేత. ప్రజ్వరిల్లుచున్ — మిక్కిలి వెలుఁగుచు. దుష్కృతదావాద

తదాహదక్షమై ॥ ౧౨౩ ॥ మ ॥ అలసంబుల్ మునిరాట్ప్రణీతములు ప్రాయశ్చిత్త
ముల్ పాతకం । బులనిర్జింపఁగవిష్ణుభక్తియతగన్ బోదానికిం బూనఁగా । ములపల్గా
టులు చీరలం దుడిచినం బోనేర్చునే మాంత్రికా । కలితాహిప్రతివీరమంత్రపదరేఖా
శ్లాఘచేతంబలేక్ ॥ ౧౨౪ ॥ సీ ॥ జగదధిష్ఠానంబు సచ్చిదానందాత్మకము నందనం
దనాత్మకము క్షేత్ర । తీర్థస్థితము పృథగ్దీపితంబు నృసింహ రామమత్స్యాదివిగ్రహం
ములెట్టి । యవియనఁదగియుండు నట్టిదయగు దాని హేతికులఘుతమఃస్రోతమతు
లు । గాంచియర్చలయందొకటిగాఁగఁ దలఁచివికత్థనంబొనరించి గరుసు లేని । రౌ
రవంబులఁ డింది పారంబు లేక । వనరుదురుగాని విజ్ఞానవంతులైన । వారుశిలగాఁగఁ
దలఁచరెవ్వారుదృష్టి । గోచరబ్రహ్మమని చూచి కొలిచియునికి ॥ ౧౨౫ ॥ శా ॥ ఆ
వాణీరమణుండు ప్రార్థనను సేయన్ దేవకీదేవియం । దావిర్భావమునొంది యేరి
కినలభ్యంబైన తేవన్ జగ । జ్జీవాతుస్థితినుండు నిందు దొర విస్మేరాననుఁ నిత్యసం ।
సేవం దెల్పుజితేంద్రియుండు తమముంజించుం గనుం దత్త్వముక్ ॥ ౧౨౬ ॥ తే ॥ భ
క్తిగద్గదరీతివాగ్భరములొలయ । నటనమునఁగూడి గోపికానాథు మ్రోల । నిలిచి కీర్తిం
చుపుణ్యుండు నళినబంధు । దళన మొనరించి తత్త్వపదమునకరుగు ॥ ౧౨౭ ॥ క ॥ హ
రిసోపహారిగలక్ష్మి । శ్వరు నెవ్వరు చూతురట్టివారలు సకలా । మరపూజ్యులు వారందు
నఁ । బొరసిన పుణ్యములగణ్యములు గుణజలధీ ॥ ౧౨౮ ॥ క ॥ ఇతిహాసపురాణకథా ।
శ్రుతిస్మృతులు నందగోపసుతుకథలైనవెడరన్ । సతతము పఠియించుమహా । మతిపరమ
పదంబునందు మతిమన్ముఖ్యా ॥ ౧౨౯ ॥ క ॥ తీర్థమున నాడి బ్రహ్మ । భ్యర్థితలీలావ
తారుభక్తాధారున్ । పార్థసఖుఁగొల్వఁగలనో । పూర్థులకున్ గలవు సచ్చిదానం
దంబుల్ ॥ ౧౩౦ ॥ సీ ॥ భ్రూణహుండును సురాపుఁడు బ్రహ్మఘాతియు గురుతల్ప

తృము — పాపములను గాల్పఁజాలినది ॥ ౧౨౩ ॥ అలసంబులు — మాంద్యముగలవి. పూనన్ — సరి
యగుటకు. పల్గాటులు — పండ్లునాటినగాయములు ॥ ౧౨౪ ॥ సచ్చిదానందాత్మకము — సత్తు చిత్తు
ఆనందము గలది. నందనందనాత్మకము — కృష్ణుఁడు గలది. పృథగ్దీపితంబు — వేఱుగా వెలుఁగునది.
హేతికులు — ఆయుధములు పూనినవారు. అఘతమఃస్రోతమతులు — పాపములనెడి చీఁకట్లను భేదిం
చుబుద్ధిగలవారు. వికత్థనము — అబద్ధము. గరుసు — మేర. డింది — అణఁగి. వనరుదురు — దుఃఖింతురు ॥
౧౨౫ ॥ తేవన్ — విధమున. జగజ్జీవాతుస్థితిన్ — లోకమునకు ప్రాణరక్షకమైనయునికితో. విస్మేర —
వికసించుచున్న. తెల్పు — అర్పించు; మ్రొక్కు ॥ ౧౨౬ ॥ వాగ్భరములు — మాటలయతిశయములు.
నళినబంధుదళనము — సూర్యబింబముయొక్క భేదించుటను. తత్త్వపదమునకున్ — పరబ్రహ్మస్థాన
మునకు ॥ ౧౨౭ ॥ సోపహారిన్ — కానుకలతోఁగూడినవానిని. అందునన్ — అదర్శనమువలన. పొ
రసిన — పొందిన ॥ ౧౨౮ ॥ మతిమన్ముఖ్యా — బుద్ధిమంతులలో ప్రధానుఁడా ॥ ౧౨౯ ॥ ఆడి —
స్నానముచేసి. అభ్యర్థిత — వేఁడఁబడిన. సచ్చిదానందంబులు — శాశ్వతములయిన జ్ఞానసంతోష
ములు ॥ ౧౩౦ ॥ భ్రూణహుండు — కడుపులోని పిండములను జంపినవాఁడు. గురుతల్పగ — గురుభా

గస్తేయగోవధోప । జీవిపితృద్రోహి శిశుహంత పరదారరతుఁడు నిందకుఁడు సర్వస్వ
భోక్త । సత్యరిక్తుండును సర్వాభిమర్శి హేతికుడు సర్వాపలాపకుఁడశుచియు । ని
జధర్మవిద్వేషినీచుండు పాషండప్రవణుఁడు స్వేచ్ఛావిహారి పాపి । కృతమెఱుంగనివాఁ
డసూనృతము లేని । వాఁడు నమ్మినఁ జెడఁజూచు వాఁడు మొదలు । పాపకారులకేని
యుఁ బౌండరీక । తీర్థహరిమూర్తి యుగమిచ్చు దివ్యపదము ॥ ౧౩౧ ॥ చ ॥ అలఁతి
పిసాళినవ్వు మధురాధరబింబఫలంబు తమ్మితేఁ । కులనగు సోగకన్నులు ప్రకుంచితకుం
తలచారుఫాలముల్ । బలుచని చెక్కులం గలయఁ బర్విన కుండల రత్నకాంతులున్ । గ
లశిఖిపింఛలాంఛను మొగంబు గనందగు ధూపవేళలన్ ॥ ౧౩౨ ॥ క ॥ క్షణముక్షు
ణార్థమైనఁ ద్రిక్షణలలితంబగు పయోధిశయను వదనమ్ము । క్షణమొనరించు కృతికినా ।
క్షణమునఁ గలవఖిలసుకృతజాతఫలంబుల్ ॥ ౧౩౩ ॥ సీ ॥ మువ్వంకమురువుతో మురఁ
ళి యొక్కొకవేళ మ్రోయించు భువనైకమోహనముగఁ । గ్రీడించు నొకవేళఁ దోడి
బాలురఁ గూడి యక్షీణగతిఁ గుబేరాక్షకేళి । సవరించు నొకవేళ జలవిహారము చాలఁ
బ్రేమ భీమరథీగభీరవారి । కొలువుండు నొకవేళ నలినసంభవపుండరీకాస్మదాదులు
ప్రీతిఁ గొలువ । సురగరిపువాహనమున నొక్కొక్కవేళ । వేడ్క వెంచేసి మెఱయుఁ
దిర్వేఘులందు । వెన్నకల్పంబులరిగిన వేనవేఁడ్ల । వెలయు ప్రాయంబుగల కొయ్య
విట్టలయ్య ॥ ౧౩౪ ॥ శా ॥ శ్రీరంగంబున ద్వారకన్ గయఁ గురుక్షేత్రంబునన్ నై
మిశా । ఖ్యారణ్యాంజనశైల పుష్కర మహేంద్రానంతశయ్యా హరి । ద్వార
శ్రీపురుషోత్తమంబుల నయోధ్యన్ సేతు గంగాభిసం । గారూఢస్థలిఁ బౌండరీకము
న వైతత్ప్రాతియుండుం గడున్ ॥ ౧౩౫ ॥ క ॥ హరియుత్తరభాగంబునఁ । బురు
షుఁడు దాఁ బావనైనఁ బుణ్యాంబైనన్ । సురకానియంతఁ జేసినఁ । బరిణతమై మేరుకు
ధరభారముఁ జూపన్ ॥ ౧౩౬ ॥ సీ ॥ సమ్మార్జనమున ధ్వాంక్షము సుపలేపనంబున
మరాళము రంగమున విచిత్ర । శుకము దీపాంకురప్రకటనంబునఁ బాముపదపద్మతీ
ర్థానుభవముకతన । సరఘయు నాథస్యపరిషేచనంబున ధేనువు మోక్షురీబు తెరు

ర్యను పొందినవాఁడు. స్తేయ=దొంగ. గోవధోపజీవి=ఆవులను జంపితిని బ్రతుకువాఁడు. శిశుహం
త=పసిబిడ్డలను జంపువాఁడు. పరదారరతుఁడు= అన్యుని భార్యను పొందువాఁడు. నిందకుఁడు=
ఒకరిని నిందించువాఁడు. సర్వస్వభోక్త = ఎల్లసొత్తును భుజించు వాఁడు. సత్యరిక్తుఁడు = నిజ
ము లేనివాఁడు. సర్వాభిమర్శి = అన్నిటి నంటువాఁడు = హేతికుఁడు = కొఱవి పెట్టువాఁడు.
సర్వాపలాపకుండు = సర్వమును దాఁచుకొనువాఁడు. ప్రవణుఁడు = ఆసక్తుఁ
డు ॥ ౧౩౧ ॥ అలఁతి = అల్పము. పిసాళి = మనోజ్ఞము. సోగ = దీర్ఘము. ప్రకుంచిత=
మిక్కిలి వంకరయిన. కలయఁబర్విన = అంతట వ్యాపించిన. శిఖిపింఛలాంఛను = కృష్ణునిదైన॥
౧౩౨ ॥ కృతికిన్=కృతార్థునికి ॥ ౧౩౩ ॥ మువ్వంకమురువు=మూఁడువంకలతోడి మనోజ్ఞత. కుబే
రాక్షకేళి = వెన్నెలకుప్పలయాట. వీన= అయితే ॥ ౧౩౪ ॥ ౧౩౫ ॥ పరిణతము=నెఱవేఱి
నది ॥ ౧౩౬ ॥ ధ్వాంక్షము=కాకి. సరఘ=తేనెటీఁగ. నాథస్యపరిషేచనము=పాలచేఁదడు

వుగనిరి । గాననే తత్పరికల్పనంబునఁ బాండురంగాధినాథుఁ జేరంగవలయు । ననిన
నారదుఁడిట్లను నభవజ్ఞాన । విరహితంబులు జడములు వీనికెట్లు । మనుజకృత్యంబు చే
కూరె మధువిరోధి । యెట్లు వరమిచ్చె నని వేఁడ నీశుఁడనియె ॥ ౧౩౭ ॥ ఉ ॥ మూర్తి
మదిక్షుకార్ముకసముజ్జ్వలకీర్తియుఁ బోని చంద్రికా । స్ఫూర్తి వెలుంగఁ జేయుచున
భోష్మనకేసరి చంద్రముఁ డుబ్బఁగాఁ । గార్తికపూర్ణిమన్ యదుశిఖామణి మున్నొకనాఁడు
చూళికా । నర్తితపింఛగుచ్ఛలసనంబున భీమరథీతటంబునన్ ॥ ౧౩౮ ॥ మ ॥ సుర
లీలావతులున్ నరాంగనలు చతుశ్చిత్రకన్యల్ స్మర । జ్వరపీడాశయలై తనుం గొ
లువ రాసక్రీడఁ బెన్ప్రౌఢనై । కరలీనోర్మికలంగుళీచలన రింఖత్కాంతులై క్రాలఁ
గా । మురలీనాదవినోదకేళిఁ దవిలెన్ మోదంబు పాదంబుగన్ ॥ ౧౩౯ ॥ క ॥ ఆ
నాదము దవ్వున జగ । తీనివసన్మాని హోమధేనువు కటిసాం । ద్రానంద మొదవ విని
తన । మేను మరచి కురిసె నపరిమితదుగ్ధంబుల్ ॥ ౧౪౦ ॥ ఉ ॥ కాననగంధవాహ
వశగంబగుటన్ వెస నొందు తత్పయః । ఫేనకణంబు వచ్చి మురభేదను మౌళి నలంకరిం
చె శ్రీ । జాని యుఁ బాటమాని నిజసౌధమునందు సుఖించుచుండెనా । ధేనువు లెస్స గా
ముదిసి దేహము నూడ్చి భవాంతరంబునన్ ॥ ౧౪౧ ॥ క ॥ హరిమౌళిపతితనిజదు । గ్ధ
రసోత్కర ఫేనకణకృతపరమసుకృత । స్ఫురణంబున నొకవైష్ణవ । వరునకుఁ దనుజా
తయగుచు వసుధం బుట్టెన్ ॥ ౧౪౨ ॥ వ ॥ సుశీలాభిధానయగు నబ్బాలగుణగణభాస్వ
రయై యథోచితకాలంబున ॥ ౧౪౩ ॥ ఉ ॥ తాళి విభుఁడు గట్టిన మొదల్ పతిదేవ
త యాసుశీల పెన్ । గోలతనంబునన్ మగఁడు కొట్టినఁ దిట్టిన రట్టుచేసినం । దాళి ది
నంబుఁ దచ్చరణతామరసంబులు గొల్చు నేలయున్ । బోలు నెయీపెకంచుఁ గృతబు
ద్ధులు వృద్ధులు ప్రస్తుతింపఁగన్ ॥ ౧౪౪ ॥ సీ ॥ రూపహీనుఁడు మహాక్రోధనుఁడతిలో
భి బద్ధమత్సరుఁడన్యబుద్ధిమాయి । చంచలస్వాంతుండు సకలబంధువిరోధి బహుశప
థోక్తిలంపటుఁడు శఠుఁడు । సంతతావిశ్వాససస్యప్రరోహుండు గర్వపర్వతమస్తక

పుట॥౧౩౭ ॥ మూర్తిమత్=స్వరూపముగల. ఇక్షుకార్ముక=మన్మథుని యొక్క. చూళిక=పిల్ల
జుట్టు. లసనంబునన్=ప్రకాశముచేత ॥ ౧౩౮ ॥ చతుశ్చిత్రకన్యలు=నాగకన్యలు. స్మరజ్వర
=మన్మథతాపము వలని. పెన్ప్రౌఢ=మిక్కిలి నేర్పరి. కరలీనోర్మికలు= చేతియందుఁగల యుంగ
రములు. రింఖత్=చలించుచున్న. పాదంబుగన్=గతికాఁగా ॥ ౧౩౯ ॥ నివసత్=ఉన్న. సాం
ద్రానందము= అధిక సంతోషము. దుగ్ధంబులు=పాలు ॥ ౧౪౦ ॥ గంధవాహ= గాలియొక్క.
తత్పయఃఫేనకణంబు=ఆపాలనురుఁగుచుక్క. శ్రీజాని=లక్ష్మీభర్త. భవాంతరంబునన్=జన్మాంత
రమునందు ॥ ౧౪౧ ॥ ౧౪౨ ॥ ౧౪౩ ॥ తాళి=తాళిబొట్టు. గోలతనంబునన్=ఏమి తెలియని
తనముచేత. రట్టు=అల్లరి. తాళి=ఓర్చి ॥ ౧౪౪ ॥ మహాక్రోధనుఁడు= మిక్కిలి కోపముగలవాఁ
డు. బద్ధమత్సరుఁడు= మిక్కిలి చలముగలవాఁడు. మాయి = కపటముగలవాఁడు. శపథోక్తిలం
పటుఁడు= ఒట్టుపెట్టుకొనుటయందాసక్తుఁడు. అవిశ్వాససస్యప్రరోహుండు=అపనమ్మకమనెడిపై

స్థితుండు । కలహాశనుండుతర్క-క్రియాకుశలుండు సంగతోన్మాదోత్తమాంగకుండు।
నగునదేనియునటువంటి మగనితోడఁ । గాపురముసేయుసతిదొడ్డగరితయగుచు। గ
సిడికోఁతకునోర్చిలోవిసిగికొనక । ధాతమూరకతండ్రిసేఁతకువగవక॥ ౧౪౫ ॥ శా॥
తీవ్రాంశుని వేఁడికోర్చిమనుఛాయాదేవియుంబోలెన । త్పాతివ్రత్యగుణాభిరామ
యగుసాధ్వీమాలలామంబుసంప్రీతిం జేయానసహ్యాదర్శనముల్ బిర్వీఁకులం బెట్టుదు
ర్గాథుల్ వీతదయానయుల్ దదుచితాచారంబులన్ నిచ్చలున్ ॥ ౧౪౬ ॥ ఉ ॥ కొన్ని
గోణింగికొన్నినిసికొన్నితుటారములాడిమానరా। కెన్నికనిన్నినాళ్లకివియిన్ననిమాటికిఁ
బిచ్చపాటిగా । మ్మన్ననుహాప్రసాదమనిహర్షరసోల్లసదాననాబ్జయై। యన్నలినాక్షి
భర్తయిడునన్నియుఁగైకొను బ్రుక్క-ధాన్యముల్ ॥ ౧౪౭ ॥ సీ ॥ చతురసమ్మార్జ
నాచరణంబుతోలునాటి ప్రాఁచివన్నియఁ త్రోపువడుటగాఁగ।గోమయగోముఖశ్రీమ్ముం
గిటఘటించుటలు ముఖమజ్జనకలనగాఁగ। గమనీయపూర్ణకుంభముల ఘూజాక్ల్ప్తిరుచ
లికుచాకల్పరచనగాఁగ । నన్నసంపాదనార్థాగ్నిఁ బుట్టినధూమ పటలిసంస్కార
ధూపంబుగాఁగ।విఘటితకవాటకద్వారవిశదనయన।యర్చితాధరగేహళికాధరోష్ఠ।
భాండగోపన యవనికాంబరపరీత । యింతిగృహలక్ష్మినత్యంత కాంతిఁదనరు॥
౧౪౮ ॥ సీ ॥ ప్రస్తుతంబనిపదార్థములు రాజులవేఁడికొనితెచ్చియమ్మించుకోమటిం
డ్ల । మూష్టిముల్లడిచిగుమ్ములకొల్చుసైమెత్తు లూడ్వఁడుపస్తైనమండుఁగాని । మొ
ట్టిచుట్టంబేనియింటికేతేర రెండవసూతకముదెల్పియవలఁజొనుపు । మునుప్రతిశ్రిత
ముచేసినపైఁడిరాకున్న ముచ్చిచ్చుననువేఁగువచ్చుదనుక । వనరుశాకాయలవణా
యవాయటంచుఁ । బెనఁగుధూళీఃపరగృహాఁజపియనునాస । ముంచియీఁగకుఁగా
టుపాముసకుబలియు । నోసఁగఁడనిభర్తకైపొక్కనువిదమదిని ॥ ౧౪౯ ॥ వ ॥ ఇ
వ్విధంబున నవ్విధుబింబవదన వివిధకుటిలాచారచతురుండగు జీవితేశ్వరు నీశ్వరుం

రుగ మొలపించుచుండుదుము. సంగతోన్మాదోత్తమాంగకుండు—కూడిన పిచ్చికెతలయైనవాఁడు. గ
సిడికోఁతకున్—రాపాడుటకు. చేఁతకున్—పనికి ॥ ౧౪౫ ॥ తీవ్రాంశుని—సూర్యుని. బిర్వీఁకు
లంబెట్టు—బాధించు. నిచ్చలున్—ఎల్లప్పుడు ॥ ౧౪౬ ॥ తుటారములు—అలక్ష్యపుమాటలు. బిచ్చ
పాటి—కొంచెపాటి. బ్రుక్క—ప్రాఁతగిలిపాడైపోయిన ॥ ౧౪౭ ॥ సమ్మార్జనాచరణము—కసవు
వూడ్చుట. గోముఖశ్రీ—అలుకునట్టియలంకారము. క్లృప్తి—నియతి. ఆకల్పరచన—వస్త్రాదులయలం
కారముచేసికొనుట. యవనికాంబరపరీత—తెరచీరచే ఆవరింపఁబడినది ॥ ౧౪౮ ॥ ప్రస్తుతంబు
—వివాహాది కార్యము. గుమ్ములకొల్చు—బొట్టెలలోనిధాన్యము. రెండవసూతకము—మృతాశౌచ
ము. ప్రతిశ్రితము—ఒకరియధీనము. పైఁడి—ధనము. వనరున్—దేవురించుచుయాచించును.శాకాయ
లవణాయవా—కూరకైనను ఉప్పునకైనను. ధూళీఃపరగృహాఁజపి—పొరిగింటనుండిదుమ్మయినను
రానిమ్ము. పొక్కున్—దుఃఖించును ॥ ౧౪౯ ॥ విధుబింబవదన—చంద్రబింబమువంటిమొగము
గలది—స్త్రీ. కుటిలాచారచతురుఁడు—వంకరనడతలయందు నేర్పరి. జీవితేశ్వరున్—పెనిమిటిని.

గాఁదలంచుచుఁ దదుపాసనంబు తనకునిహాపరసిద్ధిసంసూచకంబుగ నిండుడెందం
బునం గోచరింపంజేయుచుఁ గీర్తితచరిత్రంబునం బ్రవర్తిల్లుచుండునంత ॥ ౧౫౦ ॥
క ॥ అటనొకనాఁడాభూసుర । కుటుంబినీసదనమునకు గుహనావటువున్ । బటువ
గుమైజిగిఁదెగడున్ । బటువగునొకవడుగువచ్చెభుక్తాపేక్షన్ ॥ ౧౫౧ ॥ వ ॥ వచ్చి
ననమ్మచ్చెకంటి గెంటని నెయ్యంబులియ్యంబగునంతఃకరణంబున నడలుఁగడలుకొనఁగ్రా
మాంతరాసక్తుండగు ప్రాణనాథుండుతనుంబిలిచిన యట్లయునలోనింటిబోన మాని
తొంగిచూచుతఱింబాడకట్టి బొట్టునకు మేదావిమేదునలవాటునం గందిన యంగు
ళీద్వితయంబు దేఁటిగుట్టినం బృథగ్వర్ణమూర్తులగు సంవర్తికలుగల జలరుహంబనఁ
బ్రశస్తంబగుహస్తంబెత్తి స్వస్త్యస్తుతేయని యాశీర్వదించుటయుఁ గృతనమస్కార
యైయాసారసామోద మృదుల స్వరంబుననిట్లనియె ॥ ౧౫౨ ॥ సీ ॥ ఎందుండిరాక
యుండేతేరఁగత మేమిగ్రాసార్థిభావంబుగానవచ్చె । నగునన్ననట్లనిమొగసాలనుం
డుఁడాయనయూరలేఁడు యామార్గమునకె । కావింతునన్నసంస్కారంబుమీరా
రగింతురుగాని వేగిరమెయనుడు । మాణవకుఁడుపలుక మగువనేఁడేన్నాళ్లనుండియు
గుడువఁగూడాదవకునికి । వేఁడియగుదాఁకనోరువమాఁడుగలిగెఁ । బులిసినది
గగ్గైనన్నంబుపోఁకయంత। యొసఁగితుత్తార్పువెసచద్దిమెసవనైన। పాపముడిపించు
కొందుదర్పంబుకలిమి ॥ ౧౫౩ ॥ తే ॥ అనుడునెలనాగయిట్లనుననఘనీకుఁ । జలిదియే
నెట్టులిడనేర్తుక్షణములోన । వంటగావింతుభుజియించివలయునెడకు । వేగునావిని
సతిఁబలుకఁబాఁగవడుగు ॥ ౧౫౪ ॥ తే ॥ త్రోవగమియంచుచోటనోపూవుఁబోఁడి।
మావరవర్ణసమాచారమైనఁజెడదు।బ్రాహ్మ్యమీతడవేటికిఁబ్రాణరతు । నెఱపుమొ
కయింతమెదుకిన్నినీళ్లునొసఁగి ॥ ౧౫౫ ॥ తే ॥ వాఙ్మనఃకాయకర్మప్రవర్తనముల

ఉపాసనము—పరిచర్య. నిండుడెందంబునన్—కొఱఁతలేనిమనసుతో. కీర్తిత—పొగడఁబడిన॥
౧౫౦ ॥ కుటుంబిని—ఇల్లాలు. కుహనావటువున్—కపటబ్రహ్మచారియైనవామనుని. పటువు—
మిక్కుటము. మైజిగిన్—దేహకాంతిచేత. తెగడుంబటువు—తిరస్కరించునట్టి పుట్టుకగలవాఁ
డు—చక్కదనముగలవాఁడు. వడుగు—బ్రహ్మచారి. భుక్తాపేక్షన్—భోజనముచేయనపేక్షతో॥
౧౫౧ ॥ గెంటని—తొలఁగని. ఇయ్యంబు—ఐక్యము. అంతఃకరణంబునన్—మనసుతో. అడలు—
భయము. కడలుకొనన్—అతిశయింపఁగా. బోనమాని—వంటచేయుటొఱనుండి. పాడకట్టి—క
నఁబడి. మేదావి—ఔపాసనముచేసిన నిప్పునుసి. మేదు—మెతుపునట్టి. అలవాటునన్—వాడుక
చేత. పృథగ్వర్ణమూర్తులు—వర్ణముమాఱిన స్వరూపముగలవి. సంవర్తికలు—క్రొత్తఆకులు. స్వ
స్త్యస్తుతే—నీకుమేలగుఁగాక. సారసామోద—తామరవాసనవంటి దేహవాసనగలది॥౧౫౨॥ఏతే
రన్—రాను. గ్రాసార్థిభావంబు—అన్నముగోరినవానితనము. మొగసాలన్—ఇంటిముందటిచవిక
లో. మాణవకుఁడు—చిన్నవాఁడు. ఏన్నాళ్లనుండి—అంబుదినములనుండి॥౧౫౩॥పాఁగవడుగు—
ధూర్తుఁడైనబ్రహ్మచారి॥ ౧౫౪ ॥గమియించుచోటన్—నడచునప్పుడు. అవరవర్ణసమాచారము—
శూద్రునియాచారమువంటి యాచారము. బ్రాహ్మ్యము—బ్రాహ్మణధర్మము॥౧౫౫॥అభ్యాగత

సంభవించినపాపంబుసంహరించి । యతిథిగృహమేధికిచ్చు శాశ్వతసుఖములు । విన
వెయభ్యాగతస్స్వయంవిష్ణువనఁగ॥ ౧౪౬॥ తే ॥ అతివతీర్థాదరత్వరనరుగుదెంచి।
త్రోవ నాఁకటి వేళకుదొరకకునికి । కాంచనీయాన యేఁగూటికలనజఠర । వహ్నినొక
యేనకాదెట్టివాఁడు నెరియు ॥ ౧౪౭ ॥ వ ॥ నాతోడంగూడియాధువపుగులుబడు
గులయ్యును వడిచెడకకడఁక మెఱసి యేము సంకల్పించి మున్నె తేరసమకట్టిన పుండ
రీకంబునకుఁ బాండురంగసేవా సావధానులై చనిరి నేనుకూటిబీద తోడుదప్పినతె
ఱంగున నిచ్చటంబడసితి వెండియువినుము॥ ౧౪౮ ॥ క ॥ తరుణిక్షుధాతురాణాం।
నరుచిర్నచ కాలమనుచునరులాడుటలో । నరసివివేకింపఁగఁదగు । తెరువరులకుఁబా
యసంబుతిరిసినఁగలదే ॥ ౧౪౯ ॥ ఆ ॥ ఎంతభాండశుద్ధియెటువంటిగృహశుద్ధి।యె
ట్టిచిత్తశుద్ధియిచటచలిది । కూడుచిక్కెవెడఁబురోడాశమునకునో । యమ్మసాటి
వచ్చునదియెఁగాక ॥ ౧౫౦ ॥ క॥ అనుచితశతములొనర్చియుఁ। దనువులురక్షించుకొ
నరెదమశమతేజో । ధనులగుగాథిసుతాదులు । తనప్రాణమునిలుపు కన్నధర్మముఁగ
లదే ॥ ౧౫౧ ॥ తే ॥ తొలుత నే వేఁడినప్పుడుచలిదినీకు। ననఘ నే నెట్టులిడుదాననం
టిగాన । యశనశేషస్థితికిసందియంబువలదు । చాలుఁజాలదో యనుపృథాశంకవిడు
వు॥ ౧౫౨ ॥ సతియాత్మస్తుతియతిగ । ర్హితమనినా పెంపుదెలుప నేనొకఁడమనో ।
గతిఁదృప్తిగనినభువన । త్రితయమ్మునకుఁబరితుష్టితిలకించుఁజుమీ ॥ ౧౫౩ ॥ వ॥ అని
యంతనిలువక ॥ ౧౫౪ ॥ క ॥ పెట్టకపోసనియాఁకటఁ । దొట్టిగిలంబడుచుఁ బడుచు
దురదురఁజనివే। నట్టింటఁగూరుచుండిన । నెట్టునసంజాలకమ్మ గేక్షణభీతిక్ ॥ ౧౫౫॥
సీ ॥ పరిహరించుటకీడు తెరువరిఁ బసిబిడ్డ నర్థి నాఁకటిచేతనలయువానిఁ । బర్యుషిత
మునునర్పణ సేయఁజాలఁబాపము రాదెయుపచారపరతమెలఁగ । మినుకొక్కటిచ్చి
పొమ్మనినఁబోవునాపోవఁ డధ్వప్రయాసవిహ్వలుఁడితండు । చాలునో చాలదో చలిది

స్స్వయంవిష్ణుః—అభ్యాగతుఁడు తానే విష్ణువు ॥ ౧౪౬ ॥ ఎరియుక్—కాలును—తపించును॥౧౪౭॥
బడుగులు—చిక్కినవారు. కడఁక—పూనిక. ఏతేరక్—పోను. సమకట్టిన—యత్నించిన. సావధా
నులు—ఎచ్చరికతోఁగూడినవారు. తడసితిక్—జాగుపడినిలిచితిని ॥ ౧౪౮ ॥ క్షుధాతురాణామ్—
ఆఁకటిబాధగలవారికి. రుచిః—చవి. న—లేదు. కాలంచ—కాలమును. న—లేదు. తిరిసినక్—బిచ్చ
మెత్తినను ॥ ౧౪౯ ॥ పురోడాశము — హోమశేషమైనయన్నము ॥ ౧౫౦ ॥ అనుచితశతము
లు—అనేకములయినతగనిపనులు. దమశమతేజోధనులు— ఇంద్రియ నిగ్రహముశాంతివీనివలనితే
జస్సే ధనముగాఁగలవారు. నిలుపు—నిలుచుట॥౧౫౧॥అశనశేషస్థితికిక్—భుజింపఁగామిగిలియుం
డుటకు. చాలుక్—చాలునో॥ ౧౫౨॥ గర్హితము— నిందింపఁబడినది. పెంపు—ఘనత. మనోగ
తిక్—మనసునందు. కనినక్—పొందినను. పరితుష్టి—తృప్తి. తిలకించుక్—ప్రకాశించును— కలు
గును ॥ ౧౫౩ ॥ ౧౫౪ ॥ తొట్టిగిలంబడుచుక్—తత్తఱపడుచు. పడుచు — పిల్లకాయ. దురదు
రక్—శీఘ్రముగా ॥ ౧౫౫ ॥ పరిహరించుట—విడుచుట—లేదుపొమ్మనుట. పర్యుషితము—చల్ది.
మినుకు—చిన్నతునకైనఁబాగాదునాచెను. అధ్వప్రయాసవిహ్వలుఁడు—దారిబడలికచేత అవయవ

యుమధ్యర్తృపాథేయ శేషమల్పంబెయగుటఁ । జాలకుండిన నగుఁజెట్ట బాలుఁడితఁ
డు । కొసరిగొంతెమకోరికల్ కోరెనేని। యిడకపోఁబోలదిడఁబోల దీరుదివియఁ ।
జేనురాకున్నె తైర్థికుల్పెలుచులంద్రు ॥ ౧౫౬ ॥ తే ॥ వంటయగుదాఁకనుండఁ డీవ
డుగుబండి।మీఁదఁబోవుచున్నాఁడు మేటిధాటి । నైనదయ్యెడుఁగాకేమియప్పటికి
ని । మీఁదుగడగట్ట నేలంచు మించుఁబోఁడి ॥ ౧౫౭ ॥ శా ॥ రారయ్యాగుని శుద్ధిమ
చ్చరణు గోత్రాదేవతాపుత్రుని । స్మేరాగ్ని ప్రభుఁగూరుచుండనిడి ప్రోల్చేపట్టుగా
వించినీ।రారంబండినప్రాఁతరాజనపుదివ్యాన్నంబు నొక్కింతవా । ర్ధారాధౌతముఁ
గుండయ్యాడ్చి యొసఁగెక్ రంభాపలాశంబునక్ ॥ ౧౫౮ ॥ తే॥ ఒసఁగియవ్యంజ
నంబుదధ్యోదనంబు । నారగింపుఁడుతృమియింపుఁడనుచుఁబలికి । ముదితముదితాత్మ
భావసంపదయుఁబోని । సలిలపరిపూర్ణమగుగిండినిలిపిచనిన ॥ ౧౫౯ ॥ క ॥ చేసా
పోశనమున్నుచు । ధ్యానంబొనరించియతఁడు తగుననుమతిఁజం । ద్రాననచేఁగొనిమె
సఁగుక్ । ప్రాణాహుతి విరచితముగఁబర్యుషితంబుక్ ॥ ౧౬౦ ॥ తే॥ తిరిగిచూ
చినయంత నాద్రిమ్మరీఁడు । సిక్థమొక్కటియేనియుఁజిక్కనీక । మ్రింగిమీఁదులుచూ
చుచుమృదులఫణితిఁ । బిలిచియిట్లను శరదిందుబింబముఖని॥ ౧౬౧ ॥ తే ॥ చూడు
మీసారిభాండమోశోభనాంగి। భిస్సటంబొండెఁదాఁటిదప్పినదియొండెఁ।గలుగు లేకుం
డనూడ్చితెమ్మలఘుజఠర । జాతవేదంబుహెచ్చెనీస్వల్పభుక్తి ॥ ౧౬౨ ॥ చ ॥ అను
టయుసంభ్రమంబడరనంగనతొట్టటినాటియామినిం । దనకనివండిడించికొనినాథుఁ
డుపల్లియకేగు నెంజిలిం । దనికిభుజింపకునికి భరితంబయియట్టుకనట్టుకట్టిమొ । పృ
నభినవోదనంబొసఁగెఁ బూనితదాజ్ఞనుశ్రావమూఁకుటక్ ॥ ౧౬౩ ॥ తే ॥ ఒసఁ
గియెడపేర్పులోఁగాఁగుచున్నయాల । పాలువడ్డించుటయు మానిపాలవేళ । మవలి

ములస్వాధీనతలేనివాఁడు. పాథేయశేషము— దారికికట్టియియ్యఁగామిగిలినది. చెట్ట—కీడు. గొం
తెమకోరికలు—కోరరాని కోరికలు. పోలదు—తగదు. తైర్థికులు—తీర్థయాత్రచేయువారు—బ్రాహ్మ
ణులు. పెలుచులు — విరసపుమాటలాడువారు ॥ ౧౫౬ ॥ ౧౫౭ ॥ శుద్ధిమచ్చరణుక్—శాస్త్రగ
తంగుకొన్నవానిని. గోత్రాదేవతాపుత్రుక్—బ్రాహ్మణకుమారుని. విస్మేరాగ్నిప్రభుక్—వెలుఁగుచు
న్ననిప్పునుబోలిన తేజస్సుగలవానిని. ప్రోల్ చేపట్టుగావించి— ముందటిచోటుశుద్ధిచేసి. నీరారక్
—నీళ్లసమృద్ధితో. వార్ధారాధౌతముక్— నీటిదారలచేత పరిశుద్ధముగాఁజేయఁబడినదానిని. రం
భాపలాశంబునక్— అరఁటాకునందు ॥ ౧౫౮ ॥ అవ్యంజనంబు— కూరలులేనిది. దధ్యోదనంబు
—పెరుగన్నము. ముదిత—స్త్రీ; సంతోషించినది. సలిల — నీటిచేత. గిండి—చిన్నమూరుగలచిన్న
చెంబు ॥ ౧౫౯ ॥ మెసఁగుక్—భుజించెను ॥౧౬౦ ॥ ద్రిమ్మరీఁడు— యథేచ్ఛముగా ప్రవర్తిం
చువాఁడు. సిక్థము—మెతుకు ॥ ౧౬౧ ॥ భిస్సటంబు—మాఁడు. అలఘుజఠరజాతవేదంబు—అధిక
మయిన జఠరాగ్ని ॥ ౧౬౨ ॥ యామినిక్—రాత్రియందు. నెంజిలిక్—విచారముచేత. తనికి —
సంతాపించి. అట్టుకక్—అటుకయందు. అట్టుకట్టు—అట్టుగానేర్పడి. అభినవోదనంబు—క్రొత్తయ
న్నము—చల్దికాదనుట. శ్రావమూఁకుటక్—కంచమువంటిమూఁకుటియందు ॥ ౧౬౩ ॥ ఎడపేర్పు

వారలచేతికినందియిచ్చు । వడువునభుజించెవడువివుర్వంటకంబు ॥ ౧౭౪ ॥ భుజియించిమఱియుఁదెమ్మనఁగజిబిజిసేయుటయుసతియుఁగలఁగకవికసన్నిజవదనయగుచుహస్తాం । బుజములుమొగిడించిపల్కెభూసురసూత్రిన్ ॥ ౧౭౫ ॥ శా ॥ అన్నంబొండొకలేదుచద్దియదివిన్నధ్వశ్రమారూఢతే । స్మన్నందెచ్చెద సాధుగుప్తములుసవ్యాంబుల్కజాయంబులిం । దెన్నేనున్నవిక్రొత్తయట్టికలఁగాదేలేచివార్యంచువే ।ఁగనిర్మించెదఁగూడుఁగూరమఱియుంగైకోలుమేల్భుక్తికిన్ ॥ ౧౭౬ ॥ ఉ ॥ నావిని నాఁటిబల్కెఁగుహనావటువోవనితామతల్లియో । పావనశీలతైలపరిపక్వములెన్నియుఁదెమ్ముగాదనన్ । లేవడినైనభుక్తిగొనిలేవదిగంబడదాఁకలింతయున్ । ధావనమాచరించుకతనన్దడవున్ నిలఁబోలదిచ్చటన్ ॥ ౧౭౭ ॥ మహాస్రగ్ధర ॥ అనినన్ వడ్డింపఁజొచ్చెన్ హరిణనయననిండారుడెందంబుతోనే । గనభావిప్రాణనాథాగ్రహసహమతితోఁగమ్మనైకారమైనే । తనవండంబొప్పి చేతందడవినఁదుముఱైతాఁటుటల్ లేకసద్యో । జనితంబుల్ వోలెఁజాలంజవులొదవుసముచ్చండికాపూపపఙ్క్తుల్ ॥ ౧౭౮ ॥ వ ॥ ఇట్లరుణగ్రహణ*ప్రవణపురుషోపధికృతంబులు ప్రాణవల్లభసమ్యగభిరక్షితంబులుతదుపహితగణనావహంబులు నచ్ఛిద్రముద్రాముద్రితంబులునై సజ్జనవితరణంబులగతిమహితభాజననిహితంబులు ననురక్తవధూహృదయంబులపగిదినతిస్నేహ

లోన్ = దాలియందు. ఆలపాలు = ఆవులపాలు. వేళము = శీఘ్రముగ. వడువు = బ్రహ్మచారి. ఇవుర్వంటకంబు = ఇగురఁబెట్టినయన్నము ॥ ౧౭౪ ॥ గజిబిజి = తొందర. కలఁగక = కలఁతనొందక. వికసత్ = వికాసమునొందుచున్న ॥ ౧౭౫ ॥ ఒండొక = కొంచెమైనను. అధ్వశ్రమారూఢ = త్రోవనడచినబడలికహెచ్చినవాఁడా. సాధుగుప్తములు = బాగుగా దాఁచఁబడినవి. సవ్యములు = క్రొత్తవి. కజాయంబులు = పిండివంటలు. ఎన్నేని = కావలసినన్ని. అట్టికలన్ = అటికలయందు. కాదేని = అవిసరిపడనియెడ. వార్యుండు = చేయికడుగుకొనియాచమనముచేయఁడు. నిర్మించెదన్ = చేసెదను. మఱియున్ = కూరల. కైకోలు = అంగీకారము. భుక్తికిన్ = భోజనమునకు ॥ ౧౭౬ ॥ తైలపరిపక్వములు = నూనెతోవండినవి. ఎన్నియున్ = ఎన్నియున్నవోఅన్నియును. కాదనన్ = కాదుఅనను. లేవడి = దారిద్ర్యము – తక్కువ. దిగంబడదు = తగ్గదు. ఇంతయున్ = కొంచెమయినను. ధావనమాచరించుకతనన్ = పరుగెత్తుటచేత ॥ ౧౭౭ ॥ నిండారు = నిండిన. భావిప్రాణనాథాగ్రహసహమతితోన్ = కిమ్మటపెనిమిటికోపమునుఓర్చునట్టిబుద్ధితో. నేతన = నేతితోనే. సొమ్పు = ఒప్పి. తుముఱై = పొడిదై. తాఁటుటలు = మఱుఁగుపడుటలు. సద్యోజనితంబులు = అప్పుడుపుట్టినవి ॥ ౧౭౮ ॥ అరుణగ్రహణప్రవణపురుషోపధికృతంబులు = ఎఱుపునుఅనఁగాకోపమునుపొందుచుండు ఆసక్తుఁడయిన పెనిమిటిచేత కపటముగా చేయఁబడినవి. ప్రాణవల్లభసమ్యగభిరక్షితంబులు = పెనిమిటిచేత లెస్సగాఁగాపాడఁబడినవి. తదుపహితగణనావహంబులు = అతనిచేతపెట్టఁబడినలెక్కనుపొందినవి. అచ్ఛిద్రముద్రాముద్రితంబులు = సందులేకవాసెనకట్టుచేతముద్రవేయఁబడినవి. వితరణములగతిన్ = దానములవలె. మహితభాజననిహితంబులు = గొప్పపాత్రమునందుంచఁబడినవి. అనురక్తవధూ = అనురాగముగలస్త్రీలయొ

పిచ్ఛిలంబులు నుపవనంబులయుపమ సురభిళంబులునైన పిష్టవికారంబులు నివ్వికారుండై భూసురకుమారుండు నిరవశేషంబుగా నాహరించియు వెండియు నవనతాననంబగు మిథ్యాలజ్జాభినయంబునఁదన బహుభోక్తృత్వంబునపశ్లోకకలుషితంబగు ననివిశంకమానమానసుండునుంబోలెఁ గానందగునా పొట్టినైష్ఠికసీలదిట్టపడుచుకడుపునిండమి యెఱింగి తరంగితాద్భుతాంతరంగయై యాకురంగనయన యిట్లనివితర్కించు ॥ ౧౭౯ ॥ క ॥ ఇసుమంతగానిలేఁడీ । పసిబాలుఁడుకాఁడుగాటి ప్రాయమువాఁడీ । కైపరిబహుభక్ష్యరాసులు । మెసఁగెడివిసువఁడు ప్రతుష్టి మేకొనఁడుగదే ॥ ౧౮౦ ॥ ఉ ॥ మాయపుబిడ్డ యీనిసువుమానిసిపుట్టువుగాదుదేవతా । నాయకుఁడోచతుర్ముఖుఁడొ నాభవబంధములూడ్వనున్ననా । రాయణమూర్తియో యెఱుఁగరాదొకయించుకయున్ బుభుక్షపైఁ । జేయిదొఁఱంగఁడప్పములు సెల్లెసమస్తముసంచునివ్వెఱన్ ॥ ౧౮౧ ॥ చ ॥ తలఁచుమనంబులోన వసుధామరయాజకధర్మపత్నిని । ర్మలకనకావదాతముఁగరాళతరాలఘులీలమాలికో । జ్జ్వలముజగత్క్రియాచరణసాక్షిముదక్షిమదంగభాగతా । తిలకిత విభ్రమంబగుసుదీర్ఘమహత్త్వముదివ్యతత్త్వమున్ ॥ ౧౮౨ ॥ క ॥ సతియీగతిశ్రియమిచ్ఛే । ద్ధుతాశనాత్తనుటయెఱిఁగిహుతవహునఖిలే । ప్సితవితరణగుణలీలా । చతురుంబ్రార్థింపఁదప్ప్రసాదముకలిమిన్ ॥ ౧౮౩ ॥ సీ ॥ ఒకకొన్నివడియంబు లొకకొన్నివరుగులు నొకకొన్నితేఁగులవొబుటువుఁబువ్వు । లొకకొన్నిద్రబ్బెడలొకకొన్నితాలింపు లొకకొన్నివిధము

స్నే. స్నేహపిచ్ఛిలంబులు = స్నేహము చేత పేరుకొన్నవి; నేయి పేరుకొన్నవి. ఉపమన్ = విధమున. సురభిళంబులు = మంచిపరిమళముగలవి. పిష్టవికారంబులు = పిండివంటలు. నిరవశేషంబుగాన్ = మిగులులేకుండ. ఆహరించి = భక్షించి. అవనతాననంబు = వంచినమొగముగలది. మిథ్యాలజ్జాభినయంబునన్ = అబద్ధపు సిగ్గనుతోఁపించునట్టి చేష్టచేత. బహుభోక్తృత్వంబు = తిండిపోతుతనము. అపశ్లోకకలుషితంబు = అపకీర్తిచేఁ గలఁతనొందింపఁబడినది – అపకీర్తినొందినది. విశంకమాన = మిక్కిలిసంశయించుచున్న. నైష్ఠికసీలదిట్టపడుచు = నైష్ఠికశీలుఁడైనధైర్యముగలవానియొక్క. తరంగితాద్భుతాంతరంగ = అతిశయించినయాశ్చర్యమునొందినమనసుగలది. వితర్కించున్ = తనలోఁదాను ఆలోచించెను ॥ ౧౭౯ ॥ ఇసుమంత = రవంత. మెసరి = [illegible]. ప్రతుష్టి = తృప్తిని. మేకొనఁడు = పొందఁడు ॥ ౧౮౦ ॥ నిసువు = శిశువు. నివ్వెఱన్ = నిండినయాశ్చర్యములో ॥ ౧౮౧ ॥ నిర్మలకనకావదాతము = స్వచ్ఛమయిన బంగారమువంటిదియు, తెల్లనిదియు. కరాళతర = మిక్కిలియున్నతమైన. ముదక్షిమత్ = సంతోషించినకన్నులుగల. తిలకితవిభ్రమంబు = బొట్టుగలదిగాఁజేయఁబడినవిలాసముగలది. దివ్యతత్త్వమున్ = అప్రాకృతమయినపరబ్రహ్మమును ॥ ౧౮౨ ॥ శ్రియమిచ్ఛేద్ధుతాశనాత్ – హుతాశనాత్ = అగ్నిదేవునివలన. శ్రియమ్ = సంపదను. ఇచ్ఛేత్ = కోరవలసినది. హుతవహున్ = అగ్నిదేవుని. అఖి...తురున్ – అఖిల = సకలమైన. ఈప్సిత = కోరికలను. వితరణ = ఇచ్చునట్టి. గుణ = గుణముయొక్క. లీలా = వ్యాపారమునందు. చతురున్ = నేర్పుగలవానిని ॥ ౧౮౩ ॥ ద్రబ్బెడలు = ఒకవిధమయిన భక్ష్య

లయొజ్జిచేరు । లొకకొన్ని కలకల్పు లొకకొన్ని బజ్జులు నొకకొన్నిరీతులయూర్పు వగలు । నొకకొన్ని సిగరులు నొకకొన్ని యంబల్లు నొకకొన్ని వహులపూసోత్క రములు । వివిధఫలకంద మూలంబు లవియుఁగొన్ని । యూరుఁబిండులు నొకకొన్ని యొక్క కొన్నియూరుఁగాయలు పచ్చళ్లు నొక్కకొన్ని । పెరుగుపాత్రైనె నేతులుప్పెచ్చ వెరుగ ॥ ౧౮౪ ॥ చ ॥ అమితములై మహానసమునం దపు డద్భుత మొందుచున్న యి । న్నములసుపక్వగంధములనందములైయటువోవుచోటన । య్యమరతరుప్రసూనతతులంగనప్పైఁ గురియంగఁబుట్టుగం । ధములిటుడిగ్గుచోటఁదగుఁదద్ద్వితయారచితోపగూహముల్ ॥ ౧౮౫ ॥ శా ॥ ఆలీలావతి నిత్యసత్యశమశౌర్యౌదార్యసంశుద్ధులం । జాలన్ మెచ్చివటుత్వముం దొఱఁగిసాక్షాత్కారముంబొందెను । ఉద్వేలాలోలకృపాజపాప్రసవకాంత భ్రాంతికృల్లోచనా । ళిందాశ్రితరాధికాసురతరాగాంకూరుఁడాశౌరియున్ ॥ ౧౮౬ ॥ సీ ॥ నీలంబుభక్తానుకూలంబుహరిదంతచేలంబు నవనీతచోరమాదిమూలంబు గరుణావిశాలంబు కృతజగజ్జాలంబు శ్రితలతాలవాలము నమర । మేలంబుభవవనోత్కీలంబు తల్పితవ్యాళంబుశిక్యావచూళమమిత । లీలంబుహృతమరుత్సాలంబు శశిసఖఫాలంబువరదానశీలమఖిల । కాలజంఘాల మసురకృత్క్ష్వేళమరిక । రాళమాపత్పయోదవాతూలమనగు । యదుకులసరోమరాళంబు నతివగాంచి । నతియనుతియుమెనర్పనన్నగధరుండు ॥ ౧౮౭ ॥ ఉ ॥ ఆసతిఁబల్కె నీహృదయమారయఁగోరియ యిట్లొనర్చితిన్ । గాసికుశేశయాననలు గగ్గిరయేని యుఁగల్లనిమ్ము నీ । చేసినభాగ్య మే సతియుఁ జేయదు నీయెదుటన్ మునీశ్వరా । భ్యాశదురాసదంబగు నుదాకృతియాఁగతి నల్లసిల్లుటన్ ॥ ౧౮౮ ॥ క ॥ సుచరిత్ర నేఁడున్

ములు. బజ్జి=కారముగల. ఊర్పు=పిండిమిరియము. సిగరి=తాలింపుమజ్జిగ. వహుల=విధముల॥ ౧౮౪ ॥ మహానసము=వంటయిల్లు. ఉపగూహములు=ఆలింగనములు ॥ ౧౮౫ ॥ ఔదార్య=ఇచ్చునట్టిస్వభావము. వటుత్వము=బ్రహ్మచారితనము. సాక్షాత్కారము=ప్రత్యక్షము. ఉద్వేల=మిక్కుటి. ఆలోల=అంతటచలించిన. జపాప్రసవ=దాసనపుఁబువ్వు. భ్రాంతికృత్=భ్రమను చేయుచున్న. అళింద=ముంగిటిని. ఆశ్రిత=ఆశ్రయించిన. అంకూరుఁడు=మొలకలుగలవాఁడు ॥ ౧౮౬ ॥ హరిదంతచేలంబు=దిగంబరము—దిసమొలగలది. ఆలవాలము=పాదియైనది. అమరమేలము=దేవతలకూడికకలది. భవవనోత్కీలంబు=జన్మములనెడి వనమును పెల్లగించునది. తల్పితవ్యాళంబు=పానుపుగాఁజేయఁబడిన పాముగలది. శిక్యావచూళము=(చల్ది) చిక్కముతోడిసిగగలది. హృతమరుత్సాలంబు=అపహరింపఁబడినదేవతలచెట్టు (పారిజాతవృక్షము) గలది. అఖిలకాలజంఘాలము=ఎల్లకాలమును వడిగనడపునది. అశనకృత్క్ష్వేళము=అన్నముగాఁజేయఁబడినవిషముగలది. అరికరాళము=పగవారికి భయమును పుట్టించునది. ఆపత్పయోదవాతూలము=ఆపదలనెడిమేఘములకుగాలి. నతి=నమస్కారము ॥ ౧౮౭ ॥ కుశేశయాననలు=తామరలవంటిమొగములుగలవారు=స్త్రీలు. అభ్యాశదురాసదంబు=సమీపమును పొందఁగూడనిది ॥ ౧౮౮ ॥ పచరణ=కపటనటనము. ఇమ్ములన్=బాగుగా. ద్రోవది=ద్రౌపది ॥ ౧౮౯ ॥

చే । తిచలిదిభుజియింపఁజాలదృష్టియొదవెడిం । బచరణగాఁడిమ్ములమును । రుచియింపమశబరివిందుద్రోవదివిందున్ ॥ ౧౮౯ ॥ క ॥ అతిమానుషమసిధారా । వ్రతమగుమనువంటనిష్ఫవంటిదిదియనన్ । బతిదేవతవైమనుసీ । గతిభావారూఢమయ్యెఁగాజగములకున్ ॥ ౧౯౦ ॥ చ ॥ తనుశతకోటులెత్తి బహుధర్మవినిర్మితిఁబేర్మిగాంచినన్ । ననుఁగనలేనిలేఁతలకునాతియభోగ్యముభాగ్యమీవు ప్రా । గ్జననమునందొనర్చితి ప్రకాశనొకయర్చననన్నుఁగూర్చి దా । ననసమహా రేఁజువ్వుసుజన ప్రజనందితచర్యనీ దెసన్ ॥ ౧౯౧ ॥ తే ॥ అతివతొల్లింటి పుట్టువునందునొక్క । మాని వేలిమిజన్నైమన్ననాఁడు । నామధురవేణునాదంబునమదిఁగరఁగి । తొరఁగఁజేసితిసుస్నిగ్ధదుగ్ధరసము ॥ ౧౯౨ ॥ క ॥ ఆపాలనురువుపవన । వ్యాపారముచేతఁ దెరలివచ్చినిలిచెలీ । లాపింఛచ్ఛవిభర్త్సిత । తాపింఛమదీయమౌళితటిఁగుచలికుచా ॥ ౧౯౩ ॥ క ॥ దానఁబయస్సంతానము । దానంబుననన్నుఁ దనుపుదానవయతిచం । ద్రాననతత్ఫలముననఁగా । దానీకునుదక్కితిన్ ముదముమదిఁబొదలన్ ॥ ౧౯౪ ॥ ఆ ॥ ఒకఁడ కృతసత్క్రియుండనువిప్రుండు । గలఁడు ఘోరకఠినకలుషబుద్ధి । వసుధయొల్లఁదిరుగువసుధానువనుపేరి । పట్టణముననుండుఁబుట్టువడుగు ॥ ౧౯౫ ॥ సీ ॥ ధనవంతుఁడయ్యునుద్వాహంబుదొఱఁగి మాతులునాకు పెఱవితంతువులఁదగిలి । కులవంతుఁడయ్యుఁ బెద్దలఁబాసివిహరించుఁ బాషండషండానుబంధియగుచు । మతిమంతుఁడయ్యు నామ్నాయముల్ చెవిఁబెట్టఁడశ్లీలఖేలనవ్యసనమెసఁగి । స్థితిమంతుఁడయ్యు లక్ష్మికిఁగాకత్రిమ్మరుపలుగూడు మరిగి యాఢ్యులభజించి । తలఁచు బ్రహ్మస్వ దేవస్వములకునెగ్గు । కుప్పఁజిచ్చిడిపేలాలుకొలుకఁదివురు । గ్రహణకాలంబులందు మున్గఁడు జలముల । పెబ్బచెంచడమాబ్రాహ్మణబ్రువుండు ॥ ౧౯౬ ॥ వ ॥ వాఁడొక్కకందువ నొక్కవెలయాలికిం జిక్కి మహీమండలకుండలంబగు పౌండరీకంబునఁ గొండొకకాలంబుండి యొక్కపెనుఁబండువునఁ గన్నులపండువగుమదీయనైవేద్యప్రకల్పనంబు ధూపోత్సవానంతరంబున నెడముగాచి చూచి తనపలయు తెఱంగునం జని బహువి

మనుకు=బ్రదుకు ॥ ౧౯౦ ॥ లేఁతలు=అల్పులు. అభోగ్యము=అనుభవింపఁదగనిది. ప్రాగ్జననము=పూర్వజన్మము ॥ ౧౯౧ ॥ వేలిమిజన్నెవు=హోమధేనువవు. మన్న=బ్రదికిన. సుస్నిగ్ధ=మిక్కిలిచిక్కనైన ॥ ౧౯౨ ॥ కలాపింఛచ్ఛవి=విలాసరూపమైన నెమలియీఁకలకుచ్చుకాంతిచేత. భర్త్సిత=తిరస్కరింపఁబడిన. తాపింఛ=చీఁకటిమ్రానుగలది ॥ ౧౯౩ ॥ పయస్సంతానముదానంబునన్=పాలసమూహమునిచ్చుటచేత. పొదలన్=వర్ధిల్లఁగా ॥ ౧౯౪ ॥ ౧౯౫ ॥ ఉద్వాహంబు=పెండ్లి. వితంతువులన్=విధవలను. షండ=నపుంసకులతోడి. అనుబంధి=సంబంధముగలవాఁడు. అశ్లీలఖేలన=అసభ్యపు మాటలాడుటయందు. స్థితి=ఉనికి—కలిమి. ఆఢ్యులన్=ధనవంతులను. కుప్పన్=కెంటదిబ్బయందు. తివురున్=యత్నించును. మున్గఁడు=స్నానముచేయఁడు. పెబ్బచెంచడము=పెద్దదేగ—పెద్దదేగవలె ప్రాణిహింసచేయువాఁడు. బ్రాహ్మణబ్రువుండు=నీచబ్రాహ్మణుఁడు ॥ ౧౯౬ ॥ కందువన్=సమయమునందు. పెనుఁబండువునన్=

ధంబగు కాలంబుమని ముదిసి తనువువిడిచి యత్యుత్తమంబగు ధరామరవంశంబునం బుట్టి పుట్టిన నాటనుండియుఁ జదువుచదువనన చదురుండై నిండు ప్రాయంబునని న్నుంజెట్టవట్టించి యిట్లున్నవాఁడు వినుము ॥ ౧౯౭ ॥ తే ॥ తరుణి మద్భక్తదర్శనోత్సవసుకృతము । పాపవహ్నికిసలిలమై భద్రమొసఁగెఁ । గాకలేకున్న నితఁడు ప్రాగ్జనినొనర్చు । కల్మషములకునిష్కృతిగలదెయెందు ॥ ౧౯౮ ॥ వ ॥ అవ్విధంబుగ సోపహారంబగు మదీయరూపంబు నాకస్మికంబుగఁగనుఁగొనిభస్మసాత్కృతదుష్కృత నీరసయవసరాశియై భూసురకేసరికిశోరంబై వాసివడసియు నతండుకట్టిఁడియగుటకుఁ గారణంబువినుము ॥ ౧౯౯ ॥ క ॥ నీభావశుద్ధియారయ । శోభనచారిత్ర యేనుజువ్వెయతనిక్ । లోభక్రోధములమనః । క్షోభముగావించి బాలిశుండనిపింతుక్ ॥ ౨౦౦ ॥ క ॥ పతికొట్టినఁబతితిట్టినఁ । బతినిర్దయుఁడగుచునెట్టిపాటుపఱచినక్ । మతినన్యథాత్వమొందరు । పతిదేవతలతివనీకుఁ బ్రతియగు వారల్ ॥ ౨౦౧ ॥ తే ॥ నిష్ఠురత్వంబుతొలఁగించినేటనుండి। నీకుననుకూలుఁడయ్యెడునీవిభుండు । మత్పదద్వయభక్తిసమగ్రులైన । సుతులనేవురఁగాంచెదూర్జితవిభూతి॥ ౨౦౨॥ తే ॥ వెండిఁబైఁడిద్రవ్వితండంబుగామేలి। కూడుఁబాఁడియింటఁగొలఁదిమీర। నోములెల్లనోఁచినూతేండ్లుబ్రదికినీ । భర్తతోడఁబరమపదముఁగనుము ॥ ౨౦౩ ॥ ఉ ॥ మన్ననచేసినాఁడు మురమర్దనుఁడంచుసహంకరింపకో । కిన్నరకంఠియిట్లయినఁగీడొదవుక్ వినుతొంటికన్నన । న్నన్నిహితాంతరంగవయి సత్యసమార్జవ శుద్ధిలక్ష్మికిక్। వన్నెయపెట్టుమీమహితవర్తనకీర్తులు నిర్వహించుచుక్ ॥ ౨౦౪ ॥ క ॥ తృష్ణారహితులు మత్పద । నిష్ణాతులు నిత్యసత్య నిరతులు నగుశ్రీ । వైష్ణవులఁగాంచిననుఁగా । విష్ణుపదవలగ్నగారవించికొలువుమీ ॥ ౨౦౫ ॥ క ॥ అనివరమిచ్చిమహీసుర । వనితక్ మన్నించి భక్తవత్సలుఁడరిగెం। దననెలవునకుసుధారస । మునఁగుముదినిఁ దేర్చియరుగుపూర్ణేందుఁడనక్ ॥ ౨౦౬ ॥ తే ॥ అటసుశీలమగఁడు నరుదెంచియొకకొన్ని । దివసములకుదొరలఁదిరియువాస । గోసితనకులంబువాసియుఁవన్నెయుఁ । దలఁచు

గొప్పయత్నతమునందు. చదురుఁడు=చదురుఁడు=నేర్పరి ॥ ౧౯౭ ॥ ప్రాగ్జనిక్=పూర్వజన్మమునందు. కల్మషము=పాపము. నిష్కృతి=ప్రాయశ్చిత్తము ॥ ౧౯౮ ॥ శోపహారంబు=నైవేద్యముతోఁగూడినది. భస్మసాత్కృత=బూడిదయైన. నీరసయవసరాశి=ఎండినగడ్డిప్రోగు. భూసురకేసరికిశోరంబు=బ్రాహ్మణశ్రేష్ఠునిబిడ్డ. వాసి=ఘనత. కట్టిఁడి=కట్టుతప్పినవాఁడు—అక్రమస్థానసడవడిగలవాఁడు ॥ ౧౯౯ ॥ బాలిశుండు=మూర్ఖుఁడు ॥ ౨౦౦ ॥ ౨౦౧ ॥ ఊర్జిత=ఎన్నఁడును జెడని ॥ ౨౦౨ ॥ త్రివ్వితండంబు=అపరిమితము ॥ ౨౦౩ ॥ తొంటికన్నక్=మునుపటికంటెను. అన్నన్నిహితాంతరంగవు=నాయందుంచఁబడినమనసుగలదానవు. సమార్జవ=మంచిబుజుభావముయొక్క ॥ ౨౦౪ ॥ నిష్ణాతులు=నిష్ఠగలవారు. విష్ణుపదవలగ్న=ఆకాశమువంటినడుముగలదానా—సూక్ష్మమైననడుముగలదానా ॥ ౨౦౫ ॥ కుముదినిక్=కలువతీఁగను. పూర్ణేందుఁడు=నిండుచంద్రుఁడు ॥ ౨౦౬ ॥ తిరియు=యాచించు, గోసి=నటకి—విడిచి ॥ ౨౦౭॥

కొనుచుఁదెలివిమొలకలెత్త ॥ ౨౦౭ ॥ తే ॥ అతనిఁదమసొమ్ముచేసి మోహాదులగునిన్న । మోహముఖులైనజ్ఞాతులమూలఁద్రోచి । సంహృతాసురులైనసిద్ధరులకరణి । మదవివేకాదివర్గమభ్యుదయమయ్యె ॥ ౨౦౮ ॥ క ॥ కోపంబునాఁగి మిక్కిలి। పాపమునకులోఁగి బుద్ధిపశ్చాత్తాపా । టోపశిఖఁగ్రాఁగికరుణా । ద్వీపవతీలహరిఁదోఁగి విప్రుఁడుమణియు క్॥ ౨౦౯ ॥ సీ ॥ కాలిచపడనిండ్లకడకేగి వనరుచుండెడువాఁడు వైరాగ్యనిష్ఠుఁడయ్యెఁ । గయ్యాలక్రచ్చయై కాలుద్రవ్వుచుసదా మండువాఁడతిశాంతిమహితుఁడయ్యెఁ । గసరియొంగిలిచేతఁ గాకివేయనివాఁడుసతతాన్నదానప్రశస్తుఁడయ్యె। బ్రహ్మకల్పముదాఁకబ్రతుకానఁగడకట్టువాఁడస్థిరముగవిశ్వమెఁదలంచెఁ। బాటిగాఁగొనకాపద్మభవునినైన । నీరసముసేయువాఁడువినీతుఁడయ్యె । నారులలచ్చికిముచ్చిరియుడుకువాఁడు । సద్వసముఁడయ్యె విష్ణుప్రసాదమహిమ ॥ ౨౧౦ ॥ ఉ ॥ పాళముమీరుపెద్దపెదపాళములైబలితంపుఁగాఁగులక్ । మూలుగుచున్నప్రాఁబసిఁడిముంచిధనార్థులకిచ్చు విష్ణుదే। వాలయసుప్రతిష్ఠలకునైయొసఁగుక్ సతికేలనించునా। నాలఘుకర్మనిర్మితికి నగ్రకులేంద్రుఁడనుగ్రహంబునక్ ॥ ౨౧౧ ॥ క ॥ ఆయాలుమగలువిష్ణుప । రాయణులై పెక్కుగతులవ్రతములుతజితోఁ । జేయుచునుండఁగనటని । శ్రేయసపదమైన పౌండరీకక్షోణిక్ ॥ ౨౧౨ ॥ మ ॥ యమరాడ్జాతశిఖావతంసము చిరప్రాణంబు దూరప్రియా । గమశంసిస్ఫుటకాకలీకలన మేకప్రక్రియాపాతదీక్షము శీతర్తుబలీయ మొక్కబలిభుగ్రాజంబు రాజిల్లు శ్రీ । రమణాగారపురోద్ధరోత్థచలపత్రస్థూలశాఖాశిఖక్ ॥ ౨౧౩ ॥ శా ॥ తాత ల్తండ్రులు మామ లల్లురును ము

అఁగి=అణఁచి. మోహాముఖులు=మోహుఁడు మొదలగువారు—మోహము మొదలగునవి. జ్ఞాతులక్=దాయాదులను—తనలోని శత్రువులను. సంహృతాసురులు=చంపఁబడినరాక్షసులుగలవారు. అభ్యుదయమయ్యెక్=వృద్ధినొందె ॥ ౨౦౮ ॥ అఁగి=అణఁచి. లోఁగి=వెనుదీసి. కరుణాద్వీపవతీలహరిక్=దయయనెడినదీప్రవాహమునందు. తోఁగి=మునిఁగి ॥ ౨౦౯ ॥ కాలిచపడక్=చచ్చుకొనిపోఁగా. వనరు=దేవురించు. కయ్యాలక్రచ్చ=జగడగొండి. కాలుద్రవ్వుచుక్=కలహమునకుయత్నించుచు. మండువాఁడు=కోపవికారమును జూపునట్టివాఁడు. కసరి=కోపించి. కడకట్టు=నిర్ణయించు. పాటిగాక్=లక్ష్యముగా. ముచ్చిరి=దుఃఖపడి. ఉడుకు=తపించు ॥ ౨౧౦ ॥ పాళము=చీర; కడ్డి. బలితంపుఁగాఁగులక్=మిక్కిలిపెద్దవైన బానలయందు. మూలుగుచున్న=స్థిరముగాకదలకయున్న. ప్రాఁబసిఁడి=బహుదినములనాటిధనము. నిర్మితిక్=చేయుటకు ॥ ౨౧౧ ॥ నిశ్రేయసపదము=మోక్షస్థానము॥ ౨౧౨॥ చిరప్రాణము=బహుకాలముబ్రదికియుండునది. దూర...శంసి—దూర=దూరమునందలి. ప్రియ=ఇష్టవస్తువుయొక్క. ఆగమ=రాకను. శంసి=కోరునది. స్ఫుటకాకలీకలనము=స్ఫుట=స్పష్టముగావినఁబడెడి. కాకలీ=సన్ననికంఠస్వరములోడ. కలనము=కూడినది. ఏకప్రక్రియాపాతదీక్షము=ఒకవిధమైన పాటునందలిదీక్ష (నియమము) గలది. బలిభుగ్రాజంబు=శ్రేష్ఠమయినకాకి. శ్రీరమణా...శిఖక్=శ్రీవిష్ణుదేవునిగుడియెదుటమొలచిపెరిగినరావిచెట్టుయొక్కలావైన కొమ్మకొనయందు ॥ ౨౧౩ ॥ సమ

త్రాతల్ సహాయుల్ సహ । శ్రోతల్ భ్రాతలు సేవకుల్ హితులు మిత్రుల్ పు
త్రులోలిం దివా । భీతాభీతములై తనుంగొలువఁగాఁ బెన్మ్రాఁకలై వాయస ।
వ్రాతశ్రేష్ఠము గ్రాలు రేలువగలున్ భ్రాంతాగమాంతంబులన్ ॥ ౧౮౪ ॥ చ ॥ అది
యొకనాఁడు విట్ఠలగృహాంగణభూబలిపీఠవర్తులై । మెదుకులు మేయఁ గన్గొడి య
మేయగతిన్ బలివన్ దదాయత । చ్ఛదభవభూరి మారుతవశంబున సర్వ్యోషధూళి
వోవన । భ్యుదితములయ్యెఁ దానగుడియాడ్చినఁ గల్గునగణ్యపుణ్యముల్ ॥ ౧౮౫ ॥ వ ॥
ఇట్లతర్కితోపపన్నంబగు పన్నగశయన సదనసమ్మార్జన సముదిత సుకృతపరిపా
కంబునఁ గాకంబు నతిలోకంబయ్యె వినుము ॥ ౧౮౬ ॥ క ॥ కలహంస మొకటి
యమకుల । కులహంసము గుడిఁ జరించుఁ గుసుమాయుధకీ । ర్తిలతాగుచ్ఛము కైవ
డి । జలరుహసంభవమరాళసంకాశగతిన్ ॥ ౧౮౭ ॥ వ ॥ ఇట్లు వర్తించి వర్తించి ॥ ౧౮౮ ॥
మ ॥ కుతుకంబింకక కుంకుమద్రవమిళద్గోరోచనాపంకని । ర్మితపత్త్రాంకకలంకితాం
బుధికుమారీహారివక్షోరుహ । ద్వితయాస్ఫాలనలాలనోచితపయోవిస్ఫారకాసా
రసం । తతి నాసీడభవంబు క్రీడసలుపున్ దద్దివ్యధామంబునన్ ॥ ౧౮౯ ॥ సీ ॥
మొనరెండుగాఁ గ్రొవ్విన విద్రుమద్రుకందము నేలుముకుగ్గఁ దడవితడవి । మొగ
విచ్చు పసిఁడిగేదఁగి తేకుగమి మించు విశదచ్ఛదములను విద్రిచి విద్రిచి । నగుమొగంబు
లదాసనపుగ్రొవ్విరులనవ్వు చిగురాకునదుగులఁ జిమ్మి చిమ్మి । నిద్దంపుఁ బంటు వెన్నెల
గుత్తికడకొత్తి మలయుమైముంపులఁ గలఁచి కలఁచి । శార్ఙ్గి సౌధప్రఘాణకాసారసార
సారసామోదమేదురవారిఁ దేలి । వచ్చి యాయంచ గుడిలోనఁ జొచ్చెనొకట । నాఁడుప
వలింటి బీతెండ వేఁడిఁ దలఁకి ॥ ౧౯౦ ॥ క ॥ అది తన దేహం బచ్చట । విదలింపం బతు

శ్రోతలు — తనతోడివినికి గలవారు. భీతాభీతములు — గ్రుడ్లగూబలవలని భయములేనివి.
భ్రాంతాగమ — రావిచెట్టుయొక్క ॥ ౧౮౪ ॥ బలిపీఠవర్తులు — బలిపీఠమునందుండునవి. అమేయ
— కొలఁదిపెట్టరాని. భవ — ఱెక్కలవలన ॥ ౧౮౫ ॥ అతర్కితోపపన్నంబు — ఊహింపరానివిధము
నఁ గలిగినది. సమ్మార్జన సముదిత — ఊడ్చుటవలనఁ బుట్టిన. అతిలోకంబు — లోకాతీతము ॥ ౧౮౬ ॥
కలహంసము — ఉత్తమజాతిహంస; శ్రేష్ఠుఁడు. సంకాశ — పోలిన ॥ ౧౮౭ ॥ ౧౮౮ ॥ ఇంకక —
తగ్గక. పత్త్రాంక — మకరికాపత్త్రచిహ్నములచేత. కలంకిత — కలఁకముగలదిగాఁ జేయఁబడిన. హారి
— మనోజ్ఞమైన. ఆస్ఫాలన — చఱచుటలచేత. పయోవిస్ఫార — జలములచేత అతిశయించిన. నీడ
భవంబు — పక్షి. తద్దివ్యధామంబునన్ — ఆదేవాలయమునందు. క్రొవ్విన — తెగిన. కందమున్ —
గడ్డను. మొగవిచ్చు — ముఖభాగము విరియునట్టి. విశద — స్వచ్ఛమైన. విద్రిచి — విదలించి. నిద్దంపు
— నునుపైన — తేఁటయైన. మలయు — విజృంభించు. ముంపులన్ — ముంచుటలచేత. ప్రఘాణ — ము
గసాలయందలి. సారసామోదమేదురవారిన్ — తామరలవాసనవలన నతిశయించిన జలమునం
దు. పవలింటి — పగటివేళయందలి. బీతెండ — మిక్కుటమయినయెండ. తలఁకి — భయపడి ॥
౧౯౦ ॥ విప్రుషములచేన్ — తుంపరలచేత. చొదుకు — తడి. పొడవెట్టు — కలుగఁజేయునట్టి. రజో

సలిలవిప్రుషములచేఁ । జొదుకొదవించుచు గాడ్పులు । పొడవెట్టు రజోవికారములు
దూరముగన్ ॥ ౧౯౧ ॥ తే ॥ సలిలఖగమునకేతదాచరణమున న । కలిగెనాకస్మి
కంబుగఁ గంబుపాణి । గర్భగేహోపలేపసంస్కారసార । సుకృతపరిపాకనిర
పాయశోభనంబు ॥ ౧౯౨ ॥ క ॥ శుక మొకటి చంచుజితకిం । శుకమై హరిహయ
శరాసరుచిరవపురం । శుకమై కుసుమాకరకిం । శుకమానందమున నందనుతుగు
డిఁ బెరుగున్ ॥ ౧౯౩ ॥ చ ॥ అలమి త్రిలోకముల్ గెలుచునత్తఱి తేరువహించు దోడి
చి । లుకలు దగ దొట్టిముందరికిలాగకయుండినఁ దానతద్ధురం । బెలమి వహింప మెచ్చి
మరుఁడిచ్చు మణీమయమాలికాత్రయిన్ । గళమునఁ దాల్చు చిత్రశుకనాథుఁడు రేఖల మీ
రనిచ్చలున్ ॥ ౧౯౪ ॥ క ॥ కీరమది యొక్క హరిహరి । చారిక చేరికవసించుఁ జదివింపఁగ మే ।
పారసి యొసఁగ భవనమా । ర్జారాదులవలనఁ దన్నుసంరక్షింపన్ ॥ ౧౯౫ ॥ క ॥
దేవాలయమునఁ గొన్ని ది । జావాసమునందుఁ గొన్ని యహములు దగఁ బై । చేవదలక
పాటించుచుఁ । బూవుంబలెఁ బువ్వుఁబోఁడి పులుఁగుం బ్రోచున్ ॥ ౧౯౬ ॥ మ ॥ పస
పార్చుం జడియొత్తు నెండ సెకఁ గంపం బాఁగి మైదువ్వుచున్ । వసయున్ వెన్నయు మేపు
మేపునొసఁగున్ వల్లించు శ్రీరామ సా । మసుధామాధురి సాధురీతి కుచకుంభస్థాయి
గాఁ జేయుచున్ । బిసపుష్పప్రియవాసరాగమములన్ బింబోష్ఠి రాచిల్కకున్ ॥
౧౯౭ ॥ తే ॥ కనకమణిపంజరంబుల నునిచియునిచి । చక్కెరయును కెక్కరయు
సారె ముక్కుకుక్కు । యొఱపుఁ బలుకులు పలుమాఱు గఱపి కఱపి । కలికిచిలుకలకొలికి
రాచిలుకఁ బెనుచు ॥ ౧౯౮ ॥ మ ॥ కలహంసోపమయానచక్రకుచ శ్రేంఖత్ఖంజరీ
టాక్షిఁ గో । కిలసాంద్రస్వరబర్హిబర్హ చికురం గీరప్రియాలాపఁ దో । ర్యుగ్మఁ బాలన్
మరిగెన్ శుకంబది మహీయప్రేమ గావించుచున్ । బులుఁగుం బొందున నందిపొంది
నగఁ జో బాత్త్రోత్తులన్ హత్తుచున్ ॥ ౧౯౯ ॥ తే ॥ ఆశుకద్విజరాజునకంతఁ గొంత ।
కాలమరుగంగ నొకనాఁడు గలిగె బంధ । మోక్షమాకస్మికంబ నిర్ముక్తికలిమి । యా
శుకద్విజరాజున కద్భుతంబె ॥ ౨౦౦ ॥ సీ ॥ జనియించె నొక్కొక్క పచ్చని మొలక యి

వికారములు — దుమ్ముయొక్క ప్రసరించుటలు ॥ ౧౯౧ ॥ ఉపలేపసంస్కార — అలుకుటవలని.
సార — శ్రేష్ఠమైన. నిరపాయ — చెడని. శోభనంబు — శుభము ॥ ౧౯౨ ॥ చంచుజితకింశుకము — ము
క్కుచే గెలువఁబడిన మోదుగు మొగ్గగలది. అంశుకము — కాంతులు కలది. కుసుమాకర — వసంత
ఋతువునందలి ॥ ౧౯౩ ॥ అలమి — ఆక్రమించి. దగ — దాహము — దప్పి. తొట్టి — కలిగి ॥ ౧౯౪ ॥
౧౯౫ ॥ అహములు — దినములు ॥ ౧౯౬ ॥ పసపార్చున్ — పసుపుపూసి స్నానము చేయించు
ను. సెకన్ — తాపముచేత. బిసపుష్పప్రియవాసరాగమములన్ — గ్రీష్మఋతు దినములు రాకల
యందు ॥ ౧౯౭ ॥ ౧౯౮ ॥ శ్రేంఖత్ — ఎగురుచున్న. ఖంజరీటాక్షి — కాటుకపిట్టలవంటి కన్ను
లుగలది. చికుర — ముంగురులుగలది. మహీయ — అధికమయిన. పాత్త్రోత్తులన్ — పొత్తిగుడ్డలచే
ఒత్తుటలచేత ॥ ౧౯౯ ॥ శుకద్విజరాజునకున్ — చిలుకపక్షి శ్రేష్ఠమునకు. శుకుఁడనెడి బ్రాహ్మణ
శ్రేష్ఠునకు ॥ ౨౦౦ ॥ కొమరు — మనోజ్ఞత. పొడకట్టెన్ — కనఁబడెను. ఇంద్రశిల — నీలమణుల

నుబుద్ధి గ్రుచ్చినపచ్చలకొమరువలన । సమకూరెనొకో దాడిమఫలోద్భవబీజమ తిపద్మరాగసామగ్రివలనఁ । బొడకట్టెనొకో జంబూఫలంబనుమహోభ్రమ విం ద్రనీలవిభ్రమమువలనఁ । దోతెంచెనొకో మధూకపుష్పములను నాసహూర్జ్మం జిముత్యములవలన । దాదియటుపెట్టి పసుపాడఁదలఁగిచనుమ । బరణిమూఁకటఁ నెలకొన్నబన్నసరము । గఱచికొనిపోయెఁజిల్క ప్రగల్భవిటుఁడు । బాలికామా నసముగోనుపగిదినపుడు ॥ ౨౩౧ ॥ క ॥ బారాదిసొమ్ములుండఁగ । హారము నేకో నుచుఁజనియె నండజముప్రియం । బారయఫలకాముకులగు । వారలుగుణవత్ప్రస క్తివదలవిడుతురే ॥ ౨౩౨ క ॥ ఆధవళకిరణముఖికిన । సాధుశుకాచరణమపుడస హ్యంబయ్యెన్ । గోధుకకృశసతికిమనో । బాధకమగుకృష్ణధూర్తబాల్యముఁబో లెన్ ॥ ౨౩౩ ॥ మ ॥ కటిఁజేలార్ధముచుట్టిచిక్కనది మేనంజుట్టిపాలిండ్లనుఁ । దటసం ధించుచునార్ద్రదేహలతమాద్యద్వర్ష ధారావల । త్తటిదాకారముఁజూపఁదోఁసికొ నుచున్ ధమ్మిల్లబంధంబుముం । గిటికిన్ స్తనివచ్చెగోస్తన హారత్కరగ్రహవ్యగ్ర యై ॥ ౨౩౪ ॥ తే ॥ వర్షధారావశేషాన్వవాయయుక్తి । వాయువశమునఁదెరలు మువ్వన్నెవిల్లు । వేడ్కవెన్నాడుశశివోలె వెలఁదిచాపలమునసరమాహరించుశుకము దవులుచు ॥ ౨౩౫ ॥ మ ॥ గుహమాతృస్ఫటికాతుసూత్రకుసితేతుశ్ఛేదగుచ్ఛచ్ఛ టా । స్పృహఁ గైకొన్నశుకంబో యేమటుతటిన్ జేరా...ఫూవాఁగితో । బహిరు డ్డీనతనొడ్డినిల్చెరతిరాట్పట్టాశ్వమోనాఁగన । మ్మహిళావిభ్రమకీరమొప్పముఖసీ మాగామిముక్తాళియై ॥ ౨౩౬ ॥ వ ॥ ఈచందంబునఁగందర్పస్యందనంబువినిందితుం

రియొక్క. తోతెంచెను=తోఁచెను. హుర్జ్మంజి=ఒకానొకదేశము. తలఁగి=తొలఁగి. మూఁకట్టన్ =మూఁతయందు. నెలకొన్న=ఉన్న. బన్నసరము=రత్నములహారము. ప్రగల్భ=నేర్పరియైన॥ ౨౩౧॥బారాది=అనేకములైన ॥ ౨౩౨ ॥ ధవళకిరణముఖి=చంద్రునివంటి మొగముగలది. అసా ధు=చెడ్డ. ఆచరణము=పని. గోధుకకృశసతికిన్=గోపికాస్త్రీకి ॥ ౨౩౩ ॥ కటిన్=నడుము నందు. చేలార్ధము=సగముకోక. ఆర్ద్రదేహలత=తడిసినతీఁగవంటిదేహము. మాద్యద్వర్షధారా తలత్తటిదాకారమున్ = దట్టమయినవానచినుకులచేతచుట్టఁబడినమెఱపుయొక్క ఆకారమును. ధమ్మిల్లబంధంబు=కొప్పుముడి. ఘుంగిటికిన్=ఇంటిమొగసాలకు. గోస్తన...వ్యగ్ర—గోస్తన= రత్నములహారమును. హరత్=ఎత్తుకొనిపోవుచున్న. కీర=చిలుకను. గ్రహ=పట్టుటయందు. వ్య గ్ర=త్వరగలది ॥ ౨౩౪॥అవశేష=మిగిలిన. అన్వయయుక్తిన్=సమూహముయొక్కకూడికచేత. తెరలు=బయలువెడలు. మువ్వన్నెవిల్లు=ఇంద్రధనుస్సును. వెన్నాడు=వెంబడించు. తవులుచున్ =వెంబడించుచు ॥ ౨౩౫ ॥ గుహమాతృ=పార్వతియొక్క. సితేతుశ్ఛేదగుచ్ఛచ్ఛటాస్పృహన్ =తెల్లచెఱకుతునుకలగుదెలయొక్కసమూహమునందలి యపేక్షచేత. బహిరుడ్డీనతన్= బయట ఎగురునట్టి స్వభావముతో. ఒడ్డి=అడ్డగించి. రతిరాట్పట్టాశ్వము = మన్మథునిపట్టపుగుఱ్ఱము. అ మ్మహిళావిభ్రమకీరము = ఆ యాఁడుదానివినోదపుఁజిలుక. ముఖసీమాగామిముక్తాళి= ముక్కు నందుతగులుకొన్న ముత్యాల సరముగంది ॥ ౨౩౬ ॥ కందర్పస్యందనంబు=చిలుక. వినిందితుం

డన మందమందప్రచారంబున మలిమ్లుచుండన దుర్గమప్రవేశనిపుణంబును నవివేకి యన శిథిలీకృత స్వపక్షంబును దనుజగృహీతజనకజయన రామానుసరణ సముచి తంబును నై యనర్ఘపోలికం జంచుచుంబితలలంతికావ్యాజంబున లాలగ్రక్కుచుఁ బుష్పవద్బింబంబు పథంబున శరీరప్రభాదంభంబున నంభోధరంబులచేతఁ గప్పంబ డుచు యోగిభాగున విచ్ఛిన్నచరణశృంఖలాచ్ఛలనంబునపాశచ్ఛేదంబు సేయుచుఁ బ రవధూపయోధరంబు పగిదిఁబట్టరాక నీతివిదుహృదయంబుగతిదూరదర్శనయోగ్యం బై కరువలిమురువునంబొడమి యడంగుచుఁ బర బ్రహ్మంబుచాడ్పున నగోచరంబ య్యును దదీయమాయావిలసితంబునునై సకలంబును నిజప్రతిభాసంబున యాథా ర్థ్యభూమికనభినయించుచు శశాంకశిలా సౌధవిటంకంబుల నునుకువగొన్నతఱిశ రన్నీరద వశంవదంబగు శునాసీరశిలాశకలంబన మెలంగుచు నంతరిక్ష మహావృక్షం బునకు నసౌమచుంచు పుట ప్రవాళఖండ ప్రభాహిండనంబునం దొరలి సఫలవిట పలక్ష్మినావహించుచుఁ బ్రమాదవిగళితంబగు నగవిరోధికొలువు వీవనయచ్చరలప చ్చల కడియంబువడువున నిరాలంబన స్థలంబునం బలుమఱు చక్రచంక్రమణ చమ త్కారంబుమూపుచు సమీపారామశ్యామల పలాశపటల గర్భంబునందు ముకుంద విగ్రహంబునందు భక్తిసమగ్రుండగు పురుషశ్రేష్ఠుండునుంబోలె నేర్పుఱుపరాకడిం దుచునందందజాలిపులుఁగులు మనుజగరిష్ఠధురంధరంబగుటకుఁజగడంబుదిగిచినంగినిసి

డు=మిక్కిలినిందింపఁబడినవాఁడు. మలిమ్లుచుండు=దొంగ. దుర్గము=పోనువల్లపడనితావును. శిథిలీకృత=సడలింపఁబడిన. స్వపక్షంబు=తనరెక్కలుగలది; తనవారుగలది. రామానుసరణ =స్త్రీయొక్క అనుసరించుటకు; శ్రీరామునినను సరించుటకు. లలంతికా=హారము. లాల=చొం గ. పుష్పవద్బింబంబు=సూర్యచంద్రులమండలము. భాగునన్= విధమున. విచ్ఛిన్నచరణశృంఖ లాచ్ఛలనంబునన్ = తెగినకాలిగొలుసుల కారణముచేత;కట్టివేసినకాలిగొలుసులు వీడిపోయి నందున. పాశచ్ఛేదంబు=త్రాటినిత్రెంచుట; ఆశలనుత్రెంచుట. పయోధరము=స్తనము. దూర దర్శనయోగ్యంబు = దూరమునందుండి చూచుటకుఁ దగినది; దీర్ఘాలోచన చేయుటకుఁ దగినది. కరువలిమురువునన్=గాలిరీతిని. పొడమి=పుట్టి. చాడ్పునన్= విధమున. అగోచరము= కాన రానిది; ఇంద్రియములకు విషయముకానిది. మాయ=మోసము; ప్రకృతి. ప్రతిభాసము=నీడ; తోఁపిక. భూమిక=వేషము. విటంకంబులన్=ముంజూరునందలి కొండ్లయందు. ఉనుకువ=ఉని కి. శరన్నీరదవశంవదంబు= శరత్కాలమేఘము నందణఁగినది. శునాసీరశిలాశకలంబు=ఇంద్ర నీలమణిఖండము. వృక్షంబునకున్ = జువ్విచెట్టునకు. అసౌమచంచుపుటప్రవాళఖండప్రభాహిండ నంబునన్= తెల్లఁబాటులేని ముక్కుపుటము అనెడి పగడపుపలుకు కాంతియొక్క వ్యాపనము తోడ. దొరలిన=కలసిన. ఫలవిటపలక్ష్మిన్=పండ్లశోభిల్లకొమ్మకలిమిని. విగళితంబు=జాఱినది. నగవిరోధి= ఇంద్రుని. వీవన=విసనకఱ్ఱలుగల. వడువునన్=విధమున. నిరాలంబన=నిలువనా ధారములేని. చంక్రమణ=దాఁటునట్టి. శ్యామలపలాశపటలగర్భంబునందున్=నలుపుదేఱుచున్న పచ్చనియాకుల గుంపముయొక్కలోపలిభాగమునందు. డిందుచున్ = అణఁగుచు. అంపంద=

విస్ఫురత్తనూరుహదంతుర కపోలాంతరంబును విఘూర్ణనవికృతవీక్షణంబునై తీక్ష్ణంబుమణివలయ వలయితంబగు రతియువతిముంజేతి రీతిం జెలువడరు మెడ నిగిడించి మగుడంబడి కాకుప్రకార వికారస్వరంబున వానిని రాకరించుచుం బలుచనప్పలుచుం బిలుకం గరంగినయది కోలె నయ్యన్న వెన్నాడం బెన్నాటకంబై బోటికత్తియ లుత్తుంగకుచోత్సంగ సంగతకురంగలాంఛన కళావలోకనంబున ముసిముసినగవులు నెలయ గోరువంక గాన వచ్చెంగాని కీరంబు దూరంబయ్యెం గదే యనిగర్భోక్తివైదర్భిం గూడి యాడుచుం బాడుచు పంజరంబును జిలుకచాలు తెరయ నుచేరికచేసి యలయింపనలయించుచు నడితెక్కగ్రిక్కిటించుచు నొక్కయెడం గాలు ఫ్రెడిచి ముక్కున నక్కంతపాఠ తరళంబు నొక్కుచుం జికెక్కంజికెక్క నిక్క ఢనిక్క డనక్కయక్కయని చేటికానికరంబు పొలసిన పులుంగెటెంగి మెఱుంగు మెఱసి తొలంగిన తెఱంగున డాయవచ్చినట్టుల మాయంబగు మాయ లేటిపాటిం బోవంబోవ దూరంబగుచునుండు వెండమావులమాడ్కి దివియనచ్చటనటించి మువ్వలోని రాయి సోయగంబున నొక్కింత వడి పట్టువడుటపచరించి ప్రచురరయంబున ఖచరపురప్రాసాదంబులు మోవంబుగాఁ బునఁ నెగసితిరిగి పెఱతెరువునం బఱతెంచి పాండురంగాయతనంబుమధ్యరంగంబుచొచ్చి యచ్చట నిచ్చం దనయిచ్చనుండు దండియంబు పైప్రవాలసిచ్చట ॥ ౨౩౬ ॥ సీ ॥ మదఘూర్ణ దురుసంకుమదమలీమసకుచ ద్వ్యపమపయోధర్మతిం గొనుచు వీఁగనులియ । ఘనసారపుంద్రకగ్లౌబింబనికటఘర్మహిమాప్తి మోహముదామర చలింప । నాసికాహూత్న గంధఫలియూరుపుంబావి సధరదంతపదమత్తాళివిరియఁ । గింకిణీక్వణనశంకిత గర్జితస్రస్తకాంచిచంచలగతి యంచజడియ । బంధనిర్ముక్తశుకసక్తభావయగుచు । నలపరాశరసుతుచంద మధిగమించు । మించుననఁబోఁడిచందంబు మేలుకనిన । వాఁడుతల్పపోయుగలలోనివార్తయయ్యె ॥ ౨౩౭ ॥ తే ॥ కక్క

ఘుటీమతి. విస్ఫురత్తనూరుహదంతురకపోలాంతరంబు = ప్రసరించుస్వభావముగల (నిక్కుచున్న) రోమవెంట్రుకలచేత మిట్టపల్లములగునట్టి చెక్కిటిప్రదేశములుగలది. విఘూర్ణన = తిరుగుడుపడుచున్న. చెలువడరు = అతిశయించు. పలుచు = పలువ = చెడ్డ. అన్న = స్త్రీ. వెన్నాడన్ = వెంబడింపఁగా. పెన్నాటకంబు = పెద్దయాట. ఉత్సంగ = మీఁదిభాగమునందు. గోరువంక = ఒకపక్షి; నక్షత్రము. గర్భోక్తివైదర్భిన్ = అర్థాంతరముతోఁ జెను నట్టిమాటలరీతిని. ఎలయింపన్ = దగ్గఱకు గప్పింప, తరళంబు = నాయకమణి. పులుంగు = జాడ. పాటిన్ = విధమున. తివియన్ = తీయ. మువ్వ = గెజ్జగజ్జె. సోయగంబునన్ = విధమున. పచరించి = నటించి. ప్రచుర = అధికమయిన. మోవన్ = తాఁకునట్టు. పూఁపునన్ = పూనికతో. ఆయతన = దేవళము॥ ౨౩౬ ॥ ఘూర్ణత్ = తిరుగుడుపడుచున్న. మలీమస = మాసిన. నులియన్ = చలింపఁగా. పుంద్రక = బొట్టుచేత. గ్లౌబింబ = చంద్రబింబముయొక్క. గంధఫలి = సంపెఁగ. దంతపద = పలునొక్కు. స్రస్త = జాఱిన. జడియన్ = బెదరఁగా. శుకసక్త = చిలుకయందంటిన; శుకునియందంటిన. అధిగమించు = పొందు ॥

సవుపంక గోరులం ద్రొక్కి త్రొక్కి । కఱకుముక్కున నందందగఱచికఱచి । పూసయొకటియుఁ బోఁగునఁ బొందనీక । చెఱిపెముత్యాల పేరు విచ్చికపుఁబులుఁగు ॥ ౨౩౮ ॥ క ॥ బహువిధరచనోజ్జ్వలమగు । మహిళామణిమణిసరంబు మణులన్నియును । వ్యాహితయనుసదనశరధికి । నహీనరత్నాకరత్వమున సంధించెన్ ॥ ౨౩౯ ॥ క ॥ శుకమున కొద్దవెనయత్న । ప్రకటితమణిరంగవల్లి పరికల్పనకో । రకితసుకృతానుకృతిద్వా । నికిమెచ్చెన్ బౌండరీకనిలయుండాత్మన్ ॥ ౨౪౦ ॥ క ॥ గిరికానుషక్తబుద్ధిను । పరిచరునింబోలునొక్క పన్నగమొకనా । డురవడి నెచ్చటనుండియొ । మురమర్దనుదివ్యభవనమున కేతెంచెన్ ॥ ౨౪౧ ॥ వ ॥ ఆసమయంబున ॥ ౨౪౨ ॥ క ॥ యమదండచండమగుభుజ । గమునకు వెఱచఱచి యాఖుకన్యకకమలా । రమణాంఘ్రిం జేరెగురుభీ । తమతికినాముక్తమాల్యదకు నెనయఁగుచన్ ॥ ౨౪౩ ॥ క ॥ హరిపదపీఠస్థితిగల । సరియనుచిట్టెలుకదాఁగెసంవర్తహతిన్ । దెరలివృకండూద్భవుఁడా । తురతందజ్ఞఠరపేటిం దూటిసభాతిన్ ॥ ౨౪౪ ॥ ఆ ॥ వీడిపడిన గాజుపదకంగ వెదకంగఁ । బద్మరాగమొదవుపగిదిన హికి । దొరకె నెలుకదూటితోలంగినత్తిరమా । కమనచరణకైతక ప్రసవము ॥ ౨౪౫ ॥ చ ॥ చరణసరోరుహ ప్రసవశైవలినీనివసద్బిసాంకురా । హరణమనీషఁ జేరినబిసాశనశాబమొనాఁగ బొల్చుసా । గరశయపూజనాచరణకైతకకోరకమున్ భజించెమ । త్కరవరకంకణంబు మిహికాఘృణిరాహువుగప్పనొప్పునన్ ॥ ౨౪౬ ॥ తే ॥ మధురమదిరారసామోదమైత్రినలరు । పొలఁతినెమ్మోమువలపానుభోగిఁబోలె । హరిపదాబ్జమధూళిమయంబుఁగ్రోలె । జాతిగేదంగితావిభుజంగభర్త ॥ ౨౪౭ ॥ క ॥ అలరునలరుచిరమత్కం । డలముపయిన్ నిలిపెసవ్యనఖరపదమునై । నలరునిజకంటకక్షత । విలసనమునువిటునిమేన వేశ్యయుఁబోలెన్ ॥ ౨౪౮ ॥ సీ ॥ సరసిజాకల్యాణసమయార్హ్యజతులక్ష్మి గలిగించుఁబడసనఖాగ్రమునఁదవిలి । తళుకొత్తు మిన్నేటి తెలినీటిదెమలునముదురు చెందొవచాలు మొలవఁబెట్టు । సీమంతసీమాంతసిందూరరుచిఁ జేయుమొక్కి లేవనిచతుశ్శ్రుతిసతులకుఁ । బీతరూపం

౨౩౭॥ కక్కసపు = కఠినమైన. విచ్చికపు = దుష్టమైన ॥ ౨౩౮॥ శరధికిన్ = సముద్రమునకు॥ ౨౩౯॥ కోరకిత = మొలకలెత్తిన ॥ ౨౪౦ ॥ గిరికానుషక్త = చిట్టెలుకయందాసక్తమయిన; గిరికాదేవియందాసక్తమైన ॥ ౨౪౧ ॥ ౨౪౨ ॥ చండము = భయంకరము. ఆఖుకన్యక = ఎలుకపిల్లను ॥ ౨౪౩ ॥ సరియన్ = సందునందు. సంవర్తహతిన్ = ప్రళయకాలపుదెబ్బచేత ॥ ౨౪౪ ॥ రమాకమన = విష్ణుదేవునియొక్క. కైతకప్రసవము = గేదఁగిపువ్వు॥ ౨౪౫ ॥ బిసాశనశాబము = హంసపిల్ల. కోరకమున్ = మొగ్గను. మిహికాఘృణిన్ = మంచువెలుఁగును = చంద్రుని ॥ ౨౪౬॥ మదిర = మద్యము. వలపు = వాసన. అను = త్రాగు. మధూళి = మధువు = తేనె. భుజంగభర్త = పాములరాజు; విటశ్రేష్ఠుఁడు ॥ ౨౪౭ ॥ రుచిర = ప్రకాశించునట్టి ॥ ౨౪౮ ॥ జతులక్ష్మిన్ = లత్తుకకలిమిని. దెమలునన్ = చలనమునందు. చెందొవ = ఎఱ్ఱగలువ. సీమంతసీమాంత =

బునఁబెట్టిన శేషునిఫణరత్నఘృణులకుఁ బ్రాఁకుపెట్టు । కైటభాంతకపూజనాకైతక
ప్ర । సవనవామోదపారణాసౌఖ్యముదిత । భుజగరాజస్ఫటాభోగభూరిమణిస ।
మాజరాజత్ప్రభాపుంజమంజిమములు ॥ ౨౫౦ ॥ క ॥ వ్యాపించుతిమిరహరమై ।
దీపించునిజోత్తమాంగదివ్యమణిరుచిన్ । దీపావళిహరికిచ్చుచు । నాపుణ్యఫలానుభ
వమ్మునయ్యహిగనియెన్ ॥ ౨౫౧ ॥ క ॥ ఆతటినొకకందువన । వ్వాతాశనశయను
కేళివనవసుమతినుం । డేతెంచెన్ సరఘాసం । ఘాతముతమపెరకుఁగడువిఘాతంబ
గుటన్ ॥ ౨౫౨ ॥ క ॥ కాయద్యుతిజిడ్డుకొనఁగ । నాయీఁగలమొత్తమాశ్రితాఖిల
దిశమై । యాయెడఁదైలతటాక । న్యాయంబొనరించెజలధరాధ్వంబునకున్ ॥ ౨౫౩ ॥
శా ॥ ఆమందోద్భవబీజమండరుచిసయ్యాటించుచున్ మక్షికా । స్తోమంబాతతప
క్షగుచ్ఛమగుచున్ దోతేరగాశ్మశ్రులం । బైమిన్నొప్పుతదంగసంగతిమధువ్యామోహ
ముంజేయుచో । ద్త్రోమర్త్యాలికిఁదద్విహారకలిత ద్రుస్కంధవీరుచ్ఛిఖల్ ॥ ౨౫౪ ॥
క ॥ ఆమధుమక్షికలటఁజని । దామోదరమందిరాగ్రతలగతనిర్మా । ల్యామోదా
మేదురమధు । ప్రేమాకులబుద్ధిమైఁజరింపఁగనంతన్ ॥ ౨౫౫ ॥ అందునొకసరఘ
గ్రోలెను । కుందపదార్ఘ్యాంబుబిందుగుంభితసుమనో । మందమకరందశీకర ।
ముందీర్థస్వార్థముల్ సమున్నతివెలయన్ ॥ ౨౫౬ ॥ క ॥ కలిగెమధుమక్షికమునకుఁ ।
జలఁపనితలఁపన్మదాదిధార్యముగంగా । జలవలమానముయదుకుల । తిలకాంఘ్రిస
రోజదివ్యతీర్థముగ్రోలెన్ ॥ ౨౫౭ ॥ తే ॥ దానసంభవ వించెఁ దేనియ యీఁగకు ।
సోమపానరతుల సుకృతఫలము । భాగ్యమొదవెనేని ప్రాపించుతనుఁదాన । పుణ్య
లక్ష్మినిధియుఁబోలెఁబురుషు ॥ ౨౫౮ ॥ సీ ॥ జనియించెనే సాధ్వి జాతిస్మరత్వసంప
దకల్మి నిజకులాభరణమగుచు । వర్తించెనే పతివ్రత తాటిమీఁదటి తపమైనతనువునఁ

పాపటకొనయందలి. ప్రాఁకు = (తీఁగలకుఁబెట్టునట్టి) యల్లుడుకట్టు. పారణ = ఒకప్రొద్దున్న దివ
మునకుమఱునాటిభోజనము — ఇక్కడభోజనమనియర్థము. స్ఫటా = పడగయొక్క. ఆభోగ = విశా
లప్రదేశమునందలి. రాజత్ = ప్రకాశించుచున్న. మంజిమములు = మనోజ్ఞతలు ॥ ౨౫౦ ॥ దీపిం
చు = వెలుఁగునట్టి. ఉత్తమాంగ = తలయందలి. రుచిన్ = ప్రకాశముచేత. దీపావళిన్ = దీపముల
వరుసను ॥ ౨౫౧ ॥ కందువన్ = సమయమునందు. వాతాశనశయను = శేషశాయియొక్క.
సరఘాసంఘాతము = తేనెటీఁగలగుంపు. పెరకున్ = తేనెతెట్టెకు ॥ ౨౫౨ ॥ జిడ్డుకొను = మెఱుఁగు
దేఱు. ఆశ్రితాఖిలదిశము = ఆశ్రయింపఁబడినయెల్లదిశలు గలది. జలధరాధ్వము = ఆకాశము ॥
౨౫౩ ॥ ఆమందోద్భవబీజమండరుచిన్ = ఆముదాలరాశివిధమును. సయ్యాటించు = పరిహసిం
చు. తోతేరఁగాన్ = తోఁచఁగా. శ్మశ్రులము = గడ్డమీసములుగలది. ద్రుస్కంధవీరుచ్ఛిఖలు =
చెట్లమొదళ్లయందలిచిగురుఁగొమ్మలకొనలు ॥ ౨౫౪ ॥ ౨౫౫ ॥ సరఘ = తేనెటీఁగ. గుంభిత =
కూర్పఁబడిన ॥ ౨౫౬ ॥ ధార్యము = ధరింపఁదగినది. వలమానము = కదలుచున్నది. గ్రోలన్ = త్రా
గను ॥ ౨౫౭ ॥ ౨౫౮ ॥ జాతిస్మరత్వసంపదకల్మిన్ = పూర్వజన్మజ్ఞానముకలిమికలుగుటచేత.

దాల్మిమిగిలి । నెలకొల్పెనే యపాంసుల మానసమునందుఁ బరమవైష్ణవధర్మపా
టవంబు । మెప్పించెనే సతియప్పౌండరీకతీర్థవిభునిష్టాన్నవిశ్రాణనమున । నాసుశీల
కునకాంకహంసచిత్ర । శుకభుజంగమసరఘులునురథసులభ । సుముఖసువ్రతసుకృ
తినామకులువరుసఁ । దాల్చిజనియించెసుత్రిముత్యాలువోలె ॥ ౨౫౯ ॥ క ॥ భూ
లేఖకులలకేయే । కాలంబుననెట్టి యెట్టికర్మమొనర్పం । బోలుందత్తత్కృత్యము ।
లోలింబిత్రుకృత్యములయి గుణోన్నతిఁబెనుపన్ ॥ ౨౬౦ ॥ శా ॥ శాణోత్తేజితర
త్నలక్ష్మిగురుశిక్షా వక్రశోరాకృతిన్ । రేణుత్యాళనశాలిమూర్తి కలభశ్రీదోహ
దోద్యన్నవ । క్షోణీజప్రభముక్తకంచుక ఫణిస్ఫూర్తిన్ సుధీబాంధవ । శ్రేణిప్రీణ
నకారణోజ్జ్వల కళోత్సేకాఢ్యులై రేవురున్ ॥ ౨౬౧ ॥ చ ॥ ఒకఁడునిరూఢకృష్ణ
రుచియొక్కఁడు నిర్మలమానసప్రియుం । డొకఁడుప్రయత్నయోగ్యఫలుఁడొక్కఁడ
నాదృతబంధకంచుకుం । డొకఁడురసానుకూలమతియుక్తుఁడునైవిలసిల్లిరంతవు । త్ర
కులఁటవెట్టివారలకుఁదప్పనెతొల్లిటిజన్మవాసనల్ ॥ ౨౬౨ ॥ ఉ ॥ లౌకికవైదికాచ
రణలాలసులైహరిభక్తినుత్తమ । శ్లోకులువీరనందగిరిసూనృతలక్ష్మికిఁబట్టుగొమ్మలై ।
యేకడసర్వభూతదయయే తమసొమ్ముగదీనమానస । వ్యాకులతాపనోదనధనా
ఢ్యులనన్ విలసిల్లి రేవురున్ ॥ ౨౬౩ ॥ క ॥ అత్తాలుగోలమలరులసర । మెత్తినక్రియన్
వాలుపొంగునెసవికసితమా । నెత్తమ్మికొలనిచెలువునఁ । దత్తత్సౌభాగ్యములను
దాత్తంబయ్యెన్ ॥ ౨౬౪ ॥ ఉ ॥ కేసరిశాబశోభిగృహకర్తయుభానుమదంశవిస్ఫు
ర । ద్వాసరలక్ష్మివైభవమువాగిధిలగ్నసమగ్రవేలయు । ల్లాసముదాల్చియొప్పుమ
హిళాతిలకంబుపతిప్రసాదవి । న్యాసముచేతఁ జేకుఱిననందను లేవురు నందమందఁ

అపాంసుల = అంకుటాలుకానిది — పతివ్రత. విశ్రాణనమునన్ = ఈవిచేత ॥ ౨౫౯ ॥ భూలేఖకు
లులకున్ = బ్రాహ్మకులముగలవారికి ॥ ౨౬౦ ॥ శాణోత్తేజిత = సానయందుమెఱుఁగెయ్యఁబడిన.
ముక్తకంచుక = కుబుసమువిడిచిన. ప్రీణన = తృప్తినొందించుటకు. ఉత్సేకాఢ్యులు = అతిశయముగ
లవారు ॥ ౨౬౧ ॥ కృష్ణరుచి = నల్లనికాంతిగలవాఁడు; కృష్ణునిఁబోలినవాఁడు. నిర్మలమానసప్రి
యుండు = నిర్మలమయినమానససరస్సునందుఁబ్రియముగలవాఁడు; నిర్మలమయినమనసుగలవారి
కిఁబ్రియుఁడు. ప్రయత్నయోగ్య ఫలుఁడు = ప్రయత్నమునకుఁ దగిన పండు గలవాఁడు; ప్ర
యత్నమునకుఁదగిన ప్రయోజనముగలవాఁడు. అనాదృతబంధకంచుకుఁడు = ఆదరింపఁబడనికట్టి
యినకుబుసము గలవాఁడు; ఆదరింపఁబడని సంసారబంధమునైడి కవచముగలవాఁడు. రసాను
కూల = రసమునకు అనుకూలమయిన; భూమికి (లోకమునకు) అనుకూలమయిన ॥ ౨౬౨ ॥ పట్టు
గొమ్మలు = ఆధారములు. అపనోదన = తొలఁగించుటయనెడి ॥ ౨౬౩ ॥ అత్తాలుగోలము =
అబ్రాహ్మణవంశము. ఎసన్ = అతిశయముతో. చెలువునన్ = అందముతో. ఉదాత్తము = హెచ్చిన
ది ॥ ౨౬౪ ॥ కేసరిశాబశోభి = సింహపుపిల్లవలె (స్వచ్ఛముగా) ప్రకాశించునట్టి. భానుమదంశు
విస్ఫురద్వాసరలక్ష్మి = సూర్యప్రకాశముచేత వెలుఁగునట్టిపగటి సంపద. లగ్న = అంటిన. విన్యా

గన్ ॥ ౨౬౫ ॥ తే ॥ అఖిలకల్యాణగుణశీలయా సుశీల । పెట్టఁ జేమీఁదుగా నెల్లచుట్టములకు । భర్తతోఁగూడ ముత్తాటిపండుదినియె । నెత్తెమున్నన్నగుజ్జుల నెంతటేని ॥ ౨౬౬ ॥ ఉ ॥ ఆనలినాయతాక్షి ప్రసవాపగమంబునఁ బండఁబాఱుచున్ । బ్రాణవిభూపలాలనము ప్రోఁదుకుఁ గొల్వఁగ నిర్భిమన్నసం । తాన మొనర్చు ప్రోచ్ఛజరదైన్యము నొంగనతీతవర్షను । ద్యానతరౌషధి ప్రవహదంబు సమీపసిరూఢిఁ బోలదే ॥ ౨౬౭ ॥ క ॥ సకలాగమజ్ఞయగువి । ప్రకులాంగనయొక్క నాదు పలుకు నిజకుమా । రకులఁ గని మునుమదాలస । శుకతుల్యులఁ గూర్మి యాత్మజులఁ బల్కు క్రియన్ ॥ ౨౬౮ ॥ మ ॥ అనుభూతాఖిలభోగపోషిత సమస్తార్యంకృతానేకకాం । చనముఖ్యోచితదానదృష్టిగతయుష్మత్ప్రేమజీవత్పతిన్ । జనతామాన్యనశీతివృద్ధనను నీసంసారదుర్వారబం । ధననిర్బంధమునందుఁ బొంపుటకు యత్నంబింకఁ జేయందగున్ ॥ ౨౬౯ ॥ క ॥ సభవజ్జనకంబుగఁ జని । ప్రభవజ్జగదండషండపరిపూర్ణతనున్ । శుభదాయిఁ బౌండరీక । ప్రభు నారాధించి కాంతుఁ బరమపదంబున్ ॥ ౨౭౦ ॥ క ॥ ఒకబుద్ధి వినుండొండా । డకసకలాగమమతంబు దక్కఁ దెలిసిమీ । కకుటిలమతి నెఱిఁగింతుజ । నకసనకశుకాదు లెఱిఁగిన తెరువుఁ దెలియన్ ॥ ౨౭౧ ॥ సీ ॥ అమితభోగాయతనము దేహమనసర్వము గ్రకృత్యము లేల యుడిగియుండు । ధాతుమయంబు గాత్రమసుధాత్రీధరంబది యేల రాగంబు నవులఁ దోఁచియు । నిచితనానాగుణప్రచురమీ తనువను ఫలమేల చిరుఁగక పదిలమొందు । నూర్మిపరంపరాయుతమంగవనువార్ధి యేజీవనభ్రాంతియేల యుడుగు । నార్జవంబు చాలదతి కఠినాశయ । మెపుడు మైలవిడువ దెంచుఁ జివ్రకుఁ । బటికి డొక్క దీనిఁ బాటింపరెప్పాట । లక్షయేనియును ముముక్షుజనులు ॥ ౨౭౨ ॥ ఉ ॥ మాయయు జీవుఁడుం బెరసి మైత్రి యొకానొకఁడాచరించుచుం । బాయకయాఁడుఁ బాటుమగపాటు వడన్ వివిధత్వమొందిప । ల్చాయలఁ బాంచభౌతికపుఁ బైరుదయించి తలిర్చ ప్రమో

సము=ఉంచుట. చేకుఱిన=కలిగిన ॥ ౨౬౫ ॥ మున్నన్నగుజ్జులన్ = మనుమలకు కొడుకులైనబిడ్డలను. ముత్తాటిపండుదినియెన్ = ముత్తైదువతనమువలని ఫలమును అనుభవించెను. ఎంతటేనిన్ = ఎంతటివారినైనను—అనేకులను ॥ ౨౬౬ ॥ ప్రసవాపగమంబునన్ = కాన్పులయుడిగిపోవుటచేత; పూవులుడిగిపోవుటచేత. ప్రోది=రక్షణము. ఆఁగన్ = త్రోసివేయఁగా ॥ ౨౬౭ ॥ ౨౬౮ ॥ అనుభూత=అనుభవింపఁబడిన. అర్యంకృత=యోగ్యముగాఁ జేయఁబడిన. ముఖ్య=మొదలగు. దృష్టిగతన్=చూపును బొందినదానిని. అశీతివృద్ధన్=ఎనుబదియేండ్లముసలిదానిని ॥ ౨౬౯ ॥ సభవజ్జనకంబుగన్=మీతండ్రితోఁగూడ. ప్రభవత్=పుట్టుచున్న ॥ ౨౭౦ ॥ ౨౭౧ ॥ ఆయతనము=ఇల్లు. రాగంబున్=అనురాగమును; ఎఱుపువన్నెను. నిచిత=వ్యాపింపఁజేయఁబడిన. చిరుఁగక=చినఁగక. ఊర్మి=తరఁగము; అల. జీవనభ్రాంతి=బ్రదుకనందలిభ్రమ; నీటివలనితిరుగుడు॥ ఆశయము=పొట్టు ॥ ౨౭౨ ॥ పెరసి=చేరి. కడంగరియములు=తొలుకర్షియనట్టియెద్దులు.

డుగా । మేయుజరామయవ్యసనమృత్యునియుక్తకడంగరియముల్ ॥ ౨౭౩ ॥ శా ॥ అంతర్వాణికుశేశయద్యుమణిఁ బద్మాక్షున్ మదిన్ నిల్పిదు । ర్దాంతానంతభవాంధకూపతరణప్రౌఢిన్ దృఢస్థేమఁ బా । టింతు ర్పెద్దలు తద్దనమ్మినుయిదాఁటేవానికిన్ జింతయా । కంతైనం గడమేనియుం గడమగా దాయంచు నూహించుచున్ ॥ ౨౭౪ ॥ క ॥ తలముచ్చట్టులు దిరిగిన । తలపోయఁగ నోరిలోని దయకడియన్న । ట్లిల నే తెఱఁగులఁ దిరిగినఁ । గలుగదు గతి విష్ణుసేవ గావింపకయున్ ॥ ౨౭౫ ॥ మ ॥ పురుషశ్రేష్ఠులు గొందఱాత్మచరితంబుల్ జ్ఞానవైరాగ్యభా । స్వరముల్ గాఁ హరించుచున్ గురుకృపాసంపన్నులై సాధనాం । తరమంత్రాంతరదేవతాంతరములందరిఁ గాంచి త్రిస్రోతక । స్ఫురణంబొప్ప ముకుందలీనతనులై పొందర్పు నిర్జన్మముల్ ॥ ౨౭౬ ॥ సీ ॥ విషయాంకురము గిల్లి వేయనివారికి నినుపకచ్చడమున కేఁత దవ్వు । తెగఁ గొని కసటుగడుగనివారికి నిద్రిషవణంబునకు నెన్నిచాళ్లపట్టు । చింతలన్నియు మోఁదుసేయనివారికి బోడయాదలలకు నేడకేడ । యేనుతత్త్వంబులు నెఱుఁగనివారికి నెఱుకకు నే యూరికేది తెరువు । తమమొగంబుఁ జూడు తముఁ జూడు మేనుంగు । మీఁదనున్నవాని మేరమీరి । సున్నమడుగఁ జూచుచున్నారు హరిభక్త । గమ్యధామకాంతుఁ గర్మపరులు ॥ ౨౭౭ ॥ సీ ॥ పరదారపరధనాహరణవైముఖ్యంబు వశవర్తిగావించువారుదక్కఁ । బరగుణపరమాణుపర్వతకరణంబు వ్రతముగాఁ బాటించువారుదక్కఁ । బరుఁడైనఁ గొడుకైన వఱియాదచెడ సమత్వమున శిక్షయొనర్చువారుదక్కఁ । బరమసంపదలనాపద్వేళ సత్యంబు వదలక భాషించువారుదక్క । దూరనగుకోరికఁ గోరనివారుదక్కఁ । గ్రూరకర్మంబులుడివోవువారుదక్కఁ । బూరుషార్థపరతఁ గ్రాలువారుదక్కఁ । దక్కువారెల్ల భవవహ్నిఁ దక్కువారు ॥ ౨౭౮ ॥ క ॥ పలువేల్పులబడి నడవక । యలుపేలువుగా భజింపుఁడీ మీరలువి । ట్టలశిక్యగదధిరసగం । ధిలకేశుం బౌండరీకతీర్థాధీశున్ ॥ ౨౭౯ ॥ ఉ ॥ మస్తకిరీటహాటకసమంచితకుంభయుతంబు పీవరో । రస్తటిరత్నదీప్తిరుచిరంబు రమాసమసాలభంజికా । శస్తము నైన శార్ఙ్గిఘటనుసౌధము నెక్కి సుఖించు బుద్ధికిన్ । నిస్తులభక్తిగౌరవమనిశ్చైనయైచననిచ్చు మీఁదికిన్ ॥ ౨౮౦ ॥ క ॥ మీఱును గృహస్థధర్మము । మేరకుఁ దలమీఁటిచనక

౨౭౩ ॥ అంతర్వాణికుశేశయద్యుమణిన్ = విద్వాంసులనెడి తామరలకు సూర్యుని. స్థేమన్ = బలమును. కడమ=తక్కువ ॥ ౨౭౪ ॥ ముచ్చట్టులు=మూఁడుచుట్లు ॥ ౨౭౫ ॥ భాస్వరములు=వెలుఁగునవి. తర్కించి=విచారించి. లీన=ఐక్యమైన ॥ ౨౭౬ ॥ కసటు=ముఱికి. త్రిషవణంబు=త్రికాలస్నానము. బోడయాదల=బోడితల. తెరువు=మార్గము. గమ్య=పొందఁదగిన ॥ ౨౭౭ ॥ ఉడివోవు=ఉడుగు. క్రాలు=ప్రకాశించు ॥ ౨౭౮ ॥ బడిన్=మార్గమున. శిక్యగ=ఉట్టిని బొందిన. గంధిల=వాసనగొట్టుచున్న ॥ ౨౭౯ ॥ మస్త=తల. పీవర=బలిసిన. ఉరస్తట=ఱొమ్ముప్రదేశమునందలి. శస్తము=శ్లాఘ్యము ॥ ౨౮౦ ॥ మేరకున్=మర్యాదకు. తలమీఱి=

మిత్రీమాత్యోః । దారహితదారదారక । వారకములతోడఁ దీర్ఘవాసపరులై ॥
౧౮౧ ॥ క ॥ కోమలతులసీపల్లవ । దామాంచితవత్సలక్ష్మ ధాముఁ బయోద । శ్యాముఁ
బదద్వయనుతము । తామును మనపౌండరీకధాముఁ గొలువుఁడీ ॥ ౧౮౨ ॥ క ॥ అను
చుండ సర్కనిభముఁడు । ననిమిషయానంబు దెచ్చి హరిపార్శ్వచరుల్ । గొనిచని రిసభ
ర్తృకముగ । ఘనశీలసుశీలవిష్ణుగాథాలోలన్ ॥ ౧౮౩ ॥ తే ॥ అపుడవసీఘురుం
డువాయసమునంచ । రాజకీరంబు పాముసరఘుయు నిట్లు । ముక్తికేగినకథ విని భక్త
తతికి । బర్వతాగ్రశిలాబ్జసంభవముఁ భవము ॥ ౧౮౪ ॥ వ ॥ అని వెండియు నింద
ధరుండు శతానందనందనతో నిట్లనియె ॥ ౧౮౫ ॥ సీ ॥ నీలమో కాలాభ్రజాలమో బా
లశైవాలమో యీసిద్ధవరుని కాంతి । కెంపులో పవడంపుగుంపులో యీ కెండసొంపు
లో యీ మేటిజోగి జడలు । హారమో హారసీహారమో భూరికర్పూరమో యీయాది
పురుషు నగవు । నెఱవులో వజ్రంపుటొఱవులో శశిరేఖ తఱవులో యీ వటూత్తము
నికోఱ । లనఁగ శార్ఙ్గికి నాదిక్కునందు నిలిచి । ప్రేతభూతనిశాచరపీడలడఁచి । క్షే
త్రరక్షణదక్షుఁడై క్షేత్రపాలుఁ । డుండు విభుడాజ్ఞ తలమోచి యోమునీంద్ర ॥ ౧౮౬ ॥
క ॥ శిక్యావచూడునాజ్ఞా । వాక్యార్థము సేయు భోగివలయుప్రభావా । ధిక్యంబు
మీఱ యేరికి । శక్యమె తత్క్షేత్రమునఁ బ్రచారము సర్వన్ ॥ ౧౮౭ ॥ చ ॥ చెడుగులవి
ష్ణుభక్తి నిరసించు దురాత్ముల మోక్షలక్ష్మి చే । పడుటకుఁ గాని హీనులఁ బ్రభావతిర
స్కృతలోకపాలుఁడా । బుడిబుడితాల్పుఁడందునొకబూఁటయునుండఁగ నీక తోలిచి
పో । నడుచుఁ గలంచు డెందముల నారటపెట్టు మహోగ్రమూర్తియై ॥ ౧౮౮ ॥
ఉ ॥ పువ్వును బూఁతఁ బుట్టమును భూషయు దివ్యములై చెలంగ లే । జవ్వనులర్థిఁ గొ
ల్వ నొకచక్కని ఖేచరుఁ డొక్కనాఁడు ము । న్నవ్వనమాలిహాటకమయావసథోపరివీ
థిఁ ద్రిమ్మరున్ । గ్రొవ్వెసఁగ స్వమానరుచి కోకనదప్రియరోచి మెచ్చఁగన్ ॥ ౧౮౯ ॥ ఉ ॥
పథితయావనోత్థమతి నెద్దియు మీఁదెఱుఁగంగ లేక వి । ద్యాధరుఁడాతఁడాత్మరుచి నాక

అతిక్రమించి. ఉదార—విన్నఁదనముగల. దారకవారకములతోన్—పిల్లకాయల సమూహముల
తో ॥ ౧౮౧ ॥ వత్సలక్ష్మ—శ్రీవత్సమనెడి చిహ్నమును ॥ ౧౮౨ ॥ అనిమిషయానము—విమా
నము. సభర్తృకముగన్—తనమగనితోఁ గూడుకొనినట్టుగా. విష్ణుగాథాలోలన్—విష్ణుని కథ
యందాసక్తురాలైనదానిని ॥ ౧౮౩ ॥ ౧౮౪ ॥ శతానంద—బ్రహ్మయొక్క ॥ ౧౮౫ ॥ బా
లశైవాలము—లేఁతపాఁచి. కెండ—కెంపు ఎండ. జోగి—యోగి. హారము—ముత్యాలసరము.
హారి—మనోజ్ఞమైన. వజ్రంపుటొఱపులో—రవల వెలుఁగులో. తఱవులో—ముదురుఁదనములో.
మోచి—వహించి ॥ ౧౮౬ ॥ శిక్యావచూడు—చిక్కము సిగయందుఁ గలవానియొక్క. ప్రచా
రము—సంచారము ॥ ౧౮౭ ॥ నిరసించు—తిరస్కరించు. బుడిబుడితాల్పుడు—బాలచంద్రుని ధరించిన
వాఁడు—క్షేత్రపాలుఁడు ॥ ౧౮౮ ॥ ఖేచరుఁడు—విద్యాధరుఁడు. వనమాలి—విష్ణుదేవునియొక్క.
ఆవసథోపరివీథిన్—ఆలయము మీఁది మార్గమున. ఎసఁగన్—అతిశయింపఁగా. కోకనదప్రియరో
చి—వెన్నెల వెలుఁగువంటి వెలుఁగు ॥ ౧౮౯ ॥ పథిత—పెరిగిన. యావనోత్థమతిన్—ప్రాయము వల

సముఁ గనకప్రసూనరా । జీధరణాభిరామముగఁ జేయుచుఁ ద్రిమ్మర క్షేత్రపాలుఁ
డు । తోక్రధరసోగ్రమూర్తియయి కోయని యాగ్రైనభంబుఁ జూచుచున్ ॥ ౧౯౦ ॥
సీ ॥ కనువిచ్చి చూచుటగాక దిగ్గన లేచె నమితసమాధిస్థిరమునికులము । గ్రుడ్లఁ బొ
దువుమక్కువలు నక్కుటగాక పొదలాడెఁ జెట్లసెబులుఁ గపూఁక । పులు మేయు
తమకంబుదొలఁగుటగాక విహ్వలబుద్ధినొదాఁకె హరిణకులము । ప్రజగేలఁ గర్ణ
రంధ్రములు మూయుటగాక పవిశంకనరసుతిప్రణముయ్యె । బద్మనాభగృహాపూ
పరిభాగసంచరిష్ణు ఖేచరదర్శనోద్రిక్తహృదయ । కాలభైరవభైరవోద్వేలకంఠ । కు
హరనిష్ఠ్యూతరోషనిర్ఘోషవిస్ఫూర్తి ॥ ౧౯౧ ॥ ఉ ॥ మానసకోపమిట్లు మదివల్లడిగొ
ల్పఁగ మింటికిన్ మహో । శ్యేనము పోలె బిట్టెగసి యొక్కుడునుక్కున నుగ్రవిగ్రహుం ।
డై నెఱితగ్గ నగ్గగనయాయి విమానము ద్రొక్కి భగ్నముం । గానొనరించుచుం ద్రిద
శగాయకనాయకుఁ డుద్విగూలుడున్ ॥ ౧౯౨ ॥ ఉ ॥ కోలుమసంగి మ్రోఁగి బలుగో
ఱలు దీటుచు గుఱ్ఱలు ద్రిప్పుచున్ । క్ష్వేళలొనర్చుచున్ మొగము జేవురుముద్దవిధంబు
సన్ మహా । భీలముగాఁగ వ్యాళవిభుఁ జెన్నులుఁ గ్రిచ్చిన మాడ్కి నీడ్చె । జ్వాలలిఁ గా
లభైరవుఁడు నైకుబుసంబొకపోరువెత్తఁగన్ ॥ ౧౯౩ ॥ క ॥ ఈవడువునఁ బులిదొడి
కిన । యావుపసిగను సుఖువోక కాసన్నుండో । నావిద్యాధరు భైరవ । దేవావృతు
గాంచి వాసుదేవుఁడు పలుకన్ ॥ ౧౯౪ ॥ శా ॥ నాగాకల్పయ పాపపు రేనిలుపి
మానభ్రష్టుఁడై నేలపై । సిగంధర్వుఁడు కూలి దర్పముడివో యెన్ జంపఁ గాఁగాదు గా ।
ఢాగఃకర్ముఁడు దేనియున్ జడుపువాఁడై యుండనర్థిన్ మహా । భాగుల్ చంపమినీవె
ఱుఁగుదువు కోపంబాఁపు మీపట్టునన్ ॥ ౧౯౫ ॥ క ॥ అనిశ్రీపతియానతియు । చ్చి
నమందలవిడిచెనతని సిద్ధవిభుఁడు వాఁ । డునుగులగులనై లావగ । లిననైవిదలించుకొ
నుచు లేచెఁ గిదుకుచున్ ॥ ౧౯౬ ॥ ఉ ॥ లేచియతండు గాంచెఁ గదళీమృదులోరుయు

సఁబుట్టిన. ఉతోక్రధరసోగ్రమూర్తి—మిక్కుటమయిన కోపరసముచేత భయంకరమైనరూప
ముగలవాఁడు ॥ ౧౯౦ ॥ పొదలాడెన్—వర్ధిల్లెను—అతిశయించెను. పులు—గడ్డి. పవిశంకన్—పిడు
గు అనుభయముచేత. ప్రవణము—ఆసక్తము. ఉద్రిక్త—రేఁగిన. భైరవ—భయంకరమైన. ఉ
ద్వేల—అతిశయించిన. నిష్ఠ్యూత—వెడలింపఁబడిన. నిర్ఘోష—ధ్వనియొక్క ॥ ౧౯౧ ॥ మల్లడి
గొల్పఁగన్—కలఁతనొందింపఁగా. బిట్టు—శీఘ్రముగా. ఉక్కునన్—బలముతో. ఉగ్రవిగ్రహుఁ
డు—భయంకరమయిన యాకృతిగలవాఁడు. నెఱి—అందము ॥ ౧౯౨ ॥ కోలుమసంగి—మిక్కి
లి విజృంభించి. క్ష్వేళలు—సింహనాదములు. జేవురు—ఎఱుపురాయి. మహాభీలము—అతిభయం
కరము. అజ్వాలితున్—అయూర్జ్వని. పోరువ—పొర ॥ ౧౯౩ ॥ తొడికిన—పట్టిన. ఆవుపసిగన్—
గోవుకాఁగా. ఉసుఱు—ప్రాణము ॥ ౧౯౪ ॥ నాగాకల్ప—పాములు సొమ్ములుగాఁగల భైరవుఁ
డా. పురే—బళీ. ఉడివోయెన్—ఉడిగిపోయెను. గాఢాగఃకర్ముఁడు—ఎక్కువైనతప్పుపనిచేసిన
వాఁడు. మహాభాగులు—దొడ్డవారు ॥ ౧౯౫ ॥ మందల—మనుదల—జీవముతో. లావు—బలము.
అగలినన్—వెల్లిలఁగా—నశింపఁగా. కిదుకుచున్—బాధచేమూలుఁగుచు ॥ ౧౯౬ ॥ మెచకమే

ఘన్ హాసన్ముఖున్ । మేచకమేఘమూర్తిదినమిత్రసమానసమగ్రభూషితున్ । లో
చనధికృతాంబుజదళున్ శతకోటిసుధాకరాగ్రసుం । ద్రవచిపరంపరోపమనవీనత
ను ప్రభయాందవప్రభున్ ॥ ౨౯౭ ॥ వ ॥ ఇట్లుసచ్చిదానందకందళంబగునచ్చిందం
బుడాల్పు ననల్పాద్భుతరస నిర్మగ్నుండై కనుంగొనుచు నవతీర్ణ గగ్వవిద్యాధరుం
డై యవ్విద్యాధరుండిట్లనివితర్కించు ॥ ౨౯౮ ॥ శా ॥ ఈపుంగ్రామణియెవ్వఁడో
కో హారియిట్లొప్పెం దెసం దేహమే । లాపద్మాత్ముఁడెయంచులోఁదెలిసి యోల
క్ష్మీశయేఁద్వస్నివా । సోపర్యభ్రచరద్విమానగుఁడనైయుండుండియిష్టాకకయు।
తోఁపోదగ్రుఁడుగూల్పఁగోవ్వటఁగికన్ గొంటిన్ సురేశున్ నిన్ ॥ ౨౯౯ ॥ క ॥
నిర్మదులకుఁదోఁచినక్రియ । దుర్మదులకుఁదోఁపవీవెదుటననుచుమనో । మర్మరవా
పిఁబడిమనుజ । ధర్మభటుఁడుతత్పదద్వితయకృతమతినై ॥ ౩౦౦ ॥ స్రగ్ధర ॥ పా
పోహంపాపకోపప్రవణమతిరహంబాలిశోహంసుధీదు । ష్ప్రాపోహందుష్టకష్ట
ప్రకృతిరహరహఃపామరాత్మాస్మినానా । రూపదోశ్చాపచారార్బుదనిహిత
ధియఃకోధినంమామవత్వ । చ్ఛ్రీపాదాసక్తియుక్తంశివకరయనుచున్ జిష్ణుఁగృ
ష్ణున్ నుతించెన్ ॥ ౩౦౧ ॥ వ ॥ అనినుతియును ॥ ౩౦౨ ॥ చ ॥ యదుకులనాథయి
ప్పుడితఁడాగ్రహవృత్తినొనర్చునిగ్రహం । బిదియననుగ్రహంబయగునిందిరయరా
జిక్రిబంటుసేయుశ్రీ । మదమునణంచి నీయడుగుమానిసిగాననుఁజేసెఁగాననం । ప
దగలగర్విన్నిర్మమునిమాడ్కినినుంగనికొల్వఁజాలునే ॥ ౩౦౩ ॥ క ॥ మూఢుఁడననుఁ
బ్రోవుమసా । దీర్ఘకునఁకజొరకనామతివెలయుతదయా । గాఢత్వాజ్ఞవిమానా।
రూఢుఁడనై జగములంచిరుగువాఁడహరీ ॥ ౩౦౪ ॥ చ ॥ సురసదనంబునందయినక్షో
ణితలంబునయందునైనఖీ । కరనిరయంబునందయినఁగర్మవశంబుననుండునామదిం।
బొరయునుగాతఁగాతర సముద్ధరణోచితకార్యధుర్యత్వ । చ్చరణసరోరుహద్విత
యసంతతసంస్మరణానుషంగముల్ ॥ ౩౦౫ ॥ క ॥ అనివలగొనియాయదునం । ద
నునిరుపమదివ్యరూపదర్శనమునలోఁ । దనియుచుఁజొక్కుచుమొక్కుచుఁ । జని
యెన్ విద్యాధరుండు శతధృతితనయా ॥ ౩౦౬ ॥ క ॥ మధుమథనునాజ్ఞనేవం । విధ

ఘు=నీలమేఘమువంటి ॥ ౨౯౭ ॥ కంబము=దుంప. చిందంబు దాల్పు=శంఖమునుధరించినవాఁడు—కృష్ణుఁడు. నిర్మగ్నుఁడు=మునిఁగినవాఁడు. అవతీర్ణ=దిగిన—పోయిన ॥ ౨౯౮ ॥ పుంగ్రామణి=పురుషశ్రేష్ఠుఁడు. అభ్రచరత్ = ఆకాశమునందుఁదిరుగుచున్న ॥ ౨౯౯ ॥ మర్మరవాపిక=కుమ్మువావియందు ॥ ౩౦౦ ॥ సుధీదుష్ప్రాపః=విద్వాంసులకుఁబొందరానివాఁడను. అహరహమ్=ప్రతిదినము. పామరాత్మాస్మి= మూఢమనసుగలవాఁడనైతిని. మామవ=నన్నురక్షింపుము ॥ ౩౦౧ ॥ ౩౦౨ ॥ అడుగుమానిసి=పాదసేవకుఁడు. నిర్మమునిమాడ్కిన్=మమతలేనివానివిధమున ॥ ౩౦౩ ॥ మహద్దీర్ఘకున్=పెద్దలయవమానమునకు ॥ ౩౦౪ ॥ కాతర=భయపడినవారియొక్క. అనుషంగములు=ఆసక్తులు ॥ ౩౦౫ ॥ వలగొని=ప్రదక్షిణముచేసి. శతధృతి=బ్రహ్మయొక్క ॥ ౩౦౬ ॥ ఏవంవిధమహిమన్ = ఈవిధమయిన మహత్త్వముచేత ॥ ౩౦౭ ॥

మహిమఁదళిర్చుక్షేత్రవిభుభైరవదే । వుధరాధోభువనస్వ । ర్గధామనుతుఁగాంచి
పిదపఁగనఁదగుఁగృష్ణున్ ॥ ౩౦౮ ॥

శా ॥ సాహిత్యాపరకాళిదాసహరిపూజాగౌరవవ్యాసగం । గాహల్లో
హలవాగ్విలాసరిపువర్గత్రాసకృత్ప్రాసకాం । తాహర్షావహదృగ్విలాసశ్రుతిప
ద్యాయోజితాభ్యాసహే। మాహార్యోపమధైర్యధుర్యపదవిన్యాసావిధేయారసా ॥

క ॥ షడ్దర్శనపారగకవి । రాద్ధాంతానుగ్రహాభిరవ్యసుధాంధ । ద్విడ్దంతిసిం
హామహిత । త్విడ్దశశతకిరణహృదయధృతహరిచరణా ॥ ౩౦౯ ॥

మాలిని ॥ వినయనయసముద్రాశిశుశ్రీతోల్లాసముద్రా । జననుతగుణజాలా
శత్రురాణ్మీనజాలా । ధనదనదసమానాధన్యధీభాసమానా । ఘనవపురినరాగా
కావ్యదత్తానురాగా ॥ ౩౧౦ ॥

గద్యము॥ ఇదిశ్రీమత్పరమపదనాథనిరవధికకృపాపరిపాకపరిచితస
రసకవితాసనాథరామకృష్ణకవినాథ ప్రణీతంబైనపాండురంగమా
హాత్మ్యంబను పరమభాగవత చరిత్రంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీ పాండురంగవిట్ఠలస్వామినే నమః.

హల్లోహల=ప్రవాహమువంటి. శ్రుతిపద్యాయోజితాభ్యాస= వేదమార్గమునందుఁగూర్పఁబడినఅభ్యాసముగలవాఁడా ॥ ౩౦౮ ॥ షడ్దర్శనపారగ = ఆఱుశాస్త్రములను తుదముట్టనెఱిఁగినవాఁడా. సుధాంధద్విడ్దంతిసింహ = దేవశత్రువులైనరాక్షసులనెడియేనుఁగులకుసింహమైనవాఁడా. మహితత్విడ్దశశతకిరణ= అధికతేజస్సుచేత సూర్యుఁడా ॥ ౩౦౯ ॥ శత్రురాణ్మీనజాలా=శత్రురాజులనెడిచేఁపలకు వలయైనవాఁడా. ధన్యధీభాసమానా=కృతార్థమయినబుద్ధిచేతప్రకాశించుచున్నవాఁడా ॥ ౩౧౦ ॥].

★

పాండురంగమాహాత్మ్యము.

పంచమాశ్వాసము.

క ॥ శ్రీషణ్ముఖజననీమహి । భాషానిభనిజవధూశుభప్రదలీలా । భూషితక
ల్యాణోజ్జ్వల । వేషా రామానుజేంద్ర వేదాద్రీశా ॥ ౧ ॥ వ ॥ అకర్ణింపుము ॥ ౨ ॥ క ॥
అనియాక్రియనానతియి । చ్చినహెచ్చిన సంతసంబుచిత్తముతోడం । జెన్నఁగొనసని
మిషమునియి । ట్లనునజ్జగదేకనిధికిఁ బ్రాంజలి యగుచున్ ॥ ౩ ॥ తే ॥ క్షేత్రమాహా
త్మ్యమునుమహాక్షేత్రపాల । దివ్యచరితంబు నందుండు దేవదేవ । గుణకలావంబుఁ
బుండరీకునిమహిమయు । వింటిభవబంధములు వీడుకొంటిదేవ ॥ ౪ ॥ తే ॥ ఎన్ని
ద్వారంబు లయ్యాయియెడవసించు । ద్వారదేవత లెందఱాస్థలమునందుఁ । బ్రబ
లుక్షేత్రాదిపుణ్య వైభవముపేర । నొండుగలదేనియానతి యిండుమఱియు ॥ ౫ ॥
క ॥ అనినారదుండుప్రార్థిం । చినఁబద్మదళాయతాక్షుఁ జిత్తాంభోజం । బునసిగ్గి
యతనిఁబలుకున్ । మనసిజమర్దనుఁడుమధుర మధురారభటిన్ ॥ ౬ ॥ క ॥ సుఖమా
లికాతరంగిణి । సఖియైభీమరథిఁగూడి చనునెచ్చటనస । త్సుఖకరమచ్చోటుచతు
ర్ముఖముఖనతమాదితీర్థ మనునై వెలయున్ ॥ ౭ ॥ క ॥ పూర్వద్వారంబగునది । ద
ర్వీకరసార్వభౌమ తల్పునగరికిన్ । సర్వసుపర్వార్చితపద । గీర్వనితవసించునచటఁగృ
ష్ణునియాజ్ఞన్ ॥ ౮ ॥ క ॥ శ్రీమహితముసిద్ధేశ్వర । నామాంకమపంకజలసనాథము
లక్ష్మీ । కాముకనిహితముఖచరా । లీమాన్యము నైనశంభులింగముతోడన్ ॥ ౯ ॥
క ॥ తగుదక్షిణంపువాకిలి । నగధనునగరునకుభీమసందనపొందుం । దగిలినయది
యచ్చోటన । యగమ్యపుష్పావతీమహానదియనఘా ॥ ౧౦ ॥ క ॥ దానస్నానాది
హృతా । జ్ఞానానలదాహమైన సంగమతీర్థం । బానెలవునవిఖ్యాతం । బైనదిసుర
లుండుదురుశిలాకృతినందున్ ॥ ౧౧ ॥ వ ॥ అదిభవదీయాశ్రమంబగుట నీవెఱుంగు
దు వదియునుంగాక ॥ ౧౨ ॥ చ ॥ కలఁడొకబోయతన్నికట కాననభూమినలంఘువి
ల్లున । మ్ములుధరియించికల్మష సమూహముల త్తినమేనుబోలెఁ బే । గలుకషహించె
నేని హృదయంబుగలంగుధరాధరస్థలీ । నిలయవసత్కిరీంద్రులకు నిక్కమతక్కు

[కల్యాణోజ్జ్వల—చొక్కపుబంగారుచే వెలుఁగునట్టి ॥ ౧ ॥ ౨ ॥ ౩ ॥ ౪ ॥ ఒండు—ఇతరము ॥
౫ ॥ అతనిన్—అతనితో. మధురమధుర — మిక్కిలిమధురమైన ॥ ౬ ॥ ౭ ॥ దర్వీకరసార్వభౌమత
ల్పు—విష్ణునియొక్క. గీర్వనిత—సరస్వతి ॥ ౮ ॥ సనాథము— కూడుకొన్నది. లక్ష్మీకాముకనిహిత
ము—విష్ణునిచేతఁ నుంచఁబడినది. ఖచరాలీ—దేవతాసమూహమునకు ॥ ౯ ॥ అగమ్య—పొందశక్య
ముకానిది ॥ ౧౦ ॥ ౧౧ ॥ ౧౨ ॥ నికట—సన్నిహితమునందలి. పేఁకలుక—అధికకోపము ॥ ౧౩ ॥ ము

మ్మృగంబులోర్చునే ॥ ౧౩ ॥ చ ॥ అడవికివేఁటమైనరిగియాతఁ డొకానొకనాడొకింత
యున్ । మెడమలఁగింపలేక తనమేపొడ లొండును రెండునేకమై । పొడమఁగ బీద
కన్నువడి బూడిదపండునుబోలెబూఁచుపా । రెడునొకదుప్పికింగవియఁ బేర్చిభయ
జ్వరతప్తచిత్తమై ॥ ౧౪ ॥ తే ॥ అచమూరువుయూథంబుఁ దోఁచిపఱచె । వింటన
మ్మేర్చి బోయవెన్వెంటఁదఱుమ । లోలజిహ్వాకరాళవిశాలముఖత । నోలిభీతేందు
వృగశాబమోయనఁగ ॥ ౧౫ ॥ ఉ ॥ అరుదుపీఁగతింబఱచి యగ్రముహింబడిలేచివెం
డియున్ । భూరిరయంబునంజనివ పుర్వ్యధసంగమతీర్థతీరవి । స్ఫారలతానికుంజ
ములు బల్విడిదూఱునెడంగిరాతుఁడున్ । క్రూరశిలీముఖంబు దొడిగుండియగాఁడఁగ
నేసె నేసినన్ ॥ ౧౬ ॥ సీ ॥ ఆశరముఖనిభంబాశరమటుదాఁకఁ బవనాభిహతిఁదూ
లుబంధుజీవ । కుంజంబుపువ్వులఁ గూలించువిధమున నవనవక్షతజబిందువులు దొ
రఁగఁ । దేయుచువివృతాస్యసీమఁ బ్రాణానిల ప్రస్థానపటహాగ్రరవమనంగ ।
నార్తనాదముగ్రమ్మనదియేటి తెలినీటి తెమలునసుఱికి దేదీప్యమాన । హాటకవిమానమె
క్కి విద్యాధరేంద్రుఁ । డగుచులావణ్యపుష్పాస్త్రుఁ డగుచుఁజంద్ర । సాంద్రతను
కాంతియగుచునతీంద్రమహిమ । గగనమునకేగెఁ దోలుమేనుకానఁబడదు ॥ ౧౭ ॥
శా ॥ చిత్తంబద్భుతమందనమ్మృగవధాజీవుండులోలోనఁద । ద్వృత్తంబున్ బలు
మాఱు మెచ్చినిజమర్త్యవృత్తిన్ విసర్జించుచున్ । దత్తీర్థాంబువునాడిక్రోలి పిగతాతం
కాత్ముఁడై శుద్ధిద । లోకోత్తరమ్ముక్తశరీరుడై కసియెదివ్యుల్ మెచ్చనుచ్చస్థితిన్ ॥ ౧౮ ॥
క ॥ కావునఁదత్తీర్థంబున । సేవలనఁబరాసులగు విహీనమతులకున్ । కైవల్యసిద్ధి
యగునని । నీవలనతిశుద్ధమతుల నేటికినెన్నన్ ॥ ౧౯ ॥ సీ ॥ సంధ్యలుమూటనిచ్చ
నివాళులిచ్చుచుబిరుదాంకమాలికల్ పేరుకొనుచు । లోచూపుదివుటనాలోకించిచొ
క్కుచుఁ బులకాశ్రుగాద్గద్యములఁబొరయుచు । శ్రుతులెట్టులట్లనుస్తుతులాచరించు

ఁగింపక—త్రిప్ప. బీదకన్ను — భయదృష్టి. బూఁచుపారెడు — బూఁజుపట్టినట్టుకానవచ్చెడు.
భయజ్వరతప్తచిత్తము — భయమువలనితాపముచేత తపించినమనసుగలది ॥ ౧౪ ॥ చమూరు
వు—దుప్పి. తోఁచి—మీటి. ఏర్చి—కూర్చి. లోల—చలించెడి. కరాళ — భయంకరమైన. శాబ
ము—పిల్ల ॥ ౧౫ ॥ రురువు—దుప్పి. అగ్ర—ఎగుట. వపుర్వ్యథన్—దేహబాధచేత. విస్ఫార— మి
క్కిలిగొప్పదైన. బల్విడిన్—అధికవేగముతో. తొడి—తొడిగి ॥ ౧౬ ॥ ఆశరముఖనిభంబు—అ
గ్నిముఖమునుబోలినది. కుంజము—చెట్టు. కూలించు—రాల్చు. నవనవక్షతజ—క్రొత్తక్రొత్తనెత్తురు
లయొక్క. వివృత—తెఱవఁబడిన. ప్రస్థానపటహ — ప్రయాణకాలమునందలితప్పెటయొక్క.
తెమలునన్—చలనమునందు—ప్రవాహమునందు. అతీంద్రమహిమన్—ఇంద్రునిమహిమను మీఱిన
మహిమతో ॥ ౧౭ ॥ మృగవధాజీవుండు—బోయవాఁడు. వృత్తంబున్—వృత్తిని. ఆడి — స్నాన
ముచేసి. క్రోలి—త్రాగి. గతాతంకాత్ముండు — పోయినభయముతోడిమనసుగలవాఁడు. కసి
యున్—పొందెను. ఉచ్చ—ఉన్నతమైన ॥ ౧౮ ॥ ౧౯ ॥ నిచ్చ—ఎల్లప్పుడు. నివాళులు— ఆరతులు.
దివుటన్—ప్రీతితో. గాద్గద్యము—గద్గదభావము — గొంతునుండిమాటవెడలమి. పొరయు—

చు వీనులందరక్క త్రావితివినుచుఁ । గరతాళగతులఁ జొక్కటముగా నాడుచు సావే
శమూర్ఛలనలంతఁగనుచు । విష్ణుసేవింతురచటనవ్విబుధవల్ల । భాజనంబులుతత్కృ
పాభాజనంబు । లమ్మహాక్రీడనస్థలినాచరించె । లంఘనాక్రీడనముదొల్లి లచ్చిమగఁడు ॥
౨౦ ॥ మ ॥ వినుముక్షారికినోడి సంగమమరుద్విద్వేషి యెచ్చోటికో । చని వెం
డిం జను దెంచి యచ్చట శిలాసంఛన్న దేహంబుతో । డసిలాగర్భమునందు దాఁగఁగ
నిగాఢ క్రోధుఁడై దేవకీ । తనయుం డాశిల గ్రొచ్చివైచి మెదిపెక్ దద్దైత్యుఁ జూర్ణం
బుగక్ ॥ ౨౧ ॥ క ॥ పువ్విలుతుతండ్రి యచ్చట । మువ్వంక మురువున మురళి మ్రో
యించె మనం । బువ్విళులూరఁగ శ్రుతులకు । నవ్విధము తదీయపదయుగాంకము దె
లుపక్ ॥ ౨౨ ॥ క ॥ మహినేమంచిధచిత్రా । వహమగు నద్దక్షిణంపువాకిట మహి
మల్ । బహుముఖములవినుతింపఁగ । నహిపతియుంజాలఁడనననన్యులవశమే ॥
౨౩ ॥ సీ ॥ తనకటాక్షములు సంతానచింతారత్ననిర్మాణపరమాణునికరమనఁగ ।
దనవిలాసంబు మద్వైరిశంబర నిషూదనపాలితపురఃపతాకయనఁగ । దనమనస్సర
సిసంతతచిదానంద వైభవము రాళముకునిక్క పట్టనంగ । దనప్రసాదంబు భక్తవరేణ్య
దుర్గతితాళనోచితచంద్రగోళియనఁగ । వెలయునే దేవియా దేవి విద్రుమద్రుమ । క్రమ
నిర్ణిద్రతనుకాంతిభద్రపరమ । మాయ భువనేశ్వరి వసింపమధువిరోధి । ధామమునఁ
గల్గుపశ్చిమద్వారమమరు ॥ ౨౪ ॥ ఉ ॥ పోర్మహిషక్ నిజాంఘ్రిఁ గలబొట్టనవ్రేల్తు
దమట్టిపట్టిముక్ । పేర్మిఁ దదంగముక్ మెదిపి పెట్టిన నెత్తురుబొట్టుఁబోలె జ్యో । తి
ర్మయవీక్షణంబలిక దేహమునం గలదుర్గ స్వర్గజక్ । వార్మణధారిను త్తరపువాకిట
నిల్పిన వాఁడు కాపుగక్ ॥ ౨౫ ॥ క॥ తరణియు భైమియును బరశస్వరమచ్చటఁ గూడి
నిగుడఁ బావనమగు త । త్సరిదంబువునం దాడిన । నగునకునవ్వారిచరణనఖమున వెడ
లుట ॥ ౨౬ ॥ క ॥ ఎవ్వఁడు వ్యాధిగ్రస్తుం । డెవ్వఁడుభయవిహ్వలాత్ముఁ డెవ్వండ
ధముం । డవ్వాఁడచ్చటి దుర్గం । బువ్వులఁ బూజించి యిష్టభోగములందుక్. ॥ ౨౭॥
ఇన్నాలుగు నంతర్ద్వారంబులు. ఇంక బహిర్ద్వారంబుల ప్రకారంబా కర్ణింపు మసిగో
కర్ణకుండలుం డాకర్ణనవశంవదాశయుండగు కుశేశయాసనసూతి కిట్లనియె ॥ ౨౮॥

పొందు. చొక్కటము—స్వచ్ఛము॥ ౨౦॥ మరుద్విద్వేషి—దేవశత్రువు—రాక్షసుఁడు. గ్రొచ్చి — తొలిచి—పగులఁగొట్టి. మెదిపెక్—నలఁచెను॥ ౨౧ ॥ ఉవ్విళులూరఁగక్—తమకపడఁగా॥ ౨౨ ॥ చిత్రావహము—వింతను బుట్టించునది॥ ౨౩ ॥ సంతాన—కల్పవృక్షము. శంబరనిషూదన— మన్మథుని చేత. పురఃపతాక—ఎదుటిపెక్కెము. గోళి—గోళము — బింబము. విద్రుమద్రుమక్రమనిర్ణిద్ర —పగడపుఁజెట్టుయొక్క గోరోజనపుఁజాయచేత సోలని॥ ౨౪॥ పట్టి—త్రొక్కి. అలికదేశమునక్ —నొసటియందు. వార్మణధారి — కవచసమూహములను ధరించినవాఁడు—విష్ణుఁడు ॥ ౨౫ ॥ నిగుడక్—ప్రవహింపఁగా. సరిదంబువునందుక్ — ఏటినీటియందు ॥ ౨౬॥ ౨౭ ॥ గోకర్ణకుండలుండు — పాములచెవిపోఁగులుగలవాఁడు. ఆకర్ణనవశంవదాశయుండు — వినుటయందాసక్తమయిన మనసు గలవాఁడు. కుశేశయాసనసూతికిక్ — బ్రహ్మకొడుకునకు ॥ ౨౮ ॥

సీ ॥ కలుషరక్కసుని నొక్కరు నిఁజక్కఁగఁ ద్రొక్కి భద్రకాళికయెందుఁ బ్రస్ఫురించు ।
నిందుండు విధమున నెందు నేవసియింతు నలలేకకోటీశ్వ రాహ్వయమునఁ । భువ
హించు నెందునభ్రంకషోర్ముల బుణ్యాజలయనుజలధి యోపామతల్లి । నతజగత్త్రిత
య శ్రీనారాయణీదేవి వర్తించు నెందేని వార్తకెక్కి । యట్టియట్టాలతోరణహట్టకు
ట్టి । మస్ఫురద్గోపురైదూకమణిమయోరు । హర్మ్యరమ్యంబు కరవీరమనుపురంబు ।
పశ్చిమద్వారమగుజగత్పతినగరికి ॥ ౨౯ ॥ తే ॥ ఘోణిఁ గృష్ణానదీక్షీరపూర్వలాఖ్య ।
తీర్థరాజాధివాసియై తీర్థచరణ । ధామమణిసౌధదక్షిణద్వారమేను । జాగరూకతఁ
జాలఁ దుయోగివర్య ॥ ౩౦ ॥ శా ॥ గర్వోద్రిక్తతరంగ సంఘములవీఁకక్ బుష్కరి
ణ్యాపగా । వార్వేణుల్ దనయుత్తరంపు పెనుఁబర్వంగాగ దాపాణిగా యై । సర్వాలం
కృతశాలియై వెలయుఁ గంసధ్వంసనాగారరా । ట్పూర్వద్వారమునల్ప దివిక్రముఁడు
మైపొంగక్ బయోదచ్ఛవిక్ ॥ ౩౧ ॥ క ॥ కరనఖరదళితరక్షః । పరివృఢవక్షోరు
ణాంబుపరిచితదీప్తా । త్యురుకేసరదోహదుఁడగు । నరకేసరియుత్తరంబున గవ
నిఁ గాచుక్ ॥ ౩౨ ॥ క॥ లోనాలుగు వెలినాలుగు । నైనమహాద్వారభూములపవర్గ
శ్రీ । నీనఁగనీనగరాడ్ధను । శ్రీనగరగణిత విభూతిఁ జెందుము నీంద్రా ॥ ౩౩ ॥ వ ॥
అనిమజీయునక్కఱయ వేల్పునసల్ప గుణప్రకటనపరుండై హరుం డిట్లనియె ॥ ౩౪ ॥
చ ॥ అభిముఖతత్త్వశాలిసుకృతాఢ్యుఁడనౌ చతురాస్యమానస । ప్రభవుఁడు శిష్యసం
ఘముల పారముఁ గొల్వఁగఁ దొల్లి యొక్కనా । డిభపురనాథుఁ గౌరవకులేశ్వరుధర్మ
జుఁ గానఁ బోవఁ భూ । విభుఁడతఁ డాతనిం దెలిచె వేయివిధంబుల సాధుపూజలక్ ॥ ౩౫॥
క ॥ అహితాహితకారణవి । గ్రహులును సదను గ్రహప్రగల్భులునగునా । గహన
గృహవాసచర్యా । మహితతపోధనుల సంగమము పొగడొందెక్ ॥ ౩౬॥ ఉ॥ తమ్ము
లుఁ దానునప్పుడు పృథాప్రథమాత్మజుఁ డంతరంగముక్ । గ్రమ్మిన శోకవహ్నిహతిఁ
గందుచుఁ గేలు మొగిడ్చి బ్రహ్మచి । త్తమ్మునఁ గల్గు సంయమివతంసముఁ బల్కెఁ ఖరాం
శుతావత । త్తమ్మగు తేనియం జినుకు తమ్ములఁ బోల్చి సబాష్పనేత్రముల్ ॥ ౩౭ ॥ క॥
విభీరువనై వేఁడెద । నోభద్రప్రద ప్రసాదమొసఁగుము నాకుక్ । మీభావంబునఁ బొడ
మని । దీభువనత్రయమునందు నింతయుఁ గలదే ॥ ౩౮ ॥ శా ॥ చింతాక్రాంతయువై

కొలకు—కలిసినదైన. అలి—కొలఁకు. అభ్రంకషోర్మ్ములక్ — ఆకాశము నొరయుచున్న యలలచేత. జలధియోష—నది. అట్టాల—బురుజు. హట్ట—అంగడివీధి. కుట్టిమ— ప్రాలికట్టడపునేల. ఏదూక — లోపలయొముకలు పేర్చి పెత్తిన గోడ॥ ౨౯॥ తీర్థచరణ— విష్ణుదేవునియొక్క ॥ ౩౦ ॥ వీఁకక్—నిక్కుచేత. వార్వేణులు—నీటిపాయలు. పర్వంగాక్—పాఱఁగా. అగారరాట్— పెద్దనగరియొక్క. పయోదచ్ఛవిక్—మబ్బుచాయతో॥ ౩౧ ॥ రక్షఃపరివృఢ— హిరణ్యకశిపుని. దోహదుఁడు —ఎరువువేయువాఁడు॥ ౩౨॥ అపవర్గశ్రీక్—మోక్షసంపదను॥ ౩౩॥ ౩౪ ॥ తెలిచెక్—సంతోషపెట్టెను॥ ౩౫॥ ౩౬॥ చినుకు—కార్చునట్టి॥ ౩౭॥ ౩౮॥ సంక్రాంత— పొందిన. అంతర్వాణి

నర్చిదియ్యక కురుక్షేత్రంబునం బాపసం । క్రాంతస్వాంతుఁడనై సుహృత్సుతపితృ
భ్రాతాదులం జంపియ । త్యంతద్రోహమొనర్చియుండిరిగదా బ్రాణంబుతో మత్స
ముం । డంతర్వాణివతంస యెవ్వఁడు గలండాహా వితర్కింపఁగన్ ॥ ౩౯ ॥ క ॥ వం
గడపు వెదుళ్ళఁ గోపవు । టింగలమున నేర్చి కనినయాసిరి నిందా । సంగతిఁ బాగచూరె
నుద । ద్భంగుర మౌక్తికము దీనఁ బసిమి యొకఁ గలదే ॥ ౪౦ ॥ మ ॥ అసిధారావధితా
త్మబంధుభుజమధ్యస్వైరనిర్యద్వసన్ । మసనైపుట్టిన యమ్మహాదురితముల్ మన్నెట్టి
యున్ వాజిమే । ధసమిద్ధానలభూతిచేనుసిమియున్ దప్పింపలేనైతినీ । కసటెప్పా
టుఁదొలంగునెట్టులగు దుర్ గల్యాణకల్యాప్సుఁడన్ ॥ ౪౧ ॥ క ॥ కర్మముకర్మాంత
రహృ । త్కర్మఠమగుటాని బూనఁగా నము నరయాం । తర్మజ్జనాభిముఖునీ । దుర్మ
దుఁబడనీక నిలుపు ద్రుహిణప్రభవా ॥ ౪౨ ॥ క ॥ మావంటివారలకుఁ బా । పావిల
దృక్కులకు ధర్మమారయనియస । ద్భావులకు భవాదృశులకు । శ్రీవైష్ణవవరులెది
కు చిత్పూర్ణమతీ ॥ ౪౩ ॥ సీ ॥ అని యుధిష్ఠిరుఁడు పల్కిన సనందనుఁ డాత్మ నలరి యిట్లను నమ
హాత్ముతోడ । నీపాల శాంబరీగోపాలుఁడు గలాఁడు పరమవైష్ణవధర్మపరత మెలఁ
గు । నీమోము గనుఁగొన్న నిఖిలాఘములుఁ బోవు సేకదాఁ కియడఁగు తూలికలలీల ।
హరిభక్తియను గంగ కడ్డమే కలుషపుటిసుక చేఁగట్టినయసదుఁగట్టె । దురితరాశిముని
గిశ్రీవరుని భటుఁడు । తోయపద్మదళచ్ఛాయఁ బూయఁబడఁడు । రేయుఁబగలు
వృధా చింత సేయనీవు । ప్రాకృతుండవె భూలోకపాలవినుత ॥ ౪౪ ॥ ఉ ॥ కర్తవు
గావు హర్తవును గావభిరక్షివి గావు నీవు స । త్కీర్తిధురీణ యింత కనుగృష్ణుఁడె మూల
ముగాన పుణ్యవి । స్ఫూర్తియుఁ బాపవైకృతముఁ బూగుపుఁ బొందునె యస్వతంత్ర
తన్ । వర్తిలుచుం బెద్దునకు వచ్చునె పాకగుణాగుణావలుల్ ॥ ౪౫ ॥ క ॥ పరుల
కతంబున నేనియు । హరినాకమరిదలఁపభద్రము గుఖులకుఁ ద । స్మరతస్మరణాచ
రణ । స్ఫురణాఢ్యులు నిత్యపదవిఁ బొందుటయరుదే ॥ ౪౬ ॥ తే ॥ ధారుణీవల్లభుల
కంటెఁ దక్కుచోట । నశ్వమేధంబు నిష్ఫలంబగువిధమున । నర్థవంతంబుగాదు స
త్యాకళత్రు । సేవకిలఁ బూని సేయు పాచితము శతము ॥ ౪౭ ॥ క ॥ భ్రాతృవధ

వతంస = పండితశ్రేష్ఠుఁడా ॥ ౩౯ ॥ వంగడము = వంశము. ఇంగలము = అగ్ని. ఏర్చి = కాల్చి ॥
౪౦॥ వధిత = చంపఁబడిన. స్వైరనిర్యద్వసన్ = యథేచ్ఛముగా కాలుచున్న ద్రవరూపమైన క్రొ
వ్వుచేత. మసనై = ముటికిరపు. ఉసిమియున్ = తోమియు. కసటు = పాపము. కల్య = సంపాదిం
పఁగోరిన ॥ ౪౧॥ నిరయాంతర్మజ్జనాభిముఖున్ = నరకములోపల మునుఁగుటకు అభిముఖుని. ద్రు
హిణప్రభవా = బ్రహ్మకొడుకా ॥ ౪౨॥ ఆవిల = కలఁగిన. చిత్పూర్ణమతీ = జ్ఞానముచేత నిండుకొన్న
బుద్ధిగలవాఁడా ॥ ౪౩ ॥ కలాఁడు = కలఁడు. తూలికలలీలన్ = దూదిరేకులవిధమున. అసమ =
అల్పమైన. తోయపద్మదళచ్ఛాయన్ = నీటిలోని తామరపాకురీతిని ॥ ౪౪॥ అభిరక్షివి = కాపాడు
వాఁడవు ॥ ౪౫॥ ౪౬॥ పాచితము = ప్రాయశ్చిత్తము ॥ ౪౭ ॥ ౪౮ ॥ ఉదీర్ణావిష్కృతిన్ = మి

తృవధాదుల । పాతకములు రావు విష్ణుపదభక్తులకున్ । వైతేయసూనులీరువుర
యేతద్వ్యవహారసాక్షులిభపురనాథా ॥ ౪౮ ॥ శా ॥ ఆకంసారిప్రశంస నీవు దినుదీ
ర్ణావిష్కృతిం దాల్పఁ బె । ల్లాకంపించి తొలంగఁగాక నినుఁడాయన్ నేర్చునే పాతకా ।
నీకంబుల్ రవిఁ గప్పు చీఁకటులనెందేఁ గంటిమే మింటెమే । త్ప్రాకాంతాధిపలోకసంగ్ర
హాఘునీషం జేసితి ప్రశ్నముల్ ॥ ౪౯ ॥ క ॥ అటులేనియుఁ జెప్పెద నీ । పాటిపాటితల
పోఁతలెల్లఁ బోవ నడుప్రమా । రటమడుగు నెమ్మనమునా । కట్టిటిగా నానరించి గట్టి
గావిను మధిపా ॥ ౫౦ ॥ సీ ॥ తలఁపించు నేదేవు తనువునందఖిలాండములు పయోనిధి
భంగవిలసనముల । నేదేవు మహనీకు నింతయు దంతీంద్రపదమగ్నతదితరపదసమా
న । మేదేవు నిజమాయ నెవ్వాఁడుఁ గడచన నేరఁడు తన మేని నీడపోలె । నేదేవుఁ డిం
తకు నింతగానై యంతకు నంతగానై గుఱిలేక యతిశయిల్లు । నాజగత్కర్తదుష్టసంహరణ
బుద్ధి । విట్ఠలుండన ధరనుద్భవించె క్షేత్ర । పాలుఁడును బుండరీకుండు బలసి కొలువ ।
నుండు తీర్థంబునకు నేగుముదయకాంతు ॥ ౫౧ ॥ క ॥ పగిమహానదివారిం । దోఁగి హ
రిం గొలువు నిఖిలదురితశ్రేణుల్ । కాఁగినయినుమామిషమని । మూఁగికొనినమక్షి
కాసమూహంబులగున్ ॥ ౫౨ ॥ తే ॥ బ్రాహ్మణునిఁ దల్లిఁ దండ్రిని భ్రాతదాత । గురు
జనంబుల హింసించి క్రూరుఁడైన । శీధుపానాభిరతుఁడు దుశ్శీలుఁడైన । పాండురం
గాధిపతిఁ గాంచి పరమునొందు ॥ ౫౩ ॥ క ॥ నావిని ధౌమ్యాదిమహీ । దైవతములుఁ
దమ్ముగమియుఁ దనుఁ గొలువఁగ శో । కావహమతి భవదగ్రజు । దీవనగొని చనియెన
య్యుధిష్ఠిరుఁడెలమిన్ ॥ ౫౪ ॥ ఉ ॥ ఆకుముదాప్తవంశవిభుఁ డంతఁ గనుంగొనియెన్
వసుంధరా । నాకమునాకుపాకశుకనాసశుకాదికసన్మునిస్తుత । శ్లోకముశోకకర్ద
మవిశోషణకోకహితప్రభాసము । త్సేకముఁదాపవహ్నిజలశీకరసేకముఁ బౌండరీక
మున్ ॥ ౫౫ ॥ లయగ్రాహి ॥ కంబువునరాళచికురంబులుఁ గటీకృతకరాంబురుహ
యుగ్మము ఖికాంబకము నగ్న । త్వంబుఁ బసిరొప్పు వెదురుం బెరుగు నుడ్డపొడలుం బద
ములంటి బలుకుచుం బొదలు ముఖ్వల్ । జంబుఫలజిద్రుచిభరంబు మకరాకృతిఁ గరంబను
రుగుండలములుం బరఁగఁ బంచా । స్త్రంబుఁ దలిర్చు నిసువుం బతిభజించె ద్విజగంబులకు

క్కిలి వెల్లడిగా. పెల్లాకంపించి = అత్యంతము వణఁకి ॥ ౪౯ ॥ పాటిపాటితలపోఁతలు = కొంచెపు ఆ
లోచనలు. పోవనడుప్రమ = పోఁగొట్టుము ॥ ౫౦॥ విలసనములన్ = ప్రకాశముచేత. మగ్న = అ
ణఁగిన. కడచనన్ = మీఱను. గుఱి = మేర. ఉదయకాంతున్ = గౌరవాభిలాషచేత ॥ ౫౧॥ తోఁ
గి = స్నానముచేసి. ఆమిషము = మాంసము. మూఁగికొనిన = చుట్టుకొన్న. శీధు = కల్లుపాలచేసిం
దినసారాయిని ॥ ౫౨॥ తమ్ముగమి = తమ్ములసమూహము ॥ ౫౩ ॥ కుముదాప్త = చంద్రుని. నాకు
పాక = వాల్మీకి. శ్లోకము = శ్లాఘ్యము. విశోషణ = ఎండించునట్టి. కోకహితప్రభా = సూర్యప్ర
కాశముచేత. సముత్సేకము = హెచ్చినది. సేకము = తడుపుటగలది ॥ ౫౫॥ కంబువు = శంఖము.
చికురంబులు = తలవెండ్రుకలు. నగ్నత్వంబు = దిగంబరత్వము. పసిన్ = [illegible]. రొ
ప్పు = తోలునట్టి. ఉడ్డ = నాలుగు. రుచిభరంబు = ప్రకాశాతిశయము. నిసువు = శిశువు. రోహ

రోహణనగంబగునగణ్యున్ ॥ ౫౬ ॥ క ॥ పుష్కరిణిఁ దీర్థమాడియుఁ । బు
ష్కరదళనయనుమూర్తిఁ బూజించియు నా । విష్కృతశుభోన్నతియునతి । నిష్క
ల్మషమతియునయ్యె నృపతిమునిపతీ ॥ ౫౭ ॥ క ॥ దానంబునఁ బితృగురుసఖ ।
దానంబున నైన కీడుదలఁగి హరికృపా । దానంబునం జెందు గురుపతి । దానంబున రుద్భ
వంబు దానికిఁ గలదే ॥ ౫౮ ॥ తే ॥ ఆయతీంద్రుండు ఋత్విజుండయ్యె వేది । యయ్యె
శ్రీపౌండరీకమహాస్థలంబు । పాపపశువులవిశసించి భక్తిచరువు । పాండురంగా
గ్నిలో వేల్చె పాండవునకు ॥ ౫౯ ॥ వ ॥ ఇవ్విధంబున నవ్విధువంశవతంసంబు కంసమ
ర్దనసాక్షాత్కారదర్శనంబు నాపాదించుటఁ గృతార్థుండై పౌండరీకవాస్తవ్యులగు
పుండరీకాదివిద్వత్పుండరీకంబుల నొండొండఁ గీర్తించుచుం బ్రవర్తించి కతిపయదివ
సప్రచారుండై యచ్చటనుండి నిజానుజద్విజసనాథంబుగా గజపురంబునకుం జనుదెం
చి సుఖంబుండెనట్లగుటం జేసి ॥ ౬౦ ॥ క ॥ అది యేమహాఫలమనిత న । హృదయంబు
నఁ బౌండరీకమెవ్వఁడెఱుఁగఁడా । మెదుకచనునిదియుముక్తి । ప్రదమని పెరతీర్థమున
కు బహునిగమనిధీ ॥ ౬౧ ॥ క ॥ వాలినదప్పి వియజ్ఝర । కూలంబున నుయ్యిద్రవ్వ వకు
మతిగలిగినన్ । శ్రీలలనావిభుఁడుండని । నేలయుత్సేవ్రిమనియరుగనీఁడుగలుగన్ ॥
౬౨ ॥ చ ॥ మసనమునందునైనఁ బురమార్గమునం బడినైననింటనై । నసకలగర్హిత
స్థలమునం బ్లవగేహమునందునైననా । కసమునఁ నీట నేలపయిఁ గంకటిమీఁదనునైనమా
నవుం । డసువులఁ బాసి నిష్కలుషుఁడై హరిదానగునమ్మహాస్థలన్ ॥ ౬౩ ॥ క ॥ విను
పతితుఁడైనఁ గానీ । చనితత్క్షేత్రంబునందుఁ జావొందిన పున । ర్జననంబుగనఁడుగావున ।
జనులకునస్థలమునందుఁ జనుఁ దనువూడ్పన్ ॥ ౬౪ ॥ ఉ ॥ అద్రిభృదుత్తరాశశతహ
స్తమితావనినున్నవాఁడుబో । ధిద్రుమమూర్తియైన హరితీర్థనివాసులఁ గాచుఁ బాసిరా
నో । భద్రవిచారయాభువనభర్తకునుత్తరభాగమూఁదియ । క్షుద్రసుఖోన్నతిన్
వెలయుఁ గుండలతీర్థము తీర్థరాజమై ॥ ౬౫ ॥ క ॥ వింద్రుఁదనతోడుగుమణిమయ । కుం

నగంబు—రత్నపర్వతము ॥ ౫౬ ॥ పుష్కరదళ—తామరఱేకులవంటి. ఆవిష్కృత—ప్రసిద్ధ
మయిన ॥ ౫౭ ॥ దానంబునన్—ఈవిచేత; నఱకుటచేత. ఉద్భవంబు—జన్మము. దానికిన్—దాన
మిచ్చువానికి ॥ ౫౮ ॥ విశసించి—నఱికి. చరువు—హోమమునందు వేల్చుటకై వండినయన్నము ॥ ౫౯ ॥
వతంసంబు—సిగను ధరించెడిపువ్వుచెండు—శ్రేష్ఠుఁడు. సాక్షాత్కార—ప్రత్యక్షమైన. వాస్తవ్య
లు—వాసముచేయువారు. పుండరీకంబులన్—శ్రేష్ఠులను. ప్రవర్తించి—ఉండి. ప్రచారుం
డు—మెలఁగువాఁడు ॥ ౬౦ ॥ మెదుక—తెలివిమాలినవాఁడు ॥ ౬౧ ॥ వియజ్ఝరకూలంబునన్—
ఆకాశగంగగట్టునందు ॥ ౬౨ ॥ మసనము—శ్మశానము. గర్హిత—నిందింపఁబడిన. ప్లవగేహ
ము—పూరియిల్లు. కంకటి—మంచము. అసువులన్—ప్రాణములను. నిష్కలుషుఁడు—పాప
ములేనివాఁడు ॥ ౬౩ ॥ ౬౪ ॥ అద్రిభృదుత్తరాశన్—విట్ఠలదేవునికి ఉత్తరపుదిక్కునందు. బో
ధిద్రుమమూర్తి—రావిచెట్టురూపముగలవాఁడు. ఊఁది—అవలంబించి ॥ ౬౫ ॥ ౬౬ ॥ వేలు

డలయుగమచట దాఁచెఁ గొండగోడుగుగా । నుండు మతఁడనఁగ దద్గుణ । కుండలప
రిపూర్ణకర్ణకుహరుఁడనగుచున్ ॥ ౬౬ ॥ సీ ॥ ఆకుండలాఖ్యతీర్థాంబుధారలనాడి నర
కేసరిభజించు నరుఁడు రాజ । సూయఫలంబొందుఁ జూవెయావేలుపుటేలికఁ బుట్టిరా
నేను చేతు । లవెడల్పు నేలవాలాయంబుగాఁ గసవూడ్చియల్కి భుజించుచున్న జనుల ।
చేతఁ బూజలు గొనుపూతనాభూతనారీహర్తబహుజనశ్రేణులందు । వారుముక్త
లుధరజీవవంతులయ్యు । వారిపితరులు తృప్తులై వఱలువారు । వారుచరియించుచు
న్నయుర్వరయతెల్ల । దీవివారలపలుకులు దేవకథలు ॥ ౬౭ ॥ తే ॥ ఆనృకేసరిభజి
యింతురమరకన్య । లెన్నఁబెక్కండ్రు మహారతులిచ్చియిచ్చి । వారిఁగొల్వకగర్వించు
వారుక్షేత్రి । మండలము నసుఖస్థితినుండలేరు ॥ ౬౮ ॥ ఉ ॥ ఆసరసింహుమోఱ్ఱిల
వ్రుత్తులైకులకోటిసమన్వితంబుగా । మానవులూర్ధ్వలోకసుఖమగ్నతఁ జొక్కుదు రె
ల్లకాలమున్ । దానికి గర్వ్యమైనయయుతప్రియపుత్త్రుఁడె సాక్షియచ్చటన్ । గాని
తెఱంగులన్ మెలఁగుకష్టమతుల్ నిరయైకసంగతుల్ ॥ ౬౯ ॥ ఉ ॥ పంకజపత్త్రనేత్రు
నకుఁ బశ్చిమదిక్కుననుండు నానమ । త్పంకమహాసనాద్యమరపాలమలోలముపద్మ
తీర్థమో । పంకవిగూరకేలఁగలపద్మమునచ్చట దాఁచినాఁడు చ । క్రాంకుఁడు ముమ్
త్రిదంష్ట్రిమనుజాశననాశనహేతుకంబుగన్ ॥ ౭౦ ॥ క ॥ ఆతీర్థతనువుసకుల । త్క్ష్మ
తరుణీవల్లభుండుజీవముకృజినో । పేతుఁడుననవధిసవనో । ద్భూతఫలంబందునందు
బొందివిడిచినన్ ॥ ౭౧ ॥ ఉ ॥ పాపదురాపరూపమగుపద్మసమాహ్వయతీర్థమాళిసీ ।
రేపురుషుండు గ్రోలునొకయించుకయెన్నఁడు నేనివానికిన్ । చాపములభ్రపుష్పము
లు బంధనముల్ శశశాబశృంగముల్ । తాపవికారముల్ మరుజలంబులు పుట్టువుల
శ్మశైలముల్ ॥ ౭౨ ॥ క ॥ ఒకఁడు సుశర్మాఖ్యుఁడుఘా । తుకుఁడు గలఁడు కల్లు ద్రాగుఁ
దును ముధరామ । ర్త్యకులులకదలఁచుంగురు । నకుఁగనకముదొంగిలుదినదినము
సజపుత్రా ॥ ౭౩ ॥ క ॥ ఆవృషలీపతియావ । జ్జీవంబుగనంతనంతఁ జేసిననానాంహో
విసరంబులు పటమున । గోవలువడవ్రాసి చిత్రగుప్తుఁడు దాఁచెన్ ॥ ౭౪ ॥ శా ॥ ఆనీచుం
డొకనాడు వాఁడి మిఁజతుర్వ్యాధాన్వితుండై పెనుం । గానం బెర్వులుగట్టి యేగుప్రజ
లంగట్టిండియైదోఁచినీ । రానన్ రోయుచునుండి దప్పిగొనిమధ్యాహ్నతపాపాతజ ।

పుటేలిక—దేవతలరాజు. భూతనారీహర్త—పిశాచస్త్రీని జంపినవాఁడు ॥ ౬౬ ॥ ౬౭ ॥ మోఱ్ఱన్—
ఎదుట. నిరయైకసంగతులు—నరకమును ఒకటినే పొందువారు ॥ ౬౯ ॥ ౭౦ ॥ వృజినోపేతుఁడు
ను—పాపములతోఁ గూడుకొన్నవాఁడును. అనవధి—మేరలేని. బొంది—దేహము ॥ ౭౧ ॥ దు
రాప—పొందశక్యముగాని. శాబ—పిల్ల. మరు—నీళ్లులేనిచోటి. అశ్మశైలములు—రాతిలోని
నూనెలు ॥ ౭౨ ॥ అఱ—ద్రోహము ॥ ౭౩ ॥ వృషలీపతి—శూద్రదానిమగఁడు. నానాంహో
విసరంబులు—అనేకములైన పాపసమూహములు. కోవలు—దొంతులు ॥ ౭౪ ॥ ఆహాతప
మ్లానిన్—అంతటను పడుటవలనఁ బుట్టిన బాధవలని బడలికచేత. కాసరము—ఎనుఁబోతు.

గ్లానిందత్సమయార్తకాసరముఁబోలంబూచియాదికుఁడన్॥ ౭౫॥ తే॥ అంతఁగొం
తకాలమఁగుగంగన్మృత్యుగో । చరతనున్నయాసుశర్మకడకు । లిఖితతత్కృతాఘలిపి
గ్లైనపటమ్ముఁదె । ప్పించిచిత్రగుప్తుఁడెంచిచూచి॥ ౭౬॥ క॥ దురితశతకోటులంద ।
క్షరమొకటియుఁగానలేకకంపవిక్రుతిభం । గురతాయుతుఁడైజముకడ। కరిగితగం
బళుకునతఁడుప్రాంజలియగుచున్ ॥ ౭౭ ॥ ఉ ॥ డక్కఁగవ్రాసితిన్మనుపట్టమ్మున
యందుసుశర్మపాపముల్ । లెక్కఁమెఱుంగరాదులవలేశముదానికినట్టివ్రాఁతయం।
దక్కజమిప్పుడొక్కటియునక్షరరూపములేదుదేవనే । డక్కడితంబుగట్టియుడినట్టు
లయున్నదికళ్ళ దేఱుచున్॥ ౭౮॥ తే॥ హాతలతాంతమైనయారామమునుబోలె । వి
గతతారమైనవిన్నుఁబోలె । గళితవర్ణమగుటఁగళితంబుదీనికి। మీరెతెలియవలయుఁ
గారణంబు॥ ౭౯॥ క॥ అనిపలుకఁనమ్మహామతిఁ । గనిజముఁడిట్లనిమెనీవుకవిలియనీ
వ్రా । సినలిపియున్నదొలేదో । కనుఁగొనుమీసారిలెస్సగాగణకవరా॥ ౮౦॥ఆ॥ అ
నుడునట్లకాకయనిచిత్రగుప్తుండు । దండధరునియాజ్ఞవెండినేగి । పటముప్రతిపుటం
బుఁబరికించియందునీ । క్షించెఁజక్రపాణిచేతివ్రాఁత ॥ ౮౧॥ ఉ॥ ఈతఁడుపద్మతీర్థ
మునకేగియొకానొకనాడు తత్పయో । ధౌతనిజాంగుఁడైచనుకతంబున విప్రవధాది
పాతక । వ్రాతముఁదొంటివుట్టువులఁబ్రాప్తములైనయఘంబులున్మరు । ద్ధూతఘ
నాఘనావలులతోసరిస్సైసరిపోయెనన్నియున్॥ ౮౨॥ క॥ అనునర్థంబులుగలలిపి। గ
నిసనిజముఁబలుకఁనతఁడుగానఁబడునే । మునువ్రాసినయదియన్యము । కనుపట్టె
డునేలిఖితమొకానివినఁదగున్॥ ౮౩॥ సీ ॥ అనియొప్పుకౌతుకజనకాక్షరశ్రేణివీక్షిం
చివచ్చితివిద్వదింద్ర । యిదిమీరలెఱిఁగింపుఁడేనాటసకృదవగాహనంబునమహాకలు
షరాశి । వలనఁబూరుషుఁజేరఁదలఁగుపుణ్యాపుఁదీర్థమెన్నఁడుగనవినవిమదుక్త । లిపి
పక్తిఁనేకవారపయోభిమజ్జనమాత్రచే నణఁచినమహిమగలుగు।దివ్యతీర్థంబునై భవ
మవ్యయప్ర। సాదమేదురమానసౌజ్జ్వల్యకల్య। వచనరచనలవివరింపవలయునప్ర।

---

౭౫ ॥ లిఖితతత్కృతాఘలిపి — వ్రాయఁబడినవానిచేత జేయఁబడినపాపములవ్రాలుగలది ॥ ౭౬॥ భంగురత— వక్రత ॥ ౭౭ ॥ డక్కఁగన్ — అనుభవమునకుతగునట్లు. అక్కజము— వింత. కడితము— మసిపూనిగట్టనచేసినచదరపుగోనెపట్టతోఁ జేసినలెక్కపుస్తకము ॥ ౭౮ ॥ హాతలతాంతము— కొట్టఁబడినపుష్పములుగలది. విగతతారము—పోయిననక్షత్రములుగలది. విన్ను—మిన్ను—ఆకాశము. కళితము— కబళితము ॥ ౭౯ ॥ కవిలియ — లెక్కపుస్తకము ॥ ౮౦ ॥ వెండిన్ — మఱియును ॥ ౮౧ ॥ తత్పయోధౌతనిజాంగుఁడు— ఆనీళ్లచేతకడుగఁబడిన తనదేహము గలవాఁడు. మరుద్ధూతఘనాఘనావలులతోన్ — గాలిచేతచెదరగొట్టఁబడిన వానకాలపుమేఘపఙ్క్తులతో. సరిపోయెన్— నశించెను ॥ ౮౨ ॥ ౮౩ ॥ కౌతుకజనక — వేడుకనుపుట్టించునట్టి. సకృదవగాహనంబునన్—ఒకతూరిస్నానముచేత. ఏకవార—ఒకసారి. పయోభిమజ్జన—నీటియందుమునుఁగుట. అవ్యయ— తగ్గని. మేదుర — అతిశయించిన. ఔజ్జ్వల్యకల్య — ప్రకాశత్వముయొక్క చాతుర్య

పన్నదైత్యలతాదాత్రభానుపుత్ర ॥ ౮౪ ॥ వ ॥ అనినపద్మమిత్ర పుత్రుండుచిత్ర
గుప్తునకిట్లనియె ॥ ౮౫ ॥ శా ॥ ప్రాశస్త్యంబువహించుదండకమహారణ్యంబుపుణ్యా
ర్థిపం । చాశత్కోటిపిశాలభూమి ఖలదుష్ప్రాపప్రభావోదయ । శ్రీశుద్ధిన్ గను
దానిగౌతమిగుణోత్సేకంబుకల్మిన్ మహాప్రఖ్యాపి । కేశావాసముపౌండరీకనిలయంబీరెంటి
గెల్చుఁదుదిన్ ॥ ౮౬ ॥ సీ ॥ అరుణుండుమెలుఁగుటయనిలుండు వీచుటయింద్రుండు
వర్షించుటిలజలముల । మునుఁగకతిరమౌటయును నెసంగునెవిష్ణునాజ్ఞాప్తిచేనెవ్వఁ
డఖిలజగము । బ్రహ్మనైసృజియించుఁ బద్మాత్ముఁడైప్రోచుమద నారినైతుంచుమ
త్ప్రభృతుల । లోకపాలకులనేలోకేశుకరుణాకటాక్షంబెయధికృతియందునిలుపు ।
నావిభుండెందునుండు మర్త్యమునఁబుట్టి । భూతకోటిననుగ్రహంబునఁబెనుపుచు ।
నెందుఁగ్రుంకిసుశర్మయుఁజెందెముక్తి।దానికెనవచ్చుతీర్థమీధరణిఁగలదె ॥ ౮౭॥ వ॥
అనిపద్మతీర్థంబు తీర్థచరణవిహరణ చరితార్థంబగుదానినానాగుణంబులు నగణితప్ర
భావంబులనికొనియాడి ॥ ౮౮ ॥ క ॥ పెనుగృపసుశర్మఁగనుఁగొని । తనుపునిమిరి
యాదరించిదండధరుఁడుచం । ద్రునిలీలఁజల్లనగుచం । దనభూషణవసనమాల్యతల్పి
తుఁజేసెన్ ॥ ౮౯ ॥ క ॥ ఈగతిఁగృతాంతుక్రుపగని । సాగిచనియెనతఁడుగగనచర
యానమునన్ । నాగనరయక్షసురపున్నాగానీకములుగొలువనాకంబునకున్ ॥ ౯౦॥
మ॥ అమరాధీశుఁడుగౌరవంబెసఁగఁదన్నర్ధాసనాసీనుఁజే । యమరుద్భోగములెల్లఁ
గాంచిధరయందవ్రగ్రాన్వయోద్భూతుఁడై । కమలావల్లభుఁబౌండరీకపతిసాక్షాద్భ్రు
హ్మముంగొల్చినిత్యముఁదన్మందిరరాడలక్కృతియెచేయఁజాలనేలెన్ధృతిన్॥ ౯౧ ॥
శా ॥ ఆపంచత్వముగాఁగసట్లుహరిగేహాక్షోణిసమ్మార్జనం। బాపాదింపఘటిల్లుపు
ణ్యామునఁజంద్రావాసముంజొచ్చిహా । ర్షాపూర్ణస్థితిఁబెక్కుభోగములఁబెక్కబ్దావ
ళుల్ గాంచిధా । త్రీపాలోత్తముఁడైసుకీర్తియనన్ఁర్వింబెంపునంబుట్టుచున్ ॥ ౯౨ ॥
క ॥ అతఁడధికభక్తితోనా । యతకీర్తిస్ఫూర్తివర్తిన్మైవెలసీజగ । త్పతినుచితపూజ
నంబులఁబ్రీతిఘనస్రీముదెలచుభక్తపరతంత్రుంచై॥ ౯౩ ॥ఆ ॥ అతఁడుసన్యసించెనఖి
లభోగంబులు । నిందువయసునాడయుండియుండి । నందనందనాంఘ్రినాళీకసేవో
ప । యోగరాగభోగమొకటిదక్క॥ ౯౪॥ సీ॥ నిలువుననాలిపించెవిలువంగడమునెల్ల
శరముల యాయంబుఁబారయుటుడిపెఁ । దగశబ్దమాత్రపాత్రముచేసెగుణలత

ముగల. అప్రపన్న— శరణాగతులుకాని. దైత్యలతాదాత్ర— రాక్షసులనెడి తీఁగలకుకొడవలియైనవాఁడా ॥ ౮౪ ॥ ౮౫ ॥ ఖలదుష్ప్రాప— దుర్జనులకుపొందరాని ॥ ౮౬ ॥ తిరము — స్థిరము అధికృతి—అధికారము ॥ ౮౭ ॥ తీర్థచరణ—విష్ణునియొక్క ॥ ౮౮ ॥ ౮౯ ॥ పున్నాగ — పురుషశ్రేష్ఠులయొక్క ॥ ౯౦ ॥ మరుద్భోగములు—దేవతలయొక్క భోగములు ॥ ౯౧ ॥ ఆపంచత్వముగాఁగన్—చచ్చునంతవఱకు ॥ ౯౨ ॥ ఘస్రము—దినము. తెలచున్—సేవించును ॥ ౯౩ ॥ అంఘ్రినాళీక—పాదకమలముల ॥ ౯౪ ॥ వంగడము — వంశము. ఆయంబు — మచ్చుబడి; మర్మస్థానము.

మాఁకునఁ గట్టించెఁ గోమలబలముఁ । గంచుకివశముగావించె నే నానాథుఁ గట్టించె సహ
చరుఁ గటికి యొండెఁ । బ్రతిపత్తుభావసంగతుఁడని హితుఁ జూచెవరకీర్తిభరము
డులిపె । ధర్మనిర్మలబుద్ధి సుశర్మఁ గదిసి । కొలువఁగా లేక చని కోపగించి మదనుఁ । దు
రకతనవారలతనికి నోఁడుమనిరె । పతికిఁ గీడొంటబంట్లపాపంబు గాదె ॥ ౯౫ ॥ క ॥ ఆ
రాజర్షి పదంపడి । క్షీరోదన్యాయమున విచిత్రగతిక్ల । శ్రీరమణుఁ గలసి యేకా ।
కారంబున నలరె ముజ్జగంబులు వొగడన్ ॥ ౯౬ ॥ క ॥ వినుమఖిలదురితకులభం । జ
నమజ్జనమమృతనిధివశంబగుటకుఁ గా । వున సర్వజనోపాస్యం । బనూనమ తీర్థరా
జము నుషమమనఘా ॥ ౯౭ ॥ ఉ॥ భూరిసుఖానుషంగములు పూరుషుఁ బొందవు సోమ
పానకై । దారజలోపయోగములు తత్కలనంబసరెకుఁ నెత్తికిన్ । బేరుశిలాకృ
తుల్ జఠరపేటికకత్తెవులేల యొందునె । వ్వారికిఁ బద్మతీర్థపతివారికిఁ జేరినఁ గల్గుసౌఖ్య
ముల్ ॥ ౯౮ ॥ చ ॥ కృతమున నేకదంష్ట్రుఁడయి క్రీడ యొనర్చుచు దేత్రిదష్ట్రికా ।
ద్వితయముచే వెలుంగుచు మదించితి దంష్ట్రలతోడ ద్వాపరం । బు తతిఁ జరించు నొక్క
దితిపుత్రుఁ దువృత్తుఁడువానిఁ బోలఁడ । ద్భుతజనకప్రతాపమున భూరిబలంబున మా
య పెంపునన్ ॥ ౯౯ ॥ క ॥ ఆహరిహయారి పార్ష్ణి । గ్రాహియన హిరణ్యకశిపు
గాదిలిసుతుఁడై । బాహాబలశిఖిఁ ద్రిజగ । ద్దాహంబొనరించె నేకదంష్ట్రయుఁ డా
నన్ ॥ ౧౦౦ ॥ క ॥ ఆయొంటిపంటివేలుపు । దాయంబొలియించె నృహరిదంభో
ళికటు । చ్ఛాయలనూయలలూఁపున । ఖాండుధముల వఱడుఁ జీరు వ్యాఘ్రముఁ బో
లెన్ ॥ ౧౦౧ ॥ ఉ ॥ వెండియు రావణాబ్ధిఁ బ్రభవించె త్రిలోకహలాహలాకృతిన్ ।
మండుచు దంష్ట్రికాయుగమునం బెడఁగై యతికాయనామమా । తం డుధరించి త్రేతఁ ద
లంద ర్వెఁదదుగ్రనిశాటుఁ బట్టివి । ష్ణుండని రాముఁడై విలయసూర్యకరోగ్రశరాగ్రధా
రలన్ ॥ ౧౦౨ ॥ ఉ ॥ ఆపితబద్ధవైరమతి నంతటఁ బోవక వాఁడు వెండియున్ । ద్వా
పరవేళ నిద్ధరఁ ద్రిదంష్ట్రుఁడు నానుదయించి యాది । లక్ష్మీపతిఁ బౌండరీకవిభుఁ జేరి కనుం
గొని పల్కె మిక్కిలిన్ । గోపము పర్వుటన్ గొలిమి గూఁడుల యూఁదునఁ గన్నులుబ్బఁ

కూలబలముల్ — కూలబలమును. సహచరున్ — స్నేహితుని. కీర్తిభరమున్ — కీర్తియొక్క అతిశ
యమును; అడుసుయొక్క బరువును॥ ౯౫॥ ౯౬॥ అమృతనిధి — సముద్రము ॥ ౯౭ ॥ అనుషంగ
ములు — చేరికగలవి. ధారా — వరిమళ్లయందలి. తత్కలనన్ — దానిచేరికచేత. జఠరపేటిక
కున్ — కడుపుపెట్టెకు. అత్తెవులు — ఆకలులు — ఆవ్యాధి. వారికిన్ — జలమునకు ॥౯౮॥
అద్భుతజనక — ఆశ్చర్యము పుట్టించెడి॥ ౯౯॥ హరిహయారి — ఇంద్రుని పగవాఁడు — రాక్షసుడు.
గాదిలి — ప్రియమైన. శిఖిన్ — అగ్నిచేత ॥ ౧౦౦ ॥ వేలుపుదాయన్ — రాక్షసుని. పొలియిం
చెన్ — చంపెను. వఱడున్ — నక్కను. చీరు — చీల్చు ॥ ౧౦౧ ॥ రావణాబ్ధిన్ — రావణుఁడ
నెడి సముద్రమునందు. త్రిలోకహాలాహలాకృతిన్ — మూఁడులోకములకును హాలాహలవిషము విధ
మున. బెడఁగై — అందమై. తర్వేన్ — నఱికెను. ధారలన్ — వాదరచేత ॥ ౧౦౨ ॥ అపిత —

గన్ ॥ ౧౦౩ ॥ ఉ॥ ఎక్కడికేఁగుదెంచితి వహీనవిహారచికిత్సనీవు నే । జక్కనొనర్చెదన్
బెలుచఁ జంపితి దొంగిలి ముక్మదీయులన్ । రక్కసుఁడన్ నినుం బొదివి ప్రాణముఁ గొం
దుఁ గడంగి సాదనై । త్రుక్కడియున్న బోవిడువఁ దొల్లిటి త్రుళ్లికెఁ జెల్ల దిచ్చటన్ ॥
౧౦౪ ॥ మ ॥ అనిసింహంబునఁ గల్గువక్రక్రియ నిట్లాక్షేపముల్ పల్కియు । ద్దనుజుం
డంతకదండభీషణగదాదండంబునన్ వ్రేయవం । చనఁ దూలించె దదుగ్రసాధనము గం
సధ్వంసి తద్ఘోరతా । డనవేగంబున భగ్నమయ్యె కటిపెల్లక్షిల్ల కాళిక్యమున్ ॥ ౧౦౫॥
శా॥ అత్యాగ్రహ్యధ్వజుఁడప్పుడాగ్రహసహవ్యగ్రాత్ముఁడై దానవున్ । ముత్తెన్ మెత్తని
వీఁకదక్షిణకరాంభోజంబునం దానన । మ్మత్తుండున్ గడతేఱెనెత్తురులు గ్రమ్మన్ ము
కున్ వాతఁ బెన్ । మొత్తంబుల్ గొని ప్రస్తుతించిరమరుల్ మోదించి దామోదరున్॥
౧౦౬ ॥ క ॥ ఆయెడ మునిదిక్కున్ చిక్కం । బోయతివరకానవచ్చి యున్నది భగ్నం ।
బై యిప్పుడు మంత్రవర్ణ । శ్రీయుతవక్షస్థలునకు జితదనుజునకున్ ॥ ౧౦౭ ॥ ఉ ॥
ఆకమలేక్షణుండు తనయక్కునఁ దాల్చి నసిద్ధమంత్రముఁ । నా కొఱఁగించి సాఁడుమును
నాయెడఁ గగ్గి నకూర్మి పేర్మి నే । లోకమునందు నెవ్వరికిలోఁ బడనేరదు నా కకానిత ।
ద్వ్యాకృతి నావుడుం బలుకుఁ బ్రాంజలియై యతఁ డిందుశేఖరున్ ॥ ౧౦౮ ॥ చ ॥ పశు
పతి మమ్ముఁ బోలిన ప్రపన్నులపై గృపచాలియుండ్క త్వా । దృశులకునై జమాటసుదే
వత నూభవదత్తమంత్రమున్ । విశదముగాఁగ నాకొసఁగవే నినువేఁడెద దానఁ జేసి దుః ।
ఖశరధి త్రెవ్వనీద నఖండసుఖస్ఫురణంబు నొందెదన్ ॥ ౧౦౯ ॥ ఉ ॥ నావిని శూలి
పల్కె ముని నాయక యీమను వెందు గోప్యమై । తావిలసిల్లు నీ నిదురితప్రవణాత్ముల
కున్ మురారి నే । వావిముఖప్రచారులకు వైష్ణవమార్గముగాని హీనవుం । దో ప్రవఁ జ
రించు సజ్జనని రోధులకుం దగదింత దెల్పఁగన్ ॥ ౧౧౦ ॥ క ॥ నీవు హరిభక్తియుతుఁడ
వు । గావున నాకెపుడు గూర్తుగావున విజ్ఞా । నావాసపూర్ణబుద్ధివి । గావున వినిపిం
తు వినుము కలుషవిదూరా ॥ ౧౧౧ ॥ శ్లో ॥ స్వర్ణాద్యం సత్యనామాద్యం షష్ఠష
ష్ఠం సదీర్ఘకమ్ । షష్ఠం షష్ఠాదిసత్యాంతం షడక్షరం తం విదుర్బుధాః ॥ ౧౧౨॥
క ॥ కృష్ణుఁడు ఋషి గాఁగ మహా । విష్ణుఁడు దేవతగఁ బొల్చి వేమాఱుఁ బుత । స్నిష్ణాత

పొందఁబడిన॥ ౧౦౩॥ పెలుచన్ — క్రూరముగా. త్రుక్కడి — గర్వము తీగి. త్రుళ్లి — గర్వము॥ ౧౦౪॥
౧౦౫॥ అత్యాగ్రహ్యధ్వజుఁడు — ఆకృష్ణుఁడు. ఆగ్రహసహవ్యగ్రాత్ముఁడు — కోపముతో వేగిరపడు
నట్టి మనసుగలవాఁడు. వీఁకన్ — పూనికతో. కడతేఱెన్ — చచ్చెను. మోదించి — సంతోషించి॥
౧౦౬॥ భగ్నంబై — భంగముపొందినదై॥ ౧౦౭॥ అక్కునన్ — రొమ్మునందు. కూర్మిపేర్మిన్ —
స్నేహగౌరవముచేత. తద్వ్యాకృతి — దానివిశేషాకారము॥ ౧౦౮॥ పశుపతి — శివుఁడా. ప్రపన్ను
లపైన్ — శరణాగతులమీఁద. ఉన్కి — ఉండుట. త్వాదృశులకున్ — మీవంటివారికి. శరధి — స
ముద్రము. త్రెవ్వన్ — త్రెగఁగా — నశింపఁగా ॥ ౧౦౯ ॥ మనువు — మంత్రము. గోప్యము — రహ
స్యము. దురితప్రవణాత్ములకున్ — పాపమునందాసక్తమయిన మనస్సుగలవారికి. ప్రచారులకున్
— నడవడిగలవారికి ॥ ౧౧౦ ॥ కూర్తు — స్నేహింతువు ॥ ౧౧౧ ॥ ౧౧౨ ॥ పేర్కొను — ఉచ్చ

బుద్ధిఁ బేర్కొను । వైష్ణవులకు నీమనువ్రభుస్థితి యొసఁగున్ ॥ ౧౧౩ ॥ ఉ ॥ ఎవ్వఁ డు పౌండరీకమునఁ గేగి మహానదిఁ దీర్థమాడి తా । నవ్విధు నెల్లఁ దీర్చి కవలాత్మునకున్ బ్ర ణమిల్లి నూయిమాఁ । ర్లి వ్వరమంత్రమర్థిఁ బఠియించు నతండఖిలాఘపంకముల్ । డవు వ్యస నంగనంగలఁడు తత్త్వమహత్త్వము సత్వరంబుగన్ ॥ ౧౧౪ ॥ క ॥ విధివంతంబుగ విధుస । న్నిధి నిచ్చలు సేఁబఠింతు నిఖిలభవతమోవధవిధిఁ । ధువగు దీక్ష । విధినందన తత్ప్రసాదవి భవాపేక్షన్ ॥ ౧౧౫ ॥ వ ॥ సిద్ధేశ్వరాహ్వయంబు సిద్ధలింగంబై యెందే నీవుండుదు వా దక్షిణద్వారంబున నధిష్ఠించి యీమంత్రంబు ననుష్ఠించు నిష్ఠాగరిష్ఠులకు నిష్టార్థసిద్ధికర తలస్ఫటికఘుటికయగుట నిగమార్థంబు తొల్లి తీర్థయాత్రాచరణనిపుణుండగు నీలాంబ రుండు నిఖిలతీర్థంబులును దర్శించుచుఁ బౌండరీకంబు సొత్తెంచి యుత్తుంగతరంగడోలా రూఢకలహంసకుల కలకలారావఘుమఘుమితబ్రహ్మాండకుహరక్రోడం బగు భీమర థీనీరంబునం గృతస్నానుండై యనూనమహిమాభిరామం బగు నాక్షేత్రంబునం గల విచిత్రంబులు నేత్రప్రీణనంబుగా నాచరించుచు సచ్ఛోటసాక్షరుండగు పుండరీకా క్షునీక్షించి వెలుఁగందితదక్షరలక్షణంబు నెఱుఁగనేరక యారకుండేనుండియునవ్యే కకుండలుండు చలపకారితనంబున నవ్వర్ణంబులు గ్రహయింపనుద్యుక్తుండై ॥ ౧౧౬ ॥ మ ॥ కరముల్ మీఁదికి సాఁచి యూరువులు బిగ్గం బట్టియంతన్ రిపూ । త్కరముం బోవనద ళ్చియట్టితతిఁ బద్మంబట్లు మోమొప్పఁగాఁ । జరణాంగుష్ఠనఖావలంబనముతోఁ జండాం శుఁ గన్గొంచు భా । స్వరనిష్ఠం దపమాచరించె నొకమాసంబన్నవర్జ్యంబుగన్ ॥ ౧౧౭ ॥ తే ॥ దానఁ బ్రియమంది దానవధ్వంసి యొసఁగెఁ । గూర్మి యన్నకుధర్మైకనిర్మలునకు । న మ్మహామంత్రమాతండు నంతనుండి । యదియ జపియింపఁ దొణఁగె గాయత్రివోలె ॥ ౧౧౮ ॥ క ॥ భూరిగుణరత్నరాశిగు । మారుఁగనుంగొనఁగఁ దివురు మకారము లో । నారసి యొసంగె మున్నా । నీరజనాభుండు రుక్మిణికి నీమనువున్ ॥ ౧౧౯ ॥ క ॥ జపి యించె నేను దివసము । లుపవాసపురస్సరముగ నుగ్మలి నిష్ఠా । నిపుణమతిం బతి చేసిటు । లుపదిష్టంబైన మంత్రముత్సుక మొదవన్ ॥ ౧౨౦ ॥ ఉ ॥ విన్ము మదీయ నేత్రశిఖి వేగమునన్ జముఁ గూడఁ జన్న య । మ్మన్మథుఁ డిందుబింబసుకుమారుఁడు భోజతనూజయందుఁ బు

రించు ॥ ౧౧౩ ॥ తీర్థమాడి—స్నానము చేసి ॥ ౧౧౪ ॥ విధు—విష్ణునిరొక్క. నిచ్చలు — ఎల్లప్పుడు. భవతమోవధవిధిన్ — జన్మములనెడి చీఁకటిని నాశము చేయు పనియందు. విధుఁడు—చంద్రుఁడు. విధినందన—నారదుఁడా ॥ ౧౧౫ ॥ స్ఫటికఘుటిక— పటికపుఁబూస. నీలాంబరుండు—బలరాముఁడు. చొత్తెంచి—చొచ్చి. క్రోడంబు — నడిమి భాగము గలది. ప్రీణనంబు— తృప్తి పుట్టించుటను. ఏకకుండలుండు—బలరాముఁడు. చలపకారితనంబునన్ — మచ్చరము కలవానితనమున ॥ ౧౧౬ ॥ చండాంశున్—సూర్యుని. వర్జ్యంబు—విడువఁదగినది ॥ ౧౧౭ ॥ ౧౧౮ ॥ తివు రు—యత్నించు ॥ ౧౧౯ ॥ ఉగ్మలి—స్త్రీ—రుక్మిణి. ఉపదిష్టంబు—ఉపదేశింపఁబడినది. ఉత్సుకము —ఉత్సాహము ॥ ౧౨౦ ॥ జముఁగూడఁజన్న—చచ్చిన. భోజతనూజ—రుక్మిణి. కడింది—అసాధ్యము ॥

ట్టె న్మథువైరిదెప్పిసకడింవిజపంబు నెపంబునన్ బున । ర్జన్మము నొందె రాగరససంపద పెంపుయువద్వయీమతిన్ ॥ ౧౨౧ ॥ సీ ॥ బలభిదారామసంభవలతాంతశ్రేణిఁ బన్నుము నాకొక్కచిన్ని తేరు । కాళ్లికెం గేలిచిలుకలరాజుఁ గొని తెచ్చి నావెంటఁ బడివా గొనడుఁ బనువు । గగనచరదాత్రిశిగణవర్తి మకరంబు బిరుదు టెక్కెముగ వేగిరమొసర్పు । మధ నగోపాలుండు మాతండ్రిచే నాకుఁ జెఱకుచేమ పింపుక అరుఁగల్లు । వనజహితు వేఁడి తెమ్మి తూపునకుఁ దెమ్ము । దివ్యములఁ గాని సాధింపఁ దీరదీశు । నంబనీవంచు రుక్మిణి నన్నుఁ దెట్టు । దిరుగు శైశవచాపలార్దితుఁడు మరుఁడు ॥ ౧౨౨ ॥ చ ॥ వలుచని లేఁత కెంజిగురుబత్తళికం బెకలించి తేనియం । గొలిపినబాసటంబు గల క్రొవ్విరితూపులనిక్షుచాపుఁడే । గెలుపొనఁగూర్చె నాగెలుపు కృష్ణునిపట్టపుదేవి రుక్మిణీ । లలన జపించుమంత్రము బలంబుననై నది గానెఱుంగుమీ ॥ ౧౨౩ ॥ క ॥ సరసిజభవరవవాయు । స్ఫురితములై త్రిపురదహనములు త్రిజగములన్ । బరికొని నీరసయవసాం । కురసఖముగ నేర్చె మున్నకుంఠితశక్తిన్ ॥ ౧౨౪ ॥ సీ ॥ పెనుఁగంపతోడుగులీడ్చిన మొలకసనియయ్యెగగనంబుతో రాయుకాననములు । కడులావు మూసి సికాళ్లరాచిన చీమచాలయ్యెఁ బశ్వాదిజంతుపఙ్క్తి । బడెగండ్ల నొంటిమై బడినవిఘ్నేశవాహములయ్యె హరిదంతహస్తిపతులు । వనపాలురదుసులోఁ జనగ్రుక్కు తాళీఫలాకృతులయ్యెఁ గులాచలములు । మృదులగోమయపిండసమ్మిళితకారి । వెల్లఫలబీజసమమైరి వీళ్ల ప్రజలు । కమలసంభవవరదానగర్వితాసు । రవరపట్టణనిర్భరాక్రమణవికృతి ॥ ౧౨౫ ॥ క ॥ ఈరీతిఁ గొంతకాలము । క్రూరగతిన్ సోఁకుమూఁకకుడిదలయాళుల్ । గారింపఁగ నేనంతట । వారింపఁగఁ గణఁగితిన్ భువనహితబుద్ధిన్ ॥ ౧౨౬ ॥ చ ॥ అవుడు పినాకమున్ పవిని భాస్త్రములుం గొని యేయఁ బూనితత్త్రిపురములొక్కటన్ సిటలదృష్టికిలక్ష్యము చేయుచోటమ । ద్వపురుదితంబులై నశ్రమవారికణంబులు దిగ్గజాళియు । ర్వ్విపయిఁగ డున్ వడిన్ దొలఁగి వెల్లువచూపి నదీత్వమొందుచున్ ॥ ౧౨౭ ॥ క ॥ మున్నేను మేననలఁదిన । ప్రసన్నిభసితంబునణఁచి శ్రమవారికడున్ । జెన్నెసఁగ మంచుమలసం । చున్నా

౧౨౧ ॥ బలభిత్—ఇంద్రుని. లతాంతశ్రేణిన్—పూలసరము చేత. చిన్ని—మనోజ్ఞమైన. పడివాగెన్—ఎక్కుడు కాయత్తము చేయఁబడినయనికితో. చరత్—తిరుగుచున్న. వర్తి—ఉండెడి. మలిపింపు—తరిమిన పట్టింపుము. తీరదు—సరిపడదు. అర్దితుఁడు—పీడింపఁబడినవాఁడు ॥ ౧౨౨ ॥ బత్తళిక—అమ్ములపొది. బాసటంబు—సహాయము—తోడు. క్రొవ్విరి—క్రొత్తపువ్వు ॥ ౧౨౩ ॥ త్రిపురదహనములు—త్రిపురముల నైడియగ్నులు. నీరసయవసాంకురసఖముగన్ — ఎండిన గడ్డిమొలకపోలికగా. నేర్చెన్—కాల్చెను ॥ ౧౨౪ ॥ సని—పైరు. బడెగండ్ల—పెద్దకలుగులయందు. విఘ్నేశవాహనములు—పందికొక్కులు. హరిదంతహస్తిపతులు—దిగ్గజములు. తాళీఫలాకృతులు—తాటిపండ్లయాకృతిగలవి. పిండ—ముద్దయందు. వీళ్ల—పట్టణముల ॥ ౧౨౫ ॥ సోఁకుమూఁకకుడిదలయాళులు—రాక్షసులయొక్క పట్టులగు పట్టణములు. గారింపఁగన్—బాధింపఁగా ॥ ౧౨౬ ॥ పవి—వజ్రాయుధమును. వపురుదితంబులు—దేహమునఁ బుట్టినవి. శ్రమవారికణంబులు—చెమటబొట్లు ॥ ౧౨౭ ॥ ప్రసన్ని—ఒప్పిదమయి

చికొని ప్రవహించుచు నురసవిశగిరిన్ ॥ ౧౨౮ ॥ క॥ భీమాహ్వయము సవర్తిలు। నా మే సంబుట్టు శంభుడిన దిగ్నైవెలసెన్ । భూమిన్ భైమియనందగి । భీమరథియనంగ మాఱు పేరెసఁగంగన్ ॥ ౧౨౯ ॥ శా ॥ ఆభైమీనది విశ్వమున్ నిజకృపీటాధ్రిం బుగావించుచున్ । శ్రీభామావిభు క్షేత్రమండలముఁ డాసెన్ డాసినన్ వీచి రే। ఖాభీలంబగు దాని పెంపు గని మున్నందుండ ప్రాణుల్ మహా । శోకోద్విగ్నమనస్కులై పెలుచ నాక్రోశించుచున్ బెంపఱన్ ॥ ౧౩౦ ॥ క ॥ భూరిభయావృతులై చని । భైరవుమదరాగరుచి కృపాపూరితదృక్కై కూరవ్వఁబలుకుదురవ్వృతా। హారులు హరిఁబలుకు క్రియఁ గృతాంజలులగుచున్॥ ౧౩౧ ॥ ఉ ॥ మిక్కుటమైన పంకమున మిన్నులగర్భము గ్రాఁగఁ బొంగినే। డొక్కమహా స్రవంతి యిదె యుత్తరదిక్కున క్షేత్రసీమపై । నిక్కలయాబ్ధిఁ బోలెసిట నిల్వఁగనోపము నాగహార మే । మెక్కడికేగువారమిఁక నెద్ది తెఱంగిట నీఁద నావుడున్॥ ౧౩౨ ॥ సీ ॥ కాళరాత్రి స్తనాగ్రకృతావకాశమై యురము వెల్మిడి పూఁతయొప్పవేనువ । శిథిలత్వమొందిన చెంగావి జడముడి నిలుకూడి నెలపువ్వు చెంపనంటఁ। గంకాళమను బుద్ధిఁ గరమున జం దెంపుఁ జిలువఁ బట్టిన నదిజలదరింప। నెచ్చటఁ బ్రభవించెనే తెద్దియని పలుక సరభసోత్థులజగజ్జంతులలుకఁ । బాణిపుటశీధుపాత్రంబుఁ బాఱనైచి । కుఱుపుపైనున్న కిన్నరను ఱుకఁ ద్రోచి । యతిరహఃకేళినుండియు నరుగుదెంచె । భూరిజయగౌరవుఁడు కాలభైరవుండు ॥ ౧౩౩ ॥ ఆ ॥ అరుగుదెంచి యామ్మహానదినీక్షించి । చేతులెత్తి బెట్టుచిట్టమిడిచి । ఘోరకోపవేగ ధీరోద్ధతులిఖ్యంగఁ । బలుకునిట్లు క్షేత్రపాలకుండు ॥ ౧౩౪ ॥ చ ॥ నిలుసిలు తుంగభంగపగు నిన్నుఁ గనుంగొని సాధ్వసాతివిహ్వలమతులైరి క్షేత్రతలవాసులు దానికిఁ గోపగించెనేన్। వలమురి తాల్పుడింక సిటవచ్చుటయాను ముమచ్చె కంటినా । నిలిచినుతించు నన్నదివిశిశ్చిత కార్యగతిన్ జగత్పతిన్ ॥ ౧౩౫ ॥ సీ ॥ జగదుద్భవస్థితిక్షయహేతు వెవ్వఁడా దేవాది

స. ముల— కొండ. సంచుకా— విధమును— అందమును॥ ౧౨౮ ॥ ౧౨౯ ॥ కృపీట— జలముచేత. వీచిరేఖా— అలలవరుసచేత. ఆభీలంబు— భయంకరము. పెంపు— అభివృద్ధిని. మహాశోకోద్విగ్నమనస్కులు— మిక్కుటమయిన కలఁతచేత వెఱపునొందినమనస్సులుగలవారు. పెలుచన్— గట్టిగా. ఆక్రోశించుచున్— మొఱపెట్టుకొనుచు. బెంపఱన్— హీనతనొందఁగా ॥ ౧౩౦ ॥ దృక్కైరవ— చూపుకలువలుగలవానిని. అమృతాహారులు— దేవతలు ॥ ౧౩౧ ॥ స్రవంతి— ఏఱు. నిక్కలన్— వ్యాపించెను. నాగహార— సర్పహారములుగలవాఁడా ॥ ౧౩౨ ॥ వెల్మిడి— విబూది. చిలువ— ముడి. నెలపువ్వు— పువ్వైనచంద్రుఁడు. కంకాళము— కప్పెర. చిలువ— పాము. సరభసోత్థులన్— త్వరతోలేచినవారిచేత. కుఱుపు— తొడ. రహఃకేళి— ఏకాంతక్రీడయందు ॥ ౧౩౩ ॥ బెట్టు— గట్టిగా. చిట్టమిడిచి— చిటికవేసి. ఉలియంగన్— ధ్వనింపఁగా ॥ ౧౩౪ ॥ తుంగభంగపు— ఉన్నతములైన యలలుగలదానవు. సాధ్వసాతివిహ్వలమతులు— భయముచేత స్వాధీనతతప్పినబుద్ధులుగలవారు. వలమురితాల్పుడు— శంఖమును ధరించినవాఁడు. కృష్ణుఁడు ॥ ౧౩౫ ॥ గ్రాహనిగ్ర

దేవుండు దిక్కునాకు । గ్రాహనిగ్రహమింగి కరిఁ గాచె నెవ్వఁడా త్రిభువనాధీశుఁడు దిక్కునాకుఁ। దుదిపదంబునొసంగి ధ్రువుఁ గాచె నెవ్వఁడా దృఢదయామయమూర్తి దిక్కునాకు । ద్రౌపదిబన్నంబు దలఁగించె నెవ్వఁడా దీనమందారుండు దిక్కు నాకు। శైవ్వనిపదాబ్జమున జనియించు జలము । మజ్జనముఁ జేసి శివుఁడాత్మ మౌళి నిలిపె । సమ్మహావిష్ణుఁడా కృష్ణుఁడా గుణాబ్ధి । దేవకీనందనుఁడె యొందుదిక్కు నాకు ॥ ౧౩౬ ॥ తే॥ శరణమవు గమ్ము మద్భయజ్వరము నుడుపు । భగ్నమతినై తికుఱుకఱభక్తకలన । నింక నెయ్యెడి దిక్కు చక్రాంక నన్నుఁ । బ్రోవుమని పలకఁ గృపఁబల్కు దేవుఁ డేటి ॥ ౧౩౭ ॥ ఉ॥ రమ్ము కరమ్ము ద్రోచి మధురప్రియభాషిణి నన్నుఁ గన్నమీ । దమ్మెఱయున్ భయమ్ముఁ గలదా వలదా తురవృత్తి మున్నియో । గమ్మున నీప్రదేశమునఁ గ్రమ్మి నమజ్జనజన్మజాడ్యపాళి శమ్ముఁ దెంపు సింపుమని శమ్ముశుభమ్ములు భూతకోటికిన్ ॥ ౧౩౮ ॥ క॥ ఉన్నక్షేత్రస్థితిభవ। భస్మాంగజగంగ కంటెఁ బావనివగుచున్। భస్మీకరింపు లోకాపస్మారప్రాయదురితబాధాశతమున్ ॥ ౧౩౯ ॥ చ ॥ అనివనజాత్ముఁడీకరణి నానతియిచ్చినఁ దత్కృపారసం । బనుపెనువానను బ్బి నక్రియన్ రయమారఁగఁ దప్పి దేశమున్ । ధనువున నారి గ్నైనిగిడె దాని శరంబు గరంబు దాఁకినన్ । దునుఁగుఁ జినుంగు ప్రీలుఁ గడుఁ దూలు జగజ్జనజన్మలత్యముల్ ॥ ౧౪౦ ॥ క ॥ ఎందుఁ బ్రవహించె నస్మ । న్నందనయు తీర్థవిభు పునరసింహాఖ్యం । బెందియుదు నందనాత్మా। నందమగున్ బద్మగర్భనందనవింటే ॥ ౧౪౧ ॥ క ॥ అదిమొదలుగను సరస్వతి । తుదగాఁగల తీర్థములకు దొరగ్నైనదున్ । బొదలు ఋషివృషభ సేవిత। పదుఁడగు హరిమెచ్చు తీర్థపతిమానిపతీ ॥ ౧౪౨ ॥ క ॥ సాక్షాత్కరించి పద్మద । శాక్షుఁడు వేంచేసియునికి నత్తీర్థకులా । ధ్యక్షము మసారతరశా । లక్షితముక్తావళీలలంతిం బోలున్ ॥ ౧౪౩ ॥ క ॥ వెన్నుఁడు ప్రత్యక్షుండై । యున్న యెడకు దక్షిణాశనాక పులినతలం । బున్న దిమిన్న దికడగను । నన్నతిఁ గన్నదిశుభంబు లొసఁగంబొసఁగన్ ॥ ౧౪౪ ఆ ॥ ముందు నందగోపుమందయందుఁ జరించు । రూపధన్య యొర్తుగోపకన్య । విష్ణుభుక్తము క్తకృష్ణుఁడచ్చటనుసిక । యెఱిఁగి యేగుదెంచె నెయికమించి ॥ ౧౪౫ ॥ క ॥ విప్రవధూచితశుచివే । షప్రథితశరీరయవ్యాజక్రస్తనిసా। భిప్రాయస్థితవికసిత । దీప్రనిజకపోల

యాయుక్— మొసలివలనినిర్బంధమును. ఈఁగి— తొలఁగించి. పదంబుక్— స్థానమును. బన్నంబు— భంగమును ॥ ౧౩౬ ॥ ఉడుపుము— మాన్పుము. కుర్కురభక్త— కుక్కలరాజా ॥ ౧౩౭ ॥ నమజ్జన— మ్రొక్కుచున్న జనులయొక్క ॥ ౧౩౮ ॥ భవభస్మాంగజ— శివుని విబూది పూఁతతోడి దేహమునందుఁ బుట్టినదానా. అపస్మారప్రాయ— దేహస్మృతిలేమిని బోలిన ॥ ౧౩౯ ॥ నారి— అల్లెత్రాడు. శరంబు— జలము; బాణము. ప్రీలుక్— చీలును ॥ ౧౪౦ ॥ ౧౪౧ ॥ ౧౪౨ ॥ ఉనికిన్— ఉండుటచేత. మసారతరశాలక్షిత— పచ్చలపతకము చేగుఱుతిడఁబడిన. లలంతిక— మొదలు వ్రేలెడిహారమును ॥ ౧౪౩ ॥ ఆశన్— దిక్కునందు. పులినతలము— ఇసుకదిన్నె ప్రదేశము ॥ ౧౪౪ ॥ భుక్తముక్త— అనుభవింపఁబడి విడువఁబడినది ॥ ౧౪౫ ॥ దీప్ర— వెలుఁగునట్టి ॥ ౧౪౬ ॥ కుంతల

యగుచు దేవుని మ్రోలన్ ॥ ౧౪౬ ॥ సీ ॥ జలధరశ్యామకుంతలకలాపమునకుఁ జాటిం
పమి యొనవ ప్రసవకలన । దళితనీలోత్పలదళచంచదక్షుల కాటుకలనం బెకాలాంజనం
బు । కుంభికుంభస్థూలకుచమండలికి జ్ఞానముద్రాకర మెముత్యములసరంబు । గగన
సోదరవలగ్నప్రదేశమునకు నొడ్యాణబంధంబె యొడ్డాణమిడుట । గాంగఁదపమాచ
రించినకరలువకంటి । యంగలతికనిరాకల్పయయ్యెనమరె । శారదారంభవిమలా
భ్రసరణికరణిఁ । బ్రకృతిమధురంబులకు వేషరచన లేల ॥ ౧౪౭ ॥ శా ॥ లోకేశస్థిత
లోకవాసకృతిసాలోక్యంబు నర్పింపల । శ్రీకాంతాంఘ్రియుగంబుఁ జేరుతమిసామీ
ప్యంబు సద్భక్తర । తాఁ కారిందనరూపుగా నిలుపుటన్ సారూప్యముల్ బుద్ధినా । కౌక
శ్యైఖుఁగూర్చియు నిట్లు సతిసాయుజ్యంబు నొందుందుదిన్ ॥ ౧౪౮ ॥ శా ॥ స్నానా
నుక్రమవాసితాచల ఝురీసాంద్రాంబువుల్ ధ్యానసం । ధానాధీనవపుర్విలోకనని
తాంతప్రీతసారంగసం । తానంబుల్ మృదుపాదపల్లవతలోద్యత్కాంతిలాక్షార
స । శ్రీనద్ధాచలతుంగశృంగములుమించెం దత్తపస్సంగముల్ ॥ ౧౪౯ ॥ ఉ ॥ అభగ
వంతుఁడంతగరుణార్ద్రమతిన్ సతిమ్రోలనిల్చెన । భ్రాభ్రమదభ్రమభ్రమమనంత
ముశాంతము కాంతివంతమ । శుభ్రమలోభమప్రతిమశోభనశోభియునైన మేను నా ।
నాభరణంబులం గుసుమితామరభూజమనోజరాజిలన్ ॥ ౧౫౦ ॥ ఉ ॥ ఆశరదిందు
బింబసదృశాననమూనశరాసకోటిసం । కాశురమేశు రాగరసకశ్మలగాత్రయుఁ బ్రస్త
నేత్రయున్ । పేశలబంధకైశికయు భీతిముదశ్రునిపాతముఖ్యచే । ష్టాశబలత్వసక్తతను
శంపయునై కనుమ్రింపుదాల్చుచున్ ॥ ౧౫౧ ॥ తే ॥ పృథులవిజ్ఞానరసపూర్ణభృగు
శుకాది । భావనాదీర్ఘికలయందుఁ బరిణమించు । జలజదళనేత్రుపాదాంబుజములు
గేల । భీతమృగపోతలోచన బిగియఁ బట్టె ॥ ౧౫౨ ॥ క ॥ కరకలితనిజపదాబ్జయు ।
విరళతరత్రపయునైన విధుబింబముఖిన్ । వరసంభావితఁ జేసెన్ । గరుణాగుణ

కలాపమునకున్ — కొప్పునకు. ప్రసవకలన — పుష్పలపొందిక. చంచత్ — ఒప్పిదమైన. వలగ్న — నడుము. ప్రకృతిమధురంబులకున్ — స్వభావముచేత మనోహరములైనవానికి ॥ ౧౪౭ ॥ వా కౌశశ్యైఖరున్ — దేవతాశ్రేష్ఠుని — కృష్ణుని ॥ ౧౪౮ ॥ ఝరీ — సెలయేటియొక్క. సారంగ — తుమ్మెదలయొక్క. నద్ధ — నిక్కిన ॥ ౧౪౯ ॥ అభ్రాభ్రము — మేఘకాంతివంటి కాంతిగలది. అనభ్రము — అల్పముకానిది. అభ్రమము — నీటినుదిగలది. అక్షోభము — కలఁతలేనిది. అప్రతిమశోభనశోభి — సాటిలేని శుభములచేత ప్రకాశించునది. ఓజన్ — విధమున ॥ ౧౫౦ ॥ మూనశరాసు — మన్మథులయొక్క. సంకాశున్ — పోలినవానిని. కశ్మల — మురికిలపడిన. ప్రస్త — చలించిన. పేశల — అందమైన. కైశిక — కేలుగంటుగలది. ముదశ్రు — ఆనందబాష్పములయొక్క. నిపాత — పాటు. శబలత్వ — చిత్రవర్ణత్వముతోడ. సక్త — కూడిన. శంప — మెఱుపుగలది. మ్రింపు — మాంద్యము ॥ ౧౫౧ ॥ భావనాదీర్ఘికలయందున్ — మనస్సులనెడి నడబావులందు. పరిణమించు — సంతోషించు — వికసించు. పోత — పిల్ల ॥ ౧౫౨ ॥ విరళతరత్రప — మిక్కిలియుదమైన సిగ్గుగలది.

హారిశౌరికన్నులనగుచున్ ॥ ౧౫౩ ॥ సీ ॥ తనుఁజూచి శిథిలబంధశిరోజయగుటనయ్యతి
వకుముక్తకేశాహ్వయంబు । దయచేసి తత్ప్రార్థితములైన వరములనొసఁగియప్పసి
గాపుటసరబుద్ధి । చిఱుగుబ్బలానిల క్షేత్రరాజమునకునీశానుదిక్కున నిరవుపఱిచె ।
వెన్నుఁడు తనునదిత్రేపల్లెలోరాకతన్నెంచు దౌష్ట్యంబు దలఁచినగుచు । దానికరముల
చేఁబీడితంబులైన । పాండురంగేశు శ్రీపాదపల్లవముల । నంగుళీమధ్యతలరేఖలంటి
యుండు । గంగప్రవహించు నీటిడాంకలను బోలె ॥ ౧౫౪ ॥ క ॥ ఆముక్తకేశదగ్ధ
న । మోముని కులసార్వభౌముయొసఁగునసేక । శ్రీమూర్తిదానఫలము । భామినిశ్రీ
మూర్తిగాఁగఁ బాటింపఁదగున్ ॥ ౧౫౫ ॥ తే ॥ అనుడు వేలుపుఁ దాపసియాసుశీల ।
పుత్రులేచందమున మోక్షమునకుఁ జనిరి । ప్రయుత నందనుఁడెవ్వఁడే పగిది నతఁడు । నృ
హరికృపఁ గాంచెనఁ బలుకు నీలగళుఁడు ॥ ౧౫౬ ॥ క ॥ మునివర విను మత్యద్భుత ।
జనకచరితమైన జననిచనిన పిదపఁద । త్తనయులు మురభిత్పదవ । త్తనయులు గురువా
క్యకరణతత్పరబుద్ధిన్ ॥ ౧౫౭ ॥ శా ॥ భైమీతీర్థనివాసు రాసకుశలున్ బద్మేక్షణున్
యాదవ । స్వామిన్ సామజవత్సలుం గొలిచి యైశ్వర్యంబు నంబొల్చి వా । రామీఁదన్
సకళత్రపుత్రము గదివ్యర్థులైత త్తనూ । గ్రామం బెక్కిరినాఁపుడున్ మఱియు నా బ్ర
హ్మర్షి పల్కెన్ శివున్ ॥ ౧౫౮ ॥ ఉ ॥ హాళిమనంబునం బెరుగ నాలయి బిడ్డయి బంటుబైద
మై । మూలధనార్జనంబు నిలుముం గిటమైగళదష్ట దర్పతన్ । వాలినవారి కెట్టులపవర్గ
ము భర్గ ముకుందుఁ డిచ్చెనిం । కేలకలాసమేలజడలేలకమండలు వేలదండముల్ ॥ ౧౫౯ ॥
క ॥ వారలటుగాక కారణ । పూరుషులై యట్టి సతికిఁ బుట్టుట నొకుడిన్ । జేరిరి గృహ
స్థులయ్యును । సారసదళనయను మేనిసాయుజ్యంబున్ ॥ ౧౬౦ ॥ వ ॥ అనిన నా జగదీశ్వ
రుండు సురమునితో వెండియు నిట్లనియె ॥ ౧౬౧ ॥ ఉ ॥ హారివిచారశీవనినయట్లపురా
కృతపుణ్యసంపదన్ । వారలకావహిల్లె మునివల్లభదుర్లభమయ్యు నయ్యెను । మర్త్యారి
విదారి పేరఁగలయంగలపూనికవారలేలమె । వ్వారు గృహస్థధర్మవశవర్తులు వార
లసౌమ్యముక్తియున్ ॥ ౧౬౨ ॥ సీ ॥ పరిణతయగు నింతి ప్రతికూలగా దేని తనయుం
డు తనయాజ్ఞ దాఁటఁడేని । నిజసహోదరులు వినతులయి మనరేని కోడలోరుపు దక్కి
గోడఁగదేని । కూఁతురీలువునందుఁ గొదవచూపదయేని బుణమనుపాతకంబెనయదేని ।

హారి — మనోహరుఁడు ॥ ౧౫౩ ॥ పసిగాపుటసరబుద్ధి — ధూర్తులైనగొల్లపడుచులయొక్క. గుబ్బలు — స్తనములను. ఇరవుపఱిచెన్ — నిలిపెను ॥ ౧౫౪ ॥ ౧౫౫ ॥ వేలుపుఁదాపసి — దేవముని ॥ ౧౫౬ ॥ మురభిత్పదవత్తనయులు — కృష్ణునిపాదములవలన రక్షింపఁబడుచున్న కొడుకులుగలవారు ॥ ౧౫౭ ॥ రాసకుశలున్ — రాసక్రీడయందు నేర్పుగలవానిని ॥ ౧౫౮ ॥ హాళి — ఆసక్తి. బైద — పిల్ల. గళదష్టదర్పతన్ — గొంతానినగర్వముచేత. వాలిన — అతిశయించిన. కలాసము — కృష్ణాజినము ॥ ౧౫౯ ॥ ౧౬౦ ॥ ౧౬౧ ॥ హారివిచార — మనోజ్ఞమయిన విచారణకలవాఁడా. ఆవహిల్లెన్ — కలిగెను. అమర్త్యారివిదారి — కృష్ణునియొక్క ॥ ౧౬౨ ॥ పరిణత — పెండ్లాడినట్టి

తేజోగరిమపరాధీనతఁ జెడ దేనినిం దాంధకారంబు నెఱయదేని। న్యాయ్యవృత్తుల నమూల్యములగు మెల్లిదాయము నేని। యతిథిసంతర్పణంబింటనమరు నేని। సముచితాచారము సుగోత్ర సాగు నేని। కలదె గృహమేధిధర్మంబు కంటె మేలు॥ ౧౬౩॥ క॥ ఏనోహరమొకరాయుపా। ఖ్యానము గల దేత దర్థ మదియు వివిసినన్। మౌనివర నీ మనంబున। నూనిన జడసుడుగు నచ్చు నుగ్రుఁడు పలుకన్॥ ౧౬౪॥ తే॥ వింధ్యమహాద్రిపోటికి విషధతార। కములు మొలపూసలుగఁ బెరుగమ దీఁదలఁచె। నెన్నఁడట మున్ను కాశిలో నస్నుఁ గొలిచి। ఘటజమగు తేజమింపొందు నుటజమునను॥ ౧౬౫॥ వ॥ అస్తభతపోధన భావవిజృంభితుఁడగు నకుంభసంభవునకు నజస్రశుశ్రూషావికస్వరహృదయంబగు శిష్యసహస్రంబుగల దందుఁ బ్రయతుండను మునితనయు లయుత నియుతు లనువార లప్పారికాంక్షికింద్రబేమా స్పదులయియుండి రంత నొకకాలంబున నమ్మునిలోక పాకశాసనుండు నిజాంతర్గతంబు నిట్లని వితర్కించు ॥ ౧౬౬ ॥ శా॥ ఈ నాశిష్యులలోన వీరిరువురున్ హృద్యానవద్యోదయ। జ్ఞానానూనవిచారవాగ్విభవ తేజఃక్షాంతిశాంతిప్రథా। సానాథ్యంబునఁ గానిపించెదరు మత్పాదాశయుల్ వీరిస। న్మానింపందగుఁ బాణిపీడనవిధానశ్రీలవాలాయమున్ ॥ ౧౬౭ ॥ శా॥ వానోన్నిగ్రహ మెన్నరాఁ కలియు నీర్వట్టున్ గణింప ర్తలల్। మా సెంగాయనరంగముల్ బడలినం బాటింపరట్లుండనీ। యాసాయంబుగ నానిశాత్యయము గానామ్నాయముల్ గ్రోల్చుచో। నాసీనప్రచలాయితంబయిన లేదాహా వితర్కింపఁగన్ ॥ ౧౬౮॥ క॥ వీరలకుఁ దగిన మగువల। ధారుణిఁ బొరయంగలేర ధాత్రృతనయులు। న్నారంటసకరగ్రహణలు। గారఁటఁ గోని వత్తు వారిఁ గమలజు చేతన్ ॥ ౧౬౯ ॥ వ॥ అని నిశ్చయించి యాసత్యవ్రతుండు సత్యలోకంబునకరిగి ॥ ౧౭౦ ॥ సీ॥ శశిరేఖ నైకొన్న సౌవర్ణగిరిపోలె మినుకుఁ జేడియఁ

తులు=అణఁకువగలవారు. ఈలువునంమన్ = మంచినడవడియందు. మొల్లముల మెల్లు=ధనాధిక్యము— మేరలేనిధనము ॥ ౧౬౩ ॥ ఏనోహరము=పాపములనుహరించునది. జడను=ఆలస్యము— సందేహము. ఉగ్రుఁడు=శివుఁడు ॥ ౧౬౪ ॥ ఉటజము= పర్ణశాల ॥ ౧౬౫ ॥ అస్తంభ= నివారింపఁగూడని. అజస్ర= ఎడతెగని. వికస్వర = వికసించిన. పారికాంక్షికిన్ = మునికి. మునిలోకపాకశాసనుండు= మునులసమూహమునకు శ్రేష్ఠుఁడు. అంతర్గతంబునన్ = మనసునందు. వితర్కించున్ = ఆలోచించెను ॥ ౧౬౬ ॥ హృద్య= మనోహరము. అనవద్య=నింద్యముకానిదియునై. క్షాంతి=ఓర్పు. శాంతి=తిన్నఁదనము. ప్రథా=ప్రసిద్ధి. సానాథ్యంబునన్=కూడికచేత. మత్పాదాశయులు=నా పాదములయందాసక్తమయిన మనస్సుగలవారు. పాణిపీడనవిధానశ్రీలన్ = పెండ్లి చేయుటవలని సంపదలచేత. వాలాయమున్ = అవశ్యము ॥ ౧౬౭ ॥ వానోన్నిగ్రహము= వస్త్రములేమి. నీర్వట్టు= దప్పి. ఆసాయంబుగన్= తెల్లవాఱినది మొదలు ప్రొద్దుగ్రుంకునంతవఱకును. ఆనిశాత్యయముగాన్= ప్రొద్దుగ్రుంకినది మొదలు తెల్లవాఱునంతవఱకును. ఆమ్నాయములు= వేదములు. క్రోల్చుచోన్= వల్లించునపుడును. ప్రచలాయితంబు=కూరుకుపాటు. ఆహా= ఔరా ॥ ౧౬౮ ॥ సకరగ్రహణలు=పెండ్లితోఁగూడినవారు— పెండ్లియయినవారు॥౧౬౯॥౧౭౦॥

గూడి మెఱయువాని। నసురేజ్యుఁ బాటించు హాటకాద్రియుఁ బోలె నంచ చెంగటనుండ నలరువాని। శారదాభ్రములంటు భూరిశైలముఁ బోలె దెలుపుగ్రైనే౯తల వెలయువానిఁ। గకుబిభంబుల నీఁదికాంచనాగముఁ బోలె వెలితమ్మిగద్దియ వెలయువానిఁ। బొడవులన్నియుఁ దనయందపొడము వానిఁ। గడయు నడుమును మొదలు నేర్పడని వాని। సచ్చిదానందకందమై హెచ్చువాని। నలువఁ జులుకిత పాథోధి తెలచెనుతుల ॥ ౧౭౧ ॥ క॥ తెలచిన మొలచిన కృపకుం। గలఁచిన మది తోడ నతనిఁ గమలజుఁ డగ్ర। స్థలినినిలిపి పలుకులపస। ధళధళలు ముఖప్రఘూణతలములఁ బొలయన్ ॥ ౧౭౨ ॥ సీ॥ హుంకారములులేవె యుపపురందరహతో త్పాటనంబునకుఁ బాల్పడవుగాక। భ్రూభంగములు లేవె యాభీలవింధ్యగర్వ స్తంభనమునకు రావుగాక। చులుకాకృతులు లేవె జలరాశిని శ్శేషశోషణక్రీడకుఁ జొరవుగాక। జాఠరాగ్నులు రేవె జటితాపి వాతాపితను దాహమున నెఱ్ఱ నపుగాక। నిష్ఠనీమాడికి లోకప్రతిష్ఠగుఱిచి। దుష్టనిగ్రహశిష్టసంతుష్టిహేతు। రోషభీషణ రేఖా నిరూఢగాథ। లీలఁ గ్రీడించు ప్రోడలు లేరుగాక ॥ ౧౭౩ ॥ తే॥ భువనసంభవదుపసర్గ నివహశాంతి। త్వన్ముఖంబునఁ జనఁ బెగ్గతనముతోడ। నిందు ధరుఁడన హరియన నేననంగఁ। బొ్రవు గంటిమి మిత్రావరుణకుమార ॥ ౧౭౪ ॥ సీ॥ అని యాదరించి యమ్ముని వచ్చుటకుఁ బ్రయోజనముఁ దద్విశదోక్తి సరణిఁ దెలిసి। యీవర్థి యగుటకునిది యెంతయని శతానందుండు మున్నొకనాడు నిఖిల। యువతిసృష్టికి నెకుడవుగాక యనితన యాత్మ నిర్మించి గాయత్రియనియు। సావిత్రియనియుఁ బ్రశస్తనామములిడ్డకూఁతులనొసఁగఁ గైకొని యతండు। వారి నటఁ దెచ్చి తన కూర్చువారిఁ గూర్చి। యయుత నియుతుల కెఱఁగింప నందు నయుతుఁ। డొల్లఁడయ్యె నిజోద్యోగ మొల్లకున్న। నియుతునకుఁ బెండ్లిసేసె గన్నియల దోయి ॥ ౧౭౫ ॥ క॥ తనయాజ్ఞ గూడ శతధృతి। తనయామణిఁ గైకొనని హతనయాశయునిన్। మునుచట్టు వెడలనడిచెను। మునికనలికతోరవర్ణముగఁ బలుకొలయన్ ॥

సౌవర్ణగిరి= మేరుపర్వతము. మినుకుఁ జేడియన్ =సరస్వతిని. అసురేజ్యున్ =శుక్రుని. చెంగటన్ = సమీపమునందు. నైనే౯తలన్ = అలంకారములచేత. కకుబిభంబుల= దిగ్గజముల. వెలి= తెల్లని. గద్దియన్ = సింహాసనమునందు. పొడవులు = రూపములు— ప్రాణులదేహములు. పొడము=పుట్టు. కందము=మూలము. చులుకిత పాథోధి= పుడిసిటఁబట్టిన సముద్రముగలవాఁడు— అగస్త్యుఁడు. తెలచెన్ = సంతోషపెట్టెను ॥ ౧౭౧ ॥ అగ్రస్థలిన్ = ఎదుటిప్రదేశమునందు. ప్రఘూణతలములన్ = తలవాకిటిముందరిగదులందు. పొలయన్ =వర్తింపఁగా ॥ ౧౭౨ ॥ భ్రూభంగములు=బొమముడి. స్తంభనమునకున్ =నిలుపుటకు. చులుక=పుడిసిటియొక్క. జటితాపి=బులనుతపింపఁజేయువాఁడైన. ప్రోడలు=నేర్పరులు ॥ ౧౭౩ ॥ ఉపసర్గ =ఉత్పాతములయొక్క. చనన్ =జరఁగఁగా ॥ ౧౭౪ ॥ ఎంత=ఎంతమాత్రము. శతానందుండు = బ్రహ్మ. కూర్చు=ప్రియమైన ॥ ౧౭౫ ॥ శతధృతి=బ్రహ్మ. హతనయాశయునిన్ =కొట్టఁబడిననీతికడనికిపట్టయినవానిని.

౧౭౬ ॥ సీ. ॥ కుటిలాలకములు చీఁకటిప్రోగులగునైనఁ జిచ్చంద్రికాఢ్యముల్ చిత్తగతులు । మధురోష్ఠములు రాగమహితంబులగునైన భావముల్ వైరాగ్యబంధురములు । గురుకుచంబులు గర్వభరితంబులగునైన హృద్దుర్వికారంబులాశయంబు । లలవోకనడలు మాంద్యమయంబులగునైన నంతరంగములు బోధాస్పదములు । పొగరుఁజూపులు చపలంబులగునన్నైన । నిండుమనములు మిక్కిలి నిశ్చలంబు । లవుర వీరలకన నొప్పనతివలందు । నిలిపె సమబుద్ధి ప్రియమానినియుతమౌని ॥ ౧౭౭ ॥ క. ॥ ఈతఁడిటులుండమనుపటి । యాతఁడు హృల్లగ్నగురుకృతానాదరుఁడై । శీతనగసవిధవసుధకు । నేతెంచి మనోగతమున నిటులూహించెన్ ॥ ౧౭౮ ॥ చ. ॥ చిలుకలు కమ్మఁదెమ్మెరలు శీతమయూఖుఁడు దేఁటులాదిగాఁ । గలననవిల్తు సాధననికాయము వేలముపట్టులంగనా । కులమటుగాన దానివిడఁగొట్టక తృష్ణైకదొట్టవీతరా । గులమనివిఱ్ఱవీఁగ దరుకొందఱు బోడలు నానగండలై ॥ ౧౭౯ ॥ క. ॥ జడలుఁటదుట్టం గట్టం । గడవసమంట మేనఁ గట్టఁ గాషాయమ్ముఁ జే । యడవులన వయుతపస్వికిఁ । గడుసౌఖ్యమె కోరుసతికిఁ గలయిక తగునే ॥ ౧౮౦ ॥ సీ. ॥ ఉర్వీధరము లెక్కియుఱుక నేకుచకుంభయుగమెల్లఁగాక తానుఱుకుమనిన । వాఁడిక్రైదువులపైవ్రాల నేనిదుచూపువాల్లొల్లఁగాక తాఁ వ్రాలుమనిన । మున్నీటసుడివడిచునుఁగ నేనతనాభిఁగనన్నొల్లఁగాక తా మునుఁగుమనిన । బెడఁగారుకాలాహిఁ దొడుక నేసూఁగారుతొడుసొల్లఁగాక తాఁ దొడుకుమనినఁ । జెప్పిగురుఁడేమిపనిచినఁ జేయలేనె । కావె తనసొమ్ము మామకకాయకర్మ । గతులు మొత్తోయనం గలిగంబుగట్టు । జంగమననంగనలఁ గూర్పఁ జనదుగాక ॥ ౧౮౧ ॥ తే. ॥ నెయ్యుఁడట్టిపనికినియుతుఁడతగుఁగాక । గృహతకంబె వేఱెకీడుగలదె । గురుహితంబునూఁదియుఁ జెడనేనో వ । ననుచు బ్రహ్మచర్యమయుతుఁడొంది ॥ ౧౮౨ ॥ మ. ॥ సుముఖాంతఃకరణంబు మత్సరము నౌత్సుక్యంబునుం బాసి థా । తమణీదర్పణరీతిఁ జెన్నగఁ దదంతర్లగ్నమై యాదిత । త్వము దీపింపఁ దపంబొర్చు జటిలవ్యాఘ్రుం బనాఘ్రాతపు । ష్పము చందంబగు మేన నూననియమభ్రాష్టాగ్నిఁ దగ్గించుచున్ ॥ ౧౮౩ ॥ క. ॥ సర్వా

చట్టుక్ = శిష్యుని. కనలి = కోపించి. కఠోర = కఠినమైన ॥ ౧౭౬ ॥ చిచ్చంద్రికాఢ్యములు = జ్ఞానమనెడి వెన్నెలలు గలవి. అలవోక = ఒయ్యారమైన. బోధ = తెలివి. పొగరు = వాఁడియైన ॥ ౧౭౭ ॥ హృల్లగ్న = మనసునం దుంచఁబొందిన. సవిధ = సమీపపు. మనోగతమునన్ = మనసునందు ॥ ౧౭౮ ॥ కమ్మఁదెమ్మెరలు = పరిమళముతోడి చల్లగాలి. ననవిల్తు = మన్మథుని. వేలముపట్టులు = శిబిరస్థానములు. తృట్టు = ఆశ. ఎకదొట్టక్ = ఎచ్చఁగా. నానగండలు = సిగ్గులేనివారు ॥ ౧౭౯ ॥ కడవసము = తోలు—కృష్ణాజినము. నవయు = కృశించు. కలయిక = చేరిక ॥ ౧౮౦ ॥ బెడఁగారు = అందగించు. తొడుకనే = పట్టనా. తొడుసు = తగులు ॥ ౧౮౧ ॥ నెయ్యుఁడు = మిత్రుఁడు. గృహితత = గృహస్థత్వము ॥ ౧౮౨ ॥ ఔత్సుక్యము = తమకము. అంతర్లగ్నము = లోపలనాటినది. జటిలవ్యాఘ్రింబు = ఋషిశ్రేష్ఠుని. భ్రాష్టాగ్నిక్ = వేఁపుడుమంగలపునిప్పచేత ॥ ౧౮౩ ॥

తిరిక్తవృత్తియగు । నుర్వీసురసార్వభౌమునుగ్రతపమునం । బర్వెభయజ్వరదాహము । ఖర్వోద్ధతి నిఖిలభువనగర్భములందున్ ॥ ౧౮౪ ॥ క. ॥ మినుమినుకుమినుకుమని వేన్ । బెనుమినుకుల బరణిధరణి బిట్టూటాడెన్ । వననిధులు విరిసెగురిసెన్ । గనగనగనమను చునిప్పుకలు గుప్పలుగన్ ॥ ౧౮౫ ॥ ఉ. ॥ అత్తఱి నివ్వెఱ్ఱోకినటు లౌదలఁ దేల్గొనినట్టిలావయు । నుద్వృత్తగఁ దావివినట్లు విబుధేశుఁడు మాణవకోగ్రనిష్ఠకున్ । జిత్తమునం దపించి యతిశీఘ్రగతిన్ క్షితికేగుదెంచె ద । ద్వృత్తము మాని పంతునసవృద్ధమహీసురవేషధారియై ॥ ౧౮౬ ॥ సీ. ॥ జీర్ణైణకృత్తివేష్టితశాత్రుశబళికావారపేటికలొక్కపటువుపూనఁ । గంబళకటబ్రుసీకాషాయకరకంబులొక్కయంతేవాసియుద్వహింప । నాళ్లికాఫలసారయవసక్తుతండులసూపాదులొక్కశిష్యుండు మోవ । సమిదాజ్యపూరకీచకకుచస్రుక్స్రువచయమొక్కఛాత్రుండు సంగ్రహింపఁ । దలుగుదామెనఁ బెనఁచిన గళముతోడ । జంటవెన్నాడు కేవ్రుతోఁ జాలనలసి । నడచు ధేనువు నొకచిన్నవడుగురొప్ప । నయుతు నాశ్రమవాటమయ్యతిథిడాసి ॥ ౧౮౭ ॥ క. ॥ శిరసువడఁకఁగ దెల్లఁగ । నరసిన గృహమేధినియును నడచెఁదదంగం । బిరవుకొనిపట్టుచాలక । జరకొంతవినిగ్రమించి చనుదెంచ క్రియన్ ॥ ౧౮౮ ॥ వ. ॥ ఇట్లు కుహనాహితాగ్నియుఁ దైర్థికవేషాభినయనిపుణుండు నగు నాఖండలుండు తపఃప్రభావతరంగితంబగు తదాశ్రమంబునఁ బటకుటికామండపమధ్యంబున నధ్యాసించి మాధ్యాహ్నిక క్రియాచరణానంతరంబునం బ్రాణాగ్నిహోత్రప్రీణనంబు ననుసంధించి యతిస్నిగ్ధవర్ణము గ్ధాకృతియుఁ జతురపదవిన్యాసధన్యాసికయునై కవికవితయుం బోలెనున్న హోమధేనువునకుఁ బథశ్రమంబు నోసరించుచు నుచితగతి నొక్కించుక తడవు విశ్రమించి సఛాత్రుండై మెత్తమెత్తన చని యెండకండ క్రొవ్వుడఱుగున త్తఱిసరిత్తీ

అతిరిక్తము = మీఱినది ॥ ౧౮౪ ॥ బెనుమినుకుంబరణి = సూర్యుఁడు. విరిసెన్ = పొంగెను ॥ ౧౮౫ ॥ తేల్గొనినట్టులు = తేలుకుట్టినట్లు. ఉద్వృత్తగన్ = మిగులులేకుండ—అధికముగా. మాణవక = బ్రహ్మచారియొక్క. వృత్తము = వ్యాపారము ॥ ౧౮౬ ॥ జీర్ణైణకృత్తివేష్టిత = పాతకృష్ణాజినముచేత చుట్టఁబడిన. శబళికా = నానావిధమయిన. బ్రుసి = యతులయాసనము. కరకంబు = కమండలువు. అంతేవాసి = శిష్యుఁడు. ఉద్వహింపన్ = మోవఁగా. సక్తు = పిండి. కీచకకుచ = వెదురుబోల. స్రుక్స్రువచయము = హోమము వేల్చుకొయ్యగరిటెలసమూహము. ఛాత్రుండు = శిష్యుఁడు. తలుగు = పలుపు. వెన్నాడు = వెంబడించు. కేవ్రుతోన్ = దూడతో. వడుగు = బ్రహ్మచారి. రొప్పన్ = తోలఁగా ॥ ౧౮౭ ॥ గృహమేధిని = ఇల్లాలు. పట్టు = చోటు. జర = ముసలితనము. వినిగ్రమించి = బయలువెడలి ॥ ౧౮౮ ॥ కుహనాహితాగ్ని = కపటగృహస్థుఁడు. తైర్థిక = తీర్థయాత్రచేయువాఁడైన. తరంగితము = అతిశయించినది. పటకుటికామండపమధ్యంబునన్ = గుడారపునడిమిప్రదేశమునందు. అధ్యాసించి = కూర్చుండి. ప్రీణనంబు = తృప్తిని. ధన్యాసిక = ధన్యత్వముగలది. ఓసరించుచున్ = తొలఁగించుచు ॥ ౧౮౯ ॥ అమృతభుక్ = దే

రంబునకు సాయంసంధ్యాసముపాసనార్థంబు నిర్గమింపనుద్యుక్తుండైముక్తసమాధియగు నయుతునికడకుంజనుటయు నతండతనికి నాతిథేయంబు ప్రియంబున నాచరించిసుఖాసీనుంగావించి యాగమనకారణంబడుగుటయుఁ గృత్రిమముని ధాత్రీసురపుత్రునకిట్లనియె ॥ ౧౮౯ ॥ చ ॥ అమృతభుగాస్పదంబు విశదాప్సరముల్ సవపారిజాతము । క్ష్మామహిజరాజి రాజిత మనంతఫలాయతనంబునిత్యర । మ్యమునగునాకల్యాశ్రమము హైమనగోపరిసీమనుల్లసి । ల్లుమదధివాసమై మదనులోభముఁ గ్రోధము మొల్వదచ్చటన్ ॥ ౧౯౦ ॥ క ॥ శ్రీసఖులుసుగుణరత్నా । వాసులుసమవర్తనప్రవర్తులునయ్యున్ । నాసరివారలు గనిమనఁ । గాసుఖినైయేనొనర్తుఁ గాఁపురమచటన్ ॥ ౧౯౧ ॥ తే ॥ అఖిలధర్మంబులందుగార్హస్థ్యమెన్న । నుత్కటంబనితన్నిష్ఠనోర్పుగలిగి । జగతిఁదీర్థాచరణ బుద్ధిసంచరింతు । ధ్రువతపోగామియీమేను ధ్రువముగామి ॥ ౧౯౨ ॥ ఉ ॥ కంచిభజించి శేషగిరిఁగన్గొనియాదిమరంగధామముఁ గీ । ర్తించిప్రయాగమాధవునుతించిగయాప్రియుశ్రీగదాధరున్ । గాంచికరిన్విషణ్ణగశిఖామణికేకిఁ బ్రణమిల్లివార్ధినే । తెంచిసకొయ్యవేల్పుఁగనిఁ డక్కులతీర్థములెల్లనాడుచున్ ॥ ౧౯౩ ॥ ఉత్సాహ ॥ వచ్చివచ్చి కల్పకంబు వంటి యొంటివానిఁగ । న్నిచ్చవచ్చి గ్రచ్చకాయలెంచియాడువానిమో । విచ్చునచ్చుగంటివానివింటివెన్నముచ్చునన । పచ్చవిల్తుగన్నతండ్రిఁబాండురంగవిట్ఠలున్ ॥ ౧౯౪ ॥ వ ॥ వినియద్దేవాదిదేవు సేవింపంజనువాఁడనై పైజాడసపరిచ్ఛదంబుగా నేగుదెంచితినీవెవ్వఁడవెద్దియభిలషించిభువనభయానకంబగు తపంబాచరించెదు వాచంయమవంశకంఠీరవంబ యీశరీర సాదంబునకు నాది కారణంబగు నీహృదయంబని యుచ్చరించుటన వోపుపొంకుచున్నయది యున్నయట్లనొడువుమనుడు నవ్వడువిట్లనియె॥ ౧౯౫॥ క॥ ప్రయుతుఁడనుమునికుమారుఁడ। నయుతుండనువాఁడనియుతునగ్రజుఁడగత। స్మయవిస్మయావహతపో । నియతివెలుఁగుకలశజన్మునికి శిష్యుండన్ ॥ ౧౯౬ ॥ క ॥ కులశిఖరినిభుఁ బితనకుం । గలశిష్యులలోననెల్లగౌరవమారం । గలశీసుతుండుకరుణా । కలశీతలదృష్టి బెరయఁగామముఁ జూచున్ ॥ ౧౯౭ ॥ ఉ ॥ దాతయుదైవముంగురుఁడుఁదల్లియుఁదండ్రియునైయభేద్యవి । ద్యాతిశయంబురాఁజొనిపి యమ్మునిమున్నొకనాడుధాతృసం । జాతలసత్స్మితాస్యజలజాతల జాతలతాంతసాయక । ద్యోత

౧౮౯. విశదాప్సరము=తేటనీళ్ళసరస్సులుగలది; పరిశుద్ధులయినయప్సరస్త్రీలుగలది. ఆయతనము=ఇల్లు॥ ౧౯౦॥ ౧౯౧॥ ఉత్కటము=హెచ్చైనది॥ ౧౯౨॥ ఆదిమున్=మొదటివానిని. కొయ్యవేల్పున్ = జగన్నాథుని॥ ౧౯౩॥ పచ్చవిల్తున్=మన్మథుని॥ ౧౯౪॥ సపరిచ్ఛదంబుగాన్=పరిజనముతోఁగూడ. సాదంబునకున్=నాశమునకు. వడువు=వడుగు—బ్రహ్మచారి॥ ౧౯౫॥ గతస్మయ=పోయినగర్వముగలవాఁడా॥ ౧౯౬॥ గౌరవము = శ్రేష్ఠము. బెరయఁగాన్ = వ్యాపింపఁగా॥ ౧౯౭॥ ధాతృసంజాతల్ = బ్రహ్మకొమార్తెలను. ద్యోతత్=తోఁపించువా

లనొక్కయిద్దఱుతలోదరులన్ మముఁజూచియిట్లనున్ ॥ ౧౯౮ ॥ క ॥ మీకనికొనితెచ్చితివా । శీకాసనువేఁడియన్నలినసయనలమీ । రోకుజ్జిలారపాణి। స్వీకృతిజ్యేష్ఠానుపూర్విఁజేకొనుఁడనుడున్ ॥ ౧౯౯ ॥ క ॥ అవగుణగణశేవధులగు । ధవళాత్ములకీవుదలఁచిదారాదరణ । వ్యవహృతికిమాటు మొగమిడి । యవుగాదనికొన్నిమాటలాడితినతనిన్ ॥ ౨౦౦ ॥ క ॥ ఆడినఁగూడినకినుకన్ । వీడిసజడముడియుఁ బొగలుచెడలెడిచూపుల్ । పోఁడిమిగొనుసిట్టూర్పులు । వాడిన డెందమును మేనవడియుఁజెమరునై ॥ ౨౦౧ ॥ క ॥ శపియింపఁగఁదలఁచియున । త్తపసియుడిగెఁగఱవఁవలఁచితానెయుడుగుపా। ముపగిదిశిఖవిడినంతనె । విపులామరవిపులకోపవిషముందిరుగన్॥ ౨౦౨ ॥ క ॥ ననువెడలనడిచినాతఁ । మ్మునికివివాహంబొనర్చెమునికనకవిభా। జనకతనుద్యుతివిభవల । వనరుహభవమానసోద్భవలనాకవలన్ ॥ ౨౦౩ ॥ క ॥ సలనలమనుకలశజువె । గ్గలపుంగినుకయును నెసటఁగలవడివడినే । దలయంటిచూచుకొనియే । నిలువెడలితి నాతణంబరయత్రిసభీతిన్ ॥ ౨౦౪ ॥ తే ॥ విషనిభంబులైనవిషయాభిలాషంబు । లెల్లజెల్లఁబెట్టియేను బ్రహ్మ । చర్యధుర్యవృత్తి సవరించుచున్నాఁడ । నుగ్రతపము మోక్షమొందుకోరిక॥ ౨౦౫॥ క ॥ అనుడుదరహాసరసముసఁ।దనవదనజరద్విధుండుతారుణ్యమునై । కొసమందాందోళసమే।ళసముఁనశిరమమరమాయలాఁడిట్లనియెన్ ॥ ౨౦౬ ॥ చ ॥ ప్రయుతుఁడుమత్సఖుండతని ప్రాభవముల్ భవముల్ సుధీజన । ప్రియజనకంబులాగుణగరిష్ఠుని జ్యేష్ఠతనూజుఁడౌట మ । న్నయనయుగంబుహర్షసుధనానైసినుంగనుఁగొన్నపాధుబో । ధయుతభవద్విరుద్ధచరితంబు శ్రవఃపుటసూచియయ్యెడున్ ॥ ౨౦౭ ॥ మ ॥ కులధర్మం బెడలించిశ్రీగురునకున్ గోపంబువుట్టించిమి। త్రులసౌభ్రాత్రనివాసదేశములనీతోఁబుట్టులంబాసిని । శ్చలతన్ ద్రవేలెదవుట్టిగట్టుకొని దుస్స్వాధంబుసుష్మిస్మర । జ్వలనజ్వాలికసోఁకనీకనిలుపన్ జ్ఞానామృతస్యందమున్॥ ౨౦౮ ॥ చ ॥ చలనవిహీనవృత్తిసడిసన్నపరాశరుఁడాదిమైనయ । య్యలయలరాయివంటిహృదయంబులు నీరుగఁజేయుబోయపూ । విలుతునకెంతదొడ్డపనివెన్నెలబిట్టుకాసినంతలో । పిలనకరంగిపొంగు పసిబాలురచిత్తము మెత్తచేయఁగన్ ॥ ౨౦౯ ॥ మ ॥ లలితాగారవిహారులై మణిమయాలంకారులై

రిని॥ ౧౯౮॥ ౧౯౯॥ శేవధులు=నిధులు. వ్యవహృతి=వ్యవహారము॥ ౨౦౦॥ చెమరు=చెమట॥ ౨౦౧॥ ౨౦౨॥ విభాజనక = కాంతినిపుట్టించుచున్న. కవలన్=అమడలను. ౨౦౩॥ వెగ్గలపుంగినుక = అధికకోపము. ఎత్తిన=హెచ్చిన॥ ౨౦౪॥ సవరించుచున్నాఁడన్ = జరుపుచున్నాను॥ ౨౦౫॥ జరత్ = ముదిసిన. కుంద=మొల్లని. ఆందోళన = ఊఁగించుటతోడి. మేళనమునన్ = కూడికతో. మాయలాఁడు = మాయకాఁడు॥ ౨౦౬॥ హర్షసుధనానైన్=సంతోషామృతమున నుభవించెను. శ్రవఃపుట = దొప్పలవంటిచెవులకు. సూచి=సూది॥ ౨౦౭ ॥ ఎడలించి=తొలఁగించి. దుస్స్వాధంబు=బాధింపరానిది. స్మరజ్వలనజ్వాలిక = మన్మథాగ్నిజ్వాల. స్యందమున్ =

శీలవల్లలనాలాలితులై యమూల్యమృదుచేలద్యోతితాకారులై । కలమాన్నప్రియులై సుగంధధరులై కందర్పనింబోనిభూ । తలనాథుల్ జనకాదులొందిరికదా తత్తాదృగానందముల్ ॥ ౨౧౦ ॥ మ ॥ కలలోవార్తలువిప్పిచెప్పెదు క్రియల్ గాథాపురాణార్థముల్ । దెలుపన్ నేర్తురుగాని నేరరుసుమీ తీవ్రవ్రతాచారత । మ్మహాత్ములై యుండెడిముండధారులుసుముక్తుల్ డాయఁగాఁజింతకా । యలకజ్ఞాయముతో యమింతచదరంబౌ తత్పరిష్వంగముల్ ॥ ౨౧౧ ॥ మ ॥ వరసారస్వతపట్టభద్రులు కవుల్ వర్ణించి వర్ణించియున్ । సరసావంతయుఁగానలేరు తుదయోషావిభ్రమాంభోధికిన్ । విరసాంతఃకరణుండవై యెటులుగా నిందించెదో యయ్యత । త్స్మరసాకారముదారమన్మథకళాసర్వస్వశృంగారమున్ ॥ ౨౧౨ ॥ సీ ॥ కీలారమున నుండి పాలింటికే తేర బహుధాన్యములు చేలఁబండి యొరగ । నెడనెడఁ బెండ్లిండ్లు వడుగులు ప్రౌఢమఁగృతార్థులై యర్థించునర్థులలరఁ । బరిచారికాకోటి పనిపాటు పాటింపఁ జుట్టంపు సందడి నెట్టుకొనఁగ । గ్రామమెంతయు నిజప్రాభవంబున మనసత్యనిష్ఠకుఁదన్ను సాక్షిగోర । నిత్యనైమిత్తికములు నిర్నిద్రబుద్ధి । నాచరించుచు హరిభక్తమాత్మభార్య । భక్తినిడభక్తిగొనుచు నిష్కామభక్తిగాని । నిదురవంటిది బ్రాయివంటిదియుఁగాదు ॥ ౨౧౩ ॥ క ॥ అనితనునీక్రియ బోధింప । జనజరఠతపస్విపలుకు చిత్తాభోగం । బునఁ బెనఁగనీక ప్రియతుని । తనయుఁడు తనయుండు బిగివదలకిట్లని యెన్ ॥ ౨౧౪ ॥ ఉ ॥ ఫుక్కిటిరోవరింజదువుల ప్రత్తడిహత్తిన పెద్దనైన మీ । రొక్కొకవేళ పాటవము నొందమిఁ జెందినఁ జక్కఁబెట్టువా । రకటకటయొక్కటన్ బెడఁకియాడినఁగీడన నెవ్వఁడోపుఁబే । రుకుకన నేలు నిక్కచననొక్కఁడు వంకలు నొక్కశక్తుఁడే ॥ ౨౧౫ ॥ క ॥ నిష్కారణముగఁదన్నుబ । హిష్కారము నొందఁజేయు నిల్వలవైరిన్ । దుష్కృతభూతకరణహ్వా । త్పుష్కరుఁడిఁ తఁడనఁగ నన్ను దూఱందగునే ॥ ౨౧౬ ॥ క ॥ మమకారదూరునకుమి । త్రములుగళత్రములు నన్నదమ్ములు ననుబం । ధముల పరిష్వంగముధ । ర్మమె మైకొనమణఁగు సగము నైలయు సగమే ॥ ౨౧౭ ॥ తే ॥ గాఢవిజ్ఞానమయమనోగూఢమైన । నిర్మమునిధై

ధారను ॥ ౨౦౮ ॥ సడిసన్న — నిందింపఁబాని ॥ ౨౦౯ ॥ చేలద్యోతిత — వస్త్రములచేత ప్రకాశింపఁజేయఁబడిన. కలమాన్న — వరియన్నమునందు. తత్తాదృక్ — దానికిఁదగిన ॥ ౨౧౦ ॥ శష్కులులు — చక్కిలములు — కృశించినవారు. ముండధారులు — ఏకదండిసన్యాసులు. తోయము — విధము. పరిష్వంగములు — ఆలింగనములు ॥ ౨౧౧ ॥ సారస్వతపట్టభద్రులు — విద్యలందు రాజులు. ఉదార — గొప్పవాఁడైన. కళా — విద్య ॥ ౨౧౨ ॥ కీలారము — మంద. అర్థులు — యాచకులు. అలరన్ — సంతోషింపఁగా. ప్రాభవంబునన్ — ప్రభుత్వముచేత. నిర్నిద్ర — పరాకులేని ॥ ౨౧౩ ॥ జరఠతపస్వి — ముసలిముని. చిత్తాభోగంబునన్ — మనోవృత్తియందు ॥ ౨౧౪ ॥ ఓవరి — ఉప్పరిగ. చదువుప్రత్తడి — సరస్వతి. (ప్రత్తడి — కీలుబొమ్మ) బెడఁకి — తప్పి ॥ ౨౧౫ ॥ బహిష్కారము — వెలి. దుష్కృతపుష్కరుఁడు — పాపకర్మములు కలవాఁడు ॥ ౨౧౬ ॥ పరిష్వంగము — చేరిక. మైకొనన్ — ఒప్పుకొన ॥ ౨౧౭ ॥ నిర్మముని — మమకారములేనివానియొక్క. కరాళ — భయంకరమైన ॥ ౨౧౮ ॥

ర్యమతనుండు నేరఁడు గణాన । దానధారాకరాళకాంతారదంతి । కుంభముక్తాహారణము నొనఁగూడునెట్లు ॥ ౨౧౮ ॥ క ॥ అసుటిలగుణవాసనతో । నకలిగిమరువంపు లేఁగొనయుఁబోలినశ్రీ । శుకునెన్నరేమిసారెజ । నకునెంతురు పరముఖోపనతవిజ్ఞానున్ ॥ ౨౧౯ ॥ చ ॥ మునిజనభాగధేయమగు మోక్షముపక్షములేక పల్కినీ । వనఘవిచారసారెగొనియాడెదు బూడిదబొట్టువోసి యీ । చెనఁటిగృహస్థధర్మము దిచిమ్మెటసింగమెగాజురత్నమే । కనకశలాటుకాధమము కల్పఫలంబె చలంబులేటికిన్ ॥ ౨౨౦ ॥ ఉ ॥ సంపద చేతఁగానికొనసాగవు సువ్వెగృహస్థధర్మముల్ । సంపద పూర్వజన్మవికసత్సుకృతంబునఁగాని చేరదా । సంపదచేరియున్ స్మరవశంవదుఁ జేయు మహాత్ము నేనియున్ । జంపతునన్నఁగన్నుసిమి చంపుడు ముంపుడు బోధగాథలన్ ॥ ౨౨౧ ॥ శా ॥ కందర్పాస్త్రములంచు నంచితతటిత్కాండంబులంచున్ సుధా । మందస్యందములంచు కాంచనలతామత్తల్లులంచున్ సుధీ । బృందంబుల్ ధ్వనినిండలం దెగడు నీబింబోష్ఠులం దెల్లనా । నందాభాసమె కాక భాసితచిదానందంబు పెంపొందునే ॥ ౨౨౨ ॥ చ ॥ కురులసిరుల్ మెఱుంగుఁజనుగుబ్బలనిబ్బరముల్ మొగంబువి । స్ఫురణములింద్రనీలమణి భూధరశృంగసురంగలాంఛనా । దరవశదృష్టిఁ జూచెద వుతాపసవంశవతంసతజ్జరా । భరమునవచ్చు తెల్పుఁబడు పాటువళీవలనంబునుండఁగన్ ॥ ౨౨౩ ॥ క ॥ కులమొల్లగోత్రమొల్లన్ । గలకంతులనొల్లనొల్లఁగలుములుబాధా । నలహుతదుర్భవబాధా । నలమతినైకందునొకధనముచేననుచున్ ॥ ౨౨౪ ॥ క ॥ ఒకటికిఁ బదియుఁ బదింటికి । నొకనూఱును గాఁగ దనదు యుక్తులకుఁ జలిం । పకనోడువువడువుద్ధృతని । ష్ఠకునలరియుఁబలుకుఁగపటసంయమికినుకన్ ॥ ౨౨౫ ॥ సీ ॥ పందకుఁబోటులో భగ్రస్తునకుసిఁగిబోయకుఁగరుణనపుంసకునకు । నంగనాసుఖము నెఱింగించు తెఱఁగయ్యె నాబుద్ధి నీయందు నాటకునికి । నెటువైనఁగమ్ము నీవిదివో లునిదివో లదని తెల్పఁ దెలియనేయసదుఁబోడువ । నిమ్నాభిముఖమైన నీటి నెవ్వాఁడో పుత్రిప్పి యెప్పగుచోటఁ దిరుగఁజేయ । నలమిగుడిగ్రమింగు వానికిఁ దలుపులప్ప । డములుగాకుండు నేయగస్త్యముని పనువు । మీఱియూరకిగుర్పనమిన్నముట్టు । నింతమేటికి నామాట యెంతపాటి ॥ ౨౨౬ ॥ ఉ ॥ వ్యాససుతాదులందలఁచి వాసికిమంగలకత్త్రిమింగదా । సాసలనట్టు చాఁచెద దెయందని పంటికిబొందితో నక్కై । లాసము

ఉపనత — పొందఁబడిన ॥ ౨౧౯ ॥ భాగధేయము — భాగ్యము. చెనఁటి — వ్యర్థమయిన ॥ ౨౨౦ ॥ ఉసిమి — పులిమి — కప్పి. ముంపుడు — ముంచునట్టి ॥ ౨౨౧ ॥ తటిత్కాండంబులు — మెఱపులసమూహములు. స్యందములు — ధారలు. మత్తల్లులు — శ్రేష్ఠములు. తెగడు — నిందించు ॥ ౨౨౨ ॥ నిబ్బరములు — బిగువులు. వళీవలనంబు — కడుపుమీఁదిముడుఁతలచుట్టుకోలు ॥ ౨౨౩ ॥ ౨౨౪ ॥ ౨౨౫ ॥ పంద — పిఱికి. పోటు — యుద్ధము. ఈఁగి — దానము. అసదుఁబోడువ — అల్పదుష్టుఁడు. నిమ్నాభిముఖము — పల్లమునకుఁదిరిగినది. పనువు — ఆజ్ఞ. ఇఁగుర్పనన్ — చిగిరించుట

చేరఁజూచెదుచలంబదియేమి ఫలంబటంచునా । భూసురుఁడీను వెంచి మునిపుత్రికఁ
బాసి తొలంగి వెండియున్ ॥ ౨౨౭ ॥ తే ॥ కామధేనుముఖంబునఁ గార్యసిద్ధిఁ । బడ
యనూహించి మాయలు వన్నిచనియె । వినుము నిశ్రేష్ఠ తపము గావించువారిఁ । గనిన
దల యేర్చుఁగాదె యాఖండలునకు ॥ ౨౨౮ ॥ సీ ॥ ఉద్యదుత్థాన సముద్యోగమాత్రావ
శిష్టచేతస్స్వారదష్టదర్భ । క్షుతికృదుగ్రధ్వాంక్షతతినివారణవిధాత్వరమాణవాలాగ్ర
దంశపిహిత । నాదృతాధశ్శయనారంభ విస్రంభగళకంబళాభోగఁ గాతరాక్షి ।
నేకపార్శ్వస్థితిస్వీకారనిర్భగ్నచర మోరుకరశల్యసాంద్రబాష్ప । దుగ్ధసేవాసమయ
బోధముగ్ధవత్స । పీడితాపీనపర్యంతపృథులదామ । వేష్టితగ్రీవనటచూచె విప్రుఁడా
కపి । యర్జునినిజోటజప్రఘాణాంతరమున ॥ ౨౨౯ ॥ క ॥ చూచియిది యెల్ల మొన్న
టి । వాచంయము వేల్మిగిడ్డ వడువొందెడునీ । నైచికికి నెట్లొకో యీ । నీచత వాటిల్లె
నిన్న నేట నెయనుచున్ ॥ ౨౩౦ ॥ చ ॥ మతిఁగృపగ్రమ్మ బాడబకుమారశిరోమణి
యుద్ధరించె భూ । పతితఁ దపస్వి రోహిణిసపాయపరంపరఁ బాచి సాఁకియూ । ర్జితబలఁ
జేయఁగాఁ దలఁచి శిష్టహితన్ గలికాలజాతదుస్స్థతఁ బడు ధర్మదేవత శతచ్ఛదలోచనుఁ
డెత్తుకై వడిన్ ॥ ౨౩౧ ॥ క ॥ పడబడఁ బాయుచు గడగడ । వడఁకుచు మొదవింత నిలిచె వన
జాక్షుఁడు మున్ । వెడలింపఁగ జలనిధి వెలు । వడియించుక దెలియువుడమి పడఁతియుఁ
బోలెన్ ॥ ౨౩౨ ॥ చ ॥ పదములకొంకు వోఁ బసికి ప్రకటలస్రుక్కెడలించి దంశివం ।
శదమన వృత్తిరింపొసఁగి సాస్నన ఖంబుల దువ్వి నెత్తురుల్ । చిదికె [illegible] గండ్ల భూరజ
ముచిల్కముఖస్థతృణంబు దొర్చి చిఁ । మ్మొదవు మృదుక్రియన్ నడపి ముంగిటఁ బండిటి
రాటఁ గట్టుచున్ ॥ ౨౩౩ ॥ క ॥ చేతోజహాయచ్ఛాయా । పాతాసహమైనమంచి పచ్చిక
యువిని । ధ్రో[illegible]కల ఘాతదండవి । ధాతులిత జలంబులందపసి ప్రియమెసఁగన్ ॥ ౨౩౪ ॥
సీ ॥ పడఁబడనెత్తఁ బొల్పడియుసిక నాసనాభ్యాసనైపుణశక్తిఁ బట్టువదలె । నులపాం
కురములేర్చియులుపవట్టెడు పూనిక గుశపల్లవాహృతికుంటువడియె । సడలంగమె
డరజ్జుగడువడి విడుతమినక్షుసూత్రవృత్తియు వులఁజనియెఁ । బొలయూడ్చి తీసుటకుఁ
బొలయువుల్లులఁ బోవనదలించు హుంకృతిఁ జెదరె మంత్ర । మూసలన్నియు మొదలంటఁ

యుంచు—మొలకెత్తినప్పుడే ॥ ౨౨౭ ॥ ౨౨౮ ॥ తలయేర్చున్—తలనొచ్చును ॥ ౨౨౯ ॥ ఉత్థాన—లేచుటకు. దష్ట—కఱచిన. క్షుతికృత్—గాయము చేయుచున్న. ధ్వాంక్ష—కాకులయొక్క. విధా—పనియందు. దంశపిహిత—అడవియీఁగలచేత కప్పఁబడినది. విస్రంభ—మైత్రిగల. గళకంబళ—గంగడోలుయొక్క. కాతర—వెఱచిన. చరమోరు—వెనుకటి తొడయొక్క. అర్జునిన్—ఆవును ॥ ౨౨౯ ॥ వేల్మిగిడ్డ—హోమధేనువు. వడువు—విధము. నైచికిన్—ఆవునకు ॥ ౨౩౦ ॥ రోహిణిన్—ఆవును. దుస్థతన్—పేదఱికమునందు—హీనదశయందు. శతచ్ఛదలోచనుఁడు—విష్ణుఁడు ॥ ౨౩౧ ॥ మొదవు—ఆవు ॥ ౨౩౨ ॥ కొంకు—దడ. స్రుక్కు—ముడుఁత. సాస్న—గంగడోలు. గండ్లన్—గాయములందు. చిల్క—చల్లి. రాటన్—కంబమునందు ॥ ౨౩౩ ॥ ౨౩౪ ॥ ఉలపాంకురములు—గడ్డిమొలకలు. ఉలుప—కానుక. కుంటుపడియెన్—నిలిచిపోయెను. పొల—

గోసియున్న । గోఁచికట్టునకటువంటి గోడవగడవ । రాకమెడఁజుట్టుకొనియె నూర
కయకార్య । కరణశీలుర కెప్పాటఁగల డెసుఖము ॥ ౨౩౫ ॥ చ ॥ విబుధతపోధనేంద్ర
విను వేయువిధంబుల నాతఁ డేదనే । చిబలవిభేదినై చికివిశృంఖలనైఖిల మైత్రిఁ బోలె వే ।
గబలవిహీనతాత్రియుడు గంగడుఁ గ్రోవ్వననివ్వటిల్లి బీ । దబలిసి బందికాఁడగు విధం
బునఁ గ్రిమ్మరునట్టు హాటవిన్ ॥ ౨౩౬ ॥ ఉ ॥ గుండువలెన్ బలీయమగు గోడియతోఁ
జరింపనారఁగాఁ । బండినబబ్బువంటి పసిభాసిలు మైసిరిచూడిక కెంతయున్ ।
బందుపునర్పనల్పగతిపాలజనింపన మాంసమీనకున్ । వెండియు నిల్చెఁ జాలుదధిపిచి
మణీఘృణి హొచ్చ చాడ్పునన్ ॥ ౨౩౭ ॥ ఆ ॥ వత్సయుతయు గర్భవతియునై మూ
హాయి । పతివ్రతంబునణఁపవార్చియుండెఁ । గంజగర్భతర్ణకయు జగద్గర్భయు ।
నైనయసురఁ బాయువుటావుఁ బోలె ॥ ౨౩౮ ॥ క ॥ లోచనవికృతి ముకురమున । గో
చరమగు పగిదిఁ గపటగోచరితము దన్ । మోచిన వాచంయమి సుతుఁ । డేచిన నె
వ్వగల బొగిలి యిట్లూహించెన్ ॥ ౨౩౯ ॥ సీ ॥ వత్సనాభిగంధవహము వ్యోనీయావు
పైగాలినీవారపాకములకుఁ । గఠినకుద్దాల వక్త్రములయ్యె నీజన్నెమును డెక్కల
కందమూలములకుఁ । జటులదవానలచ్ఛటయయ్యె నీగిడ్డకటుజిహ్వ బర్హిస్సి కాయ
ములకు । నారణోచ్చారణోద్ధతులయ్యె నీతోఁకంతహుంకృతులేణ గర్భిణులకు ।
నాకు మొగమోడియాఁగాదనరు తపస్వి । లేలయీ మైలవుపాయకదూలదీని । వత్స
యుక్తముగ నీవనీవాటమునకు । లాడిగావింతునంతఁ దొలంగుదూఱు ॥ ౨౪౦ ॥ ఉ ॥
దండమెదీని వాలధిసుధాసిభవాఃకరకంబెదీనియీ । కుండపొదుంగు దీనిముకుఁ గ్రోలు
లుభూమిబిలాంతరంబులే । గండపటంబెదీని మెడకంబళమంచుఁ దృజించె రోసియ ।
కొండొకబ్రహ్మచారి మదిగూకులు వత్తులునై యసద్గతిన్ ॥ ౨౪౧ ॥ తే ॥ కేవువా
పి[illegible]బట్టి లంకియకుఁ దార్చి । తోలవియఁగొట్టి మెడనొకటితుండుగట్టి । [illegible] వెడలించెఁ
దలత్రొక్కుకేలఁ దొట్టి । మారి వెడలించువడువున మాణవకుఁడు ॥ ౨౪౨ ॥ క ॥ అధే
నువుతత్కృతబహు । బాధలసక్రోధయగుచుఁ బరతత్వసము । ద్బోధకబోధకలితుఁ

మాంసము. పొలయు—చుట్టుకొను. గోఁచికట్టునకున్—బ్రహ్మచారికి. గొడవ—దుఃఖము ॥ ౨౩౫ ॥ విధన్—పోషింపఁగా. చిబి—బలిసి. విశృంఖలత్వ—అడ్డములేనిదయి ॥ ౨౩౬ ॥ సమాంసమీనకున్—ఏఁటదూడ నైనదియాయావునకు ॥ ౨౩౭ ॥ మూహాయి—ఆవు. వార్చి—ప్రతిష్ఠించి. తర్ణక—[illegible] దూడగలది ॥ ౨౩౮ ॥ ముకురమునన్—అద్దమునందు. నెవ్వగలన్—అధికవిచారములచేత ॥ ౨౩౯ ॥ వత్సనాభి—వగనాభియను నొకవిషము. నీవారపాకములకున్—నివ్వరిపంటలకు. జన్నె—ఆవు. డెక్కలు—గిట్టలు. గిడ్డ—ఆవు. బర్హిస్సు—దర్భ. ఆరణ—గర్భస్రావము గలిగించెడి వేదమంత్రములయొక్క. తోఁక—ఆవు. దూల—తీఁట. లాడి—బలి ॥ ౨౪౦ ॥ వాలధి—తోఁక. గండపటంబె—తెరచీరయా. కొండొక—చిన్న. కూకులువత్తులునై—మిక్కిలి కలవరమునొంది ॥ ౨౪౧ ॥ కేవు—దూడ. [illegible]—అఱవఁగా. లంకియ—పెన. దార్చి—కూర్చి. తొట్టి—పట్టి. మాణవకుఁడు—బ్రహ్మచారి ॥ ౨౪౨ ॥ ౨౪౩ ॥ పొదరు—పొద. వల్మీబిలము—పుట్ట

డగు। వాధూలమునీంద్రుఁ డుండువనముఁ గనఁబడియెన్ ॥ ౨౪౩ ॥ క ॥ పులియున్న
పొదరు మొసలికిఁ । నెలవగు బలుమడువుఁ దాఁచు నిల్చిన వల్మీ । బిలమన నమ్మునివసనము।
వ్వలనం జోరఁ జనదు వాసవప్రభృతులకున్ ॥ ౨౪౪ ॥ శా ॥ ఆమాయాగవి మట్టి
నట్టడవిలో నత్యద్భుతిన్ రేసి మ । ధ్యేమార్గంబున నభ్రగర్భితను రాద్రింబోలి వల్మీకరే।
ఖామేగ్నాకృతి నున్న యున్నతతపఃకౌశల్యశల్యున్ గత । వ్యామోహున్ జిరజీవి దేవ
తులితున్ వాధూలవాచంయమున్ ॥ ౨౪౫ ॥ ఉ ॥ మట్టిన బిట్టు మిట్టిపడి మానిసము
త్థితుఁడయ్యె మేనిపై । పెట్టిన పుట్ట నెట్టవిసి బీఁటలువాఱ శ్రవశ్శకుంతముల్ । చట్టుప
లెత్తి ముందటికి సాఁగఁ దలంప జటాచ్ఛటాచ్ఛవిన్ । త్రుట్టెలుగట్టి నిద్రిలు మరుద్భుగధీశ
కులంబు మేలుకొనన్ ॥ ౨౪౬ ॥ మ ॥ కసవుం దీవలు దావపావకశిఖౌఘంబుల్ ప్రకా
శింపవె । కసనమై తోఁచిన కొండ చందమున దీర్ఘశ్మశ్రుచంచచ్ఛటా । విసరక్రోధర
సాగ్రమూర్తియగుచున్ వృద్ధవ్రతిశ్రేష్ఠుఁడా । త్మసమీపస్థితహస్తముక్తసురభిన్ ద
ద్వర్ణి వీక్షించుచున్ ॥ ౨౪౭ ॥ ఉ ॥ ఓరి దురాత్మ యోరి వినయోజ్ఝిత యోరి మదాం
ధ యెందునే। వారికిఁ జేర రాదు మనువారికి నావనమిప్పు డొచ్చి జం। ఘోరికృతోపఘాత
శతహార్యముగాని మదీయ ఘోరదు । ర్వారసమాధిగౌరవము వమ్ముగఁ జేసితి వాసుర
క్రియన్ ॥ ౨౪౮ ॥ తే ॥ వృద్ధుఁ బ్రణిధానసర్మగ్ను బుద్ధిబలవి । హీను నన్నిట్లు చేసితి
గాన నీవు । నిట్టిపాపంబు నీరూపు నీవిధంబు । నదటు నుడివోయి భేకంబ వగుమ నవు
డు ॥ ౨౪౯ ॥ శా ॥ ఆపృథ్వీసురసూతి తత్పదసరోజానమ్రుఁడై యిట్లనన్ । గోపా
టోపమడంపుఁ డీరలిగినన్ గొండల్ వడున్ వారిధుల్ । రూపేదున్ ధరవ్రయ్యు మిన్నొ
రగు మహాప్రవంబునా నెంతని । స్థాపద్మాసన లెస్సగాఁ దెలిసినన్ శాపాగ్ని చేఁగాఁ
పవే ॥ ౨౫౦ ॥ క ॥ తఱుఁగని లయశిఖవనినిను । నెఱుఁగుదు వాధూలమునికి లేశనిజ
ముగా। నెఱిఁగి యెఱిఁగి తనయాదల । కొఱవిం గొని గోఁకదివురు కుమతియుఁ గలఁడే॥
౨౫౧ ॥ ఉ ॥ ఉద్ధతి దక్కి యొక్క యెడ నూరక యుండఁగ నీనికంధరా । బద్ధమహాహి
నీకపిలఁ బాపఁ దలంచితి నొండులేదు దీ । నోద్ధరణాతిసాంద్రకరుణోదధివీచిసమృద్ధి
మైన నీ బుద్ధికిఁ జేర్పఁగాఁ దగునె ఘోరదవానలకీలఖేలమున్ ॥ ౨౫౨ ॥ వ ॥ అనిము
నితనయుండు ధేన్వాగమనాది తదుచ్చాటనాంతంబుగాఁ గల తనవృత్తాంతంబు విన్న

కలుగు ॥ ౨౪౪ ॥ గవి—అవు. మట్టెన్—త్రొక్కను. రేసి—విజృంభించి॥ ౨౪౫ ॥ మిట్టిపడి—
ఎగిరిపడి. నెట్టు—కప్ప. అవిసి—పగిలి. బీఁటలువాఱన్—బద్దలుకాఁగా. శ్రవశ్శకుంతములు—
చెవియందలిపక్షులు. చట్టుపలు—రెక్కలు. త్రుట్టెలుగట్టి—గుమిగూడి. మరుద్భుక్—పాముల
యొక్క ॥ ౨౪౬ ॥ తద్వర్ణిన్—ఆబ్రహ్మచారిని ॥ ౨౪౭ ॥ హార్యము—హరింపఁదగినది. వ
మ్మగన్—వ్యర్థముగా ॥ ౨౪౮ ॥ ప్రణిధానసర్మగ్నున్—ధ్యానయోగమునఁ దమునిఁగినవానిని॥
౨౪౯ ॥ తఱు—మీరు॥ ౨౫౦॥ లయశిఖి—ప్రళయాగ్ని. తిఱురు—భయపెట్టుంచు॥ ౨౫౧॥ కంధరా
బద్ధమహాహిన్—మెడను గట్టఁబడిన పెద్దపామును ॥ ౨౫౨ ॥ ౨౫౩ ॥ ప్రస్ఫుటత్—చలించుచు

వించుటయు నూహించి యాత్తఁ గుంచితంబున యథార్థంబుగాఁ గనుంగొని ॥ ౨౫౩ ॥
మ॥ భ్రుకుటీభీషణఫాలభాగుఁడు తనుప్రోద్భూతఘర్మాంబుబిం । దుకుఁడున్ బ్రస్ఫుటదో
ష్ఠపల్లవుఁడు చేతోభీతికృల్లోలతా । రకఘూర్ణన్నయనుండుగాక శమసారస్మేరుఁడ
య్యెం దప । స్వికులగ్రామణి చిచ్చు చంద్రుపొడవై చెన్నొందు చందంబునన్ ॥ ౨౫౪ ॥
క ॥ సప్రణయుఁడగుచు మునిలో । కప్రవరుం డాదరించెఁ గనికరమునన । వ్విప్రకు
మారుఁ దృగంచల । విప్రుషములుగా వెయవని విబుధాగ్రహముల్ ॥ ౨౫౫ ॥ ఉ ॥
ఆవసుధామరప్రభవు నమ్ముని యిట్లను వత్స విన్ము నా । భావపథంబునన్ నినుఁ బాపు
నిఁగాఁ గన్గొంటి నాగ్రహ। వ్యావృతచిత్తవృత్తి నిటులాడితి మీఁదరయంగలేక నా ।
యీవచనంబు తప్పదనయం బిదమూర్ఘత నన్ను మోచుటన్ ॥ ౨౫౬ ॥ చ ॥ వగవకుమ
న్నదైదగతి వచ్చిన కీడు దలంచి నెమ్మదిన్ । బాగులకుమన్న కర్మముల పోకకు భోగమె
హేతువన్నవి । శ్వగురు గిరీంద్రవత్సలు దివానిశమున్ దలపోయుమన్నమే । లగు హ
రిభక్తియుక్తులకు నాపద రాదు గదన్న యెన్నఁడున్ ॥ ౨౫౭ ॥ సీ ॥ జలధరంబన నెద్ది
పొలపంబు వ్రాల్చుం చునిల్లాలి మెఱుఁగుల మొల్లములకు। మున్నీరనఁగ నెద్ది మొలచుట కావా
లమాణిక్యపూసలు వోని యాత్మజాలకు । నీడ ప్రామఁగ నెద్ది నిలువనీడై తోఁచు నాఁకటను
దుద్విజావళులకుఁ । దాఁపన నెద్ది యాధారమాదివిచారఁ బితృవర్యులకుఁ గుంటిపిచ్చ
కలకు। నట్టిగృహమేధిధర్మంబునందు నీవు । గుత్స సేయుట నీరీతి గొడవ యొదవె । నొప్పు
గతి నొప్పఁగనఁ గల్గ దుద్ధతులకుఁ । గసరి సైపచ్చు ప్రాళ్లు మైగాలిదైన ॥ ౨౫౮ ॥ క ॥ ఏనింత
వాఁడనే నయి । పూనుదునఁట యెద్ది గాఁకఁబోయెడు వనిసుం । తైన ఫలమందఁ దీరదు। మా
నవులక కాదు వినుమ మర్త్యులకైనన్ ॥ ౨౫౯ ॥ సీ ॥ మునులను స్తంభమునఁ దనుఁ గొల్వఁ
దగువానిఁ బ్రహ్లాదుఁ బ్రోవఁ బాల్పడినవాని । ద్వాత్రింశదురుభుజాస్తంభాఢ్యుఁడగు
వాని నశ్వత్థమూర్తి నైజ యులరువాని । చక్రంబు చే[illegible]జనముఁ బ్రోచెడువాని వివిధా
యుధంబుల వెలయువాని । నలఘుదివ్యాకల్పములఁ జూడఁగలవాని భీమరథ్యాపగాసీ
మవాని । వివిధకథలవాని వివిధరూపంబుల । వానినిలిచి కొలుచువానివాని । శ్రీనృసిం
హదేవు సేవింపు భేకంబ । వై తదంఘ్రి[illegible]యాలమధివసించి ॥ ౨౬౦ ॥ తే ॥ దర్దురాం
గనయందు సంతానసిద్ధి । నీకునగుఁ గొంతకాలంబు నిర్గమింప । దాన నీదు పితౄణం

న్న. భీతికృత్—భయము నుగలుగఁ జేయుచున్న. లోలతారక—చలించుచున్న కనుగ్రుడ్లతో.
ఘూర్ణన్నయనుండు—తిరుగుడుపడుచున్న కన్నులు కలవాఁడు. స్మేరుఁడు—చిఱునవ్వుగలవాఁ
డు. పొడవు—ఆకృతి॥ ౨౫౪ ॥ సప్రణయుఁడు—ప్రీతితోఁ గూడుకొన్నవాఁడు. విప్రుషములు—
తుంపురులు. అవనివిబుధ—బ్రాహ్మణునియొక్క ॥ ౨౫౫ ॥ వ్యావృత—మిక్కిలి యావరింపఁ
బడిన. మోచుటన్—పొందుటచేత॥ ౨౫౬॥ బాగులకుము—తలంపకుము॥ ౨౫౭ ॥ పొలపంబు—
వ్యాపనము. మొల్లములకున్—ధనములకు. అవాలము—పాదు. అతిపూసలు—ముత్యాలు. ద్వి
జావళులకున్—పక్షిసమూహములకు; బ్రాహ్మణపఙ్క్తులకు. తాఁప—మెట్టు. కుత్స—నింద—
రోఁత. గొడవ—దుఃఖము ॥ ౨౫౮ ॥ సుంత—కొంచెము॥ ౨౫౯ ॥ ౨౬౦ ॥ దర్దురాంగన—అఁడు

బుతలంగి శాప । మోక్షసంప్రాప్తియును గల్గు నాత్మనంబ ॥ ౨౬౧ ॥ వ ॥ అని యివ్విధంబున వాధూలుండు శాపావధి నాడి వియచ్చాటువు నాశ్వాసించి విశ్వావిర్భూతజనకంబగు నంబురుహప్రియమండలంబు భేదించికొనుచుం జని యపవర్గసామ్రాజ్యసింహాసనాసీనుండయ్యె నిచ్చట వియచ్చరధేనువు నేలినవాని పనిసఫలంబు చేసి ఫలోదయంబున నలంకరించె. ప్రయుతసుతుండును విఫలప్రయత్నుండై యయత్నసంప్రాప్తంబగు నిజవ్యసనంబున నసురసురయ్యును సాయంసమయ కుముదంబు చందంబున గొంతకొంత తచ్ఛాంతివచనంబుల వడ దేరినవాఁడై జగత్త్రితయపవిత్రీకరణంబగు పాండురంగక్షేత్రంబునకుం జని ॥ ౨౬౨ ॥ క ॥ భీమరథి దొట్టి తీర్థ । స్తోమంబుల నెల్లం దన్నువు దోఁగించి ముని । గ్రామణి మహానాభీరశి । ఖామణిమణిసౌధరాజగర్భాగతుఁడై ॥ ౨౬౩ ॥ సీ ॥ సురతరుప్రసవరింఛోళిమాళి వినీల జలదంబులోని క్రొందళుకు లెసఁగ । మొగము వెన్నెల వేటి మొగరేటి మగమీలగతి పక్ష్మలాక్షియుగ్మకము మెఱవఁ । గటియ నెమ్మేను చీకటిమాఁకుఁ బాఁకుబంగరుతీఁగ క్రియఁ దూలఁగద్రుశాటి । యుడుపథంబున జాఱు సురరత్నతతిభాతి పెడహారముల పెనవుడమిఁ దాఁక । నచ్చరలు వీవనలు వీవ నంగరాగ । వాసనలు భూషణార్చుల సేస లెసఁగఁ । బిఱిఁది దెసనున్న రమమీఁద నారగి ధవళ । చలదళచ్ఛాయనుండు విట్ఠలు నుతించు ॥ ౨౬౪ ॥ ఉ ॥ ఫాలముచక్కవంక నెలపైవెలుఁగొందెడు లోహితాంగునిక । బోలఁగఁ గంబుగర్భమునఁ బొల్పగు నీలము లీలఁ గంధరా । కాళిమ యుల్లసిల్లవిధుఖండము కెంజడ కెంపుఁ దమ్మిలో । బాలమరాళమట్లు లరభాసిలు ఫాలిలలాటపట్టికక్ ॥ ౨౬౫ ॥ మ ॥ నలినాస న్నలినాసనాననవు రాణస్థానముల్ డాయని । మ్ములబల్సాయలబోరుతల్పులధరంబుల్ గెంపువాచూరులుక్ । గలవిద్వద్వదనాంతరాళ నవరంగత్కోణిరాణించును । జ్జ్వలవజ్రవ్రజశంఖసంఘనిభభాషాయోషజిహ్వాస్థలిక్ ॥ ౨౬౬ ॥ సీ ॥ లలితకుంతల శైవలము ముఖాంబువబింబ మధరాధరప్రవాళాంకురంబు । చపలస్వభావలోచన మహామీనంబు కమనీయకంధరాకంబుకంబు । గర్వితస్తనకనత్పర్వతాభోగంబు విశదత్రివళిభంగవిలసనం

బు । మధ్యవృంతావర్తమహితంబు కటితటీద్వీపంబు పృథులోరుద్విజకరటి । కరము పదకూర్మపృథుకంబు గ్రమ్మనఖర । మణికలాపంబున గుచు నేమగువ మాను । భూరిసౌభాగ్యసంపదఁబోలుఁ దండ్రి । నాసుధాంభోధిపుత్త్రి బాహాంతరమున ॥ ౨౬౭ ॥ మ ॥ సితకీరస్ఫటికాక్షమాలికలు గెంజేదోయి సంధించి భా । రతివామాంకతలంబు నక్సతతముక్ రంజిల్లఁ గల్లోలసం । గతహంసోత్తమఫేనపఙ్క్తియగు గంగావాహినిం దాల్చునై । వతశైలంబునఁ దేజరిల్లు నలవిశ్వస్రష్టనాభిం దగక్ ॥ ౨౬౮ ॥ తే ॥ రత్నసందర్భగర్భయీరత్నగర్భ । చరణపీఠంబుగా నున్న సకలభువన । మయునిని నుఁగంటి దేవనాభయములుడిగ । ననితపసిప్రీతిఁ గంసాళియాఁతిఁబోగడి ॥ ౨౬౯ ॥ క ॥ అటఁ జనివటువుత్తరది । క్తటమునఁ గనుఁగొని యోఁ దరళతరతరుమూర్తిక్ । బటునఖరశైత్యమున నా । రటముడిపి సురారి నేలఁ రసికున్నృసింహుక్ ॥ ౨౭౦ ॥ క ॥ శాశ్వతకరుణాంబుధిన । వ్విశ్వవిభుం గనుటఁ గోలె విప్రుని మది మా । నీశ్వరశాపవికారము । నీశ్వరదుశ్చేష్టితాభినయ మొనరింపక్ ॥ ౨౭౧ ॥ శా ॥ నీరప్రాంగణకర్కటీబిలములక్ నిద్రింపమ్మృత్స్నమయా । హారంబుక్ గబళింపఁ బెల్ల ఱవ నిట్టట్టుం బ్లుతంబుల్ గొనక్ । దూరాయాస్యదహేంద్రభీతిహతిగొందుల్ గూఱఁ గోరుక్ మదిక్ । సారాపేతమనోబలంబగు భవివ్యర్థైకముత్సేకమై ॥ ౨౭౨ ॥ క ॥ ఈవడువున శాపవ్యసనావేశము గదిరియును మహాధైర్యముకో । నావిప్రుఁడు సుప్రతిభా । దేవేజ్యుఁడు ప్రస్తుతించు దితిసుతశత్రుక్ ॥ ౨౭౩ ॥ ఉ ॥ ఆసభనుకుఱ్ఱఁగంబమున నాక్రియ నుద్భవమందియాసురా । గ్రేసరహృద్విదారణము కించిదుదంచితహాసకృత్యముక్ । గాసమకట్టియుం బెనుపఁగాఁగత మేమి పునర్భవస్పృహక్ । నీసటలెవ్వరేఁ దెలియనేర్తురె మర్త్యమృగాధినాయకా ॥ ౨౭౪ ॥ ఉ ॥ మిమ్మటువంటి నవ్వాఁడి పవిమిత్రములై వెలుఁగొందునీ నఖా । గ్రమ్ములకుక్ మృదుప్రకృతిగల్గుట క్రొత్తరమా కుచాద్రిపా । ర్శ్వమ్ములయందు నందుఁగల సాంగతుల్ నఖరాభిపాతసా । ధ్యమ్ములుగామిగావలయు నట్లగుటల్ దితిపుత్రశాత్రవా ॥ ౨౭౫ ॥ ఉ ॥ కోపవికారమంచు నొకకొందఱుగొందఱు భక్తలోకర । క్షాపరతంత్రతాజనితసాంద్రకృపాగుణమంచుఁగొందఱు । ద్దీపితవీరసింధువిహృతి

స్ఫుటఘోటవికారమంచు నీ। చూపులరక్తిమం బోఁగదు డెక్క నుతియింతు రుదరీశ్వరేశ్వరా॥ ౨౮౬ ॥ చ ॥ హరికిరిదంష్ట్రినాటు వడియైందవరేఖ దలిర్ప పూర్వభూ। ధరశిఖరం బనంగ నుతిఁ దాల్చు కుచంబునఁ బొల్చు భూసతిన్। బరిహాసనంబొనర్చు రమభావముఁ బిగ్గున ద్రెంగఁ జేయవే। నరమృగరాజ నీనఖము నాటినఁ బొల్చు సరోజకుంభముల్ ॥ ౨౮౭ ॥ సీ ॥ పరిపూర్ణచంద్రబింబమున వచ్చిలోఁగొను సాగు విద్రుమాంకురమనంగ। కన్నె గేదఁగి ఱేకు కత్తులబోను లోఁ జిక్కినయౌర్వాగ్నిశిఖయనంగ। వెండికంబములతో వియ్యంబు గొనుత్తయము నాతరంగసంఘములనంగఁ। బ్రాలేయగిరి వెన్క భారంబు వహియించు పవనపారణకులప్రభువనంగ। మొగమునకుబిగి గావించు మిగులఁగన్ను। దంష్ట్రికాంతర జివ్వాయుఁ దఱదుఁ గేల। సలుఁగులుఁ జిఱుందవాలమ్ము గలుగు నిన్నుఁ। గొలుతు దితిపుత్ర చేతఃకుశూలదహన ॥ ౨౮౮ ॥ తే ॥ అనిన హర్యక్షవర్యు నర్యమసహస్ర। దివ్యతేజఃప్రవాహు గీర్తించి యతఁడు। తత్పదద్వంద్వము నకుఁ దండనమొనర్చి। తపసితిట్టునఁ ల్లవమయ్యెఁ దత్క్షణంబ ॥ ౨౮౯ ॥ క ॥ ఆశమము నావివేకం। బాశుద్ధియు నాతపంబు నా బహునిగమ। ప్రాశస్త్యము నటులయ్యెము। నీశ నకును దైవఘటనలిట్టివి దలఁపన్ ॥ ౨౯౦ ॥ ఆ ॥ అస్మదాదిమాన సావాలవలయప్ర। కాశభక్తియుక్తి కల్పలతకు। మూలమనఁగ నొప్పు నాలోకవిభునంఘ్రి। మూలమాశ్రయించి జాలిమాలి ॥ ౨౯౧ ॥ ఉ ॥ మత్తియముల్ప్రవాళదళముల్ గనకాకృతిఁ గూడినట్టులై। క్రొత్తగు నారవీనియ పురూపపు రూపిది యంచు విస్మయో। దాత్తమనస్కులై సకలతైర్థికులుం గొనియాడ భేకలోకో। త్తమ మొప్పెఁ జిత్రవపురుజ్జ్వలమై జలజాసనోద్భవా ॥ ౨౯౨ ॥ సీ ॥ కమలాప్తుఁడుదయింపకయమున్న బుటుకునమునుఁగు సంగమతీర్థమున నసేగి। విను సైకతనిషణ్ణముని వేదనినదంబు తగుచోటను డీలేఁబగటిదాఁక। మధ్యాహ్నవేళ సంప్రాశించు బలిపీఠగత పులాకంబులు మితముగాఁగ। సంజె ప్రొద్దుననుండి సవరేయిగడసన సమ్ముఖమ్మునఁ గొల్చి సంవసించు। శ్రీనృసింహుండు పెనుఁబాపసెజ్జమేను। చేర్పఁదద్దివ్యచరణరాజీవమూల। భూబిలంబున

ఘ—డొలుకొలుకయొక్క. వికారము—మాఱురూపము॥ ౨౮౬ ॥ కిరి—పంది. పరిహాసనంబు—ఎగతాళి॥ ౨౮౭ ॥ చక్కి—స్థానము. కన్నె—లేఁత. ఔర్వాగ్ని—బడబాగ్ని. ప్రాలేయగిరి—మంచుకొండ. పవనపారణకులప్రభువు—శేషుఁడు. కుశూలదహన—ఊకమ్ము నిప్పయినవాఁడా॥ ౨౮౯ ॥ అర్యమ—సూర్యులయొక్క. క్లనము—కప్ప॥ ౨౮౯ ॥ ౨౯౦ ॥ అంఘ్రిమూలము—అడుగుమొదలు. జాలి—దుఃఖము॥ ౨౯౧ ॥ అపురూపపు—అపూర్వమయిన. తైర్థికులు—తీర్థయాత్రచేయువారు. చిత్రవపురుజ్జ్వలము—నానావర్ణమైన దేహముచేత వెలుఁగునది ॥ ౨౯౨ ॥ నిషణ్ణ—కూర్చుండిన. డేఁబగలు—సూర్యోదయము మొదలు పదిగడియలప్రొద్దగువఱకునైనకాలము. సంప్రాశించుక—తినును. పులాకంబులు—మెతుకులు. సవరేయి—సగమురాత్రి. సంవసించుక—ఉండును. పెనుఁబాపసెజ్జ—శేషశయ్యయందు. అధ్యాత్మ—తత్త్వజ్ఞానముతోడి. శాలూరచక్రవర్తి—

నధ్యాత్మపూర్ణబుద్ధి। జాగరము సేయు శాలూరచక్రవర్తి ॥ ౨౯౩ ॥ ఆ ॥ రత్నరంగవల్లి రచనకుఁ దనమేను। పుష్పవగుత్తికరణి పొలుపు నిలుప। నంబుచరము ప్రాతరారంభవేళల। నృహరియగ్రవీధి నిలుచునఘ ॥ ౨౯౪ ॥ క ॥ హరిదాసమనుచుఁ దనసె। ల్లరు పేరిడి పిలువఁగలిగి స్లవపతి గడపెన్। జిరకాలము పూర్వజనన। చరితజ్ఞుండగుచు మోక్షసౌఖ్యాపేక్షన్ ॥ ౨౯౫ ॥ ఆ ॥ ఇటులు కొన్నియేండ్లు లేఁగంగ నాకనాథు। పౌండరీకనాథపర్వమునకుఁ। గన్యకుబ్జవిభుని కన్యాశిరోమణి। ప్రాణసఖులుఁ గొల్వ నరుగుదెంచె ॥ ౨౯౬ ॥ తే ॥ ఆత్మవాహనములనుండి యవతరించి। నారసింహాఖ్యతీర్థంబునకు నుఱఁగట। శైమిచెంగట విడిసిరి పద్మముఖులు। విరహిహృద్దాములగు మారుశరములనఁగ ॥ ౨౯౭ ॥ ఆ ॥ మార్గఖేదశిథిలమతులంగసలుచొచ్చి। భీమరథిఁగలంచు పేమి క్రొత్త। వారి గోరువెచ్చవఱుఁ జములకాంతి। లవము మజ్జగములఁ దవిలికలఁప ॥ ౨౯౮ ॥ సీ ॥ గంధవాహమునకగారంబులివియంచు వీజనంబులఁ జూచి వెగటుగదిరి। మరుబాణములసహోదరవర్గమిదియంచు నలరుమొగ్గలఁ జూచియలఁతనొందిరి। కమలారినామంబు గైకొన్నవివియంచుఁ బుల్లదీఁగలఁ జూచి ఫుల్లసిల్లి। శుకయుగంబులు దామునొకచాయవివియంచు నవశుకంబులఁ జూచి నవముఁ గదిరి। కన్యకుబ్జేశకన్యపైఁ గలుగు చెలువు। భావములఁ బెంపు సొంపులు మోవఁ జేయ। బలిమినిజధైర్యములు చిక్కఁబట్టియున్న। మునులొనర్పు దురోకరీతిముఖ్యవిధులు ॥ ౨౯౯ ॥ తే ॥ వనజనాభుని యభిషేకమునకు గాని। కనకగర్భాదులకుఁ బొందుకొనఁగరాని। తీర్థకుండాంబునికరంబు తెలుపపిండు। గబ్బిచనుజక్కవలచేతఁ గప్పఁబడియె ॥ ౩౦౦ ॥ తే ॥ జాఱునలరులు తేనియగారయిచ్చి। గాద్పు సంధించు నయకాని యార్పు వెలుచు। నెందునయ్యాఁకవిరితోఁట నిందుముఖుల। నగవును సుమంచు సోనవోలెనయముదలఁగ ॥ ౩౦౧ ॥ ఆ ॥ అవసరంబు గాచి యల్లంతదవ్వుల। నుండి సురలు మునులు దండములిడ। నొప్పు ముకుర్రనందు నూరువుగలవేల్పుఁ। గొమ్మలంటి రాటబొమ్మవోలె ॥ ౩౦౨ ॥ మత్తకోకిల ॥ జాలిదక్కి మశాంతరాళవిశాలవేదులయందుఁ గో। నాలగొందిదపంబు సల్పు జనంబు తొల్మ్ములు దూలుఁద। ద్వాలికాళులని స్తులస్తనపాళి కామ్మృగ

కప్పులరాజు॥ ౨౯౩ ॥ రంగవల్లి—ముగ్గు. అంబుచరము—కప్ప. ప్రాతరారంభ—తెల్లవాఱుట॥ ౨౯౪ ॥ చరితజ్ఞము—చరిత్రము నెఱిఁగినది॥ ౨౯౫ ॥ ఏగంగన్—కడవఁగా ॥ ౨౯౬ ॥ అవతరించి—దిగి. కుఱఁగటన్—దగ్గఱ. చెంగటన్—దగ్గఱ. విడిసిరి—నివసించిరి. విరహిహృద్దాములు—విరహముగలవారి మనసును నాటినవి॥ ౨౯౭ ॥ ఖేద—శ్రమచే. లవము—లేశము॥ ౨౯౮ ॥ ఆగారంబులు—ఇండ్లు. వీజనంబులన్—విసనకఱ్ఱలను. పుల్లదీఁగలన్—సోమలతలను. ఫుల్లసిల్లి—వెలవెలఁబోయి. నవశుకంబులన్—లేఁతమావి వస్త్రములను. నవము—మృదుత్వము. చెలువు—అందము॥ ౨౯౯ ॥ పొందుకొనన్—స్థిరముగా నిలువ. తెలుపపిండు—శ్రీలగుంపు. గబ్బి—గంభీరమయిన॥ ౩౦౦ ॥ నయము—మనోజ్ఞము. ఆఁకవిరితోఁటన్—కట్టుకావలిగల పూఁదోఁటయందు. సోన—వానగు॥ ౩౦౧ ॥ ౩౦౨ ॥ జాలి—శంక. వేదులయందున్—అరుఁగులయందు. కోనాలగొందిన్—మూక్కలి

స్థావా। తూలికాహతిపక్వశాల్మలితూలికాశకలాకృతిన్ ॥ ౨౯౩ ॥ శా ॥ డోలా రోహణసాహసోద్యమనుఁ జాటుప్రౌఢిసరోక్తిపై । ద్యాలాలిత్యముఁ బుష్పసాయకసపర్యాచర్యయున్ మున్నుగా । హాలాపానవిహారమున్న దపిరుద్యక్ప్రీతిపద్మేక్షణల్ । పోలుంబోలములింత యెన్నక మహాబోధిద్రుమచ్ఛాయలన్ ॥ ౨౯౪ ॥ ఆ ॥ జవ్వనంబుమదము సౌందర్యమదమును । ధనమదంబుమనసుఁ బెనఁగుదుల్లఁ । బాదలనంతశీధుమదముఁ దోడ్తోఁ బ్రోది । యగుచునిగిడెనమ్ము గాత్రులందు ॥ ౨౯౫ ॥ సీ ॥ దామోదరుఁడు యశోదా స్తన్యమానెడు నని మ్రొక్కి పిరుగుత్తినలిభ్రమింపఁ । బ్రాగ్భుజులు చొచ్చెఁ గద్రూ దేవికిపుడని ప్రీతమందు వేణుగర్భిణిగుతించి । పావనిగ్రద్దనాశ్చ ఫణికేతుతోడలని యడలునేనుఁగుచేతనరఁటులూడుఁగ । బడబాగ్నిజడధివెల్వడియె దునని చూర్పుఁగానఁ బూచినకింశుకముచెలులకు । శేషవృత మేరుశిఖరమనీషఁ బోగడు । నంచకౌఁగిటనున్న హేమాంబుజంబు । పూర్వముగు విసికిమది వెడపొడము డేర । మధుమదక్షీబయగునాకు విధునిభాస్య ॥ ౨౯౬ ॥ సీ ॥ సుధ యొలుక నెఱివేణి సోమార్ధమును బోలి చెమరించెదుర్గ లేఁజెమరునాసలు । కురుకరభర్తదృగ్గోళంబు శీధుసంసేవనంబుబోలె జేవురించె । విష్ణునన్యాసక్తవీక్షించుటనుబోలె ముక్తకేశికిబొమముడీజనించెఁ । ద్వరితనిశ్వాసవేదనవో లెఁగంపించె విజయునివదనారవిందదళము । పరమపావనమైన తత్పౌండరీక । క్షేత్రతీర్థావకాశమపూర్వసిద్ధిఁ । బెనఁచునృపకన్యకాసఖీజనులవివిధ । విలసనంబులజనియించునలుకననఘ ॥ ౨౯౭ ॥ క ॥ పొడగనిరిపడఁతులయ్యెడఁ । బొడలపొడలయొడలిత పసిపుట్టువుగఁ ప్పన్ । జడభరతనిభమునరహరి । యదుగుఁబుడమిసరియపెడలియటచనుదేరన్ ॥ ౨౯౮ ॥ చ ॥ కనకముషేరిరోహణనగంబొ సుధాంబునిధానగర్భమో । యనిమిషకార్ముకంబు దయమయ్యెడునొప్పగునాకొకోదీనివు । ట్టినకడయంచువిస్మయముడింపకచంపకపుష్పనాసికల్ । చొనిపిరివాలుఁజూపువలచుట్టునుదర్దురపట్టభద్రునిన్ ॥ ౨౯౯ ॥ తే ॥ కందుకముగాదు

యలుకైనటీకటిపూలయందు. శాల్మలు—శైత్యములు. తూలుచు—చలించును. నిస్తుల—ఈడులేని. వాతూలికాహతిన్—గాలిపోఁకుడుచేత. శాల్మలితూలిక—బూరుగుదూది ॥ ౨౯౩ ॥ చాటు—స్తోత్రరూపమయిన. నరోక్తి—ప్రియవచనము. లాలిత్యము — లిన్నఁదనము. సపర్యాచర్య—పూజచేయుట. హాల—మద్యము. పోలుంబోలములు—యుక్తాయుక్తతలు. బోధిద్రుమ — రావిమ్రానియొక్క ॥ ౨౯౪ ॥ జవ్వనఁబు — యౌవనము. ప్రోది—పోషణము—వృద్ధి ॥ ౨౯౫ ॥ అలి—తుమ్మెద. పావని—భీముని. ఫణికేతు — దుర్యోధనుని. అడలుచు—దుఃఖించుచు. జడధి — సముద్రమునుండి. కానన్—అడవియందు. వృత—ఆవరింపఁబడిన. క్షీబ—మదించినది ॥ ౨౯౬ ॥ చెమరించు—చెమటపట్టు. కుర్కురభర్త — కుక్కలరాజు—భైరవుఁడు. జేవురించెన్ — ఎఱ్ఱబాఱెను ॥ ౨౯౭ ॥ సరియన్—సందున ॥ ౨౯౮ ॥ రోహణనగంబో — రత్నపర్వతమో. అంబునిధాన—సముద్రముయొక్క. అనిమిషకార్ముకంబు—ఇంద్రధనుస్సు. దర్దురపట్టభద్రునిన్—కప్పల

కేళీశుకంబుగాదు । పలుకువీణియగాదు దర్పణముగాదు । వర్షపిశునంబుఁబట్టబల్వరుసఁజనిరి । చంచలాక్షులుచపలప్రచారలెందు ॥ ౩౦౦ ॥ తే ॥ యువజనంబులఁ దనయుర౯ఁదవులుపఱచు । కీలుగలిగినయొకనీలనీలవేణి । తురుమువిరిదండయురివారిచరముఁజిక్కు । వలపనేరకమదిఁజిక్కువడియెఁదాన ॥ ౩౦౧ ॥ తే ॥ చొచ్చిచనఁ బట్టుటకునొక్కమచ్చెకంటి । మోహ్రిలఁబఱచిన బేలదర్దురముదాఁటెఁ । దొంటిపుట్టునఁదనయంటుసంటువారి । మీఁదిమమకారనదిద్రెవ్వనీఁదుకరణి ॥ ౩౦౨ ॥ క ॥ ఆవర్షాభూవిభునకు । హావళిదఱచయ్యె బిసరుహాక్షులచేతన్ । రావణునకు వైకుంఠవు । రావాసస్త్రీలచేతియలజడివోలెన్ ॥ ౩౦౩ ॥ ఆ ॥ పూర్వజన్మకుంభభూశిష్యముఖ్యుండు । భేకరూపకూపబింబితుండు । ప్రయుతసుతుఁడుదవులుపడఁడయ్యెభూపాల । తనయసఖులచేత ధాతృతనయ ॥ ౩౦౪ ॥ క ॥ నరనాథపుత్రియుత్తఱి । నురుకుచకచజఘనభారయుతయయ్యునదిన్ । ధరియించెఁగార్యభరమున్ । గిరిగహనద్వీపసహితక్షితిధృతిఁబోలెన్ ॥ ౩౦౫ ॥ ఉ ॥ పన్నిదమెద్దియేని దుఁడుపట్టెదఁజూడుఁడు పీనినంచునా । కన్నియచిన్నినవ్వులయగాఁ జెలికత్తియలందనూద్యమచ్ఛన్నమనస్కలం దెగడిచంచలకాంచికలాపవాగురీ । సన్నహనంబునన్ సలిలజంతులలామముఁబట్టెనుబ్బుచున్ ॥ ౩౦౬ ॥ తే ॥ సర్వతీర్థప్రదేశప్రశస్తమతికిఁ । గాంచిఁదపులుటదనకగ్గమంచునొక్క । తపులువడియుండెవరుణదంతావళంబు । పడఁతియురిఁజేసెమెడచుట్టుపసిఁడిరశన ॥ ౩౦౭ ॥ సీ ॥ పులుఁగునాడించుచొప్పనమించు నాడించుమించునసకినాడించినట్టు । లారామచిత్రశాలూరంబుమదహాసకౌముదిపరిషిక్తగండఫలక । యగుచునించుకవడియాడించి కప్పకువెఱచినయొకవృద్ధవిప్రుమీఁ

రాజును ॥ ౨౯౯ ॥ వర్షపిశునంబున్—కప్పను ॥ ౩౦౦ ॥ కీలు — నేర్పు. తురుము — కొప్పు ॥ ౩౦౧ ॥ బేల—మూఢము. దర్దురము —కప్ప ॥ ౩౦౨ ॥ వర్షాభూ—కప్ప. హావళి — ఉపద్రవము. అలజడి—శ్రమము ॥ ౩౦౩ ॥ కుంభభూ—అగస్త్యుని. తవులుపడఁడు—చిక్కఁడు. తవులుపడఁడయ్యెను— చిక్కకపోయెను ॥ ౩౦౪ ॥ కచ — తలవెండ్రుకలయు. జఘన — మడికట్టుయొక్కయు. ధృతిన్ — ధరించుటను ॥ ౩౦౫ ॥ పన్నిదము — పందెము. తనూద్యమచ్ఛన్నమనస్కలన్—కొంచెపుఁబ్రయత్నముచేత కప్పఁబడిన మనసులుగలవారిని— విశేషప్రయత్నములేనివారిని. తెగడి— నిందించి. వాగురీ— ఉరి. సన్నహనంబునన్— ఆయిత్తపాటుచేత. ఉబ్బుచున్ — సంతోషించుచు ॥ ౩౦౬ ॥ కాంచిన్— మొలనూలునందు; కంచియందు. తగులుట— చిక్కుకొనుట; ఆసక్తుఁడగుట. వరుణదంతావళంబు— కప్ప. రశన— మొలనూలు ॥ ౩౦౭ ॥ మించు— మెఱపు; విధము. సకిన— బొమ్మ. శాలూరంబు— కప్ప. కౌముది— వెన్నెలచేత. పరిషిక్త— అంత

చ ॥ వైచిత్రచ్ఛాపంబువలనసఖీజనంబునుదానుదర్భైకమునకుభార్య । యయ్యెనిట్లుత
నకునసురూపతనురూప । శీలములందలిర్చునాలిపిండు । గలుగుటయునునయతుండ
లఘుసంసారాబ్ధి । నీదుతొంటియూఁతయినుమడింప ॥ ౩౦౮ ॥ తే ॥ అధిపతన
యకుమునుబహిఃప్రాణములగు । చానలెవ్వారువారెల్లసతికిదాయ । లైరిమందూ
కసార్వభౌమార్ధతనువు । లైనదినములసాపత్న్యమెంతకీడు ॥ ౩౦౯ ॥ ఉ ॥ నున్న
నిమోములీసములనూఁగునుజెన్నటిగాకమున్నయా । సన్నముగాగృహస్థులకునగ్రి
ణివైమనుమంచుమున్నువే । గన్నులవేల్పుదెల్పనదిగాదని వాదముసేయుధైర్యసం ।
పన్నుఁడుదేర్పగాఁదొణఁగెపాదనతింగుపితప్రియాతతిక్ ॥ ౩౧౦ ॥ తే ॥ విషమశ
రుఁడేయుమావులవేట్లనెన్ను । వాఁడువాధూల మునిశాపవగ్నతతుల । రాతికొదు
కైనయిల్వలారాతిచట్టు । మనసుగరఁగించిమమతలఁబెనఁగెఁగాన ॥ ౩౧౧ ॥ తే ॥
స్వాతిమేఘంబుచినుకులువసధిశుక్తి । వితతిమయ్యాడునైమహార్తికతవహించు । కరణి
నయుతునిప్రేమతతాత్కాంతలందు । నిలిచెఁబర్యాయపాత్రతానియమసరణి ॥ ౩౧౨ ॥
క ॥ మునిపతికిరాజసుతకును । దనయుఁడుజన్మించెనంతదచ్ఛాపపుటి । ర్లునువిరిసె
జ్ఞానచంద్రుఁడు । గనుపట్టెక్ విష్ణుపదముగానఁగవచ్చెక్ ॥ ౩౧౩ ॥ వ ॥ సలపితుం
డగుట మందపాలసమశీలుండగుప్రయుతనందనుచరిత్రంబద్భుతరసైకపాత్రంబయ్యె
నిట్లు ॥ ౩౧౪ ॥ క ॥ గృహమేధిధర్మవర్మా । సహమతియగుకుమతియయుతుఛందమ
మనసుడు । స్నహదుఃఖగ్రాహినన । గుహఁబడుననివింటిమునుముకుందునిచేతక్ ॥
౩౧౫ ॥ ఆ ॥ విష్ణుభక్తులైవివేకులైతృష్ణావి । దూరులైస్వకుక్షిపూరణంబు । సమ
యసంభృతార్థసంతృప్తిగాఁగోరి । నడచువారు భవము గడచువారు ॥ ౩౧౬ ॥ సీ ॥
అనిపార్వతీనాథుఁడమరసంయమిఁజూచిపరమభాగవతప్రపత్తిగలుగు । నీవిష్ణుసాని
ర్ధింపనిఖిలోన్నతములగుదైవతక్షేత్రతీర్థములమేళ । నంబెఱింగించితినానాకథా ని
ధానంబగుదానినెన్నఁడునుదీని । వైష్ణవధర్మప్రవర్తనంబెడలిన యసదులకెఱుకసే

టునుతలిసిన. ఇంచుకవడి—కొంచెముసేపు. ఆలిపిండు — పెండ్లాలసమూహము ॥ ౩౦౮ ॥ చాన
లు— స్త్రీలు. దాయలు— పగవారు. అర్ధతనువులు— అర్ధదేహములు—భార్యలు. సాపత్న్యము—
సవతితనము ॥ ౩౦౯ ॥ వేగన్నులవేల్పు— ఇంద్రుఁడు. పాదనతిక్—కాళ్లకుమ్రొక్కుటచేత ॥ ౩౧౦ ॥
రాతికొడుకు—చలింపనివాఁడు. చట్టు— శిష్యుఁడు ॥ ౩౧౧ ॥ ౩౧౨ ॥ ఇర్లు—చీకటి. విష్ణుపదము
—ఆకాశము; విష్ణుదేవునిపాదము ॥ ౩౧౩ ॥ సలపితుఁడు — పూటతోఁగూడినవాఁడు ॥ ౩౧౪ ॥
వర్మ—కవచము. అసహామతి — సహింపనిబుద్ధిగలవాఁడు ॥ ౩౧౫ ॥ పూరణంబు — నింపిం
పు. భవము—జన్మము ॥ ౩౧౬ ॥ ప్రపత్తి — భక్తిపూర్వకశరణాగతి. ఎడలిన— విడిన. అసదు

యకుమునీవు । గుప్తముగఁజేయుమనుడుభర్గునకుమ్రొక్కి । మునిమున్ని ధ్యేయనీకతం
బునదురాప । రూపతత్త్వక్షేత్రరాజస్వరూపమెఱుఁగఁ [illegible]ంటిగరిగంటిగానిసౌఖ్యము
లుగంటి ॥ ౩౧౭ ॥ చ ॥ భయమునదచ్చెదుఃఖములఁబాచిసుఖంబులఁబ్రోదిచేసితద్ద
యుఁదిలకించినీయమగుఁదమ్ములనిమ్ములఁగొల్చినిత్యసం । శ్రయమొనరించునాకికన
సాధ్యములేదిదియట్లయానుని । ర్భయభవసాగరోత్తరణనాదికులాదిమవైష్ణవాగ్రి
తుల్ ॥ ౩౧౮ ॥ క ॥ అనిపౌనఃపున్యంబుగ । వనజాసనసూతిమ్రొక్కివల్గొనిహ
రుపీ । ఠానిపౌండరీకమునకుక్ । జనిపైమిందీర్థమాడి చక్రిభజించెక్ ॥ ౩౧౯ ॥
క ॥ భజియించితత్ప్రసాద । వ్యజనానిలశమితతాపుఁడైయిప్పుడు న । బ్జజసూతి
దక్షిణద్వా । రజగతినున్నాఁడు సుస్థిరప్రమదమునక్ ॥ ౩౨౦ ॥

క ॥ అని కథకుఁడు శౌనకముఖ । మునులకు హరిదివ్యచరితములు దురిత
తమో । దినకరకిరణాయితములు । వినిపించెఁ గళావతీశ వేదాద్రీశా ॥ ౩౨౧ ॥

శా ॥ దిగ్దంతావళకర్ణచాలన సముద్వేల్లన్మరుత్పల్లవ । స్రగ్దీప్తి ప్రకటప్ర
తాపశిఖిసంఛన్నాఖిలాశాంతస । మ్యగ్దానాధరితామరద్రుమరమాప్రాణేశ భక్త
ప్రియా । ప్రాగ్దిక్కేసరిపీఠికాధిపసభాపద్మాకరా హస్కరా ॥ ౩౨౨ ॥
క ॥ విద్వత్కుముద నిశాకర । విద్వేషి వరూథనాథ వేశంత మదాం ।

లకుక్—అల్పులకు. దురాప—పొందరాని. గరిగంటిగాని — తెలిఁగని ॥ ౩౧౭ ॥ ప్రోదిచేసి—
పోషించి. తిలకించి—చూచి ॥ ౩౧౮ ॥ పౌనఃపున్యంబుగక్—మాటిమాటికి. వనజాసనసూతి—నార
దుడు. వలగొని— ప్రదక్షిణముచేసి. తీర్థమాడి— స్నానముచేసి ॥ ౩౧౯ ॥ వ్యజన — విసనకఱ్ఱవలని.
శమిత—అణఁపఁబడిన. జగతిక్—భూమియందు ॥ ౩౨౦ ॥ కిరణాయితములు —కిరణములయినవి ॥
౩౨౧ ॥ దిగ్దంతావళ...శాంత— దిగ్దంతావళ—దిగ్గజములయొక్క. కర్ణ—చెవులను. చాలన—చలింపఁ
జేయుటచేత. సముద్వేల్లత్ — మిక్కిలివీచుచున్న. మరుత్పల్లవ— గాలిచిగుళ్లయొక్క. స్రక్—
సరముయొక్క. దీప్తి—ప్రకాశమును. ప్రకట—ప్రసిద్ధపఱిచెడి. ప్రతాపశిఖి—ప్రతాపాగ్నిచేత. సం
ఛన్న— లెస్సగాఁగప్పఁబడిన. అఖిలాశాంత—ఎల్లదిక్కులకొనలుగలవాఁడా. సమ్య...ద్రుమ—
సమ్యక్— లెస్సయయిన. దాన— ఈవిచేత. అధరిత — క్రిందుపఱపఁబడిన. అమరద్రుమ—దేవ
వృక్షముగలవాఁడా. రమాప్రాణేశభక్తప్రియా—విష్ణుభక్తులకుఇష్టుఁడా. ప్రాగ్ది..స్కరా— ప్రా
గ్దిక్— తూర్పుదిక్కునందలి. కేసరిపీఠికాధిప—సింహాసనాధిపతులయొక్క. సభా—కొలువుకూ
టములనెడి. పద్మాకర— తామరకొలఁకులకు. అహస్కరా—సూర్యుఁడా ॥ ౩౨౨ ॥ విద్వత్కు
ముదనిశాకర— విద్వాంసులనెడి కలువలకుచంద్రుఁడా. విద్వేషి... రద— విద్వేషి—శత్రువులయొ
క్క. వరూథనాథ— సేనానాయకులనెడి. వేశంత — నీటిపడియలకు. మదాంధ— మదముచేత

ధవ్విర దకీర్తి సంవృత । సద్వీప దిలీపభూప సదృ శాటోపా ,.... ॥ 3౨3 ॥

మాలిని ॥ సరసగు[illegible]శాషట్సహస్రాన్వయేశా । నిరవధికగుణాబ్ధీ నిత్యస త్యోపలబ్ధీ । హరిహయసమభోగా యాచమానానురాగా । కరగతనిగమాళీ కావ్యకృత్పద్మహేళీ ॥ 3౨౪ ॥

గద్యము॥ ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరి
చిత సరస కవితా సనాథ రామకృష్ణ కవినాథ ప్రణీ
తంబయిన పాండురంగమాహాత్మ్యంబను
పరమ భాగవత చరిత్రంబు నందు
సర్వంబును బంచమా శ్వాసము.

శ్రీ పాండురంగ విట్ఠలస్వామి నేనమః.

కన్నుగానని. ద్విరద=ఏనుఁగైనవాఁడా. కీర్తిసంవృతసద్వీప = కీర్తిచేఆవరింపబడిన ద్వీపముల తోఁగూడినవాఁడా. దిలీపభూపసదృశాటోపా = దిలీపమహారాజుయొక్క ఆటోపమును బోలిన ఆటోపముగలవాఁడా ॥ 3౨3 ॥ సరసగుణరతీశా= సరసమైనగుణముచేత మన్మథుఁడా. షట్సహస్రాన్వయేశా=ఆఱువేలకులమునకుప్రభుఁడా. నిరవధికగుణాబ్ధీ = మేరలేనిమంచిగుణములకు సముద్రుఁడా. నిత్యసత్యోపలబ్ధీ = శాశ్వతమునునిజమునైన బుద్ధికౌశల్యముగలవాఁడా. హరిహయసమభోగా= ఇంద్రునిభోగమువంటి భోగముగలవాఁడా. యాచమానానురాగా= యాచింపఁబడుచున్న అనురాగముగలవాఁడా. కరగతనిగమాళీ= హస్తగతమైన వేదపఙ్క్తులుగలవాఁడా. కావ్యకృత్పద్మహేళీ= కవీశ్వరులనెడి తామరలకు సూర్యుఁడా॥ 3౨౪॥]

శ్రీమద్రామాయణ ప్రకటనము.

శ్రీమద్వాల్మీకి రామాయణమ్మును [illegible] పదాంధ్రటీకా తాత్పర్యములతోడను, ప్రతిమల తోడను ముద్రింపఁదలఁచి [illegible] పరిసమాప్త్యర్థము తొలుత సుందరకాండమును నారంభించి ౧౮౯౭ [illegible] ఏప్రిల్ నెల మొదలుకొని నెల ౧కి రాయల్ (అష్టదళాకొప్పు) సైజులో ముద్రించిన ౪౦ [illegible] లుగల సంచిక ౧టి చొప్పున పంపఁబడుచున్నది. ఇంతవఱకు [illegible] సంచికలు అయినవి. కావలసినవారు క్రిందనుదహరించిన యేర్పాటు ప్రకారము చందా [illegible] మును ముందుగాఁ [illegible] గాని వాల్యూపేయిబుల్ పోస్టుమూలముగాగాని తెప్పించుకొనవచ్చును. [illegible]

	నెలచందా.	రు. ౦—౪—౦	౦—౦—౭
చందాలవివరణము.	ఆఱునెలలచందా	౧—౮—౦	౦—౩—౦
	సంవత్సరపుచందా	౨—౮—౦	౦—౬—౦

ఒకరరెండుమాసముల నెలచందాను పంపఁగూడదు.

[illegible] సంచి [illegible] మాత్రము కోరువారికి సంచిక [illegible] పంపబడవు

చందాదారులు [illegible] సంచిక చేరనియెడల [illegible] సంచిక [illegible] తెలియపరచవ [illegible] గాని ఎప్పుడో తెలి [illegible] సంచిక పంపఁబడదు.

మద్రాసు [illegible] } [illegible] వేంకటనరసింహాచార్యులు.
[illegible] అనుకరణ [illegible] ప్రాకరణం
౧౮౯౭ సం అక్టోబరు ౩ తే.

విక్రయమునకు సిద్ధముగనుండుగ్రంథములు. | వెల. | పోస్టేజి

పాండురంగమాహాత్మ్యము.—తెనాలి రామకృష్ణకవివర్యవిరచితము.	౧—[illegible]—౦	అ [illegible]
[illegible]జాతకము. వ్యాఖ్యానా [illegible] తాత్పర్య [illegible] తము. జ్యో [illegible]	౦—౮—౦	అ [illegible]
[illegible] శ్రీపతి [illegible] ఆంధ్రతాత్పర్య [illegible] తము. జ్యోతిషము.	౦—౬—౦	సై [illegible]
[illegible] ము. ఆంధ్రతాత్పర్య సహితము. జ్యోతిషము.	౦—౬—[illegible]	సై [illegible]
[illegible] ఆంధ్రతా [illegible] ర్యసహితము.	[illegible]	సై [illegible]
కవిజనర [illegible] ము. శృం [illegible] కావ్యము.	౦—[illegible]	[illegible]
సుదర్శనస్తోత్రము.	౦—౧—[illegible]	[illegible]
సజీవ రామాయణాది [illegible] ము.	౦—[illegible]—౦	సై [illegible]
యాదవగిరిమాహాత్మ్యము. [illegible] యణపుర(మేలుకోట) ప్రభావము.	౧—౪—౦	అ [illegible]
కన్నింగ్ హాంస్ [illegible] తెనుగు.	౫—౧—[illegible]	అ [illegible]
[illegible]	౨—[illegible]	[illegible]
జమీందారీలు.	[illegible]	[illegible]
[illegible] డీని [illegible]	[illegible]—౧౨—౦	అ౧
నవగ్రహస్తోత్రము.	౦—౪—౦	సై [illegible]

కావలసినవారుముందుగారూకలను [illegible] గాని వాల్యూపేయిబుల్ పోస్టుమూలముగాగాని తెప్పించుకొనవచ్చును.

END OF
TITLE